Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

- చిలివేరి రాజారాం

చిలివేరి రాజారాం

సద్గురు శ్రీ శబరీమాత దాసానుదాసు నాత్మకథ

నా జీవన స్మృతులు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చిలివేరి కిష్టయ్య బాజమ్మ దంపతుల వంశవృక్షం (3+2)

1. రాజారాం (1+2)
2. లక్ష్మన్ (2కొడుకులు)
3. నారాయణ (3+2)

1. రాజుబాయి (3+1)
2. బుక్కాబాయి (2+2)

3. నారాయణ (3+2)

1. రాజారాం (1+4)

2. రాంచందర్ (2+1)

3. లక్ష్మినారాయణ (3కొడుకులు)

1. రాధ (5కొడుకులు)

2. సుశీలు (2+2)

1. రాజారాం (1+4)

1. రవికిరణ్ (1+1)

1. సునిత (2కూతుళ్ళు)

2. సౌజన్య (2కూతుళ్ళు)

3. గంగ (1+1)

4. రాధిక (2కొడుకులు)

1. రవికిరణ్ (1+1)

1. రుద్రాక్ష్ నారాయణ్

1. అద్వైత

సద్గురు శ్రీ శబరీమాత దాసానుదాసు నాత్మకథ

నా జీవన స్మృతులు

గ్రంధకర్త

చిలివేరి రాజారాం ఎమ్.ఏ.తెలుగు

ఓం శ్రీశ్రీశ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు

శ్రీ శబరీమాతాజీ ఆశ్రమ సేవా సమితి

గ్రా॥ తా॥ తాడ్వాయి, జిల్లా॥ కామారెడ్డి సౌజన్యంతో..

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ప్రథమ ముద్రణ 1000 ప్రతులు
ప్లవనామ సంవత్సరం 2021

వెల:రూ॥ 120/-

సర్వహక్కులు రచయితవి.

చిలివేరి రాజారాం ఎం.ఏ F/o డా॥ **రవి కిరణ్** M.Sc, Ph.D
ఇంటి నెం. 1-5-475/6/2, అయ్యప్ప నగర్
ఓల్డు అల్వాల్, సికింద్రాబాద్, తెలంగాణ.
ఫోను : 8367447161, 9908367977

విషయసూచిక

1. నామాట 1
2. అభిప్రాయం 2
3. మున్నుడి 3
4. నివేదన 4
5. అంకితం 5
6. బాల్యం 6
7. విద్యాభ్యాసం 9
8. ఉద్యోగపర్వం 15
9. కుటుంబ పర్వం 21
10. సాధక పర్వం 38
11. బ్రహ్మచర్యం 61
12. కర్మయోగి సాంబయ్యస్వామి 69
i. పాగలుగ్రక్కుతున్న అంతినుట 81
ii. మునుల దర్శనం 84
iii. ముఖ్యమంత్రితో తిరుపతి దర్శనం 94
iv. స్వామి సమాధి చెందిన విధం 112
13. నేను దర్శించిన మహాత్ములు 128
i. చిప్పమహారాజ్, శివనేశ్వర్ మహారాజ్ 133
ii. రాంప్రియ మహారాజ్ 135
iiii. యోగిని మణిక్యమ్మ 137
iv. మరణాన్ని శాసించిన మహానీయుడు 139
v. ఎడపల్లి, ముని పల్లి అయ్యగార్లు 156
vi. తమిలావధూత: పల్లిగుట్టమహారాజ్ 158
vii. జ్ఞానేశ్వర్ మహారాజ్ 159
viii. పుట్టపత్రి సత్యసాయి 167
ix. పోలయ్య స్వామి 176
14. కనిపించక వినిపించిన దివ్యాత్ములు 178
i. తడ్‌పాకల నారాయణస్వామి 178
ii. బంబంస్వామి ; గంగోత్రిస్వామి 180
15. నేను దర్శించుకోలేని మహాత్ములు 184
i. సైలాని మహాదేవ్ 185
ii. మౌనముని iii. పులాజీ బాబ 187
iv. ఋషి ప్రభాకర్ జి 189
16. సద్గురు మాత సాన్నిధ్యం 190
i. అమ్మతో ఉపదేశం 195
ii. నవరాత్రుల్లో మాత దర్శనం 200
iii. మాతాజీ దివ్యదర్శనం 210
iv. మాతాజీ దివ్యవరలిచ్చుట 217
v. మాతాజీ తులాభారం 219
vi. అమ్మ ఆత్మభక్తునితో 223
vii. మాతాజీ చివరిదీక్షలు 246
viii. అమ్మ ఆత్మతనుజుడు 256
ix. బోత్‌పంతులు జి. జి. రావు 265
x. శ్రీ కాశీనాథ్ కన్నడ కాక 269
17. ఆధ్యాత్మిక విజ్ఞాన యాత్రలు 271
i. రాజస్థాన్ యాత్రలు 272
ii. ఉత్తరదేశ యాత్రలు 275
iii. కుంభమేళ 278
18. నా దివ్యానుభూతులు 279
i. వింధ్యా పర్వతాల్లో అనుభూతి 280
ii. తైలధార స్మరణానుభూతి 282
iii. సుషుమ్మనాడి మేల్కొనటం 283
iv. ఏకదృష్టి 284
19. వందన సమర్పణ 287
20. నాగూర్చి 288

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నామాట

అత్యున్నత పదవులను అలంకరించినవారు, కళారంగాల్లో బాగా రానించిన వాళ్ళు మాత్రమే స్వీయచరిత్రలు వ్రాసుకోవాలనేది పెద్దలమాట. పూర్వ సంస్కార బలంతో అందిపుచ్చుకొని అందలం ఎక్కిన వారందరి అంతరంగాలు వున్నతంగా వుండవు. అట్టి వారందరిని ఉన్నతాదర్శులనలేం.

ఉన్నతాధికారులేకావచ్చు, ఉన్నవాళ్ళేకావచ్చు, లేనివాళ్ళే కావచ్చును, సమసమాజ భారత మాతకు అందరు సమానులే. సచ్చీల ఉన్నత సంస్కారవంతులే భరతమాతకు నిజమైన ముద్దుబిడ్డలు, వారే లోకానికి ఉన్నతాదర్శులు.

నేను సాధ్యున్నిగాదు సామాన్య సాధకున్ని,మీ పాదదాసానదాసున్ని. నేను నాగూర్చిగాని, సమాజం గూర్చి గాని ఉన్నదివున్నట్లుగా దాపరికం లేకుండా సత్యాన్నే చెప్పకున్నాను. సమకాలిన సమాజం యిది గుర్తించుగాక, నన్నుక్షమింతురుగాక. సాధ్యుల జీవితచరిత్రలు ఎన్నో వున్నాయి. సాధకుల చరిత్రలే బహు అరుదు. ఈ సాధక దాసానుదాసుని అనుభవాలు ఏ ఒక్కరికి ఉపయోగపడి బాగుపడినా, నా జన్మసార్థకమైనట్లే భావిస్తాను.

"నా" అనిలేని అందరివాన్ని, నా జీవన జీవిత నాటకరంగంలో ఆయా పాత్రలను పోషించి రక్తికట్టించిన బంధుమిత్ర, గురు జనులందరికి ఈ దాసాను దాసుని శతకోటి వందనాలు.

ఇందులోని సత్య ఘటనలన్నియు ఎవరినీ బాధించాలనిగాని, బేధించాలనిగాని దురుద్దేశ్యంతో వ్రాసినవి కావు. పాఠకులు, అభిమాన దురభిమానములకు లోనుగాక సద్బుద్ధితో చదివి ఆస్వాదించి ఆనందిస్తారని, ఆదరిస్తారని ఆశిస్తూ....

మీ....

ఆత్మీయుడు,

అభిప్రాయం

శ్రీ చిలివేరు రాజారాంగారు 1975 సం॥లో ముప్కాల్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా నియుక్తులై వచ్చినపుడు ప్రధానోపాధ్యాయులుగా యున్న నాకు తొలిపరిచయమయ్యారు. 1980 వరకు మేమిద్దరం కలిసి పనిచేశాం.

వృత్తికే అంకితమైన నాకు శ్రీ రాజారాంగారిలో దాగివున్న ఆధ్యాత్మిక భావాలను గుర్తించలేక పోయాను. 2005 సం॥లో వారు వచ్చి తాను వ్రాసిన శ్రీ శబరీమాత కరుణ రసామృతం మరియు శ్రీ గురుచరిత్ర గేయ కథానువాదం గ్రంధాలను నాకు బహుకరించారు. తన ఆత్మకథ "నా జీవన స్మృతులు " వ్రాత ప్రతిని గూడా నాకిచ్చి నా అభిప్రాయాన్ని గూడా తెలుపుమని కోరిరి.

నా ఆరోగ్యం సహకరించనందున చదువుటలో కొంత ఆలస్యమైనది. ఈ గ్రంథంలో శ్రీ రాజారాం గారి అనుభవాలు, తన లక్ష్యసాధనకై యొనర్చిన ప్రయత్నాలు దాపరికం లేకుండా వున్నవి వున్నట్లుగా చక్కగా విశ్లేషించి వివరించారు. సూటిదనం, సారళ్యం, నిజాయితి వారి రచనలోని ప్రత్యేకత. ఇందు తాను చెప్పకున్న విషయాలన్నియు అనుభవంతో చెప్పిన ఆధ్యాత్మిక సత్యాలు.

వీరు పూర్వజన్మ సంస్కారం గలిగిన విశిష్ట వ్యక్తి ,ఆధ్యాత్మిక చింతన గలిగి నిరాడంబరంగా తన పరిధిలో తాను గురుసేవ, దైవానురాధన చేయుచున్న ధన్యజీవి. వీరి కృషి నిరాటంకంగా కొనసాగాలనీ, వీరిపై శ్రీ సద్గురు కటాక్షం సర్వదా యుండాలని ఆకాంక్షిస్తూ...

ఇట్లు :

శ్రీ బి. సుబ్రమణ్యశర్మ

రాష్ట్రపతి అవార్డు గ్రహీత

రిటైర్డు ఎం.ఇ.ఓ.

గ్రా॥ మం॥ ముప్కాల్, జి॥ నిజామాబాద్.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మున్నుడి

శ్రీ చిలివేరు రాజారాంగారు నాకు బాల్యమిత్రులు. శ్రీ శబరీమాత అనుగ్రహ పాత్రులేకాక ఆధ్యాత్మికవేత్త . వీరు నాతోడి తొర్లికొండ పాఠశాల సహచరుడు. నాతో కలిసి తెలుగు డి ఓ.ఎల్. పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైనారు. వారు ముగ్గురు సోదరులు వారి బాల్యమును చూపిన మేము ఐహికం నుండి ఆధ్యాత్మికత వైపు మరలిన మార్పు అనాన్య సామాన్యము. అనితర సాధ్యమని చెప్పటకు సంతోషిస్తూన్నాం. కామిగాక మోక్షగామిగాడు అని ప్రవచించిన వేమన పద్యపాదం వీరి పట్ల నిజమైందని భావిస్తున్నాం. వీరి నాన్న కీ॥శే॥ నారాయణ గారి కుటుంబంలో ఎంతగా మార్పు వచ్చిదంటే ఎవరు నమ్మనంతగా మార్పు వచ్చింది. శ్రీ రాజారాం గారు డి.హెచ్.యం.ఎస్. వైద్యవిద్యనభ్యసించి డాక్టరు కావలిసింది. కాని సమాజానికి మార్గదర్శకత్వం వహించే ఉపాధ్యా వృత్తిలో అందున తెలుగు భాషామతల్లికి సేవజేసే తెలుగు పండితులుగా ఉద్యోగించడం ఆ సరస్వతీ మాత అనుగ్రహమనుటలో అతిశయోక్తికాదు.

వీరి ఆత్మకథ చదివిన వారికి ఆధ్యాత్మికత గురించిన అనేక విషయాలు చాల చక్కగా విపులంగా తెలుస్తాయి. వీరు యింతకు ముందు 'ఆక్రందన' గేయ సంపుటి అను గ్రంథాలను వ్రాసి ప్రచురించిరి.

వీరి సోదరుడు పూజ్య సచ్చిదానంద శ్రీరామ చంద్రంగారు తొర్లికొండ, సావెల పీఠాధిపతులైవెలుగొందుతున్నారు. రెండవ సోదరుడు లక్ష్మినారాయణ వ్యాపారంలో ఎంతో వృద్ధి చెంది దైవ కార్యక్రమాలకై ఎన్నో గుళ్ళు గోపురాలు కట్టించి, తనదానశీలతను చాటుకుంటున్నాడు.

సామాన్య కుటుంబంలో జన్మించి ఆధ్యాత్మిక రంగంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్న వీరు, భవిష్యత్తులో శ్రీ శబరీమాత కటాక్షవీక్షణాలతో యింకెన్నో గ్రంథాలు రచించి అశాంతితో అల్లాడుతున్న సమాజానికి చిత్తశాంతులు చేకూర్చాలని, మా తొర్లికొండ వాసుల ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వరున్ని ప్రార్థిస్తున్నాను.

భవదీయుడు

సింగారంరాజ గంగయ్య

గ్రా॥ తొర్లికొండ, మం॥ జక్రానుపల్లి ఎంజెవి.

నివేదన

సాధునాం దర్శనం పుణ్యం
స్పర్శనం పాపనాశనమ్
సంభాషణం కోటి తీర్థం
వందనం మోక్షదాయకమ్!

అని పెద్దలమాట. సాధుపురుషులను దర్శించడం వల్ల పుణ్యం సిద్ధిస్తుంది. స్పృశించడం వల్ల పాపం నశిస్తుంది. వారితో సంభాషిస్తే కోటి తీర్థాలు సేవించినట్లు వారికి నమస్కరిస్తే మోక్షం లభిస్తుంది. అనిపై శ్లోకం తాత్పర్యం. అయితే నిజమైన సాధువులు, కపట సాధువులు-అనివారిలో రెండు రకాలవారున్నారు. పై శ్లోకం మొదటి రకం వారినుద్దేశించింది. శుష్క వేదాంతులు, బాధ గురువులు వ్యాపించిన యీ కాలంలో నిక్కమైన సాధువులను గుర్తించడం కష్టమే. అలా గుర్తించిన వారి జన్మధన్యం.

శ్రీ చిలివేరు రాజారాంగారు నిజంగా ధన్యులు. వారు కలియుగ శబరీమాతగా ప్రసిద్ధికెక్కిన శ్రీ శబరీమాత కరుణ కటాక్షానికి పాత్రులయ్యారు. శ్రీ శబరీమాతా కరుణ రసామృతం అనే పేరుతో అమ్మ చరిత్రను గూడా రచించారు. కొన్ని సంవత్సరాల క్రితం తెలంగాణాలో వేదాంత సభల సంధర్భంలో అమ్మను దర్శించుకునే భాగ్యం నాకు గూడా కలిగింది. భక్తులు తండోపతండాలుగా అమ్మను దర్శించి విరలా! విరలా అంటూ నామసంకీర్తనం చేసిన ఆమధుర క్షణాలు నాకు అమితానందం కలింగించాయి.

శ్రీ రాజారాం గారి మరో రచన " శ్రీ గురుచరిత్ర" సుప్రసిద్ధమైన గురుచరిత్రకు ఇది గేయకథానువాదం రచన మనోజ్ఞంగాసాగింది. వీరి యింకొక రచన ప్రస్తుత గ్రంథం " నాజీవన స్మృతులు" ఇది వారి ఆత్మకథ. ఇందులో దర్శించిన అనేక మహాత్ముల పరిచయాల్ని గూడ చూడవచ్చును. కర్మయోగి సాంబయ్య స్వామితో వారి కలయిక. సద్గురు శబరీమాతతో వారికున్న సాన్నిహిత్యం ఆధ్యాత్మికానుబంధం. మొదలైన అంశాలను యిందులో విపులంగా వివరించారు.

శ్రీ రాజారాంగారు ఇందులో తాము చేసిన యాత్రలను గూడా పొందుపరిచారు. అన్ని విషయాలను వున్నట్లు చెప్పడమే కాక దానిపై వ్యక్తిగతాభిప్రాయాలను గూడా వీరు

నిర్మోగమాటంగా ఎడనెడ పేర్కొన్నారు ముదావహం. ఇలాంటి ఆత్మకథలు సమకాలీన దేశచరిత్రతోపాటు సాంఘీక స్థితిగతులను గూడా తెలియజేస్తాయి. కాలాంతరంలో వీటివల్ల ఎంతో విజ్ఞానం సిద్ధిస్తుంది. ఇది ఆధ్యాత్మికానుభూతితో కూడిన ఆత్మకథ. అందువల్ల యిలాంటి గ్రంథాలు చదివితే తప్పక శ్రేయస్సును పొందుతారు.

తమ జీవితాన్ని ఆధ్యాత్మిక జిజ్ఞాసకు అంకితం చేసి పవిత్రం చేసుకుంటూ చక్కని రచనలు చేస్తున్న శ్రీ రాజారాం గారిని మనసారా అభినందిస్తున్నాను. వారి కలం నుండి యింకా కొన్ని మంచి గ్రంథాలు రావాలని ఆశిస్తూ.....

మీ

సముద్రాల లక్ష్మణయ్య

తేది. 16-11-2005, తిరుపతి.

అంకితం

బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి. ఆధిపత్య అగ్రకులాలను ప్రశ్నించి, కులమూలాల్ని వివరించిన తాత్వీకుడు. బడుగుల బ్రతుకుల్లో వెలుగు నింప నిరంతరం శ్రమించిన కృషివల క్రాంతికారి. అంబేద్కర్ మొదలు ఎందరికో ఆదర్శుడై గురుత్వం వహించిన మొదటితరం మేధావి.

బడుగులకు చదువెందుకని శాసించిన కాలంలో బడుగు స్త్రీలకు కూడ విద్య అవసరమని వెలుగెత్తి చాటి, స్త్రీ బడులను చరిత్రలో మొదటి సారి నెలకోల్పిన సంఘసంస్కర్త. పూలే అంబేద్కర్‌ల స్ఫూర్తితో బడుగులు ఉద్యమించి, రాజ్యాధికారం సాధించి సమసమాజ స్థాపన జరుగాలని, మహాత్మ జ్యోతిరావుపులే దంపతులకు భక్తితో ప్రణమిల్లి అంకితమిస్తున్నాను.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బాల్యం

నేను నందన నామ సంవత్సరం మాఘ శుక్ల ప్రతిపద తిది ఉత్తరాషాడ నక్షత్రం, మకరరాశి,వృశ్చిక లగ్నం (15-01-1953) గురువారం బ్రహ్మముహూర్తం 4-00 గంటలకు గ్రా॥ తొర్లికొండ మం॥జక్రాన్‌పల్లి జి॥ నిజామాబాద్ నందు జన్మించితిని. లేక లేక కలిగిన మగ సంతానం కావటంవల్ల సంక్రాంతి పండుగ రోజు మా యింట ఆనందం వెల్లివిరిసిందట. మా తల్లిదండ్రులు చిలివేరు నారాయణ-గంగాంబలు. మా తండ్రి కిష్టయ్య -బాజమ్మ దంపతులకు కడగొట్టు సంతతి.

మా యిల్లు ఎతైన బొడమీద ఉండడంవల్ల అందరికి మా తండ్రి " బొడమీది నారాయణ" అనియే సుపరిచితుడు. నాకు ఇద్దరక్కలు, ఇద్దరు తమ్ములు వారి సంతతిలో నేను మధ్యమున్ని. నలుగురు ఆడ సంతతి తరువాత కలిగిన మగ సంతానం కావడం వల్ల నన్ను ఎంతో గారాబంగా పెంచుకున్నారు. మా తండ్రి లేమి గల్ల కుటుంబంలో పుట్టినా స్వశక్తితో భూములు, భవంతులు సంపాదించి ఘనంగా బ్రతికిన ఘనుడు.

మా అమ్మ శ్రీరామచంద్రుని భక్తురాలు. ఆమెకు కొడుకు కలుగాలని తిరుగని క్షేత్రాలు, మ్రొక్కని దేవుల్లు లేరట. నేను అమ్మ గర్భానికి వచ్చినపుడు ఒక యుక్త స్వప్నం కన్నదట.

నాకు తెలిసి తెలియని వయస్సులోనే మా అమ్మ దైవ సంబంధ కథలు చెప్పేది. నిత్యం అమ్మచేసే దైవపూజలను గమనించేవాన్ని. నేను పుట్టిన తరువాత నా దేహమంతట పుల్లైనాయట. మా అమ్మమ్మ బొంబాయికి తీసుకుపోయి వైద్యం చేయించిందని చెప్పింది. నాకు ఆరేడేళ్లు వచ్చేవరకు ఎక్కువ కాలం ముంబాయిలోనే గడిపాను.

ముంబాయిలో నన్ను బడికి తీసుకపోయేవారు. మాకు పాలసీసాలు యిచ్చేవాళ్ళు నేను ఆ పాల సీసా కొరకు బడికి వెళ్ళేవాన్ని . ఇవి ఆరోగ్యరిత్యానే కాకా చిన్న పిల్లలను ఆకర్శించ బాగా పనిచేస్తాయి. నాకు జ్ఞాపక శక్తి మొండు.ముంబాయిలోని వులిగడ్డచాల్ అంత చిన్ననాడు తిరిగి ఆడుకున్న స్థలాలన్ని నాకు తీపి గుర్తులే. అటు తర్వాత కూడ వేసవి సెలవుల్లో నేను ముంబాయి వెళ్ళి మా అక్క వద్ద, లచ్చాయి వద్ద గడిపేవాన్ని. ముంబాయి నగరంతో నాకు అన్యోన్య బంధమే ముడవడివుంది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నాకు చిన్ననాటి నుండే ఎక్కడుంటే అక్కడే వుండే స్వభావం వుండేదట. నాకు నాలుగేళ్ళ పసి వయస్సులోనే జరిగిన ఒక ఆశ్చర్యకర సంఘటనను గూర్చి మా మేనమామ కీ॥శే॥ శ్రీ మామిడాల గంగారాంగారు యిలా వివరించారు. మా అమ్మమ్మ ఎంత ప్రేమ గలదో అంత కోపిష్టి కూడాను. మా అమ్మమ్మ కోప్పడితే నేను అలిగి యింట్లోనుండి వెళ్ళిపోయానట. నా కొరకు అందరు సాయంత్రం వరకు వెతుకుతునే వున్నారు. నేను మావాళ్ళు రాలేదని బిత్తర ముఖంతో ఏడ్వక వాళ్ళతో ఎప్పటిలాగా కలిసి వచ్చేశానట. ఇంత చిన్న వయస్సులో కించిత్తు కూడ దు:ఖ విచారాలు లేక, ఆకలి దప్పలమరిచి ఎలా ఉండగలిగాడని అందరుముక్కున వ్రేళ్ళేసుకున్నారట. నన్ను గూర్చి అక్కడున్నవాళ్ళను అడిగితే " ఈ పిల్లడెవరో కాని కొత్తపాత లేక పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఎక్కడబడితే అక్కడ కూర్చున్నాడే కాని అతనిలో భయంగాని, మా వాళ్ళు రాలేదనే ఆదుర్దాగాని కనిపించలేదని చెప్పారట.

నాటి నుండి నన్నొక కంటకని పెట్టుక వుండి జాగ్రత్త పడేవారు. దీనికి తోడు జగ్గసాగరం పంచాంగాల లింగయ్య తాత మా అమ్మమ్మ యింట్లోనే ఉండేవాడు. నా జన్మఫల పత్రిక వ్రాసి యిచ్చిన జ్యోతిశ్యుడు. యీయనే నాకు సన్యాసయోగమున్నదని, నన్ను జాగ్రత్తగా చూసుకోమని, మా అమ్మను హెచ్చరించాడని మా అమ్మ చెప్పింది. అందుకే మా అమ్మ నా చిన్ననాటి భక్తివైరాగ్యాలను గమనించి నన్ను వాటికి దూరంగా ఉంచే ప్రయత్నం చేసేది. ఈ తాతకు నేనంటే ఆయనంటే నాకు వల్లమాలిన ప్రేమ. అతని కాళ్ళకున్న పుల్లను తట్టి ఒక ఆట పట్టించేవాన్ని. ఒకనాడతడు నన్ను కొట్టాడు. నేను మొండి ఘటాన్ని నా ఏడుపును వూరుకోబెట్ట నాకతడు లడ్డొకటి కొని యిచ్చింది నాకిప్పటికి జ్ఞాపకమున్నది.

ముంబాయి నుండి మా అమ్మమ్మ వచ్చిందంటే మాకు రోజు పండగే. నేను 'యామపురం'లో అమ్మమ్మ వద్దే ఉండేవాన్ని. నేనంటే ఆమెకు చెప్పలేనంత ప్రేమ. అక్కడ ఏరు ప్రక్కన రేగుపండ్లు ఏరుకొనడం, గోదావరి నదిలో స్నానం చేయడం, నదీ తీరాన పండగ చేసుకోవడమంటే నాకెంతో యిష్టం.

మా అమ్మమ్మ తమ్ముని భార్య లచ్చాయికి నేనంటే ఎంతో ప్రీతి. ఆమెకు సంతానం లేదు. నన్ను పెంచుకోవాలని ఎంతో ఆశపడ్డది. వాళ్ళ అన్నలు గడుసువాళ్ళని మా తాతే వద్దన్నాడు. చిన్ననాడు నన్ను చూసిన వాళ్ళలో యామాపురం బింగి రాజన్న నా చిన్ననాటి చలాకితనాన్ని ఇప్పటికి (2004) జ్ఞాపకం చేసుకుంటాడని మా మేనమామ చెప్పాడు.

ఆర్మూర్‌లోని క్రింది బజార్ వీధులన్నీ ఒకేవిధంగా వుంటాయి. మా బంధువుల యింటికొరకు మా అమ్మ ఎంతవెతికినా దొరుకకుంటే అయిదేళ్ళ వయస్సులో ఉన్ననేను

చక్కగా వారింటికే తీసుకపోయానట. నా జ్ఞాపకశక్తికి అక్కడి వాళ్ళందరు ఆశ్చర్యపోయారట.

చిలువేరి రాజారాం తల్లి, మేనమామ మరియు కుటుంబ సభ్యులు

తల్లిదడ్రులు చిలివేరి నారాయణ, గంగమ్మ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

విద్యాభ్యాసం

అమ్మమ్మ అతి గారాబం వల్ల నన్ను కొంత ఆలస్యంగానే తొల్లికొండ పాఠశాలలో చేర్పించారు. పాఠశాలకు ముందు ఉత్తరాన నీటికాలువ, పంట పాలాలు, వెనుక దక్షణాన పేద్దకొండ, తూర్పున ఆటస్థలం పడమర ఊరుకు కొద్దిదూరంలో వున్న మా పాఠశాల ప్రశాంతతకు నిలయమై వుండేది. మేమంతా ఆరేడు తరగతుల వరకు చెట్ల క్రింద, గుడిసెల్లోనే చదువుకున్నాం. ముగ్ధమనోహర ఆనందకర బడి వాతావరణం నన్నెంతో ఆకట్టుకునేది.

ప్రకృతి ఆందాలకు పరవసించి పోవడం నాకు చిన్ననాటి నుండి వుంది. గుట్టలెక్కడం, చెట్లెక్కడమంటే మహా సరదా. ఆయా ఋతువుల్లో పంటచేండ్లలోని పండ్లను దక్కనీయక ఒక ఆట పట్టించేవాళ్ళం. చెట్ల యజమానులు మమ్మల్ని పట్టుకోను మా యిండ్లు చుట్టూ పరిగెత్తినా, వాళ్ళకు దొరుకకుండా పారిపోయేవాళ్ళం. కొండ బొరియల్లో వండల కొలది సీతాఫలాలను దాచి తినేవాళ్ళం. ఒకరు దాచినవి యింకొకరు ఎత్తుకపోయి తినడటం అదొక సరదా. నేను ఎక్కని బండరాళ్ళు దూరని గుహలులేవు.

అప్పటి చదువులు వానాకాలం చదువులు, బడిలోను, యింట్లోను వసతులు అంతంత మాత్రమే. తల్లిదండ్రులకు చదువురాదు. విద్యార్థులే వాళ్ళ బుద్ధితో వాళ్ళే చదువుకోవాలి. మాలాంటి కొంటె పిల్లల సంగతి అంతేమరి. నాల్గవ తరగతి వరకు ఎవరు చెప్పారో అంతగా తెలియదు. ఎవరికైనా బాగా కొట్టేవాళ్ళు, బాగాప్రేమతో చూసేవాళ్ళే గుర్తుకుంటారు.హన్మాండ్ల సార్ బాగా కొట్టేవాడు. చిన్నయ్యసార్ ప్రేమతో చూసేవాడు. పెంటోజీ సార్ అదోరకమైన మనిషి .మేం బడిలో చదివిందే చదువు. ఇంట్లో రాయక చదువక ఎప్పుడూ టీచర్లతో దెబ్బలు తినేవాళ్ళం. నాడు చేసిన తప్పకు నాకిప్పటికి రాతలో తప్పలు దొర్లుతుంటాయి.

మేము 5వ తరగతి చదువుతున్నపుడు మా పాఠశాల నుండి సాంబయ్య సార్ బదిలీయైనాడు. మాకన్న పెద్దతరగతి విద్యార్థులందరు ఏడ్చారు. నాటి గురు శిష్యుల ప్రేమానుబంధాలు అలాగుండేవి. నేటి కాల వైపరిత్యం చెప్పతరమా!

మాకన్న పదేళ్ళ ముందు విద్యార్థులను ఉపాధ్యాయులు భయంకరంగా

శిక్షించేవారు. అవి తలుచుకుంటేనే భయంతో గడగడ వణికిపోతాం. మమ్ము తీవ్రంగా కొట్టేవారు కాని అంత భయంకరంగా కాదు. కొందరు ఆ దెబ్బలకే బడిమానేసేవారు. నేనెన్నడు బడి మానాలని తలంచకపోవడానికి కారణం బడి అంటే యిష్టపడడమే, చదువకున్నా పాఠం బాగా వినేవాన్ని అందుకే నేనెన్నడు ఫేల్ కాలేదు,

ఊరి ప్రక్కన పారే నిజాంసాగర్ కెనాల్లో స్నానమాడడమంటే పిల్లలందరికి ఎంతో సరదా. ఎండాకాలం వచ్చిందంటేచాలు. మేమంత గుర్రం బావిలోను, పెద్దమోట్ల బావిలోను పెద్ద చెరువులోను నిత్యం రెండు మూడు సార్లు స్నానమాడేవాళ్ళం.

నేను పదవ తరగతి (1970)వరకు మా ఊళ్ళోనే చదువుకున్నాను. నాకు ఆట పాటలంటే మరీ యిష్టం. మాలగుట్ట మీద, రాత్రుల్లు వీధుల్లో కబడీ మున్నగు ఆటలు ఆడేవాళ్ళం. జాతీయ పండుగల్లో నాకెన్నో బహుమతులు వచ్చేవి. నాకు అన్ని ఆటలు ఆడడం వచ్చు. కాని కబడ్డి, వాలీబాల్, క్రికెట్ అంటే బాగా యిష్టం. బాగా ఆడగలనుకూడా. ఆరేడు తరగతుల వరకు సైవ బుచ్చిరాములు యింట్లో మేమంతా నాటకాలు వేసేవాళ్ళం. 15 ఆగస్టుకు నేను గోపిక వేషం వేశాను. దుర్యోధన మున్నగు విలన్ వేషాలు కూడా వేశాను.

ఇంటర్ మొదటి సంవత్సరంలో మేము కొమ్ములు తిరిగిన డిగ్రీ మొనగాళ్ళను కబడ్డి, వాలిబాల్ ఆటలలో నూనుగు మీసాల నూతన కుర్రోళ్ళం ముడు చెరువుల నీళ్ళు తాగించి గెలిచాం. జట్టులో లేట్ గంగాధర్ వార్డెన్ నేను మాత్రమే మంచి ఆటగాళ్ళం. ఇదో గొప్ప విజయం. కళాశాల జోనల్ ఆటలపోటీల్లో నేను ఎన్నికైనాను.

నేను ఆటకాని, పాటకాని, పనికాని, ఏదైనా సరే మనస్సు పెట్టి పరిశీలిస్తే చాలు అట్టే పట్టేస్తాను. ఆడిపాడి చేసి చూపుతాను. భగవంతుడు నన్నిలా ఎందుకు చేశాడోకాని దేనిలో పరిపూర్ణత లేదు. సూక్ష్మగ్రాహి నా ప్రియాతి ప్రియతమ గురుదేవులు కీ॥శే॥ సి.బి.గంగారాం. బ్రహ్మణ్‌పల్లిగారు తరచూ నన్ను గూర్చి" నీవు "జాక్ ఆఫ్ ఆల్ మాస్టర్ ఆఫ్ సన్ రా"! అని అంటూ ఉండేవాడు. నాకతడు నాటక దర్శకుడే కాదు దార్శనికుడు. ఆదర్శ గురుమూర్తి.

మా అమ్మ దైవభక్తురాలు కావడం వల్లను, భాగవతాది కథలు వినడం వల్లను అలా మనమెందకు కాకూడదని తీవ్రంగా ఆలోచించేవాన్ని. నేను ఐదారు తరగతుల వరకు తీవ్ర దైవచింతనలో మునిగే వున్నాను. నాటకాలు చూడడమంటే నాకు కడుప్రీతి, ఊరుకు ముందు స్థలమాక్రమించుకొని కూర్చునేవాన్ని.

నేను చీకటి గదిలోనో, అడవిలో చెట్టు క్రిందో ఎవ్వరూలేని ఏకాంత స్థలంలో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బుద్ధినిలా కూర్చొని తపస్సు చేసేవాన్ని. ఇలా మూడునాల్గేండ్లు కొనసాగింది. అమ్మకంట బడితే ఆందోళన చేందేది. మా నడిపి నాన్న కుమారునితో సాంగత్యం పెరిగింది. క్రమంగా నా దిశ మారింది. దశ తప్పింది. నేను పదవ తరగతికి వచ్చేసరికే వాసనలు నన్నావరించడం వల్ల దైవానికి అందనంత దూరమైపోయాను. ఇలా 1967 నుండి 1988 వరకు మహత్తును మరిచి మాయకు పూర్తిగా దగ్గరైనాను.

ఏకాగ్రత లోపించడం వల్ల 1967 నుండి 1970 వరకు చదువు సంధ్యలు సక్రమంగా సాగలేదు. 7వ తరగతి వరకు నాకు గణితమంటే ఎంతోభయం, అందులో పాసవ్వాలంటే తలప్రాణం తోకలోకి వచ్చేది. యాత్రలవల్ల మానసిక వికాసం ఏర్పడి క్రమంగా పుంజుకున్నాను. అటు తరువాత లెక్కలన్నీ చేయగలిగాను.

అది 1967వ సంవత్సరం కావచ్చును. మాగున్నమామిడి చెట్టు దగ్గర చింతచెట్టొకటుండేది. నేను కీ॥శే॥ ఏ. నారాయణ యిద్దరం చెట్టెక్కి కొంగ గృడ్లకై వెతుకుతున్నాం. అప్పడే పుట్టిన కొంగ పిల్లొకటి మాకంటబడ్డది. దాన్ని మా స్వంతం చేసుకొను దారంతో చెట్టుకొమ్మకు కట్టేశాం. తెల్లవారి చెట్టెక్కి చూసే సరికి ఆ పిల్ల చెట్టుకు వ్రేలాడి చచ్చిపడివున్నది. అదెంత విలవిల తన్నుకొని చచ్చిందో ఆ దృష్యం నా హృదయాన్ని కుదిపేసింది. నేనెంతో బాధ పడ్డాను.

నేను మిత్రుల ప్రోద్భలంతో చిన్న చిన్న దొంగతనాలు చిలిపి పోకిరిపనులను చేసేవాన్ని.నాకుగా నేను వాళ్ళనెన్నడు ప్రోత్సహించలేదు. మిత్రుల కుతుహలం కొద్ది సహవాస దోషంతో తప్పిదాలను చేసి బాధపడేవాన్ని. ఈ సహవాస దోషమే నన్ను దైవానికి దూరం చేసింది కూడాను.

నా ఉన్నతికి మా నాన్నగారు బాధ్యతాయుతంగా ఎంతప్రేమ చూపేవాడో, అనవసర విషయాలో అంతకఠినంగా కూడ వ్యవహరించేవాడు. మా నాన్న పిల్లలనెలా పెంచాలో కీలెరిగిన ఉపాయశీలి. ఆయన నుండి మనమెంత నేర్చినా అతనికి సాటిరాం. నా అవసరాలు తీర్చుకోను కూలిపనులు కూడ చేశాను. "మీరున్నవాళ్ళు మీ పిల్లడు కూలికెళ్ళడం మీకు అవమానకరం కాదా! "అని మా నాన్నను ఎవ్వరు ప్రశ్నించినా ఆయన " పిల్లలకు డబ్బువిలువ, కష్టంవిలువ తెలిసిరావాలి. వాడు లంగతనమొ, దొంగతనమొ చేయడం లేదుకదా" అని వాళ్ళతో గంభీరంగా అనేవాడు. అందుకే మా నాన్న నన్ను పాలం పనులకు పురమాయించేవాడు. ఆయన దృష్టిలో పనే దైవం. వేసవిలో బీడీలు చేసిన డబ్బులతో నాకు నచ్చిన దుస్తులు కొనుక్కునేవాన్ని.

నిత్యం మధ్యం మాంసాదులు సంమృద్ధిగా వుండే మా యింట్లో నాన్నగారు మాకు మధ్యం (కల్లు) 10వ తరగతి వరకు అలవాటే చేయలేదు. అటు తర్వాత కొడుకులను తనతో సమంగా కూర్చోబెట్టుకుని త్రాగుతూ త్రాగించాడు.

పెద్దల సలహాతో ఆర్మూర్ కళాశాలలో ఇంటర్ బై.పిసి. లో చేరాను. తొర్లికొండ నుండి రోజూ సైకిల్‌పై కళాశాలకు వెళ్ళి వచ్చి ఇంటర్ పూర్తి చేశాను. చివరి పరీక్షలకై ఆర్మూర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకున్నాం. బాల్కొండ కేశవదేవ్, వేల్పూర్ సురేష్‌తో కలిసి ఉన్నాను. పరీక్షల్లో పరీక్షపత్రాలన్నీ లీక్ అయినవి. పుస్తకాలు చూసుకుంటూ పరీక్షలు రాసినాం. ఇది మామూలే. అయినా మా కాలేజి నుండి ఎవ్వరు మొదటి శ్రేణిలో పాస్ కాలేదు.

పరీక్షా దినాల్లో నేను జంబిహనుమాన్ మందిర గుహలో చదువుకునేవాన్ని అక్కడొక సాధువు ఉదయం నుండి సాయంత్రం వరకు గంటల కొద్ది శీర్షాసనం వేసి పైన పద్మాసనం వేసుకొని తపస్సులో నిమగ్నమై ఉండేవాడు. నిత్యం స్వామి ప్రక్కనే తపస్సునందున్నా ,ఆయనను నేనే వివరాలను అడుగలేదు. నేనెన్నడు పట్టించుకోలేదు. నేనెంత దైవానికి దూరమై ఉన్నానో ఈ ఒక్క ఘటనచాలు. కళ్ళున్నా చూడలేని స్థితినాది. అవసరం లేనిది ఏదైనా మనస్సు నుండి త్రోసేయబడుతుంది. అవసరమున్నదానికై మనస్సు వెంపర్లాడుతుంది. అస్వామికి చాన్నాళ్ళకు తలకు రక్త తీవ్రత హెచ్చి దేహంచాలించాడని మిత్రుని ద్వార తెలిసింది.

నేను ఆవేశపరున్ని ,అమాయకున్ని , దౌర్జన్యాలను సహించక ఎదిరించేవాన్ని. ఇంటర్ చదువుకున్న రోజుల్లో చిరిగి పోయిన పాతబడిన శ్రీశ్రీ మహాప్రస్థానం కవితా సంపుటి నా చేతికెలా అందిందో వెతుకబోయే తీగ కాలికి తగిలినట్లయింది. శ్రీశ్రీ యే నా అభిమాన కవియైనాడు. బడుగు బలహీన వర్గాలపై చూపుతున్న నాయకుల ప్రేమ కపటమైయిందని అవి మొసలి కన్నీళ్లేనని నేను చిన్ననాడే గ్రహించాను. వాళ్ళనెదిరించాను. నావల్ల మా కుటుంబానికి కొన్ని ఇబ్బందులు కూడ కలిగాయి.

మా కుటుంబంలో ఎవ్వరు పెద్దగా చదివిన వాళ్ళెవరూలేరు. ఇంటర్ తరువాత ఎందరినో సలహలనడిగి 1973లో హైదరాబాద్‌లోని డి.హెచ్.యం.ఎస్. హోమియో వైద్యకళాశాలలో చేరాను. కాని నేనొకటి తెలిస్తే ధైవమొకటి తలచింది. చదువు అర్థాంతరంగా ముగిసింది.

మా ఊరి నుండి డిప్లామా తెలుగు పరీక్షలకై రుసుము చెల్లించ హైదరాబాద్ కచ్చారు. వాళ్ళకు నేను తోడుగా ఉంటానని ఎంచి నాతో బలవంతంగా పరీక్ష రుసుము

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కట్టించారు. పరీక్షలు రానేవచ్చాయి. నేను పుస్తకాలు కొనలేదు. రాత్రంతా వాళ్ళ పుస్తకాలనే చదివి పొద్దంతా పరీక్షలు వ్రాసి వచ్చేవాన్ని. పరీక్షలు బాగా రాశాను. కాని ఒక పేపరు చదివినవి రాకపోవడంతో పరీక్ష బాగా రాయలేదు. కాని ప్రశ్నలేవీ వదులక ఏదో తోచిన జవాబులు రాసివచ్చాను. ఏం రాశానో నాకే తెలియదు. తప్పతానని అనుకున్నాను. అందరు తప్పారు. ఇద్దరం మాత్రమే పాసైనాము. విధి ఎంతటి విచిత్రమైంది. బ్రతుకు తెరువు కొరకు ఆశపడ్డవాళ్ళను కాదని నన్ను అక్కున చేర్చుకొని అందలం ఎక్కించింది. సరదాగా వ్రాసిన పరీక్షలో 1974లో పాసైనాను, ఇదే నా జీవన సారథియై ఉద్యోగ యోగాన్ని ప్రసాదించింది.

ఎస్. గంగాధర్, జి. నారాయణరెడ్డి, జనార్ధన్‌గౌడ్, బ్రహ్మయ్య, ఎ. నారాయణ, సుధర్శన్‌రెడ్డి, ధర్మరాజ్, ముత్తెన్న, ఇ.నర్సయ్య, ఎస్.రాములు వీళ్ళందరు నా బాల్యమిత్రులు. స్నేహమే లోకంగా గడిపేవాళ్ళం. ఇంటర్ తరువాత బ్రాహ్మణపల్లి శ్రీనివాస్, గడ్డం హన్మాండ్లు, ఎస్,గంగాధర్, జనార్ధన్‌గౌడ్,పదేళ్ళవరకు ఆప్తమిత్రులుగా కొనసాగారు. మేమంతా గంటల కొద్ది ముచ్చటించుకొంటూ కాలం గడిపేవాళ్ళం. మా మిత్రుత్వం పదేళ్ళ వరకు కొనసాగింది.

1975లో ఉద్యోగం దొరకడంతో డి.హెచ్.యం.ఎస్. రెండవ సంవత్సర కోర్సు పూర్తిచేసి మానేశాను. 1980లో పూర్వవిద్యార్థులందరికి చివరి అవకాశ మిచ్చారు. నేను పరీక్షలు వ్రాసి డి.హెచ్.యం.ఎస్. పాసై పట్టాపొందాను. ఇండియన్ మెడిసిన్‌లో నా రిజిష్టర్ నెం.1467. నేను డాక్టరయ్యాను. ఈ ఏడాదిలోనే నేను టి.టి.సి. ట్రైనింగు హైదరాబాద్‌లో పూర్తిచేశాను. ఇలా నేను డిప్లామా కోర్సులన్నింటిని పూర్తి చేశాను. 1995 వరకు పై చదువులకై నేనెట్టి ప్రయత్నం చేయలేదు. వైద్యం బాగా నడవడం కూడ ఒక కారణమే. నాకెందుకులే అనిపించింది. గౌరవనీయులు శ్రీ ఏ. సూర్యప్రకాశ్ ప్రిన్సిపాల్ గిరిరాజ్ కాలేజ్ గారి ప్రొత్సహంతో నేను 1995లో బి.ఏ.లో ప్రథమ శ్రేణిలో పాసైనాను. వీరి సహకారం వల్లే రెడియో స్టేషన్‌లో కూడ కవితలు, గేయాలు, ప్రసంగవ్యాసాలు చేయగలిగాను.

అదే వూపుతో 1998లో యం.ఎ. తెలుగులో పరీక్షలు రాశాను. మిత్రుని ప్రోద్బలంతో టైటానిక్,“ దగ్రేట్ ఎస్కేప్” ఇంగ్లీషు సినిమాలు చూశాను. ఈ క్షణంలో ప్రాణాలు పోతాయనే ప్రమాదంలో మానసిక శారీరక పరిస్థితులు ఎలా ఉంటాయె తెలియజేసే యధార్థ చిత్రమిది. మన భారతీయ చిత్రాలు కృత్తిమంగా ఉంటాయి. అందుకే రానించవు.

అమ్మ ఆశిస్సులతో యం.ఏ. పరీక్షలో నేను ప్రథమ శ్రేణిలో 64% పాసైనాను. ఇంతకు పూర్వం నేను అన్నింటిలో రెండవ శ్రేణిలోనే పాసయ్యేవాన్ని. ధ్యాన్నం వల్ల చిత్తం ఏకాగ్రత పొందడమే దీనికి కారణం. “ఆంధ్రుల పెళ్ళిలు” అనే అంశం మీద పరిశోధన చేసి

(పి.హెచ్.డి) డాక్టరేట్ పొందాలని ఆశ ఉండేది. ఇతర కారణాలు ఆరోగ్యరిత్యా చేయలేక పోయాను. నేను పొందాలేని డాక్టరెటును నా కుమారుడు రవికిరణ్ సాధించి నన్ను సంతోషపెట్టాడు.

1996 డిసెంబర్ నెలలో బి.ఏ. సర్టిఫికేట్ కొరకై విశాఖ వెళ్ళాను. మార్గ మధ్యలో వున్న అల్లుడు కాళిచరణ్‌ను రాజమండ్రిలో కలుసుకున్నాను. అంతదూరం వెళ్ళినా పనికాలేదు. ఆ దుర్మార్గపు గుమస్తా తన సీటులో ఒక్క గంట కూడా కూర్చుండి పనిచేయలేదు. చివరికి దినమంతా సతాయించి ఇంటికే పంపాను పొమ్మన్నాడు. సకాలంలో వచ్చి ఉంటే నాకు వేయి రూపాయలు తగలాడేవి కావు. ఇది దొంగల రాజ్యం ఇది దోపిడి రాజ్యంకదా!

డా॥ రవికిరణ్, శృతి కుటుంబ సమేతంగా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఉద్యోగ పర్వం

ఉద్యోగం పురుష లక్షణమన్నారు పెద్దలు. జాతక రీత్యా నాకు ఉద్యోగ యోగమున్నదన్న మా అమ్మ మాట అక్షరాల నిజమయింది. డాక్టరవ్వాల్సిన నేను చిత్రంగా బోధకున్నయ్యాను. నాతోటివాళ్ళులఃనాకన్నపెద్దవాళ్ళు కొందరికి ఉద్యోగాలు వచ్చినా, అవకాశాన్ని పోగొట్టుకున్న వాళ బ్రతుకులు ఎంతో దుర్భలంగా సాగుతున్నాయి. వీటికి కారణం ప్రారబ్దబలమే.

1975లో డి.హెచ్.యం.ఎస్. రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు వ్రాసి సెలవుల్లో ఇంటికచ్చేశాను. అధ్యాపక ఉద్యోగాలకొరకు నిజామాబాద్‌లో డి.ఎస్.సి. ఏర్పాటు చేశారు. సరదాగా వెళ్ళి ఇంటర్వుకు హజరైనాను. మా వైద్యకళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చుమని మేము సమ్మెచేశాం. కావాలనే యాజమాన్యం చాలామందిని ఫేల్ చేసింది. నేను ఫేల్ అయినానని తెలియగానే మనస్సు మార్చుకొని ఉద్యోగం వేటలో పడ్డాను. ఎందరెందరినో కలిసి ప్రయత్నించాం. కాని మా నాన్న మిత్రుడు శ్రీ లింగారెడ్డి సలహాతో మా వూరి జనార్ధన్‌రెడ్డి గారిని ఆశ్రయించాం. అతని దయవల్లే నాకు 8 తెలుగు పండిత ఉద్యోగాల్లో క్లియర్ వెకెన్సితో ముప్కాల్ పాఠశాలలో తేది. 25-01-1975 శనివారం నియుక్తునై ఉద్యోగంలో చేరాను. శనివారం మంచివారం కాదని మా అమ్మకు భయం చాల శుభకార్యాలు నాకు శనివారమే జరుగడం గమనించదగ్గ విశేషం.

తెల్లవారే 26 జనవరి పండుగ అప్పటికప్పడే ఒక ఫోక్ డాన్సు విద్యార్థులలో వేయించాను. గ్రామస్థులు, ప్రధానోపాధ్యాయులు ఆనంద పడుటేకాక ఆ డాన్సుకు ప్రథమ బహుమతినిచ్చి మెచ్చుకున్నారు. నాలో దాగి ఉన్న అభినయాది కళలు వికసించాయి. ముప్కాల్, బాల్కొండ, అర్గుల్, తొర్లికొండ గ్రామాల్లో ఎన్నో పాఠశాలలో విద్యార్థులతో నాటకాలు వేయించాను.

విద్యార్థి దశలో సామాన్యశాస్త్ర పాఠాలు అర్థంకాక అవస్థపడిన రోజుల్లో బోధించడమంటే యింతటి కష్టమయిందా? నేను టీచరునైతే విద్యార్థుల మనస్సులో నిలిచిపోయే, లాగ బోదిస్తా! అని మనస్సులో నేననుకునేవాన్ని. ఆ కల నేరవేరదనుకున్న నాకు భగవంతుడు చక్కని సదవకాశాన్ని కలిగించాడు. నేను ఉద్యోగంలో చేరిన ఏడాదిలోపే

సామాన్య ఉపాధ్యాయుడు బి.ఇ.డి. ట్రేనింగుకై వెళ్ళడం. శ్రీ సుబ్రమణ్య శర్మ ప్రధానోపాధ్యాయులుగారు నాకు IX కెమిస్ట్రి, 8వ తరగతి సామాన్య పిరియడ్సు ఇచ్చి నా చిరకాల వాంఛను తీర్చిబ్రోచాడు. నా బోధనను గమనించిన మా ప్రధానోపాధ్యాయులు నన్నుమెచ్చుకుంటూ మీరు సామాన్యశాస్త్ర టీచరేగాని, తెలుగు టీచరువు కావు" అని అన్నారు. తరువాత భాషపై దృష్టిసారించి తెలుగుభాషలో కొంత ప్రావిణ్యాన్ని పొందాను. నేను చలం, శరశ్చంద్ర, సాహిత్యాలను చదివి ఒంట బట్టించుకున్నాను. నేను స్త్రీ వాదిగా మారాను ఆ స్ఫూర్తితోనే నేను అబల గీతాలు గేయ సంపుటిని కూడ రాశాను. ఆసంపుటిని పోగొట్టుకున్నానను. డి.టి.పి చేయలేకపోయాను.

నా వైద్య విద్య మధ్యంతరంగా ముగుస్తుందని మా అమ్మకలగన్నది. అదే నిజమయింది. అది నామంచికే జరిగింది. ఉద్యోగం కొరకు 600రూపాయలు ఖర్చయినాయి. నా మొదటి జీవబత్యం 265 రూపాయలు మాత్రమే. అనుభవజ్ఞులైన ప్రధానోపాధ్యాయులు శ్రీ సుబ్రమణ్యశర్మగారి వద్ద పనిచేయడం వల్లనాకు పని విలువ తెలిసి వచ్చింది. అన్నగారు రామంద్రారావు టి.పి.నాకు కవితా రచనలో మెలుకువలు నేర్పాడు. ఇలా ముప్కాల్ పాఠశాలకు బదిలీయైనాను. సహచరిణి సహకారం సరిగా లేకపోవడం వల్ల నేనక్కడ నివాసముండలేక పోయాను. ఈ గ్రామ విద్యార్థుల వినయవిదేయతలు నన్నిప్పటికి ఆశ్చర్యపరుస్తాయి.

అర్గుల్ గ్రామంలో నా రెండవ మజిలి మొదలయింది. ఇక్కడే నివాసముండి వైద్యం చేశాను. ఇక్కడే నా ఆర్థిక ఆద్యాత్మిక పురోభివృద్ధి మొదలయింది. ఈ మజిలియే నా జీవితంలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది. దిశను మలుపు తిప్పి దశనే మార్చేసింది.

మా అమ్మ 1982లో మరణించడం 1983లో రెండో పెళ్ళి చేసుకోవడం ఒకదాని వెంట ఒకటి జరిగిపోయాయి. 1985లో నా స్వంత రచన " ఆక్రందనగీతాలు" కవితా సంపుటి అచ్చువేయించాను. ప్రింటర్ మంచివాడు దొరుకక ఎంతో ఇబ్బందిపడి కోర్టు వరకు పోవలసివచ్చింది. విశ్వనాథం అన్నలను కేసులో యిరికించి వాళ్ళను బాధపెట్టాను. క్షమింతురుగాక. 1988 వరకు వైద్యం ద్వార ఓ మోస్తారుగా డబ్బు సంపాదించాను.

1989లో వైద్యం కొరకు లక్ష్మాపురం వెళ్ళినపుడు అవదూత చిప్ప మహారాజును దర్శించుకునే భాగ్యంకలిగింది. వారి చల్లని చూపుతో నాలో కాటిన్యం తొలిగి దైవం వైపు మరిలాను. దీనికి తోడు అక్కయ్య కామినేని కృష్ణకుమారి గారిచ్చిన శిరిడీసాయి సుచరిత్ర గ్రంథపఠనం నన్ను పూర్వస్థితికి లాగింది. సాయితో నాకున్న పూర్వ సంస్కార బంధమే

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కావచ్చు. అప్రయత్నంగా నా కళ్ళనుండి అశ్రుధారలైపారేవి. అదేలోకంగా మునిగి చదివేవాన్ని . సాయి అనుభూతులతో తదాత్మ్యం చేందేవాన్ని . నాపై సాయి పరమభక్తుడు ఎక్కిరాలు భరద్వాజగారి ప్రభావం కూడ ఉంది. నాటినుండి వైద్యం పై ధ్యాస తగ్గి దైవంపై గురి కుదిరింది.

1989 నుండి 1992 వరకు వరుసగా శిరిడిసాయి దర్శనం. అమ్మ శబరీమాత తొలిదర్శనానికే పాద తీర్థప్రాప్తి, రాజస్థానియాత్రలో విందా్య పర్వత దివ్యానుభూతి ఒకదానివెంబడి ఒకటి జరిగిపోయాయి. అదే సమయంలో అర్గుల్ పాఠశాల నుండి ఉత్తనూరు పాఠశాలకు బదిలీయగుటవల్ల అర్గుల్ గ్రామంలో కొన్ని దినాలుండి 1992లో ఆర్మూర్ గ్రామానికి మకాం మార్చాను. ఇదినాకు మూడవ మజిలి.

1991లో ఉత్తనూరు నుండి ఆలూర్ పాఠశాలకు బదిలియై రెండేళ్ళు పనిచేశాను. డిప్యుటేషన్‌పై ఆర్మూర్‌లోను, చేపూర్‌లోను మూడేళ్ళు పనిచేశాను. 1995లో నేను మంథని గ్రామానికి బదిలియైనాను. ఇక్కడే నేను బి.ఏ. &యం.ఏ. పరిక్షలిచ్చి పాసైనాను. 1996లో ఎన్నడు రానన్ని నిందలు వచ్చాయి, నేనేది మాట్లాడినా తప్పగానే భావించుకున్నారు. ఇది మౌనవ్రతానికి పరీక్షలా? ఇది ప్రారబ్ధ కర్మేనని నవ్వుకున్నాను. ప్రతి పాఠశాలలో సన్నిహిత మిత్రులు లేకున్నా సమభావ స్వబావులుండేవారు. ఒక్కరిద్దరు అన్ని పాఠశాలలో వ్యతిరేకులున్నా మరీ అంత తీవ్రంకాదు. నా సర్వీసులో మంథని పాఠశాలలో పి. నర్సిములు అంతటి అసుయాపర మూర్ఖున్ని నేనెప్పడు చూడలేదు. వాడు నీడలా వెన్నంటె పిశాచం. నాపై లెక్కలేనన్ని నిందలు మోపాడు, పంచాయతి పెట్టించాడు. అందరు అతన్నే అన్నారు. సత్యవంతుల మీదనిందలు వేస్తే వూరికేపోవు.

మా తమ్ముడు నన్ను కోప్పడ్డపుడల్లా ఏదో అపశకునం అశుభం జరిగేదని మా అక్క అన్నది. ఇది సూక్ష్మ సంకేతం అందరు గుర్తించలేరు. ఒకరోజు కాకుంటే యింకోరోజైనా సత్యం తెలుసుకుంటారని నేను మౌనంగా ఉండేవాన్ని అదే నిజమయ్యేది.

తేది. 9-9-98 ప్రమోషన్ లిస్టులో నాపేరు లేనందున జెడ్‌పి నిజామాబాద్‌కు పోయాను. కుక్కకు బొక్కాశ కదా? మళ్ళీ రాయించుకున్నాను. ప్రమోషన్ మీద బాల్కొండకు బదిలీకావాలని ఆశపడ్డాను. కాని నేను తేది. 28-11-98నాడు జెడ్‌పి ఏరుగట్ల పాఠశాలకు బదిలియైనాను. నేను రాంపూర్‌లో 1999 నుండి 2002 వరకు నివాసమున్నాను. ఇదినా నాలుగో మజిలీ, ఇక్కడ నా ఆధ్యాత్మికోన్నతి కలిగింది. గంగాస్నాన ఫలాలు ఎన్నెన్నో పొందాను.

చిన్ననాటి నుండి నేను ఆడిపాడి చదువుకున్న నా స్వ గ్రామానికే బదిలియై తేది. 07-08-2002లో వచ్చాను. నేను నా తల్లిదండ్రుల సద్గురుదేవుల ఋణం కొంతైనా తీర్చుకున్నాను. ఇపుడు జన్మభూమి ఋణం తీర్చుకుంటాను. నేనెప్పడో బదిలీ కావలసింది. అప్పడేతై ఈ తొల్లికొండ పాఠశాలకు వచ్చేవాన్ని కాదు. కౌన్సిలింగులో నాది చివరి 30వ నెంబర్ ఆర్మూర్ ప్రాంతవాసులెవ్వరు లేనందున నాకీ గ్రామం లభించింది. దైనికైనా సోచుక పుట్టాలి. ఏది జరిగిన మన మంచికే అనుకోవాలి.

నేనెవ్వరికి ఆదర్శవంతున్ని కాకపోయినా, విద్యార్థులకెన్నడు ఏ అన్యాయం చేయలేదని మాత్రం నా ఆత్మసాక్షిగా చెప్పగలను. ఎందుకంటే అన్ని ప్రభుత్వ సంస్థల్లో పనిచేయక జీతాలు తీసుకునేవాళ్ల సంఖ్య దినదినం పెరుగుతూనే ఉంది. ఇంకొన్ని సంస్థలున్నాయి. ఎన్నేళ్ళయినా లంచం యివ్వందే పనేచేయరు. అందరూ దోపిడి దొంగలే. ఎవరికి ఎవరు బాధ్యులుకారు. సామాన్యుల మొర అరణ్యరోదనే,ప్రయివేటు పరమంటే మండిపడుతారు. ఉన్నంత మాటంటే వులిక్కిపడుతారు. ప్రజాసామ్య పాలన అన్నింటికన్న అధమపాలన అని వూరికే అనలేదు ప్లేటో మహాశయుడు.

ఎన్నో వ్యయప్రయాసల కోర్చి 24ఏళ్ళ యిక్రిమెంటు ప్రాసిడింగ్ పొంది బిల్‌చేసి జడ్‌పికి పంపుతే లంచమివ్వలేదని రాంస్వరూప్ ఆడిటర్ బిల్‌పాస్ చేయక నాలుగేళ్ళు తొక్కిపెట్టాడు. పి.ఇ.టి. నర్సిములుకు వేయిరూపాయలు లంచమివ్వకుంటే నాల్గువేలు కట్‌చేసి పంపుతానని బెదిరించాడట లంచమిస్తేనే డబ్బులిచ్చాడని అతడు చెప్పాడు. వీళ్ళు అనుమతి పత్రంగల దొంగలు కారా? ఇది దొంగల రాజ్యం కదా? ఇది దోపిడి రాజ్యం కాదా? పెరెన్నికగల పది అవినీతి దేశాల్లో మన దేశమొకటని దినపత్రికలో చదివాను. అవినీతి లంచ గొండితనాన్ని ఎండగట్టిన డా॥ బోయి భీమన్న కవితా నంపుటి " గుడిసెలు కాలిపోతున్నాయ్" నాకు బాగా నచ్చింది. మీరూ చదువండి. మన దేశ ఘనకీర్తి తెలుస్తుంది. ఈ పుస్తకానికి కేంద్రసాహిత్య ఆకామి బహుమతి కూడ లభించింది. ఈ అధికారి అధికారధన బలాలున్నాయని నన్ను ముప్పతిప్పలుపెట్టాడు. మానసికంగాను, శారీరకంగాను క్షోభకు గురిచేశాడు. ఇలాంటి దుర్మార్గులను ఏ కోర్టులు శిక్షిస్తాయి. అసలు వీళ్ళు పట్టుబడతారా? న్యాయాధికారులే లంచం తీసుకుంటున్నారని ఓ పత్రిక రాసింది. కంచెనే చేను మేస్తే ఇక ఈదేశాన్ని ఆ భగవంతుడే కాపాడాలి.

2003లో సహృదయ దయామూర్తి శ్రీ కేదార్‌నాథ్ హెచ్‌యం. తొల్లికొండగారు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సానుభూతితో పరిశీలించి ప్రమోషన్ ప్రొసిడింగ్ యిచ్చి వేతనాన్ని స్థిరికరింపచేశాడు. జడ్పి దత్తాద్రిగారు కూడ సహకరించాడు. వీరికి నా ధన్యవాదాలు.

ఏ విద్యార్థికైనా పది సంవత్సరాల సెకండరీ విద్యాదశలో ఎందరో ఉపాధ్యాయులు తారసపడుతారు. తన బోధనా పటిమ, సచ్ఛీలత ద్వారా విద్యార్థుల మనస్సుల నాకట్టుకొని హృదయంలో ముద్రవేయగల కొందరే వారివారి స్మృతి పథంలో నిలిచిపోతారు. ఇలాంటి యోగ్య గురువులే వందనీయులు పూజనీయులున్నూ.

నా గూర్చి నేను చెప్పకోగూడదుగాని నేను బోధించిన అన్ని పాఠశాలల్లో నాకభిమానులున్నారు. నేను మొట్ట మొదట పనిచేసిన ముప్కాల్ పాఠశాల విద్యార్థిని అనుభూతి నన్నెంతో చకితుల్ని చేసింది. 1977లో నేను ఆ అమ్మాయికి 7వ తరగతిలో బోధించాను. ఇరువదేండ్లు గడిచి పోయాయి.

నేను పనిచేస్తున్న ఆలూర్ పాఠశాలకే ఆ అమ్మాయి తండ్రి పి.జి. హెచ్.ఎం. శ్రీ భాష్యకారులు గారు బదిలియై వచ్చారు. ఆమె ఇంజనీర్ ఉద్యోగం చేస్తున్నది. ఆ అమ్మాయి నన్నుగూర్చి వాళ్ళనాన్నతో " ఆ రాజారాం సార్ ఎక్కకున్నాడు? ఎలాగున్నాడు? అని కుశలమడిగిందని హెచ్.యం గారు నాతో చెప్పాడు. ఆయన యింకా యిలా అన్నాడు. " ఒక విద్యార్థిని ఒక సామాన్యమైన ఉపాధ్యాయున్ని యింతకాలం గుర్తు వుంచుకోవటం సామాన్య విషయమేమి కాదని, నీవెంత అమ్మాయి హృదయంపై ముద్రవేశావో? తెలుస్తూనే వున్నదని కొనియాడాడు.

నేనంటే విద్యార్థులకు ఎంత యిష్టమో తరగతి గదిలో అంతే వినయ విదేయతలతో విద్యార్థులు శ్రద్ధగా పాఠాలు వినేవారు. క్రమశిక్షణలో నేను కఠినంగా వ్యవహరించినా, తీవ్రంగా ఎవరిని దండించలేదు. కర్ర ఉపయోగించిన సంధర్భాలు చాలా తక్కువ. తీక్షణంగా చూస్తేచాలు అల్లరి అట్టే ఆగిపోయేది. విద్యార్థులను అదుపాజ్ఞలో ఉంచినా విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛనిచ్చేవాన్ని నా ప్రతి మాటకు విద్యార్థులు స్పందించేవారు. ఏరుగట్ల పాఠశాల ఎల్.డి.సి. ప్రవీణ్‌రెడ్డిగారు నేను పాఠాలు చేప్పె తరగతి గదులను పరిశీలించి నిశ్శబ్ద ప్రశాంతతకు అచ్చెరువందేవాడు.

పదవి విరమణ రెండేళ్లు ఉందనగా నేను 2010లో గజిటెడ్ హెచ్.ఎంగా తొర్లికొండ పాఠశాలనుండి పెర్కిట్ పాఠశాలకు ప్రయోషన్‌పై బదిలీయైతిని క్రొత్త బాధ్యతలు నాకెంతో తృప్తినిచ్చాయి. నా చిరకాల వాంచతీరింది. పదవి విరమణకు ముందు అత్యాశతో

పెద్ద భార్య కోర్టులో కేసు వేసింది. ఆమే పెద్ద కథే నడిపి సినిమా చూపింది. విరమణ పండగ చేసుకోకుండానే 2012 మార్చిలో పదవి విరమణ చేశాను.

తొర్లికొండ పాఠశాల H.M. కెధారునాథ్, రవీంద్రనాథ్, శ్యాము, జి.రవి, జానాకి రాము, నవనాథ్ తదితర స్టాఫ్ 10th విద్యార్థులు

కూతుళ్లు సునిత, సౌజన్య, గంగా, రాధిక

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కుటుంబ పర్వం

మా అమ్మ పరమ సాత్వీకురాలు. మా నాన్న ఎవరితో పోట్లాడినా వద్దని వారించుటే కాక వాళ్ళతో వెంటనే బేధంలేకుండా మాట్లాడేది. పనికి న్యునతభావం లేదంటుంది. ఏపని చేసినా తప్పలేదంటుంది. మా నాన్నలా ఈమెకు కూడ పనేదైవం. రవాణ సౌఖర్యాలు లేని కాలంలో మా అమ్మకు కుస్తాపురం శివాలయాన్ని దర్శించుకోవాలని ప్రగాడవాంఛ. కాని పోలేని స్థితి. గంగాజనునికి దత్తుడు శ్రీశైలాన్ని చూపినట్లు మా అమ్మకు కలలో అక్కడి శివాలయం, చుట్టుప్రక్కలున్న ప్రదేశాలన్ని చూపించాడు. కొన్నాళ్ళకు కుస్తాపురం వెళ్ళి చూస్తే ఆమెకు కలలో కనిపించినట్లే తేడాలేకుండా వున్నవి వున్నట్లుగానే గాంచి సంబ్రమాశ్చర్యాలకు గురియైయింది. కోరికలను స్వప్నాల ద్వారా తీరుస్తాడు. వీటినే లీలలంటారు. యుక్త స్వప్నాలంటారు.

మా అమ్మది దయగల్ల హృదయం. వేయి చంద్రుల వెన్నెలకన్న చల్లనిది మా అమ్మ అని నా కవితలో రాసుకున్నాను, అమ్మ అవ్యాజ్య ప్రేమముందు ఏదీపాటి రాదు సుమా! అందరి అమ్మలు యిలాగే వుంటారు కదూ!

మా నాన్న మహాబలశాలి, సమయ స్ఫూర్తిగల బుద్ధిశాలి తన మాటను నెగ్గించుకోను ఎంతటికైనా తెగించే మొండి ఘటం. కార్యశూరుడు, భోజన ప్రియుడు, కడివెడు కల్లు, సీసావైన్ ఏకకాలంలో త్రాగినా చలించని ఘనుడు. 60 ఏండ్ల వయస్సులో ప్రౌఢబలశాలి నడిపి గంగాగౌడును బల నిరూపనలో గెలిచిన ధీరుడు.

85 ఏళ్ళ వయస్సులో కూడ అతని దినచర్యను గమనిస్తే అచ్చెరు వందుతాం. ఉదయం 2కప్పుల 'టీ' అందులో బ్రెడ్డు, 11గంటలకు యువకులు తినేంత అన్నంతినేవాడు. 2-00 గంటలకు రెండు టీలు అందులో బ్రెడ్ మళ్ళీ 5-00 గంటలకు సీసా కల్లు తినడానికి ఏదైనా, రాత్రి 9-00గం॥లకు అన్నం మధ్య మధ్యన ఏదిచ్చినా వద్దనక తినేవాడు. ఇలా తాను పోయేంతవరకు తూచ తప్పక పాటించాడు. అధిక బరువువల్ల బి.పి. మాత్రమే ఉండేది. అదికూడ అంత తీవ్రంకాదు. బహుశా కష్టించి పనిచేయడం వల్ల కావచ్చు బాగానే ఉండేవాడు. ఏడాదికొక్కరు మా నాయనమ్మ, పెద్దనాన్న, నడిపినాన్నా, చిన్నాయి, వరుసగా ఒకొక్కరు పోయేసరికే మా నాన్నకు భయమేసింది. అందుకే మా యిద్దరి పెళ్ళిల్లు ఒకేసారి చేసేశాడు. నాకు ఎనిమిదేళ్ళు మా తమ్మునికి అయిదేళ్ళు. ఇద్దరి అత్తగారు కొలిప్యాక గ్రామమే.

ఆమె నాభావాలకు సరిపడేదికాదు. కష్టించి పనిచేసేది కాని అనుమానస్తురాలు. లేనిది ఉన్నట్లుగా భావించి అందరికి తెలిసేలా గోలచేసేది. అందుకే యింటికే పరిమితం చేసి యింకెప్పుడు పరగ్రామం తీసుకెళ్ళి కాపురం పెట్టనని మా అమ్మతో కరాకండిగా చెప్పాను. మా అమ్మ అవసాన కాలంలో ఎంతో భాదపడి " ఇలా ఎంతకాలం గడుపుతావ్ యిలా అయితే ఎలారా! దూరంగా బదిలియైతే కష్టమే" అని విచారంగా అన్నది. నేను అమ్మతో రెండోపెళ్ళి వద్దులే ఏదోవిధంగా గడుపవచ్చునన్నాను.

మూడో అమ్మాయి గంగా అమ్మపోయాక పుట్టింది. ఆమె అనవసర అనుమానంతో అందరు ఆడపిల్లలని రెండోపెళ్ళి చేసుకుంటాడట" అని ప్రచారం చేయ మొదలెట్టింది. మా అమ్మ మానాన్నతో రెండోపెళ్ళి చేయుమని చెప్పిందో? లేదో? నాకు తెలియదు గాని నాకు తెలియకుండ ఒక అమ్మాయిని చూసి ఒప్పందం కుదుర్చుకొని వచ్చాడు. మా నాన్ననాతో " ఒకేకూతురు, యిల్లు పాలం ఆస్తిబాగానే ఉన్నది." అని నాతో చెప్పి ఒప్పించ ప్రయత్నించి చేయజూశాడు. విషయం తెలుసుకున్న ఆమె తన పుట్టింటికి పోయి తల్లికి చెప్పకున్నది.

మా అత్తగారు పరిస్థితి చేయిదాటకుండా వెంటనే తన చెల్లెలు బిడ్డ మంజులను పెళ్ళికి ఒప్పించింది. మరునాడు మాటామంచి మాట్లాడు కోను మా నాన్నను, నన్ను మనోహరబాదు తీసుకోపోయారు. నాకు మళ్ళీ పెళ్ళి నిశ్చయమైనది.

1983లో పోచంపాడు శివాలయంలో శ్రీరామనవమి తెల్లవారి దశమి దినాన మా పెళ్ళి శాస్త్రోక్తంగా జరిగింది. నా సన్నిహిత మిత్రులే లోకం నవ్వి పాతున్నారని మా యింటికి రావడమే మానుకున్నారు. వాళ్ళ యిల్లల్లోకి నన్ను రావద్దని చెప్పకయే చెప్పారు. అలా ప్రవర్తించారు కూడాను.

"దోస్తీని మించింది లేదులోకానా" అంటారే ఇదేం స్నేహం? నాగుండె బరువెక్కింది. శివశ్రీనివాసులకు, అన్నమయ్యకు ఇలా వీళ్ళందరికి యిద్దరు భార్యలెందుకున్నట్లు? ప్రారబ్ద కర్మఫలమని ఎందుకనుకోరు? నా డెందం బాదపడ్డది. ఈ బంధం ఏమిటని ప్రశ్నించింది. అంతే నా హృదయనుండి ఇద్దర్ని ముద్దుగా యిక జేసుకున్నా-శివనివాసులకు సిత్రంబుగాదే. అని అందమైన గేయకవిత జాలువారింది. నా కవితలన్నీ సుఖదుఃఖాలనుండి జాలువారినవే. వాటన్నింటిని ఆక్రందన గీతాలలో బంధించి బద్రపరుచుకున్నాను.

నాకు మా తమ్మునికన్న ఒక ఏడాది ఆలస్యంగానే సంతానమయింది. 1977లో పెద్దమ్మాయి సునిత జన్మించింది. పాపకాళ్ళలోని కాంతి, అందం చూపరులను అట్టే ఆకర్షించేది. 1980లో రెండో కూతురు సౌజన్య పుట్టింది. అచ్చం మా నాయనమ్మ పోలికే.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

1983లో మూడో అమ్మాయి గంగ జన్మించింది. 1985లో చిన్నది రాధిక జన్మించింది. పెద్దామెకు నలుగురు కూతుళ్ళు.

1985లో చిన్నభార్య మంజులకు జులై 23 మంగళవారం ఉదయం 10-గంటలకు పున్నమి తిథిన కుమారుడు రవికిరణ్ జన్మించాడు. మగ సంతాన చిరకాలవాంఛ నెరవేరింది. పెద్దల ఎడ వినయ విధేయతలు, సమయ స్ఫూర్తి గల చతురుడు.

నేను ఇంటికి పెద్దవాన్ని నాకు 36 ఏళ్ళవయస్సు వరకు మేమంతా కలిసిమెలసి అన్యోన్యంగా వున్నాం. మా సమిష్టి కుటుంబాన్ని చూసి వూరువారంత మమ్ము ఆదర్శంగా చెప్పుకునేవారు. ఒకరికి న్యాయం చెప్పే మేము యింకొకరితో చెప్పించుకోవడం యిష్టంలేక మా అన్నదమ్ముల సమ్మతితో సామరస్యంగా వాటాలను తండ్రి మేనమామ సమక్షములో పంచుకుని వేరుపడ్డాం.

తమ్ముని వల్లనే యిల్లు గుడుస్తున్నదని, వానివల్లే యిల్లు వృద్ధిలోకి వచ్చిందని యింకా ఏవేవో అబాండాలు వేయడం చూసి ఆశ్చర్యపోయాను. వాని దయా దాక్షిణ్యాలమీద నేను బ్రతుకడమేమిటి? ఆత్మాభిమానంగల నేను మానాన్నతో మళ్ళీ పంపకాలు చేయమని పట్టుబడ్డాను. అప్పై నా అంశమైనా నాన్నగారి ఆస్తిమాత్రమే పంచుకుంటానని పట్టుబట్టి అలాగే పంచుకున్నాను. మా చిన్న తమ్ముడు మళ్ళీ పంపకాలు వద్దని తను సంపాదించిన లక్షాడెబ్బది వేలు మాకు పంచుతానని అన్నా నేనొప్పుకోలేదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీద బ్రతుకవలసిన కర్మనాకు పట్టలేదని కరాకండిగా చెప్పేశాను.

నేనెన్నడు డబ్బువెంట పడలేదు. డబ్బును గడ్డిపోచతో సమంగా చూశాను. నేనెవరిది తినలేదు. ఒకరికి పెట్టలేనపుడు ఇంకొకరిది తినడానికి నేనెన్నడు యిష్టపడలేదు. పుట్టుకతో వచ్చిన పాదుపు లక్షణాలను ఆసరగా చేసుకొని పెద్ద భార్య రాధ, నారక్త సంబంధికులే నన్ను అల్లరిపాలు చేశారు. రెండోసారి మేం ఒక్కొకరివాటగా రెండు తులాల బంగారం తొర్లికొండ ఆర్మూర్‌లలో ఉన్న యిల్లు మాత్రమే పంచుకున్నాం.

ఎవరికైనా ఋణానుబంధ సాధింపులు యిలాగే ఉంటాయి. కొందరికి సుఖాలైతే యింకొందరికి కష్టాలు ఇదే అదృష్టమంటే. మా యింట్లో మానాన్న, తమ్ములు, చిన్నక్క వీళ్ళందరు నాకు మారకులే. వీళ్ళు తమోగుణ, రజోగుణులు, వీళ్ళునాతో ఏ విషయాన్ని సంప్రదించక పోయేవాళ్ళు. అంతా అయిపోయాక తీరిగ్గా తెలిసివచ్చేది. మా అమ్మది, నాది మా పెద్దక్కది సాత్వీక స్వభావాలు. వీళ్ళంతా నాతోమిత్ర సమభావస్వభావులు.

కష్టించి పని చేసేనా తత్వానికి, పట్టుదలకు బాధ్యతాయుత పని నిబద్ధతకు మా నాన్న నన్ను మెచ్చుకునేవాడు. కాని మా యిద్దరి మధ్యనున్న వ్యవహారాల్లో నేనెంత ప్రేమతో

చూసినా అతడు తృప్తి పడేవాడు కాడు. నచ్చిన వాళ్ళు ఎన్ని తప్పులు చేసినా ఒప్పుగానే తొచి సరిపెట్టుకోవడం, నచ్చనివాళ్ళను సాధించడమనేది ప్రారబ్ధ కర్మఫలమే. తల్లి దండ్రులే ప్రత్యక్ష దైవాలు. దేవుడెక్కడో లేడు. ఈ సత్యాన్ని నేను నాన్న మరణానికి అయిదారేళ్ళ ముందు మాత్రమే తెలుసుకోగలిగాను. నేనెన్నడైన మానాన్నతో గొడవపడి కోపంతో మనస్సు పాడుచేసుకున్నా, మనస్సులో తిట్టుకున్నా ఆరోజు నాకు అశుభమే జరిగేది. ఇది సూక్ష్మ సంకేతం దీన్ని నేనెన్నోసార్లు వివేకంతో పరిశీలించి సత్యనిరూపన చేసుకున్నాను. నాకు నిజంగా జరిగిన సత్యఘటలను చెప్పతాను.

ఒక్కరోజు మా నాన్న నన్ను తిట్టాడు. నేను మనస్సును పాడుచేసుకొని మనస్సులోనే "చావైనా రాదు" అని తిట్టుకున్నాను. బయటకు వచ్చి లావెట్రిన్ రిపేరుకని పనిచేస్తున్నాను. లవెట్రిన్ ట్యాంకులో నేను పడిపోయాను. నాతొపాటు రాళ్ళు, గడ్డపలుగు అన్నీ అందులో పడిపోయాయి. నాకు దెబ్బలేమి తగులలేదు. మలంలో పడ్డా నాకెట్టి వికారం కలుగలేదు. నేను స్థితప్రాఞ్ఞన్నమాట ఆయన ఏమన్నా ఆనందంగా స్వీకరిస్తే స్థితినున్నట్లు. మనం ప్రతి విషయాన్ని మీదేసుకొని పతనమవుతాం. సంచితాన్ని పెంచుకుంటాం.

ఇంకొకసారి నేను ఉమ్మెడ గోదారి నదీతీరంలో తపస్సుకై వెళ్ళుతూ మా నాన్నకు సాష్టాంగపడి మ్రొకివెళ్ళాను. మానాన్నగారు అమితానందం పొంది బయటికి వచ్చి నన్ను ప్రేమతో దీవించి సాగనంపాడు. నా తపస్సు ఫలించింది. నాకు అద్భుత స్థితి కలిగింది. ఇది మా నాన్నగారి ఆశీస్సుల ఫలితమేనని గ్రహించాను. చర్యకు ప్రతిచర్యఉంటుంది. తల్లిదండ్రులను, గురుజనులను, దివ్యాత్ములను, దైవాన్ని మనస్సులోనేకాదు, కలలోనైన అన్యదాభావించరాదు. భావిస్తే ఘోరనరకమనుభవిస్తాం. సాధకులు ఈ దాసుని అనుభవం నుండి జాగృత్తిని పొందుదురుగాక.

జాతక రీత్యానాకు రెండు జల, అగ్ని గండాలున్నాయని చెప్పారు. జలగండం నాకు పదేళ్ళ వయస్సులో వచ్చింది. కోమన్‌పల్లి చెరువులో మునిగి చచ్చేవాన్ని. మా బావ తమ్ముడు పి. నారాయణ నన్ను లేవతీసి రక్షించాడు.

అగ్నిగండం ముప్పదేళ్ళకు వస్తుందని మా అమ్మ చెప్పింది. ఎక్కడ అగ్నిప్రమాదం జరిగినా మా అమ్మభయపడి అక్కడికి పరుగెత్తేది. ఆ ప్రమాదాలకు దూరంగా వుంచ ప్రయత్నించేది. 30 దేండ్ల వమస్సులో అగ్నికి దూరంగా వుండమని నన్ను హెచ్చరించేది.

30దేండ్లు గడిచిపోయాయి,నాకు అగ్నిగండమన్నారు. నిజమేనా? జాతకాలు శాస్త్రీయమేనా? ఇలా నాలో ఎన్నో ప్రశ్నలుదయించాయి. 1988లో అర్గుల్ గ్రామంలోని

మా యింటి కరంటు మీటరును పరిశీలిస్తున్నాను. కరంటు మీటర్‌కు పాస్ అయింది. విచిత్రమేమిటంటే ఆరోజే చేతిలో పెద్ద కాగితాన్ని పట్టుకొని పరిశీలిస్తున్నాను. ఎన్నోసార్లు పరిశీలించిన నేను ఎన్నడు కాగితాన్ని ఉపయోగించలేదు. అగ్ని కనికలు రాలాయి. బయటున్న వెన్నుకర్ర పూర్తిగా కాలిపోయింది. క్షణంలో కాలిబూడిదయ్యేవాన్ని కాగితం నన్ను రక్షించింది. మనం బ్రతుకాల్సి ఉంటే ఏదోవిదంగా బ్రతికి బయట పడుతాం. చచ్చేవాళ్ళను ఏ ప్రయత్నం రక్షించదు. ఆనాటినుండి జాతకంపై నమ్మకం కుదిరింది. దీన్ని పరిశోధించాలనే కుతుహలం నాలో పెరిగింది.

ఇంకా నా భవిష్యత్తును గూర్చి తెలుసుకుందామని నేను 'జగ్గాసాగరం'లో ఉన్న మా పాత వృద్ధమిత్రుడు పంచాగాల లింగయ్య వద్దకు పోయాను. అతడు నన్ను చూస్తూనే " నీవు జైలుకు వెళ్ళాల్సి వుండేది నిజమేనా? నా జాతకం నిజమైందా?" అని సూటిగా ప్రశ్నించాడు. నాకాశ్చర్యం వేసింది. నిజమే మేం చిన్న తగాదాతో బేలు వుండికూడా ఓ గంట లాకప్పలో ఉన్నాం. ఇది అనుభవసత్యం. నా రాక తాతకెంతో ఆనందాన్నిచ్చింది. వారితోడి కలయిక, సంభాషణ నాకాంనధాన్ని ఉత్సాహాన్నినింపింది. ఇలాంటి ఘటనలు జ్యోతిశాస్త్ర పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతాయి. జ్యోతిస్సాంమ్రాట్ ఎడపల్లి అయ్యగారిని చూసేభాగ్యం నాకు కలిగింది. అప్పటివరకు నాకు నాపుట్టిన తేది తెలియదు.

తేది. 17-02-1995లో రాత్రి మా నాన్నను గూర్చి నాకొకయుక్త స్వప్నమొచ్చింది. మా యింట్లో క్రొత్తవడ్లు గదినిండా పోసిఉన్నాయి. మా నాన్నగారు వడ్ల పైనుండి నడుచుకుంటూ ప్రధాన ద్వారం గుండా బయటికి వెళ్ళిపోయాడు. ఆయనకు కాలు విరిగి ఏడాది తిరుగకే పోయాడు. మా నాన్నగారికి రవికిరణ్, రామకృష్ణలంటే ఎంతో ప్రేమ వాళ్ళు కూడా తాతనలా ప్రేమించుటేకాక మనస్ఫూర్తిగా సేవచేశారు.

కాలు విరిగి మంచిగైనాక 1-9-96 బహుళ చవితి రోజున ఏడాది తిరుగకుండగనే మరణించాడు. రాత్రి నన్ను పిలిచాడు నేను పోలేదు. తెల్లవారి కోమాలో ఉండికూడ నేను గ్లుకోజ్ ఎక్కిస్తానని అడిగితే తలుపాడు. తనకు తెలిసి వచ్చినట్లే 12 దినాల ముందు ఫోటోదిగి బిడ్డలతో సహా అందరిని ఒక్కొక్క ఫోటో తీసుకోమన్నాడు.

మా నాన్న అయిదు రోజులు కోమాలో ఉన్నా చివరిగడియలో ఆశ్చర్యకరంగా స్పృహలోకి వచ్చి కళ్ళుతెరిచి అంతట అందర్ని తేరిపారి చూస్తూ కళ్ళకు నీళ్ళు తెచ్చుకొని చనిపోయాడు. ఇంటికి పెద్దవాన్ని నేనే కావడం వల్ల అంత్యక్రియలు నేనే పూర్తిచేశాను.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మానాన్న నెలరోజులైతే పోతాడనగా నావల్ల అతడెంతో తృప్తినొందాడు. ఇంటినుండి బయటకు వేళ్ళేటపుడు నేనేపుడు మా నాన్నతో చెప్పక పోయేవాన్ని కాశీనుండి వచ్చిన తరువాత నేనెక్కడికి వెళ్ళినా మా నాన్నకు వెళ్ళివస్తానని పలుకరించి మరీ వెళ్ళేవాన్ని. నాన్నగారి కెంతో ఆనంద ఆశ్చర్యాలు కలిగాయి. అందరితో మా పెద్దోడు ఎటు వెళ్ళినా యిపుడు చెప్పిపోతున్నాడు. అప్పుడప్పుడు గ్లుకోజ్ పెట్టుమనేవాడు. అవసరంలేదని ఎన్నడూ పెట్టలేదు. చివరి గడియల్లో అతిని కోరిక తీర్చాను. ప్రేమతో యిష్టపూర్వకంగా మా యింట్లోనే క్రిందేసి సేవచేశాం. త్రివేణి గంగాజలాన్ని త్రాగించాం. స్నానం చేయించాం. ఈ పనులన్నీ నాకు నాకుటుంబానికి ఆశీస్సులను చేకూర్చుతాయి.

చిన్న భార్య మంజులమ్మ ఆరోగ్యం చాలా రోజుల నుండి ఏమంత బాగాలేదు. క్లోమం పెరుగడం వల్ల డాక్టర్లు ఆపరేషన్ చేయడం కుందరదన్నాడు. పరిష్కారానికై మథన పడుతున్న మాకు చిత్రంగా వెంకటస్వామి తారాసపడి, డా॥ మనోహరరావు ఆమెరికా రిటన్ వద్దకు తీసుకపోయి పరీక్షలు చేయించాడు. డాక్టర్ మాతో కాలేయ సమస్యలుంటేనే ఆపరేషన్ చేయరాదని ఈమెకా సమస్య లేదుకాన ఆపరేషన్ చేయవచ్చని సర్టిఫికేటు ఇచ్చాడు. మీకంతగా భయమనిపిస్తే ఆపరేషన్ నేనేచేస్తానని ధైర్యమిచ్చాడు.

తేది. 17-7-1998న కారుణ్య దవఖానలో మంజులమ్మకు ఆపరేషన్ చేశారు. ఎందరికో ధైర్యమిచ్చి సేవచేసిన ఆమె, ఆపరేషనంటే కంటతడి పెట్టింది. ఎడమొగం పెడమొగంలాగుండే యిద్దరు సవతులేడ్వడం రక్తసంబంధపు బలమే.

మంజులమ్మ వ్యక్తిత్వం అద్వితీయమైంది. నాకన్నా గుణవంతురాలు, ఆ మాత్రం కోపమే లేకుంటే దివ్యత్వంతో వెలిగిపోయేది. ఆమెది పెద్దచేయి, పెద్దామెతో మనస్సు విరిగిన నాకు భగవంతుడిచ్చిన వరప్రసాదమే ఈమె. భార్యగా తల్లిగా అన్నిప్రేమలను కలబోసి పంచిన ప్రేమమూర్తి. ఆమె ఎక్కడ సేవచేసినా నిండు మనస్సుతో సేవలందిస్తుంది. ఆమె చేతి వంటకం అమృతమే. ఆమే సేవలకు వెలకట్టలేం, ఆమె ఉండే పరిసరాలన్నీ ఆనందంతో వెళ్ళివిరుస్తాయి.

తేది. 15-1-2000 రోజున సాధురాం కంటి ఆసుపత్రి హైదరాబాద్‌లో నాకు కంటిలోని దుర్మాంసాన్ని తొలగించారు. ఇది ధర్మాసుపత్రి. మందులతో కలిపి 200రూ॥లు ఖర్చు అయింది. బయట చేసుకుంటే వేయి రూ॥లపైనే అయ్యేవి. శవాలకు వైద్యంచేసి డబ్బులు లాగే ఈ కలికాలంలో రాబంధుల మధ్యన రాజహంసలా ఉన్న ఈ ఆసుపత్రి కొంతలో కొంత వూరటయే. ఈ రోజు నాపుట్టిన రోజు నేనెన్నడు పుట్టిన రోజు పండగ చేసుకోలేదు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

యంత్రమహిమ:- గృహ ప్రవేశానికి ముందు ఒక అద్భుతం జరిగింది. కృష్ణ మేస్త్రి కొరకు కొత్తింటికి వచ్చాను. ఇంట్లో ఎవరు లేరు కాని బయటి నుండి మనుషులున్నట్లే శబ్దాలు వినిపిస్తున్నాయి. లోనికి వెళ్ళితే ఏమీలేదు. లైట్లు వెల్గుతూనే వున్నాయి. ఎవ్వరులేరు. గదులన్నీ వెతికి చూశాను. శబ్దాలు ఆగిపోయాయి. నాకు భయమనిపించలేదు. బయటకు వచ్చి కూర్చున్నాను. మళ్ళీ మనుషులున్నట్లు శబ్దాలు. మళ్ళీ యింట్లోకి వెళ్ళి చూశాను. మళ్ళీ శబ్దాలు ఆగిపోయాయి. నేను ఆలోచనలో కూరుకుపోయాను.

ఇలాంటి పరిస్థితులలో యింట్లో ఆడవాళ్ళు వుండగలరా? ఈ శబ్దాలు యితరులువింటే మంచి శబ్దాలన్నా నమ్ముతారా? దయ్యాలకొంపని పూకార్లతో కిరాయి వాళ్ళందరు కాలిచేసి వెళ్ళిపోయిన అనుభవంమాకున్నది. ఈ పరిస్థితి గట్టెక్కడం ఎలాగని ఆలోచిస్తుండగా కృష్ణమేస్త్రి వచ్చాడు. శబ్దాలు విన్నావా అన్నాను. అతడు నాతో ఇవి రోజువినే శబ్దాలే. లోపల మందిర నిర్మాణం చేపట్టిన నాటినుండి శబ్దాలు మరీ ఎక్కువైనాయ్. అని అన్నాడు. నేనతనితో మనకేంకాదులే. ఆడవాళ్ళు ఉండగలరా? ఏంచేద్దాం అని అడిగాను. అతడు ఇవి శుభ శబ్దాలే. ఆశుభంకాదు. ఇంటి నిర్మాణం మొదలు ఇప్పటి వరకు పనిలో ఏ ఆటంకం కలుగలేదు. ఎవ్వరికి ఏనలత (అనారోగ్యం) కలుగలేదు. ఇవి దైవ సంకేతాలు. ఇక్కడెన్నో అద్భుతాలు జరుగవలసి వున్నాయి. అశుభమయితే పని సాగేదేనా? మీకు తెలియకుండగనే మీకీర్తి వెలిగిపోతుంది. అని భవిశ్యవాణి పలికాడు.

శబ్దాలు రాకుండా ఏంచేద్దామని అతని నడిగాను నేను, నీకు ఆగమశాస్త్రం తెలుసాని అన్నాడతడు. తెలిస్తే యంత్రప్రతిష్ట చేయుమన్నాడు. నాకు తెలిసిన కూర్మయంత్రం నాటినుండి నేటివరకు ఎట్టి శబ్దాలు వినిపించలేదు. ఎట్టి యిబ్బందులు కలుగనేలేదు. ఇది అద్భుతం ఆశ్చర్యకరం కాదా?

శ్రీ గౌరు తిరుపతిరెడ్డి వాస్తు పండితులుగారు తన గ్రంథంలో యంత్రతంత్రాలను నిరసించారు. ఇంత పేరుగడించిన వీరు ఇలా పరిహాసమాడవచ్చునా? మీకు తెలియకుంటే పూరుకోండి. దైవం యజ్ఞం, యంత్ర, తంత్ర, మంత్రాది రూపాల్లో వుంటాడని శాస్త్రాలు చెబుతూనే వున్నాయి. భాగవతోత్తముల అనుభవాలు అసత్యాలేనా? నాకు కలిగిన ఘటన సత్యమైంది సుమా? గౌరు గారికి తెలిసింది జ్ఞానమే కాని విజ్ఞానం కాదనే నేననుకుంటున్నాను. సత్యాన్ని అనుభవంలోకి తెచ్చుకొన్న తరువాతే ఖండించాలి.

1983 నుండి 93 వరకు నేను వైద్యసేవలందించాను. వైద్యం సేవాభావంతో చేశానేగాని డబ్బుకోసం నేనన్నడు ప్రాకులాడలేదు. రెండు మూడు సంవత్సరాలే వైద్యం

బాగానడిచింది. అదనపు ఖర్చులకు కొంత తోడ్పడింది. అర్దుల గ్రామంలో లభించిన నాటు వైద్యగ్రంథమొకటి నాకెంతో ఉపకరించింది.

1997లో ఒకరి తరువాత ఒక్కరు దూదిగామ చిన్నమ్మ, తొర్లికొండ కొలిపాక లింగన్న, జక్కుల పాట్టెన్న, బ్రాహ్మణపల్లి కర్రెన్న ముపుకాల దేవన్న, ఆర్మూర్ ఇస్మాయిల్, చేంగల్ గంగారెడ్డి, ఇంకెందరో ఎన్నో అద్భుత వైద్యమూలికలు ప్రేమతో తెలియజేశారు. నేను నాటువైద్య దర్శినిగ్రంథం అచ్చువేయాల్సివుంది. వీళ్ళందరికి ఈ దాసానదాసుని సాష్టాంగనమస్కారాలు. నేను 1984నుండి వైద్యసేవలు అందిస్తూనే వున్నాను. డబ్బు కోసంనేనెన్నడు వైద్యం చేయలేదు. నేను ఎన్నెనో దీర్ఘరోగాలను నయం చేశాను. కాని నాకు పేరుగాని, డబ్బుగాని రాలేదు. నేనెన్నడూ బాధపడలేదు. ఈ ఉద్యోగం లేకుంటే నాకు కష్టమే అయ్యేదేమో?ఇల్లు గడవటం

మోతుకు మాడ నిమ్మరసంలో గంధంతీసి పెడితే చర్యవ్యాధి నయమవుతుందని పుస్తకం చదివి వైద్యం చేశాను. ఆరోగికి మంటలు పోట్లు లేసి పాక్కింది. అనుభవ వైద్యుని వద్ద ప్రత్యక్షానుభవనంతో నేర్చుకోక వైద్యం చేస్తే ఎంత ప్రమాదకరమో నాకు తెలిసివచ్చింది. నాజీవితంలో నావైద్యం ద్వార ఎవరికి ఎట్టి హానిజరుగలేదు. ఆ మందు సున్నిత ప్రదేశాల్లో పెట్టరాదన్నమాట. ఈ మందు రింగోజ్‌లోషన్ కన్న బాగా పనిచేస్తుంది

కూతుళ్లకు 32 తులాల బంగారం పెట్టాను. కట్నకానుకల క్రింద లక్షలపైనే ఖర్చు చేశాను. ఇద్దరు భార్యలకు ఒక్కొక్కరికి లక్షాపబదివేల ఎల్.ఐ.సి. పాలసీలు చేయించాను. నేను ఏకబుక్తున్ని నా కొరకు చిల్లిగవ్వకుండా ఖర్చుచేసుకోకే నాకుటుంబాన్నికి ఈ మాత్రం న్యాయం చేయగలిగాను. వ్యసనపరులై పెళ్ళిల్లుచేయని, కనీసం గూడులేనివాళ్ళు ఎందరో ఉన్నారు. నేనెవరికి ఏఅన్యాయంచేయలేదు.ఎవరికివారునానుండిఅధికంగా ఆశించినన్ను అన్యాయపరునిగాచిత్రించుకుంటేనేనేంచేయగలను?అన్నీతీరాకమిగిలేది కొడుకుదేగా అప్పైనాఅంశమైనావాని భాధ్యతే. చివరికి ఏమీ మిగులదేమోనని వాళ్ళబెంగ, జీవితం కొలిచేతక్కడి(తూకం)కాదు. అయినా ప్రాణమున్నంత వరకు సమ న్యాయంకై పాటుపడుతాను. న్యాయన్యాయాలు లోతైన ఆత్మగత విషయాలు. నేను చేస్తున్నది ఆత్మగత న్యాయం. కోర్టులు పైపై భౌతికాంశాల మీదే తీర్పులిస్తాయి. ఆత్మగత అంతరంగాలను శోధించలేవు వీటికి ఆత్మేసాక్షి.

పెద్దామె బాధ్యతలెరిగి ఎన్నడూ నడుచుకోలేదు. ఈర్ష్యతో కాలిపోయింది. తన ఇల్లు కానట్లుప్రవర్తించింది. చిన్నామె ఉత్తమురాలైతే పెద్దామె అదమాతి అధమురాలు. ఈమెది

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తల్లిగుణం ఈమె తల్లి మహా ఘటికురాలు. మామా అమాయకుడు. చిన్నత్త ప్రేమగలది.

2012లో నారిటైర్‌మెంటుకు కొద్ది నెలల ముందు కుమారుని పెళ్ళిచేశాం.పెళ్ళై నెలతిరగకుండనే పెద్దామే కోర్టు నోటిసు పంపించింది.పెళ్ళిలో బాగానే ఉన్నారు. గౌరవంగా బతికిన కుటుంబం అల్లరిపాలు కావడమెందుకని రవి మామతో కలిసి పెద్దామె ఇంటికి వేళ్ళాను. నాలాగ ఇద్దరు భార్యలు ఉన్నావాళ్ళు ఆర్మూర్‌లో మొన్నె రిటైరయ్యి 5లక్షల రూ॥ నెలకు అయిదు వేలు ఇస్తున్నారాని నేను అలాగే యిస్తానాని చెప్పి ఒప్పించాను ఒప్పుకున్నది.కాని తెల్లవారి పోన్‌చేసి ఒప్పడంలేదని అన్నింటిలో సగభాగం పంచవలసిందేనని కరాకండిగా చెప్పింది.మొదటి నుండి ఈర్ష్యపరురాలు దానికితోడు చిన్నక్క, ఆమే కొడుకు, కొందరు వెనుక నుండి ఆజ్యం పోసి పచ్చని సంసారంలో చిచ్చురేపారు.

2013 ఫిబ్రవరిలో ఎమ్.సి కేసులో నెలకు రూ॥ 2000/- ఇవ్వాలని తీర్పువచ్చింది. కూమారైలు మారినామని మాట్లాడుతున్నారు. తండ్రిగా నేను మాట్లాడినా వాళ్ళు మారలేదని నామనస్సు చెబుతున్నది. డబ్బుఎంత పాపిష్టిది. డబ్బుకోసం ఎన్నెన్ని కుట్రలు కుతంత్రాలు. మా తండీక్రూతుల్లను వేరు చేసిన ఆదుర్మార్గులు తప్పక అనుభవించి తీరుతారు. ఈపాపం ఊరికే పోదు. అధ్యాత్మికానికి ఆటంకమని నేనే ముందుకు వచ్చి నాలుగు లక్షలు నెలకు మూడువేలు ఇవ్వటానికి ఒప్పుకున్నాను. వాళ్ళుకూడ రాజీపడ్డారు.

నా సామాజిక స్పృహ :-

తేది. 10-01-2005 వార్త దినపత్రికలో సుధీర్ఘ వ్యాసం వచ్చింది. ఇది ఒక న్యాయాధికారి ఆవేదన. ఇవే భావాలు గల నన్ను ఈ వార్త ఎంతో ప్రభావితున్ని చేసింది. పత్రికలోని అంశాన్ని యథాతదంగా మీముందుంచుతున్నాను.

న్యాయ వ్యవస్థలో దుర్మార్గాలు, అవినీతి, అన్యాయాలు వెళ్ళ్యానుకు పోయాయని హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి బి.ఎస్.స్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దారుణాలను నివారించాలనే పట్టుదలతో మూడేళ్ళపాటు సుప్రీంకొర్టు మేధావులు, రాజకీయ నేతల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు.... వీరమణి అవార్డును జస్టిస్ స్వామికి గవర్నర్ ఎన్.కె. షిండే ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా స్వామి న్యాయవ్యవస్థపై ఇలా విరుచుక పడ్డారు.

నేను హైకొర్టులో జరుగుతున్న భాగోతాల చరిత్రను రాస్తున్నానని, పుస్తకంగా ప్రచురించి ప్రజలకు తెలియజేస్తానని ప్రకటించారు. ఇలా చేయడం కోర్టు దిక్కారమని చెప్పి

జైల్లో పెడతామంటే! చుద్దాం పెట్టనీయండని ఆయన వ్యాఖ్యానించాడు. ఆయన ధైర్యసాహసాలకు నా జోహార్లు.

న్యాయస్థానాల ద్వార ప్రజలకు బ్రహ్మాండమైన న్యాయం లభిస్తుందని సినిమాలో చూసి ఆశపడి, అయినవారిని కాదని న్యాయవ్యవస్థలోకి వస్తే విస్తుపోవలసిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పారు. అర్హతలేని వారికి ప్రతిభను ఆపాదించి గొప్పవాన్ని చేస్తారు. కోర్టుమెట్లు ఎక్కుతుంటేనే ఎంత ఎత్తు ఎదిగిపోతాడో ముందే చెప్పతారు. గాడ్‌ఫాదర్ లేకపోతే దిక్కెవుండదు. కాల్‌లిస్టు చూస్తే కోర్టులో ఏం జరుగుతుందో అర్థం అవుతుంది. కొంతమంది న్యాయమూర్తులు అయినప్పటి నుండి అడ్మిషన్ కోర్డులో వున్నారు. నాదగ్గర ఏదైనా మంచికేసువుంటే దానిని ప్రధాన న్యాయమూర్తి తీసేశారు. డబ్బు కండబలం వున్నవారు చెప్పినట్లు ఈ యంత్రాంగం పనిచేస్తోంది. అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, అధర్మం అనే నాలుగు పాదాలపై న్యాయవ్యవస్థ నడుస్తోంది. ఈ వ్యవస్థపై తిరుగులేని పోరాటం చేయాలని నిర్ణయించాను. అని జస్టిస్ స్వామి చెప్పగానే సభ చప్పట్లతో మద్దతు తెలిపింది. విద్య వ్యాపారమయింది. రాజకీయాలు కుటుంబపాలన అయింది. చట్టాలను ఉల్లంగించే వారినుండి పార్టీలు చందాలు తీసుకోవడంతో చట్టాలు కొందరికి చుట్టాలయినాయి. చట్టాలు రాజ్యాంగానికి లోబడి వున్నాయో చెప్పాల్సిన కోర్టుల్లో దారుణాలపై పార్టీలు స్పదించటంలేదు. ప్రజలు తమ దుస్థితిని ఎవరితో చెప్పుకోవాలి అన్నారు.

బి.సి., ఎస్.సి. లకు అవకాశం యివ్వకుండానే ప్రతిభ లేదంటారు. ప్రతిభ ఎవడబ్బ సొమ్ముకాదు. బి.సి, ఎస్సిలకు రిజర్వేషన్లు యివ్వాల్సిందేనని గత తొమ్మిదిన్నర ఏళ్ళుగా పోరాటం చేశాను. నల్సార్ యూనివర్సిటి ప్రభుత్వ ధనంతో నడుస్తున్నది. కాని అక్కడ రిజర్వేషన్లు ప్రస్తావన లేదు. ఈ విషయం ముఖ్యమంత్రి నాయుడు గారికి లేఖరాస్తే ఫలితం లేకపోయింది.

అనర్హులతో న్యాయమూర్తి పదవులను భర్తీచేయడంకంటే వాటిని ఖాళీగా ఉంచుతామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒకరు చెప్పారు. ఆయనలా రికార్డులో పుట్టిన తేదీని మార్పుచేయగలిగే ధైర్యం బి.సి.ఎస్సీలకులేదు. ఈ వ్యవహారంపై సిబి నివేదిక యివ్వ వద్దాన్నారు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరి యింటికి వెళితే ఈయన యింట్లోనే బార్‌వుంది. న్యాయమూర్తుల్లో ఎంతమంది మధ్యం సేవించని వారున్నారో చెప్పమనండి.... న్యాయమూర్తిగా తనవంతు కృషిచేశాను. అయితే అడ్డుకున్నారు. న్యాయం కోసం జగనాథ రథచక్రాలను లాగేందుకు కృషిచేస్తాను. రాజీపడాల్సివస్తే ఆ చక్రాల క్రింద పడిచస్తాను. అని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

జస్టిస్‌స్వామి ఆవేశపూరిత ప్రసంగాన్ని పూర్తిచేశారు. వీరు చెప్పినట్లే గాలి జనార్థన్ కేసులో న్యాయమూర్తుల 100నోట్ల లంచం వ్యవహారం అందరికి తెలుసు.

పెరటి మొక్కవైద్యానికి పనికి కాదన్న సామెత అక్షరాల నిజమనిపిస్తుందని, జస్టీస్ స్వామిని మనం గుర్తించకపోయినా ఆమెరికాలో ఉన్న పెరియర్ సంస్థ గుర్తించడం హర్షనీయమని గవర్నర్‌శ్రీ షిండేగారు తన ప్రసంగంలో అన్నారు.

14 నుండి 30 వరకు 17 అధికరణలు ఫండమెంటల్ రైట్స్‌లో రిజర్వేషన్స్ ఉంటే రిజర్వేషన్స్ ఫండమెంటల్ రైట్స్ కాదని సుప్రీం కోర్టు అనడం 85% బిసి, ఎస్సి, ఎస్టిలకు అవమానించడమే. చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్స్ పెట్టమని అంబేద్కర్ ఆనాడే అన్నాడు. లిస్టులేదనే సాకుతో ఇప్పటివరకు యివ్వనేలేదు. కుక్క నక్కలతో పాటు అడవి జంతులన్నిటిని జనాబ లెక్కలు చేయిస్తారు. 70 ఎండ్లనుండి బిసి, అగ్రవర్ణాల జనాభ లెక్కలు ఎందుకు చేయరు. దాచివుంచడంలోని ఆంతర్యమేమిటి? పాలకులు వద్ద జవాబు ఉండదు.

240 రిజర్వేషన్స్ తీర్పులలో 2,3 కేసుల్లో తప్ప అన్నితీరుల్లో రిజర్వేషనులో వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. హైకోర్టు, సుప్రీంకోర్టు నియమకాలలో రిజర్వేషన్స్ లేవు. 94% అగ్రవర్ణాల వారే జడ్జిలుగా నియమితులయ్యారు. అందులో 54% బ్రహ్మణ వర్గాలే అగ్రభాగ నియామకాలు. ప్రతిభ మీసాత్తుకాదు. అవకాశాలు యిస్తే మీకన్న గొప్పగా చేసి చూపిస్తారని ఎన్నోసార్లు బుజువయింది. ప్రభుత్వ, ప్రైవేటు అన్నిరంగాలలో జనాభ ప్రాతిపదికన రిజర్వేషన్స్ పొందడానికై బిసి, ఎస్సి, ఎస్టిలందరు పోరాడే సమయం ఆసన్నమయింది. ఆర్.కృష్ణయ్య, బి.యస్. రాములు లాంటి నాయకులు, మేధావులు ముందుకు వచ్చి అన్ని రాష్ట్రలలోని బడుగులను మేల్కలుపవలసిందే.

అర్జునుడు అందలం ఎందుకు ఎక్కాడు? అతనిది ఎన్నోస్థానం? కర్ణుడు ప్రతిభ వుండికూడ ఎందుకు బలియైనాడు? ఏకలవ్యుని ప్రతిభను భూస్థాపితం ఎవడు చేశాడు? ఓ ఇందివరాక్షుని దీనగాథ ఏంటీ? ఇలా చెప్పతూపోతే చరిత్రలో ఎందరో ప్రతిభావంతులు కుల, వర్గ జాడ్యాలతో రాలిపోయినవారే. నాడూ నేడూయిలా ప్రతిభను పాతరపెట్టి పబ్బం గడుపుకున్న పాలక వర్గాల చరిత్రను వ్రాస్తే అదో మహాభారతం కన్న మహా గ్రంథమే అవుతుంది. ఇప్పడు జరుగుతుంది అదే.

ఇప్పటికీ ప్రస్తుత కాలంలోను అధికార కండబలంతో ప్రతిభ లేకున్నా యూనివర్సిటిల్లో సీట్లు తెచ్చుకునే వాళ్ళు కోకొల్లలు. మనవాడైతే చాలు ఏమీరాకున్నా అత్యున్నత పదవులు లభిస్తాయి. 2004 వరకు మనదేశంలోని ఏ ఒక్క విశ్వవిద్యాలయం కూడా అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోలేదని మన దేశ విద్యా ప్రమాణాలు అధమస్థానంలో వున్నాయని శ్రీ నాగేశ్వర్ ప్రాఫెసర్‌గారు తేజాస్యూస్‌లో వివరించారు.

స్వాతంత్ర్యమొచ్చిన యిరువదేండ్లవరకు రిజర్వేషన్ల అమలు చేయలేదు. ఇప్పడమలు చేస్తున్నది కూడా పాక్షికమే. ప్రతిభలేనివాడు ప్రైవేటుగా చదివి ధనబలంతో అధికార బలంతో ఉద్యోగంలో వాడేముందుంటున్నాడు. వాడె తన్నుకపోతున్నాడు. 50% రిజర్వేషన్లు పోను మిగతా 50% ఉద్యోగాలు వారివేకదా! ఉద్యోగాలకు యోగ్యులు దొరుకుట లేదనేది మోసపూరిత కుంటిసాకులు మాత్రమే. బడుగు వర్గాల అజ్ఞానాన్ని సొమ్ముచేసుకొని 10%కూడలేని అగ్రవర్ణాలు రాజ్యమేలు తున్నారు. నిమ్నవర్గాల మీదవాళ్ళ కార్చే కన్నీళ్ళు మోద కన్నీళ్ళుకావు మొసలి కన్నీళ్ళు వ్యవస్థ అంతా వాళ్ళ చెప్పచేతుల్లో ఉన్నది. వాళ్ళకు డబ్బున్నది. అధికారం వున్నది. వాళ్ళు ఎన్నైనా ఆగడాలు చేయించగలరు. వాళ్ళఅవసరాన్ని బట్టి వాడుకుంటారు. అవినీతిమయ ఈదేశంలో బడుగువర్గాలకు వెయ్యేండ్లు రిజర్వేషన్లు కలిపించినా న్యాయం జరగదు. మాకే అవకాశాలిస్తే చరిత్రను తిరుగరాస్తాం.

ఈ అవినీతి, బంధుప్రీతి, కుల మత వర్గ జాడ్యాలు మనదేశానికి ఈనాడు వచ్చినవికావు. వేల సంవత్సరాలు భారతకాలం నుండి మనల్ని పీడిస్తూనే వున్నాయి. ఉన్నతవర్గాలలో బీదవారికి రిజర్వేషన్లు అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. కేవలం పదిపన్నెడు కులాలకు 10% ప్రజలకు 10% రిజర్వేషన్లు కలిపిస్తే మరి 85% ప్రజలకు 3600 కులాలు 100% ఆర్థిక సామాజిక, సాంస్కృతిక, విద్య, వైద్య అన్నిరంగాల్లో వెనుకబడిన వీళ్ళకు ఎంతశాతం రిజర్వేషన్లు కలిపిస్తారు? అందుకే దేశంలోని అన్నికులాలకు జనరల్ చేసి అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు ఓ 50 ఏళ్ళు చేస్తేగాని ఈదేశం బాగుండదు. ఈనాడు దినపత్రికలో దక్షిణాదికన్న ఉత్తరాది యుపి, బెంగాల్, బిహార్ రాష్ట్రాలనుండి కలెక్టర్లు ఎక్కువని వ్యాసంలో వివరించింది. దక్షిణాది గొడ్డుపోయిందా?

ఈ.బి.సి రిజర్వేషన్స్ అక్కరలేదు ఎందుకంటే బీదరికంతో అగ్రవర్ణాలలో బాధపడుతున్న వాళ్ళు 2% కూడలేరు. అధికారం వాళ్ళ చేతుల్లో ఉన్నది. వారికి కులప్రీతి, బంధుప్రీతి మెండు ఏ ప్రతిభలేకున్న ఉద్యోగాల్లోను, రాజకీయ పదవుల్లోను అక్కున చేర్చుకొని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అందలం ఎక్కించిన సందర్భాలకో కొల్లలు ఏ ఒక్క గ్రామాన్నియైనా యునిట్‌గా తీసుకొని పరిశీలించి చూడండి. ఒక్క అగ్రవర్ణుడు ఖాళీగా ఉండడు. చదువురానించని వాన్ని ఏ కండక్టరో డ్రైవర్‌గానో, మైన్సుల్లోనో, రికార్డు అసిస్టెంట్‌గానో ఇరికించుకుంటారు. 50% ఓసి కోట చాలదని బి.సి, ఎస్సి, ఎస్టిలు ఓపెన్ కోటలో ఉద్యోగం సంపాదిస్తే అక్రమ మార్గాలు వేతికి అవి కూడ కొట్టేస్తారు. ఈ 70 ఎండ్లలో వారు చేసిన అక్రమాల గూర్చి ఎన్నని వ్రాయాను.

కమ్యునిస్టులతో సహ అన్నిపార్టీలు అగ్రకుల ఆదిపత్యంలోనే నడుస్తున్నాయి. చైతన్యులు కాకుండదనే బడుగులను అనగద్రొక్కి అన్ని రంగాలలో టక్కుటమార విద్యలు ప్రదర్శించి మనల్ని విడదీశారు. బి.జె.పి మొదటి నుండి రిజర్వేషన్లను వ్యతిరేకించింది. ప్రతిభకు పట్టం కట్టమని మండల్‌ను వ్యతిరేకించింది. ఆర్.ఎస్.ఎస్‌లోని బి.సి, ఎస్సి, ఎస్టిలను ఉపయోగించుకొని అన్ని పట్టణాలలో అల్లర్లు చేయించి మనకన్ను మనతోనే పొడిపించారు. 10-15% ఉన్న అగ్రకులాలల్లో ఆర్థికంగా వెనుకబడినవారు 2% కూడలేని వారికి 10% ఈ.బి.సి రిజర్వేషన్సు ఇవ్వడం ఎంతవరకు న్యాయం. ఏ ఒక్క బి.సి, బి.జె.పి నాయకుడుకాని బి.సి ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తగాని మాకు కూడ జనాభ ప్రాతిపదికన 52% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని ఎందుకు డిమాండు చేయలేకపోయారు. దీనికి కారణం అధికారస్వార్థంతో తొత్తులైనా అయివుండాలి. లేదా నిజాన్ని వివేకంతో ఆలోచించే చైతన్యం లేని చవటలైనా కావాలి. ఈ ఒక్క పార్టీమే కాదు. అన్ని పార్టీలలోయిదే పరిస్థితి. అన్ని పార్టీలే కాక అన్ని సంస్థలు కూడ అగ్రవర్ణాల ఆధిపత్యంలో కొనసాగుతున్నాయి. బడుగులను కండబలంతో చేసే పనికి మాత్రమే ఉపయోగించుకుంటారు. వారి ఆదేశాలను అతిక్రమించకుండ జాతి ప్రయోజనాలకే మేం పనిచేస్తున్నామని అందమైన దేశభక్తి కోటింగ్ యిచ్చి బ్రేన్ వాష్ చేస్తారు. వారిని చెవటల్ని చేసి బానిసల్లా తమ చెప్పచేతల్లో ఉంచుకుంటారు.

మనలో మనకు తగాదలు సృష్టించి ఏదో ఒక క్రొత్త పన్నాం పన్నుతారు. ఈ క్రిమిలేయర్ కూడ అలాంటిదే ముందు జనాభప్రాతిపదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు యిచ్చిన తరువాత ఎస్సి, ఎస్టి, బిసి, ఓసిలలో క్రిమిలేయర్ శాస్త్రీయంగా అమలు చేయవచ్చు. ఒక్కప్పుడు అగ్రకులాలకు ఎస్సి, ఎస్టిలలో తగాదాలుండేవి. బడుగులను విడదీయ ఇపుడు బిసిలకు ఎస్సిలను

తగాదాలుగా మార్చేశారు. అందుకే బిసి రిజర్వేషన్ యివ్వాలని ఎస్సి, ఎస్టిలు అడుగక మనకెందుకులే అని నిమ్మకుంటున్నారు. అంబేద్కర్ స్ఫూర్తి అంటే యిదేనా! ఒకరి కొకరు సహకరించుకోకుంటే మనల్ని ఎవ్వరు కాపాడరు. 2 పిల్లులు 1 కోతి రొట్టెముక్క కథలాగు అయిపోతుందీ మన బ్రతుకులు, దొడ్డి దారిన రిజర్వేషన్లను నీరుకార్చటానికే అన్నింటిని ప్రైవేటు పరం చేస్తున్నారు.

దేశంలోని అన్ని వ్యవస్థల్లో 85% అగ్రకులాలే అవకాశాలను దక్కించుకొని భోగభాగ్యాలను అనుభవిస్తు ఉంటే, అత్యధిక జనాభ కలిగిన బడుగులు ఏ అవకాశలులేక బీద తనంతో బ్రతుకులిడుస్తుంటే, అసమానతలు ఎలాపోతాయి. సమసమాజం ఎప్పడొస్తుంది. ఇంకెన్నాళ్ళో బానిసబ్రతుకులు? మా తరం పోయింది. నాప్రియమైన యువకుల్లారా! మేల్కనరా!

అన్ని పార్టీలనుండి, అన్ని సంస్థలనుండి ఎస్సి, ఎస్టి, బిస్సిలందరు ఏకమై బయటికి వచ్చి ఒక గొడుగుక్రింద రాజ్యధికారంకై ఉద్యమించవలసిన సమయం ఆసన్నమయింది. మీకొరకు మీరు త్యాగాలకై సిద్దపడండి. వాళ్ళను నమ్మకండి వాళ్ళ ఉచ్చులో పడకండి. భావితరాలకు బంగారు బాటలు వేయండి.

ఇలా జరుగాలంటే రాజ్యాధికారం బడుగు బలహీనవర్గాల చేతుల్లోకి రావాలి. మనలో ఐక్యత ఏది? సమైక్యత భావంలేనంతకాలం బడుగుల బ్రతుకులు యిలాగే వుంటాయి. వాళ్ళు మాయలోల్లు మనల్ని తెలివిగా విడగొట్టి ఏలుకోగలులుతున్నారు. నా అమయాక ప్రజలకు మీ దురాఘాతాలు తెలిస్తే మిమ్మల్ని పాతరేస్తారు.

పోలిసులు లైసెన్సు గల గూండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయంకొరకు రక్షక భటులను ఆశ్రయించేవాళ్ళున్నారా? దేశంలోని అన్ని శాఖలు అంతే, కాకపోతే ఈ శాఖలో కొంత అతి. ఈ శాఖలో మంచివాళ్ళు లేరనికాదు. 5,10% మంచివాళ్ళుంటే చాలదుకదా! మనదేశంలోని ఒక్కొకశాఖ ఘనకీర్తి గూర్చి ఒక్కొక్క గ్రంథంగా వ్రాస్తే వేదమంతచాట భారతం అవుతుంది. వీటన్నింటికి మూలకారణం రాజకీయకుళ్ళు వ్యవస్థేనని మరువరాదు.

మనకు స్వాతంత్ర్యం వచ్చి ఏబది ఏళ్ళుదాటింది. మనం సాధించింది ఏమిటి? తెల్ల దొంగలను పారద్రోలి నల్ల దొంగలకు ఈ దేశాన్ని అప్పగించుకోలేదూ! తెల్లవాడు మనదేశ సంపదను ఎత్తుకపోయారన్నారే! మరినల్లవాడో! దొంగలు దొంగలు ఊళ్ళుపంచుకోలేదా?

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

1980 నాటికి 80,000 కోట్లు విదేశీ స్విస్‌బ్యాంకులో దాచుకున్నారు. అది 2010 నాటికి 73లక్షల కోట్లకు దాటింది. మన దేశంలో నకిలీకరెన్సి 5లక్షల కోట్లని నిపుణులు అంచనా. ఈ గణాంకాలన్ని విదేశీ ప్రపంచబ్యాంకు నివుణలిచ్చినవే. 50వేల కోట్ల తెల్ల నకిలిస్టాంపులకథ మనందరికి తెలిసిందే.

చివరిగా ప్రభుత్వానికి ఒక సూటి ప్రశ్న లక్ష ఎనభైవేల కోట్లు ఎగ్గొట్టిన బడాబాబుల సొమ్ము కాంగ్రెసు పార్టీ మాఫిచేసిందని, అవినీతి ప్రభుత్వమని, లక్షల కోట్లు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్నారని, ఆ డబ్బు ఇండియాకు తెప్పించి ఒకొకరికి 15 లక్షలు పంచుతానని ఎన్నెన్నో చెప్పి వచ్చావు.అధికారంలోకి వచ్చి నీవేం చేశావు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ఏకంగా 11 లక్షల కోట్లు మాపిచేయించావు. కాంగ్రేస్ ప్రభుత్వ ప్రయత్నంతో నల్ల కుబేరుల జాబిత స్విస్ బ్యాంకు నుండి వస్తే వాళ్ళను రక్షించి ఇంతవరకు వారిపేర్లు బయటపెట్టలేదు. దేశ జి.డి.పి ప్రమాదస్థితిలో ఉన్నది. ఎవరు అడుగకున్నా అగ్రవర్ణాల మేష్ట కోసం 10% ఈ.బి.సి రిజర్వేషన్స్ తెచ్చితివి. బి.సిలను మరిచితివి.

అశేష బడుగు ప్రజల ఓట్లతోనే నీకు అధికారం వచ్చింది. బి.సిలకు మంత్రిత్వ శాఖను ఇచ్చుకోలేని బి.సి ప్రధానమంత్రివి. బి.సి ప్రతినిధిలేని బి.సి కార్పొరేషన్ కాదా! బి.సి జనగణన జరుగాలని బి.సిలకు 52% రిజర్వేషన్లు యివ్వవలసిందే, ఇచ్చితీరుతాను అని అంటే, నిన్ను బి.సిలు దేవునిలా ఆరాధిస్తారు. అలా చేయగలవా? ఆ సాహసం ఉన్నదని నేను అనుకోను. సత్యాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడి అత్యధిక బడుగుజనాభమనస్సులను దోచుకుంటావో? బి.సి ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతావో అది మీ చేతుల్లోనే ఉన్నది. కాలమే నిర్ణయించుగాక.

ఇది దగాకోరు పాలన అంటే తీవ్రవాదులనో, దేశద్రోహులనో ఈ గరాన దేశద్రోహులు ముద్రవేస్తారు. నాటి పాలనలో నాణ్యత ఉంది. ఇటు కడుతున్నవి అటు కూలుకుంటూ వస్తున్నాయి. ఇది అందరు ఒప్పకోవలసిన జగమెరిగిన సత్యం. ప్రజలను ఎవడుపాలిస్తున్నారని కాదు ప్రజలకు ఎంతవరకు న్యాయంచేస్తున్నారన్నదే ముఖ్యం. అలాగని పరాయివాడు పాలించుమనికాదు. నాకు ప్లేటో, మాకియవెళ్ళి సిద్ధాంతాలే నచ్చాయి. నాయకులు అధికారం కొరకు ఎంతకైనా దిగజారుతారని నిరూపించబడ్డారు. ఏమైనా నీతి, ధర్మంలో పశ్చిమదేశాలకన్న తూర్పుదేశాలు అధమాతి అధమం. ఫ్రాన్సు, అమెరికా, బ్రిటన్‌లు వందల సంవత్సరాల నుండి ప్రజాపాలనతో ఎంతచక్కగా

వెళ్ళివిరియుటలేదూ! డెబదేండ్లకే మన పరిస్థితి యింతధారుణమా! ఇంకెపుడుస్తుంది బుద్ధి మనకు?

నేను సమ సమాజాన్ని కాంక్షించినవాన్ని , సాధ్యపడే పరిస్థితులు మనదేశంలో లేవని నేను ఏనాడో అనుకున్నాను. 1985లో నా "ఆక్రంధన" కవితా సంపుటి ముందు మాటలో రాజకీయ సాంఘీక దృక్పదాన్ని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పకున్నాను. నేను కమ్యూనిస్టు భావాలు గలవాన్ని,వీళ్ళ భావాలు సమ సమాజానికి అతి సమీపంగా వుంటాయి. ప్రపంచంలోని పార్టీల సిద్ధాంతాలన్ని ప్రజల మంచినే కోరుకుంటాయి. ప్రతి సిద్ధాంతంలో మంచితోపాటు చెడుకూడ ఉంటుంది. దాన్ని అమలు చేసేవారి మీద, దాన్ని అర్థంచేసుకునే దానిమీద ఆధారపడి ఉంటుంది. నైతిక విలువలులేని సమాజం నుండి విప్లవాన్ని ఆశించలేం. వచ్చినట్లే వచ్చి నీరుగారిపోతుంది. మనదేశంలో జరుతున్నది, అదే, చైనా, రష్య, ఫ్రాన్సుదేశాల్లో విప్లవాలు విజయవంతమైనాయి. మనదేశ వామపక్ష పార్టీలు అరువు తెచ్చుకున్న సిద్ధాంతాలు పట్టుకొని వ్రేలాడడమే కానీ మనదేశ పరిస్తితులకు అనుగునంగా నడుచుకోలేకపోయారు. చిన్న రాష్ట్రాలను వ్యతిరేకిస్తారు. లౌకిక వాదులమంటు ఓట్ల కోసం మతాన్ని వాడుకుంటారు. బీసీల న్యాయమైన రిజర్వేషన్లకు మద్దత్తియ్యక వ్యతిరేకిస్తారు. వీరే నిజాయితీతో పనిచేస్తే మతతత్వ పార్టీలు ఇప్పుడు రాజ్యమేలేవికావు అంత డొల్లతనం. బెంగాల్‌లో వామపక్షాల ఏకదాటి 25దేళ్ళ పరిపాలన సామాన్యమైనదేమికాదు. కాని అభివృధి శూన్యం.చైనా కమ్యూనిస్టుల అద్భుత అభివృద్ధి నైతిక విలువల విజయమే. మనదేశంలోని అన్ని పార్టీల నాయకులకు లాభంకావాలి. వ్యక్తిగత ఆధిక్యతకావాలి, అధికారమే పరమావది. అధికారం కొరకు ఏ గడ్డియైనాతింటారు, ఏమైనా చేస్తారు. ఇదినేటి భారతం, ఋషులు, మునులు వున్న ఘన కీర్తిగల దేశమని చెప్పకోవడానికేనా? ధర్మం, న్యాయం, ఏమైపోయాయి? ఎక్కడ సత్యం, ధర్మం, న్యాయం, ప్రేమానురాగాలు వెళ్ళివిరుస్తాయో అదేదేవుని రాజ్యం. అక్కడే నన్ను పుట్టించుమంటాను. నాది విశ్వజనీన ప్రేమ. ఈ విశ్వాన్నంతా ఒక్కటిగానే చూస్తాను. వ్యవహారికంగా యిన్ని భావాలునాలో వున్నా, ఆధ్యాత్మికంగా నేను నేనే.

వెలుగుకోసం చీకటిని, సహనంకోసం విద్వేషాన్ని త్యాజించిన రోజు నేను సంతోషంగా మరణిస్తాను. ఆ రోజు కొరకు ఎదిరిచూస్తాను. నేను బ్రతుకుతానోలేదోగాని భారత దేశంకోసం నిలబడుతుందో ఆ లక్ష్యం బతకాలి. బతికితీరాలి అన్న సాహసోపేత ధీశాలి మాటలకు నాజోహర్లు. ఇవి జాతికి కనువిప్పమాటలు యుపి ఏ ప్రభుత్వానికి ముఖ్యంగా లౌకికవాదులమని చెప్పకునే వామపక్షీయులకు చెంప పెట్టుకాదా! మతం ఎంత

రక్తపాతం సృష్టించిందో అదెంత ఇరుకైన భావజాలమో వివేకానందుని మొదలు ఎందరో మహానుభావులు వివరించారు. మతవాదులను నిరసించే ఈ కుహన లౌకికవాదులే భయంకరులని ఈ ఘటనతో నిరూపించబడింది. ఉగ్రవాద, నరహంతక ఉరిశిక్షలు సుప్రీంకోర్టు విధించినా అడ్డుపడి కాపాడే కుహనా లౌకికవాదులను తరిమి తరిమి కొట్టవలసిన సమయం ఆసన్నమైంది. నందిగ్రాంలో మారణకాండ, తస్లీమా వ్యవహారం, ఉగ్రవాదుల ఉరిశిక్షపైమౌనం ఇవన్నీ వామపక్షీయుల (సిపిఎం) అవకాశవాద రాజకీయాలేకాక ఇవి మాయని మచ్చలే. వామపక్ష అభిమానినైన నన్ను ఇదెంతో బాధించింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సాధక పర్వం

శ్రీకృష్ణ భగవానుడు అభ్యాసయోగమని అన్నాడు. విద్యార్థివేరు సాధకుడు వేరు విద్యార్థివిని తెలుసుకుంటాడు ప్రతివిషయాన్ని ప్రత్యక్షంగా చూసి చేయవీలుపడదు. సాధకుడు ప్రత్యక్షంగా చూసి చేయాలి చేసి నేర్చుకొని నైపుణ్యం పొందాలి. అపుడు సాధకుడు సాధ్యుడవుతాడు. ఇతనినే సిద్ధుడని అంటారు. పదేపదే క్రమపద్ధతిలో చేసేదానిని సాధనలేక అభ్యాసం అంటారు. తక్కువవిని ఎక్కువ ఆచరించుమని పెద్దలంటారు. అందరు సాధకులమనే అంటారు. కాని ఆయోగ్యత అందరికిరాదు.

హృదయంను జడమను దొంపిలోనుండి బయటికితీయు పవిత్రయత్నమే సాధన అనబడునని స్వామి తపోవన్‌జీ అన్నారు. ఏ కార్యము స్వాభావికమో అది సుఖముగా తన అఖండ ప్రసన్నతతో జరుగునో అదే సహజసాధన అని శ్రీవనరాజ్ అన్నారు. మనకే సాధన వుచితమో అది సద్గురుడే ప్రసాదిస్తారు. శాశ్వత సుఖము కొరకు వెతుకు కార్యమే సాధన.

శబ్ద,రూప, అచించ్య, సంకల్ప, నిస్వార్థ, బ్రహ్మోపాససాధనలు, పంచయజ్ఞ, విచిత్ర, ప్రాణ, మనో, సర్వోదయ, అజపాజప, సహజసదాచార, మనోవైజ్ఞానిక, అనన్యభక్తి, దయా, దాన, ప్రేమ మున్నగు ఇరువది పైబడి సాధనలు గలవు. వివేకముతో విచారించిన యెడల సమస్తసాధనలు జ్ఞాన యోగములను రెండునిష్టల అంతర్గతములే. అద్వైత బేధరహితులు జరుపుసాధనలన్నీయు జ్ఞాననిష్ఠాంతర్గతములు, ద్వైతబేధాధారంగా జరుపు సాధన లన్నియు యోగ నిష్ఠాంతర్గతములు. త్యాగము, పవిత్రతయే సాధనకు మొదటి సోపానములు, వాస్తవిక సత్యజీవినమునకు మూలమే సాధన.

పారమార్థికమే మొదటి జీవిత లక్ష్యమైనను కామమే మొదటి శత్రువుగా నెంచి, కామ రాహిత్యమునకై ధృడసంకల్పముతో సాధన పూనితిని. సంకల్పము నిశ్చియమైన పిదప తగిన సాధన నిశ్చయమగునని ఎంచి, ముందుకు సాగుచుంటిని. ఇట్టి సాధనలో నేను పొందిన అనుభవాలను మీముందుంచుచున్నాను. నేనెంతవరకు సఫలమనోరథుడనైతినో భగవంతుడు నిర్ణయించుగాక. ఇందులో మహానీయుల తోడి సాంగత్యం, తీర్థయాత్రలు, వ్రతదీక్షాది మున్నగు విషయాలన్నియు నా సాధనపరిపక్వతకు తోడ్పడినవే. పరనాసౌలభ్యం కొరకు వివిధ అధ్యాయాలుగా వ్రాశానేగాని ప్రతి అధ్యాయం సాధన పర్వంతో ముడివడింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

స్వామి వివేకానందులు నాకాదర్శులు, శిరిడీసాయిబాబయే నా ఆరాధ్యదైవము, పరమహంస శ్రీశ్రీ శబరీమాతయే నా సర్వస్వం. నా సుద్గురుమూర్తి.

1991 వరకు మాంసం తిన్నాను. మధ్యంత్రాగాను, కోపమెక్కువ, చిన్న విషయానికే ముఖం ఎర్రబారేది. భగవత్ చింతన సన్నగిల్లినా, దైవవాసన పోలేదు. అప్పడప్పుడు మా ఊళ్ళోని స్వాధ్యాయకేంద్రానికి పోయేవాన్ని.

నేనొకసారి సత్‌సంగములో శ్రీకృష్ణభగవానుడు ఎందుకు పూర్ణయోగియో నేటి అతీంద్రియ పరిశోధనలు నాటికృష్ణలీలతో సమన్వయపరుస్తూ సోదాహరణలతో ప్రవచించాను. ఈ ప్రసంగం సభలోని వారినెందరినోఆకట్టుకున్నది. తమ్ముడు సచ్చిదానంద (రాంచంద్ర) ఆ ప్రసంగం మరువలేని అత్యుత్తమ ప్రసంగమంటాడు. చెన్నరాజేంధర్ బ్రాహ్మణపల్లిగారు ఇప్పటికి ఆ ప్రసంగవిషయం గుర్తుచేసి సంతోషిస్తారు.

ఒక ఏడాదిపాటు మాంసవాసన నన్ను విడువలేదు. మాంసాన్ని చూసిన, వండుతున్నపుడు వచ్చేవాసనతో లాలాజల గ్రంథులూరడం, మనస్సు చలించడం జరిగేది. దీనికి విరుగుడుగా ఎవ్వరింట్లో తినకపోవడం, ఇంట్లో వండడం నిషేధించి దోషరహితున్నయ్యాను. ఇప్పడు మాంసం చూసిన ఘాటువాసన వచ్చినా (ఎన్ని గుమగుమలు) నన్ను కదిలించలేవు. బాగా కాయకష్టం చేసి తినేవాళ్ళు కూడ నాతో మాంస భక్షణలో పోటీపడలేక పోయేవారు. నేను మాంసభక్షణ మానానంటే ఎందరో ఆశ్చర్యపోయారు.

1992లో అతిగా త్రాగికక్కుకున్నాను. మా నాన్న ఈదేమి త్రాగుడురా! ఇనికినంతే త్రాగాలి. ఇదోక బ్రతుకేనా? అని తిట్టిన తిట్టుతో అదేరోజు మా నాన్నకు పాదాభివందనం చేసి నాటి నుండి మధ్యంత్రాగనని శపథం చేశాను. అంతే నాటినుండి నేటివరకు మధ్యంకు దూరంగా ఉన్నాను. దీన్ని వదిలించుకోను ఆరునెలలు సమయం పట్టింది. మా నాన్న ఎంత త్రాగినా ఎన్నడు కక్కుకోలేదు. ఇలా ధృడ సంకల్పంతో ఆర్థికంగా, మానసికంగా నష్టపరిచే ఈ మధ్యం మాంస పిశాచాలను ప్రారదోల గలిగాను.

1989 నుండి ఆధ్యాత్మిక స్పృహ కలిగిన తరువాత నా ఆలోచన సరళిలో మార్పురాసాగింది. ఊరికే బి.పి. పెరగడం దీనికి కారణం ఉప్పేనని తెలుసుకొని వుప్పను క్రమంగా తగ్గిస్తూపోయి 1995 వరకు వుప్పను నామ మాత్రంగా వాడేస్థితికి వచ్చాం. 2004లో ప్రకృతి వైద్యనిపుణులు డా॥ మంథని సత్యనారాయణగారి ద్వార ఉప్పే సర్వవ్యాధులకు మూలమని తెలుసుకో గలిగాను. వుప్పు నూనెలను బాగా తగ్గించివాడుతున్నాం.

ఆహారాన్ని బట్టి మనశరీరాలు వుంటాయని శ్రీ గురుచరిత్ర ద్వార తెలుసుకొని 1992 నుండి ఏకభుక్తున్నయ్యాను. ఓక ఏడాది కఠోరంగా పగలు ఒంటి గంటకు తింటె మళ్ళీ ఏమీ తినకయే వుండేవాన్ని. 12కేజీలు బరువు తగ్గినాను. ఎప్పడు తూగినా 53 కేజీలే వచ్చేది. దీనితోపాటు ధ్యాహ్నఅజపాజపము ప్రాణయము చక్కగా కొనసాగించాను. నేను పూర్వముకన్న శారీరకంగాను, మానసికంగాను అత్యంత శక్తివంతున్నయ్యాను. తన్నుతాను పరీక్షించుకోను తన ఇంటికొరకని శక్తికిమించి పనిని కషించి దినమంతా చేశాను. నాకెట్టి అలసటరాలేదు. ఇంతకు ఎర్రూర్వం గంట పనిచేస్తే ఎంతో అలసిపోయేవాన్ని. మానసికంగా నాలో నిశ్చయాత్మక బుద్ధి కలిగింది.

పూర్ణఏకభుక్తం యిలాగు కొనసాగి వుంటే ఎంతో బాగుండేది. బాంధవులందరు రాత్రి స్వల్ప ఆహారాన్ని తీసుకోవాల్సిందేనని బలవంతపెట్టారు. ఇంకా కర్మలున్నాయి. తిరిగి పనులు చక్కదిద్దాల్సి వుంటుంది. శక్తిలేకుంటే చేయడమెలా? అని వాళ్ళకు బెంగ మన అనుభవం 9వాళ్ళకు అర్థం కాదుకదా? తప్పిందికాదు ఇప్పడు ఒకటిన్నర ఆహారం తింటున్నాను.

అర్గుల గ్రామంలో ఆధ్యాత్మిక చింతనకు పునాదిపడి, తీవ్రసాధనల ద్వార క్రమంగా బలపడింది. ఈ సాధనలు 1992 నుండి 1996 వరకు కొనసాగి క్రమంగా సన్నగిల్లినాయి. సాధన దృఢమగుటకు 41 దినాలు ఆంజనేయుని ధీక్ష ఎంతో తోడ్పడింది. ఎన్నో శారీరక మానసిక మార్పులు సంభవించాయి. ధ్యాహ్నంలో విదేహస్థితి కలిగేది. దోమలు బాధిస్తున్నది కూడ నాకు తెలియక పోయేది. రోజు ఎంతో రక్తం పోయేది నాకెట్టి అలసటవుండేది కాదు. ఒకసారి ధ్యాహ్నంలో ఒక ఎలుక నా శరీరమంతా పారుతున్నది నాకంటబడింది. అది పారుతున్నట్లు నాకనిపించలేదు. నా అనుభూతులను వెంకటరెడ్డిగారితో చెప్పుకున్నాను. నేను నిర్వీర్యున్నయ్యాను. సద్గురు దేవునికి తప్ప యింకెవరికి చెప్పకోరాదుసుమా! శాస్త్రం కూడ చెప్పకోరాదనే చెప్పతున్నది. రెడ్డిపేట అగుల్ల నర్సయ్య కూడా విషయం గూర్చి నన్నడిగితే ఆయనకు ఇదే సలహా యిచ్చాను.

"యమం" పాటించనిదే సాధన పరిపక్వత చెందదని, ఎంత తపస్సుచేసినా పతనమగుటే తథ్యమని నేను సాధుసాంగత్యం వల్లను, శాస్త్రపఠనం వల్లను తెలుసుకో గలిగాను. సత్యం, అహింసా, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహణం ఈ అయిదింటిని జీవిత వ్రతముగా పాటించినవారు ఎట్టి సాధనలు చేయకయే పూర్ణ యోగులగుదురు. నేను అహింసా, అపరిగ్రహణాలను చక్కగా ఆచరించాను.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అహింస :-

అహింస పరమ ధర్మం గూర్చిన వివేకం నాకు 1994 నుండే కలిగింది. భూత దయవల్ల సర్వజీవులు మిత్రులవుతాయని అనుభవంతో తెలుసుకున్నాను. నీవు అపరిచితుడవైనా, నీలో హింసాప్రవృత్తి వుంటే ఏజీవులకైనా అంతరంగంలో తెలిసిపోతుంది. అవి బెదిరి దూరంగా పారిపోతాయి. ప్రేమమూర్తుల వద్దకు అపరిచితులైనా అప్రయత్నంగా ప్రేమతో దగ్గరకు వస్తాయి, పలుకరిస్తాయి. అందుకే ప్రేమమయులు కండి.

ప్రతిజీవిని ప్రేమించే తత్వం నాలో జనించింది. క్రిందికి చూస్తూ నడవడం అలవర్చుకున్నాను. ఇతరుల బాధలను చూసి తల్లడిల్లి, వారి దుఃఖాన్ని తొలగించుమని, వారికి మేలు చేకూర్చుమని భగవంతున్ని ప్రార్థిస్తాను, ప్రార్థిస్తూనేవున్నాను. నిత్యం ధ్యానంలో విదేహస్థితి గలిగినా వ్యవహారిక జీవితంలో సాధ్యంకాకపోయేసరికి శీతోష్ణాలను సహించే సాధనకు పూనుకున్నాను.

చలికాలం చలిని తట్టుకునుట కలవాటు చేసుకున్నాను. దుప్పటి కప్పుకోకపోవడం, మంటకాచుకొనకపోవడం చేశాను. ఎంత ఎండలోనైన చెప్పులు లేకుండా నడవడం నన్ను అందరు చూసియే వుంటారు.

దోమలు నన్ను ఎంతకరిచినా నేను ఆనందంగా సహించే అలవాటు చేసుకున్నాను. అన్నీ ఆత్మస్వరూపాలే. వేటిని చంపే అధికారం లేదు. వాటి ఆహారం అవితింటున్నాయి. నీనోట్లోని ముద్దను లాగేస్తే నీకెంత బాధకరమో దోమలకు కూడా అంతే బాధకరమేనని నాకనిపించింది. వాటి పని అవి చేసుకుంటాయని ఆనందపడేవాన్ని . భావంలో స్థిరమైపట్టనట్లు ఉండేవాన్ని .ఇదీ ఒకఅన్నదానమనియే నాకు స్ఫురణ కలిగింది. వాటికి ఆహారాన్నిస్తున్నాననే దివ్యానందం కలిగేది. మొదటి రోజుల్లో అవి రక్తంత్రాగి వెళ్ళిపోయేవి. కొన్ని దినాలు గడిచాక అవి నాపై చాలాసేపు వాలి తీరిగ్గా రక్తంత్రాగి వెళ్ళిపోయాయి. ప్రేమ స్థిరంగా బలపడుతూ పోయిన కొద్ది వాలిన దోమల వద్దకు మెల్లగా నా చేయిని తీసుకువెళ్ళినా అవి లేచిపోలేక పోయేవి. నేను వాటిని పట్టుకొని విడిచిపెట్టాను కూడాను. నాప్రేమ స్థిరమైయిందని నాకు అనుభవమయింది. అటు తరువాత నన్నవి కరువక వదలడం మొదలయింది. బాగా దోమలున్నపుడు అవికుడుతూ వుంటే ఇతరులు చేతులతో కొట్టుకుంటూ నన్ను చూస్తూ నీకు " దోమలు కరుస్తలేవా? చప్పుడు చేయకుండ కదులక మెదులక వుంటావేం" అని అంటూ వుంటారు. నేను వాళ్ళతో ఏమనక మౌనం వహించాను.

చెప్పకోని భంగపడ్డది నాకు గుర్తుకు వచ్చి భయపడ్డాను.

ఇంకొకసారి తొర్లికొండ ఆశ్రమంలో చేతులతో మట్టిని ఎత్తుతున్నాను. నా చేతుల్లోకి తేళ్ళు వచ్చాయి. చూసిన వాళ్ళందరు చేతుల్లోని మట్టిని పాడేయమన్నారు. నేను చలించలేదు. నాకేమి కాలేదు. చేపూర్‌లో నేను తింటూఉంటే నాప్రక్కకు సమీపంలో టేబుల్‌పై పిచ్చుక వాలి నాతోపాటు ఏరుకొని తిన్నది. ఇంకొకసారి వెంకటరెడ్డి చూస్తూ వుండగా నాచేయిపై భూగవాలింది. భూతదయ నాలో బలపడుతున్నదని యివన్నీ చెప్పకయే చెప్పతున్నాయి. విష జంతువులను సహితం ఆపదలో వున్నవాటిని రక్షించాను. కొన్నింటిని మనం ఆపలేం. ప్రాణం పోగొట్టుకున్న వాటిని చూస్తే జాలేస్తుంది. బుద్ధభగవానుని అంతటి కారుణ్యమూర్తి ఈ ప్రపంచంలో లేడంటారు స్వామి వివేకానంద. ప్రాణులు అన్నమయులు దోషముల పరిహారార్థం నిత్యం అతిథికి భోజన మిడుట శాస్త్ర సమ్మతం. అందుకే మేము నిత్యం వేటిపై మమకారం చూపక బయట అన్నమిడి వస్తూనే వున్నాం. శిబిచక్రవర్తి, రంతిదేవుడు మున్నగు మహానుభావులు చూపిన భూతదయ మహోన్నతమైనది. వాళ్ళందరికి ఈ దాసుని సాష్టాంగ దండ ప్రమాణములు.

కొన్నేండ్లు సబ్బువాడలేదు. దేహంగూర్చి నేనెన్నడు చింతించలేదు. నాకేమి కాలేదు. మనస్సు విచిత్రమైంది. అనుకుంటేనే అయికూర్చుంటుంది. అదే మనస్సు విషిష్టత.

అపరిగ్రహణ :-

ఆశ్రమాలలో జరిగే యజ్ఞయాగాది పండుగలకు మేం ఎక్కడికి వెళ్ళినా ఇంటివద్దె భోజనం చేసియే వెళ్ళాంకాని ఎక్కడ తినలేదు. బంధువుల ఇల్లలో పండుగలకైనా యింటి పద్ధతిని వెళ్ళుతాం. ఆపద్ధర్మంగ పరగ్రామం వెళ్ళి రెండు మూడు రోజులు ఉన్నపుడే తింటాం. అందుకే ఎక్కడికి వెళ్ళక నిస్సంగత్వానే పాటించాం. ఎందరెందరో ఎన్నో రకాలుగా అనుకున్నారు. నా కుమార్తెల పెళ్ళిల్లలో కట్నకానుకలను స్వీకరించలేదు. గృహస్థునకు అపరిగ్రహణం పాటించి తీరవలెననియే నియమున్నది, సాధకుడు పున్నమి అమవాస్య తిథులలో ధర్మసంస్థలలో తినరాదు. పరిగ్రహణలో తపశక్తులు తగ్గుతాయి.

పరిగ్రహణతో స్వతంత్ర్యం కోల్పోతాం. బానిసలమవుతాం. పాపాన్ని పెంచుకున్న వాళ్ళమవుతాం. తోచిన దానం చేయడంవల్ల పుణ్యం పొందగలం. ఫలాపేక్ష రహితంగ దానధర్మాది కర్మలను చేయడంవల్ల శాంతి చేకూరి సాధన పరిపక్వతకు తోడ్పడుతుంది. అందుకే ఈదాసుడు శ్రద్ధగా పూనికగా చేస్తున్నాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నాగదేవత :-

భగవత్ సృష్టి ఎంత అందమైయింది. ఎంత అద్భుతమయింది. ప్రతి జీవికి భగవంతుడు ఏదో ఒక భిన్నమైన ప్రత్యేక తెలివిని ప్రసాదించాడు. దేనిని చులకనగా చూడవద్దనే వివేకం నాకు కల్గింది. తేది. 24-09-1996లో తొర్లికొండ ఆశ్రమంలో నాగమందిరానికి పరిక్రమిస్తూ వుండగా నాదిక్కు పడగవిప్పి చూసి వుత్తరానికి పడగ తిప్పాడు.

నేను వాసుకి (గోధుమ) తక్షక, కర్కోటక (నలుపు) శంకపాల (ఎరుపు) ఐరావతం (తెలుపు) మున్నగు రకాల పాములను చూశాను. అనంతుడు (బంగారరంగు) శేషుడు (బూడిద) యీ రెండు పాములను చూడలేకపోయాను.

తేది. 03-11-1999లో శార్తకాల్ల నర్సయ్య రాంపూర్‌లో పాముల గూర్చి ఇలా చెప్పాడు. బల్లులు, పాములు, తొండలు, ఉడుములు వీటన్నింటికి నీళ్ళు త్రాగరాదట. ఇవి పైనుండి భూమి మీద చరిచినట్లు దుముకుతాయి. కొద్దిసేపు భూమిని అదిమి పట్టుకుంటాయి. అంతే అవినీళ్ళు త్రాగినట్లే. భూమినుండి తేమను గ్రహిస్తాయి కావచ్చును. ఇది వింతగా లేదు. సృష్టి ఎంతవిచిత్రమైంది.

ఈ నర్సయ్యే తనకు పాము కరిచినపుడు వీళ్ళతండ్రి సంగారెడ్డిలో వున్న కల్లెంపేట గ్రామ సిద్ధులు ఎల్లయ్య వద్దకు తీసుకుపోయాడట. ఇతని పేరు తలిస్తేచాలు కాటువేసే పాము అక్కడే ఆగిపోతుందట. కాటుకు గురియైనవాళ్ళు యీయన పేరుతలుస్తూ బట్టకు ముడివేస్తే చాలువిషం ఎక్కదని చెప్పాడు.

ఎల్లయ్య తొండను ఆదేశించాడు. ఆతొండ నర్సయ్యను పట్టుకొని ఆపామున్న చోటుకు లాక్కపోయి కాటేసిన పామునే పట్టుకొని లాగి తెచ్చిందట. ఎల్లయ్య ఆ పామును విషమంతా లాగేయు అని అనగానే ఆ పాము నర్సయ్యకు కాటేసినచోట కరిచి విషమంతా లాగివేసింది. అది సొమ్మసిల్లి విషమంతా కక్కేసింది. తరువాత దాని విషంబుడ్డలను తీసేశాడని తనకు స్వయంగా జరిగిందతా నాతో చెప్పాడు.

తొండకు చెప్పడమేమిటి? అది అర్థం చేసుకొని ఆ కాటేసినపామునే పట్టుకొని రావడమేమిటి? పాము ప్రతిఘటించకపోవడమేమిటి? పాముకూడ ఎల్లయ్య చెప్పిట్లు చేయడమేమిటి? ఇది శాస్త్రజ్ఞులకు కూడ అంతుపట్టని విషయంకాదా? నాస్థికుల కిది చెంప పుట్టుకాదా?

పశుపక్ష్యాజంతుజాలమునకు మాటలు రావంటారే. వీటిని చులకనగా చూస్తారే. అందరికి అన్ని జీవులకు సులభంగా అర్థమయ్యే భాష ఒకటుందన్నమాట. అదే ఆత్మభాష అవి ఎలా చెప్పితే అలా చేయుటకు కారణమదియే. సర్వజీవాత్మ స్వరూపం ఒక్కటే. మానవునికి ఒక్కడికే వివేకంవుందని విర్రవీగుతున్నాడు, అది తప్పకాదా?

తొర్లికొండలోని కాటిపల్లి పున్నం ఒకతనికి చిన్నపుడు నడుక సరిగాలేక యిబ్బంది పడేవాడు. ఒకరోజు సైకిల్‌పై తోట కెళ్ళుతున్నాడు. త్రోవలో ఒక పెద్దపాము చాటెడంత పడగవిప్పి చూస్తున్నది. అది యింతవరకు సినిమాల్లోగాని, యింకెక్కడ కనిపించనంత పెద్దపామట. పాలేరు (జీతగాడు) కూడ ఆ పామునుచూశాడు. వీళ్ళు తెల్లవారి తోటకెళ్ళి చూస్తే ఎక్కడ వీళ్ళుకు కనిపించిందో అక్కడే అది ప్రాణాలను వదిలింది, ఎవరికంట పడవద్దని పాములు నిత్యం సూర్యున్ని ప్రార్థిస్తాయంటారు. నిజమేనెమో? గొప్ప తప:శక్తి గల ఆ దివ్యనాగేంద్రం వారి కంటబడడం వారి పూర్వపుణ్యమే. అతని నడకబాగైంది. ఆర్థికంగా కూడ ఎదిగాడు.

అల్లుడు కృష్ణాహరి యిలా చెప్పాడు. ఒకగ్రామంలో ఒకతను పెరడు చదునుచేశాడు. ఒకపెద్ద రంధ్రం పడి పెద్దకాలువలా చార ఏర్పడింది. తెలిసిన ఒకాయనకు యిది చూపగా, అతడు నీకేమికాదు. ఇక్కడొక పెద్దదేవుని పాము నివాసముండి వుండాలి. దానినేమి అనవద్దు? నీకు మేలే జరుగుతుంది. అని చెప్పాడు. కాని స్థల యజమాని ఆ మాట పెడచెవిన పెట్టి పాములు
పట్టేవాన్ని తీసుకవచ్చాడు. వాడు పింగితో నాగిని సంగీతం వినిపించ సాగాడు. ఆ పాము ఆ సంగీతానికి తట్టుకోక లోపల విజృంభిస్తూ వుంటే బయట పదిఫీట్ల వెడల్పుతో భూమంతా కదులుతున్నది. యిక ఆపుకోలేక కోపంతో బుస్సుమని బుసకొడుతూ పైకిలేచి ఆ పాముల వాన్ని యింటి యజమానిని మాంసం ముద్దలు వచ్చేలాగు చీల్చి వాళ్ళను చంపి తనూప్రాణాలొదిలింది. అది బంగారు వన్నెలో తలతల మెరుస్తూన్న అతిపెద్ద అనంత నాగేంద్రుడు.

రాఘవులు హెచ్.పి. ఆర్మ్‌గారు తురకపిల్లలు చంపి తెచ్చిన అతిపెద్ద. నాగేంద్రున్ని చూశాడు. పాము ముఖానికి యిరుదిక్కుల చిన్న చిన్న ముఖాలు గల తలలు కలిగున్నట్లు చూశానన్నాడు. పాముకు వెయ్యేండ్ల ఆయుశ్శని అంటారు. 100 సంవత్సరాలకొక తలవేస్తుందంటారు. ఈ పాముకు 300 సంవత్సరాల వయస్సైవుండాలి అన్నాడు. ఇది జంతుశాస్త్రవేత్తలే చెప్పాలి.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అల్లుడు కృష్ణాహరి సర్పయజ్ఞం చేయాలని తలపెట్టి ఆపనికి పూనుకున్నాడు. అంతే ఆపనిలో పాల్గొనే వాళ్ళందరికి విపత్తులు వచ్చిపడ్డాయి. నాకు పి. గంగాధర్ అల్లునికి ఎక్సిడెంటుయై దెబ్బలు తగిలాయి. కృష్ణాహరి సైకిల్ మోటార్ క్రిందపడి ఒక పిల్లది కాలు విరిగింది. ఇలా ప్రమాదాలతో బెంబేలెత్తి ఒక తెలిసినాయనకు విషయం అడిగితే జనమేజయుడు అగ్నిలో పడి పాములన్నీ చావాలని యజ్ఞం చేశాడు. అందుకే యజ్ఞం పాములకు విరోదం మన్నాడు. ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాం. చాలా మంది పురాణాలను పుక్కిడి పురాణాలని కొట్టిపారెస్తూ వుంటారు. ఈ ప్రమాదాలు ఎందుకు జరిగినట్లు? ఆత్మశక్తి కిరణాలు అనంత కాలాలపాటు నిలిచి వుంటాయి. అంతట అదృశ్యరూపంలో వారి కిరణాలు వ్యాప్తి చెంది వుంటాయి. సద్భక్తులు తలచినంతనే ఫలాన్ని పొందగలరు. పూర్వుల విశ్వసించి వారిననుసరించుటే మనకర్తవ్యం.

నాకు తెలిసిన మిత్రుడొకడు నిత్యం పరగ్రామానికి పనిమీద వెళ్ళేవాడు. అతను చూడక పాముతోకమీది నుండి సైకిల్ తీశాడు. నాటినుండి ఆమార్గం గుండా వచ్చేవాళ్ళను చూసి ఆ పాము కోపంతో బుస్సుమని బుసకొడుతూ తిరిగి వెళ్ళిపోయేది. అతననొస్తే వెంటపడేది. పాము పగని అంటారు నిజయేనేమో?

పెర్కిట్ గ్రామములో ఐదు తలల పాము బయటపడింది. హైదరబాద్ నుండి బస్సులో వస్తున్నవాళ్ళకు ఎదురుగా ఏడు తలల నాగేంద్రుడు కనిపించాడు. అందరు బస్సు దిగి దర్శించు కున్నారు. సెల్‌ఫోన్‌లలో ఫోటోలతో బంధించుకున్నారు.

సంపూర్ణ ఉపవాస దీక్ష :-

నేను నవంబర్ 15, 2007లో సంపూర్ణ ఉపవాస దీక్ష చేయుటకై సిద్ధమైతిని. మంతని సత్యనారాయణ గారి 'ఉపవాస ధర్మం' గ్రంధం ఆధారంగా 41 రోజుల దీక్షపూనితిని. నేను కేవలం 2గంటలకు ఒకసారి 4 చెంచాల తేనే 1 చెంచా నిమ్మరసం గ్లాస్ నీటిలో రోజు 6-8 సార్లు త్రాగుతూ గడిపాను. మూడవ రోజు నుండె ఎనిమా ద్వారా మల మలినములు వెళ్లాడం మొదలయ్యాయి. తరువాత స్వల్ప రంగునీళ్ళతో చెడ్డ కంపు వసాన వెలువడింది. తరువాత నల్లని మలం అధికంగా వెళ్లింది.

పది రోజుల తరువాత మళ్ళీ రెండు సార్లు నల్లని మలం ఎండిపోయిన పేడముక్కల సన్నపి పడిపోయాయి. మళ్ళీ పసుపు రంగులో మలం వెళ్లింది. 25వ రోజు నుండి చిత్రంగా తింటే వచ్చినట్లే ఎక్కువ మోతాదులో మలం రాసాగింది. నేను రోజు తేనే, నిమ్మరంసం తప్ప

ఏమి తీసుకోవడం లేదు. శరీరానికి, మనస్సుకు ఎంత హాయో చెప్పలేము. ప్రేగులలో 4 కిలోల మలం ఉంటుందని అంటుంటారు. దానికన్న ఎక్కువే వెళ్లిపోతుంది.

15 రోజులకే మా వాళ్ళు బయపడి దీక్ష మానుకోమని బలంవంత పెట్టారు. నేను పట్టువదలక కొనసాగించాను. రెండు సార్లు సెలూన్ బాటిల్ ఎక్కించుకున్నాను. నా బీపి లేవల్ 70/110 కొనసాగింది. ముఖ్యంగా పాటాషియం తగ్గకుడదని నాకు తెలియాదు. ఇంట్లో దీక్ష చేయడం తప్పనిపించింది. మానసిక స్థితిపి గ్రహించి వెంటనే నేను 32వ రోజు ప్రకృతి ఆశ్రమానికి వెళ్లాను. వాళ్లు వెంటనే నాకు కొబ్బరి నీళ్ళల్లో ఎలక్ట్రాల్ పాడి కలిపి ఇచ్చారు. తల తిప్పడం మున్నగు లక్షణాలు తగ్గాయి. రక్త పరీక్షలో పాటాషియం లెవల్ తగ్గిందని తేలింది. కొబ్బరి నీళ్ళు , ఎలక్ట్రాల్ పొడర్ రెండు రోజులు కొనసాగించాను.

నా శరీరం చిన్నపిల్లవాణి శరీరంగా అతి సునీతంగా మారింది. ప్రకృతికి విరుద్ధంగా కృతిమ పదార్థాలు తీసుకుంటే శరీరం సహకరించేది కాదు. 8 రోజులు పళ్లరసాలు ఇచ్చి 41 రోజుకు దీక్ష విరమింపజేశారు. ఒక రోజు బలం కొరకు టానిక్ త్రాగితే కళ్ల చూపు తగ్గి శరీరం దెబ్బతిన్నది. నేను మామూలు స్థితికి రావడానికి కొన్ని రోజులు పట్టింది. ఇలాంటి దీక్ష డాక్టర్ సమక్షంలోనే పట్టాలి. సంవత్సరానికి ఒక రోజు 11 లేదా 21 రోజు దీక్ష చేస్తే శరీరం ఒవర్ ఆయిల్ చేసినట్లు అవుతుంది. చాలా మంచిది.

ఏడాది మహా దీక్ష :-

శ్రీ సాంబయ్య స్వామి సావెల గ్రామ ఆశ్రమంలో డిసెంబర్ 12, 2016లో మౌన దీక్ష పూనినాను. డాబాపై అన్ని వసతులు గల గది ఉండడం వల్ల రోజు గంగా స్నానం కొరకు మాత్రమే క్రిందికి దిగి వచ్చేవాణి. ఏడు నెలలు మౌన దీక్ష వహించాను. దీనిని పూర్ణ మౌనదీక్ష అని చెప్పలేము. కొన్ని సందర్భలలో అతి అరుదుగా చీటి మీద రాయించి ఇవ్వడమో జరిగేది. దైవ సంబంధ విషయాలు మాట్లాడిన సందర్భలు కూడా ఉన్నాయి. మౌన దీక్ష మాత్రం అద్భుతంగా కొనసాగింది.

ఉదయం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిత్య 'సమయ సారిని' పర్వరచుకొని సమయ బంగం కలుగకుండా గురుదేవుల దయతో కొనసాగించాను. వయసు రిత్యా రుగ్మతల భయం వల్ల తెచ్చుకున్న మందుల నుండి విటమిన్ మాత్రలు తప్ప ఏలాంటి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మాత్రలు అవసరం పడలేదు. ఏడు నెలలలో 6 కిలోల ఆవు నెయ్యి తిన్నాను. మానసిక, శరీరాక పూర్ణ ప్రశాంతత వల్ల నా నాడి 45-50 మధ్య నడుస్తూ ఉండేది.

సాధన నడిచిన విధం :-

1 గంటపైన యోగ ఆసానాలు నెలపాటు కొనసాగించాను. దీని వల్ల బాగా ఆలసిపోయి ప్రాణాయామం గానీ, ధ్యానం గానీ, సరిగ్గా చేయలేకపోతున్నానని యోగా ఆసానాలు 20-30 నిమిషాలకు తగ్గించాను. నిత్యం పగలు నిద్రించే నేను ఏడు నెలలుగా ఒక్కసారైనా పగలు నిద్రించలేదు. 40 రోజులకు ఆసానాలు కుదుట పడ్డాయి. ప్రాణాయామం 8:16:32 ఎకదాటిగా 20-30 వరకు చేయగలిగాను. వ్రేళ్లను ముక్కుపై వాడకుండానే ఒక్క నిమిషానికి నాలుగు గురు మంత్రాలు శ్వాసాతో ఆజపజప గాయత్రి చేయగలిగాను.

ఉదయం మొలుకల అపక్వ ఆహారం తిని రాత్రి నక్త భోజనం చేసేవాడిని. రెండు నెలల వరకె ఏకధాటిగా నిమిషానికి రెండు శ్వాసాలలో గురుమంత్రం జపించగలిగాను. ఒక శ్వాసాకు 40-50 సెకనులు తీసుకోగలిగాను. ఇలా గంటల కొలది చేసిన దేహం ఏమాత్రం వేడి ఎక్కకపోవడం ఆర్చర్యకమైంది. రాత్రి కూడా స్వల్పంగా నిద్రించిన దిన మంత చురుకుగా ఉండడం గురు క్రుప వల్లే సాధ్యమైంది.

రెండు నెలల తర్వాత సమయ సారినిని కొద్దిగ మార్చుకున్నాను. యోగాసానాలు 10-15 నిమిషాలకు కుదించి ప్రాణాయామం 60-80 నిమిషాలకు పెంచాను. బహ్య, అనులోమా, విలోమా, బ్రహ్మ ప్రాణాయామాలు చక్కగా చేసాను. అజప గాయత్రితో గణపతికి 600 గురుదేవునికి 1000 సధాశివునికి 1000 జపాలు నిరంతరం చేస్తూ ఉండేవాడిని. అనులోమా విలోమ ప్రాణాయామం నిరంతరం జరిగేది. నిద్రలో గురక పూర్తిగా తగ్గింది.

చాగంటి గారి భాగవతం, రామాయణం, శివపూరణం, గురు చరిత్ర ప్రవచనాలు శ్రద్ధాగా నిత్యం పగలు వినేవాణి. మూడవ నెలకి ఒక్కప్రాణాయామానికి 12:50:20:20 (100 సెకన్లు) తీసుకొనేది. రోజు 90 నిమిషాలు ప్రాణాయామం చేసేవాడిని. గాయత్రి మంత్రాని శ్వాస ద్వారా జపించాలి సకల్పం కలిగింది. తేది : 07, మార్చి 2017 నుండి 04, జూలై 2017 వరకు నాలుగు నెలలు రోజు 4-7 గంటల వరకు జపించాను. రెండు గాయాత్రి మంత్రాలు శ్వాస ద్వారా చేయటానికి 40-45 సెకన్లు తీసుకునేది. ఇలా అలసటా లేకుండా తెరిపి లేకుండా చేశాను. ఇది శ్యామచరణం గురువుగారు చెప్పిన అంత ప్రాణాయామం. ఒక్కశ్వాస 44 సెకన్లుకు సమానం. ఈ స్థాయిని నా జీవితంలో చేరుకుంటానని అనుకోలేదు.

ఇంట్లో 10-15 నిమిషాలు ప్రాణాయామం చేస్తేనే వేడికి తట్టుకొలేక పోయేవాడిని ఇన్ని గంటలు చేయగలుగడం సామన్యం కాదు. ఇది గురు క్రుప వల్లే సాధ్యమైంది.

నాలుగవ నెల వచ్చే సరికి మొదటి బ్రహ్మ ప్రాణాయామం 120-140 సెకనులు తీసుకునేది. రెండవప్రాణాయామం 90-110 సెకనులు తీసుకునేది. ఇలా రెండు గంటలపైనే ప్రాణాయామం చేసేవాడిని. ఉత్తమ ప్రాణాయమం 1:4:2 (112) సెకన్లు ఉంటుంది. మంచి వయస్సులో ఉత్తమ ప్రాణాయామ స్థితిని పొందలేకపోయాను. ఆ స్థితిని చేరుకొలేక పోయేవాడిని. 65 సంవత్సరాల వయస్సులో ఇది సాధించడం భగవత్ క్రుపయే. రోజు 50-70 ప్రాణాయామాలు చేసేవాడిని ఒక్క ఓంకార శబ్ద ప్రాణాయామానికి 15 సెకన్లు చేయగలిగేవాడిని.

ఎండ వేడిమి వల్ల తేది : 23-04-2017 నుండి ప్రాణామాయం పూర్తిగా మానుకున్నాను. కుంభక సైత నాడిశోధన ప్రాణామాయం 75 దినాలు అద్భుతంగా కొనసాగించాను. శ్వాసలో లయబద్దంగా గాయత్రి మంత్రాని జపించాను. వైశాఖ పౌర్ణమి మే 10 నుంచి రావి వృక్షం కింద గాయత్రి, మారెడు వృక్షం కింద శివ దీక్ష మంత్రం జూలై 3 వరకు (మూడు నెలలు) రోజు 2-3 గంటలు నిత్య అజపజపం చేశాను.

ఇలా ఏడు నెలలు సాంబాయ్య స్వామి ఆశ్రమంలో రెండు లేదా మూడు సంధ్య స్నానాలు నిత్యం ఒక గంగా స్నానం శిరిడి వెళ్లే వరకు కొనసాగించాను. సాంబాయ్య సమాధి, పంచవటి గోప్రదాక్షణాలు ఏడు నెలలు చేశాను.

సమీక్ష :-

మనస్సు శుద్ధిగా ఉంటేనే దేహం శుద్ధిగా వుంటుంది. లేకుంటే చెమట కంపు కొడుతుంది ఇది అందరి అనుభవం. చెమట చెడ్డ వాసన పోవటానికి నాకు 3 నెలలు పట్టింది. అటు తరువాత మనస్సు, శరీరం ప్రశాంతత నెలకొంది. ఇప్పటికి ఆ స్థితి కొనసాగుతునే ఉంది.

అనుభూతులు :-

మే నెల నుండి శిరిడికి మూడు నెలల ముందు వెళ్తాననాగా ప్రథమిక దివ్యనుభూతులు మొదలయ్యాయి. దివ్య సుగంధా పరిమలాలు క్షణ కాలం వచ్చిపోయేవి. ముఖ్యంగా మహిసాక్షి దూపం వాసనా కొన్నిరోజులు చాలా సార్లు వ్యాపించి పోయేది. ఒక్క సారి సుగంధ వాసన మరొకసారి ఆవు పంచిత వాసన నా గదిలో క్షణ కాలం వచ్చిపోయింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నేనున్న చుట్టు ప్రక్కల ఇల్లుగాని, మంనుష్యులుగానీ ఎవ్వరు ఉండారు అది ఏకాంత స్తలం. దేవి ప్రసన్నాత తిధి శుభ సూచకం.

శిరిడిలో దీక్ష :-

47 దినాలు శిరిడిలో దివ్యంగా గడిచింది. ఏడు నెలల తర్వాత శిరిడిలో సాయి సమాధి నిత్యం ఉదయం 9 గంటల నుండి పగలు 2 గంటల వరుకు బాబ చెంతనేగడిపి జప పారాయణాధులు సాధనకు అటంకం కలుగకుండా ఒక దయా మయ ధనిక భక్తుడు పి.సుదర్శన్ తన గెస్ట్‌హౌజ్‌లో విలసవంతమైన సౌకర్యాలు, శద్రసోపేత భోజన వసతులు కల్పించారు. ఆ వసతులతో బయట ఉంటే 50,000-80,000 రూ॥లు అయ్యేది.

ముగింపు :-

ఇంత గొప్పగా దీక్ష చేసినా నా కలిగిన స్థితి తక్కువేమి కాదు. కానీ, 15 సంవత్సరాల క్రితం నాకు కలిగిన స్థితే గొప్పదైంది. ఆనాడు నాకు కలిగిన దివ్య అనుభూతులే కాకుండా నా షుషుమ్నం మేల్కన్నదని నా గురుదేవులే అమ్మ నాకు చెప్పింది. ఇంతటి కఠోర సాధన చేసిన నేను ఎందుకు ఆ స్థాయిని చేరుకోలేకపోతినని కొంత బాధగా ఉన్నది. అమ్మ నన్ను ఈ జన్మలోనే తరిస్థావని అన్నాది. అమ్మ తప్పక కరుణిస్తుంది. ఇప్పుడు మనస్సు శాంతించింది, ఆదికమాన్ని జయిస్తానని విశ్వాసం కలిగింది.

శ్రీ వెంకటరెడ్డితో పరిచయం :-

1996లో శ్రీ వెంకటరెడ్డిగారిని పిఠ్రి ఆశ్రమంలో కాకతాలీయంగా కలుసుకోవడం జరిగింది. ఆయనలోని చనువు, మంచితనం నన్నెంతో ఆకర్షించాయి. నా కతడు ఆధ్యాత్మిక మిత్రుడయ్యాడు. శ్రీరామకృష్ణునికి వైష్ణవీ బ్రాహ్మణి తోడ్పడినట్లు నా ఆధ్యాత్మికోన్నతికి రెడ్డిగారు ఎంతో తోడ్పాడ్డారు. నాచే ఆయన ఎన్నెన్నో యాగాలు, సాధనాలు చేయించాడు. 1995-1998 వరకు మా యిద్దరి మధ్యన స్వార్థరహిత ప్రేమ వెల్లివిరిసింది. ఎప్పడైతే వాళ్ళ కోరిక నిమిత్తం సావెల ఆశ్రమ నిర్మాణం కొరకు లాలపల్లి నుండి రప్పించానో ఆనాటినుండి వాళ్ళకు స్వాధీనుడైపోయాడు. సహవాస దోషంతో కర్ణుడు చెడిపోయినట్లు చివరిదినాల్లో నాపై ఎన్నెన్నో నిందలు మోపాడు.

నన్ను మంథని గూండ్ల ముత్తెన్న ముందు రెడ్డిగారు దేవుడని చెప్పకున్నాడు.అతడు లాలాపల్లికి వెళ్ళిపోయాక బాధపడివుంటాడు. రెండుసార్లు ఫోన్‌చేసి మాట్లాడాడు. కానినేనతనికి ఎట్టి అవకాశాన్ని యివ్వలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏంలాభం? తేడావస్తే ముఖం కూడ చూడనని ఆయనకు బాగా తెలుసు విరిగినమనస్సు అతకదని వూరికే అన్నారా! మాయకులు అతికినట్లు నటిస్తారు. వాళ్ళకూ మనకు అదే తేడా.

రెడ్డిగారు స్పష్టమైన మంత్రోచ్చారణతో, భక్తిశ్రద్ధలతో యజ్ఞం చేసేవాడు. యాగం ఈ రోజు నేను శిరిడీసాయి భస్మాన్ని దేహమంతా ధరించి విశిష్టంగా యాగం చేశాను. కార్తీక పున్నమి బుధవారం ఈ రోజు యోగిరాజ దత్తాత్రేయుడు జన్మించిన రోజు కావడం విశేషం. కొబ్బరికాయ అగ్నిదేవునికి నైవేద్యంగా అర్పించాం. బుధవారం ఉదయం 10-50లకు పాడ్యమి మొదటిజాము అత్రివరుడు జన్మించిన దినం. అరటిపండును నైవేద్యంగా అగ్నిదేవునికి సమర్పించాం. మేం రోహిణి శుభనక్షత్రాన చేశామని తెల్లవారి చార్టులో చూస్తే తెలిసింది. సాయంసంధ్యవేళ కూడ అన్ని దేవతలకు గాయత్రులతో రాత్రి ఎనిమిది గంటల వరకు ఆహుతులిచ్చి చక్కగా పూర్ణాహులనిచ్చాం.

పెద్దామే రాధకు ఈ భాగ్యం కలుగలేదు. ఆమెకు ఏ శుభకార్యానికైనా యిలాగే పనికిరాదు. ఏదో చుక్కతెగినట్లుగా పనికి వచ్చినా, మనస్సును పాడుచేసుకుంటుంది. దారిద్ర్యదేవత తిననివ్వనట్లు, భ్రష్టులను దైవం దరిచేరనివ్వదు. రెడ్డిగారు మాతో శాశ్వతంగా విడిపోయేముందు మాకందించిన దివ్యకానుకిది. నా ఆద్యాత్మికోన్నతికి తోడ్పడిన శ్రీరెడ్డిగారికి భక్తితో పదేపదే నమస్కరిస్తున్నాను.

ఈ శుభదినాన మా చిన్నక్కనా చిన్ననాటి ప్రవర్తన గూర్చి యిలా చెప్పింది. చదువక, వ్రాయక తిరిగే నన్ను చూసి మాఅక్క ఏమిరా! ఒక్కసారైనా రాయవూ, చదువవూ, యిట్లైతే ఫేల్ కావా? అని నాతో అనేదట. నేను ఆమెతో అందులో ఏమున్నదే ఒక్కసారి చదువుతే చాలు. అంతా వచ్చేస్తుంది. అంతా బడిలోనే చదివేశా అని ఎప్పడడిగినా యిదేమాట అనేవాన్నట. నేను ఏ పనిచేస్తే అదే పనిలో మునిగి చేసేవాన్నని, చుట్టుప్రక్కల ఏం జరుగుతుందో గమనించకపోయే వాన్నని మా అక్కనాతో అన్నది. ఇలా ఎందుకు చేస్తావురా? అని నన్ను ప్రశ్నిస్తే నేను " మీరేం చెప్పారో అదే పనిచేశాను. అదేనాకు తెలుసు వేరోకటి నాకు తెలియదని అనేవాన్నట. తమ్ముడు రామచంద్రుడు కూడ నన్ను గూర్చి "ఏదిచేస్తే అదే చేస్తాడు. గుడ్డేనుగు చూపు (ఎలుగుబంటుచూపు) అని ఎన్నోసార్లు అంటూ వుండేవాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నేను సిద్ధులగుట్టమీద మౌనవ్రతం పట్టాలని అనుకున్నాను. కుదరక తేది.10-05-98న తడ్‌పాకల నదితీరాన దీక్షను పూనాను. నిత్యం గంగాస్నానాలు చేస్తూ అజపాజప గాయత్రి చేశాను. ఎండ తీవ్రత అధికంగా వున్నది. వేడి వడగాల్పులకు జీవులన్నీ అల్లాడిపోతున్నాయి. దీక్షలో అపక్వాహారమే తిన్నాను. ఎండాకాలం తపోధ్యానాదులకు యోగ్యమైన సమయంకాదు. రోజూ మూడు అరటిపండ్లు స్వల్పంగా పాలు మాత్రమే తీసుకుంటున్నాను. సత్వగుణంలో వుంటే మలమూత్రాదులకు కంపువాసన వుండదు. సత్వగుణంలో వున్నపుడు బ్రష్‌వేసి పల్లు తోముకోనవసరంలేదు. దీక్షలు పట్టినపుడు గాని, పూర్ణ ఏకభుక్తంగా వున్నపుడు గాని నా నోరు ఎల్లపుడు తాజాగా వుండేది. దీక్షలు పూర్ణ సత్వగుణంలో కొనసాగినాయి.

తమ్ముడు రామ చంద్రం వచ్చి దీక్షలో నాతో పాల్గొన్నాడు. శ్రీ గురు చరిత్ర పారాయణం మొదలిడినాం. దీక్షనున్న వాళ్ళు నిత్యం బిక్షచేసియే తినాలి. మేము అడుగకుండగా ఒక అమృత మూర్తి మావద్దకు వచ్చి" అయ్యా! మీకు సాహిత్యం(బిక్షను) యివ్వదలిచినాను. దయతో స్వీకరించండి. అని ప్రేమతో వినయ పూర్వకంగా అడిగింది. మేం ఆమెతో అమ్మా! మేం గృహస్థులం వంటకూడ చేసుకున్నాం. వద్దు" అని ప్రేమను నిరాకరించాం.

మేమనుకున్నట్లే ఆమె సాయంత్రం మళ్ళీ బిక్షనివ్వటానికై వచ్చింది. దైవత్వం వుట్టిపడే ఆ అమ్మముఖారవిందం చూస్తుంటే ఆమ్మే యీ ప్రేమమూర్తి రూపంలో వచ్చి యిస్తుందేమేనని అనిపించింది. దత్తదీక్షాపరులు బిక్ష చేయవలసిందే. ఈ బిక్ష తీసుకోకుంటే మా దీక్ష అసంపూర్తియే అయ్యేది.

తడ్‌పాకల్‌లో వున్న శ్రీ భారతీస్వామిని సద్గురువుగా భావించుకొని సాదరంగా ఆహ్వానించి ఘనంగా ఆతిథ్యమిచ్చాం. వీరు సాధుశీలురు. 2006-07 మధ్యకాలంలో సమాధిచెందారు. తేది. 4-6-1998 నా ఉపదేశ దినానికి ముందు దీక్షపూని శ్రీ గురుచరిత్ర పారాయణం చేయడమెంతో మంచి విషయం. ఈ గ్రామానికి చెందిన గూండ్ల గంగారాం అనే కుర్రవానికి సంతానం లేదు. మాకెంతో సేవచేశాడు. భగవంతున్ని వారి కోరికను తీర్చుమని మేం ప్రార్థించాం. కృష్ణారి చివరి దినాల్లోవచ్చి మాతో కలిసి ఆనందాన్ని పంచుకున్నాడు.

తమ్మునింటికి వచ్చిన అపరిచితవ్యక్తి మా యింట్లో టేబుల్ మీదున్న ఆక్రందన గేయ సంపుటి నా స్వరచన గ్రంథాన్ని చూసి "ఇందులోని పాటలు బాగున్నాయి? ఇది ఎవరు

రాశారు". అని నన్నడిగాడు. రాసింది నేనేనని చెప్పేను. అయిన "దైవగురించి ఒక చక్కని గ్రంథం వ్రాయచ్చు కదా"! అని అన్నాడు. దైవం కరుణిస్తే తప్పక రాస్తానని అన్నాను.

గురుదేవుడు కరుణించి శ్రీగురు చరిత్రను గేయరూపంలో వ్రాయించుకుంటే లోకానికి ఎంతో మేలు జరుగుతుందని నేను ఆలోచనలో మునిగిపోయాను. దత్తుని గూర్చి కూనిరాగం తీస్తూవున్న నాకు బాణి అందింది. అంతే ఆరోజు 23-07-98 ఒక అధ్యాయాన్నే గేయరూపంలో వ్రాసి వినిపించాను. పాట బాగుందన్నారు. దత్తునివి సోడశి అవతారాలు పదానికి సోడశీమాత్రలు ఏర్పరిచారు. సోడశ మాత్రలు సోడశ చరణాలలో గేయాలను రాస్తూ మూడు నెలలో 52 అధ్యాయాలను గేయాను వాదం చేశారు.

దారి వెంట వెళ్ళుతుంటే దీను లెవరు కనిపించినా నా హృదయం తల్లడిల్లిపోతుంది. అప్రయత్నంగా వారి కష్టాలను కడతేర్చి వారికి శాంతి సౌఖ్యాలను ప్రసాదించుమని భగవంతుని వేడుకుంటూ వుంటాను.

తేది. 2-8-98 రోజున తొర్లికొండకు పోయి మా మేనమామకు పూలు పళ్ళు సమర్పించుకొని పాధాభివందనం చేసివచ్చాను. వారెంతో సంతసించి నన్నాశీర్వదించారు. మా తెలంగాణంలో మేనమామలకు మ్రొక్కరు. అల్లుండ్లే మామలతో మ్రొక్కించుకుంటారు. మహా దోషమని ఎరుగరు. మేనమామ కూడ గురువర్గం లోనివాడే. గురు వర్గీయులందరు దైవ సమానులే. మా మేనమామకు ఆలస్యంగా సంతానమయింది. మమ్మెంతో ప్రేమగా చూశారు. పెద్దవాళ్ళకు మనమెప్పుడు ఋణపడియే వుంటాం. వారిని గూర్చి మనస్సులోనైనా చెడుగా తలంచటం మహాపాపం. మనిషిని మనిషిగా చూడని మాయకులకు మంచి తలకెక్కునా?

తేది. 6-8-98 రోజున మాతాజీ స్వప్నంలో ఊరేగింపుగా వచ్చి దర్శమిచ్చారు. మరి రెండు సార్లు కలలో గురువార శుభదినాన దర్శనమిచ్చారు.

నేను బదనికమూలికను కాయసిద్ధి కొరకు సేవించాను. కొన్ని దినాలకు దాని ప్రభావమున్నట్లు కనిపించింది. రోజూ కష్టించి పనిచేస్తున్నాను. నిత్యం రెండేగ్లాసుల నీళ్ళు త్రాగుతున్నాను. రోజూ ఒకటి రెండు సార్లు మూత్రానికి వెళ్ళుతున్నాను. నాకెట్టి మానసిక, శారీరక అలసట కల్గుటలేదు. కాని శరీరం వేడి ఎక్కడంతో ఇదేమైనా రోగమాని ఆనుకునేవాన్ని అయినా నేను భయపడలేదు. ఈ విషయం నాకు చాలా నాళ్ళ (2003) వరకు తెలియదు.

అనేక భవనాలతో, అత్యాధునిక వైద్యసౌఖర్యాలతో ఆలరారుతున్న దివ్య

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వైద్యమందిరం ముంబాయిలోని జెజె హాస్పిటల్. అదొక పెద్దగ్రామమంత స్థలంలో వున్న వైద్యసంస్థ. ఇదంతా జెమ్‌షెడ్ జీజీయా బాయి అనే పారషి పుణ్యాత్ముడొక్కడే దానమిచ్చాడు. ఈ కలియుగ దానకర్ణుడు కారుణ్యమూర్తి. ఇతడు కాళీసీసాలు అమ్ముకొని జీవించిన కడుపేదవాడు. దైవం కరుణించి వ్యాపారంలో కోటీశ్వరుడైనాడు. ఆయన జ్ఞాపకార్థం దర్శన మందిరంలో ఆయన నిండైన నిలువెత్తు విగ్రహముంచారు. ఆ ప్రతిమను చూడగానే నారెండు చేతులు అప్రయత్నంగా లేచి నమస్కరించాయి. వారి యెడల నా హృదయం పూజ్యభావంతో నిండిపోయింది. వీరెంత త్యాగమూర్తులు వీరి త్యాగ గుణం నుండి ఆవగింజంత దైవం నాకిచ్చి ధన్యున్ని చేయుమని ఆ భగవంతున్ని వేడుకున్నాను.

యోగ సిద్ధికై నేను తేది. 27-10-98 నాటికి 30 దినాలుగా మోతుక నూనె, ఆవునేయి కలిపి నిత్యం త్రాగాను. పాలు అన్నం మాత్రమే తినాలని వుంది. పత్యం సరిగా పట్టలేదు. అయినా నాముఖంలో తేజస్సు పెరిగిందని నన్ను "చిన్న పిల్లాడిలా కనిపిస్తున్నావు, తేజస్సుతో వెలిగిపోతున్నావు?" అని అన్నారు. ఇలాగే మంజులమ్మ కూడా అన్నది.. శిరిడిలో 18 దినాలు వున్నప్పటి దివ్యకళ వచ్చిందినాకు. దేహం చల్లబడి వాసన రహితున్నైనాను.

వెనుక జబ్బల మధ్య నొప్పిగా వుంటేను. 'ఈదాకు' చెట్టు పసరు త్రాగినాను. సాయంత్రానికే నొప్పి దగ్గింది. ఇది పక్షవాతానికి బాగా పనిచేస్తుంది. అమ్మాయి ఆరోగ్యం బాగైనదని బొంబాయి నుండి కబురచ్చింది.

శ్రీ రెడ్డిగారి ప్రోత్సహంతో తేది.9-11-98న సిద్ధులగుట్ట ఆర్మూర్ నందు నిద్రించాను. ఈరోజుకు శ్రీ గురు చరిత్రలో 49 అధ్యాయం వరకు వ్రాసి పూర్తి చేశాను. హస్త రేఖలు మారుతాయంటారు నిజమే కావచ్చును నా ధన ఆయుస్సు రేఖలు కలిసి వుండేవి. ఇప్పడవి విడివడినాయి. నేను ఏరుగట్ల పాఠశాలకు బదిలి యగుటవల్ల నాకెంతో మేలు జరిగింది. ఎన్నెన్నో గంగాస్నానాల ఫలాన్ని పొందినాను.

చాలానాళ్ళ తరువాత నాబాల్యమిత్రుడు బత్తుల విశ్వనాథంగారు తేది.18-11-98 నాకు నా యింటికి వచ్చాడు. బాసమొహన్ నా గూర్చి యితనితో "ఆ రాజారాం చాలా మారిపోయాడు. గొప్ప భక్తుడయ్యాడు. ఒకేపూట తింటాడు. అన్ని వ్యసనాలను మానుకున్నాడు. ఆ మనిషే మారిపోయాడు" అని అనడంవల్ల నన్ను కలుసుకొని మాట్లాడాలనే వుబలాటం మరీ పెరిగిందట అందుకే వచ్చాడు.

మనం ఏంచేసినా లోకానికే పట్టింపు 'ఊ' అంటే చాలు వూరంత తెలిసిపోతుంది. నాతోవాడు "మామా! నీవెంత మారిపోయావే. నాటికి నేటికి చాలా తేడావున్నది. నీలోను

అత్తమ్మ మంజులమ్మలోను తేజస్సు వుట్టిపడుతున్నది". అని అచ్చేరు వందుతూ అన్నాడు. మాలోని ఈమార్పు నిజమేనా? నన్ను నేను నమ్ముకో లేకపోయాను.

మిత్రుడు నాతో " మీ ఆశ్రమంలో ఒకదినం గడిపే భాగ్యం నాకు లభించింది. నేను ధన్యున్నయ్యాను. అని గంభీరంగా అంటూ వుంటే నేను మరింత చకితున్నయ్యాను. నేను వానితో గృహస్థుల యింటిని ఆశ్రమమంటావేరా! అని నవ్వుతూ అన్నాను. వాడు ఇది ఆశ్రమమే పవిత్ర గృహస్థ దంపతుల యిల్లు ఆశ్రమమే అవుతుంది." అని అన్నాడు. ఈ దాసుడు వాని మాటల్లోనే వున్నదివున్నట్లు చెప్పుతున్నాడు. ఇందులో కల్పితాలు లేవు. విశ్వనాథం నా గూర్చి చెప్పుతూ " మామా! నీ స్వభావం చాలా విచిత్రమైనది. నిన్నెవరూ అర్థం చేసుకోలేరు. చేసుకున్న వాళ్ళు విడువలేరు. అని అన్నాడు.

తే.18-12-1998 నుండి మేమందరం రామకృష్ణ మఠం హైదరబాద్‌లో జరిగే సభలకు హాజరయ్యాం. వారి ఆతిథ్యం మమ్మెంతో ముగ్దులను చేసింది. ఇంత దివ్యమయిన గొప్ప ఆతిథ్యాన్ని యింతవరకు మెమెక్కడ చూసి ఎరుగం. సభలు క్రమశిక్షణతో కూడిన భక్తిపూరిత విజ్ఞాన సముపార్జాలు. సభకు ముందు 50రూ॥ యిచ్చి పేరు నమోదు చేయించుకున్నాం. అంతే సభలు ముగిసే వరకు మమ్మందరిని కంటికి రెప్పలా చూసుకున్నారు.

ఉదయం పూట అల్పాహారం ఖరీదైన జీడిపప్పతో వుప్మా తినేంత, కాఫి, టీ, పాలు యిష్టమున్నంత త్రాగవచ్చును. పగలు ఒంటి గంటకు షడ్రసోపేత భోజనాలు. సాయంత్రం బిస్కట్లు కాఫీ, టీ, పాలు మళ్ళీ రాత్రి తొమ్మిందింటికి చక్కని భోజనాలు ఒక్కొక్కరికి 250 రూ॥ ఖర్చు రోజు 5000 మంది భక్తులకు మూడు రోజులు రాజలాంచనాలతో గౌరవంగా చూసుకున్నారు. వారి సేవలు ఆమోఘం, అద్భుతం. ఇంటికచ్చిన అతిథులకు పెట్ట లేక తంటాలు పడి కసురుకునే లోకమిది. ఒక్కదినం పెళ్ళి భోజనానికే నానా తంటాలు పడుతారే. ఒకటుంటే యింకొకటి అందదు, ఇదంతా సద్గురుదేవులు శ్రీరామకృష్ణుల దివ్యాశిస్సుల ఫలితమే, గురువుకు తగ్గ శిష్యులు శ్రీ వివేకానందులు లోకానికి ఆదర్శులు. సరిపడ పాలన్నీ చంద్రబాబుగారి భార్యే పంపారట. సభలు మూడు రోజులకు ముగియగానే తిరిగి యింటికి వచ్చేశాం.

తేది. 17-05-99 సాయంత్రం శిరిడీ చేరుకున్నాం. బాబ దర్శనం ప్రసన్నంగా అయింది. సమాధి మందిరంలో రద్దీ కారణంగా ఎవరినీ కూర్చోనిచ్చుట లేదు. మేమిద్దరం బాబకెదురుగా చాలాసేపు కూర్చున్నాం. అమ్మ ఆరోగ్యం బాగవ్వాలని ప్రార్థనలు చేశాం.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నిర్వాహకులు మావద్దకు వచ్చి వినమ్రంగా మహారాజ్ దర్శమైంది కదా! ఇక లేస్తారా! అంటూ పలికిన పలుకులకు మా కాశ్చర్యం వేసింది. మేం గుళ్ళోకి ప్రవేశిస్తూ రద్దీ పెరిగిపోయింది. మునుపటి ప్రేమ అనుకువ ఎక్కడ లభిస్తాయి. అని మనస్సులో అనుకున్న నాకిది సమాధానమనిపించింది.

తే.20-5-99 వరకు ఎక్కడ చూసిన మిత్రుడు ముకుంద్‌కాప్రే సాయి సంస్థాన్ పూజారి కనిపించలేదు. రాత్రి యింటికి ప్రయాణమై వెళ్ళుతుంటే ఆకస్మత్తుగా లెండిబాగ్‌లో ఎదురుపడి దర్శనమిచ్చారు. నా ఆనందానికి అంతేలేదు. ఆయన నా అపురూప మిత్రుడు, మీ ఆరోగ్యం ఎలాగుందని అడిగాను. కాప్రేగారు తన దేహంపై నున్న వస్త్రం (ఉత్తరియం) తీసి శరీరమంతా చూపాడు. అంతా బాగైందని అన్నాడు. నాకాశ్చర్యం ఆనందం ఏకకాలంలో కలిగినాయి.

కాప్రేగారికి సోరియాసిస్ అనే నయంకాని చర్మవ్యాధి వుండేది. మలబద్దకంకై ఆవు మూత్రం త్రాగేవాడు .అందుకు ఆవునే పెంచుకున్నాడు. అతని స్థితికి నేను చలించిపోయి, అతనికి స్వస్థత కలిగించుమని బాబాను వేడుకొనుటే కాక అతని రోగాన్ని నాకిచ్చి నా ఆరోగ్యాన్ని అతనికివ్వమని ప్రార్థించాను. ఆ మధ్యకాలంలో నేనెంతో అనారోగ్యానికి గురియైనాను. మునిగ పట్టరసంలో అన్నమండుకొని తినుమని సలహాయిచ్చాను. అతని శరీరం మృదువుగాను, కాంతివంతంగా అయింది. నేను కన్నకలలు నిజమైనాయి. నాక్కాకుంటే యింకెవరికి ఆనందం కల్గుతుంది.

గురువారం ఏకాదశి శుభదినాన గంగాస్నానాలు చేసి ఘనంగా పూజలు చేశాం. రోజంతా పూర్ణోపవాసం చేశాం. నిరంతర దైవస్మరణతో గడిపాం. రాంపూర్ భూమయ్య టీచర్ బిడ్డకు ఉబ్బుసానికి ఆర్సనిక్ (అల్బ్) మందు యిచ్చాను. అద్భుతంగా నయమైయింది. ఇచ్చిన రెండు మోతాదులకే 45 దినాలు పూర్తిగా నయమైంది.

చిన్నవాళ్ళను అందరు ప్రేమిస్తారు. ఎమెరుగని పువ్వులు కావున పెరిగే కొద్ది పెద్దలను భేదిస్తే బాధించి వేరుచేస్తారు. పెద్దల కనుకూలంగా వుంటే సంతసిస్తారు, సంతలో కలుపుకుంటారు. ఇదిలోకం తీరు నేనవ్వరిని తప్పపట్టదలుచుటలేదు. నా పూర్వకర్మే కావచ్చు. తప్పలేకున్నా పనిగట్టుక అల్లరిపాలు జేస్తారు. సాధిస్తారు. బాధిస్తారు. నేనేం చేయను. వాళ్ళను సుఖపెట్టగల మాయమాటలు నావద్దలేవు. ఆపని చేతగానివాన్ని. నేను అమాయకున్ని ఎదుటివారి పన్నాగాలను పసిగట్టలేక మోసపోయేవాన్ని. యధార్థంగా ముక్కుసూటిగా నడుచుకొనడం వల్ల నేనెందరికో కొంటెనయ్యాను. చిన్ననాటినుండి అసత్యవాదులంటే

గిట్టక ఎదిరించడము, దూరంగా వుండడము చేసేవాన్ని. నేనంటే అందరికి అయిష్టతే. అందుకే నేను నిస్సంగత్వాన్ని యిష్టపడేవాన్ని , అయినా ప్రారబ్దం వూరుకోదు గదా!

తేది. 28-7-99లో కొలిప్యాకలో మా మామ మరణించాడు. దుబాయిలో వున్న బావమరిది కిషన్ వచ్చిన తెల్లవారే మరణించాడు. దగ్గరున్న చిన్నకొడుకు రాలేకపోయాడు. నేను చావుకు పోయి వచ్చిన నాటినుండి నిర్వీర్యున్నయ్యాను. నేను నిత్యం గంగాస్నానాలు చేస్తూ అమ్మను వేడుకోగా చాలా రోజులకు యధాస్థితికి వచ్చాను. అందుకే కాబోలు సాధువులకు కర్మకాండను నిషేదించారు. మా అల్లుడు రాజు చావుకు వెళ్ళివచ్చిన తరువాత రెండురోజుల్లో మామూలు మనిషినయ్యాను. వారివారి పాపకర్మలననుసరించి పీడనలో హెచ్చుతగ్గులుంటాయనిపించింది. ఏమైనా సాధకులు అంత్యక్రియలకు దూరంగా వుండడమే మంచింది. కాని గృహస్థులకి కష్టమే. అందుకే సిద్ధులైన వారందరు సాధన కాలంలో తానున్న నివాసానికి దూరంగా వెళ్ళిపోయారు.

నన్నెవరైనా అపార్థం చేసుకుంటే నాదేమైనా పొరపాటు వున్నదా? అని వివేకంతో ఆలోచిస్తాను. అంతు పట్టనపుడు పెద్దలనాశ్రయిస్తాను. కొన్నింటికి దైవమే అదృష్యరూపంలో సమాధానమిచ్చేది. ఇంకొన్ని సంధర్భాలలో కాలమే సమాధానామిచ్చేది. ఇవి సూక్ష్మసంకేతాలు ఇవి అందరు అందుకోలేరు. గురుదేవుడు కరుణమయుడు. ఈ దాసుని కాభాగ్యం కలిగించాడు.

నన్ను వేదించి బాధిస్తున్న వాళ్ళతో ఎలా వ్యవహరించాలో తెలియక సతమతమవుతున్న సమయంలో నర్సారెడ్డి వచ్చి నాకొక బుద్ధుని పుస్తకం నాచేతికందించాడు. నేనాపుస్తకం తెరువగానే నా సమస్యకు సమాధానంగా ఆపేజీలో యిలాగుంది. మంచిమిత్రుడు లభిస్తే సుఖానికి లోటుండదు. దీనివల్ల మంచినడక, ధీరత్వం కల్గి స్ఫూర్తి పెరుగుతుంది. ఇలాంటి మిత్రులు లభించకుంటే ఒంటరిగా వుండడమే మంచిది. మూర్ఖుని సహవాసం కన్న ఒంటరితనమే మేలు చేస్తుంది. అని వ్రాసి వుంది. నా మనస్సుకు చెప్పలేనంద శాంతి లభించింది. నేనలాగే నడుచుకుంటున్నాను.

వాళ్ళతో బాధలు పడలేక అమ్మనాశ్రయించి అడుగుతే అమ్మకూడ " నీవు సత్యవంతుడవు. వాళ్ళకు దూరంగా వుండడమే మంచిది." అని హెచ్చరించింది. మా బావగారు కూడ యివే మాటలు అన్నాడు. ఏది ఏమైనా ఈ కలికాలంలో యిముడలేకున్నాను. అమ్మనన్నెప్పుడు కరుణిస్తుందో వేయి కళ్ళతో ఎదిరి చూస్తూనే వున్నాను.

తేది.3-2-2000 నాడు మా బావ పి. రాములు సేట్ మాయింటికి వచ్చాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గంగాస్నానం చేసివచ్చి పప్పరొట్టె యిష్టంతో తిన్నాడు. బావగారు నాల్గునెలల నుండి త్రాగుడు మానుకున్నానని శుభవార్త నాతో చెప్పాడు.

తే.23 & 24-5-2000 రెండు దినాలు గంగాస్నానాలు చేసి వచ్చాం. అపరిచిత దత్త భక్తుడొకడు మా యింట్లో సప్తాహదత్త పారాయణ చేస్తానని కొద్ది స్థలమిస్తే చాలని మా వద్దకు వచ్చి అడిగాడు. నేనూ దత్తభక్తున్నే. ఏమీ ఆలోచించక సరే చేసుకోమన్నాను. కాని మంజులమ్మకిది ఏమాత్రం ఇష్టంలేదు. ఇది కలికాలం మంచివాడో చెడ్డవాడోనని ఆమె అనుమానం. నా మనస్సు అప్రయత్నంగా ఒప్పుకొన్నది. అంతా మంచే జరుగుతుందని ఆమెను సమాధానపెట్టినాను. మేలే జరిగింది మాకు.

భగవంతుడు కరుణామయుడు నాకెంతో మేలు జరిగింది. నిత్యపూజావిధము తెలియక సరిగా చేయలేకపోయేవాన్ని. అతడు నిత్యం చేసిన పూజావిధానాన్ని చూసి నేను నేర్చుకున్నాను. ఏళ్ళకొద్ది మా యింట్లో శంకువు పడి ఉంది. ఎలా వుదాలో పలికించే కీలకం చూపి నేర్పాడు. అంతే సాదన చేస్తూపోయాను. చక్కగా పలుకగలిగాను. గురువంటె సామాన్యమా! కీలకం నేర్పేవాడే గురువు. గురుభావం అనంతమైనది. గురువులేని విద్య గుడ్డివిద్యయని వూరకే అన్నారా? కొత్తవిషయాలు నేర్పేవాళ్ళందరూ గురువులే. ఈయన నాకు గురువయ్యారు. గురువుల్లో సద్గురువు వేరు. సద్గురుల్లో జగద్గురువులు వేరు.

వారు సప్తాహ పూర్తి చేసుకొని మావద్ద సెలవు తీసుకుంటూ "నేను చేసిన 107 గ్రామాల్లో మీలాంటి వుత్తములను ఒకరిద్దరినే చూశాను." మీరు ధన్యులు, పుణ్యమూర్తులు అని దీవించి వెళ్ళిపోయారు. ఇలాంటి సద్భక్తుల సహచర్యంతో ఈదాసుడు తన్నుతాను సంస్కరించుకోను శతదా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. వీరు మెంట్రాజ్‌పల్లిలో ఆశ్రమం చేసుకున్నాక 2006లో సమాధి చెందారు.

తేది.19-07-2000 తదియ ధనిష్ఠ నక్షత్రాన భాగవత పారాయణం మొదలిడినాను. ఆడలేక మద్దెల ఒడన్నట్లు, మనం సమయాన్ని ఎంతో వృదాచేస్తాం.సమయం లేదని వాపోతాం. రెండు రోజుల్లో మొదటి స్కందం 270పేజీలు పారాయణం చేశాను.

నేను తడ్‌పాకల నదీతీరానికి దగ్గర్లో స్థలం తీసుకొని గృహస్థుగానే అక్కడే స్థిరపడాలని అనుకున్నాను. ఎందుకంటే నదీతీరమంటే గంగమ్మ తల్లి ఒడిలోకి వెళ్ళినంత ఆనందంనాకు. నేను ఆశ్రమం ఏర్పాటు చేయాలని అనుకోలేదు. రెండో ఆశ్రమంతో మా విలువపోతుందని మా వాళ్ళు వద్దని చెప్పారు. ఈ విలువలు ఒకరిస్తే వచ్చేవా? మానవులిచ్చేది

నిలువదు. భగవంతుడిచ్చేది తరుగదని మూర్ఖులకు తెలియదు. మంజులమ్మకు కూడ ఇష్టంలేదు. ఇందరి అయిష్టతతో నేనేం సాధించేదని మానుకున్నాను. నేను వద్దనగానే ఆమె తలమీదిభారం దించినట్టైయిందట. ఎంతో హాయి గొలిపిందట. ఇంత రద్దాంతం చేసిన వాళ్ళే నదీతీరాన మరోక ఆశ్రమం ఏర్పాటు చేశారు. ఇది మూడవది.

ఏకాదశి రోజున గంగాస్నానం చేసి పూర్ణోపవాసం చేశాను. అన్యాయాన్ని ఎదిరించే స్వభావం నాది. ఆవేశపడేవాన్ని, దగాపడిపోయాక బాధపడేవాన్ని. ఈ లోకం యిలాగే వుంటుంది. వికృతి చెందుతే నీవూ వాళ్ళలో ఒకడవవుతావు. వికృతి చెందక ద్రష్టవై చూస్తే ధన్యుడవవుతావ్. లోకాన్ని పవిత్రంగా చూడు. నీవూ పవిత్రంగా వుంటావనే వివేకం కలిగింది. అందులోనే ఈ దాసున్ని ప్రతిష్ఠితున్ని చేయుమని సద్గురు దేవున్ని వేడుకుంటూనే వున్నాను.

నాడు వున్నట్లుగా ప్రస్తుతకాలంలో దివ్యపురుషులు లేరా? నాడు జరిగినట్లు నేడు జరుగుట లేదా? జరిగితే చూసిన వాళ్ళున్నారా? ఇలాంటి దివ్య ఘటనలను వినాలని చూడాలని చిన్ననాటినుండే నాకు బలమైన కోరికుండేది. నాకు దైవ స్మృతి కలిగిన 1990 నుండి ఈ కోరిక మరీ బలమయింది. భగవంతుని దయవల్ల నేనెందరో దివ్యపురుషుల చరిత్రలు చదువుటే గాక అట్టివారి దర్శన భాగ్యానికి పాత్రున్నైనాను. సద్గురుడు దయామయుడు అంత సుదూర తీరాలు తిరిగి వేసారడమెందు కనుకున్నాడో ఏమో? స్వయంగా చూసి తెలుసుకొని గ్రంథస్తం చేసిన 'ఒక యోగి ఆత్మకథ' యోగానందస్వామి ద్వార ఎన్నో విషయాలు తెలుసుకొని అంతర్నేత్రంతో దర్శించాను.

ఈ గ్రంథం పరగ్రామస్థునిది. 20-1-2001లో నా చెతికందింది. 800 పేజీలు గల ఈ గ్రంథాన్ని నేను మూడు రోజుల్లో చదివి యిచ్చేశాను. అదేపనిగా పుస్తకాలు చదివే అలవాటు లేకున్నా, నచ్చిన పుస్తకం చేతికందితే చాలు పుస్తకాల పురుగునైపోతాను.

నేను ఆహారాన్ని తీసుకుంటున్నాను. కాని ద్రవ ఆహారంపై వుండాలని కోరిక. అలా ఉండలేక పోతున్నాను. రాజస్థాన్ యాత్రలో ఏడుదినాలు కేవలం రెండే కప్పుల పాలు త్రాగి ఎలావుండగలిగానో ఇది భగవత్ కృపయే. అమ్మ అన్నట్లు అన్ని కర్మలు తీరినాయి. ఆ ఉన్నత స్థితి కొరకు వేయికళ్ళతో ఎదిరిచూస్తున్నాను. కుమారుని పెళ్ళి వరకు ఆగమన్నట్లేమో తెలియకున్నది. కుమారుడి పెళ్ళై ఎనిమిదేళ్ళైన నాకు ఆ స్థితిరాలేదు.

త్రివేణి కుంభమేలలో ఒక జపాన్ వనిత 7పీట్ల యిసుక తీసిన గోయిలో కూర్చుని, యిసుకతో కప్పించుకున్నది. పూడ్చబడిన గోయిలో మూడు దినాలు సమాధి స్థితిలో వున్నది

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ప్రసార సాధనాలు కూడ చూపినాయి. శాస్త్రాలకు, శాస్త్రజ్ఞులకు అందని దీ ఆద్యాత్మిక దైవశక్తి.

యుపి రాష్ట్రంలో ఒక 70 ఏళ్ళు పైబడిన సాధువు వున్నాడు. ఈ స్వామి చిన్ననాటినుండే ఏమి తినడట. నీళ్ళు కూడ త్రాగడు. ఈయనకు మలమూత్రాదులు రావు. అయినా ఆరోగ్యంగానే వున్నాడు. స్వామిని పదిరోజులు వైద్యశాలలో వుంచి పరీక్షలు చేశారు. టి.వి.లో కూడ చూపారు. మా అమ్మ శ్రీ శబరీమాత, మానిక్యమ్మ యానగొంది యిలాగే దైవశక్తిపై నిరాహారులుగా వుండగలిగారు. ప్రకృతిలోని పంచభూతాలనుండి ఏరూపంనుండైనా శక్తిని పొంది నిరాహారిగా వుండవచ్చును. అది గురుకృప సాధన సంపత్తి మీద ఆధారపడి వుంటుంది.

తేది.24-1-2001 నుండి సోమవార వ్రతాన్ని అమ్మ ఆశీస్సులతో ప్రారంభించినాను. పగలంతా రెండు టీ లు మాత్రమే త్రాగి రాత్రి భుజిస్తున్నాను. సాంబయ్య తన జీవితకాలం యీ టీ కూడ త్రాగక సోమవార వ్రతం కొనసాగించినాడు. నేను కూడ జీవితాంతం యిలాగే కొనసాగించాలని అనుకున్నాను. మన ప్రయత్నం నిలువదు, దైవనిర్ణయం తప్పదు. దినమంతా ఒకటి రెండుసార్లే మూత్ర విసర్జన చేస్తున్నాను. చిత్తం ఏకాగ్రత నొందుతున్నది. శారీరక బాహియాంతర క్రియలు తటస్థమవుతున్నాయి. కాని అలా స్థిరంగా వుండలేక పోతున్నాయి. స్థితికలుగుతే వ్యవహారం మరుస్తాను. ఇంకా కర్మలున్నాయి. అందుకే అమ్మాయిలా కాకుండా చేస్తున్నది. కర్మలు తొలిగాక అమ్మ తప్పక కరుణిస్తుంది.

నేను తేది. 19-1-2003 నుండి మే 2003 వరకు నాల్గు నెలలు చాతుర్మాస దీక్షదివ్యంగా సంపూర్ణ నియమనిష్టలతో విజయవంతంగా పూర్తిచేసింది యిదియే. నా ఆత్మకథలో యిది కలిసితీరాయి. అయితే కుమారుని ఏ కోరిక తీరాలని సంకల్పించి ఈ దీక్ష పూనినానో ఆ కోరిక తీరలేదు.యం.బి.బి.ఎస్. లో సీటు దొరుకలేదు. బి.ఎస్.సి. బయో.టెక్‌లో సీటు దొరికింది. ఇది క్రొత్త కోర్సు . ఇది వైద్యవిద్య కన్న అధిక కీర్తి ప్రతిష్ఠలను తెస్తుందని నామనస్సు చెప్పతుంది. అమ్మ శ్రీ శబరీమాత ఏదీ చేసినా మన మంచికే చేస్తుందని నాకన్నా నాకుమారుడు రవికే ఎక్కువ విశ్వాసం. వానికి అమ్మంటే సర్వస్వం. తప్పక వాని విశ్వాసం నిజమగుగాకా?

తేది.25-5-2003లో కుటుంబ సభ్యులమందరం కలిసి ఎస్.ఎస్.వై యోగ శిక్షణ తీసుకున్నాం. వాళ్ళలో కొంతైనా మార్పువస్తుందని ఆశ. ప్రకృతి సహజ ఆహారం చాలాబాగుంది. కాని మృత ఆహారానికి అలవాటు పడిన మనలో మార్పు రావటం చాల కష్టమే.

80 దేండ్ల వృద్ధుడు వూరడి రాజారాం బ్రాహ్మణపల్లి గారికి నేనంటే ఎందుకో ఎంతో ప్రేమాభిమానాలు. సాత్వీకుడు జ్యోతిశ్యాది కొన్ని విషయాలు నాకు తెలిపినాడు. నాకు తండ్రిలాంటి వాడైనా మంచి వృద్ధమిత్రుడు. వీరు నన్ను "నా పై దయ వుంచూ! ఎప్పడెపుడు మా యింటికి వచ్చి మమ్ము సంతోషపెట్టు. అని తరుచూ అంటువుంటాడు. నేను మీరు పెద్దలు అలా అనవచ్చునా? ఇంకెపుడు అలా అనకండి. పాగడ్తలతో గర్వమస్తుంది.అనివారితో అన్నాను. వారు "వయస్సులో పెద్దకాదు. సాధనలో పెద్దకావాలి. అదినీకున్నది అక్కడున్న వాళ్ళకు నన్ను చూపుతూ అన్నాడు. అక్కడున్న వాళ్ళతో యింకా యిలాఅన్నాడు. ఈతని తమ్ముడు రామచంద్ర సచ్చిదానంద)ను చూసి లోకం చమత్కారమని అనుకుంటున్నారు. అసలైంది యితనిలో (నన్నుచూపుతూ) వుంది. ఇది ఎవరికి తెలియదు." అని చెపుతూ వుంటే నేనతనితో వద్దని వారించాను.

మేమిద్దరం తే.22-02-2007 గురువారం నుండి 41 దినాలు దీక్ష పూనినాం. ఆమె 41 దినాలు గురుడిచ్చిన దీక్షమంత్రం లక్ష జపం చేసింది. ఇంటి నిర్మాణం కారణంగా జపం కొనసాగించలేకపోయాను.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బ్రహ్మచర్యం

సర్వజీవుల ప్రతిరూపకాంక్షయే పునరుత్పత్తి. సంతానం, ఇది నిరంతర ప్రక్రియ. ఈ ప్రక్రియే ప్రకృతి.ఇది సర్వజీవుల మొదటి కోరిక అందుకే దీనిని " ఆదికామం" అని అన్నారు. ఆనాది నుండి జన్మపరంపరలుగా వస్తున్న బలమైన కోరికిది. ఇది బ్రహ్మాది దేవతలు తప్పించుకోనిది. తప్పించలేనిది. దీనిని జయించిన వాళ్ళు బ్రహ్మంకు దగ్గరవుతారు. అందుకే దీనిని బ్రహ్మచర్యమన్నారు. ఇది సామాన్యమైన విషయం కాదు. ధృడ సంకల్పులై అనేక జన్మలు సాధన చేయగా చేయగా బ్రహ్మచారులై పుడుతారు. ఇలాంటి వారు కోటికొక్కరే పుడుతారు. గణపతి, శిరిడీసాయి, శ్రీ శబరీమాత, దత్తాత్రేయులు మున్నగు మహాయోగులెందరో ఈకోవకు చెందుతారు. ఇలాంటి పుణ్యపురుషులను దర్శించినా, స్పర్శించినా అనంతఫలం లభిస్తుంది. నపుస్కులందరు బ్రహ్మచారులు కారు. వాళ్ళు శాపగ్రస్టులు. వాళ్ళకు తీరని కోరిక వుంటుంది. తీర్చుకునే అవకాశం వుండక తెగబాధపడిపోతూ వుంటారు. బ్రహ్మచారులకు యీ కోరికంటే ఏమిటో? తెలియదు. ప్రకృతి వారిని ఏమీ చేయలేదు. ప్రకృతికి ప్రతి సృష్టికి అతీతులే బ్రహ్మ చారులు.

జితేంద్రియుడవ్వాలంటే ముందుగా ఆదికామాన్ని జయించాలి. విశ్వామిత్ర ఋష్యాది మునీంద్రులు, బ్రహ్మాదిదేవతలు ఈ ప్రకృతికాంత ముందు ఓడిపోయారు. శ్రీ గురు చరిత్ర పారాయణతో మితాహారం పాపహరణమనే సూక్తి నాకెంతో సులభోపాయంగా తోచి, ఏకభుక్తున్నయ్యాను. మూడేళ్ళు ప్రాణయామాది కఠోరసాధనల ద్వార నన్ను నేను సంస్కరించుకున్నాను. ఆదికామాన్ని అడగించ ఏది ఉపయోగ పడుతుందంటే ఆ సాధన పాటించాను.

బద్ధజీవులకు అభ్యాసయోగమే శ్రేయస్కరమని నాకు తెలుసు. అందుకే ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాను. నేను యింద్రియాలను అదుపు చేయ దృష్టిసారించాను. చెవి, ముక్కు, కళ్ళలు ఒక్కొక్క దానిపై దృష్టిసారించి సాధన మొదలిడినాను.

వినాలనే కోరిక నుండి విడివడి వుదాసీనంగా వుండజూశాను. మాట్లాడుకునేవారి నుండి దూరంగా తొలిగిపోవడం ఎవరైనా మాట్లాడితే ముక్తసరిగా జవాబిచ్చి నిస్సంగ స్థితికి దగ్గనైనాను. రెండెళ్ళు (96,97) తీవ్ర మౌనస్థితిలో వుండిపోయాను. నిత్యం ధ్యాన్యంలో

ఆదికామాన్ని సంపూర్ణంగా తొలిగించుమని అమ్మను ప్రార్థించేవాన్ని, సాధనక్రమంగా బలపడి విషయవాసనలకు దూరంకాగలిగాను.

మంచి చెడు వాసనలని చూడక సమదృష్టి యందు వుంటూ పోయాను. ఎంత కంపువాసనయినా ముక్కుమూసుకొని అసహించకోలేదు.సుంగధానికి అహురాహు రనలేదు. కళ్ళే కర్మసృష్టికి కారణం. చూసిన తరువాతే హృదయగ్రంథాలు ద్రవించి కర్మలకు మూలమవుతాయి. చూపుకు మనస్సును జోడించినపుడు రూపాది వ్యాపారాలు జరుగుతాయి. పరస్త్రీలను చూసినంతనే మానసికంగా వ్యభిచరించేవాన్ని.దీనిని తొలగించుటకును మొదటి కర్తవ్యంగా ఎంచి, తలవంచి స్త్రీలకాక అందరి పాదాలను నమస్కార సహితంగా చూడ సాగినాను. ఈ సాధన ఎంత తీవ్రతరం అయిందంటే ప్రతిజీవికి ఎదురుపడిన ప్రతి పశు పక్ష్యాది జీవులకు ఆత్మ నమస్కారము చేస్తూ, వారి కష్టాలు తీరునుగాక, వారికి వుత్తమ జన్మలు లభించునుగాక, అని అంటూ ప్రార్థన సహిత నమస్కారం చేసేవాన్ని.

రెండేళ్ళ సాధన ద్వార పర స్త్రీ వికారం తొలిగిపోయింది. స్త్రీ భావం ఒక్క భార్యవద్ద మాత్రమే మిగిలిపోయింది. అదికూడ ఎందుకు తొలుగకూడదని నేనెంతో సంఘర్షనకు గురియైనాను. నేను గృస్థున్నే కదా. వారిని దాటిపోరాదు. ప్రారబ్ధం బలీయమైంది. తప్పిందికాదు. అమ్మకూడ నెలకు ఒకటిరెండు సార్లు భార్య భర్తలు కలుసుకోవడం గృహస్థ బ్రహచర్యమనే అన్నది. కలయిక బాగా తగ్గినా మేమేదో తప్పచేసినట్లుగా బాధపడేవాళ్ళం. ఇలా 2005 మే వరకు కొనసాగింది.

ఎంతటి బలమైన స్థితినుండి అయినా మనస్సును అదుపులో వుంచుకొని విడివడగల శక్తి ఈ దాసునికి మొదటి నుండి వున్నదే. ఇదేకాదు కుల సతితోనైనా అనుకుంటే చాలు ప్రక్కకు పడుకున్నా,ఎన్ని దినాలైనా పట్టనట్లుగా వుండేవాన్ని, ఇది మీకు అతిశయోక్తిగా తోచవచ్చును. కాని యిది సత్యమైనమాట. నేను తలుచుకుంటే అంగస్థంబన చేయగల యోగ్యున్ని. రతిలో అరగంట, గంట కూడ వుండగలిగాను. రజనీష్ సంభోగంలో సమాధి అంటే యిదేనేమో? ఈ దాసునికి యీ స్థితి ఆధ్యాత్మికోన్నతి పొందిన తరువాత కలిగింది. వాళ్ళ బాధను చూడలేక మనస్సు మార్చుకున్నాను. కాని వాళ్ళేమాట కాదంటారు. దేనికైనా మనస్సే ప్రధానం. మనస్సులోకి 0.001% ఆ భావం వచ్చినా మనల్ని మ్రింగివేస్తుంది. వోడిపోక తప్పదు. అనేక జన్మలపరంపరగా వస్తున్నదీ " ఆదికామం' ఇంత బలమైనది పూచిక పుల్లలతో పోతుందా? దీనిపై నాపోరాటం ఆరంభమే కాని అంతం కాదు మా సద్గురు దేవుల పై భారముంచాను. వదిలించుకోను ఎన్ని జన్మలైనా పోరాడుతాను. మనోవికారం

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పోగొట్టుకొనడం వల్ల నాలో నాకు విశ్వాసం ఏర్పడింది.

నేను చేసిన పూజాది తపోధ్యానాదులుగాని, దివ్యాత్ముల దర్శనాలుగాని, యజ్ఞాదిక్రతువులుగాని, మూలికాసేవనంగాని యివన్నీ, ఆదికామాన్ని జయించడం కొరకే. సర్వంధార వోసినా నేటి వరకు (మే 2005) విజయం సాధించలేక పోయాను.

నా ఉపదేశ దినంనాడే అమ్మతో బ్రహ్మచర్యం గూర్చి వేడుకున్నాను. అమ్మ మొదట వద్దన్నది. చిన్నామె కావాలని యివ్వమనగానే అమ్మ నాపూర్వ సంస్కారాన్ని గుర్తెరగి " మీ మనస్సు ఎలాగుంటే అలాగే" అని అన్నారేగాని జయిస్తావని దీవించలేదు.

ఒకరోజు ఆమె నా వుబలాటాన్ని చూసి "నీవు బ్రహ్మచారివి కావాలంటే యింకా మూడు జన్మలను ఎత్తవలసివుంటుంది" అని పలికింది. అమ్మేమో నన్ను యీ జన్మలోనే తరిస్తావన్నది. మహాత్ముల మాటలు వట్టి పోవుకదా! అమ్మ అమృత వాక్కులే నాకు వూరటనిస్తున్నాయి.

సాత్వీకాహారం తినడంవల్లే బ్రాహ్మణ మునిజనులందరు శుద్ధ సాత్వీకులై వుంటున్నారని నిష్ఠా గరిష్ట పెద్దలతో నేను చేసిన సాంగత్యం వల్ల తెలుసుకోగలిగాను. శాస్త్రం కూడ యిదే చెప్పతున్నది. మనమెందుకుండరాదని దలచి ఆహార సంయమం పాటించాను. వుల్లి, కారం, ఉప్పలను తగ్గిస్తూ పోయాను. 1994 నుండి వుల్లిని పూర్తిగా నిషేదించాను. 'ఎల్లి' మంచిదనే అపోహ వల్ల కొన్ని రోజులు వాడి 1998 నుండి వుల్లిఎల్లి రెండింటిని పూర్తిగా నిషేదించినాం. అవి కొనడమే మానుకున్నాం. కారం, ఉప్పలు నామ మాత్రమైనాయ్, ఎందుకో నాకు కారమంటే మహాయిష్టం.

సిద్ధాసనం ద్వార ఆదికామం పోతుందని తెలిసి నిత్యం ధ్యానంలో నాల్గు గంటలు కూర్చున్నాను. పాద్దంతా అవకాశాన్ని బట్టి ఆస్థానం (లింగ గుదస్థానాల మధ్య) లోవొత్తిగిలి చేసేవాన్ని. సాంబయ్య చేతుల మీదుగా బంతిపూల కాడల రసం తాగినాను. బదనిక, మోతుకు మాడనూనె, గుంటకనిగరాకు యిలా ఎన్నో నాకు తెలిసిన మూలికలు సేవించినా పిసరంతైనా తగ్గలేదు. తాతతండ్రుల నుండి అనువంశికంగా వచ్చిన యీ ఆదికామం వూరికే పోతుందా? ఇది మందులతో పోదని మనస్సుతోనే పోవాలని తెలుసుకోగలిగాను. అమ్మ బ్రమలను తొలగించి బ్రహ్మస్థితి ఎన్నడు కలిగిస్తుందోనని వేయికళ్ళతో ఎదిరి చూస్తూనే వున్నాను.

అది 94-95 మధ్యకాలం నిరంతరం అజపగాయత్రిచేస్తూ మంచి స్థితిలో వున్నాను. విదేహ స్థితి అనుభవలోకి వస్తున్నపుడే ఉమ్మెడ గంగాతీరంలో తపోధ్యానాదులు

చేశాను. అది సనాతన శివాలయం ప్రాజెక్టులో నీటమునిగి వున్నందున గుళ్ళోపుట్టలు పెరిగున్నాయి, తపోధ్యానాదులు చేస్తూ ఆ పుట్టల మధ్యే నిద్రించేవాళ్ళం. రాత్రుల్లో ఏదో తిరుగుతున్న శబ్దం వచ్చినా మేం చలించలేదు. చివరి రోజున యజ్ఞం చేసి యింటికి వచ్చేశాం.

ఆ పుణ్య స్థలం నా ప్రారబ్దంతో ముడివడి వున్నదేమో. నేను యింటికి వచ్చిందే తెలుసు. అజపాజపం శ్వాస ద్వార నాభినుండి నిరంతరం వస్తూనే వుంది. అది మహోన్నత స్థితి, యిలా వుంటుందని వర్ణించనలవికాని స్థితి. అదిలోకాన్ని మరిచేస్థితి. నేను వచ్చి వారం రోజులైయింది. ప్రక్కన ఎవరున్నారో తెలియని ఏకాంత స్థితి.

నా మదిలో 'సాయిశ్రీ తప్ప అన్యం లేదు. నేను బాహ్యస్థితి కోల్పోయే స్థితికి దగ్గరైనాను. ఏండ్లకొద్ది సాధన చేసినా సిద్ధించని స్థితిది. ఒక నెలరోజులు యిలాగే కొనసాగివుంటే ఏడుమెట్లు ఎక్కేస్థితి. దైవం నన్ను చిన్న చూపు చూసింది. నేను కిన్నున్నైనాను. నేను ఆ స్థితి నుండి బయట పడటానికి నా తలతోక ప్రాణానికి వచ్చింది. శ్రీ రామకృష్ణులు అన్నట్లు రెండు కత్తులు ఒకే వొరలో యిముడవన్న అనుభూతి నాకు కలిగింది. బ్రహ్మం కావాలనుకునేవారు కామనీకాంచనములను వదులవలసిందే. బాహ్య ప్రపంచాన్ని వదిలిన వారికే బ్రహ్మానుభూతి కలుగుతుంది. నేను బయటి ప్రపంచంలో పడిపోయాను. అదితలుకుకుంటేనే దుఃఖమస్తుందినాకు, ఇప్పటివరకు నాకాస్థితి (2020) కలుగలేదు. అమ్మ నడిగినప్పడల్లా " వద్దురా! యిప్పడుకాదు. నీకాస్థితి వచ్చేది వుంది. యింకొంతకాలం ఆగు" అన్న మాటలే నాకు వూరటరనిస్తున్నాయి.

ఏ ఆధ్యాత్మిక పురానేతిహాసాల్లోను కనివిన ఎరుగని దివ్యచరిత్ర శ్రీరామకృష్ణ శారదామాతలది, అనాది నుండి ఎందరో మహానుభావులు బ్రహ్మచారులుగా పుట్టి వుండవచ్చును. భార్య సమేతుడై భార్యను మాతృమూర్తిగాన, శక్తిస్వరూపినిగాను, పీఠంపై ప్రతిష్టించి పూజించినవారు ఈలోకంలోను, పరలోకంలోను శ్రీ రామకృష్ణులు తప్ప యింకెవరు కనిపించరు మనకు.

ఎప్పడు ఏదో ఒక వ్రతమో, యాగమో, దీక్షనో మనస్సును దృడపరుచ చేస్తూనే వున్నాను. కానిమాతాజీ దీనిని గృహస్థ బ్రహ్మచర్యమనియే అన్నది. మాతో తప్పకాదని అన్నా మా మనసొప్పక పోయేది. తొల్లికొండ స్వామి చిన్న పిల్లాడికి వున్నట్లే వున్నాయి, నీతో తప్పక అయి తీరుతుంది. అని మెచ్చుకున్నాడు. ఈ స్వామి కూర్మాసనంతో ఆదికామాన్ని జయించాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వీళ్ళను వదిలించుకోను వీరబద్రుని గుడిలో పడుకున్నాను కూడ. సంసారులకిది తగదని మానుకున్నాను. ఎప్పుడు మూడు నెలలకుమించి నిష్టగా వుండలేకపోయాను. 2003లో చాతుర్మాస దీక్షలో 5నెలలు అద్భుతంగా నియమనిష్టలతో వుండ గలిగాం. ఆమె కూడనాతోపాటు దీక్ష పూనటం వల్లే యిది సాధ్యమయింది. విధీకృతం విచిత్రమైయింది ఇది గురుకృపే.

మాతాజీ వద్ద దీక్ష తీసుకోకున్న చాలానాళ్ళ ముందు నుండే ఈ ఆదికామం గూర్చి తీరని సంఘర్షణ జరుపుతూనే వున్నాను. తేది.9-2-1998 యిలా వ్రాసుకున్నాను. బ్రహ్మచర్యం దృడపడడానికి నేను మానసికంగాను, శారీరకంగాను సిద్ధమైవున్నాను. సాధన చేస్తూనే వున్నాను. అనేక దినాల నుండి ఆతలంపేరాకున్నది. నా అంగం చలనంలేని శూన్య స్థితిలో వున్నది. ఇది సిద్ధికి నాంది కాబోలని వ్రాసుకున్నాను. ఇలాయింత దృడంగా వున్ననేను దిగజారి నీరుగారి పోయేవాన్ని. మన యిష్టా యిష్టాలకు సంబంధం లేక వెంటబడి నడిపించేదే ప్రారబ్ధం.

నేనున్న రాంపూర్‌లో మా యింటికి సాంబయ్య స్వామి మాఘ పున్నమి రోజు ఉదయం 5 -00 గంటలకు వచ్చి మమ్మాశ్చర్యపరిచాడు. స్వామిని చిన్న తమ్ముడు తీసుకువచ్చాడు. ఆరోజే నేను బంతిపూల కాడల మూలిక రసం త్రాగి "గీత"లోని 12వ అద్యాయం చదివాను. నేను స్వామితో " ఆది కామాన్ని జయించాలంటే సాధన ముఖ్యమా? మనస్సు ముఖ్యమా? అని అడిగాను. స్వామి మనస్సే ముఖ్యమన్నాడు. మళ్ళీ స్వామి" కొద్దిగా ఆశలోపడినా జారిపోతాం. చాలా జాగ్రత్తగా వుండాలి" అని హెచ్చరించాడు.

అవధూతే నా యింటికి నడిచివచ్చి నా చిరకాల కోరిక గుహ్యచాపల్య నిర్మూలనకే వచ్చాడని పొంగిపోయాను. తే. 23-03-99లో నన్నీ బాధనుండి విముక్తున్ని చేయుమని స్వామి పాదాలను పట్టి వేడుకున్నాను. అప్పడేమనక మౌనం వహించాడు. తరువాత కలలో కనిపించి ఎక్కువగా చల్లత్రాగుమన్నాడు.

అమ్మతో " అమ్మా! నేను మాటిచ్చి మాటిమాటికి తప్పుతున్నాను. ఈచాపల్యం నన్ను వదలకున్నది. అమ్మా! నేనేం ముఖం పెట్టుక మీ దర్శనానికి రాను. నా ప్రయత్నం చాలకున్నది. మీ దయ వుంటేనే నాకిది సాధ్యం. దయతో యీ దాసున్ని రక్షించమ్మా! అని నిత్యం అమ్మను ప్రార్థిస్తూనే వున్నాను. అమ్మెమో ఇది సమయం కాదంటున్నది. కర్మలన్ని తొలిగాక నీకాస్థితి దానికదేవస్తుందిరా! తొందరపడకని హెచ్చరిస్తూనే ఉంది.

ఆదికామాన్ని అడగించ నేను పడ్డ తాపత్రయం యింతా అంతాకాదు. ఏ అవకాశాన్ని వదులు కోకుండా ఎన్నిదారులు వెతుకాలో అన్నిదారులు వెతికాను. చివరిగా వృషణాలను తొలగించుకుంటే ఆదికామం అంతమవుతుందని ఆశించాను. అదే రోజు తేది. 16-08-99 ఆమెకు స్వప్నంలో సాంబయ్య స్వామి దర్శన మిచ్చిచెప్పాడు. ఇది పూర్తిగా పోయినట్లే పోయి మళ్ళీ వచ్చి బాధిస్తూనే వుంది. రెండుసార్లు వున్నత శిఖరాలు ఎక్కే సమయంలోనే ఈ ఆదికామం నన్ను క్రిందికి త్రోసేసింది.

తేది.16-01-2000లో సాంబయ్య స్వామి కలలో కనిపించి నాకు స్పష్టమైన ఆదేశాన్నిచ్చాడు. సమాధి చెందిన స్వామి నాకింత ఆత్మీయుడై వుండి నాకెందుకు కలలో కనిపించడని మధనపడిన రోజే ఈ కలవచ్చింది. స్వామి ధ్యాహ్నం కొరకు కూర్చోబోతున్నాడు. ముందు స్వామి భుజాలు కనిపించాయి. ఎవరో స్వామిని గూర్చి యిలా అంటున్నారు. స్వామి కామాన్ని ఎలా జయించాడు. చల్లా పెరుగు బాగా త్రాగబట్టే సత్వగుణంలో వుండగలుగుతున్నాడు. అని అంటున్నాడు. నిజానికి అతనికి చల్లా పెరుగంటే బాగా యిష్టమే నాటినుండి కామం పూర్తిగా తగ్గినట్టే అనిపించింది. ఇంత స్పష్టంగా చెప్పినా చల్లా పెరుగు ఎక్కువగా వాడలేకపోతున్నాను.

మళ్ళీ ఆరునెలలకు తేది.13-06-2004 నాడు సాంబయ్య స్వామి కలలో కనిపించారు. నేను స్వామి వృషణాలను వ్రేళ్ళతో తాకి చూస్తున్నాను. అవి మృదువుగా అతి చిన్న పింటిలాగున్నాయి. అతని ముఖం గులాబి వన్నెతో వెలిగిపోతున్నది. నా ఆరాటానికి ప్రతిఫలమే ఈ యుక్తస్వప్నాలు. మహానుభావులు కలలో వూరికే కనబడరు.

జీవితంలో ఎన్నో సంక్రాంతి పండుగలు వచ్చిపోయాయి. ఒకటి బాధను మిగిల్చిపోతే ఇంకొకటి 2001లో ఆనందాన్ని పంచిపోయింది. ఉదయం 4-00 గంటలకే లేచి మానసిక పూజ స్నానధ్యాన్నాహదులు ముగించాను. మాతాజీకి సోడశీపూజలు ఘనంగా చేశాను. స్త్రీ సూక్తం, పురుష సూక్తం పారాయణం చేశాను. గంగాస్నానం చేస్తూ 108సార్లు గురు మంత్రం జపించాను. సాంబయ్య స్వామి సమాధికి పరిక్రమించి మళ్ళీ పురుషసూక్త పారాయణం చేశాను. ఇతరులు వచ్చి ధారను తెగొట్టినారు. అందుకే మేం యింటికి వెళ్ళిపోయినాం. జపధ్యాహ్నదులకు ఏకాంతమే శ్రేయస్కరం ఈ రోజు మాతాజీ నాచెంతే వున్నారన్న అనుభూతి కలిగింది. నన్ను కామరహితున్ని చేయుమని అమ్మను వేడుకున్నాను. గతకొన్ని రోజుల నుండి స్త్రీ స్పర్శకు దూరంగా వుంటున్నాను. శుద్ధ ఏకాదశి రోజున స్వామి కనిపించి దీవించాడు. అమ్మకూడ కృపామృతాన్ని కురిపించారు. ఈ ఘోర

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కామ పిశాచం నుండి నన్ను రక్షింతురు గాక.

నేను ఎన్నెన్నో దీక్షలు, వ్రతాలు, ఉపవాసాలు పూనికగా చేశాను. వాటన్నింటిలో చాతుర్మాసదీక్ష శ్రేష్ఠమైనది. పైవన్నియు ఉమ్మెడ గంగాతీరంలో 5రోజులు చేసిన దీక్షకు సాటిరావు. ఇవి అన్నియు కూడ రాజస్థాన్ యాత్రలో వింధ్యాపర్వత సానువుల్లోని అనుభూతికి సాటిరావు.

విశాలమైన రోడ్డు మధ్యన ఓ నడివయస్సుగల సాధువు కనిపించాడు. అతనికి లుంగీ మాత్రమే చీల మండలపై కాశాయం రంగులో వుంది. నేను అతని వద్దకు వెళ్ళినాను. ఆ సాధువు నాతో "ఆమె నన్ను త్రివేణి గంగ ప్రయాగకు తీసుకోపోతుంది. నీకు అన్నీ ఏర్పాట్లు చేస్తుంది. ఏమీ తీసుకోదు". స్వామి అంటూ వుంటే ఆమె దేవకన్య అన్నట్లు నాకనిపిస్తున్నది. ఇంతలో మెలుకువయింది. ఈ కల తెల్లవాకికి ముందు వచ్చింది.

ఇది అద్భుత యుక్తస్వప్నం. ఆమె యోగస్త్రీ. ఈ స్వప్నం నాకు దీక్షకు కొంత ముందుగా వచ్చింది. ఆమ్మేనాకు సద్గురువయ్యాక తెలిసివచ్చింది. అమ్మే నా భారాన్ని వహిస్తుంది. తప్పక నన్ను కడతేరుస్తుంది. ఈ స్వప్న తరువాత మంజులమ్మకు కూడ యిలాంటి స్వప్నమే వచ్చింది. ఈ స్వప్నం నేను ప్రయాగ తీర్థయాత్రలు చేసివచ్చాక రావడం గమనించ దగ్గ విషయం. తేది. 8-9-1995 నుండి అప్రయత్నంగా నామనస్సు నుండి ఆది కామం మటుమాయమయింది. ఇలాగే 10-01-2006 వరకు అద్భుతంగా కొనసాగింది. ఈ భూతం శాశ్వితంగా పారిపోయిందనే అనిపించిది. ఏకాంత శయనం వల్లే యిది సాధ్యమయింది.

ఆడపిల్లల పెళ్ళిల్లు అయిపోయాయి. అన్నీ సమస్యలు తీరినాయి. అమ్మ నన్ను ఇంకెందుకు కరుణించలేక పోతుందని నేనెంతో మధన పడ్డాను. నాడు మా నాన్న వల్ల త్రాగుడు, మానుకున్నట్లు ఆమెకు నాకు మధ్యన ఏదో జరిగి మనస్సు రోసి దూరంగా వుంటే ఎంత బాగుండేది. రెండెళ్ళు మేం వేరు వేరుగా వుండగలిగితే తప్పక జితేంద్రియులమవుతామని నా దృఢవిశ్వాసం. కుమారుని పెళ్ళివరకు నన్నాగుమనో ఏమో? నాకు తోచకున్నది.

ఒక సంధర్భంలో నాకు భయంవేసి అమ్మతో " అమ్మా! మమ్మల్ని వేరుచేసి శాంతిని చేకూర్చమ్మా? వేరు చేసేదేదో ప్రేమతో వేరు చేసి దూరంగా వుంచమ్మా. అని ధ్యానంలో ప్రార్థించాను. అమ్మకు నేనంతగా మొరపెట్టుకున్నా సఫలం కాలేదు సరికదా ఇంకా ఎక్కువై బాధించింది. ఇది ప్రారబ్ధకర్మేనేమో!

ఈ ఆదికామం నా ప్రారబ్ధంలో ఉంటే, దీన్ని మరోజన్మకు మార్చినన్ను కాపాడు" అని నిత్యం ప్రారిస్తూనే ఉన్నాను. అమ్మ నా ప్రార్థనను తప్పక మన్నించి తీరుతుంది. తేది. 15-6-2008 ఆదివారం మానికేశ్వరి మాత దర్శనమిచ్చారు. సాధు అమ్మను కూడదర్శించుకున్నాను.తేది.20-6-2008నాడుచంద్రబిందు మహారాజ్ పాదదర్శనమయింది. 20-06-2011 నుండి మనస్సు విరిగి నిష్ఠగా బ్రహ్మచర్య పాటిస్తున్నాను. నాడు నా తండ్రి మూలంగా త్రాగుడు, తినుడు మానినట్లు ఇది కూడ అలాగే జరిగింది. అమ్మ కరుణించింది.తప్పక జయము చేకూర్చుతుంది. పదినెలలు 2012 ఎప్రిల్ వరకు నిష్ఠగా ఉన్నాం. మళ్ళీ జూన్ నుండి దీక్ష కొనసాగుతూనే ఉన్నది.

1992 నుండి 1996 వరకు ప్రాణాయామ ధ్యానాదులు మెండుగా సాగాయి. ఈ సమయంలో నేను ఆద్యాత్మికోన్నతి పొందాను. ఈ మధ్యకాలంలో నేను వెంకట రెడ్డిగారి ప్రోత్సహంతో తపోయజ్ఞాలు ఎన్నో చేశాను. అటు తరువాత అంతటి అనుకూలత నాకెన్నడు కలుగలేదు. యోగ శ్వాసలో 16-32-64కు చేరువైనాను. ఇంకొంత కాలం కొనసాగి ఉంటే ఎంతోమేలు జరిగేది. కాని సాధ్యం కాలేదు. పంచప్రాణులు స్థిరమైనాయి. దుర్గంధమలినాలు నానుండి వెలువడి తొలిగిపోయాయి. ఏకభుక్తున్నాయ్యాను. ఆహారా విహారాలలో అద్భుత మార్పువచ్చింది.

1995 నుండి 1997 వరకు మౌనం నన్నావరించింది. ఎట్టివిషయాలతోనైనా సంగుని కాక ఉదాసీనంగా ఉండిపోయేవాన్ని .ఎవరు మాట్లాడినా ముక్తసరిగా జావాబిచ్చేవాన్ని. ఉన్నానా లేనన్నట్లుగా వుండేవాన్ని. ఈ స్థితిని గమనించిన వాళ్ళు లేక పోలేదు. మంథని విద్యార్థులతో కొందరు మీ సారు ఎవ్వరితో మాట్లాడడా అని అచ్చెరువందుతూ ప్రశ్నించేవారు. పిల్లలు వాళ్ళతో అవును ఎవరితో మాట్లాడు. మా సారుదేవుడు అని సగర్వంగా బదులిచ్చామని నాతో అనేవాళ్ళు నేను పిల్లతో అలా అనుకూడదని మనంవాళ్ళ దాసులమేనని అనేవాన్ని. మౌనంలో తంత్రులు తెగవు ప్రశ్నలు జవాబులు మనలోనే పుట్టి అంతరిస్తాయి. క్రమంగా భూత భవిష్యత్తులు క్షీణించి వర్తమానంలో నిలుస్తాం. దీనికి నిచ్చేష్ట ఏకాంతాలు కావాలి. ఇప్పటి వాళ్ళు మౌనదీక్షలు చేస్తూ మునుల విలువ తీసిస్తున్నారు. సభలలో చెప్పినంత సులభమైంది కాదిది. నన్ను ఆచ్చర్యపరిచే విధంగా భౌతిక ఆది కామ శక్తి చాలా క్షిణించింది.విరక్తి నన్ను వరిస్తున్నది.

కర్మయోగి సాంబయ్యస్వామి



మనకెన్నో కోరికలుంటాయి. అన్నీ తీరవు, అదే జీవితం. దేనికైనా నోచుక పుట్టాలి అంటారు, అదే ప్రారబ్దం. స్థితిని మరిచిన వాడు సుఖ దుఃఖాలను ఆశ్రయిస్తాడు. స్థితినన్ను వాడే వీటన్నింటికి అతీతుడు. స్థితినున్న వారినే ముముక్షువు లని అంటారు. ఇట్టివారు కోటికొక్కరే వుంటారు. దివ్యాత్మ స్వరూపులు నాడు నేడు వున్నారు. లోకానికి తెలిసినవారు కొందరే. చాలా మంది అవదూతలు బయట పడక పూదండలో దారంలా దాగి వుండటానికే యిష్టపడుతారు. దుష్టులకు తెలిస్తే ముముక్షత్వానికి భంగమనో, తగని కోరికలు కోరుతారనో, తానెవ్వరో లోకానికి తెలియకూడదని మనసావాచన కోరుకున్న స్వామియే కర్మయోగి సాంబయ్య స్వామి. భగవంతుడు ఈ స్వామిని లోకానికి పరిచయం చేసే భాగ్యాన్ని ఈ దాసునికి కలిగించాడనటంకంటే ఈ దాసుని ద్వార ఆపని చేశాడని అనటం సముచితంగా వుంటుంది.

స్వామి ఎవరో నాకు తెలియదు. తొర్లికొండ జ్ఞానేశ్వర్ మహారాజ్ తరుచు నన్ను "నీవు పిస సాంబయ్యవే. నీకు సాంబయ్య పిచ్చే వున్నది." అని అంటూ ఉండేవాడు. మహారాజ్ ఎందుకంటున్నాడు. యితడెవరు? అని తెలుసుకోవాలనే కుతుహలం పెరిగి ఒకనాడు మహారాజ్‌ను అడిగాను. ఇతడు బాల్కొండ, లక్కొర గ్రామాల్లో వుంటాడని స్నాన సంధ్యలు లేక పిచ్చివానిగా ఎవరికి బడితే వారికి పనిచేస్తూ తిరుగుతాడని, అది పిచ్చికాదని, దానిని దైవపిచ్చి అంటారని, ఇది లోకం తెలుసుకోక అందరూ అతనిని పిససాంబయ్య అనే పిలుస్తూవుంటారని" మహారాజ్ నాతో చెప్పాడు.

తొలిపరిచయం : -

స్వామిని గూర్చి అలాగా అని అనుకున్నానేకాని ఎన్నడు అతనిని కలుసుకోవాలని సంకల్పం చేయలేదు నేను. ఇలా ఏండ్లు గడిచిపోయినాయి. దేనికైనా సమయం కావాలి. ఒకనాడు సాంబయ్య స్వామి అప్రయత్నంగా నా మదిలోకి వచ్చి నన్నాలో చింపజేశాడు. మహారాజ్ నన్ను పిససాంబయ్యవే అని ఎందుకంటున్నాడు? అతనికి నాకు పోలికలు ఏమిటి?

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నిజంగా నేను కూడ పిచ్చోన్నేనా? నాదికూడ దైవపిచ్చేనా? యిలా సవాలక్ష ప్రశ్నలు నాలో వుదయించాయి.

తొర్లికొండ మహరాజ్‌ను గురువుగా స్వీకరించాలని అనుకొని భంగపడ్డాను. అమ్మతో మహారాజ్ వద్ద ఉపదేశం తీసుకుంటున్నానని కూడ చెప్పాను. మళ్ళీ అమ్మను దీక్ష నివ్వమని అడుగలేక సిగ్గుపడ్డాను. మనస్సు పరిపరివిధాల చింతిస్తున్న సమయంలో 1997లో సాంబయ్య స్వామిని గూర్చిన తలంపు నా మదిలో చెలరేగింది. అతనిలో వుంది భక్తియో పిచ్చో? ఆయనను ఎందుకు దర్శించుకోకూడదు. వారికృపకు పాత్రున్ని ఎందుకు కాకుడదనే కోరిక నాలో తీవ్రతరమైంది.

ఆ శుభదినం తే. 3-10-97లో అతని గ్రామం లక్కొరకు వెళ్ళినాం. రోడ్డుప్రక్కన స్వామి ఎవరికి పట్టనట్టు నిర్లిప్తంగా కూర్చొని వున్నాడు. పెరిగిన జుట్టు మాసిన చిన్న పంచె మొలకు మాత్రమే వున్నది. లావుగాకాని, సన్నగాగాని, కాక మధ్యస్త దేహం కలిగి లోకానికి పట్టనట్లు తలను వంచి రోడ్డును వూడుస్తూ తనపని తాను చేస్తూనే వున్నాడు. మేమతనికి నమస్కరించాం. ఆయన పట్టనట్లు మాదిక్కు చూడనైనా చూడలేదు. నేను స్వామిని తదేకంగా రెప్పవాల్చక చూస్తూ వుండి పోయాను. స్వామి వూడ్చుడు మాని తదేకంగా క్రిందికి చూస్తూ వేమన బంగిమలో కూర్చుని వున్నాడు.

నామొదటి దర్శనంతోనే స్వామి పిచ్చివాడుకాదని, సద్గురుసాయి నాకు ఆత్మబంధువునే ప్రసాదించాడని మురిసిపోయాను. వారి దివ్యత్వంలోని సూదంటురాయి చూపులు నన్ను అమితంగా ఆకర్షించాయి. నిరంతరం స్వామిని గూర్చే ఆలోచింపచేశాయి. వారిని శ్రీఘ్రంగ కలుసుకొనాలని, మాట్లాడాలని, వారి పాద స్పర్శతో పునీతం కావాలనే ఆరాటం నానాటికి నాలో తీవ్రతరమైయింది. ఆశభదినం రానేవచ్చింది. తే. 1-11-97నాడు ఉదయం లక్కొరకు వెళ్ళాను.భుజించే వరకు యింటికి తిరిగి రాకూడదని దృడంగా మది తలచి, టిఫిన్ బాక్సును స్వామి వదిన యింట్లో యిచ్చాను. వాళ్ళ వదిన "మేం పెడితేనే తింటాడు. ఎవరితో కలిసితినడు రాత్రి మాత్రమే తింటాడు. ఎక్కడెక్కడో తిరిగి వస్తాడు. సరేచూద్దామని అన్నది.

నా సద్గురువన్వేషణ సమస్యను ఈ స్వామియే తీర్చగలడని గంపెడాశతో వచ్చాను. తొర్లికొండ స్వామిని గురువుగా స్వీకరించలేను. అమ్మను అడగనూలేను. స్వామి ఎక్కడున్నాడోనని అక్కడక్కడ నేను తిరుగుతూ చూస్తున్నాను. స్వామి ఎన్.హెచ్ 14 రోడ్డు ప్రక్కనవున్న హోటల్‌లో అద్దంలా వూడ్చి శుభ్రం చేస్తున్నాడు. వూడ్చడం పూర్తికాగానే యజమాని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

స్వామికి కొన్ని బజ్జీలు ఇచ్చాడు తింటున్నాడు. నేను వెళ్ళి స్వామి ప్రక్కన కూర్చున్నాను. నేను స్వామితో "నేను మీ కొరకే వచ్చాను. మీతో మాట్లాడాలి. దయ చూడండి." అని అంటూ దీనంగా అతనికేసి చూశాను. ఈసారి స్వామి శాంతించి నాకు కొన్ని మిరపబజ్జీలిచ్చాడు. నేను తినక స్వామికితినిపించాను తన స్వహస్తాలతో నాకూతినింపించాడు. నేను వచ్చిన పని సఫలమైందని పొంగిపోయాను. నేను ఆనందంతో తబ్బిబైపోయాను.

నా ఉబలాటం చూసిన స్వామి "నీ కోరిక నెరవేరింది కదా? పోయిరా! అని మౌనం వీడి మధురవాక్కులను వినిపించాడు. నేను దీనంగా మీకొరకే వచ్చాను. కరుణించుస్వామి అని మళ్ళీ ప్రాదేయపడ్డాను. స్వామి నాతో "నేనెవరితోను మాట్లాడను భగవంతుడు నీతో మాట్లాడించాడు. అంతే "అని మౌనం వహించాడు. నేను స్వామితో" ఈ దాసుడు మీకొరకే వచ్చాడు. మీతో యీ రాత్రి గుడుపుతాను" అని వినయంగా విన్నవించాను. స్వామి మౌనం వహించాడు. నేను వాళ్ళింటికి వెళ్ళిపోయాను.

నిత్యం తొమ్మిదింటికే వదినింటికి వచ్చే స్వామి నన్ను పరీక్షింప పది గంటల రాత్రియైనా యింటికి రాలేదు. స్వామి వదిన 8-00 గంటల నుండి వెతుకుతూనే వున్నది. ఆమె స్వామిని దొరుక బుచ్చుకొని " నీ కొరకే వచ్చాడట. నీతోనే తింటాడట. నీవు తినేవరకు తినడట పాపం. ఇంటికి రావోయ్" అని ప్రాదేయ పడగా వచ్చాడు. వస్తూనే రోడ్డుమీద పశువులున్న ప్రక్కన కూర్చొని అన్నంతెమ్మన్నాడు. నేను కూడ యిక్కడికే తెమ్మని అన్నావినక ఆమె " మరీ రొడ్డు మీద పసుల ప్రక్కన తినటమా! యింట్లోకిరా! అని లోనికి పిలిచింది. నేను అమ్మా! ఏమీ అనవద్దు యిక్కడే తింటామన్నా వినక ఆమె అడ్డు చేప్పగానే స్వామి మనస్సు మార్చుకొని నేను తినను మీరు తినండి" అని అన్నాడు. ఆయన తినలేదు. నేను కూడ తినలేదు.

రాత్రి పదకొండు దాటింది. అందరు ఆదమరిచి నిద్రపోతున్నారు. నన్ను తినుమని స్వామి మళ్ళీ అన్నాడు. మీరు తింటేనె నేను తింటానని స్వామితో అన్నాను. స్వామి " నేను తినను మీరు పోయి తినండి" అని అన్నానేను తినలేదు. ఇక స్వామి నన్ను కన్నెత్తి చూడక రొడ్డంతా వూడుస్తూ తనపని తాను చేసుకపోతున్నాడు. నేను ఎన్నిసార్లు పలుకరించినా మౌనమే స్వామి సమాదానం. నేను "స్వామీ నన్ను కరుణించు మీమీద ఆశపెట్టుకొనియే యింతదూరం వచ్చాను." అని వేడుకుంటూనే వున్నాను. ఒంటి గంటకు స్వామి నన్ను కరుణించి నా దిక్కు చూస్తూ "చూస్తున్నావుగా మాకు ఎంత పని వుంటుందో? తీరికే వుండదు." అంటూ రెండూ చేతులతో వూడూస్తూనే వున్నాడు. నాకు ప్రాణం లేచివచ్చింది. ఆశ చిగురించింది. వెంటనే స్వామితో "మీ దయకొరకే వచ్చాను. స్వామి! దయచూపండి"

అని వేడుకున్నాను. స్వామి నన్ను ప్రసన్నంగా చూస్తూ "ఎందుకచ్చావు? నీకేంకావాలి." అని స్వామి అంటూ వుంటే ఏ కోరికైనా తీరుస్తాడని ఆ అమరవాక్కులలో ప్రతిధ్వనించింది. ఆచూపులు ఆబయహస్తాన్ని అందించినట్లుపిస్తున్నాయి. నేను ఆమితానందంతో నాకు సద్గురు మూర్తి కావాలి. ఆ శబరీమాతయే నాకు సద్గురువు అవ్వాలని నన్ను దీవించండి. అని స్వామి రెండు పాదాలు పట్టి నమస్కరించాను.

స్వామి "మా గురుదేవులంతటి గొప్పవాళ్ళు ఈ లోకంలో ఎవరూలేరు. మా గురువే గొప్పవాడు" అని నా సంకల్పం సడలిపోయేలాగా అన్నాడు. శిరిషిసాయి ప్రపంచంలో ఎందరు గురువులు గొప్పవాళ్ళున్నా నీ గురువే నీకు గొప్పవాడు." అని అన్నమాటలు నాకు గుర్తుకువచ్చాయి. నన్ను పరీక్షించడానికే స్వామి ఈ మాటలన్నాడని నాకనిపించింది. నేను స్వామితో "శ్రీ శబరీమాతయే కావాలి నాకు.ఈలోకంలో యింకేదినాకు అక్కరలేదు." అని దృడంగా జవాలిచ్చాను. నామనోగ్రంథలను గ్రహించిన స్వామి ప్రసన్నంగా నీకు తప్పక అమ్మయే లభిస్తుంది. ఆ శబరీమాతయే నీకు గురువవుతుంది. అని దీవిస్తూ దివ్యవాణి వినిపించాడు.

నేను సంబ్రమాశ్చర్యంలో మునిగి తేరుకునేలోపే స్వామి తూర్పుదిక్కునకు తిరిగి తన రెండు పాదాలు దగ్గరుంచి నిలిచి నన్ను మ్రొక్కుకోమన్నారు. మేను పులకరించింది. ఆనందభాష్పాలు రాలుతుండ నేను సాష్టాంగ పాదాలపైబడి తనివితీరా మ్రొక్కుకున్నాను. స్వామిప్రేమతో నన్ను పైకి లేవదీస్తూ "ఇంటికి వెళ్ళు నీ భార్యాపిల్లలు ఆదుర్దగా ఎదిరి చూస్తున్నారు" అని అన్నారు. అప్పటికి రాత్రి రెండైయింది. రోడ్లన్ని నిర్మానుశ్యంగా వున్నాయి. ఇంకొద్దిఇసేపైతే బస్సులు నడుస్తాయి. అప్పటివరకు నేను స్వామి వుండే విడిదిలోకి వెళ్ళి పడుకుందామనుకున్నాను. కాని స్వామిలోనికి రాలేదు. నేను బయటికస్తే లోనికి స్వామివచ్చి విశ్రమిస్తాడనుకొని బయటకు వెళ్ళిపోయాను. స్వామి రాత్రంతామెలుకువగానే వున్నాడు. లోనికిరాలేదు.

నా నమ్మకం సడలిపోయేటట్లు " నేను సామాన్యున్నే" నిగర్వంగా పలికాడు. నేను స్వామితో" అలా అనకు స్వామి? నా తప్పలను క్షమించు" అని వేడుకున్నాను. మళ్ళీ స్వామి నేను సామాన్యున్నే అందరి తప్పలను క్షమించి కాపాడేవాడు ఆ భగవంతుడే. నెనవ్వరితోను మాట్లాడను. ఈ రోజు నీతో ఆ భగవంతుడే మాట్లాడిపించాడు, అది నీ అదృష్టమే. ఇంతకన్నా ఎక్కువగా మాట్లాడే శక్తి నాకులేదు. సమయం కూడ లేదు. చూస్తున్నావుగా అని తను చేస్తున్న పనిని చూపుతూ నిగర్వంగా పలికిన పలుకులు ఇప్పటికి నన్ను పరవశింపజేస్తాయి. నేను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

స్వామి వద్ద సెలవు తీసుకొని ఉదయం 4-00 గంటలకు బయలుదేరి యిల్లు చేరుకున్నాను.

స్వామి మేల్కొని వున్నంతసేపు ఏదోపని చేస్తూనే వుంటాడు. ఈ రోజు మేమిద్దరం మేల్కొనియే వున్నాం. స్వామి నాతోకలిసి తినకపోవడం వల్ల నేనూతినక దినమంతా పూర్ణోపవాసం చేశాను. స్వామి యింత దివ్యంగా దీవిస్తాడని నేనూహించలేదు. ఈ మహాభాగ్యానికి నేను తబ్బిబైపోయాను. పేదకు పెన్నిధి దొరికినట్టైయింది. స్వామి పిచ్చివాడు కాదని మట్టిలోని మానిక్యమని వేమన జ్ఞానయోగి అయితే సాంబయ్యస్వామి కర్మయోగి అని నా మనస్సు దృడమయింది. నేను అందిపుచ్చుకున్న భాగ్యాన్ని జారవిడుచుకుంటానా? తరుచూ
స్వామిని దర్శించుకొని పూజించాలని నిర్ణయించుకున్నాను.

స్వామి చెల్లెలుండే బాల్కొండ గ్రామంలోను, తన స్వగ్రామం లక్కొరలోను, మేనమామ ఆకుల దేవన్న ఆర్మూర్‌లోను వుండేవాడు. స్వామి ఎక్కడున్నాడో తెలుసుకొని నావీలును చూసుకొని అక్కడికి తరుచూ వెళ్ళేవాన్ని. మొదట్లో నన్ను రావద్దన్నాడు. అయినా వదలక వెళుతుండేవాన్ని. దూరంనుండి స్వామిని దర్శించుకుంటూ పిల్లికూనలా నక్కినక్కి అనుసరించేవాన్ని. దయ చూడమని బ్రతిమాలేవాన్ని. స్వామి మౌనంగా నావంక చూసి తన పనిలో తాను నిమగ్నమయ్యేవారు. స్వామి ఎన్నడు నాపై తీవ్రమైన కోపంగాని, అయిష్టతగాని చూపలేదు. నేను వదలక వస్తుపోతూవుంటే స్వామికి జాలేసిందెమో? నన్ను దివ్యంగా కరుణించి నీ కిష్టమైనపుడు వస్తూపోతూవుండు. కాని రాత్రిమాత్రమే రావాలి. అని ప్రేమతో చేరదీశాడు. ఆ రోజు బాల్కొండలోని డాబాపైన చాలాసేపు ముచ్చటించుకున్నాం. ఆనాటి ఆనందం మాటలతో చెప్పలేను నేను. ఒంటిగంట వరకు స్వామితో గడిపి యింటికి వచ్చేశాను. నాటినుండి నాఆత్మబంధువు సాంబయ్య స్వామితో సానిధ్య సాయుజ్యం మొదలయింది. అది క్రమ క్రమంగా ధృడమయింది.

స్వామిబాల్యం :-

స్వామి లక్కొర గ్రామము, తాలుక ఆర్మూర్, జిల్లా నిజామాబాద్ నందు ఉమ్మెడ దమ్మన్న-నర్సవ్వల పుణ్యదంపతులకు జన్మించారు. స్వామి 1999లో సమాధిచెందిన నాటికి సుమారు 55 సంవత్సరముల వయస్సు వుండాలి. స్వామి చిన్ననాటి ముచ్చట్లు అంతగా తెలియవు. స్వామి తెల్లని మల్లెపూల లాంటి దస్తులు ధరించేవాడని ఆయన వాడే సైకిల్‌గాని, యింకే వస్తువులైనా సుచిశుభ్రంగా వుంచుకునేవాడని ముడితే మాసిపోతాయనే తత్వం

కలవాడని తోటిమిత్రులు, బందువులు చెప్పారు. వీరు నల్గురు అన్నదమ్ములు, ఒక చెల్లెలు.

స్వామికి చిన్నతనంలోనే అదే గ్రామానికి చెందిన తేలు సాయమ్మతో పెళ్ళయింది. భార్యభర్తల మధ్య సఖ్యత లేదని గ్రహించిన పెద్దలు గొడవ పడకయే సామరస్యంగా విడిపోయారు. సాంపారిక జీవన సమస్యల వల్లే విడిపోయారని లోకం అనుకున్నదే కాని యిది మహోన్నత దివ్యస్థితని ఎవ్వరూ గుర్తించలేకపోయారు. ఆమె మళ్ళీ పెళ్ళి చేసుకొక అలాగే వుండిపోయింది. స్వామి సమాధి చెందిన రోజున అందరు బలవంతం చేస్తే సావెలకు వచ్చింది.

2003లో నేను ఆమె భావం తెలుసుకోను లక్కొర వెళ్ళి అడిగి చూశాను. ఆమె " నలువదేండ్లక్రితం మేం విడిపోయాం. అతనితో నాకెట్టి సంబంధంలేదు. అతనిని గూర్చి నేనన్నడు ఆలోచించనూ లేదు. " ఆయనెవరో అన్నట్లుగానే పట్టింపులేని మాటలే పలికింది. అటు తరువాత అతని సమాధి జాడలకే పోలేదు. స్థితినుండడమనేది సామాన్యమా? ఆమె స్థితినుండి వుంటే సాంబయ్య స్వామికన్న దివ్యస్థితిలో వుండేది.

సాంబయ్యలో అకస్మత్తుగా మార్పు వచ్చిందని నెలల కొద్ది స్నానసంధ్యలు లేక, ఎవరితో మాట్లాడక మట్టిమలంచేతులతోనే తినేవాడని, ఎవరికి పనిచేస్తున్నాడో అతనికి తెలిసేది కాదని అందుకే యిది పిచ్చేనని అందరమనుకున్నామని వీరిబావ ఆర్మూర్‌గారు నాతో చెప్పాడు. ఇది విదేహస్థితియని, స్వామి కర్మసన్యాస యోగంలో ప్రతిష్ఠితుడైవున్నాడని బద్దజీవులు ఎలా తెలుసుకోగలరు.?

సంవత్సరానికి కొకదినం కుంట గంగారాం మాజీ సమితి ప్రసిడెంట్ స్వామిని దొరుక బుచ్చుకొని పాదాభివందనం చేసిపోయినా, గ్రామస్థులకు కనువిప్ప కలుగలేదు. స్వామి బంధువు విద్యాధికుడు యు. సాయన్న యం.ఇ.ఓ. గారి దొడ్లో నిత్యం ఏండ్లకొలది పడుకున్నా కించితైనా తెలుసుకోలేకపోయాడు. సాయన్న గారితో కలిసి పనిచేసిన నేను స్వామీ వద్దకు తరచు వస్తూపోతున్నా ఏ మాత్రం గుర్తించలేకపోయాడు. ఇక గ్రామస్థులు బంధువులు ఎలా తెలుసుకోగలుగుతారు. పరగ్రామం నుండి అప్పడపుడు అరుదుగా భక్తులు వచ్చి స్వామికి మ్రొక్కిపోయేవారని కూడ తెలిసింది. వీళ్ళనే కళ్ళున్నా చూడలేని గ్రుడ్డివాళ్ళని అంటారు. పశువుకు రాయితోను, రత్నంతోను పని ఉండదు. లోకంలో బద్దజీవులే 99%వరకుంటారు. అందుకే లోకం స్వామిని పిచ్చివానిగానే చూడగలిగింది.

స్వామి తానెవరో తెలియకుండ చాలా జాగ్రత్త పడేవాడు. పగటి పూట మేం స్వామి దర్శనంకై వెళ్ళితే తీవ్రంగా మందలించేవాడు. స్వామి బావ రాజలింగంతో "నేను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

లోకమనుకున్నట్లే పిచ్చివానిగానే వుంటాను. లేకుంటే నన్ను బ్రతుక నివ్వరు. మనవెంట పడుతారు." అని స్వామి చెప్పాడని నాతో చెప్పాడు. దత్తాత్రేయుడే దుష్టులతో బాధ పడలేక రెండేళ్ళు బైద్యనాథ్‌లో దాగి వుండలేదూ! మాయకులకే మహానీయులు బయపడినారే మరి సాధకులమైన మనం ఎలాగుండాలి. కుమ్మరి పురుగులా గుంగాల్సిందే.స్వామికి గల యీ వున్నత స్థితిని గుర్తించలేక మతిచెడిందని వైద్యం చేయిస్తే వాని బ్రతుకువాడుబ్రతుకుతాడని ఆశపడి అన్నదమ్ములు, బావ కలిసి ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి, హైదరాబాద్‌కి తీసుకపోయారు. స్వామి వాళ్ళు ఎలా చేస్తే అలా చూశాడు. ఏంచేసినా అనుభవించాడే కాని అడ్డుచెప్పలేదు. అన్నింటికి సహకరించాడు. పిచ్చాసుపత్రి నుండి ఎలా వచ్చాడో ఎవరికి తెలియదుకాని నిజామాబాద్‌లోని తన కోడలు బుచ్చమ్మ యింటిలో తేలాడు. అన్ని కట్టు బాట్ల నుండి ఎలా రాగలిగాడో అటు డాక్టర్లకు, యిటు యింటివాళ్లకు అంతుబట్టక అందరిని ఆశ్చర్యపరిచాడు. వీటినే విభూతులంటారు.

మూడవసారి పిచ్చాసుపత్రికి పంపజూసినపుడు స్వామి వాళ్ళబావ రాజలింగంతో మీకు నేనేం పాపం చేశాను. ఏం నష్టం చేశానని నన్ను పట్టిస్తున్నారు. నాకేమి కాలేదు. వాళ్ళు పెట్టే కరంటు షాకులకు ప్రాణం పోయి వస్తుంది. అని తన బాధంతా వెళ్ళబోసుకొని పంపద్దని చెప్పకున్నాడు. ఈమాటే ముందు చెప్పివుంటే నిన్నెందుకు పిచ్చాసుపత్రికి పట్టించేవాళ్ళమని స్వామితో చెప్పి యింకెన్నడు ఆ పనికి పూనుకోలేదు. స్వామికి బాల్కొండ బావగారంటే లక్కోరలోని తన పెద్దవదినగారంటే ఎంతో గౌరవం.బావగారు చివరిదశలో కొంతఅర్థం చేసుకున్నాడు. కాని వాళ్ళవదినకు అర్థంకాలేదు. పిచ్చోడనే అనుకున్నది.

స్వామిజీ గురుదేవులు అయ్యగారు కూశయ్యస్వామి. గురుశిష్యులది ఒకేగ్రామం లక్కోరయే. గురువుగారు సాత్వీకుడేకాదు మంచి శాస్త్ర పండితుడు. వీరు శిష్యుని గూర్చి ఎక్కడ కనిపించినా భక్తితో పాదాభివందనం చేస్తాడు.వానికి బుద్ధి పుట్టిన పుడు వచ్చి పాదాలను వదులక వేడుకుంటాడు. లోకమంతా పిచ్చివాడని అనుకుంటుంది, కాని యిది పిచ్చికాదు. వానికేదో జరిగివుండాలి. ఇది దైవ సంబంధ పిచ్చి యిలాగైపోయాడు. అని శిష్యుని వున్నతికి సంతోషించాడు. గురువుతో తనలో జరిగిన మార్పును గూర్చి చెప్పకోలేదు కాని ఈ దాసునికి ఆ సదవకాశం కలిపించి జరిగినదంతా సవివరంగా చెప్పకున్నాడు.

స్వామి తన గురువుగారి మంచం క్రింద పడుకుని ఉపదేశమివ్వుమని నిత్యం వేడుకుంటూ వుంటే, ఒకరోజు గురుడు కరుణించి దీక్షనిచ్చి బ్రోచారని చెప్పారు. ఎన్నెన్ని జన్మల పుణ్యఫలమో నాకీ ఆత్మబంధువు లభించాడు. మా యిద్దరి మధ్యనున్నది దివ్యోన్నత

ప్రేమబంధం నాకు తెలియకుండగానే నిన్నువీడని ఈ బంధం-జన్మజన్మల అనుబంధం అని ఒక అందమైన పాటరాసుకున్నాను. ఇది పూర్వానుబంధం.

తేది.14-11-1997 పున్నమి రోజున మాతాజీ మౌనదీక్షా విరమణ చేశారు. ఈ రోజే అమ్మ నన్ను దివ్యంగా దీవించి ఉపదేశ శుభ ముహుర్తాన్ని నిర్ణయించింది. స్వామికి ఈ శుభవార్తను తెలుపగోరి లక్కోర గ్రామానికి పోయి కలిశాను. ఈరోజు స్వామీజీ చాల కులాసగా వున్నారు. చాలా పొద్దు పోయే వరకు ఎన్నోవిషయాలు మాట్లాడుకున్నాం.

నేను స్వామినిలా మారడానికి గల కారణాలడిగాను. స్వామి నాతో" నేను పదునెనిమిది ఏండ్ల వయస్సులోపిప్రిగ్రామంలో జరిగిన స్వాధ్యాయ సభలకు వెళ్ళాను. సభలో పాండురంగ శాస్త్రిగారు (సాంబయ్యస్వామికి) శంఖం జక్రగదారుడై సాక్షాత్తు వైకుంఠ విష్ణుమూర్తి రూపంలో దర్శనమిచ్చారు. ఆ దివ్య సుందర రూపం అయిదు నిమిషాలు స్పష్టంగా దర్శన మిచ్చారు. అప్పుడు విష్ణుమూర్తి తప్పా ఈ ప్రపంచమేది కనిపించలేదు. సభ ముగిశాక నేను అడవిలోకి వెళ్ళిపోక వూళ్ళోకి వచ్చాను. అడవిలోకి వెళ్ళివుంటే బాగుండేది. నావంతుకి దేవున్నదనుకొని ఈ కర్మయోగాన్నే స్వీకరించాను. ఆనాటినుండి నిత్యవ్యవహార కర్మలన్నింటిని మరిచిపోయాను. విదేహస్థితిని పొంది సమస్థితిన వుంటున్నాను. ఈ విషయం లోకానికి తెలియదు. తెలియకూడదనే కోరుకొని యిలా కొనసాగుతునే వున్నాను. అని సుధీర్ఘంగా యీ దాసునితో వివరించాడు.

స్వామి క్రియాయోగంలో ప్రతిష్టితుడై వున్నాడని, నిశ్చయంగా కర్మయోగియేనని నా మనస్సు మరీ దృఢమైంది. మానవుల పరమార్థం క్షణికమైన సుఖం కాదని ఫలాపేక్ష రహితుడై వివేకంతో కర్మల నాచరించుటే ప్రధానమని స్వామి సహచర్యం వల్ల నేర్చుకున్నాను. జ్ఞానం ఎవరో చెప్పితే వచ్చేదికాదు. సద్వివేక వివేచనవల్ల నీలోనే జ్ఞానముత్పత్తి అవుతుంది. అజ్ఞానతెరలు తొలగించుకున్నవాడు అనంత విశ్వాన్ని తనలో పరిశీలించగలడు. లోకానికి పిచ్చివానిగా కనిపించే స్వామిలో యమ నియమాలు యింత దృడంగా ప్రతిష్టితమై వుండటాన్ని చూసిన నేను చకితున్నైనాను. సత్యం, అహింస, అస్తేయం, పరిగ్రహణం బ్రహ్మచర్యం మున్నగు వాటన్నింటికి ప్రతిరూపమే సాంబయ్యస్వామి.

లక్కోర గ్రామంలో ఒకాయన పగలు 'టీ' త్రాగించేవాడట. స్వామి రాత్రి మాత్రమే తినే సోమవారవ్రతుడు. రాత్రి తప్ప యింకేసమయాలలో ఏది తినకూడదని స్వామి నియమం. అతని బలవంతంతో ఒకటి రెండుసార్లు 'టీ' త్రాగి, ఏమిటి సామాన్య మానవునికి నేను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

లొంగిపోవడమా! అని మనస్సును ప్రశ్నించుకొని అతనికి కనిపించకుండ దూరంగా తొలిగిపోయానని మాతో స్వామి చెప్పారు. ఇలా స్వామి తన జీవితాంతం కఠోర నియమాలను పాటించి వ్యసనాలకు దూరంగా వున్నాడు. పై విషయాలు మీకు చిన్నవిగా తోచవచ్చును. నిజమైన స్వభావం సామాన్య పనుల నుండి మాత్రమే తెలుస్తుంది. అనేకులు వీటిని తేలికగా తీసుకుంటారు. శీలంపై కర్మప్రభావం అద్వితీయంగా వుంటుంది. అందుకే వివేకంతో సత్కర్మలు చేస్తూ వుండాలి. పరుగెత్తే కోరికలనే గుర్రాలను అదుపులో వుంచుకొనుటకు ప్రభలశక్తి కావలెను. వాటిని బయటకు త్రోసివేయుటకు బ్రహ్మచర్యం అతిమూలమైనది. ఈ క్షుద్రరాజ్య ప్రపంచాన్ని జయించుటకు స్వామిజీ మహాభ్యాస (సాధన) యోగయాగాన్ని చేసి విజేయుడైనాడు.

స్వామి ఏ పని ముందుకస్తే ఆపనిచేసేవాడు. నీనా బేధంలేనివాడు. పనిలో నిమగ్నమై మైమరచిచేసేవాడు. పశువుల శాలలను శుభ్రంగా అద్దంలా వూడ్చేవాడు. బరువులెత్తుకొని ఎదురు వచ్చిన వాళ్ళ బరువును తన తలపైఎత్తుకొని ఆనందంగా పనిపూర్తిచేసేవాడు. అందరికి
తోటపనుల్లో సహకరించేవాడు. ఎవరికి చేస్తూన్నానని గాని, ఎందుకుచేస్తున్నాని గాని ఎన్నడు ఏ తలంపులు స్వామికి వచ్చేవికావు. అన్నదమ్ములు మాకచ్చి పనిచేస్తే బాగుండని ఆశపడి బేధించుకునేవారు. తాను ఎక్కువగా బాల్కొండ గ్రామంలోనే తన చెల్లెలింట్లో గడిపేవాడు.

ఎలాంటి భావం లేకుండా వర్తమానంలో మనం 5నిమిషాలు వుండలేం. స్వామీజీ జీవితాంతం నిస్సంగునిగా ఎలా వుండగలిగాడు.? అతని దృడత్వం తోడి కఠోర సాధనయే విజయ రహస్యం. స్వామి కర్మనే తపస్సుగా భావించాడు. నిస్వార్థకర్మ ననుష్ఠించాడు. స్వామి నాతో "నన్ను భగవంతుడు పనులతో పూజించుమన్నాడు. పని ఆగితే నా స్మరణ నిలిచిపోతుంది. అందుకే నేను నిరంతరం పనిల్లో నిమగ్నమైవుంటాను." అని పలికిన మాటల్లోకి తొంగిచూస్తే స్వామి దివ్యత్వం తేజోమయంగా అగుపడదూ! స్వామి నిష్కామ కర్మయోగి అనటానికి యిదొక్క నిదర్శనం చాలదూ!

నేను ఒకరోజు స్వామి కొరకు లక్కొరకు వెళ్లాను. స్వామి అన్నకొడుకు నాతో " నీకేమైనా అనుకున్నది జరిగిందా? అందు కొరకే వస్తున్నావని అనుకుంటున్నాం." అని నాతో అన్నాడు. నేను తనకేకోరికలు లేవని స్వామితో మాట్లాడాలని, దర్శించుకోవాలని ఆశపడి మాత్రమే వస్తున్నానని అతనితో అన్నాను. ఆయన " నీతో మాట్లాడుతాడా? ఎవరితోను మాట్లాడడు కదా!" అని అచ్చెరు వందుతూ అన్నాడు. నేను మౌనం వహించి అయ్యో!

నేనీయనతో ఎందుకన్నానాని బాధపడ్డాను. భంగపడ్డాను కూడాను. కొన్ని విషయాలు చెప్పగూడనివి వుంటాయి. అతడు నామాటలను నమ్మలేక "అప్పడప్పుడు నీలాగే కొందరు వస్తూవుంటారు వాల్లేదో కోరివస్తారు. అందుకే అలా అన్నాను." అని నాతో చెప్పాడు. నేనతనితో ఇప్పడు నేను చెప్పినా మీకర్థం కాదులే అతడు మట్టిలోని మాణిక్యం" అని అన్నాను. ఇది కలికాలం కదా! దేవుడే దిగివచ్చిన దైవంగా భావించలేరు సరికదా బాధిస్తారు, సాధిస్తారు.

స్వామి లక్కొర గ్రామంలో గొల్ల భూమన్న, ఎస్ గంగమల్లు, మున్నూరుకాపు దాసరి గంగారాంలు , లక్ష్మవ్వ, స్వామి పెద్దవదిన హనుమాయి, అడువల రాజుబాయి, యు. సాయన్న యం.ఇ.ఓ. వీళ్ళందరి యిళ్లలో రాత్రి 8-00 గంటల తరువాత తినేవాడు. వీళ్ళకేగాక తనముందు ఎవరి పని కనిపించినా, ఏ పనినైనా వదలక చేస్తూ పోయేవాడు. ఎవ్వరితోను మాట్లాడేవాడు కాదు, ఎంత గీపెట్టి పిలిచినా పలుకక అంతగా అవసరమైతే ఉ ..ఉ..హు అని అనేవాడు. స్వామికి మక్క కంకులంటే యిష్టం. పెరుగు పాలంటే మరీ యిష్టం. అలాగని తనకు కావాలని సైగలు చేయడమో, చెప్పడమో ఎన్నడు చేయలేదు. ఏదివేస్తే అదే తినేవాడు. ప్రేమ గలవాళ్ళు అతని మనస్సు నెరిగి పెట్టేవారు. వాళ్ళవదినతోను, బాల్కొండ బావగారితోను ముక్తసరిగా మాట్లాడేవాడు.

స్వామికి పిల్లలంటే ప్రాణం. ఇతరులు యిచ్చిన పండ్లు ఫలాలను దాచివుంచి పిల్లలకిచ్చేవాడు. లస్మవ్వ పిల్లలు ఎంతో ప్రేమతో తినేవారు. స్వంత వదిన హనుమాయి పిల్లలకిచ్చిన పండ్లను తీసుకొని పాడేసేది. లస్మవ్వ ద్వార సంగతి తెలిసిన వదిన ఎంతో చింతించి అయ్యో! " అవి మట్టి మలం చేతులలో తెచ్చిన పండ్లని పిల్లలను తినకుండా అడ్డుకునేదాన్నే" అని బాధపడింది.

ఇరు గ్రామాల బంధుజనులే, కాక స్వామిని గూర్చి తెలిసిన వారెవరైనా "అయ్యో! పాపం యిలాగైపోయాడే! దేవునికి దయలేదు" అని అనుకునే వాళ్ళమని అన్నారు. ఇంకొందరు పసిపిల్లలకు త్రోవిచ్చి నడిచే అమాయకుడు, ఎవరికెట్టి కీడు తలపెట్టని యీయన బేధరహితుడు, వాదరహితుడు. ఇతరుల కొరకు సర్వస్వం ధారవోసి నిరంతరం శ్రమించే దైవ సమానున్నిపిచ్చివాడనే అనుకున్నాం. ఎంత అపచారం చేశామని బాధపడ్డారు. దీక్షనిచ్చిన గురుదేవునికే స్వామి స్థితి సందిగ్దంగా వుండేది. ఇక సామాన్యుల నుండి ఏమాశించగలం?

లక్కొరాలో రాత్రి అయ్యాక మొదట గొల్లభూమన్న యింటికి వెళ్ళేవాడు. వీళ్ళ యింట్లో చాలాసేపు కూర్చునేవాడు. క్రొత్తగా వచ్చిన కోడలు స్వామిని చూసి బయపడిన నాటినుండి యింకెన్నడు లోపల కూర్చోలేదని చెప్పారు. వర్షం, ఎండా, చలి ఏకాలమైనా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

లోనికి రమ్మని ఎంత బ్రతిమాలినా స్వామి లోనికి రాక బయటే కూర్చుండేవాడని అన్నారు. వాళ్ళు " వేసినంతే తినేవాడు. మళ్ళీమారన్నం వేస్తే వద్దని చేయి అడ్డుపెట్టేవాడు. ఇక్కడి నుండి దాసరి లస్మవ్వ యింటికి వెళ్ళేవాడని చెప్పారు.

లస్మవ్వ మొదట్లో యిస్తారాకులో అన్నం పెట్టెది. తరువాత ఒక పల్లెం యిచ్చారు. ఆనాటి నుండి ఆ పల్లెంలో తిని కడుగుకొని చూరు క్రింద దాచుకునేవాడని చెప్పారు. ఆ పల్లెంను నాకు చూపారు కూడ. ఊళ్ళో వాళ్ళందరికి నీళ్ళు మోసేవాడు. అందరి తోటల్లో పనిచేసేవాడని చెప్పుకొచ్చారు.

అన్నం కుక్కలకు తినిపిస్తూ వాటితో కలిసి తినేవాడు. అందరు వద్దని ఎంత వారించినా ఎవ్వరేమన్నా పట్టించుకోక తనకు తోచినట్లే నడుచుకునేవాడు. అతి స్వల్పంగా నీళ్ళు త్రాగేవాడు. మంచిచెడులని ఎంచక మురికి కాలువలోని నీళ్ళను కూడ త్రాగేవాడు. నేను కూడ చూశాను. ఇది సమస్థితి మహోన్నతి దివ్యస్థితి. ఎందరో సాధువులు, పండితులు సభలలో చెప్పడానికే పనికివస్తారు. కాని చేసి చూపలేరు. వీళ్ళనే శుష్కపండితులని అంటారు.

ఎండైనా, వానైనా, చలియైనా ఎక్కడుంటే అక్కడే కదలక మెదలక వుదాసీనంగా నిచ్చేష్ట స్థితిలో వుండిపోయేవాడు. విదేహ స్థితిలో సదా ప్రతిష్ఠితుడై ద్వంద్వాలకు అతీతంగా వుండేవాడు. ఇంతటి దివ్యాత్మ ఆత్మభందు అవధూతతో సాన్నిధ్యంగా గడిపే భాగ్యం యీ దాసునికి కలుగడం పూర్వపుణ్యఫలమే.

చింపిరిజుట్టు, పెరిగిన గడ్డంను పిల్లలు చూసి భమపడుతారని వాళ్ళను సూటిగా చూడక ఎత్తుకొని ముఖంత్రిప్పుకునేవాడు. నలువదేండ్లు కఠోర సాధనలతో రాటుదేలిన స్వామి మోక్ష సన్యాస యోగంలో స్థిరమై నిలిచాడు.

స్నానంగాని, క్షౌరంగాని చేసుకునేవాడు కాదు. బలవంతంగా పట్టుకొని చేయించేవారు. ఎన్నిసార్లు స్నానాలు చేసినా, ఎన్నిసువాసనలిచ్చే అత్తర్లు పూసుకున్నా మన శరీరాలు కంపు కొడుతాయే. నెలలకొద్ది స్నానం చేయని స్వామికి సమీపంగా ఎన్నోసార్లు కూర్చున్నాం. ఎప్పుడు మాకెట్టి వాసనలు రాలేదు. మనస్సు బాగుంటే మనువు బాగుంటుంది. మన మనస్సులు ఈష్యాసుయలతో కుళ్ళికంపుకొడుతాయి. అందుకే మనకీ కంపు.

అప్పుడపుడు నా శరీరం దుర్వాసన వస్తుంది. ఇంకా నేను శుద్ధికాలేదన్నమాట. కంపు కొట్టిందటె ఎదో పొరపాటు జరిగిందని వివేకంతో ఆలోచిస్తాను. తప్పను తడుముకోకుండా ఒప్పేసుకుంటాను. అమ్మ శిష్యుడు శ్రీ నర్సింగరెడ్డి ఆదిలాబాదు గారు

గంగారాం పి.టి. మున్నగు వారెందరో నన్ను" నీది గొప్ప మనస్సు తప్పను ఒప్పుకోవడం చిన్న విషయం కాదు." అని కొనియాడారు. మనకర్మలకు మనమే బాధ్యులం. స్వార్థపూరిత కర్మలకు దుర్వాసన వుంటుంది. నిస్వార్థ కర్మలు స్వచ్ఛమైన గంగాజలంలా రంగు రుచివాసన లేక గుణ రహితంగా వుంటాయి. సూక్ష్మసుని శిత బుద్ధి గలవారే యివి గుర్తించగలరు.

తమ్ముడు ఎల్.ఎన్. చిలివేరి హైదరాబాద్ నుండి ఫోన్ చేసి కుంభమేళ వుత్తర దేశ యాత్రలకు స్వామి వస్తాడెమోనని అడుగుమన్నాడు. నేను బాల్కొండకు పోయి స్వామిని రమ్మని అడిగినాను. కాని స్వామి తన హృదయాన్ని చూపుతూ, "కాశీ యిక్కడలేదా! నా మనస్సు ఒక్కలాగుండదు నేను రాలేను" అని మర్మగర్భితంగా అన్నారు. మేం కుంబమేళ వెళ్ళివచ్చాకగాని స్వామి యీ మాట లెందుకన్నాడో అర్థంకాలేదు. మనస్సు బాగుండదన్నది స్వామిదికాదు. మనదే స్వాములు యితరుల తప్పలను తనమీద వేసుకొని అంటూవుంటారు. యాత్రలో స్వామి మాటలు గుర్తుకచ్చాయి. ఒకరిపైవొకరు ఈర్ష్యతో కాలిపోయి కొట్టుకోవడమే తక్కువ చెడ్డగా తిట్టుకున్నారు. ప్రేముంటే స్వామి తప్పక వచ్చేవాడు. సహవాస దోషంతో సాధకుడు జారిపోతాడు. అందుకే యిట్టివాళ్ళకు వుదాసీనంగా వుండాలి.

సత్యం చెప్పతున్నాను. మీ అందరి దాసానుదాసున్ని. సద్గురుదేవ మాతాజీనిగాని, ఆత్మబంధు సాంబయ్య స్వామినిగాని నే నేనాడు మానవ మాత్రగా చూడలేదు. దివినుండి భువికి దిగివచ్చిన దివ్యాత్మ దైవాలుగానే భావించాను ఆరాధించాను. వారి ముందు నా అస్థిత్వాన్ని కోల్పోయి వారి అదుపాజ్ఞలతో మసులుకొనేవాన్ని. అందుకే ఈ దాసున్ని ఆ దివ్యాత్ములు కరుణించి దివ్యంగా దీవించారు.

ఇంకొక రోజు స్వామి కొరకు బాల్కొండకు పోయాను. నాకొరకు పాలు త్రాగుమని యిచ్చారు. నేను స్వామిని కూడ త్రాగుమన్నాను. కాని స్వామి త్రాగనన్నాడు. నన్ను త్రాగమన్నాడు. నేను స్వామితో మీరు త్రాగుతేనే త్రాగుతానన్నాను. స్వామి ఏమి అనక మౌనం వహించాడు. నావల్ల మీకిబ్బందిగా తోస్తే నేను వెళ్ళిపోతానన్నాను. స్వామి నన్ను పరీక్షింపదలచి వెళ్ళు అని అన్నాడు. నడిరేయనక నేను బస్సు స్టేషన్‌కు వెళ్ళినాను. ఇంటి వాళ్ళందరు స్వామితో ఈ నడిరేయి వేళ బస్సులెక్కడివి పాపం ఆయనను ఎందుకెళ్ళగొట్టావు?" అని నన్ను వెతకటానికై నావెంటె వెళ్ళారట. వాళ్ళు ఎంత వెతికినా నేను దొరుకలేదట. క్షణంలో మాయమైనట్లు అయిందట. వీళ్ళు ఇంట్లోనుండి వెళ్ళినపుడు స్వామి " ఆయన మీకు దొరకడు" అని అన్నాడట. స్వామి బావగారు నీ వన్నట్లే

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అయిందేమోయ్" అని అనగానే అది అంతే మీకు అర్థం కాదు అని అన్నాడట.

నేను చాలా దూరాన వున్న బస్సు స్టేషన్‌కు నడుచుకుంటూ వచ్చాను. లక్కొరలో ఆనాడు నాతో కలిసి అన్నం తిన యిష్టపడలేదు. పాలు తాగనన్నాడు. ఇవి పరీక్షలా? నాపై అయిష్టతా? చాలా సేపు ఆలోచించాను. ఇవి పరీక్షలనియే అనుకున్నాను. వాళ్ళ బావ యీ విషయాన్ని మళ్ళీ ఒకసారి అడుగుతే " అతడు దొరుకడని మీకు ముందే చెప్పాను. అది అంతే మా సంగతి మీకర్థం కాదులే" అని ఎప్పుడు ముభావకంగా వుండే స్వామి ఈ రోజు సంతోషంతో గంభీరంగా పలికినాడని రాజలింగం చెప్పాడు.

మేము పని బాగావున్న రోజు మా అన్న వచ్చి పని చేస్తాడని ఆశపడిన నాడు అసలే పనికిరాడు. ఏమీ అనుకోని రోజు అన్నే తన యిష్టంతో వచ్చి దండిగా పనిచేసే వాడని స్వామి చెల్లెలు శివ్వాయి మాతో చెప్పింది. స్వామి వదినకు కూడ యిలాంటివి ఎన్నోసార్లు జరిగాయి. ఒకరోజు స్వామిని పనికి రమ్మని వదిన అడుగగానే స్వామి " పనికి రమ్మని నన్నడుగవద్దు నా మనస్సు ఎక్కడ వుంటే అక్కడే పనిచేస్తాను" అని పలికాడట. అంటే ఎక్కడ యధార్థత, నిస్వార్థత వుంటుందో అక్కడే స్వామి సేవలు వినియోగించబడుతాయని తెలస్తున్నది. ఇది స్వామికి అంతర్ముఖంగా తెలిసివచ్చేది.

స్వామికి పనే దైవం, పనియే తనలోకం. బాల్కొండలో కుళాయి వద్ద వంద బిందెలు 'క్యూ' లోపెట్టి అడవాళ్ళందరు యింటి పనుల్లో నిమగ్నమయ్యేవారు. స్వామి నీళ్ళపట్టి ఎవరిది వారికి వాళ్ళయిండ్లలోకి బిందెలు తప్పిపోకుండా చేర్చేవాడు. ఇది సామాన్యమైన విషయం కాదు. ఇది ఈశ్వర ప్రనిధానులకే సాధ్యం. సంపూర్ణంగా భగవంతున్ని విశ్వసించిన వారి పనులన్నింటిని భగవంతుడే తండ్రికొడుకుకు చేసినట్లు చేసిపెడుతాడు. స్వామి విషయంలో అదే జరుగుతున్నదన్నమాట.

పాగలుగ్రక్కుతున్న అన్నం తినటం :-

బాల్కొండలో ఒక తల్లి భక్తితో వచ్చిన స్వామి వెళ్ళిపోతాడేమోనని ఆదుర్దగా పాయ్యిమీది నుండి అప్పుడే దించిన వేడివేడి అన్నం తీసివేసింది. అంత వేడిగా వున్న అన్నంను చలి అన్నంలా తినేసి వెళ్ళిపోయాడు. భయంతో నిర్ఘాంతపోయిన ఆభక్తురాలు "అయ్యో! ఆలోచించక అంతవేడి అన్న స్వామికి వేశానే! నోరు ఏమైపోయిందో? ప్రేగులు మాడిపోయాయెమో? ఎంత పాపిష్టిదాన్ని" అని దుఃఖించింది. కాని స్వామికి ఏమీకాక సదాశివునిలా ఎప్పటిలాగా ప్రశాంతగా వుండేసరికి ఆమె మనస్సు కుదుటపడింది. వీటినే

లీలలంటారు. గజానం మహారాజ్‌కు ఒక తల్లి అచ్చం కారప్పాడియే ఎంతపెడితే అంత తినలేదూ త్రివిక్రమస్వామి పెద్ద డబ్బా సలసల కాగే సున్నం నీళ్ళు చల్లలా త్రాగలేదూ! ఇవన్నీ భగవత్ పరీక్షలు వీటిలో నెగ్గిన వాళ్ళే కృతార్థులవుతారు.

ఫలాపేక్షవల్లే బంధం ఏర్పడుతుంది. మనం పనులకు బద్ధులమై చేస్తాం. అందుకే బానిసలమవుతాం. బాధింపబడుతాం. అదే మనల్ని ముంచుతుంది. నిరంతర అభ్యాసంతో అనాసక్తిని పెంచుకొని ఫలాపేక్ష రహితులం కాగలం. ఇలా చేసేవాళ్ళు ఎందరున్నారు? జీవితకాలం సాధ్యం కాకపోవచ్చు. అనేక జన్మలు పట్టవచ్చును. స్వామీజీ తన జీవితకాలంలోనే సాధించి విజయుడైనాడు. కర్మ సన్యాసయోగి కాగలిగారు. స్వామి చెల్లెలు "మేం యదార్థంగా లేనిరోజు తినుమన్నా తినక పోయేవాడు. పనిచేయుమన్నా చేయక పోయేవాడు. తనకు ఎట్లా తెలిసేదో! తెలిసినట్లే ప్రవర్తించేవాడని" అన్నది. ఇదియే ఆత్మవిద్య. దీనినే అంతర్ముఖ జ్ఞానం అంటారు. స్వామి సాధన పరిపక్వత కిది నిదర్శనం.

ఒకరోజు స్వామి భగవంతుని గూర్చి నాతో " భగవంతుడు కావాలనుకునేవాళ్ళు మనస్సులు స్వచ్ఛమైన గంగాజలం ఎంతతేట తేల్లంగా వుంటుందో అంతకన్న స్వచ్ఛంగా పరిశుభ్రంగా వుండితీరాలి. అప్పుడే భగవత్ అనుభూతి కలుగుతుంది. కనిపిస్తుంది. వినిపిస్తుంది. వెంట్రుక వాసినంత స్వల్పతేడా వస్తేచాలు. భగవంతుడు మనకు ఆమడ దూరమవుతాడు. అందుకే ఎల్లపుడు అదేస్థితిలో వుండాలి. (కళ్ళుపెద్దవిగా జేసి) బహు జాగ్రత్తగా వుండాలి. "అని అమరవాని వినిపించాడు. అందుకేనేమో తస్మత్ జాగ్రత్త జాగ్రత్తాని తరుచూ గురుదేవులు మనల్ని హెచ్చరిస్తూనే వుంటారు.

చాలా రోజుల తరువాత స్వామి దర్శనంకై వెళ్ళినాను. స్వామి లేడు స్వామి చెల్లెలు నాతో " మా అన్న ఎవ్వరితోను మాట్లాడడు. నీతోనే మాట్లాడుతున్నాడు నీ గూర్చి మేం అడిగాం. స్వామి ఆమెతో " అది నీకు అర్థం కాదు అది ఆయనకు నాకే తెలుసు" అని చెప్పాడని నాతో అన్నది.

మహాత్ముల మాటలు మార్గంగా వుంటాయి. వాటిని సూక్ష్మ దృష్టితో చూసి ఆలోచిస్తే గాని అర్థంకావు. సంస్కారమంటే అంతర్గత ప్రవృత్తియే. ఇప్పటి ప్రతి స్పందన, కలయికలు రేపటికి నాందియే. మహానీయుల గాలి దూళి సోకితే చాలు ఎందరి జీవితాలు క్షణంలో మారిపోయాయి. ఇదేనాకు స్ఫూర్తినిచ్చింది. సత్పురుషుల సాంగత్య సేవనం ద్వార నాలోని కారిన్యాది దుర్గుణాలు కొంతైనా తొలుగక పోతాయని కొండంత ఆశతో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వీళ్ళందరిని ఆశ్రయించి ఆరాధించాను. వారిదే లోకంగా తపించాను. వారికృపకై పడిగాపులు కాశాను. అట్టివారి అన్వేషనకై తిరుగని స్థలాలు, చేయని ప్రయత్నాలు లేవంటే ఈ దాసున్ని నమ్మండి. నా సాయి దయామయుడు నన్ను దివ్యంగా దీవించి సాంబయ్యస్వామిని, శివనేశ్వర్ మహారాజ్‌ను, సద్గురు శ్రీ.శ్రీ శబరీమాతాజీ మున్నగు అనేక మహానీయుల కృపకు పాత్రున్ని చేశాడు.

బుద్ధుని ధ్యానం చేతను, క్రీస్తుప్రార్థనల చేతను పొందిన పరమార్థాన్ని ఎట్టి యితర యోగాపేక్ష లేకయే కేవలం కర్మచేతనే పొందవచ్చునన్నాడు స్వామి వివేకానంద. అలా సాంబయ్యస్వామి కర్మయోగాన్ని ప్రతిష్ఠించి లోకానికి ఆదర్శులయ్యారు. ఈ యోగాన్ని బుద్ధియోగమని కూడ అన్నారు. దీనిని ఎలా సాధించుకోవాలో శాస్త్రం చదివినంత మాత్రాన తెలియదు. శరణగతులైన సద్భక్తులకే యిది సుసాధ్యం. వివేకంతో కూడిన యిట్టి దివ్యాత్ముల సచరిత్రలు ఎంతగానో తోడ్పడుతాయి. ఈ మహనీయుని దివ్యచరిత్ర నేనేదో విని వ్రాసింది కాదు. స్వామీజీతో సాన్నిధ్యం చేసిన మీ పాధదాసున్ని. వాల్మీకి వ్యాసమునీంద్రుల్లా నేనూ స్వామి చరిత్రలో పాత్రదారున్ని.

స్వామీజీతో ఎల్.ఎన్. చిలివేరి పరిచయం :-

సాధు సాంగత్యమంటే యిష్టపడే తమ్ముునికి స్వామిని గూర్చి తెలిపాను. చెప్పిన ఏడాదికి అకస్మాత్తుగా స్వామిని దర్శించుకోవాలనే కోరిక కలిగింది. తేది.6-9-98 తెల్లవారేకేల్ల ఆర్మూర్‌కు వచ్చివాలినాడు. సత్య సంకల్పానికి యధార్థత, సూటిదనం కావాలి. మూడో వ్యక్తి ప్రమేయంతో తంత్రులు తెగిపోతాయి. మెమిద్దరం కలిసి బాల్కొండకు పోయాం. మమ్మల్ని స్వామి అల్లుడు తోటకు తీసుకుపోయాడు. గడ్డికోస్తున్న స్వామి వద్దకు మేమిద్దరం పోయాం. నేను స్వామి పాదాలు మ్రొక్కితమ్ముున్ని పరిచయం చేశాను. తమ్ముడు నీకొరకే వచ్చాడు దయచూడుమని వేడుకున్నాను. నేను స్వామి అల్లున్ని యింటి వద్ద దింపేయవెళ్ళిపోయాను.

నేను వెళ్ళిన కొద్దిసేపటికే స్వామి గడ్డికోయడమాపి తమ్ముని దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. స్వామి పాదాలు మ్రొక్కిహైదరబాద్ నుండి వచ్చానన్నాడు. తమ్ముడు స్వామితో "మీ సేవ చేసుకోవాలని వచ్చాను. ఏమి చేయాలో చెప్పండి" అని వినయంగా వేడుకున్నాడు. " ఆశ అనే రొంపిలో దిగబడ్డాను" అని స్వామి అనగానే తమ్ముడు" మీకేమి ఆశస్వామి! అన్నింటిని విడిచిన మీకు యింకేమి ఆశవుంటుంది." అని అనగానే స్వామి తన కడుపును

చూపుతూ " ఇదొక్కటే నన్ను బాధిస్తున్నది. ఈ ప్రసాదం కొరకే, దీనిని (ఆకలిని) విడాలని వున్నది." అని తమ్ముునితో చెప్పకున్నాడు. స్వామి ఒకేపూట తింటాడు ఆ ఒక్కపూట కూడ తినకూడదని వున్నది.

ఆత్యల్ప ఆహారంతో గడిపిన అవధూతలు అనేకులున్నారు. మాణిక్యప్రభువు నిత్యం రాత్రిపూట ఒకేరోట్టె తినేవాడు. గజానన్ మహారాజ్ వారానికొకసారి తినేవారు. త్రిలింగస్వామి, గిరిబాల, శ్రీ శబరీమాత, మదర్‌తెరిసానాయ్, మానిక్యమ్మ యానగొంది మున్నగు వారేందరో మహానుభావులు పూర్ణ నిరాహారులుగా వుండి చరితార్థులైనారు. వీరందరికి నావందనాలు. వీరందరి చరిత్రలు పరిశీలిస్తే పంచభూతాలనుండి ఏదో ఒక శక్తిని గ్రహించి భగదవనుగ్రహంతో చలించకుండా వుండగలిగారని నాకనిపించింది. స్వామి కూడ యీ స్థితిని అంది పుచ్చుకొని జారవిడుచుకున్నాడు. తమ్ముడు ఈ ఆకలిని తీర్చడానికి తనేం చేయాలని స్వామిని అడిగాడు. ఊరికి దూరాన ఎవరికి రారాని పోరాని ఏకాంతగా వుండే ఐదెకరాల స్థలమొకటి కావాలనుకున్నాడు, స్వామి, తప్పను గురుడు అనిడినట్లు. లేదూ! అది నీతో అయితే చేయు" అని తమ్ముున్ని అడిగాడు. తమ్ముడు చేస్తానని మాటిచ్చాడు. స్వామికి సుపరిచిత సన్నిహితున్ని నేను. నన్నెందుకు ఈ కోరికను కోరలేదు. అపరిచితున్ని అడగడంలో అంతర్యమేమిటి? ఏది ఎవరితో చెప్పాలో వారికే చెప్పి చేయించుకుంటారు.

నాటినుండి స్వామి దర్శనంకై మేమిద్దరం కలిసివెళ్ళడం మొదలయింది. కొన్ని రోజులు గడిచాక లక్కొరకు వెళ్ళాం. ఈ రోజు స్వామి చాలా సంతోషంగా వున్నాడు."నేను "పాండురంగ శాస్త్రి మూడు ప్రవచనాలు విన్నాను. నాలో అద్భుతమైన మార్పు వచ్చింది. మూడుసార్లు సృహతప్పి సమాధి స్థితిలోకి వెళ్ళిపోయాను. అందరిది మూర్ఛ అనియే అనుకున్నారు. నాయీ ఆత్మానందాన్ని ఎవరితో చెప్పక నాలోనే దాచుకున్నాను". అని నాటి దివ్యానుభూతిని మాతో చెప్పకున్నారు.

ముుల దర్శనం :-

స్వామి మాతో "నేను గీత చదివేవాన్ని నేనొక రోజు ఆర్మూర్‌లోని సిద్దుల గుట్టను ఎక్కాను. ఒక గుహలోమహాముునులున్నారు. వాళ్ళు నన్ను దగ్గరికి తీసి ఆదరించారు. అక్కడే మూడు దినాలుండి అక్కడ జరిగేదంతా చూశాను. వాళ్ళంతా తేజోమయ దివ్యమూర్తులు. వాళ్ళుతినే పళ్ళు ఫలాలు తినుమని నాకిచ్చారు. నేను తినలేదు. వారు నన్ను ప్రేమగా చూసి నన్నక్కడినుండి పంపించారు. నేను తిరిగి యింటికి చేరుకున్నాను. శ్రీ గురు చరిత్రలో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గంగాజనుడు నదిలో దేవతా యోగినులు దత్తున్ని సేవించుకున్న దంతాచూసినట్లు లేదూ ఈ ఘటన.

స్వామి " వయస్సులో ధృడంగా రాయిలా గుండేవాన్ని" అన్నాడు. ఇప్పుడు జవ సత్వాలు కొంత వుడిగాయి. కొంత కష్టమే అయినా నాకేం కాదని కూడ అన్నాడు. ఒక్కొక్కసారి స్వామి నేనూ మీలాగే సామాన్యున్నని అంటాడు. ఇంకొకసారి సర్వశక్తిమంతున్నని అంటాడు.

ఒకరోజు స్వామిని మేం లక్కారలో కలుసుకున్నాం. నడిరేయి వరకు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. "నేను త్రిగుణాతీతున్ని, నాకు ప్రశాంత పరిస్థితులు కల్పిస్తే మీ కన్నీ సమకూరుస్తాను. అపుడే మీ కన్ని విషయాలు తెలిసి వస్తాయి." అని గంభీరంగా మాతో అన్నాడు. "మేం నాల్గు స్థలాలు చూసి మీకు చూపుతాం. ఏది నచ్చితే దాన్ని ఆశ్రమంగా చేద్దాం" అని స్వామితో అన్నాం. నేను స్వామి పాదాలు మ్రొక్కుతూ "స్వామి! మీ దయవల్లే నాకు సద్గురు శ్రీ శబరీమాత లభించింది. నాకీభక్తి బలపడడానికి తగిన శక్తియుక్తుల్ని ప్రసాదించండి. సద్గురు కృపకు పాత్రున్ని చేయండి." అని వేడుకున్నాను. ఇప్పుడు నేనేం చేయలేను. ముందునాకు స్థలం చేయండి అన్నింటిని సమకూరుస్తాను. అని స్వామి నాకబయమిచ్చాడు.

పై విషయాన్ని బట్టి స్వామిజీ జనం మధ్య నుండి ఎంత శ్రీఘ్రంగా బయటపడాలని కాంక్షిస్తున్నారో అర్థమవుతుంది. ఏకాంతంకై స్వామి ఎదురుచూస్తున్నారు. ఆశ్రమ అన్వేషణ తీవ్రతరంచేశాం. ఎన్నో స్థలాలను చూస్తు వున్నాం కాని అనువైన స్థలం లభించలేదు.

రాత్రి అందరు పడుకున్నాక స్వామి గేదెల ప్రక్కకు పడుకునేవాడు. ఎండా, వానా, చలియనే బేధంలేకుండా అన్ని కాలల్లో అలాగే పడుకునేవాడు. ఒకరోజు స్వామిని చూసి ఒకాయనకు ఎంతో జాలేసింది. భయంతో పాపం పశువులు త్రొక్కుతాయేమోనని రాత్రంతా కాపలాకాశాడు. స్వామిని అవి త్రొక్కినాయి కూడ కాని స్వామికి ఏమీకాలేదు. స్వామి తెల్లవారి ఎప్పటిలాగే తిరుగుతూ పనిచేశాడు. మేం దేహమంతా పరిశీలించాం. ఎక్కడా ఏ గాయంలేదు. మంచిగానే వున్నాడు. మాకాశ్చర్యం వేసింది. అప్పుడు కూడ ఈ పిచ్చివాన్ని ఆ భగవంతుడే రక్షించాడని అనుకున్నామేకాని దేవదేవుడని అనుకోలేపోతిని అని రోదిస్తూ చెప్పాడు. శిరిడి సాయిబాబను కూడ రాత్రి వెంబడించి గమనించి చూస్తే బాబా ముక్కలు ముక్కలుగా అయినట్లు కనిపిస్తాడు. కాని తెల్లవారి ఎప్పటిలాగే వుంటాడు. యోగుల చర్యలు సామాన్యులకు అర్థం కావు. స్వామి నాతో ఒకసారి "నాకు ఎంత దెబ్బ తగిలినా ఏమీకాదు. ఏ మందులు వాడను అదే తగ్గిపోతుంది." అని అన్నాడు. తనకు ఏమీ కాదనీ విశ్వాసం.

మనం ఏమవుతుందోనని భయపడుతాం కాన అయి తీరుతుంది.

కొందరు స్వామిని బాల్కొండలో చూశారు. అప్పుడే పనిబడి ఆర్మూర్ వెళ్ళారు. అక్కడ కూడ స్వామిని చూశారు. స్వామి ఏ వాహనాలు ఎక్కరు. ఇప్పుడే కదా స్వామిని అక్కడ చూశాం. స్వామి మనకన్న ముందుగా రావడానికి వీలులేదు, మరి ఇక్కడ కెలావచ్చాడని వాళ్ళు ఆశ్చర్యపోయారు. చిప్పమహారాజు కూడ యిలాగే చేసేవారు. స్వాములు లోకానికి ప్రకటన మయ్యేటపుడు ఇలా విభూతులను చూపుతారు. ఈ స్వామి ఎన్నో లీలలు చూపినాడు. కాని ఎవ్వరూ అందుకోలేకపోయారు. ఇంకొందరు పిచ్చని అన్నారు. ఇంకొందరు అనుమాన పడ్డారు. స్వామి దేవుడని నమ్మ మనస్సు ఒప్పేదికాదని కొందరన్నారు.

కొందరు సమాధిరోజున ఏడుస్తూ " నీవు అప్పడపుడు వస్తూపోతుంటే యీ పిచ్చివానితో యీయనకేం పని అని అనుకున్నామే కాని మా మధ్యన వున్న కనిపించే దేవుడని కలలోనైన వూహించలేకపోయామని పరిపరివిధాల బాధపడ్డారు. స్వామి సమాధి రోజున నలుగురు నాల్గువిధాల అనుకున్నది మీ ముందు వుంచాను.

బంధాల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడే బద్ధజీవులు మహత్తును గుర్తించడం బహు దుర్లభమే. మాయను దాటితేనే కదా మహత్తు తెలిసేది. ఎందరో మహానీయుల జీవిత చరిత్రల్లో వారి దివ్యత్వాన్ని గుర్తించిన వాళ్ళు అతిస్వల్పులే. శిరిడీ సాయిబాబను శిరిడీ వాసులు లెక్కేచేయకపోయేవారు. మాతాజీ శబరమ్మ కూడ దగ్గరివాళ్ళకు పట్టింపు తక్కువని "ప్రేమవున్నవాళ్ళు ఎంత దూరమైనా వస్తారు" అని అంటూ వుండేవారు.

మేం ముగ్గురున్న దమ్ములం కోమన్‌పల్లి నుండి వస్తూవుండగా చిన్న తమ్ముడు సాంబయ్య స్వామికి ఆశ్రము చేస్తానని తెలియజేశాడు. ఇలా ఎవరికి పడితే వాళ్ళకు మాటివ్వడం వెనుకాముందు ఆలోచించక మాటివ్వడం, గురువుకు తెలియకుండా మాటివ్వడం చాలా తప్ప " అని చంద్రం అన్నాడు. నేనేం మాట్లాడగలను. మౌనం వహించాను. తప్పక చేసి తీరుతానని చిన్నతమ్ముడు అన్నాడు. తప్పదని గ్రహించిన తమ్ముడు గురువుగారి వద్దకెళ్ళి మెప్పిద్దాం ఒప్పిద్దామని నన్ను కూడ రమ్మన్నారు. వారి పరిస్థితులు నాకు బాగా తెలుసు. మీరస్తే బాగుంటుందని నన్ను రమ్మని పట్టుబట్టారు. తొర్లికొండ ఆశ్రమం చేయిస్తానని మాటిచాడట. వాడు మాటిచ్చినపుడు నేను లేనుకూడాను. వాళ్ళునీతో చెప్పలేక నాతో చెప్పిస్తున్నారు. ఆపై మీ యిష్టం. వాడి యిష్టం. అని నేను జరిగినదంతా చెప్పకొచ్చాను.

స్వామి దర్శనం యిప్పించటమే నాది తప్పని వాళ్ళకు మంట. నా మూలంగానే యిదంతా జరుగుతుందని వాళ్ళకు చెప్పలేనంత తంటగా తోచింది. వాన్ని దర్శించు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కోమన్నానేగాని ఏ విషయంలో నేను వాన్ని ప్రొత్సహించలేదు. ఆ తలంపే లేదు నాకు. మహారాజు అదో లాగైపోయి మాటిచ్చావా? మాటిచ్చావా? అని తనయింట్లోంచి సామ్మంతా పోయిన వానిలా బాధపడ సాగినాడు. చిన్న తమ్ముడు మహారాజ్‌తో మహాత్ములకు మాటిచ్చి తప్పట మంచిదికాదు. అలా అనడం మీకు భావ్యంకాదు. దయతో ఒప్పకోండి" అని ప్రాదేయపడ్డాడు. తమ్ముడు అంటున్నా పట్టించుకోక మహారాజ్ ఆయన అక్కడ వుంటాడో వుండడో? గట్టిగా అడుగాలి" అని అంటున్నాడు. మహాత్ములను మళ్ళీ అడుగటం భావ్యంకాదు. నేను చేసి తీరుతానని తమ్ముడు కరాకండిగా చేప్పేశాడు.

చివరికి తొర్లికొండ స్వామి నన్ను చూస్తూ "నీ కొరకు సాంబయ్యతో చెప్పించావన్నమాట." అని అనేశాడు. వీళ్ళు కూడ నన్నిరికింటానికే వుపయోగించుకున్నారు. నేను నా కొరకు సాంబయ్య సామితో చెప్పించినా, నేనేదైన కుట్రపన్నినా నన్ను కోటిపాములు కరువనిగాక, నేను ఘోర నరకంలో పడిపోవుదునుగాక, నన్ను చక్రవర్తిని కమ్మని అమ్మ దీవించినా వద్దన్నానే! నాకిది ఒక లెక్కనా? ఇవన్ని నాకు గడ్డి పోచతో సమానం. మూడులకు సత్యవాక్కులు రుచించునా? సత్యాసత్యమును భగవంతుడే చూచుగాకని సరిపెట్టుకున్నాను.

తేది.20-9-98 హైదరబాద్ నుండి తమ్ముడు పగటికే వచ్చేసి స్వామి వద్దకు పోదామన్నాడు. స్వామిని పగటి పూట కలుసుకోవటం ఏమంత బాగుండదని అన్నా తమ్ముడు వినక కలుద్దామని నన్ను బలవంతపెట్టినాడు. సరేనని మేమిద్దరం బాల్కొండ చేరుకున్నాం. అంతావెతుకుతున్నాం. ఒకవాడలో స్వామి మురికి కాలువలో చెత్త తీస్తూ కనిపించాడు. నేను ఏమి ఆలోచించకుండ ఎప్పటిలాగే సామి వద్దకు వెళ్ళి స్వామి ప్రక్కకు మునిగాళ్ళమీద కూర్చున్నాను. నేను స్వామితో మెల్లగా " మీ కొరకే వచ్చాం. యింటికి వస్తే బాగుండేది యింటికిరండి" అని వేడుకున్నాను. తమ్ముడు సిగ్గుపడి తన హోదాకి భంగమని స్వామి వద్దకు రాకుండ అక్కడే వుండి పోయాడు. స్వామి రెండు చేతులతో చెత్త తీస్తూనే వున్నాడు. వూరివాళ్ళుఒక్కొక్కరే వచ్చి తొంగి చూస్తు పోసాగినారు. ఇది బాగుండదని మేం వారి బావగారి యింటికి వెళ్ళిపోయాం.

ఎంతసేపటికి స్వామి రాలేదు. స్వామి ఆ సమయంలో గులాబి వన్నె యోగకళలో వెలిగిపోయాడు. తమ్మున్ని కొప్పడ్డాను. మేము వెళ్ళిపోయి కిసాన్‌నగర్ గుడి వద్ద రాత్రివరకు గడిపాం. రాత్రికి ముందువస్తే ఈ గుడిలోనే కాలక్షేపం చేసేవాళ్ళం. ఈ రోజు కూడ నాకు ఆనంద భాష్పాలు మెండుగానే వచ్చాయి.

మేము రాత్రి స్వామి వద్దకు వెళ్ళాం. పోతూనే నేను స్వామి పాదాలపై పడి మ్రొక్కాను.తమ్ముడు మ్రొక్కబోతే స్వామి వద్దని నా దగ్గరేముంది రావద్దు వెళ్ళిపోండని అయిష్టత చూపాడు. బయటికి వెళ్ళబోయాడు కూడాను. ఇది గ్రహించిన నేను తమ్మున్ని తప్పచేశావు సిగ్గుతో దూరదూరంగా నిలిచావు. దైవం కావాలనుకునేవానికి యీ దరిద్రపు ఆలోచనలు ఎందుకురా! తప్పైందని చెంపలేసుకొని సాష్టాంగపడి మ్రొక్కు ,క్షమిస్తాడు" అని తమ్ముని మందలించాను. అలాగేచేశాడు. స్వామి శాంతించి తాను కూర్చొని మమ్మల్ని కూడ కూర్చోమన్నాడు.

మాతో స్వామి చూశారా! లోకం ఎలా చూస్తున్నారో! అందుకే పగటి పూట మిమ్మల్ని రావద్దంటాను. మనం లోకం దృష్టిలో పడితే మంచిది కాదు. యిలాగైతే మీరు కూడ నావద్దకు రావలసిన పనిలేదు. ఎప్పడచ్చినా రాత్రిపూటే రావాలి" అని వున్నమాటే అన్నాడు. మేం స్వామి మనస్సును అర్థం చేసుకొని మీరన్నట్లే రాత్రిపూటే వస్తామని చెప్పాం.

మేము ఇంటికి వెళ్ళివస్తామని స్వామితో చెప్పగానే "నేను ఎవరితోను మాట్లాడను. మీ ప్రేమను కాదనలేక మాట్లాడుతున్నాను. మీ ప్రేమకు కట్టుబడిపోయాను". అని అంటూ పోయిరమ్మని దీవించి పంపాడు. స్వామికి యింకెన్నడు యిబ్బంది కలిగే విధంగా మనం నడుచుకోరాదని అనుకొన్నాం.. తమ్ముడు తప్పతెలుసుకొని తను అవమానంగా భావించడం వల్లే స్వామినాకు మొదట దర్శనమివ్వలేదని గ్రహించి అన్నాడు. నేను తమ్మునితో " నిజమైన ప్రేమకు ఏదీ కనిపించదు, వినిపించదు. అందుకే నేను వెళ్ళగలిగాను. అన్యత్వభావం వల్ల నీవు వెళ్ళలేకపోయావు" అని వానికి తెలిసేలాగన్నాను.కాని వానికి తెలిసిరాలేదు. ఇంకొకసారి కూడ యిలాడే చేశాడు. తెలివిని (జాగ్రత్త) తెలివితో తెలుసుకోవడమంటే మాటలా!

మేం స్థలసేకరణకై తేది.02-10-1998 ఉదయం తడ్‌పాకల గంగాతీరానికి చేరుకున్నాం. శ్రీ భారతీస్వామికి పెరుగు రొట్టెలతో బిక్షనిచ్చాం. వారెంతో సంతసించి మా ఆతిథ్యాన్ని స్వీకరించారు. అక్కడినుండి సావెల వెళ్ళాం. నా మిత్రుడు ధనంజయ సావెలలో స్థలం చూపాడు. పగటికి మేం కిసాన్‌నగర్ శ్రీరామగుడికి చేరుకున్నాం. ఇక్కడికి వచ్చిన ప్రతిసారి ఏదో తెలియని పారవశ్యం నన్నావరించి ఆనంద భాష్పాలు రాలుతూనే వున్నాయి. ఈ రోజు ఆనందాశ్రువులు పెల్లుబికి అప్రయత్నంగా ధారలై పారినాయి. బంబంస్వామి వసించిన స్థలం ఇదే. తమ్ముడు యీ కన్నీళ్ళను చూసి మొసలి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కన్నీలనుకున్నాడో ఏమో? వాని మనస్సులోకి ఎదో తప్పక వచ్చివుండాలి. అంతే ఆనాటినుండి ఆగిపోయాయి. అందుకే సాధకునికి కఠోర నియమాలుంటాయి. నేనెంత వుదాసీనంగా వుందామని అనుకున్నా రక్తసంబంధ ప్రారబ్ద కర్మలు నన్నీ రొంపిలోకి లాగుతూనే వున్నాయి ఇది నా దురదృష్టమే.

ఈ రోజు రాత్రి స్వామిని కలిశాం. సాష్టాంగపడి నమస్కరించిన తరువాత స్థలం గూర్చి స్వామితో వివరించాం. మొదటిరోజు ఎంత వుల్లాసంగా ఆశ్రమం కావాలని అన్నాడో తొల్లికొండ స్వామిని కలసిన తరువాత ఆయన ఏ ఏ మాటలన్నాడో అవేమాటలను సాంబయ్యస్వామి తన మీదవేసుకొని "నా మనస్కాక్కలాగుండదు. మనస్సునిలిస్తేనే వుంటాను." మా మనస్సు సడలి పోయేటట్లు అన్నాడు తమ్ముని మనస్సులో ఏముందో అదే విషయాన్ని స్వామి తనమీద వేసుకొని ఎన్నోసార్లు అన్న సంధర్భాలు వున్నాయి. కాని మూడులు యిది గ్రహించగలరా! సత్య సంకల్పాలను సత్యవంతులతోనే చెప్పకోవాలి. లేకుంటే ముడివడక మూడుతాయి. నాకంతా తెలుసు మూడులతో చెప్పలేం కదా " స్వామి ఆశ్రమం వద్దు. డబ్బు దండగవుతుందెమో అని తమ్మునితో అన్నాడు. స్వామిని బ్రతిమాలి మెప్పించవలసి వచ్చింది.

సామి మాతో సంశయపడక వెళ్ళాలి. అవుతుందా కాదా అని అనుకోవద్దు, ఇంత ఖర్చువుతుందని కూడ అనుకోవద్దు ఏమీ అనుకోక చేస్తే అంతా మంచే జరుగుతుంది." అని తమ్మునికి చెంపమీద కొట్టినట్లు చెప్పినా వానికి బుద్ధిరాలేదు.

మేం స్వామికి మ్రొక్కి వెళ్ళివస్తామని సెలవు తీసుకొని బయలుదేరినాం. నేను తమ్మునితో చూశావా అక్కడ తొల్లికొండ స్వామి ఏమి అన్నాడో యిక్కడ సాంబయ్య స్వామి అవే అన్నాడు. నేను చెప్పితే విన్నావా? ఇప్పడైనా చెప్పడు మానుకో" అని హెచ్చరించాను.

ఒకరోజు నేను స్వామితో " ఈరోజుల్లో కూలీలు దొరకడం కష్టమే కదా! మీకు ఏకాంతం కూడ లభించదు" అని అన్నాను. వెంటనే స్వామి అద్భుతమైన దివ్యభావంతో నన్ను భగవంతుడు పనులతోనే పూజించుమన్నాడు. నా చేతులు ఆగిపోతే నా స్మరణ ఆగిపోతుంది. నన్ను భగవంతుడు ఆ పనుల కొరకే పంపించాడు. అన్నీ సమకూరుతాయి ఏమీకాదు." అని గంభీరంగా పలుకుతూ వుంటె నాకు మతిపోయింది.

దీనిని బట్టి ఏ ఆశ్రమ ధర్మాలనైనా చిత్తశుద్ధితో ఫలాపేక్షరహితంగా నిర్వర్తిస్తే తప్పక మహోన్నత స్థితి కలిగి తీరుతుందని తెలియవస్తున్నది. ప్రాప్యం ప్రాపకంఒక్కటి కావాలి. కర్మచేస్తున్నపుడు యితర కర్మలను లెక్కచేయకూడదు. ఇలా నడిచిన వారికి జ్ఞానం దానికదే

వుత్పత్తి అవుతుంది. వ్యధుడు, పతివ్రత ఆలా నిర్వర్తించి జ్ఞానం పొంది కృతకృత్యులయ్యారు. ఫల సంగం వల్లే బద్దులమవుతాం. భూత భవిష్యత్తులో కొట్టుమిట్టాడి పతనమవుతాం. ఫలాపేక్ష రహితుడే వర్తమానమందు వుండగలడు. స్వామిజీ 24 గంటలు వర్తమానమందే ప్రతిష్ఠితుడై వుండేవాడు. మేమొకసారి రేపస్తామని స్వామికి చెప్పి తెల్లవారి లక్కొరకుపోయాం. మనమైతే ఎదిరి చూస్తాం. చేసేపని చేయం. స్వామి యధావిధిగా తోటకెళ్ళి పనిలో నిమగ్నమై పోయాడు. వర్తమానమంటే ఇది. మేము తోటకు వెళ్ళేసరికే మాతో వచ్చేశాడు.

ఒకనాటి రాత్రి స్వామి మాతో" నేను మొదట్లో తినకున్నా, నీళ్ళు త్రాగకున్నా నాకేమి కాలేదు. ఎప్పటిలాగ పని చేస్తూనే వున్నాను. ఇలా చాలా రోజులు తినకుండా వున్నాను. ఆస్థితి ఎంతో భాగుండేది. హఠాత్తుగా తినకుండ నేనెలా వుండ గలుగుతున్నాన్న సందేహం కలిగింది. అంతే అంతా మొదటికి వచ్చింది. భగవంతుడు నాకు ఆకలి దప్పలను పుట్టించాడు. మళ్ళీ తినడం మొదలు పెట్టాను. నేనెంతో బాధపడ్డాను. ఈ భంగపాటుతో నేనెంతో కోల్పోయినాను. ఆ దివ్య సంకేతాన్ని మళ్ళీ నేను అందుకోలేకపోయాను. అని స్వామిజీ విచారంగా వివరించారు.

నాతో ఒకసారి స్వామి " అమ్మ ఏమీ తినదా? ఆ స్థితి చాలా గొప్పది" అని అడిగినాడు. చివరి వరకు స్వామికి ఆ స్థితి కలుగలేదు. పాగొట్టుకున్నదాన్ని మళ్ళీ పొందడం బహు దుర్లభం. ఇలాంటి అనుభవం నాకు కూడ జరిగింది. మనస్సెంత చెడ్డది. ఏ కొద్దిగా జారిపోయినా ఎన్నో ఏళ్ళతరబడి కష్టించి సాధించుకున్నది క్షణంలో తప్పిపోతుంది. మనస్సును జయించడమే మొదటి కర్తవ్యం. అందుకే జాగ్రత్తగా వుండమని పెద్దలు హెచ్చరిస్తూనే వుంటారు. మనలాంటి బద్దజీవులకు అభ్యాసయోగమే శ్రేయస్కరము.

ఫలాపేక్షే ప్రవృత్తి. ఫలత్యాగమే నివృత్తి. పరులకై మన: శరీరాల తోడి సర్వస్వాన్ని త్యాజింప సిద్ధపడుటయే నివృత్తి ధర్మపరిపూర్తి. ఇట్టి పరిపూర్తి ప్రాపకంలో సదా స్థిరమై వుండేవారు. స్మరణతోపాటు పని జరుగుతునే వుంటుంది. పని ఆగితే స్మరణ నిలిచిపోతుంది. పని ఆగిపోతే జడమైపోతాను. ప్రాణం లేని మొద్దులాగ అయిపోతాను. అని స్వామి తరుచూ అంటూ వుండేవారు. ఇందులో కర్మరహస్యం దాగివున్నది. అందుకే కాబోలు మాతాజీ పనిచేసుకుంటూ రామున్ని స్మరించు మనేది.

నేను స్వామితో " సామీ! మీ కృపవల్లే మా గురుదేవులు కరుణించి ప్రేమామృతం కుమ్మరించారు. అని నేనంటువుండగ తమ్ముడు అందుకొని మాతాజీ మీకు నమస్కారం

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చెప్పమన్నదని అన్నాడు.స్వామి మాతో మీ గురువెవరని అడిగాడు. శ్రీ శబరీమాతయే మా సద్గురు దేవులని చెప్పినాం.

" మనస్సు నీళ్ళవలె స్వచ్ఛంగా వున్నపుడే భగవంతుడు కనిపిస్తాడు. వాక్కులను వినిపిస్తాడు. ఆనాడు నామనస్సు అలా వున్నందుకే అంత స్పష్టంగా భగవంతుడు కనిపించాడు. అని స్వామి చెప్పి మౌనంగా కొద్దిసేపుండి మళ్ళీ " నేను మీలాగే అయిపోయాను" అని మా నమ్మకం సడలి పోయేలాగ అన్నాడు.మళ్ళీ నిశ్శబ్దం.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ తమ్ముడు స్వామితో " కలియుగాంతం వున్నదంటారు. నిజమేనా స్వామీ! అని అడిగినాడు స్వామి గంభీరంగా అవును దుష్టశిక్షణ శిష్టరక్షణ తప్పక జరిగితీరుతుంది. పాపంతో నిండిపోయిందీ లోకం. తప్పక జరిగితీరుతుంది. భగవంతుడు పుట్టితీరుతాడు. అని కళ్ళు పెద్దవిగా జేసి అన్నాడు. మళ్ళీ తమ్ముడు పుట్టి వున్నాడా? పుట్టుతాడా? అని స్వామిని అడిగాడు. స్వామి భగవంతుడు పుట్టవలసి వుంది శివుని చిత్రకన్ను నుండి ప్రళయం పుడుతుంది. శివుడు అగ్ని అనుకుంటే అగ్ని జలమనుకుంటే జలం పుడుతుంది. అగ్ని పుడుతుందా? అని డిగినాను. స్వామీ తీక్షణంగా చూస్తూ జలంలోనే ప్రళయం వస్తుంది. చెట్టుకొకడు పుట్టకొకడు అవుతారు ఎవరో పుణ్యాత్ములే బ్రతికిపోతారు. " అని స్వామి భవిష్యవాణి వినిపించారు. భాగవతాది పురాణాలు, బ్రహ్మంగారు, యోగులు,శాస్త్రజ్ఞులు వీళ్ళందరు జలప్రళయం రావలసి వుందనే చెప్పతున్నారు.

మా మధ్య మౌనం ఆవరించింది. స్వామియే నిశ్శబ్దాన్ని చీలుస్తూ " పాపంతో భూమి బరువెక్కిపోయింది. బరువులెత్తుమని ప్రాదేయపడినా దారుంట పోయేవాళ్ళు చూసుకుంటూ పోతారేగాని చేయ్యేసి బరువు లెత్తేవారే కరువైపోయారు" అని నేటి మనుషుల కారిన్యాన్ని చక్కగా వివరించారు.

ఈ రోజు చాలాసేపు మేము ఎన్నో విషయాలు ముచ్చటించుకున్నాం. మేం ఇంటికి బయలుదేరుతామని, స్వామిని దీవించుమని అడుగగానే" అన్ని వేళలు మనవి కావు మీరు బస్సుమీదే రావాలి. రాత్రిప్రయణాలు బాగుండవు" అని మమ్మల్ని పరీక్షింప దలిచి అన్నాడిలా. మేం ద్విగునీకృత విశ్వాసంతో" మీరున్నాక మాకేం భయం స్వామీ! మాకేమీకాదు." అని అనగానే స్వామి సంతసించి భుజాలను పైకెత్తి మావంక చూస్తూ ఆ...అది అలాగుండాలి. అలాగున్న వాళ్ళకు ఏమీకాదు. అనుకుంటేనే అయికూర్చుంటుంది. ఏమీ అనుకోనివాళ్ళకు ఏమీకాదు." ప్రసన్నంగా దీవించి మమ్మల్ని యింటికి పంపాడు.

నీ కర్మ నీ చేతిలోనే వుంది. ఇప్పటి యీ క్షణంలోని నీ స్థితి యింతకు క్రితం జీవితంలో ఏర్పడిన సంస్కారాల సముదాయముల ఫలమేనని అనుకోరు. ఇది తెలుసుకోలేక భగవంతున్ని తిట్టుకుంటారు. ప్రతి మానవుని సంస్కారముల మొత్తంతో శీలం నిర్మించబడుతుంది. ప్రతి అనుభవ వివేకం నుండియే జ్ఞానం వుత్పత్తి అవుతుంది. అత్యధికులు యీ సంకేతాలను అందుకోలేక అధోముఖులవుతుంటారు. అదో ముఖ స్థితియే అజాగ్రత్త. అదియే దక్షిణాయణం. ఊర్ధ్వముఖ స్థితియే. జాగ్రత్తావస్థ. దీనినే వుత్తరాయణమని అంటారు.

తేది. 20-12-98న స్వామిని బాల్కొండలో కలుసుకున్నాం. నేను స్వామిని మాతాజీ దర్శనార్థం రమ్మని ధైర్యం చేసి అడిగినాను. కాని స్వామి"మా గురువంతటి గొప్పవారు ఈ పృథ్వీలో లేరు. ఆయన చాలా గొప్పవాడు. పోతే మా గురువు వద్దకే పోవాలి." అని మా నమ్మకం సడలి పోయేటట్లు వాళ్ళ గురువుపై అచంచల విశ్వాసాన్ని ప్రదర్శించాడు. నా మనస్సులో మీ గురువు మీకు గొప్పవాడైతే మా గురువు మాకు గొప్పని అనుకున్నాను. తమ్ముడు స్వామితో " మీ గురువు వల్లే యింతవానివయ్యావా? గురువంటే అంతగొప్పవాడా?" అని ఆశ్చర్య పడుతూ అడిగాడు. స్వామి ప్రసన్న వదనంలో అవును మా గురువు వల్లే యింతవాన్నైనాను" అని గంభీరంగా పలికాడు.(మౌనం మళ్ళీ) ఆయన లేకుంటే నేనెక్కడి వాన్ని" ముఖంలో ఆనందం తాండవిస్తుండగా దివ్యంగా పలికాడు.

తమ్ముడు స్వామిని దర్శించుకునే వరకు మూత్రానికి వెళ్ళనని వింత శపథం చేశాడు. ప్రొద్దుటి నుండి మూత్రానికి వెళ్ళనే లేదు. ఈ రోజు మరి ఆలస్యంగా రాత్రి 10-00 గంటల తరువాతే వచ్చాడు. ఇలాంటి సమయంలోనే పరీక్షలుంటాయి. స్వామి మావద్దకు వస్తూనే "నాకు మూత్రం వస్తుంది. వెళ్ళివస్తాను." అంటూ క్రిందికి దిగిపోయాడు. స్వామి అనే వరకు తమ్మునికి గుర్తేలేదు. తమ్ముడు కూడ వెంటనే మూత్రంకై వెళ్ళివచ్చాడు. స్వామి నీళ్ళు త్రాగడు ఇలా ఎన్నడు ప్రత్యేకంగా అననేలేదు. ఇది తమ్ముని కొరకేనని నాకు తెలిసిపోయింది. మాకాశ్చర్యం వేసింది. మనస్సు ఎంత చిత్రమైయింది. దేనిమీద వుంటే దానిమీదే వుంటుంది. సర్వాత్మ స్వరూపులు సర్వం గాంచుతారు. నేను తాడువాయిలో వుపవాసం వున్ననాడు కూడ మాతాజీ తిన్నదాక వదలలేదు.

ఏ కర్మ అసహ్యం కాదు. ఒకరికి ధర్మమయింది. ఇంకొకరికి అధర్మం ఇంకొకరికి అధర్మమైతే వేరొకరికి ధర్మం. అవిజాతి స్వభావాన్ని, కాల పరిస్థితులను బట్టి వుంటాయి. పులికి మాంసభక్షణే స్వధర్మం. ఆవుకోది పరధర్మం. వివేకంతో పరిశీలించి చూస్తే అన్నీ యిలాగే వుంటాయి. ఈ ధర్మాలు నీ పూర్వ సంస్కారాన్ననుసరించే భగవంతుడు ఏర్పరచాడు. వాటి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ననుసరించడమే మనధర్మం. అలా నడిచిన వారు యోగ్యులవుతారు. కాదని ప్రతిఘటించిన వారు పతనమవుతారు.“ పరధర్మం బయావహే” అని గీతలో వూరికే అన్నారా!

బద్ధజీవులు సూక్షాన్ని గుర్తించలేరు. నీ పూర్వసంస్కారాన్ని గుర్తెరగి నీకేది వుచితమో అది ప్రసాదించి నిన్నుద్ధరించే ఒక సద్గురుడు కావాలి. శిష్యుడు అట్టి గురుని వెతుక్కోవాలి. అట్టి సద్గురుని ఎంచుకొని స్వామి గురదేవునికి ఆత్మ సమర్పణ చేసుకొని కృతార్థుడైనాడు. గురువును, తల్లిదండ్రులను సాక్షాత్తు సజీవ దైవాలుగా సేవిస్తే స్వామి స్థితియే మనకు కలుగుతుంది. ఇంకే ఘోర తపోధ్యానాధులు చేయనవసరం లేదు. కర్మయోగమందున్న గొప్ప విశేషమేయిది. ఇది అందరికి సులభమున్ను. సద్నడక నడుస్తున్నామని అందరు నిమ్మిస్తారు. నటిస్తారు. కాని నడిచి చూపేవారు కనిపించరు. అలా నడిచే వారికి సమాజం ముల్లై గుచ్చుకొంటుంది.

ఈ రోజు చాలా విషయాలు మాట్లాడుకున్నాం. ఆ మధుర క్షణాలు వర్ణించనలవికానివి. మేం స్వామి వద్ద వున్నంత సేపు సమయమే తెలిసేది కాదు. తన్మయంలో మునిగి తను మానసములను మరిచిపోయేవాళ్ళం.

స్వామీ ఏది వుచితంగా తినరు. స్వామి కొరకని తెచ్చిన రొట్టెలు తినలేదు. నేనెంతో నిరాశ చెందినాను. ఇలా తినకపోవడం యిది రెండోసారి. మమ్మల్నే తినుమని అంటే నేను తినను‌ని మొండికేశాను. స్వామి మాతో “ నేను ముట్టియిస్తాను తినండి” అని రొట్టెలను మాకందించాడు. వాళ్ళిచ్చిన పెరుగుతో తిన్నాం రొట్టెలను. పొద్దంతా తినకున్నా మాకు ఆకలే లేదు. ఎంతో మధురంగా వున్నాయి అవి. ఎంత ఆలస్యమైనా స్వామి ఏనాడు మమ్మల్ని పొమ్మని అనలేదు. కాని ఈ రోజు ప్రత్యేకంగా ఇకపొద్దు పోతుంది మీరుపోయివస్తారా” అని పొమ్మన్నాడు. స్వామికి నమస్కరించి మేం బయలుతేరినాం. మేము ఆర్మూర్ చేరుకునే సరికే హైదరాబాదు బస్సు వెళ్ళటానికి సిద్ధంగా వున్నది. నిమిషం ఆలస్యమైనా బస్సు దొరికేది కాదు. తమ్మునికి అత్యవసర పనివుందట. ఈరాత్రేవెళ్ళాలని అనుకొనే వచ్చాడు. ఈ బస్సు వెళ్ళిపోతే మళ్ళీ 5-00 గంటల వరకు బస్సులేదు. అవసరం గుర్తెరగే స్వామి అలా మమ్మల్ని పొమ్మని పురమాయించాడని సంబ్రమాశ్చర్యాలకు గురియైనాం.

స్వామి దీవెనలు పొందిన తెల్లవారే నేను మా అమ్మ వద్దకు వెళ్ళాను. వేలాది శిష్యకోటిలో నా స్థానం ఏ మూలనోనని అనుకున్న నాకు స్వామి కృపవల్లే రోజుకోవిధంగా అమ్మ అమృత ప్రేమకు పాత్రున్నయ్యాను. దీని గూర్చి అమ్మ అధ్యాయంలో వివరించాను. సాధు సత్పురుషుల కృపవుంటే సాధ్యాసాధ్యాలు వుండవు.

అమ్మదర్శనమయ్యాక కొన్ని రోజులకు స్వామి వద్దకు వెళ్ళాను. స్వామినాతో “ మాలాంటివారు లక్షల్లో ఒకరుంటారు. గుర్తించేవాళ్ళు కూడ లక్షల్లో ఒక్కరే వుంటారు. నీవెంతో అదృష్టవంతుడవు. అప్పడపుడు వస్తూపోతూవుండు” అని దీవించాడు.

స్వామిని గూర్చి అమ్మతో చెప్పినా, అమ్మను గూర్చి స్వామితో చెప్పినా యిద్దరు మంచిది సత్పురుషుల కలుసుకోవడంలో తప్పలేదన్నారేకాని అసూయపడలేదు. ఇప్పటి సంకుచిత స్వాములు కొందరు శిష్యులు యితర స్వాములలో కలిసినా, తిరిగినా ఎన్నెన్నో అనుమానాలు, ఎన్నెన్నో గొడవలు వీరికి డబ్బే ప్రధానం. డబ్బులను దండుకోను గొర్రెమందల్ని తన దిక్కుమలుచుకోను నానా తంటాలు పడుతూ వుంటారు. ఊళ్ళు పంచుకుంటారు వూరికే వూబ్బిపోతారు తగ్గిపోతారు.

సాధకులకు మహాత్ముల మహత్తు దర్శన మాత్రాన కొన్నిగంటల్లో తెలిసిరాదు. పూర్వసంస్కార వంతులకు సాధ్యమగునేమో కాని సాధకులు దినాలు, నెలలు సంవత్సరాలకొద్ది ఆత్మ సమర్పణ తోడి సేవ చేస్తూ వుంటే గురుకృపకు పాత్రులవుతారు. మహాత్ముల సన్నిధిలో పారపాటున కూడ మనస్సులోనైనా వారిని గూర్చి చెడుగా తలంచవద్దు, తలిస్తే శాపానికి గురియవుతాం. వెంటనే ప్రతిచర్య జరుగుతుంది. అదోముఖులిది గుర్తించక కష్టాలు కొని తెచ్చుకుంటారు.

భగవంతుడు దయామయుడు ముగ్గురి దివ్యాత్ముల కృపకు నన్నుపాత్రున్ని చేశాడు. వారి సాయుజ్య సాన్నిధ్యాలను ప్రసాదించాడు. సత్యం చెప్పతున్నాను. ఎవరెట్టి వరాలను ఈ దాసునిపై కురిపించిన పొంగిపోక అమర ప్రేమనే కోరుతున్నాడు వేటికి లొంగలేదు.

తమ్ముడు లక్ష్మినారాయణ చంచల స్వభావాన్ని గ్రహించిన స్వామిగాని, మాతాజీగాని, వానితో “ అన్న ఎలాగున్నాడు అలా వుండాలి” అని హెచ్చరించారు. కాని వాడు ఆసంకేతాన్ని అందుకోలేక తిరోగమనమయ్యాడు.

ముఖ్యమంత్రితో తిరుపతి దర్శనం :-

భగవంతుడు నిజభక్తుల భక్తిని దృడపరుచుటకో,కష్టాలనుండి కాపాడునపుడో విభూతును చూపుతాడు. స్వామి దర్శనం చేసుకున్న తరువాత నేను శబరీమాత వద్దకు, తమ్ముడు తిరుపతి దర్శనానికి పోయాడు. అది 1998 లో బ్రహోత్సవాలు జరుపుతున్న సమయం పండుగ రోజున లక్షలాది భక్తులు తరలివచ్చారు. తమ్మునికి రూం దొరుకలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలకై వచ్చుటవల్ల ఆదర్శంను కూడ నిలిపివేశారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గది లేకుండా ఒక్కదినం తిరుమలలో గడుపటం అసాధ్యం. దర్శనం లేకుండా తిరిగి వెళ్ళిపోవడం బాధకరమే. ఏమీతోచని స్థితి. తమ్ముడు తన యింటి ప్రక్కవాళ్ళ అమ్మాయిని హైదరబాద్ నుండి వెంటతెచ్చుకున్నాడు. ఈ అమ్మాయి తిరుపతి మాజీ ఏ.ఇ. గారి అమ్మాయి కావడం వల్ల దేవస్థానం పూజారి గుర్తించి " లక్షల జనంలో ఎందుకచ్చావమ్మా! అని వీళ్ళనులోనికి పంపించాడు. ఇంకొక పూజారి వద్దని వెంటనే మనస్సు మార్చుకొని లోనికి అనుమతించాడు. సద్గురు కృపకు అసాధ్యముంటుందా?

తమ్ముడు సంబ్రమాశ్చర్యాలనుండి తేరుకునే లోపే కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి గర్భగుడిలోకి ప్రవేశించాడు. కట్టు దిట్టమైన సెక్యూరిటి వారు కూడ తమ్ముని అడ్డగించలేదు. శ్రీ వేంకటేశ్వర దివ్యసుందరమూర్తి ముందు చంద్రబాడు నాయుడి కుటుంబం, తమ్ముని కుటుంబం, అధికారులందరు కలిసి ఏబది మంది అరగంటకుపైనే ప్రత్యేక పూజలను తిలకించే భాగ్యం కలిగింది. ఒక సామాన్యుడు ముఖ్యమంత్రితో కలిసి తిరుపతి వంటి ప్రతిష్ఠ
గల చోట దర్శన భాగ్యం కలలో కూడ వూహించగలమా! ఇది స్వామి కృపవల్లే సాధ్యమయిందని తమ్ముడు అచ్చెరువందుతూ చెప్పకున్నాడు. స్వామివద్ద ప్రత్యేక దీవెనలు పొందిన తరువాతే మాయిద్దరికి ఏకకాలంలో దివ్యఘటనలు సంభవించాయి. ఇది మరువలేనిది.

తమ్ముడు ఎల్.ఎన్. చిలివేరి నన్ను చంద్రంను కలిసి స్థలసేకరణకై వెళ్ళమని ఫోన్ చేసి చెప్పాడు. శ్రీ గురు చరిత్ర తొందరగ అనువాద రచన పూర్తి చేయవలసి వున్నందున తీరికలేక నేను రాలేను యింకెవరినైనా తీసుకపొమ్మన్నాను. మిన్నచ్చి మీద పడినంత పని అయింది." నా ఆశ్రమం నాకున్నది. నేనెందుకు పోతాను నీవు రానిది నాకేం అవసరం. మా గురువు మాకున్నాడు." అని నానామాటలన్నాడు. నేను తమ్మునికి మాయమాటలు చెప్పి యిదంతా చేయించుకుంటున్నానని వాళ్ళకు మంట. ప్రాద్దున నిష్ఠూరంగా మాట్లాడిన తమ్ముడు పగటివరకే భయంకర కష్టాల్లో చిక్కుకున్నాడు. ఇలా అనటం వల్లే ఈ విపత్తని అనుకుంటారా? అనుకున్నవాళ్ళు యిలా ప్రవర్తించరు. చేసింది లేక తమ్ముడే హైదరబాద్ నుండి స్థల అన్వేషణకై వచ్చాడు. నేను తమ్మునితో " నీ మంచిని కోరి సాంబయ్యను దర్శనం చేయించాను. నాకె లాంటి వుద్దేశాలు లేవు. నేను అపార్థాలకు దూరంగా వుంటాను. ఆపనేదో నీకు నచ్చిన వాళ్ళతో నచ్చినట్లు చేయించుకో నేను రాలేను" అని నా మనస్సులోని మాట చెప్పినా వినకుండ తమ్ముడు " ఇది దైవ కార్యం. ఎవ్వరేమనుకుంటే నీకేం? నేనంటలేను

కదా? ఆపని నీతోనే కావాలి. అని సర్దిచెప్పాడు. ఈ మాట నిజమే నాపై ఎన్ని నిందలు మోపినా, నా ఆత్మబంధువుకై ఆశ్రమం ఆయ్యేంత వరకు చేసి తీరుతానని గట్టిగా మనస్సున అనుకొని చేశాను.

తమ్ముడు హైదరబాద్‌నుండి ఫోన్‌చేసి సాంబయ్య స్వామి ఫోటో కావాలని ఫోటోగ్రాఫర్‌ను తీసుకుపోయి తీయించుమన్నాడు. తమ్ముని స్థితి సాంబయ్యే సర్వస్వంగా అన్నట్లున్నది.తేది. 7-11-98 రాత్రికి బాల్కొండకు పోయాం. నేను స్వామితో " మీ ఫోటో కొరకు వచ్చాను ఇవ్వండి" అని వినయంగా చెప్పగానే ఎట్టి అభ్యంతరం చెప్పక తీసుకోమన్నారు. గేదెలకు గడ్డివేస్తూ మాదిక్కు చూశాడు. స్వామి ఫోటో కొరకని మాదిక్కు చూడలేదు. నేను గంగాధర్‌ను ఎలాబడితే అలా కొన్ని ఫోటోలు తీయమన్నాను. అయితే స్వామి ఎప్పడు ఎక్కువగా ఏ భంగిమలో కూర్చుంటాడో అభంగిమ ఫోటోయే చాలా బాగా వచ్చింది. ఆ ఫోటోను పెద్దదిగా చేయించి మాయిద్ద యిల్లలో పెట్టుకున్నాం.

స్వామి సమాధి రోజున కొందరు, పెళ్ళిల్లలో విడియోగాని, ఫోటోలుగాని తీసినవాటిలో ఏ ఒక్కడానిలో స్వామి ఫోటోలు రాలేదు. నలుగురితో కలిసి ఫోటో దిగినపుడు స్వామిది ఒకె ఒక్క చిత్రం పడకపోవడం ఆశ్చర్యకరమే. స్వామిని ఒక్కరినే కూడ ఎన్నోసార్లు ఫోటో తీస్తే ఫోటో కాలిపోయింది. రాలేదు ఫోటో తీసిన తరువాత స్వామి డాబాపైకి పోయాడు నేను సాష్టాంగపడి పాదదర్శనం చేసుకున్నాను. స్వామి కంఠం వాచి ఆరోగ్యం బాగాలేదు. మాట్లాడలేకపోయాడు. ఇద్దరి ఆత్మబంధువులకు మధ్యన మూడో వ్యక్తిని తావుండదు. స్వామి దిగిపోయాడు. మేము స్వామితో వెళ్ళివస్తామని చెప్పగానే స్వామిమాతో " ఫోటో దిగడమంటే నాకిష్టముండదు. నీ మాట కాదనలేక నీ తృప్తి కొరకే దిగినాను." అని మనస్సులోని మాట చెప్పాడు.

భగవంతుడు భక్తులకే వశుడు. మా అమ్మనారదమూర్తి కథ చెప్పింది. వెంకటరెడ్డి నేను స్థలసేకరణకై వెతుకుతుండగా నాతో ఆయన " మీ తమ్మునికి నీపై సద్భావమే వున్నది. మా పెద్దన్న మంచివాడు. ఉత్తముడు మా చిన్నన్న తనను అర్థం చేసుకోలేదు. అపార్థం చేసుకొని ఎప్పడూ ఏదో అంటూ వుంటాడు. అని బాధపడ్డాడని అన్నాడు. నేను రెడ్డిగారితో మనం వాళ్ళకు వాళ్ళ అవసరాన్ని బట్టి మంచివాళ్ళము, చెడ్డవాళ్ళమూ అవుతూ వుంటాం. వాళ్ళన్న మాటలకు మనం పొంగిపోవద్దు. క్రుంగిపోవద్దు. మన పని మనం చేసుకపోదాం" అని నిర్వేదంగా పలికాను. నేనన్నమాటలు రెడ్డిగారికి నచ్చలేదు. తనదాక వచ్చేదాక కాని తెలిసిరాలేదు. కోడ్‌చర్ల స్థలం చూసి స్వామికి తెలియజేశాం.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తమ్ముడు క్రమంగా స్వామి వద్దకు ఒక్కొకరిని తీసుకపోతూ సంఖ్యను పెంచుతూపోయాడు. స్వామికిది నచ్చదని వానికి తెలుసు నాకు తెలుసు. వానికి చెప్పినా అర్థం కాదుకదా. ఎవరీని తేవద్దని రెండుసార్లు స్వామి హెచ్చరించాడు.

ఒక్కసారి స్వామి తమ్మునికి స్పష్టంగా తెలిసివచ్చేలా "మీ అన్న నీవంటెనే నాకిష్టం నన్ను దర్శించు కోవాలనుకుంటే మీరిద్దరే రావాలి. ఇంకెవరూ రావద్దు. ఎవరొచ్చినా నాకు బాధ కల్గుతుంది. భంగమవుతుంది. ఇలావస్తే మిమ్ములను కూడ రానివ్వను. అని హెచ్చరించినా తమ్ముడు మమకారానికి పోవడం వాని అజ్ఞానానికి నేను నవ్వుకున్నాను.

ఈ మార్గం చాలా కఠోరమైనది. బ్రమలు తొలగినపుడే బ్రహ్మంకు దగ్గరవుతాం. స్వామి ఎంత హెచ్చరించినా మళ్ళీ స్వామీతో " మేం ముగ్గురం అన్నదమ్ములం. మా చిన్నన్నను కూడ మాతో తెస్తాం. దయతో మన్నించండి" అని తమ్ముడు అడిగాడు. దైవం అజ్ఞానులను క్షమించి చేరదిస్తుంది. కాని గర్వాందులను ఆమడ దూరంలో వుంచుతుంది. స్వామి తమ్మునితో అదంతా నాకు తెలియదు. మీరిద్దరు తప్పా ఎవ్వరు రాకూడదు. మీరెవ్వరిని తేకూడదు. అలా తెస్తే మీమీద కూడ వున్న మంచి భావం పోతుంది. వస్తే మీ అన్న నీవు మీరిద్దరే రావాలి. రెండుసార్లు తమ్ముడడిగినా యివే మాటలు పలికాడు. నేను స్వామిమాటకు కట్టుబడి వారితో కలిసి స్వామి వద్దకు వెళ్ళలేదు.

స్వాముల మాటలకు మనం కట్టుబడి వుండాలి. పోగొట్టుకున్నది పొందటం మహాదుర్లభం. తమ్ముడు చేస్తున్న పిచ్చి పనులను చూసి, నేను స్వామితో వీన్ని పరిచయం చేయటమే తప్పచేశానేమెనని బాధపడ్డాను. ఇది ప్రారబ్ద కర్మల ప్రభావమని సరిపెట్టుకున్నాను.

తేది.13-11-98 నాడు నాలో నేను తమ్ముడిలాగే చేస్తే స్వామి దర్శనంకై ఒక్కడినే పోయిరావాలని నిర్ణయించుకున్నాను. ప్రమోషన్‌లో నాకు బాల్కొండకు బదిలియైతే బాగుండనిపించింది. స్వామితో ఎక్కువగా సహచర్యం చేయవీలుంటుందని నా సాధన దృడత్వానికి ఎంతో తోడ్పడుతుందని ఆశపడ్డాను. కానీ, నేను ఏరుగట్ల పాఠశాలకు బదిలి అయినాను.

మేం లేచి పాదాభివందనం చేసి వెళ్ళివస్తామని రెండడుగులు ముందుకు నడిచాం. నాకు మెరుపులాంటి ఆలోచన వచ్చింది. వెంటనే వెనుకకు మరలి స్వామితో " స్వామీ! మా అమ్మవద్దకు వస్తారా! మీరు వస్తే బాగుండేది. మాతాజీ మహా యోగసిద్ధులు. మీ యిద్దరి కలయిక మాకెంతో ఆనందాన్నిస్తుంది. అని ప్రార్థించాను. స్వామి ప్రసన్నులై యీ సారి

వస్తానని మాటిచ్చారు. కాని రాత్రికల్ల యింటికి చేర్చుమన్నారు. నేను రాత్రి అక్కడే వుండి తెల్లవారి తిరిగివద్దామని స్వామిని ఒప్పించాను. స్వామి సంతోషంగా ఒప్పుకున్నారు. కొన్ని అమృత గడియలుంటాయి. నా ఆనందానికి అంతేలేదు.

మేం లక్కోరకు రాత్రికి వెళ్ళినాం. స్వామి ఈ రోజు అతి రహస్యమైన విషయాలు ముచ్చటించాడు. స్వామి మాతో నాకు భగవంతునికి తేడాలేదు. మా మధ్య పలుచని పొరమాత్రమే వుంది. అది తొలగించుకో వలసివుంది. " దివ్యానందంతో చేయిపైకెత్తి పలికినాడు. దీనితో స్వామి ముముక్షువని, పూర్ణస్థితికి చేరువైనాడని తెలుస్తూనే వున్నది. ఇది మహోన్నత దివ్యస్థితి. మాతాజీ కూడ మహాభక్తుడు సిద్ధికి యింకొంత కాలం పడుతుంది." అని అన్నారు. ఆ పొర తొలగిపోవడానికి ఎంతో దూరం లేదని నేననుకున్నాను. విదీకృతం విచిత్రమైనది.

స్వామి మాతాజీ వద్దకు వస్తానని మాటివ్వడం వల్ల తులాభారంకై తడువాయికి పోదామని నిర్ణయించుకున్నాం. అమ్మతో కూడ సాంబయ్యస్వామిని, తీసుకవస్తున్నామని చెప్పినాం. కాని అమ్మ మాతో " ఈ వైభవాన్ని చూసి వారేవమనుకుంటారో" అని జరుగబోయేది మాకు సూచించినా మేం గుర్తించలేక పోయాం.

స్వామికి మాతాజీ దర్శనం :-

తేది. 30-11-98 నాడు రాత్రి 12-00 గంటలకు స్వామిని తాడువాయికి తమ్ముడు తీసుకువచ్చాడు. అమ్మరాత్రి నిద్రపోక స్వామి కొరకు వేచివున్నది. మేం కొంత కునుకు తీస్తుండగా స్వామి వచ్చారు. మాతాజీ స్వామిని చూస్తూనే, "రామబంటు, ఆంజనేయబంటు" అంటూ సామిని పలుకరించింది. స్వామి అమ్మను చూస్తూ మౌనంగా అలాగే నిలిచి వుండిపోయాడు. అమ్మ మళ్ళీ " అవదూతే అవధూతనే అంటూ స్వామి పాదాలు మ్రొక్కింది. స్వామికూడ అమ్మ పాదాలను మ్రొక్కినాడు. కాని స్వామి ఎక్కువ సేపు నిలువలేక బయటకు వెళ్ళిపోయాడు. స్వామి తలవంచి ధ్యానంలో వుంటూ గేటు ప్రక్కన కూర్చున్నాడు.

అమ్మ మాతో " ఎందరో అవధూతలు నాతో ప్రేమగా మాట్లాడేవారు. నాతో యీయనెందుకు మాట్లాడడో?" అని విచారంగా అన్నది. మళ్ళీ అమ్మ "ఆయన మాట్లాడకున్నా నా ఆత్మతో మాట్లాడిస్తా" అని అన్నది.

ఆ రాత్రి పెద్ద పెద్ద వంట పాత్రలు లోనికి మోయటానికి స్వామి కూడ వారికి తోడ్పడినాడు. మేం స్వామిని అమ్మ వద్దకు తీసుకెళ్ళటానికి చాలా ప్రయత్నించాం. కాని స్వామి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

లోనికి రావటానికి యిష్టపడక అమ్మ వచ్చి మాట్లాడుతే సరేనన్నాడు. మాతాజీని స్వామి వద్దకు రమ్మనలేను. స్వామిని అమ్మవద్దకు తీసుకపోలేను నా పరిస్థితి అడకత్తెరలో పోకలాగ అయిపోయింది. ఈ భవంతులు వైభవాలను చూసి స్వామి " నాకివినచ్చవు. ఇదంతా ఏమిటి" అని తమ్మునితో అన్నాడట. అందుకే స్వామి మళ్ళీ అమ్మ వద్దకు రావటానికి యిష్టపడలేదని తమ్ముడన్నాడు. నేను తమ్మునితో ఈ మాట అమ్మముందే చెప్పిందని అన్నాను.

మాతాజీ తెల్లవారి మాతో " నేను స్వామిని గూర్చి భగవంతునికి నివేదించాను. నా ఆత్మతో వారిని మాట్లాడించానని అన్నది. మౌనం మళ్ళీ అమ్మ మాతో " అవధూతలు దివ్యాత్ములను చూసినపుడు వారి కళ్ళు నిలిచిపోతాయి. కాని స్వామి కళ్ళను చిటపట కొట్టుకున్నాడు. అవధూతకాదెమో? " అని అనుమానం వ్యక్తం చేసిన మాతాజీ తీక్షణంగా ఏకదృష్టితో చూసి" ఈయన అవధూతయే రామబంటు మహాభక్తుడు" అని లోకానికి తెలియజేసింది.

మాతాజీ గుప్తంగా వున్న ఎందరి అవధూతలను గుర్తించి లోకానికి తెలియజేసిందోకాని, మాతాజీ ముఖతా యిద్దరు అవదూతలను లోకానికి తెలియజేయగా నా కళ్ళతో వీక్షించాను. స్వామిని దర్శించుకొని ధన్యులుకండని అమ్మ బన్సిలాల్ మున్నగు భక్తులను పురమాయించారు.

స్వామి ఉదయం ఆశ్రమం కెదురుగా వున్న ఆవులున్నస్థలాన్నంతా తన చేతులతోనే శుభ్రంగా వూడ్చినాడు. రాత్రంతా నిద్రలేకున్నా స్వామికే అలసట లేదు. అమ్మ పంపిన బన్సిలాల్, రాధకిషన్ అన్న , బ్రహ్మన్న వీళ్ళందరు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామి సేవా కార్యక్రమాన్ని విడియో తీయించాను. ఈ విడియో వల్లే సమాధి అనంతరం స్వామి విగ్రహ తయారికి వుపయోగ పడింది.

స్వామి ఆవులకు సేవ చేస్తూవుండగా మా చిన్నక్క సుశీల దేవి వచ్చి స్వామి పాదాలను మ్రొక్కుతూ " మీకు ఎండాలేదు. బుగ్గిలేదు. (దూళి)" అని అనగానే స్వామి " నాకేమీ కాదమ్మా! నన్ను రాళ్ళతో కొట్టినా తగులవు. జనాలను చూస్తున్నావుగా వెంటపడుతారు. వెళ్ళు" అని అన్నాడు. పిచ్చివాళ్ళ వెంట పిల్లలు పడుతారు. రాళ్ళతో కొట్టడం మనం చూస్తున్నాం. స్వామికి కూడ యిలా జరిగి వుండవచ్చు. స్వామి యిక్కడి నుండి తప్పుకొని రొడ్డెక్కి కొంతదూరం వెళ్ళిపోయాడు.

స్వామికి రోడ్డుమీదున్న వడ్లు కనిపించాయి. వడ్లన్నింటిని. నూర్చి (ఎగబోసి) యిచ్చాడు. ఆ అసామి ఈ భాగ్యానికి తబ్బిబ్బై భక్తితో స్తాన్నం చేసి తడిబట్టలతో కొబ్బరికాయ,

పాలు, ఫళ్లు తెచ్చి స్వామికి సమర్పించారు. ఈ అసామి అదృష్టవంతుడు ఈయనకు తప్పక మేలు జరిగి తీరుతుంది. అంతలో సాయంత్రమయింది. స్వామిని 'సుమా'లో కూర్చోబెట్టి బయలుదేరసిద్ధమయినాం. రోడ్డంతా భక్తులతో నిండి పోయింది. స్వామి చివరి దర్శనంకై ఒకరికొకరు పోటీపడి చూసినారు. భక్తులంతా చేతులెత్తి మ్రొక్కుతూ వుండగా స్వామి వున్న సుమ మెల్లగా కదిలింది.

'సుమా'లో ఉన్నమా అక్కస్వామిమీదున్న దుమ్ము దూళిని భక్తితో తుడవబోయింది. స్వామి సున్నితంగా వారించి చేయితో వద్దన్నాడు. తమ్ముడు స్వామిని లక్కోరలో దింపివచ్చాడు.

నేను మాతాజీ వద్దకు వెళ్ళిన ప్రతిసారి అమ్మ స్వామిని గూర్చి కుశలమడిగింది. స్వామి తాడువాయికి వస్తే బాగుండేదని కూడ అన్నది. నేను అమ్మతో "అమ్మా !" మీరు తలుచుకుంటే స్వామి రాలేరా ? తప్పక వస్తారు " అని వినయంగా అన్నాను. అమ్మ నాదిక్కు మౌనంగా అంగీకరించినట్లు చూస్తూ వుండిపోయారు.

నేను స్వామితో "అమ్మ మిమ్మెప్పుడు జ్ఞాపకం చేస్తుంటారు, మీమ్ముల్ని అమ్మ రమ్మన్నారు" అని ఇంకొకసారి అమ్మ వద్దకస్తే బాగుంటుందని ప్రాదేయపడ్డాను. స్వామి సమ్మతించాడు.కాని అదే రోజు తీసుకెళ్ళి అదే రోజు యింటికి చేర్చుమన్నాడు. స్వామి మాతాజీని దర్శించిననాటి నుండి ఆయనలో ఏదో అంతర్మథనం జరిగినట్లు నేను గ్రహించాను. అమ్మ వద్దకు స్వామితో కలిసి వెళ్ళుదామనుకున్నా, వెళ్ళలేక పోయాను. అంతలోపే స్వామి సమాధి చెందారు. మన తలంపులు నిలువవు దైవ నిర్ణయాలు ఆగవు కదా !

తమ్ముడు స్వామితో "స్వామి ! మీరు నీళ్ళు త్రాగరా "? అని అడుగగానే స్వామి" అవును త్రాగను, అన్నం తిన్నాకే ఒకే గ్లాసు నీళ్ళు త్రాగుతాన అన్నాడు. నేను నీళ్ళెందుకు త్రాగవని అడిగాను. స్వామి "త్రాగొద్దు త్రాగితే అదోగతి పాలవుతాం. నీళ్లు త్రాగితే ఆశలో పడుతాం" అందుకే త్రాగొద్దన్నాడు.

నేను స్వామితో " స్వామి ! మీకు ఏకాంతం కావాలని అన్నారు. కదా! సావెల ఆశ్రమంలో మీకు బాగుంటుంది. అక్కడికి ఎవరు రారు " అని అనగానే స్వామి "అవును అలాగుంటే బాగాకుదురు తుంది. అన్నం మీదికి ద్వాసేపోదు." అని అన్నాడు.

మేం స్వామితో "మీరిలా మారటానికి పాండురంగ శాస్త్రీ కారణమా అని అడిగాం. కాని స్వామి కారణం అది కాదన్నాడు. మా గురువే నా వుద్ధతికి మూలకారణమన్నాడు. నేను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చకితున్నైన్నాను. స్వామికి వారి గురు దేవులపై అచంచల విశ్వాసం గురువే సర్వస్వమన్న మాట అందుకే మూలాన్ని మరువలేదు. దివ్యాత్ములందరు (సాయి, మాతాజీ, మున్నగు వారందరు)కూడా వారి వారి గురుదేవులపై ఇలాగే విశ్వాసముంచారు.

గురుదేవున్ని ఆశ్రయించిన వారికి ఏ శాస్త్రాలతో పనివుండదని స్వామి జీవిత చరిత్రయే సత్యనిరూపన. దీనికి గురునికి ఆత్మ సమర్పణ తోడి వివేకం కావాలి. గురుదేవుడు స్వామిజికీ జ్ఞానోదయంకలిగించడానికి పాండురంగ శాస్త్రీ గారిని వుపకరణగా వుపయోగించాడన్నమాట. ఇలా స్వామిలా ప్రపంచమంతా ఏకమయినా గురుదేవున్ని విడువని వారు తప్పక కడతేరుతారని యీదాసుని విశ్వాసం.

ఈ రోజు రాత్రి మూడు గంటల వరకు మేం ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. చివరిగా స్వామి ఆశ్రమం గూర్చి "మీరు లోభత్వానికి పోరాదు. గర్వపడరాదు. పంట విపరీతంగా పండుతుంది. ధనమెచ్చుతే మధమెచ్చుతుంది. మధమెచ్చుతే మత్సరాలు మరిమరి హెచ్చుతాయి. అందుకే చాలా జాగ్రత్తగా వుండాలి" అని మర్మ గర్భితంగా మాయిద్దరిని హెచ్చరించాడు. తమ్ముడు పండిన ధాన్యాన్ని ఏం చేయాలని స్వామిని అడిగాడు. భక్తుల అన్నధానంకు ఆశ్రమ నిర్వాహణకై ఖర్చు చేయుమని స్వామి సలహాయిచ్చాడు. స్వామికి పాదాభివందనం చేసి మేం ఆర్మూర్‌కు వచ్చేశాం.

మేం యోగ్యమైన స్థలం కొరకు చెప్పులరిగేలా తిరిగాం. బలమైన సత్య సంకల్పాలకు దైవం తోడైనిలుస్తుంది. రెడ్డి గారికి ఒక సావెల పెద్ద మనిషి దేవుని లా కనిపించి చక్కని స్థలమున్నదని చెప్పటేకాక పోయి చూపి బేరం కుదిరే వరకు సహకరించాడు. ఆ స్థలం సావెలది తడపాకల గంగకు ఆవలది. బాగా పొంగినప్పుడు చుట్టు నీళ్ళుపారుతాయి. ఇది కుర్రు (లంక) స్థలాన్వేషణలో రెడ్డి గారి పాత్ర అమోఘమైనది.

స్వామి కోరుకున్నట్లే అది ఆరెకరాల స్థలం ఇచ్ఛామానస భక్తులు తప్ప ఎవరు పోలేని రాలేని స్థలం. స్థలయజమాని నామిత్రుడు గంగారెడ్డి కావడం వల్ల పని సులభమైంది. 50,000రూ॥లు బేరం కుదిరింది. ఆరోజే తేది.28-12-1998 లక్కోరకు పోయి స్వామిని కలిశాం. స్వామి వుండే దొడ్లో అంతా వెతికినాం. ఉన్నదొక్కటే పశువుల కొట్టం స్వామి లేడు. మేం కొట్టం ముందు నిలిచి స్వామి తమ్ముని పిలిచాం. తమ్ముడు వచ్చి చూస్తే స్వామి లోపలేవున్నాడు. స్వామి కనిపించనంత అల్పజీవి కాదుకదా! మాకు ఆశ్చర్యం వేసింది.

మేము స్వామితో " మీరనుకున్నట్లు ఆరెకరాల స్థలము సావెల గంగాతీరాన తీసుకున్నాం.స్థలం చూడరండి "అని అడిగినాము. స్వామి మంచిది వస్తాన్నన్నాడు.తమ్ముడు

యజ్ఞం చేసిభూమి పూజ చేద్దామన్నాడు. వెంటనే స్వామి అక్కడ యజ్ఞాలు చేయవద్దు డాంభికములాంటివి ఏవి చేయవద్దు. మామూలుగా చేస్తే సరిపోతుంది." అని ముక్తసరి పూజలతో సరిపెట్టుకోమని హెచ్చరించాడు.

స్వామి ఇంత స్పష్టంగా హెచ్చరించిన ఇప్పడక్కడ జరుగుతున్నది ఏమిటి? ధండిగా యజ్ఞాలు చేస్తున్నారు. యజ్ఞాల కొరకు ఒక యజ్ఞశాలనే కట్టించారు. సభలు సన్మానాలు జరిగితే కీర్తిప్రతిష్ఠలట. చందాలు పోగుచేస్తున్నారు. స్వామికి నిత్యపూజలు లేవు.స్వామి రాత్రికి మాత్రమే భుజించేవాడు. పాడిపెరుగంటె ఇష్టం. రాత్రిమాత్రమే పెరుగన్నంతో నైవేద్యాన్ని నివేదించాలి. నిత్యాభిషేకాలు లేవు. అఖండ దీపారాధన లేదు.ఇవేవీ చేయకుండా వాళ్ళకొరకు చేసుకున్న వసతులన్నింటిని చూసి ఎంతో అభివృద్ధి చేస్తున్నామని మురిసిపోతున్నారు. ఉన్నమాట అంటే ఓర్వలేక అంటున్నానని అంటారు. జరుగవలసిన ఖర్చు, చేయవలసిన సేవలు చేస్తునే వున్నారు. చేసేదేదో స్వామి ఆజ్ఞ మీరక ఆచరిస్తే పుణ్యం పురుషార్థం దక్కుతుందని ఈ దాసుని మనవి. మన మాట ఎవరు వింటారు?

నేను గంగాతీరానికి బదిలీయై రావటం, స్వామి ఆశ్రమం నాకు సమీపంలోనే వుండటం నదీతీరమంటే నాకు ప్రీతిపాత్రం కావటం, స్వామి సన్నిధిలో గడిపి సాధించుకోవాలని అనుకొనుట సహజమే కదా! నేను తేది. 3-1-99 నాడు తాడువాయికి పోయి "గంగాతీరాన గల ఆశ్రమంలో వుండనా అమ్మా!" అని శ్రీ శబరీమాతను అడిగినాను. అమ్మ నా ఆశ మీద నీళ్ళు చల్లి" వద్దు గంగా తీరాన వుండరాదు అని అన్నది.

"నీవు ఊళ్ళోనే వుండాలి." అని నన్నాదేశించింది. ఇంత చక్కని అవకాశాన్ని వదులుకుంటున్నానే" అని మనస్సున బాధపడ్డా, పెద్దలమాట శిరసావహించాలనే వివేకంతో మారు మాటాడక సరేనమ్మా!" అని ఒప్పేసుకున్నాను. కాని తరువాత అమ్మ నన్ను ఆ కృర మృగాలనుండి ఎలా కాపాడిందో తెలిసి వచ్చింది.

మాతాజీ సాంబయ్య స్వామిని గూర్చి " మహభక్తుడే నా కలా అనిపించలేదు. అక్కడ వుంటానని అన్నాడా అని అన్నది". నేను అమ్మతో " నేను వున్నాలేకున్నా బాధపడవద్దు. డాంభీకానికి పోవద్దు. లోభత్వానికి పోవద్దు." అని బోధించాడని అన్నాను. అమ్మ సంతోషించి మంచి మాటలే చెప్పినాడు" అని అన్నదే కాని స్వామి త్వరలో సమాధి చెందుతారని చెప్పరుకదా! మనమే సూక్ష్మాన్ని గ్రహించుకోవాలి. కాని మేం తెలుసుకోలేకపోయాం.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నేను విద్యార్థులతో యాత్రలకు వెళ్ళివచ్చాక తేది.24-1-99నాడు రాత్రి తమ్మునితో కలిసి రాత్రి 4-00 గంటలకు లక్కొరలో వున్న స్వామి వద్దకు వెళ్ళాను. ఆశ్రమం కొరకు తీసుకున్న స్థలంలో భూమి పూజచేయ రమ్మన్నాం. స్వామి ఎందుకో చిత్రంగా నేను రమ్మంటే వస్తాను. కాని భూమి పూజ యిరోజే చేయాలి. మళ్ళీ పూజకొరకు రమ్మంటే రాను. అని మాతో అన్నాడు. యోగులు మార్గంగా మాట్లాడుతారు. విచిత్రంగా ప్రవర్తిస్తారు. కాని స్థితి తప్పరు. భూత భవిష్యత్తులు వాళ్ళ ఆధీనంలో వుంటాయి. వాళ్ళు ఎలా చేస్తే అలాగ అనుసరించే సమయోచిత బుద్ధి భగవంతుడు ఈ దాసునికి కలిగించాడు. నేను చిన్నగా నవ్వి స్వామితో " మీరేరోజంటే ఆరోజే పూజచేద్దాం. మీరన్న దినమే సుదినం, మీరు ఎప్పుడు రమ్మంటే అపుడే వస్తాం" అని అన్నాను. స్వామి ఆరోజే ఉదయం 9-00 వరకు రమ్మన్నాడు.

సావెల ఆశ్రమ భూమి పూజ : -

స్వామి నిరంతరం పనుల్లో నిమగ్నమై వుండేవారు. స్వామి తోటకు వెళ్ళిపోయాడు. మనమైతే నిరంతరం భూత భవిష్యత్తులో కొట్టుమిట్టాడుతాం. స్వామి వర్తమానంలోనే వుంటారు. వ్యాన్‌లో స్వామిని ఎక్కించుకొని తోటనుండి వస్తున్నాం. నేను అనుకోకుండా స్వామితో " మీ గురువుగారున్నారా!" అని అడిగినాను. స్వామికెంతో ఆనందమైయింది. అవును వున్నాడు. రమ్మని అందామా! అని అన్నాడు. వస్తాడా? వస్తే తీసుకపోదామని స్వామితో అన్నాం. స్వామి " నేను పోయి రమ్మంటాను. తప్పక వస్తాడు" అని విశ్వాసంతో అన్నాడు. అన్నట్లే గురువుగారు మాతో వచ్చారు. తడ్‌పాకల నదీతీరానికి చేరుకున్నాక పండిన వృద్ధ గురుదేవున్ని స్వామి తన రెండు భుజాలపైకెత్తుకొని నది దాటి గట్టుపై దించాడు. స్వామి అచ్చం రామలక్ష్మణులనెత్తుకున్న హనుమంతుడిలా అగుపడినాడు. అందుకే కాబోలు మాతాజీ స్వామిని " రామబంటు ఆంజనేయుడు" అన అన్నరెమో! గురుశిష్యులందరు ఆశ్రమ స్థలమంతా కలియ తిరిగినారు. స్వామి గురువుగారు యీ స్థలం విశేష బలంగలదని కొనియాడినాడు. స్వామి తన గురువుగారితో కొబ్బరికాయ కొట్టించి భూమి పూజ చేయించారు. స్వామి గొడ్డలితో ఒక ముల్ల పాదను నరికి భూ శుద్ధిచేశాడు.

గురువుగారు ఆశ్రమంలో అయిదు రకాల చెట్లను నాటుమన్నాడు. చింత చెట్టు కూడ చాలామంచిదని ఇది కూడ కల్పవృక్షమని చాలామందికి దీని విశిష్టత తెలియదని అన్నాడు. అందరం మూడు గంటల వరకు అక్కడే గడిపి తిరిగి నది దాటి తడ్‌పాకల తీరం చేరుకున్నాం.

మా యిద్దరితో తప్ప ఎవరితోను మాట్లాడని స్వామి ఇంటికి వెళ్ళేముందు అందరితో కులాసాగా మాట్లాడినాడు. ఎవరు పాద దర్శనం చేసుకున్నా రెండు పాదాలు దగ్గరుంచి సంతోషంగా మ్రొక్కించుకొని దీవించినాడు. స్వామికి వారి గురువుగారికి అందరు మ్రొక్కుకున్నారు. స్వామి ప్రకటనమయ్యే సమయం ఆసన్నమయిందని నేననుకున్నాను.

స్వామికి వారి గురుదేవులే సర్వస్వం. ఆత్మ సమర్పణ చేసుకొనడమంటే తన అత్థిత్వం కోల్పోయి గురు ఆధీనంలో వుండడమే. గురుదేవులు అగ్నిలో దూకుమన్నాదూకాలి. సిద్దప్ప, కుషాబావు, వృదు చక్రవర్తి, సాంబయ్యస్వామి మున్నగు పరమ శిశ్యాగ్రణ్యులందరు వందనీయులు. వీళ్ళందరి సచరిత్రలు సాధకులకెంతో తోడ్పాటునిస్తాయి. అందుకే జీవితాంతం సంద్గంథ పారాయణం నిత్యం చేయవలసిందే.

భూమిపూజ చేసి యింటికి వచ్చాక కెలండర్‌లో చూస్తే ఆరోజు రథసప్తమి శుభదినమని వున్నది. అయినా కాలాతీత దివ్యాత్ములకు శుభాశుభములుండవు. వారికి అన్నీమంచిదినాలే. వారి దివ్యచూపుతోను, వాక్కుతోను స్పర్శణంతోను అన్నీ అమృతమయంగా మారిపోతాయి. అన్నీ మంచే జరుగుతాయి.

మేం తాళ్ళరాంపూర్ గ్రామానికి పోయి కొన్ని రోజులే అయింది. మాఘ పున్నమి రోజు 1999 ఉదయం 5-00 గంటలకే తమ్ముడు సాంబయ్య స్వామిని వెంటబెట్టుకొని మేమున్న యింటికి వచ్చాడు. దంపతులం స్వామిని సాదరంగా ఆహ్వానించాం. మాకెంతో సంతోషమైయింది. పున్నమి వేళ అవధూతే మా యింటికి నడిచిరావటం మా భాగ్యమే. మేం సంబ్రమాశ్చర్యాలకు లోనైనాం.

స్వామి వైరాగ్యంతో నావద్దే వుంటానని వచ్చాడని తమ్ముడు చెప్పినాడు. ఈ రోజే స్వామి చేతులమీదుగా ఆదికామం నశించే బంతి పూలకాడల రసంత్రాగినాను.

భూమి పూజనాడు స్వామిమేమున్న యీ గ్రామం మీదుగనే వెళ్ళినాడు. ఆరోజే స్వామిని ఆహ్వానిస్తే మా యింటికి రానివ్వకుండా చేశారు. నేనెంతో బాధపడ్డాను.సత్యవంతుల సత్‌సంకల్పాలను భగవంతుడు తప్పక తీరుస్తాడు. ఇది స్వామినేంత బాధించిందోనాల్గు రోజులన్నా తిరుగకుండకనే నా కోరిక తీర్చవచ్చేశారు. మాయకులకివి వింతగాతోస్తాయి. సరికదా ఎగతాలి కూడ చేస్తారు. చేశారు కూడ.

ప్రక్కనున్న వ్యవసాయదారునికి స్వామిని గూర్చి చెప్పి పనికి తోలించాను. పగటివరకు పనిచేసి పాలంనుండి తిరిగియింటికి వచ్చేశాడు. స్వామికి యిక్కడ మనస్సు నిలువలేదు. బాల్కొండకు నడిచి వెళ్ళుతానని సిద్దమైనాడు. 20 కిలో మిటర్ల దూరం స్వామిని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నడిపించటం భావ్యంకాదనిపించి నేను స్కూటర్‌పై కూర్చో బెట్టుకొని ప్రయణమైనాను.

బండిని మెల్లగా నడుపుతూ స్వామితో ఎన్నో విషయాలు మాట్లాడినాను. నేను స్వామితో " స్వామి మీరు ఆదికామాన్ని ఎలా? జయించారు. ఏదైనా సాధన చేశారా? అని అడిగినాను. మనస్సే అన్నింటికి కారణం దేనినైనా మలంతో సమంగా చూడాలి. అప్పడే జయిస్తాం. ఏకొద్దిగా ఆశలో పడినా జారిపోతాం. పతనమవుతాం." అని స్వామి చక్కని సూచన చేశారు. స్వామిని ఆశ్రమానికి వస్తూపోతూ వుంటే అలవాటు అవుతుందని మీరు అక్కడే వుంటే మాకెంతో సంతోషమని, మీ సన్నిధిలో గడుపుతే మాకు సద్గుణాలు అలవడుతాయని యీ తాపత్రయమంతా దీని కొరకే అని స్వామిని వేడుకున్నాను.

స్వామి నేనన్నమాటకు ఒప్పకొని నిజమేకాని నామనస్సు నిలువడం లేదన్నాడు. మనస్సు నిలువాలని ఏంతో ప్రయత్నించి చూశాను. సాధ్యంకాలేదని కూడ స్వామి అన్నాడు. స్వామి నాతో ''ఈరోజునేనెలావచ్చాను. అలానేనిచ్చి నేనురా గలుగాలి. అలాగైతే కుదురుతుంది." అని అన్నాడు. మనస్సు నిలువలేదంటే నాదో తమ్మునిదో దోషం జరిగివుండాలి. అందుకే స్వామి మనస్సు నిలువకున్నదని నేననుకున్నాను.

స్వామితో " స్వామి! నేను రెండుసార్లు మీరు అన్నం తినాలని తెచ్చినా తినలేదు. ఈ రోజైనా మాయింట తింటారనుకొంటే పగటికే వెళ్ళిపోతున్నారు. నాకెంతో బాధగా వుంది. నా ఆతిథ్యాన్ని స్వీకరించరా? మీ మనస్సుకు నచ్చినపుడే తిందురు కాని" అని నా బాధంతా వెళ్ళబోసుకున్నాను. భక్తుని కోరిక తీర్చకుంటే ఎందుకనుకున్నారో ఏమో స్వామి దివ్యంగా కరుణించి మంచిది మీ యింటికి వచ్చి తప్పక తింటాను." సంతోషంతో మాటిచ్చాడు. బండిని మెల్లగా నడుపుతూ స్వామితో" శబరీమాత వద్దకు వెళ్ళుదామని మాటిచ్చాడు. స్వామి " అమ్మ ఏమీ తినదా" అని అడిగాడు నేను అవునన్నాను. ఆ స్థితి చాలా గొప్పదని స్వామి అన్నాడు. నేను స్వామిని బాల్కొండ గ్రామ పాలిమెరలో దింపి తిరిగివస్తూ గంగాస్నానం చేసి రాంపూర్ చేరుకున్నాను.

స్వామి మా యింటికి వచ్చి పోయాక మరుసటి రోజునుండే తేది.1-2-99 నా శ్వాస గతిలో మార్పువచ్చింది. ఆ శ్వాస ఆగినట్లు కాదు నడిచినట్లుకాదు. యిలా వుంటుందని చెప్పనలవి కానిది. ఈ దివ్యశ్వాసానుభూతి రోజూ రెండు మూడుసార్లు నిమిషం రెండు నిమిషాలు వచ్చిపోతూ నాతో దాగుడుమూతలాడుతూనే ఉంది.

రెండు మూడు యుక్త స్వప్నాలు కూడ వచ్చాయి. భావయుక్తులైన భక్తులకు దివ్యాత్ముల దర్శనంతో అనంతకోటి ఫలాన్ని పొందుతారు. ఇట్టి ఫలంకై ముముక్షువులు

ఎన్నోజన్మలనుండి పడిగాపులు కాస్తూవుంటారు. ఈ దానుని కట్టి భాగ్యం లభించటం ఎన్ని జన్మల పుణ్య ఫలమో?

స్వామితో యాత్రలు :-

స్వామితో యాత్రలకై వెళ్ళేముందు నేను మాతాజీ దర్శనంకై వెళ్ళి దీవెనలిమ్మని అడిగినపుడు " మనది దత్తా సంద్రాయమే గానుగాపూర్‌ను కూడ దర్శించుకో" అని అమ్మ సలహా యిచ్చింది. తేది. 14-5-99 నాడు హైదరాబాద్ నుండి బయలుదేరి తెల్లవారే సరికి మేం గానుగాపూర్ చేరుకున్నాం. మా యాత్రలో గానుగాపూర్ లేదు. కాని తమ్ముడు మనస్సు మార్చుకొని ముందు యిక్కడికే వాహనాన్ని తెచ్చాడు. 4 కీమి. దూరాన వున్న అమరజా నదిలో స్నానం చేసి అందరం మేడి వృక్షానికి ప్రదక్షిణ చేస్తున్నాము.

నా మదిలో శ్రీ గురు చరిత్ర తలుక్కున స్ఫరణకచ్చింది. అవధూతే సర్వదేవత స్వరూపులని భావయుక్తునై స్వామీజికి ప్రధక్షిణ చేసి సాష్టాంగ వందన మొనరించాను. నన్ను చూసి మంజులమ్మ కూడ ప్రదక్షిణ చేసింది. ప్రదక్షిణ చేస్తూవుంటే మాకు దివ్యానందం కలిగింది. స్వామి స్నానం చేయలేదు. సమస్థితినున్నయోగులకు స్నానంతో ఏంపని వుంటుంది? గుళ్ళును దర్శించినా తీర్థస్నానాలు చేసినా, సాధు సజ్జనులను దర్శించుకున్నా లౌకిక కోరికలను నేనెన్నడు కోరుకోలేదు.

స్నానానంతరం స్వామి పాదుకులను దర్శించి రావివృక్షానికి పరిక్రమించాం. దేవస్థానం అంతగా అభివృద్ధి చెందలేదు. దేవునికి వచ్చే కట్నకానులన్నింటిని పూజారులే దిగమ్రింగి వేస్తారు. శిరిడి శ్రీ వేంకటేశ్వర సంస్థానములాగ ఉంటే బాగుండేది. చేసేవాడు చేయించుకునేవాడు ఆయనయే కదా.

మూడో దినంకు పండరి చేరుకొని చంద్రబాగలో స్నానంచేశాం. స్వామి యిక్కడ కూడ స్నాం చేయలేదు. భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బాలలు, వృద్ధులు, రోగులు యాత్రలు చేసేకాలం కాదిది. పండరిపురం నుండి సోలాపూర్ చేరుకొని మా కోడలు విజయ ఇంట్లో భోజనాలు ముగించుకున్నాం.

పండరిపురం నుండి శిరిడీకి చేరుకున్నాం. రెండేండ్ల నుండి నేను శిరిడీ పోలేదు. శిరిడీ రూపురేఖలే మారిపోయాయి. మేం మూడుగంటలు క్యూలో నిలిచి సాయి దర్శనం చేసుకున్నాం. కళాశాల విధ్యార్థులు స్వామిని చూసి టార్జన్ అని చెప్పకుంటూ నవ్వినారు. నిజమే స్వామి అచ్చం అలాగే వుంటాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సమాధి మందిరం మధ్యలో ఆనాటి లాగ కూర్చొని మనసారా 'సాయి' ని చూసి తరించే అవకాశమే లేకుండా పోయింది. గతమంతా జ్ఞప్తికి వచ్చి మనస్సులో " ప్రభూ! మీ నిజభక్తులకు మీరు దూరమై పోయారా! నాటి మీ దర్శన భాగ్యం ఎంత మధురమైంది. అవన్నీ ఏమైపోయాయి. అని తలచుకుంటూ ముందుకు నడుస్తున్నాం. సాయిబాబ నేను నమ్మలేని విధంగా మంజులమ్మను నన్ను మధ్యస్థలంలో కూర్చోనిచ్చారు. మా ముందే ఎవరు కూర్చున్నా లేపేస్తున్నారు. సాయిని మనసారా స్మరిస్తూ మాతాజీ ఆయురారోగ్యాలు బాగుండాలని సాయిని వేడుకున్నాం.

చాలాసేపైనాక నిర్వాహకులు వచ్చి వినమ్రంగా మహరాజ్ దర్శనమైయింది కదా! లేస్తారా! అని మాకు విన్నవించారు. మాకాశ్చర్యం వేసింది. సాయి నిజభక్తులను ఏదోవిధంగా కనిపెట్టుక వుంటాడని మాకు అనుభూతి కలిగింది. నాకు తెల్లని ప్యాంటు షర్టులే వున్నాయి. నన్నెందుకు యిలా మహారాజని అంటారో!

స్వామి మేము వద్దన్నా మంజులమ్మ చేతి బ్యాగును ఎంతో బద్రంగా అపురూపంగా పట్టుకున్నాడు. స్వామీజి ఎక్కడ మ్రొక్కగా నేను చూడలేదు. బాబాకు స్వామిజీ తలవంచి మ్రొక్కినారు. సాయి దేవదేవుడు సాయిబాబ అవతారం శ్రీ కృష్ణునిలా దివ్యావతారం. అందుకే ఎంతటి వారైనా తలవంచి సాయికి శరణాగతులవుతారు.

మేం శిరిడిలోని ఒక హోటల్‌కు పోయి భోజనాలు ముగించుకున్నాం. స్వామి దినచర్యను ఆ నోటయీ నోట విన్నదే కాని చూసింది లేదు. ఈ యాత్ర పుణ్యమాయని స్వయంగా మా కళ్ళతో చూడగలిగాం. దినమంతా ఏదిచ్చినా తినక రాత్రి మాత్రమే తింటున్నాడు. తినుమని బలవంతం చేస్తే ప్రక్కకు తప్పుకుంటున్నాడు. అందుకే వీరు అజ్ఞానులకు దూరంగా వుండజూస్తారు.

మేం పండరిపురం నుండి వస్తూ వుండగా ముంబాయికి రమ్మని తమ్ముడు స్వామిని అడిగినాడు.మంచిదివస్తాను.అని మాటిచ్చినాడు.శిరిడీదర్శనానంతరంముంబాయికి వెళ్ళసిద్ధమైనాం. స్వామిమాతో " మాకు పనేముద్దుకదా! మేం బొంబాయికి రాలేం. పాడి పంటలతోనే యీ లోకం బ్రతుకుతున్నది. మేం రాలేం మేం యింటికి వెళ్ళాలి". అని అంటూ వుంటే నాకాశ్చర్యం వేసింది. వస్తానన్న స్వామి ఎందుకిలాగన్నాడు.యిందులో ఏదో తిరకాసు వుండి వుండాలని అనిపించింది. స్వామి తప్పదని అనగానే స్వామిని, స్వామి తమ్ముని యిద్దరిని 'సుమ'లో ఆర్మూర్‌కు పంపించాడు. స్వామి పోయేముందు అందరికి నమస్కరించాడు. ముఖ్యంగా నాకు మరీమరీ చెప్పిపోయాడు.

స్వామి వెళ్ళిపోయాక ఎందుకు మనస్సు మార్చుకొని వెళ్ళిపోయాడో అసలు విషయం తమ్ముడిలా చెప్పాడు. బట్టలు లేని యీ పిచ్చివాన్ని బొంబాయిలోని నాగరికుల మధ్యకు తీసుకపోవడం నామూషిగా (సిగ్గు) తలంచాడట. తమ్ముడు తన హోదాకి భంగంగాను, ఎవ్వరేమనుకుంటారోనని మనస్సులోకి వచ్చిన క్షణంలో స్వామి మనస్సు కూడ మారిపోయి వెంటనే రానన్నాడు. తమ్ముని ముఖం మీద అనలేక స్వామి తనపై వేసుకొని తప్పుకున్నాడు. ఇలా తమ్ముని మనస్సు మారిన ప్రతిసారి స్వామి తనపై వేసుకున్న సంధర్భాలు కోకొల్లలు. స్వామి ఎన్నోసార్లు వీని తప్పలను భరించి క్షమించాడు. అయినా వీనికి బుద్ధిరాలేదు.

మేం స్వామిని సాగనంపి సాయంత్రం మళ్ళీ సాయి దర్శనం చేసుకున్నాం. మేం బొంబాయికి వెళ్ళి వజ్రేశ్వరి దేవిని దర్శించుకొని నిత్యానంద మహర్షి ఆశ్రమం చేరుకున్నాం. యిక్కడ వేడిగుండాల స్నానాలు చేసి నిత్యానంద మహర్షి సమాధిని దర్శించుకొని ఆర్మూర్ చేరుకున్నాం.

కొన్ని రోజులయ్యాక తమ్ముడు స్వామిని తీసుకొని మళ్ళీ టి. రాంపూర్ వచ్చాడు. స్వామి మాటిచ్చినందుకో ఏమో యీ రోజు తృప్తిగా రొట్టెలు అన్నం తిన్నాడు. మాకెంతో సంతోషమైంది. రాత్రి చాలా పొద్దుపోయేదాక మాట్లాడుకున్నాం. తెల్లవారి యిద్దరిని గంగాతీరాన దింపివచ్చాను.

స్వామినాతో " యిలా నిత్యం గంగాతీరానికి దింపి సాయంత్రానికి యింటికి తీసుకుస్తే నేనిక్కడే వుంటాను" అని అన్నాడు నేను మంచిది తీసుక వస్తాను." అని అన్నానేకాని అన్యదా భావించి" నిత్యమిలా పోయిరావడం సాధ్యమేనా" అని మనస్సులో తలంచాను. ఎన్నడు లేనిది ఈ పాడు ఆలోచన నా మనస్సులోకి ఎందుకచ్చిందాని బాధపడ్డాను. సదవకాశాన్ని పాగొట్టుకొని భంగపడ్డాను కూడ. అటు తరువాత నేను స్వామిని రెండు మూడు నెలల వరకు దర్శించుకోలేకపోయాను. స్వామితో కలిసి తిరుపతికి పోదామని తమ్ముడు నన్ను రమ్మన్నాడు. భావరహితులతో వెళ్ళడమెందుకనుకొని నేను వెళ్ళలేదు. స్వామి హైదరాబాదులో రెండు రోజులుండి తమ్మునితో తిరుపతి వెళ్ళి వచ్చాడు.

స్వామి ఉదయవేళ " అమ్మా! అమ్మా! అని పిలస్తే తల్లిని తన పిల్లలు పిలిచిన పిలుపులా అనిపించేదని తమ్ముడు అన్నాడు. స్వచ్ఛమైన పిలుపులో అట్టి మాధుర్యముంటుంది.

చాలా రోజుల తరువాత తమ్ముడు మేకను కోసి శుక్రవారం దేవి పూజను చేశాడు. నేను పోయి రాత్రి స్వామిని తీసుకవచ్చాను. స్వామి బయట కుక్కలకు మాంసం తినిపిస్తూ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తానుతిన్నాడు. ఆరోజే నేను స్వామిని రాత్రి లక్కోరలో దింపివచ్చాను.

1999లో శివరాత్రి పండుగనాడు స్వామిని వేములవాడకు తీసుకుపోయాం. స్వామి యిలవేలుపు కూడ వేములవాడ రాజన్నయే. స్వామికి దేవస్థానం ఆవుల కొట్టం చూపినాం. స్వామి ఆనందంతో పనిలో నిమగ్నమైపోయాడు. స్వామి కోనెట్లో స్నానం చేయలేదు. గుళ్ళో శివలింగాన్ని దర్శించుకోలేదు. హృదయంలోనే శివుని ప్రతిష్ఠించుకునన్న నిత్య సంతుష్ఠికి వేటితోను పని వుండదు. జ్ఞాన గంగలో ముని వున్న స్వామికి గంగా స్నానంతో పని ఏమిటి?

దినమంతా పశువుల పేడను ఎత్తి పెంటలో పోసి శుభ్రంగా వూడ్చి సాయంత్రానికి మా విడిదికి వచ్చారు స్వామి. రాత్రి స్వామికి అరటి పండ్లిచ్చాం. ముందు తొక్కలన్నీ తిని వెనకాల పండ్లుతిన్నాడు. నాల్గు గ్లాసుల పెరుగు త్రాగినాడు. దంపతులిద్దరం యీ రోజు పూర్ణోపవాసం చేశాం. స్వామి సన్నిధిలో జాగహరణ చేస్తూ గడిపినాం.

స్వామి అడిగి మా ఆతిథ్యాన్ని స్వీకరించుట :-

తేది. 14-10-99న నేను సత్యనారాయణ స్వామివ్రతం చేసి తెల్లవారి శుక్రవారం దేవి పూజచేశాను. స్వామి శుక్రవారం మా యింటికస్తానని మాటవ్వడంతో నేను తమ్ముని లక్కోరాకు పంపించాను. స్వామి తమ్మునితో ఎన్నో విషయాలు ముచ్చటించి చాలా రాత్రి అయ్యాక యింటికి వచ్చారు.

స్వామి మా తమ్మునితో " నేను తెలియని స్థితిలో వుంటాను. నాది నాకే తెలియదు. ఒకసారి నా ఒడిలో ఒకపాము పడుకున్నది. అలా ఎంతసేపు పడుకున్నదో తెలియదు. దానికెంత ప్రేమో! అది మనను ఏమంటుంది? పడుకోని అని వుదాసీనంగా వున్నంత సేపు నాకేమనిపించలేదు. కొద్దిసేపయ్యాక భావం మారింది. పామూ! అని భయంతో దూరంగా తొలగిపోయాను" అని చెప్పినాడు. స్వామి మొదట పాము, నేను వేరుకాదని! ఏకాత్వ అద్వైత స్థితిలో వున్నాడు. స్వామికి ఏమీ కాలేదు. తరువాత స్వామి నేను వేరు పాము వేరు" అనే అన్యత్వభావంతో ద్వైతస్థితిని పొందినాడు. ఈ అన్యత్వ భావంవల్లే భయం పుట్టింది. యద్భావం తద్భవతే" అంటే యిదేనన్నమాట.

ఒక్కసారి ఎడ్లబండిని మనిషి మునిగేంత నదిలో నుండి ఎందరు వద్దన్నా స్వామి ఆ నీటిలోనుండి అవలీలగా ఆవలి గట్టుకు బండిని చేర్చి అందరిని ఆశ్చర్యపిరిచినాడు.

స్వామి వచ్చాడని తెలియగానే నేను ఆదుర్దగా స్వామిని స్వాగతించేందుకు బయటికి వచ్చాను. ప్రధాన ద్వారం గుండా స్వామిలోనికి వస్తూ" నాకు తీపివంటలు కావాలి.

తీపేతింటాను." అని తనకు యిష్టమైనవే వడ్డించుకొని తిన్నాడు. ఈ పూజకు జంతు బలియిచ్చే పండగ చేసుకుంటారు. దేవి తన బిడ్డను తాను బలితీసుకుంటుందా? ఈ మనుషులు తన బిడ్డలనే ఎందుకు బలి ఇచ్చుకోరు. ఇది స్వార్థంతో కూడిన అన్యాయమని ఎంచి 1992 నుండి నేను దేవికి గుమ్మడి కాయతో బలియిచ్చి పండుగ చేస్తూనే వున్నాను.

మా తమ్ముడు చేసిన ఎన్నో శుక్రవార పూజలకు స్వామి వచ్చిమాంస బిక్షయే చేశాడు. స్వామిజీ ముందుకు వచ్చిందే తింటారు. ఏమి పెట్టారని చూడరు. అడుగరు. ఈరోజు స్వామి తనకు నచ్చిందే అడిగి బిక్ష తీసుకోవడానికి నాకు మాటిచ్చినందుకే ఏమో,ఏమైనా ఇదినా భాగ్యమే భాగ్యం.

స్వామి ఎప్పుడు బయటే తింటారని " యిక్కడికి తెచ్చివడ్డించనా" అని అడిగినాను. మీరు తినరాని స్వామి అన్నాడు. నేను స్వామితో తింటాం మీతో కలిసే తింటాం." అని అన్నతడవే స్వామి వచ్చి మా ప్రక్కన కూర్చున్నాడు. నేను ఆశ్చర్యంతోతబ్బిబైపోయాను. స్వామి బంతిలో కూర్చోని తిన్నాడు. వడ్డనలన్నీ వడ్డించాం. స్వామి తిన్నాక అందరం తిందామని చూస్తున్నాం. స్వామి అన్నమంతా కలిపి అందరికి ఒక్కొక ముద్ద ప్రసాదం పెట్టి తాను తిని మమల్ని తినమన్నాడు. మహానందంతో అందరం తిన్నాం.

భోజనాలయ్యాక స్వామి బయట రోడ్డుమీద కూర్చున్నాడు. నేను స్వామి సన్నిధిలో కూర్చున్నాను. స్వామి నాతో మేమందరికి అర్థంకాము. మేము ఏవరికీ తెలియము " అని స్వామి మౌనం వహించాడు. స్వామి మళ్ళీనాతో " నేను నీతో రాంపూర్‌లోనే వుంటాను. రోజు నేను తడ్‌పాకల పోయి ఆవులను మేపుతాను. రోజు నన్ను తీసుకుపోయి తీసుకవచ్చే బాధ్యత నీదే" మనస్సు విప్పి మాట్లాడినాడు. నేను సంతసించి మంచిది మీరన్నట్లే చేద్దామన్నాను.

స్వామి ఉన్నట్లుండి దోమలను రెండు చేతులతో యిటు అటు కొట్టుకోసాగినాడు. ఎన్నో గంటల తరబడి దినాల కొద్ది స్వామితో గడిపినాను కాని, స్వామి ఎన్నడు యిలా దోమలను కొట్టుకోలేదు. ఏమిటా వింత ప్రవర్తన అని ఆలోచిచే లోపే ఎదురుగా మరాఠపండితుడు కనిపించాడు. ఈయన స్వామి సాధువా! పిచ్చివాడా? ని పరిశీలిస్తున్నాడు. ఇదా సగంతి అందుకే స్వామి అతని భావాన్ని బలపరుచుటకై పిచ్చివానిగా చేస్తున్నాడని అనుకున్నాను. స్వాముల మాటలుగాని చేతలుగాని మర్మగర్భితంగా వుంటాయి. వీరు మహాభక్తులకే చిక్కుబడుతారు. అందుకే వారివారి దివ్యాత్ముల చరిత్రలలో బహు స్వల్పులకే అర్థమైనారు.

అందరు వెళ్ళిపోయాక నేను స్వామి పాదాలను పట్టి వేడుకున్నాను. నన్ను లేవదీస్తూ" యిక చాలు మేమందరికి అర్థం కాము." నా భుజాలను తట్టిలేపినాడు. సాయిబాబకు ఒక భక్తుడు యిలాగే పదేపదే మొక్కుతుంటే ఇకచాలు క్రియకన్న భావమే ముఖ్యం కాదా!అని అన్నాడు.

మేం జగన్మాత పూజలెన్నో చేశాం. ఈ రోజు జరిగినట్లు యింత దివ్యంగా ఎన్నడు జరుగలేదు. ఇదంతా అవధూత సాంబయ్యస్వామి పాదధూళి మహిమేనని గ్రహించాను. లోకంపిచ్చివాడనుకున్న స్వామికి నేను దాసాన దాసున్ని అయ్యాను. తేజోమయ దివ్యస్వరూపుల దివ్యకరుణకు పాత్రున్నయ్యాను. నేను ధన్యున్ని అయ్యాను.

ఒకసారి స్వామి వాళ్ళ బావతో " నేను మానవ రూపంలో వున్నాను అంతే అది మీకు తెలియదు" అని ఎన్నడు మాట్లాడని సాంబయ్య యిలా విచిత్రంగా పలికినాడు. నిజమే వాళ్ళు బద్దజీవులు కదా! వాళ్ళకేం తెలుస్తుంది.? అహంవల్ల పరమార్థాన్ని గ్రహించలేరు.

సత్యవస్తువు లభించేవరకు తీర్థయాత్రలు, గ్రంథపారాయణం, సాధు దర్శనం, సత్సంగం, పూజా, ప్రార్థనా, ధ్యానాదులు చేయవలసిందే. ఇవి ఉపకరణలు మాత్రమే. ఉద్ధరించగల సద్గురుదేవుడు లభించిన తరువాత యివేది అవసరం వుండదు. ఇవేవి చేయకుండకయే తానున్న చోటే దృడ సంకల్పంతో వస్తువివేక పరిశీలన ద్వార జ్ఞానం వుత్పత్తి అవుతుంది. కర్మ సిద్ధాంతంలో వున్న గొప్ప విశిష్టతే అది. స్వామి యిలా చేసి తరించాడు. దీనిని అనుష్ఠాన వేదాంతమని అంటారు. ఇది శుష్క పండితులకు అర్థంకానిది. వీరివల్లే చిక్కులన్నీ వస్తాయి.

స్వామిని గూర్చిన అరుదైన ఘటన ఒకటి తమ్ముని యింట్లోనే జరిగింది. హైదరబాదులో స్వామికి పగలే ఎక్కడలేనంత ఆకలి అయిందట. స్వామి" అమ్మా! ఎందుకో యీ రోజు కడుపులో ఎలుకలు పరుగిడుతున్నాయి. లెక్కలేనంత ఆకలిగా వుది రెండు పండ్లివ్వు" అని అడిగి మరీతిన్నాడట. ఆ పిలుపు బాల పిలుపులా అతి మధురంగా ఉందని తమ్ముడన్నాడు. స్వామి కఠోరమైన సోమవారవ్రతుడు. మిన్నచ్చి మీదపడ్డా చలించనివాడు ఇంత అత్యల్ప ఆకలికి స్వామి లొంగిపోతాడా? ఇది నమ్మదగింది కాదు. ఎక్కడో ఎవరో ఆకలితో అలమటిస్తూ వుండాలి. స్వాములు సర్వాత్మ స్వరూపులుకదా! ఎక్కడో చెట్టును నరికితే సాయిబాబాకు, రమణ మహర్షికి బాధ కలుగలేదు. ఇదీ అంతే వారందరి ఆకలి అడగించటానికే స్వామి తిన్నాడు. ఇది సత్యమైనది. తప్పక వారి ఆకలి తీరి మనస్సు శాంతించి వుండి వుండాలి.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఎక్కడో కాదు తమ్ముని యింట్లోనే పనివాళ్ళకు పగలు రెండు మూడు గంటల వరకు అన్నం పెట్టరు. కోడెవయస్సులో వున్న యువకుల కడుపులు మాడి పోతుంటాయి. తమ్ముడు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేక పోయింది. స్వామికి వ్రత భంగం చేశామే అని యీ అజ్ఞానులకు తెలియదు. సరికదా ఎన్నడు పగలు తినని స్వామి యీ రోజు మా యింట్లో తిన్నాడని పొంగిపోయారు. ఇవి సూక్ష్మ సంకేతాలు మూడులివి తెలుసుకోలేక అదోముఖులై అంతటా చిక్కులు తెచ్చి పెడుతారు.

స్వామి సమాధి చెందిన విధము :-

మా యింట్లో పూజ జరిగిన రెండు రోజులకే స్వామిని తమ్ముడు రెండోసారి తే.18-10-1999 న తిరుపలికి తీసుకవెళ్ళాడు. నన్ను కూడ రమ్మన్నాడు. నేను పోలేదు. స్వామిలో దివ్యమార్పువచ్చింది. తిరుపతిలోనే వుండి పోతానని తమ్ముని బ్రతిమాలాడాడు. స్వామి అదోలాగున్నాడని యీ సంఘ వాతవరణానికి రోశాడని కూడ అర్థం చేసుకున్నాడు తమ్ముడు. కాని ఇంటి వాళ్ళు ఏమంటారోనని భయపడి వాళ్ళకు అప్పజెప్పడమే మంచిదని ఎంచి స్వామిని సమాధానపెట్టి తీసుకువచ్చాడు. హైదరబాదు వచ్చాక స్వామి ఇక్కడే హైదరాబాద్‌లో వుంటానని అడిగాడు. భవబంధాలను త్రెంచుకోవాలని ఎంత బలంగా సంకల్పించాడో దీన్ని బట్టి తెలుస్తూనే వుంది. తమ్ముడు ఏదో రకంగా మెప్పించి బాల్కొండలో యింటివాళ్ళకు అప్పజెప్పినాడు.

స్వామి బాల్కొండకు వచ్చిన నాటినుండి పనిమీదగాని, తిండిమీద గాని ధ్యాసపూర్తిగా తగ్గింది. నాల్గు రోజుల నుండి ఏమీ తీసుకోలేదు. ఎంతో బ్రతిమాలగా రెండు గుక్కల పాలు మాత్రమే త్రాగివూరుకున్నాడు. లోపలి గదిలో వడ్లమీద గంటల కొద్ది గడుప సాగినాడు. ఇది తైలధార భగవత్ దివ్యస్మరణ. స్వామి భగవత్ ధ్యాన్నంలో మునిగి వున్నా , యింటివాళ్ళకు అర్థం కాలేదు. స్వామి అప్పడప్పడు సమాధి స్థితిలోకి వెళ్ళిపోతూనే వున్నాడు.

ఇంట్లో తన స్థితికి ఆటంకమేర్పడి వుండాలి. ఇది తగిన స్థలం కాదని ఎంచి స్వామి గురువారం ఉదయం తోటలోకి వెళ్ళాడు. భగవంతుడు తప్ప అన్యము కాంచని స్థితి. ఆధ్యాత్మిక దివ్యోన్మత్త స్థితిలో లోకాన్ని మరిచాడు. తనవాళ్ళ నుండి తప్పుకోజూసి కాబోలు స్వామి ప్రక్కవాళ్ళ తోటలోకి వెళ్ళి తే.28-10-1999 గురువారం రాత్రి చిన్నచెట్టు కొమ్మకు కట్టుకున్న పంచనే విప్పిమెడకు కట్టుకొని ఉరి వేరుసుకున్నాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అది 'ఉరి' కాదు. ఎందుకంటే కాళ్ళు స్పష్టంగా భూమికి ఆనిఉన్నాయి. ఇది యోగ పరిభాషలో వున్మనీ స్థితి యని అంటారు. మనిషి చనిపోయినట్లు బాహ్యాంతర చర్యలు నిలిచిపోయి వుంటాయి. ఉరివేసుకున్నవాళ్ళకు గోరుమోపే అవకాశం ఉన్నా బ్రతుకుతారు. స్వామి లోకానికి పిచ్చివానినేనని బ్రమకలింగించుటకే వురిని వుపకరణగా ఉపయోగించుకున్నాడు.

తోట యజమాని తెల్లవారి శుక్రవారం స్వామి వురేసుకున్నది చూసి బెదిరిపోయి, యింటివాళ్ళకు కబురంపాడు. ఉరేసుకున్నాడన్న వార్త వూరంతా ప్రాకింది. పోలీసులు వైద్యపరీక్షల నిమిత్తం వైద్యశాలకు తెచ్చారు. కత్తితో కోస్తే రక్తం వచ్చింది.డాక్టరుకు కాళ్ళు చేతులు వణికినాయి. అచ్చెరు వందిన డాక్టర్ ఆప్రయత్నాన్ని మానుకొని రెండు కుట్లువేసి స్వామిని బయటకు పంపించాడు. శవం యిప్పడిప్పడే చనిపోయిందని ఏదోవిధంగా సమాధాన పెట్టి పంపేవేశాడు.

స్వామికి ఎవ్వరూ దాయాదులు లేరని పోలీసులకు నచ్చజెప్పి, స్వామిని యింటికి తెచ్చినారు. దివ్యోన్మత్త స్థితి డాక్టర్లకేం తెలుస్తుంది. బిపి గాని, నాడిగాని యోగులకు అతీతమనేది లోక విదితమే. అందరు స్వామి చచ్చినాడనే అనుకున్నారు.

ఇంటివాళ్ళు తమ్ముడు ఎల్.ఎన్. చిలివేరి హైదరబాద్‌కి ఫోన్‌ద్వార వార్తను అందించారు. నా కొరకు వాళ్ళు ఆర్మూర్‌కు వచ్చారు. కాని నేనులేను. ఆఘమేఘాల మీద తమ్ముడు బాల్కొండకు వచ్చివాలినాడు. లక్కోరా నుండి అన్నదమ్ములు వచ్చి ,అంత్యక్రియలు మేమే చేస్తాం లక్కోరాకు తీసుకపోతామన్నారు. స్వామిని దహనం చేయతగదని మహాత్ములను సమాధి మాత్రమే చేస్తారని అన్నదమ్ములను ఒప్పించి ఆశ్రమానికి తీసుకుపోయారు.

స్వామిని అంత్యక్రియలకై "లక్కోర"కు తెచ్చారు. అంత్యక్రియలకై పాడె కట్టుతుంటే తాళ్లు ఎంతవరకు బిగుసుకోక పటపట తెగిపోయినాయట. అగ్నిని ముట్టించజూస్తే ఎంతకు అంటుకోక ఆరిపోయిందని స్వామి మేనబావ ఆకుల దేవన్న తేది 17-7-2005 రోజున నాకు తెలిపాడు. ఈ విషయం నాకు తమ్ముడు కూడ తెలియజేశాడు. చేసేది లేక తమ్ముడన్నట్లే సావెల ఆశ్రమానికి స్వామిని తీసుకపోయారు. స్వామి ప్రాణాలు పోతేకదా! స్వామి జీవ సమాధి చెందారు. కాని ఈమాటే ఆశ్రమ అధిపతితో అంటే అది ఉరేనని,పైన చెప్పకున్నవన్నీ ఒకటికి రెండు కట్టుకథలేనని నామ్మలేక అన్నాడు. నాకాశ్చర్యం వేసింది. ఏది నిజమో? భగవంతునికే తెలియాలి.

నెలలకొద్ది గంటల తరబడి స్వామితో తమ్ముడు, నేను కలిసి గడిపామే. తమ్ముని స్వామికి పరిచయం చేశానే. ఆశ్రమ స్థలం కొరకు చెప్పలరిగేలా తిరిగామే. వీనికైనా వుండకూడదా? కాలమే చేయించిందో? కావాలని చేశారో ఆభగవంతునికే తెలియాలి. నాకెవరు కబురంపలేదు.

ఇదంతా గమనిస్తున్న నా మిత్రుడు శ్రీ వెంకటరెడ్డిగారు ఎంతో మనస్తాపం చెంది, లోకానికి స్వామిని పరిచయం చేసిందీయన. అనేకరాత్రులు, పడిగాపులుకాసి స్వామితో సహచర్యం చేసిందీయన. ఎంత అన్యాయం? ఎప్పడు ఎవరూ స్వామిని పట్టించుకోని వాళ్ళు యిప్పడు దగ్గరైపోయారు. అన్నతో కలిసి తిరిగిన చిన్నాయనకైనా వుండరాదా? ఇందులో ఏదో తిరకాసు వుండి వుండాలి అని అనుకొని ఉండబట్టలేక తెల్లవారే సరికి రెడ్డిగారు ప్రక్కనున్న రాంపూర్‌కు వచ్చి విషయం తెలిపాడు. కానినేను పని వుండి 5-00 గంటలకే ఆర్మూర్ వెళ్ళిపోయాను.

ఆర్మూర్‌వచ్చేసరికి అక్కడ స్వామి సమాధి చెందారని తెలిసింది. నా ప్రయాణం విరమించుకొని సావెల ఆశ్రమానికి బయలుదేరాను. నది దాటి రావడానికి నాకెంతో కష్టమయింది. నదిలో నా మనిపాకెట్ కొట్టుక పోయి దొరికింది. సీన్ అంతా మారిపోయింది. భగవంతుడు ఎందుకిలా ప్రియ భక్తులను దూరంచేస్తాడో నాకాశ్చర్యం వేసింది. వెంకటరెడ్డి బాధ పడి జరిగినదంతా చెప్పాడు. నేను రెడ్డిగారితో " స్వామికి మన అవసరం తీరిపోయిందేమో? మన అవసరం లేనపుడు మనతో వాళ్ళకేం పని?భాద పడడందేనికి?" అని మౌనంవహించాను. రెడ్డిగారు "వుత్తరాధికారిని ముందే నిర్ణయించారని నాతో అన్నాడు. నేను రెడ్డిగారితో " ఆశ్రమం కొరకు రాత్రనక పగలనక కష్టించింది నీవు. అన్నింటిని విడిచి వచ్చి చేసింది నీవు. ఈ పదవికి నీవు తప్ప ఎవరికీ అధికారం లేదు. మనమిద్దరమే యోగ్యులమైనా, నాకా ఉద్దేశ్యం లేదు. నిన్ను వుత్తరాధికారిని చేయాలని వుంది. " అని రెడ్డిగారితో అన్నాను.

రెడ్డిగారు భక్తుడేకాదు రాజకీయం నెరపిన చతురుడు కూడాను. " మనం వాళ్ళతో వేగలేం. ఈ పదవికి నిర్ణయమెప్పడో జరిగి పోయింది. నీవన్నమాట నిలువదు.నీమాట కాళి తప్పచేసేదేమి వుండదు'" ఆప్రయత్నాని మానుకొమ్మని రెడ్డిగారన్నారు. అయినా వుండబట్టలేక రెడ్డిగారిని ఉత్తరాధికారిని చేస్తేనే బాగుంటుందని తమ్ముకిని సలహాయిచ్చాను.

రెడ్డిగారు నన్నుప్రక్కకు పిలుచుకొని" ఎందుకీ వృదాప్రయాస వాళ్ళు తన పనులకు ఆటంకమనే సమాధి చెందిన విషయం నీకు చెప్పకుండా జాగ్రత్తపడ్డారు. ఈ ప్రయత్నాలు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మానుకో" అని అన్నాడు. ఇంత చేసినా చివరికి ఇటు సాంబయ్య ఆశ్రమాన్ని కాదని అటు గురువుగారి ఆశ్రమం కాదని మూడో ఆశ్రమాన్ని తడ్‌పాకల ఒడ్డుకు చేసుకున్నారిప్పుడు.

నేను తడ్‌పాకల నుండి వస్తూవున్నపుడు నన్నే వుత్తరాధికారిని చేస్తారేమోనని పాడు ఆలోచన వచ్చింది. " నీకు తగదురా! బిడ్డా! అని అమ్మ హెచ్చరించింది. నాకు గుర్తుకచ్చి యిదేం పాడు బుద్ధియని నన్నునేను తిట్టుకున్నాను. నేను వివేకం తెచ్చుకొని అమ్మా! నన్ను వర్తమానంలో నడిపించు" అని వేడుకున్నాను.

వాళ్ళ గురువుగారిని తొల్లికొండాశ్రమం నుండి రప్పించుకొని నా ముఖతా ఉత్తరాధికారి పేరును చెప్పించ చూసినారు. వాళ్ళు బలవంత పెట్టినా నేను మౌనం వహించానే కాని నోరుమెదుపలేదు. వాళ్ళ గురువుగారు కూడ " రెండు అధికారాలు తగదని సలహాయిచ్చాడు. అధికారం కొరకే యిదంతా ఆట. గురువుగారి మాట ఎవరింటారు? నోటికి వచ్చిన ముద్దను ఎవరు వదులు కుంటారు? మళ్ళీ తొల్లికొండ స్వామినాతో "కలిసి తిరిగింది, యిదంతా చేసింది నీవు. దీనికంతటికి మూలకారకుడవు నీవు. నీ నోటితోనే చెప్ప" అని బలవంతపెట్టాడు. నేను చేసేది లేక మీరందరికి యిష్టముండగా నేను చేప్పేది ఏమున్నది? మీ యిష్టం " అని మౌనం వహించాను. ఒప్పేసుకున్నాడని సమాధానపడి కార్యక్రమాన్ని నడుపుకున్నారు. అధికారం ఒకరిస్తే వచ్చేదా? మాయమాటలతో లాక్కుంటే వచ్చేదా? మానవుడిచ్చేది నిలవదు. భగవంతుడిచ్చేది తరుగదని మూడుల కేం తెలుస్తుంది. ప్రేమతో యిచ్చేదే అధికారం. కావాలని లాక్కునేదే అహంకారం అదే అజ్ఞానం. అనంత పాపమున్నూ.

నేనేబీ ఆశించి స్వామితో సాంగత్యం చేయలేదు. టి. రాంపూర్‌లో ఎందరో ఈసార్‌కేమైనా పిచ్చా? యీ పిచ్చివాన్ని పట్టుక తిరుగుతాడని ఎగతాలిచేసి నవ్వినారని బోనగిరి నర్సారెడ్డి అందరిముందు అన్నాడు. ఇలా బాల్కొండలోను, లక్కొరాలోను ఆర్మూర్ లోను ఎందరో ఎన్నోరకాలుగా నన్ను గూర్చి అన్నవాళ్ళున్నారు. నమ్మిన సత్యంకై నేనేమైనా చేస్తాను. ఇది నానైజం. స్వామి సహచర్యంతో నాభక్తి ధృడతరం కావాలని కోరుకున్నానేకాని ఈ అధికారం గడ్డిపోచతో సమానం. అమ్మ చక్రవర్తివి కావాలని దీవించినా వద్దన్నానే ఇవినాకొక లెక్కా? ఇది సత్యమైనమాట. మాయకులివి నమ్ముతారా? ఎగతాలి చేసి నవ్వరూ! అంతే జరిగింది. ఇది కలియగం కల్లయుగం బేరమున్నంతవరకే అంగడి బెల్లమున్నం వరకే ఈగలు. ఈ లోకంతీరే అంతని సరిపెట్టుకున్నాను. నేనేం బాధపడలేదు. కాని మా మానాన మమ్మల్ని వుండనివ్వలేదు. ఎన్నోనిందలు మోపారు. నిర్భందాలు కలిగించారు. భాదించారు సాధించారు.

స్వామి సమాధి పనులు ఒకదిక్కు చేస్తూనే వున్నారు. మూడు దినాలైనా స్వామి దేహంలో మరణ లక్షణాలు మచ్చుకైనా కనిపించలేదు. కాళ్ళు చేతులు మనకన్నా ఎంతో సులువుగా కదులుతున్నాయి. దేహం తేజస్సుతో వెలిగిపోతున్నది. యోగ పరిబాషలో దీనిని ఉన్మనీ స్థితి అంటారు.దేహం చల్లబడలేదు.

సమాధి స్థితి నుండి బాహ్యస్థితికి రావాలనుకుంటే తలపైనున్న మాడును, వెన్నెముఖ నాడులను సున్నితంగా రుద్దడం వల్లగాని చెవిలో ఓంకార నాదం చేస్తూగాని, మూల స్థానాన్ని బత్తిగిలించికాని యిలాంటి కొన్ని సమయోచిత చర్యలను తెలిసిన స్వాములతో చేయిస్తే మెల్లొనే అవకాశముటుంది. శ్రీ సుకేందరస్వామి లేచినట్లుగా సాంబయ్యస్వామి తిరిగి వచ్చేవాడెమో. ఇలా రెండు మూడు దినాలు చేయవలసివుంటుంది. నేనేది చెప్పినా వాళ్ళు నమ్మే స్థితిలో లేరు. పరిస్థితి చేయిదాటి పోయింది. చెప్పాలని నోటివరకు వచ్చినా చెప్పలేకపోయాను. సమాధి అయిపోయాక స్వామి బ్రతికేవాడే మనం తప్ప చేశామేమో?నని తమ్మునితో అన్నాను.

నెలలు గడిచిపోయాక తే.31-5-2000 నాడు స్వామి బావ బాల్కొండ నుండి సావలె ఆశ్రమానికి వచ్చాడు. నేనక్కడే వున్నాను. ఆయన నాతో "నీవు సాంబయ్యను బ్రతికిస్తానని అన్నావటకదా! నీ గూర్చి ఏదేదో చెప్పకుంటూ పగలబడి నవ్వుకుంటూ ఎగతాలి చేసినారు. నాకెంతో బాధనిపించింది. చాడీలు చెప్పడం కాదిది" అనివిచారంగా అన్నాడు. ఆయనతో" నేనలా అనలేదే నీవు కూడ నమ్ముతావా? అని అన్నాను. అతడు నాదిక్కు చూస్తూ " మీ గూర్చి మాకు బాగా తెలుసు. సాంబయ్య కూడ నీ గూర్చి ఎన్నోసార్లు చెప్పినాడు. వాళ్ళను నమ్మలేకే కదా నీకు చెప్పతున్నాను." అని అన్నాడు. నేను స్వామి మీద ప్రేమతో వస్తున్నానే కాని యింకెవరైనా వచ్చేవాన్నికాదు. నేన్కిడికి రావడం వాళ్ళకు యిష్టముండదు. ఒక్కరోజుకే నీవింతగా బాధపడిపోతున్నావే. ఏండ్లకొద్ది వీళ్ళతోనేనెలా వేగ గలిగాను. అని అన్నాను. రాజన్న "మాకు తెలియదా నీగూర్చి వాళ్ళు యిలా అనవలిసిందికాదు" అంటూ బాధపడ్డాడు.

నేను రాజన్నతో లోకం దృష్టిలో సాంబయ్య చచ్చినాడు. నా దృష్టిలో అది చావుకాదు. సమాధిస్థితి. మనకు కొద్దిదూరాన వున్న వాల్గొట గ్రామంలో (1985)లో శ్రీ సుకేందర స్వామి యిలాగే సమాధిస్థితిలోకి వెళ్ళిపోయాడు. అందరు చచ్చాడనుకొని స్వామి యిష్ట ప్రకారమే అంత్యక్రియలకై నేయి డబ్బాలు తెప్పించారు. దహన క్రియలకై సిద్ధమవుతుండ ఆశ్చర్యకరంగా అందరు చూస్తుండగా లేచికూర్చున్నాడు. విషయం తెలుసుకున్న స్వామి అదే నేయితో యజ్ఞం చేయించాడు. స్వయంగా తన కళ్ళతో చూసిన గురుడు నర్సయ్య వాల్గొట

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మా బంధువు నాతో చెప్పినాడు". అని ఆయనతో వివరించాను. శిరిడీసాయి కూడ యిలాగే మూడు దినాలకు లేచాడు. ఆయనతో "రెండు దినాలుంచుతే బాగుండేదని అన్నానేగాని నేను బ్రతికిస్తానని అనలేదు. నేనేం చేయలేని పరిస్థితి" అని అన్నాను. ఆయన "అయ్యో! మాకిదంతా తెలియదే తెలిస్తే యింకో రెండు రోజులు వుంచి చూసేవాళ్ళం. మాతోనైన చెప్పలేదు. మీరన్నది ఒకటి వాళ్ళనుకున్నది ఒకటి, అయినా వాళ్ళు నిన్నిలా అనవలిసింది కాదు." అంటూ చాలా బాధపడ్డాడు.

స్వామి ఏకాంత నిస్సంగత్వాన్ని ఎంతగా ఆశిస్తున్నాడో, గృహ వాతావరణం నుండి బయటపడాలనే వైరాగ్యం ఎంతగా కుదిరిందో ఆశ్రమం కావాలన్నపుడే అర్థమయింది. స్వామికి యీ మహోన్నత స్థితి యిదే మొదటిది చివరిదైయింది. స్వామి తిరిగి లోకానికి సాయిబాబా లాగా మళ్ళీ వచ్చి వుంటే లోకానికి ఎనలేని మేలు జరిగి వుండేది. ప్రాణములను సహస్రానిక ఎక్కించి వుంచాడు. వారు వదలాలని అనుకున్నపుడే వదులుతారు.

సమాధిలో భస్మాన్నే పోయాలి. ఉప్పు పోస్తే శరీరాన్ని తినేస్తుంది. దీనికొరకే ఎంతో దూరం నుండి తెలిసిన స్వాములను పిలిపించుకొని ఉప్పు పోసినారు. నేను చెప్పలేని స్థితి. నామనస్సు మనస్సులో లేదు. కళ్ళుండీ గ్రుడ్డివానిలా చూస్తూ వుండిపోయాను. సమాధి చెందిన తరువాత తమ్మునితో స్వామి సమాధిని తెరిచి ఉప్పును తీసివేసి భస్మంతో నింపుమని సలహా యిచ్చాను. మనమాట వినేదెవరు? వూరుకున్నాను.

స్వామిని మేం ఎక్కడికి తీసుకెళ్ళినా తమ్మున్నో అల్లున్నో వెంటబెట్టుక వచ్చేవాడు. ఇంత వున్నత స్థితిలో వున్న యీ స్వామీకి యివేమిటి? బంధాలు బాంధవ్యాలు అని అనుమానించాను శ్రీరామ కృష్ణ పరమహంస జీవితం చదివాక నా సంశయం నివృత్తి అయింది. పరమహంసకు క్రొత్తవాళ్ళు వస్తే వాళ్ళతో మాట్లాడాలన్నా, కలుసుకోవాలన్నా భయం సిగ్గు కలిగేదట. ఒకరి తోడులేనిదే వెళ్ళకపోయే వాడు కాదని తెలిసింది.

స్వామితో గడపిన దివ్యస్మృతులెన్నో నా మదితో మెదిలాయి. ఆ ప్రేమ బంధం నా హృదయాన్ని కదలించింది. అప్రయత్నంగా నా కళ్ళనుండి ప్రేమధారలు పొంగినాయి. మా సద్గురు దేవులు సమాధి చెందిన నాడైనా ఒక్క కంటి చుక్కరాలలేదు. ఇది అజ్ఞానంతో వచ్చిన దు:ఖపూరిత కన్నీళ్ళుకావు. ఎదను కదిలించిన ప్రేమకు ప్రతిరూపాలు. ఇతరుల బాధలను చూసిన దయవల్ల హృదయం ద్రవించి కన్నీలు కారుస్తుంది. మా అమ్మకు యిలాగే వచ్చేవి. బండబారిన గుండెగల మాయకులకు కన్నీళ్ళు వస్తాయా. వచ్చినా అవి మొసలి కన్నీళ్ళే అయివుంటాయి. మాకు బ్రమలు లేవు. కన్నీళ్ళు రావని డాంభీక సాధువులు అనగా నేను

విన్నాను.

తిరుపతిలో తమ్ముడు చివరిసారిగా స్వామితో " స్వామీ! తడ్‌పాకల నారాయణ స్వామి నీళ్ళను నేయిగా చేసి యజ్ఞంచేశాడని చూసిన పెద్దలు చెప్పకుంటారు. ఇది సాధ్యమేనా? అలా చేయవచ్చా? అని అడిగాడు. స్వామి వెంటనే స్పందించి అదెంతో సులభమన్నట్లుగా చేయవచ్చు అదేమంత పెద్దపనికాదు" అని అన్నాడట.

స్వామి వురేసుకున్న ఫోటోలను పోలిసులు తీయించినవన్నీ కూడ కాలిపోయినాయి. ఒక్కఫోటోరాలేదని చెప్పారు. లోకానికి మనం పిచ్చివాళ్లలాగే కనిపించాలని స్వామి తరుచూ అనేవారు. అలాగే జనాలకు బ్రమకల్పించ యీ పనిచేశాడు. స్వామి చావలేదని నేనంటే నన్ను కూడ పిచ్చోడని పగలబడి నవ్వలేదూ ఈ మూఢజనం.

నన్నర్థం చేసుకోలేక పదవిరాలేదని నేను అలిగినానని అందరనుకున్నారు. స్వామి సమాధి చెందిన కొన్ని దినాలకు తమ్ముడు, రెడ్డి యిద్దరు కలిసి రాంపూర్‌లో వున్న నావద్దకు వచ్చారు. వెంకటరెడ్డి నాతో " ట్రస్టు ఏర్పాటు చేస్తున్నాం. నీకు అధ్యక్ష పదవి యిస్తామని అన్నాడు. అందరికన్న అది పెద్దపదవి" అని బుజ్జాయింపు మాటలు పలికాడు. నేను మౌనం వహించాను. తమ్ముడు నన్ను ఏమనుకోవద్దని ఒప్పకోమని బలవంత పెట్టినాడు. నేను వాళ్ళతో " నేను కోరుకునేది పదవులుకాదు. పదుగురు మెచ్చె ప్రేమ, స్వామినిగాని, మాతాజీనిగాని, నేనెన్నడు ఏదీకోరలేదు. మీ పదవులెవరిక్కావాలిరా! పదవులు కట్టబెట్టి నన్ను బంధించచూస్తున్నారా? అది మీ వల్లకాదు. స్వచ్ఛమైన ప్రేమకు తప్పనేనెవరకీ లొంగను." అని నా మనస్సులోని మాటను వాళ్ళలో చెప్పినాను. వాళ్ళు మౌనం వహించారు. వాళ్ళింకేం అనలేదు. వాళ్ళకు నేనన్నమాటలు అర్థమయ్యాని నేననుకోను. ఇంకా నేనన్నమాటలకు ఒకటికి రెండు పెదర్థాలు చేసుకోకుంటే అదే పదివేలు.

నేను స్వామి సమాధి చెందిన తరువాత తేది. 12-12-99 న సమాధి దర్శనం చేసుకొని మేం తెచ్చుకున్న అన్నం తింటున్నాం. అంతలోనే తమ్ముల్లు ఆశ్రమానికి వచ్చారు. భోజనాలైనాక రెడ్డిగారు నేను శెడ్డు క్రింద కూర్చున్నాం. వాళ్ళువస్తూనే వచ్చిన వాళ్ళందరు యిలా పాయ్యిలు పెట్టుకుంటూ పోతే మంచిదే" అని కసురుకున్నారు. మీరున్నారని తెలిస్తే వచ్చే వాళ్ళమే కాదని నేనన్నాను. మేము రావడమే తప్పైయింది. రాకుండా వుండాల్సిందని కూడా అన్నాను. వాళ్ళ అహం దెబ్బతిన్నది. ఆశ్రమం వాళ్ళది. అధికారం వాళ్ళది. వాళ్ళు అవును రావద్దు వచ్చి బాధపెట్టవద్దు. రాకుంటేనే మంచిది." అధికార హోదాలో కోపంగా అంటూ వెళ్ళిపోయారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నేను ఆశ్రమానికి వెళ్ళడం వల్లే వాళ్ళ గౌరవనానికి భంగకరమని ఎంచి వెళ్ళడమే మానుకున్నాను. నా హృదయంలోనే ఆత్మబంధువుండగా పోతేపమిటి? పోకుంటే ఏమిటని సరిపెట్టుకున్నాను.

ఎన్నెన్ని దినాల కొద్ది స్వామి కొరకు మేమిద్దరం పడిగాపులు కాయలేదూ! వీడైనా వారించలేకపోయాడే. మనషుల్ని దూరంగా చేయవచ్చుకాని మనస్సుల్ని కాదు కదా! నా హృదయంలో ప్రతిష్ఠితుడైన ఆత్మబందు సాంబయ్య స్వామిని తొలగించ ఎవరికి సాధ్యం? మనకు కావలసింది పదవికాదు. అధికారం కాదు. ఆప్యాయత ప్రేమే గొప్పది ప్రేమంటేనే త్యాగం కదా! యీ మూడులతో పనేంనాకు ప్రేమే జయిస్తుందని తనకు తాను సమాదానపడి ఆనందించాను.

నేను మీ పాదదాసున్ని అతి సామాన్యున్ని ఎందరో మహానుభావులకు ఎన్నెన్నో కష్టాలు వచ్చాయి. వారి ముందు నేనొకలేక్కామరి లోకం నన్నెందుకునిందిస్తుంది. నాది ఏదై తప్పందేమోనని అమ్మనడిగి తెలుసుకుంటే మంచిదని అమ్మనడిగాను. నాది తప్పలేదన్నది. సత్యం చెప్పతున్నాను. నేనెవరితోను చెప్పకోలేదు. నేను పట్టించుకోలేక వుదాసీనంగానే వున్నాను. అయినా ప్రారబ్దకర్మలు నన్ను ఆ వుబిలోకి లాగి బాధించాయి. నేను ఆశ్రమం పాక పోయేసరికి వాళ్ళ అహం యింకా దెబ్బతిన్నది.

లోకం నీ సాయం కొరకు పడిగాపులు కాసి వుండలేదు. సాయం చేసే అవకాశం పొందినందుకు నీవే కృతజ్ఞుడవై వుండాలి. నిస్సంగ బుద్ధితో చేసే కర్మవల్ల ఎన్నటికి దుఃఖం కలుగదని స్వామి అనుభవ పూరక్వంగా నేర్పిపోయినాడు. పనిలేక క్షణం కాళీగా వుంటే స్వామికెంతో బాధ. ఎక్కడ పని కనిపిస్తే అక్కడ పక్షిలా వాలిపోయేవాడు. వాళ్ళకెంతో ఋణపడి నట్లు కృతజ్ఞతలు మనస్సున తలచి సేవచేసేవారు.

లోకం కుక్కతో వంటిది. దాన్ని సరిచేయలేమని తెలుసుకొని మసలుకొనడమే వివేకం. మనమే తోకను సరిచేసుకోవాలి. మాతాజీ మరోకసారి " నీవు సత్యవంతుడవు నిన్ను అన్నవాళ్ళు పురుగులపడిపోతారు." అని పలికిన పలుకులకు నేను తప్పచేయలేదని నాకనిపించినా అయ్యో! వీళ్ళు అనవసరంగా పాపాన్ని ఒడిగట్టుకుంటున్నారేని బాధనిపించింది. మూర్ఖుల మనస్సు రంజింపలేమని వూరికే అన్నారా!

తమ్ముడు లక్ష్మినారాయణ విచిత్ర చంచల స్వభావి ప్రేమగల వ్యక్తియే. దురభిమానం ప్రేమకు విరుద్ధం. దీనివల్లే పతనం. పాపాన్ని ద్వేశిస్తాను కాని పాపిని కాదాని అనడం జారుడు మాటనే అవుతుంది. గుణ గుణిభేదం గుర్తించడం సాధ్యంకాదు.

సాంబయ్యస్వామి మొదటి దర్శనంతో ఆకర్షితుడై తమ్ముడు చివరి వరకు స్వామిని అంటిపెట్టుకోవడమే కాక లక్షలాది రూపాయల స్వంతధనంతో 5 ఏకరాల స్థలంకొని ఆశ్రమాన్ని నిర్మింపజేశాడు. స్వామి పిచ్చివాడు కాదు కలియుగ దైవమని లోకానికి చాటింది, యీయనే అయినా స్వామిని అనుమానించేవాడు.

లోకంలో పెద్దపెద్ద ధనవంతులు ఎందరో వున్నారు. దానగుణం అందరికి అలవడదు. ఆర్మూర్‌లో పిసమల్లయ్య గుడికట్టించాడు. తొర్లికొండలో పాలరాళ్ళతో శ్రీ వెంకట రమణుని గుడి బాగుచేయించాడు. సావెలలోను. తొర్లికొండ ఆశ్రమాలలో లక్షల రూపాలు పోసి సమాధులు, విడిది భవనాలు కట్టించాడు. ఇదినాకు తెలిసిన కొన్నిమాత్రమే ఎందరెందరో భక్తులు వస్తూవుంటారు. వచ్చినవాళ్ళను కాదనక దానధర్మాలు చేస్తూనే వున్నాడు. ఇట్టిదానాలకుచిత్తశుద్ధి కావాలి. తమ్మునికి అదొక్కటే (లేదు) కొరవడింది.

చిత్తశుద్ధితో చేసిన దానం పిసరంతయైనా అనంత ఫలాన్నియిస్తుంది. దయాగుణం కలవాడే స్వతహా ఆలోచనపరుడు కాదు. దుర్మార్గులను గౌరవించినా దౌర్జన్యాన్ని ఆదరించిన వాళ్ళమవుతాం. సజ్జనులను అగౌరవ పరిస్తే ఏమవుతుందో మాతాజీ ముఖతా వానికి బుద్ధిచెప్పింది. వీనికి మంచివాళ్ళు చెడ్డవాళ్ళుగాను చెడ్డవాళ్ళు మంచివాళ్ళగాను కనిపిస్తారు. శ్రీరామ కృష్ణులకు మధుర్ బాబులా, శిరిడీసాయి బాబకు నాగ్‌పూర్ బూటిలా చిత్తశుద్ధి వుంటే నాకన్న గొప్పవాడయ్యే వాడు అదే కొరవడింది. వీన్ని చూస్తే జాలేస్తుంది. అయ్యే! అన్నీ వుండీ తమ్ముడు పోగొట్టుకుంటున్నాడే అని బాధతో చెప్పతున్నాను. ఈ దాసుడు యీర్ష్యతో చెప్పతున్న మాటలు కావని విశ్వసింతురుగాక.

ఇలా చెప్పినందుకు వీళ్ళకు చెప్పలేనంత మంట, కర్ణుడు దాన శీలుడైనా ఎందుకు పతనమైనాడు. దుస్సాంగత్యం వల్లేకదా! వీళ్ళున్నెప్పుడూ విశ్వసించలేదు. సరికదా వీరికి నేనంటే చెడ్డ అనుమానం. అందుకే నేనేం చేయలేకపోయాను. ఒకడేమో గమ్యంలేక వ్యర్థుడయితే, ఇంకొకడు క్రూరమృగాల బారినపడ్డాడు. వాళ్ళ కర్మేయింతని సరిపెట్టుకున్నాను. స్వామితోను, మాతాజీతోను, మా బావగారితోను నేనెన్నడు భావం చెదరకుండా చూసుకున్నాను. వారి సన్నిధిలో వున్నపుడు తను మాసములను వారికి అప్పగించి వారే సర్వస్వమనుకొని వాళ్ళు ఎలాచెప్పితే అలా నడుచుకునేవాన్ని. ఇలా నడుచుకునేటీ శక్తిని యివ్వుమని నిత్యం ప్రార్తిస్తూనే వుంటాను. ఇదంతా ఎందుకు చెప్పతున్నానంటే సాధకుని సాధన ఫలమంతా ఆత్మసమర్పణ తోడి శరణాగతిపైనే ఆధారపడి వుంటుంది. సాధకులిది గుర్తింతురుగాక.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

లోకులెంత స్వార్థపరులు అయ్యో! స్వామి దేవుడని తెలియక పోయేనే ! తెలిస్తే మంచిగా చూసుకునే వాళ్ళం కదా!" అని కొందరు వాపోయారు. అంటే ఎవరికెంత అందితే అంత లాక్కునేవాళ్ళు, పీక్కుతినేవాళ్ళన్నమాట. అందుకే స్వామి తరచు " లోకానికి తెలిస్తే మనలను బ్రతుకనిస్తారా! మనమిలాగే వుందాం" అని అనేవాడు. అమ్మకూడ యిలాగే అనేది. దత్తాత్రేయుడే రెండు సంవత్సరాలు బైద్యనాథంలో దాగివున్నాడు. ఎందుకని దుష్టులకు తెలిస్తే తగని కోరికలను కోరి లోకాన్ని బాధిస్తారని.

స్వామి తమ్మునితో తను కలలో రావడం బహు దుర్ల-భమని అన్నాడట. స్వామి సమాధిచెందిన తరువాత మంజులమ్మకు, శకుంతలమ్మకు యిద్దరికి స్వప్నంలో కనిపించారని అన్నారు. ఇంత సన్నిహితులమైన మాకెందుకు కలలో రాడని అనుకున్నాను". అదే రాత్రినాకు స్వామి కలలో దర్శనమిచ్చాడు. కలలో స్వామి నాముందు కూర్చున్నాడు. స్వామి భుజాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వామి నాకు వినిపించేటట్లు " నేను పాలు, పెరుగు, చల్ల యివన్నీ ఎందుకు ఎక్కువగా త్రాగుతానని అనుకుంటున్నారు. ఇందుకొరకే ఆదికామాన్ని అడగించ, ఈ రోజు మరొక ప్రత్యేకత వున్నది. ఈ రోజే నేను స్వామి సచరిత్ర రాయాలని సంకల్పించాను. అంటే వ్రాసుకోమని అనుమతించుటే కాక నాజీవిత కాలపు నిరంతర పోరాటానికి పరిషారం కూడ చూపినారు.

తేది. 9-3-2000 రోజున నేను హైదరాబాదులోని తమ్ముని వద్దకు పోయాను. రాత్రి తమ్ముడు, స్వామిని గూర్చి ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. తమ్మునితో స్వామి" అన్నవచ్చి యిదంతా ఆశ్రమం చూసుకోవచ్చుకదా" అని రెండు సార్లు అన్నాడట. తమ్ముడు నాతో జరుగబోయే దృష్టితోనే స్వామి యీ మాటలన్నాడు. అన్నయిక్కడికి వచ్చి వుండాలని అన్నాడు. నేను తప్ప చేశాను. స్వామి మాటలు నాకు యిప్పుడు అర్థమవుతున్నాయి. అని అన్నాడు. తమ్ముడు మళ్ళీ నేను వెళ్ళిపోతున్నాను. యిదంతా అన్నే చూసుకోవాలనిస్వామి అన్నాడు. ఈ బాధ్యత నీకేయిస్తే బాగుండేది. అని అన్నాడు. నేను తమ్మునితో స్వామి వుద్దేశ్యం నీవనుకున్నట్లే కావచ్చునేమో నా వుద్దేశ్యం వేరుగా వుండేది. వెంకటరెడ్డి గారిని వుత్తరాధికారిని చేయాలని అనుకున్నాను. ఆ పదవికి మాయిద్దరికే అధికారమున్నది. అమ్మ నన్ను వద్దని చెప్పింది. రెడ్డిగారు నాకన్న యోగ్యులు నామాటగా వచ్చి ఎనలేని సేవచేశాడు. ఎవరిని చేద్దామని మాట వరుసకైనా నాతో సంప్రదించలేదు. నేనెవర్ని? అధికారం మీది ఆశ్రమంమీది" అని మౌనం వహించాను.

రెడ్డిగారి వద్ద కొన్ని మొండితనాలున్నాయని తగడేమొనని తమ్ముడు అనుమానం

వ్యక్తం చేశాడు. నేను " మనం చూసేది దివ్యాత్ముల దినచర్యకాదురా! దివ్యత్వాన్ని చూడాలి. ఎందరో స్వాములకు ఏదో ఒక వ్యసనం వుండేది. ఇది మనం గ్రహించలేక తప్పని నిందలేస్తాం. అతని మొండితనంతో నీకేం పనిరా! అని తమున్ని మందలించాను.

తమ్ముడు " నేను తప్పచేశాను. స్వామి మాటలను అర్థం చేసుకోలేకపోయాను. మళ్ళీ స్వామి చెప్పితే నీవే ఆశ్రమ అధికారాన్ని ఎత్తుకోవలసి వుంటుంది. ఇప్పుడైనా తప్ప సరిదిద్దుకోవచ్చు. అంటూ పశ్చాత్తాపడ్డాడు. కాని నేను ఒప్పుకోలేదు. "నన్ను సంప్రదించనైనా సంప్రదించలేదు. యిప్పుడా మాట లెందుకు అమ్మ ఆజ్ఞలేనిదే యిది జరిగే పనికాదు. స్వామి కలలో వచ్చి నీతో చెప్పినాడని అన్నా నేను నమ్మను. స్వామి నాతో చెప్పినా నేనుండలేదు. లోక కళ్యాణం కొరకు అమ్మ నాకనుమతిస్తేగాని నేనుండలేను. ఈ అధికారం, సంపదలు నాకొక గడ్డిపోచతో సమానం" అది మీరు తెలుసుకోలేరులే " అని అన్నారు.

తమ్ముడు సత్యాన్ని ఒప్పకుంటూ " నడిపన్న దైవ విషయాలలో పాలసీ చేస్తాడు. వద్దన్నా వినడు. ఇదే నాకు నచ్చదు". అనినాతో అన్నాడు నేను తమ్మునితో" అది మీరూ మీరు చూసుకోండి. నన్ను ఆరొంపిలోకి లాగకండి" అనిమౌనం వహించినాను. హైదరాబాద్ నుండి తిరుగు ప్రయాణంలో మాతాజీని దర్శించుకొని యింటికి చేరుకున్నాను.

రెండో గురువు వద్దని నానారబస చేసిన వీళ్ళే తమ గురువిచ్చిన ఆశ్రమ వుత్తరాధికారం వుండగా పరుల సొమ్ము కాశపడడం ధర్మమగునా? ఏకకాలంలో రెండు పడవల మీద కాళ్ళిడి ప్రయణించగలరా? గురు వాక్కులను మీరటం సమంజసమా? నిత్యపూజలు జరుపక పోవటం అపచారం కాదా? స్వామి యిష్టాయిష్టాలకు విరుద్ధంగా నడుచుకోవటం. దిక్కారంకాదా? సత్యాసత్యములు మీరే నిర్ణయింతురుగాక. ఇంతగా ఇష్టపడి తీసుకున్న ఆశ్రమాన్ని వదిలి కొన్నాళ్ళకే మధ్యలో వదిలి తడ్పాకల నది ఒడ్డుకు వెరొక ఆశ్రమం చేసుకున్నాడు. తమ్ముడు చెప్పడు మాటలు విని రెడ్డిగారిని అపార్థం చేసుకొని మందికి జూడ పనిచేస్తాడని నిందలు వేశాడు. వీడు రెడ్డిగారికి జీతమేమి యివ్వ లేదు. 65 దేళ్ళ వృద్ధుడు వద్దన్నా యువకులకన్న ఎక్కువగా పనిచేసి శెడ్డు వేశాడు. అనేకరకాల చెట్లునాటి నీళ్ళుపోశాడు. ఆయన చేసిన సేవలకు వెలకట్టలేం. వీని పిడికెడు మెతుకుల కొరకు యివన్నీ చేయలేదు. నామాటగా వచ్చాడు నాపై ప్రేమతో దైవ్య కార్యమని చేశాడు. నాకెంతో బాధేసింది.

మాయకులు యధార్థ చరిత్రను వక్రంగా చిత్రించి అంతా బాగున్నదని వ్రాయ మంటారు. సత్యం వ్రాస్తే కారాలు మిరియాలు నూరుతారు. జరిగింది జరిగినట్లు రాయకపోతే సచరిత్ర ఎలా అవుతుంది. అందుకే యీ గ్రంథాన్ని ఒక సందర్భంలో 2030

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వరకు లోకానికి తెలియచేయవద్దని అనుకున్నాను. సమకాలిక సమాజంలో స్వీయచరిత్ర రాసుకోవడం కత్తిమీద సాములాంటిదని నాకు తెలుసు కాని తప్పిందికాదు.

సమాధి అనంతరం సాంబయ్య చెల్లెలు నా గూర్చి ముక్క శ్రీనివాస్ బాల్కొండ గారికి ఏం చెప్పిందో కాని ఆయన నన్ను చూడాలనీ కుతూహలంతో 50 కి.మీ. దూరాన వున్న టి.రాంపూర్ గ్రామానికి వచ్చాడు. అతను వినాలనుకున్న సాంబయ్యస్వామిని గూర్చిన మా అనుభవాలను ఆయనతో చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నాను. అటు తరువాత యింకెందరి భక్తులనో నా వద్దకు యీయన తీసుకవచ్చాడు.

యం.శ్రీనివాస్ వుత్తమభక్తుడు. ఉత్తములు వుత్తములచే ఆకర్శిస్తారు. గురువుదైనా తప్పనిపిస్తే సహించక ఖండించే తత్వామతనిది. గురువునె ఎంచుకునే ముందు జాగ్రత్తగా అన్ని పరీక్షలు చేసుకొని మంచి గురువునెన్నుకోవాలని అతనికి నేను సలహాలిచ్చాను. కాని చాలామంది శిష్యులు పైపైనున్న తలుకు బెలుకులను చూసి మోసపోతారు. దీనిని నేను మోసమని అనను. వారివారి పూర్వసంస్కార స్వభావలకు తగ్గ గురువులే లభిస్తారు. అది ప్రారబ్ద బలమేకాని, ప్రయత్న బలంకాదు.

ఒక్కసారి గదవబిల్లలు వచ్చి స్వామి తీవ్రంగా బాధపడుతూ వుంటే, అన్ననదమ్ములందరు కలిసి డబ్బు పోగుచేసి ఆర్మూర్ దవాఖానలో వైద్యం చేయించ సిద్ధమైనారు. ఎంతటి అనారోగ్యమైనా మందులు వాడడం స్వామికి యిష్టముండదు. వాళ్ళముందు స్వామి దోసెడు చీము కక్కినాకేంకాలేదులే. అదే తగ్గిపోతుందని ప్రయాణాన్ని మాన్పించి వాళ్ళకా అవకాశం యివ్వలేదు.

తమ్ముడొకనాడు స్వామితో " స్వామి! నాకేస్వార్థం లేదు. మహాత్ములు యీ ఆశ్రమానికి వచ్చి తప్పస్సు చేసుకొని పునీతం కావాలని లోకానికి మేలు జరిగితే చాలు అని అన్నాడు. "స్వామి మాతో" అవుతుంది. తప్పక అవుతుంది. కాని సత్యం నిలిచి ప్రేమ జనించినాడే అవుతుంది. చాలాకాలం పడుతుంది." అని జరుగబోయేది యింత చక్కగా హెచ్చరించాడు. ఈ ఒక్క చివరి మాటలోనే అర్థమంతా యిమిడి వున్నది.

ఒకరోజు సావెల ఆశ్రమంలో నేను, స్వామి బావరాజలింగం యిద్దరం ఏకాంతంలో చాలాసేపు మాట్లాడుకున్నాం. ఆయన నాతో " స్వామి మీ గూర్చి(నాగూర్చి) మనస్సు ఉల్లాసంగా వున్నపుడు చెప్పేవాడు. "ఆయనను మామూలు మనిషియని అనుకుంటున్నారా? ఆయన మీకర్థంకాడు." యిలా రెండు మూడు సంధర్భాలలో నన్ను గూర్చి అన్నాడని నాతో చెప్పినాడు.

రాజలింగంగారు ఆశ్రమానికి మీరేరావడం లేదు. మాకెంతో బాధగా వుంది. ఈరోజులాగ యిలావస్తే బాగుండేది. నిన్ను కలుసుకోక చాలా రోజులయింది." అని నాతో అన్నాడు. నేనతనితో సాంబయ్యస్వామి నా హృదయంలోనే వున్నాడు. మేం రాలేదని బాధెందుకు? నాపై మీకు అంతగా ప్రేముంటే నేను వున్నచోటికే వస్తూపోతూవుండండి" అని సలహాయిచ్చాను. లింగంగారు భయంతో యిటు అటు చూస్తూ ఇక్కడ నీతో మాట్లాడటం కూడ నాకు భయంగానే వుంది. అందుకొరకే మాకు మీరంటే ఎంత యిష్టమున్నా మేం రాలేకపోతున్నాం. ఈరోజుకూడ మేం మీయింటికి రావాలని అనుకున్నాం. వస్తే ఏం మాట్లాడుకుంటారో అనివాళ్ళకు అనుమానం. అందుకే రాలేదు. మీరేవచ్చికలిశారు. మాకెంతో సంతోషమయింది. బిక్కముఖమేస్తూ అన్నాడు. వీళ్ళు గురువని ఎంచక సత్యం దిక్కు నిలువటం నన్నాశ్చర్యపరిచింది. అందరిని పట్టిపీడిచేయీ భయమెందుకుంటుంది.? లాభనష్టాల వుచ్చులో చిక్కుకున్నవారికే యీ భయముంటుంది. ఆశలేని వానికి భయ మెక్కడిది? నేనతనితో " మేం ఎవరికీ జవాబు దారులం కాము. మీకు నాలో సత్యమున్నదని అనిపిస్తేనే రండి. ప్రేమ వుంటేన రండి. మేమెవరినీ రమ్మనం. పొమ్మనం. మీ యిష్టం అని పలికినాను. అతడెంతో ఆదుర్దగా రావాలని వున్నది సామి వస్తాను. మీరంటే మాకెంతో ప్రేమ. ఇంకొందరు కూడా వస్తామని అన్నారు. వాళ్ళను కూడ నీవద్దకు తెస్తాను. మీ గురించి మాకు తెలియదా? ఆయన మనస్సులో వున్న ప్రేమను వ్యక్తం చేసినాడు.

మళ్ళీ నేను లింగం గారితో " ఏ పదవిని ఆశించి మేం సాంబయ్య స్వామిని ఆశ్రయించలేదు. ఆతలంపే లేదు మాకు లేనిపోనివి అంటగట్ట జూస్తున్నారు." అన్నాను. ఆయననాతో "అవును సామి! నాకు తొర్లికొండ ఆశ్రమంలో అంతా తెలిసింది. బాధనిపించింది. వెంకటరెడ్డి అన్నం గూర్చి మాట్లాడినాడు. వాళ్ళు యితర విషయలు మాట్లాడినారు. మాకు తెలియదా? ఏండ్లకొద్ది మాయింటికి వచ్చినా ఎక్కడది అక్కడే వుంచుతాను" అని అన్నాడు. సాయంత్రం పొద్దుకుంగుతుంటే మేం రాంపూర్‌కు తిరిగివచ్చేశాం.

తొర్లికొండ ఆశ్రమంలో ఆనాడు రాజలింగం రాత్రి నాగూర్చి అన్నాడని రాధ యిలా చెప్పింది. ఈయనకు (నాకు) సాంబయ్య లక్షణాలే వున్నాయి. ఎవరితోను మాట్లాడడు డాంభిక ప్రగల్భాలు పలుకడు. అతని పనేందో ఆయది ఆయకే యింకొకరిని పట్టించుకోడు. సాంబయ్య వెళ్ళిపొమ్మన్నా వెళ్ళలేక పిల్లి కూనలా తొంగి చూసేవాడు. ఎంతో సేపు యిద్దరు మాట్లాడుకునేవాళ్ళు వాళ్ళ పద్ధతేవేరు. అది మనకు రాదు" అని రాజలింగమన్నాడని నాతో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చెప్పింది. ఇంకా ఆయన మంచోడిమీద అనవసరంగా నిందేలు వేస్తున్నారని రాజలింగం అన్నాడని పెద్దామె నాతో చెప్పింది.

మానవులు పనికిరాని వాటి గూర్చి ఎందుకు తమ శక్తిని పాడుచేసుకుంటారో? వాళ్ళ చేష్టలను చూసినాకు నవ్వచ్చింది. వాళ్ళకు నాపై సద్బుద్ధిని కలిగించుమని భగవంతున్ని ప్రార్థించాను. నిత్యంనేను ప్రార్థిస్తూనే వున్నాను.

తేది. 13-6-2000 ద్వాదశి మినాడు స్వామి కలలో యోగ తేజస్సుతో వెలిగిపోతూ దర్శనమిచ్చారు. స్వామి వృషనాలు రేనిగింజంత చిన్నగా వున్నాయి. ఇలా వుంటే ఆదికామాన్ని జయించవచ్చని స్వామి అంటున్నాడు. ఆదికామ అంతంకై చేస్తున్నా తీవ్రప్రయత్న సమయంలో యీకలరాడం గమనార్హం.

నేను వాళ్ళతో వుదాసీనంగా వుండటం చూసి తమ్ముడు నాతో " సాంబయ్య స్వామి వుండగా చేసిన సేవ గొప్పదికాదు. స్వామి లేనపుడు చేసే సేవయే గొప్పది. ఇంతమంచిగా వుండే నీకు యీ బేధభావాలు ఎందుకు? ఎప్పటిలాగా కలిసిమెలసి వుండాలి" అని నాకు బుద్ధులు చెప్పచూసినాడు. నేను వానితో " మీరు బాగా తెలిసినవాళ్ళు. నేను మీకేం చెప్పగలను? దేవుడు నిర్దయుడు. మీరేముందు పుట్టి నేను తరువాత పుట్టాల్సింది. అని అంటూ మౌనం వహించాను.

కృష్ణాహరి నాతో" సాంబయ్య స్వామి ఉరిపెట్టుకోవటం నాకు నచ్చక అసహించుకున్నానని, అందుకే నేను స్వామికి మ్రొక్కలేదని చెప్పాడు. వాడు బొంబాయికి వెళ్ళగానే కలలో స్వామి కనిపించి కోపంతో కొట్టవచ్చినాడట. దీని అర్థమేమిటని నన్నడిగినాడు. నేను వానితో నీవు చచ్చినాడనుకున్నది తప్ప. నేను చావలేదు.సమాధి చెందినానని నీ భావాన్ని మార్చుకోమని స్వామి నిన్ను గట్టిగా హెచ్చరించాడు. సత్పురుషుల ఎడల చెడుగా మనస్సున తలిసినా కీడు జరుగుతుంది." సద్భావం కలుగచేసుకోమని నేను సలహాయిచ్చాను. పి. కృష్ణాహరి అల్లుడు పాట్టవర్తి గంగాధర్ కూడా యిలాప ఏకాంతంలో దీవెనలు పొందినారు.

తేది.8-11-98లో యిద్దరు గురుశిష్యులు స్వామిని నిందించారు. సత్యాత్ముల మీద నిందలు వేస్తే కాలిపోతారు. గురువు కోపంతో వూగిపోయి శిష్యుని కాళ్ళమీద పడి క్షమించుమని వెళ్ళిపోయినాడు. ఇలా ఒకరినొకరు నిర్వీయులైనారు. సత్యవంతులను అంటే వూరికేపోదు. వాళ్ళు దీనివల్లే యిది జరిగిందని అనుకుంటారా? ద్రష్టయై రాగద్వేషాలు లేని వాళ్ళే యిది గ్రహించగలరు. ఇది సూక్ష్మ సంకేతం.

ఇతరుల కొరకు మనః శరీరాలతోడి సర్వస్వాన్ని పరిత్యజింప సిద్ధపడుటయే నివృత్తి ధర్మ పరిపూర్తి. ఏ ఒక్క శాస్త్రం చదువకున్నా దేవునిలో నమ్మకం లేకున్నా కేవలం సత్కర్మలచే తనే తన జీవిత సర్వస్వాన్ని సమర్పించి ఉత్కృష్ట పరమపదాన్ని సంపూర్ణంగా సంప్రాపించుకొన్న ధన్యుడు కర్మయోగి శ్రీ సాంబయ్యస్వామి. భక్తుడు ప్రార్థనల చేతను, హఠయోగి సాధనల చేతను జ్ఞానులు వేదాంత జ్ఞానం చేతను ఏప యోగములతో ఎవరెట్లు భగవంతుని చేరుకొందురో అట్టి చోటికే కేవలం కర్మసన్యాసయోగంతో చేరుకుంటారని అవధూత సాంబయ్యస్వామిగా అవతరించి లోకానికి చాటిచెప్పారు. అందరి గమ్యం ఒక్కటేనని నిరూపించారు. అహంకార లయమే ఏకైక గమ్యమని మతాలు, శాస్త్రాలు బేధించుకోవటం వాధించుకోవటం మూర్ఖత్వమని స్వామి సాకార రూపంలో అనుసరించి చూపి ఆదర్శులయ్యారు.

సమకాలికులకు చిన్నచూపు ఎక్కువ. సత్యాన్ని ఒప్పకోరు. మా యిద్దరి మధ్యనున్న బంధం ఆత్మబంధం. ఇది దివ్యోన్మాద బంధం. లోకం దృష్టిలో మేమిద్దరం పిచ్చివాళ్ళం. మూడు గ్రామాల ప్రజలందరికి వెర్రివెంగలప్పలా కనిపించిన సాంబయ్యను చివరి వరకు పిససాంబయ్య అనే పిలుచుకున్నారు. స్వామీజి సమాధి చెందుతూ కూడ యీలోకాన్ని అదే బ్రమలో ముంచాడు. మేము వస్తూ పోతుంటే కొందరిది పిచ్చికాదేమోనని అనుకున్నా, మాయను దాటి మహత్తును గుర్తించలేక పోయామే అని గుండెలు బాదుకున్నారు.

ఆశ్రమ స్థల విశిష్టత :-

గంగ మధ్యన ఉన్న కుర్రు(లంక) సావెలలో స్వామి స్థిరమై వున్న స్థలం తాబేలు వెన్నులాగున్నది. తంత్ర శాస్త్రాన్ని బట్టి శక్తిప్రతిష్టకు, దేవీ వుపాసనలకు అత్యంత ప్రశస్తమైనది. ఇదినదికి పశ్చిమాన వున్నది. నదికి పశ్చిమ స్థలం కాశీతో సమానమైనది. ఇక్కడే గంగ దక్షిణానికి తిరిగి పారుతుంది. ఈ స్థలం త్రివేణి సంగమం. నదీతీరాన స్థలం చూట్టు ఎక్కడలేని శ్రేష్టమైన నల్లరాయి వున్నది. స్థలం చుట్టూ దేవతలు సాలాగ్రామ రూపంలో కొలువైవున్నారన్నమాట. ఇక్కడ చేసుకున్న పూజధ్యానాదులకు అనంతకోటి ఫలముంటుంది. ఈ దాసుని వాక్కులను మన్నించి సద్వినియోగ పరుచుకుంటారని విశ్వసిస్తున్నాను.

ఈ ఆశ్రమం తపోధనులు తపస్సు చేసిన పుణ్యభూమియని ప్రతీతి. స్వామి సమాధి చెందటంలో ఈ స్థలానికి మరింత దివ్యత్వం చేరుకూరింది. ఇక్కడికి ఒక నక్సలైవచ్చి బెదిరించ చూసినాడు. అప్పుడు నేను అక్కడే వున్నాను. సత్యంకు భయమేమిటని నేను ధీటుగా

జవాబిచ్చాను. పులిలాగ వచ్చి పిల్లిలా అయిపోయి నానుండి వాళ్ళు పొందవలిసిన జవాబు పొందినారు. సంతోషంలో తిరిగివెళ్ళిపోయారు. మెట్టుపల్లి కాంతారావు అనే వ్యక్తికి స్వామిని ఎన్నడు చూసిఎరుగడు. ఆశ్రమం వచ్చి చూస్తే కలలో కనిపించిందీయనే అని ఆశ్చర్యపోయాడు. శిరిడీసాయి కూడ యిలా ఎందరి భక్తులకో కనిపించారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పుప్పాలపల్లి చిప్పమహారాజ్ :-

అవధూతలు నివురుగప్పిన నిప్పలాగుంటారు. మాసికాయెక్కిన దోవతి. గొల్లల వంటి నాడలు గల అంగరక తలకు పటుకా దానిమీద చిప్పబోర్లించిన అమాయకపు చూపులతో పిసలెసగా కనిపించే యీ మహానుభావుడు మట్టిలోని మానిక్యమే. ఏళ్ళకొద్ది పుప్పాలపల్లి గ్రామంలో వున్నా గుర్తించక అతనిని చూసినవారు జాలిపడేవారు. ఇంకొందరు మంచివాడో చెడ్డవాడోనని అనుమానించేవారు. వెర్రివెంగలప్పలా తిరిగే యీయనను శ్రీ శబరీమాత లోకానికి తెలియజేసేవరకు మహారాజని ఎవరికి తెలియనే తెలియదు.

నిజామాబాద్ జిల్లాకు 15కి.మి. దూరంలో యీ గ్రామం వుంటుంది. మహారాజ్ సమాధి చెందువరకు వూరు బయటున్న కొండపైనే వసించేవాడు. అతనికంటూ ప్రత్యేకంగా గుడిశగాని, యింకేవసతులుగాని లేక రాళ్ళురప్పలే అతనినివాసం. చిప్పయే అతని ఆస్తి. ఈయనకు భార్యపిల్లలు వున్నారు. వరంగల్లులోని జనగామ యితని నివాసముగా వుండేదట. స్వామి సమాధి చెందువరకు భార్యపిల్లలు వచ్చిపోతుండేవారు.

స్వామి క్రొత్తగా వచ్చినపుడు గౌండ్ల శంకర్ హనుమా గౌడు చబూతర్ మీద పడుకునేవాడట. ఇంటివాళ్ళు అన్నమేసినా తినలేదు. నాలుగైదు దినాలు గడిచాక కుమ్మరి వారి యింటినుండి మట్టి చిప్పముంత తెచ్చుకొని, మొదటి బిక్షను యీ గౌడునే అడిగి తీసుకున్నాడు. అన్నం వేశాక తినకుంటే పెరుగువేశారు. అప్పడు అంతా సాయిబాబలా కలిపితిన్న తరువాత తలపై బోర్లించుకున్నాడు. అంతే చివరివరకు అలాగే బోర్లించుకొని వుండేవాడు. చిప్పలో ఏమేసినా, ఎంతేసినా తినేవాడు. అంరాజ్ భక్తుడు స్వామిని దర్శించుకునే రోజు అతనికొరకు మిగిల్చేవాడని అన్నారు.

ఇలా మొదట్లో చాలా రోజుల వరకు యీ గౌడు యింట్లోనే వున్నాడు. గౌడు కొడుకు దుబాయి నుండి వచ్చాక స్వామిని " ఎవడో దొంగొ దొరో? ఎవరిని బడితే వారిని యింట్లో వుంచుకోవడమేనా? అని నానామాటలు తిట్టినాడు. తల్లిదండ్రులు స్వామిని వెళ్ళిపొమ్మని చెప్పలేక బాధపడిపోతుంటే స్వామి యిన్ని నెలలకు మౌనం విడిచి నోరువిప్పి ఈ లోకం

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

యిలాగే వుంటుంది. మీరేమి బాధపడకండి" అని వారిని ఊరడింపజేసి వెళ్ళిపోయి వూరిబయటున్న కొండమీద తాను సమాధిచెందువరకు అక్కడే గడిపాడు. పగలంతా ఎక్కడ్కెడొ తిరిగి రాత్రి గుట్టక్కి పడుకునేవాడు.

ఎందరెందరొ స్వాముల వద్దకు ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలనొర్చి వస్తూ వుంటారు. నిర్లక్ష్యంగా భావరహితులు వచ్చి స్వాములను గాని, దైవప్రతిమలనుగాని చూసి పోతుంటారు. దీనిని దర్శనమని అనరు. భక్తి శ్రద్ధలతో కూడిన శరనాగత భావయుక్త ఆత్మానాత్మ కలయికనే దర్శనమని అంటారు. ఇది జన్మ జన్మలకు సత్య సంకల్ప సంస్కారమవుతుంది. లక్షల్లో ఏ ఒక సద్భక్తునికో యిట్టి సదవకాశాన్ని భగవంతుడు కలుగజేస్తాడు. చిప్ప మహారాజును ఆదరించిన ఆ గౌడదంపతులు ఎంతటి పుణ్యాత్ములు. మనిషిని మనిషిలా చూడని ఆ మూర్ఖకుమారుని చర్యలకు తల్లిదండ్రుల ఆత్మ ఎంత క్షోభిల్లిందో?

దివ్య భావం నుండి దూరమై దివాళకోరుగా తిరిగిన నేను స్వామి వున్నంతకాలం ఎక్కడ కనిపించినా, మావూరికే స్వామి వచ్చినా నేను పట్టించుకోలేదు. తమ్ముడు ఎల్. ఎన్ చివరివరికి స్వామి అంటే ఎనలేని భక్తిభావం. క్యాన్సర్ వ్యాధితో బాధపడే మా అమ్మ ఆరోగ్యం బాగు కొరకు యీ స్వామిని దర్శించుకొని వేడుకునేవాడు. తమ్మునికి స్వామి దర్శనమైన క్షణం నుండే అక్కడ మా అమ్మమకు హటాత్తుగా రోగతీవ్రత తగ్గి శాంతించేది. మా అమ్మ " క్షణంలో ఎంత చల్లబడి శాంతించిందిరా! ఇలాగే వుంటే ఎంత బాగుండేదో? అని అనేది అమ్మకు రెండుసార్లు ఆపరేషన్ అయింది. రేండెళ్ళకు మించి బ్రతుకదని డాక్టర్‌గారు అన్నారు. స్వామి దయవల్ల పదేళ్ళు బ్రతికింది. వైద్యులే ఆశ్చర్యపోయారు. స్వామి కృపవల్లే వాడు కోరుకున్నట్లుగా గొప్ప ధనవంతుడైనాడు.

ఒకసారి మంత్రి అర్గులరాజారాం గారు స్వామి దర్శనం కొరకు వచ్చారు. అందరు ఎంతబ్రతిమాలినా దర్శనమివ్వక" వీడు పాపాత్ముడు నేను దర్శనమివ్వలేను. వాళ్ళకన్నా మీరేనయం. మీకు మ్రొక్కుతాను. వీడు చస్తే నీళ్ళుకూడా దొరకవు. అని భక్తులతో అన్నాడని ప్రత్యక్షసాక్షి నారాగౌడు ఆర్ముూర్‌గారు అన్నారు. ఎక్సిడెంటుతో అట్లాగే చచ్చాడు.

నేను అర్గుల గ్రామంలో వైద్యం చేస్తుండేవాన్ని 1986లో నేను లక్ష్మాపురం శివలింగయ్య గుడికి స్వామి వున్నాడని తెలిసి దర్శనం కొరకుపోయాను. స్వామి చెట్టు కొరిగి నిర్లిప్తంగా చూస్తున్నాడు. ఆ చూపు లోకాన్ని చూసే చూపుకాదు. ఎందరో వారివారి కోరికలను మహా రాజుకు నివేదిస్తున్నారు. కొందరికి తలూపి ఆమోదం తెలుపుతున్నాడు.

లేకుంటే కాదనే సూచికగా మౌనంగా వుంటున్నాడు. మళ్ళీ మళ్ళీ అడిగి బలవంత పెడితే స్వామి లేచి వేరొక స్థలంలో కూర్చుంటున్నాడు.

దైవభావంతో స్వామిని నేనేమి కొరకయే, తదేకంగా కళ్ళలోకి సూటిగా చూస్తూ వుండిపోయాను. స్వామి నాకేసి క్షణకాలం సూటిగా చూశారు. మా యిద్దరి చూపులొక్కటి అయినాయి. స్వామి దర్శననానంతరం మేం వెళ్ళిపోయాం. ఆ చూపు నన్ను పలుకరించినట్లుగా అనిపించింది. ఆనాటి నుండి నాలో మార్పువచ్చింది. నాలోని కాటిన్యం పోసాగింది. అప్పడే శిరిడీసాయిబాబ సచరిత్ర పారాయణం చేయటం. ప్రతిగురువారం ఉపవాసం వుండి పూజలు చేయడం వరుసగా జరిగిపోయాయి. పోయిన దైవసృహ కలుగటానికి నాకు యిరువదేండ్లు పట్టింది. నేను తేరుకునే లోపే స్వామి సమాధి చెందినాడు. చేతికందిన వజ్రం చేజారి పోయిందేనని నేనెంతగానో ఆవేదన చెందాను. నాది కళ్ళుండి చూడలేని గ్రుడివాని స్థితి. నా ప్రారంభంలో లేకే వారితోడి సహచర్యం నాకబ్బలేదు.

స్వామి 5.1 అడుగుల ఎత్తున్న చామనచాయ దేహం, పెరిగిన గడ్డం, తలపై నుండి వస్త్రం (దుప్పటి) దీనిపై నుండి చిప్పను బోర్లించుకొని లోకానిక పట్టనట్లుగా యోగస్థితిలో వుండేవాడు. కోరి అడిగేవారికి తలూపితే చాలు కొంగు బంగారమై తీరేవని! జరిగినవాళ్లు ఎందరో చెప్పకోగా విన్నాను.

జోసి ఆర్ముూర్ గారు స్వయంగా తనకు జరిగిన ఒక అద్భుత ఘటనొకటి శ్రీ గుర్రం గంగారాం గారితో చెప్పకున్న దివ్యలీలలను నాతో యిలా చెప్పాడు. స్వామితో కుంటా గంగారాం, జోషి మున్నగు వాళ్ళందరు కలిసి రైళ్ళో పర్లీ బైద్యనాథ్ దర్శనార్థం వెళ్ళుతున్నారు. మొదటి నుండి జోషిగారికి స్వామిపై సదభిప్రాయం లేదు. స్వామిని ఏమి తెలియని అమాయకుడనుకునేవాడు. స్వామిని ఎవరు మ్రొక్కినా మూడ నమ్మకంగా భావించేవాడు. జోషిగారు ఈ ప్రాతంలో జగమెరిగిన బ్రాహ్మణుడు కూడాను. ఈయన స్వామిని గూర్చి మనస్సులో" ఏమీ తెలియని వెర్రి వెంగలప్పను పట్టుకొని యీ గంగారాం తిరుగుతాడేం" అని అనుకున్నతం లోపే వాళ్ళున్న చోట దుర్గంధం వ్యాపించింది. అందరూ తెలిసిన తెల్లబట్టల వాళ్ళే, తెలియనివాడు ఎవరు? దోవతీనంత విప్పి చూసినారు. ఏమున్నది ఏమీ లేదు. వచ్చి కూర్చున్నారు. దుర్వాసన మళ్ళీ రాలేదు. పర్లీ చేరుకున్నారు.

గుడి ఆవరణలో స్వామి కుంట గంగారాం కూర్చొనివున్నారు. జోషిగారు దైవదర్శనంకై వెళ్ళి'క్యూ'లో నిలిచి వున్నాడు. జోషి వెనుకాలే మహారాజ్ నిలిచివున్నాడు. ఎవరో ఒక మరాఠీ భక్తుడు స్వామి పాదాలపై సాష్టాంగ పడి మ్రొక్కుతున్నాడు. ఈ ఘటనను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తన కళ్ళతో చూసిన జోషిగారు ఆలోచనలో పడిపోయినాడు. స్వామిని మ్రొక్కితే తెలియని మూడులనుకున్నాను. తెలియంది నాకా? వాళ్ళకా? శాస్త్రవాసనతో తెలుసుకోని అహంకారిని నేనే. ఈయన మహత్ముడే అనుకుంటూ శివదర్శనం చేసుకొని వచ్చాడు.

జరిగిందంతా జోషిగారు గంగారాంతో చెప్పకున్నారు. గంగారాం మాత్రం ఒప్పకొక" లేదు లేదు మహరాజ్ నా చెంతనే వున్నాడు.నీవు వచ్చేవరకు కూర్చున్నవాడు లేవనేలేదు. అని జోషితో అన్నాడు. జోషిగారికి మరీమతిపోయింది. అతనితో లేదయ్యా! స్వామి నావెనుకాలే నిలిచివున్నాడు. నాకళ్ళముందే ఆ భక్తుడు స్వామి పాదాలపైబడి మ్రొక్కినాడు''. అని జోషి అనగానే ఇది స్వామి మహిమేనని యిద్దరు అనుకొని ఆశ్చర్యపోయారు. నృసింహ సరస్వతీ స్వామి గర్వాందుల కళ్ళు తెరిపించినట్లు తేదీ ఘటన.

మహారాజ్ ఒకసారి కాలకృత్యాలకై వూరి బయటకు పోకుండా చిన్నపిల్లలా అందరి ముందు కూర్చున్నాడు. పెద్దవాళ్ళయిలా చేస్తే పిచ్చివాడని అంటారు. ఎవ్వరిని ఏదీ అడిగేవాడు కాదు. ఎవ్వరేదిచ్చినా ఎంతిచ్చినా వద్దనక తినేవాడు. మాంసం కూడ వేసినా యిది తింటున్నానే ద్యాసలేక తినేవాడు. బీడీలు ఎన్నిచ్చినా బీడిమీద బీడిత్రాగేవాడు. ఇవ్వకుంటే వూరుకునేవాడు. ఎన్నడు అడుగక పోయేవాడు. మనమైతే దానికి బానిసలమై మానుకోను ఎన్నోతంటాలు పడుతాం. నాకు సిగరెటు త్రాగే అలవాటు లేకున్నా ఎవరైనా బలవంత పెడితే త్రాగేవాన్ని యిలా నాలుగైదు నెలలకు ఎంతో అసహ్యంతో రోసి మానుదామంటే తలలోని ప్రాణం తోకలోకి వచ్చేది. 2002 నుండి దృడ సంకల్పంలో పూర్తిగా పాగత్రాగడం మానుకున్నాను. స్వామి రాత్రికొండనెక్కాడంటే అగ్గిపెట్టగాని, బీడిలుగాని తీసుక పోకపోయేవాడు కాదు. ఎవరైనా యిస్తేనే త్రాగేవాడు ఇది సమస్థితి. తినే చిప్పనే డక్కిగా మలచి కొడుతూ ఎంతో మధురంగా గొంతెత్తి పాడేవారని చూసిన వాళ్ళుచెప్పారు.

ఒకసారి తమ్ముడు ఎల్.ఎన్. చిలువేరితో కలిసి స్వామి సమాధిని దర్శించుకున్నాను. స్వామి సజీవంగా సశరీరంతో వున్న నాడే ఎందరో ఆశ్రమ నిర్మాణానికై పూనుకున్నా వద్దని వారించాడట. నేను స్వామీజి జీవిత చరిత్రను వ్రాయాలని ఎంతో ఆశపడ్డాను. ఎంత తిరిగి ప్రయత్నించినా సరియైన సమాచారం అందలేదు. సాధ్యపడక మానుకున్నాను. మహానీయుల చరిత్రలు రాయడమంటే సామాన్యంకాదు. వారి కృపలేనిదే వ్రాయటం సాధ్యంకాదని నాకభవమయింది. స్వామితో సన్నిహితంగా వున్న మోహన్ నా ప్రక్కనే ఆర్మూర్‌లో వున్నా ఎన్నిసార్లు మా యింటికి వచ్చినా చెప్పతానని అంటాడు కాని చెప్పడు. నేను యిది మనవంతులో లేదని వూరకున్నాను.

స్వామి 1986లో నాకు దర్శనమైనాక సమాధి చెందినారని తెలిసింది. స్వామి వున్నపుడు వారి సాన్నిధ్యం పొందకపోతినే అని నేను పరిపరివిధాల బాధనొందినాను. ఇప్పడైనా రాత్రి ఒకరోజు ఏకాంతంగా స్వామి సమాధిచెంత గడుపుదామనే కోరిక జనించింది. 1996 ఏప్రిల్ 25 వేసవిలో పుప్పాలపల్లి కొండవద్దకు వెళ్ళి సమాధిని దర్శించుకున్నాను. కొండెక్కిఅంతా కలయతిరిగినాను. పసులకాపరులు చెప్పిన దాన్ని బట్టి స్వామి ధ్యాన్నం చేసుకున్న స్థలంలో కొద్దిసేపు నేను ధ్యాన్నం చేసుకున్నాను. ఎదోతెలియని ఆనందం నన్నావరించింది. క్రిందికి దిగి వచ్చాను. బోరులో నీళ్ళులేవు. నేను త్రాగే నీళ్ళు తీసుకపోలేదు. పగలు 3-00 గంటల నుండి తెల్లవారే వరకు ఒక్కచుక్క నీళ్ళు త్రాగలేదు.

రాత్రి సమాధి ప్రక్కనే పడుకున్నాను. మేల్కొని వున్నంతసేపు స్వామిని స్మరిస్తూ గడిపాను. భయంనాదరిచేరదు. భగవంతుడే మన భారకుడైనపుడు భయమెందుకు? అన్యత్వ భావం లేనివాళ్ళకు భయందరిచేరదు. మేము దీనికన్న భయంకర పుట్టల మధ్యన ఉమ్మెడ శివాలయంలో పడుకున్నామే. ఇరువది నాల్గు గంటలు ఒక్కచుక్కనీళ్ళు త్రాగని నాకు ఆ వేసవిలో రాత్రి 12-00 గంటలకు విపరీతంగా మూత్రం వచ్చింది. విచిత్రమేమిటంటే రెండు ఒకేవిధమైన పరిస్థితుల్లో వేరువేరు విరుద్ధ అనుభూతులు కలుగడం దైవనుగ్రహ లీలలే.

కాలేశ్వరంలో 'మే' నెలలో గుడికి దూరానవున్న అడవిలో వుండిపోయాం. అక్కడ యిలాగే నీళ్ళు త్రాగక పగటి నుండి తెల్లవారే దాక వుండి గంగాస్నానానికి వెళ్ళుతూ మూత్రానికి పోయినాను. నాకు ఒకే ఒక్క చుక్క మూత్రం విష్కిలాంటి రంగులో వచ్చింది. ఎటువంటి మంటగాని యింకే బాధ కలుగలేదు.

స్వామిని తమ గ్రామాలకు రమ్మని ఎందరో భక్తులు ఆహ్వానించేవాళ్ళు. వాళ్ళు వెంట స్వామిని రమ్మన్నా వెళ్ళక" మీరు వెళ్ళండి నేను వస్తాను" అని వాళ్ళకన్న ముందుగ వచ్చి వుండేవాడట. స్వామి మనకన్న ముందు ఎలా వచ్చాడని ఆశ్చర్యపోయే వారట.

స్వామి అతి సన్నిహిత భక్తులతో మాట్లాడేవాడు. ఆయన ఆధ్యాత్మిక శిష్యునిగ ఎవరిని గుర్తించలేక పోవడానికి కారణం." వీళ్ళంతా స్వార్థం కొరకే నా వెంట పడుతున్నారు." అని తరచూ స్వామి అనేవారట. స్వామి ఆధ్యాత్మిక ధన సంపత్తిని ఎవ్వరికీ యిచ్చి బ్రోచలేదు. ఈ స్వామి గురువు వద్ద యింకిద్దరు దీక్ష తీసుకున్నారట. వాళ్ళిద్దరు కూడ స్వామీలా అవధూతలయినారట. స్వామిపాద ధూళితో లోకం పునీతమైంది. స్వామి యీ దాసానదాసున్ని కరుణించుగాక. తమ్ముడు ఎల్.ఎన్. చిలివేరి సమాధిమందిరం నిర్మించాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

శిరిడీ శివనేశ్వర్ మహారాజ్ :-

ఇది కలికాలం బోధగురువులకన్న బాధ గురువులే అధికంగా వున్న వీరి నుండి సద్గురు దేవున్ని ఎంచుకోవడం మాటలు కావు. శిరిడీ సాయిబాబాపై భారముంచి ఆ సాయి చూపిన దివ్యాత్మున్ని సద్గురువుగా స్వీకరిస్తానని వేసవిలో శిరిడీ చేరుకున్నాను. పదునెనిమిది రోజులు సుదీర్ఘంగా శిరిడీలో వున్ననాకు ఇద్దరు మహానుభావులతో పరిచయ భాగ్యం కలిగింది. రెండవ రోజు జానకీరాం కలీంనగర్ గారి ద్వార సాయి సంస్థాన్‌లో ముకుంద్ కాప్రేగారితో పరిచయమేర్పడింది. నాలుగవ రోజున నేను ద్వారకామాయిలో పూజారి ముకుంద్ కాప్రేతో ముచ్చటిస్తున్నాను. సాయి దర్శనంకై ఒక జటాధారి సాధువు వచ్చారు. ఆ స్వామికి తలపై జటాజూటము నిండు గడ్డం మోకాళ్ళవరకు మాసిన చిన్న గుడ్డ వుండి అయిదడుగుల ఎత్తుండి చామనచాయ కలిగివున్నాడు ఈ స్వామి. సాయిస్మృతి చిహ్నాలను దర్శించి భక్తితో ధునికి ప్రణమిల్లి వెళ్ళిపోతున్నాడు. కాప్రేగారు ఆ స్వామిని నాకు చూపుతూ " యీయనే శివనేశ్వర్ మహారాజ్ ఈ మహాత్ముడు నిత్యానంద మహర్షి గణేశ్‌పూరి గారి ప్రియ-శిష్యుడు. గురుదేవుని ఆనతిప్రకారం సాయిని సేవించుకోను శిరిడీ వచ్చేసినాడు. గురువాజ్ఞ మీరక 40దేండ్లు శిరిడీ విడిచి వెళ్ళనేలేదు. అని గురుభక్తి పారాయుని గూర్చి వివరించాడు.

పై విషయాలు తెలియక ముందు నేను యీ స్వామిని గురుస్థాన్ పరిక్రమిస్తుండగా చూశాను. అతని వేశధారణను చూసి, ఎవరో పిచ్చిసన్నాసి కావచ్చుననుకొని చులకనగా భావించాను. నిజం తెలిశాక ఈ లోకంలో ఏ ప్రాణి చిన్నదికాదు. దేనినీ చులకనగా చూడవద్దని, చూస్తే నీవూ చులకనైపోతావనే వివేకం నాలో వుదయించింది. స్వామి పాదాలపై బడి క్షమాపణ కోరాలని వెంటనేస్వామిఉన్న నివాసానికి వెళ్ళినాను. గది తలుపులు దగ్గరేసి వున్నాయి. స్వామిలేరు. శరణాగతున్నై స్వామి ద్వారానికెదురుగా సాష్టాంగపడి క్షమించుమని పదేపదే వేడుకున్నాను. మరునాడు ద్వారకామాయిలో నేను శ్రీ కాప్రేగారితో మాట్లాడుతున్నాను అంతలో స్వామీజి 'దుని' దర్శనముకై వచ్చి వెళ్ళిపోతున్నారు. కాప్రెగారు నన్ను స్వామిజీకి పరిచయం చేస్తూ " ఆంధ్రానుండి వచ్చాడు ఈ భక్తున్ని కరుణించి దీవించండి" అని వేడుకున్నాడు. స్వామిజీ ప్రసన్నులై నాతో " అందరి సర్వేశ్వరుడు ఆ సాయిబాబాయే సాయినే స్మరిస్తూ వుండు. నీకు మేలు జరుగుతుంది." అని ప్రేమతో సూచించారు. నేను స్వామిజీతో " స్వామీ! సాధు దర్శనం పాప విమోచనమని అంటారు కదా! నన్ను కరుణించండి" అని రెండు చేతులు జోడించి ప్రార్థించాను. స్వామిజీ దివ్యంగా

ప్రసన్నులై తన రెండు పాదాలు దగ్గరుంచి మ్రొక్కుకోమన్నాడు. సాయి నిత్యం కూర్చుండి భక్తులను బ్రోచిన శిలపీఠం ప్రక్కన స్వామి పాదాలపై బడి నేను సాష్టాంగ ప్రణమిల్లాను. రెండు పాదాలను మృదువుగా శృజిస్తూ,సేవిస్తూ మనసారా సేవించాను. స్వామిజీ నా భుజాలను తట్టి లేవదీస్తూ " సమయం విలువైనది బాగా శ్రమించాలి పరిక్రమణ, స్మరణ, నిరంతరం జరుగుతూనే వుండాలి సమయం వృదాచేసుకోకు, సమయం వెలకట్టలేనిది" అని అమూల్యమైన సందేశాన్నిచ్చి, నన్ను కార్యోన్ముఖున్ని చేశాడు. నా మనస్సు శాంతించింది. దివ్యానందం కలిగింది. సాయి సన్నిధిలో సాయియే ఈస్వామి రూపంలో వచ్చి నన్ను బ్రోచారనే అనుభూతి కలిగింది.

మహారాజ్ దర్శనమైన 5వ రోజుకే నాకొక యుక్తస్వప్నం వచ్చింది. అది తొల్లికొండ ఆశ్రమం. నేను ధ్యాహ్న మందిరం పైనుండి చూస్తున్నాను. గుండ్రని గదిలోపల క్రింద రక్తంతో తడిసివుంది. మంజులమ్మ నీళ్ళతో కడుగుతుంది. వాన్ని చంపి రక్తాన్ని నీళ్ళతో కడుగుచున్నదని నేననుకొని మన కుమారుడేడని గద్దించి కొట్టాబోయాను. అంతలోపే మెలకువ అయింది. ఈ స్వప్నంతో నేను కలత చెందినా, ఆ కలనాకు మేలైనదే. మొహభ్రాంతులను వదులుకోమని సూచన.

స్వామి నిగర్వి నిరాడంబరుడు. ఆశలేని గురువు ద్వంద్వతీతుడు. ఎందరెందరో ధనవంతులు అన్ని హంగులతో చక్కని ఆశ్రమం నిర్మిస్తామని తమ గ్రామానికి రమ్మని ఎంత ప్రదేయపడిన, స్వామి చలించక నలుబదేండ్లు శిరిడీ విడిచి బయట పాదం మొపని దీపకునిగా శ్రేష్ఠ శిష్యుడు. దీనిని బట్టి అతని గురువాక్కాలన, దీక్షపట్టుదల, విదేయత అంచంచలమైనదని అద్వితీయమైనదని తెలుస్తునే వుంది.

శిరిడీవచ్చిన క్రొత్తలో స్వామికి ఎన్నో కష్టాలు వచ్చిపడినాయి. వీటన్నింటిని స్వామి పరీక్షలనే భావించాడు. స్వామి పట్టుదలకు సాయి ముచ్చటపడి 'సాయి' సంతుష్టులయినారు. నాటినుండి సాయి సంస్థాన్‌వారు స్వామీజిని దైవంగా భావించి ఆదరించారు. స్వామికి ఒకగదిని గురుస్థాన్ ప్రక్కకు యిచ్చారు. బాబాకు పగలు నివేదించే నైవేద్యాన్ని స్వామికి బిక్షనిచ్చేవారు. రాత్రి 10-00 ధునిలో కొబ్బరి కాయలు వేయించేవారు. ఇలా స్వామి సమాధి చెందేవరకు కొనసాగింది.

స్వామిజీ వద్దన్న వినకుండ భక్తులు డబ్బులు యిస్తే, వెంటనే ఆ డబ్బులతో కొబ్బరికాయలను కొని సాయికి సమర్పించుకొనేవాడు. ఎవరితోను పాదాభివందనం చేయించుకోను యిష్టపడక "సాయిబాబే అందరిదైవం సాయికే మ్రొక్కండి" అని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సలహాలిచ్చేవాడు. బలవంతంగా మ్రొక్కాలని చూస్తే కోప్పడే వాడు.

స్వామీజీ సాయిబాబాకు ప్రీతిపాత్రమైన పనులనే చేసేవారు. నిత్యం చావడిలో రాత్రి 8-00 గంటలకు ఎవరు వచ్చినా రాకున్నా తాలయుక్తంగా భజనచేసేవారు. గురుస్థాన్‌కు నిత్యం పరిక్రమించడం, ధునిని చావడి, నందదీపాలను భక్తితో దర్శించకునేవారు.

నేను శిరిడీ వెళ్ళిన ప్రతిసారి భక్తితో స్వామిని దర్శించుకొని దీవెనలు పొందేవాన్ని. నేను రెండేళ్ళవరకు శిరిడీ వెళ్ళలేక పోయాను. 1996 ఫిబ్రవరిలో స్వామి శివైక్యం చెందారు. స్వామికి వైద్యం చేయించినా ఆరోగ్యంకుదుట పడలేదు. స్వామి శిష్యులతో నేను సామాన్యున్ని సాయి సేవకున్ని సాధువును కాదు. సమాధి చేయవద్దు దహనం చేస్తేచాలు" అని వినమ్రంగా పలికాడట.

సాధువై కూడ యింతటి వినయ విదేయతుల గల నిగర్వులు కోటికొక్కరే వుంటారు. సద్గురు దేవ జగద్గురువులకు ఆత్మ సమర్పణ చేసుకున్న దన్యాత్ములు ఈ అద్వితీయ దివ్యాత్మ స్వరూపులకు యీ దాసుని శతకోటి సాష్టాంగ వందనాలు. 2016లో స్వామి సమాధి మందిరాన్ని దర్శించుకున్నాను.

రాంప్రియ మహారాజ్ - సారంగపూర్ :-

ఈ స్వామి యుపి నుండి వచ్చాడు. ఆర్మూర్ సిద్ధులగుట్టమీద చాలా ఏండ్లు వున్నాడు. గుట్టమీద శ్రీరాముని గుడి కట్టించి చాలా అభివృద్ధి చేయించాడు. స్వామిపై కొందరు నిందలు మోపి ఇక్కడి నుండి వెళ్ళగొట్టినారు. 1980లో నిజామాబాద్ ప్రక్కన గల సారంగపూర్‌కు తరలిపోయి ఆశ్రమం నిర్మించుకున్నాడు.

మేము యీ స్వామిని 1988లో స్వామిని దర్శించుకున్నాం. స్వామి ఆశ్రమంలో నాల్గుదిక్కుల నాల్గు బావులను త్రవ్వించాడు. వాస్తురిత్యా యీశాన్యం తప్ప తక్కిన మూడు దిక్కుల బావులు నిషేదం. నాలగు దిక్కుల నాల్గు ద్వారాలు శ్రేష్టమైనట్లుగా నాల్గు మూలలకు నాల్గు బావులు వుండవచ్చెమో? నాకు తెలియదు. మాతాజీ ఆశ్రమం వాస్తుకు పూర్తిగా విరుద్ధంగా వున్నది. దివ్యాత్ముల ముందు వాస్తు దిగదుడుపేనని తోచుచున్నది. మేం పోయి కూర్చున్న కొద్ది సేపటికే మా చిన్నక్క ఎల్లాగౌడ్ అక్కడికి వచ్చారు.

కొందరు స్త్రీలు స్వామికి మ్రొక్కబోతే వద్దని " ముందు మీ భర్తలకు మ్రొక్కాలి. భర్తైవం నిత్యం మొక్కుతుండాలి. అని భర్తల పాదాలను మ్రొక్కించాడు. కొందరు సర్కసు చూడవచ్చామని అనగానే కోపంతో " హోహో" సర్కసా అందులో వున్న ఆడవాళ్ళను

చూడటానికి అని ఎగతాలి చేస్తూ తిట్టాడు.

స్వామికి వేలకు వేలు ధనమిచ్చే భక్తులున్నారు. స్వామి శ్రీరాముని గుడిని నిర్మించారు. మంచి తప: సంపన్నుడే కాని ముక్కోపి గోసంరక్షణ అంటే ప్రాణం, ప్రతి ఏడాది ఘనంగా యాగం చేస్తాడు. మాతో ప్రేమగా మాట్లాడినాడు. స్వామి మీరు ఎక్కడి నుండి వచ్చారు. ఏం పనిమీద వచ్చారని మమ్మల్ని అడిగి తెలుసుకున్నారు. మీ దర్శనమయ్యాక సర్కస్ చూద్దామని వచ్చామని సత్యమే చెప్పాం. మమ్మల్ని స్వామి సంతోషంతో దీవించారు. స్వాములు మనుషుల అంతరంగాలను ఎరుగుదురు. ఎవరినెల చూడాలో వారికి తెలుసు.

కుక్కల గుట్ట పెర్మిట్ స్వామి రాంప్రియ మహారాజ్‌ను తనగురువుగా స్వీకరించాలని సారంగపూర్ వెళ్ళినాడు.

స్వామి యితని సంస్కారాన్ని గుర్తేరిగే "దీక్షనీకేందుకురా! భక్తితో ఏరాయికి బొట్టుపెట్టి మ్రొక్కినా సత్యమైనిలుస్తుంది. నీవనుకున్నది జరుగుతుంది. ఎవరి దగ్గర దీక్ష తీసుకున్నా నీకు బాధలు తప్పవు తల్లిదండ్రులకు సేవచేస్తూ భార్యపిల్లలను చక్కగా చూసుకుంటూ సత్యంగా నడుచుకోవడమే వుత్తమదీక్ష. ఇలా నడిచినవారికి ఏ దీక్షలవసరంలేదు. అని చక్కని బోధ చేశాడు.

కుక్కలగుట్ట స్వామి తనువుపదేశం కొరకే వచ్చానని పట్టుబట్టినాడు. స్వామి అతనితో నావద్ద పన్నెండేళ్ళుండి సేవ చేయగలవా? అయితేవుండు అని అన్నాడు. పట్టుదలగా వచ్చిన శిష్యుడు సేవంటే జంకి పారిపోవడం దేనికి? దిగజారుడు స్వభావం అంటే యిదే. స్వామీ! మీరేకదా! భార్యపిల్లలను విడువద్దన్నారు. మీ ఆశీస్సులతో యిదేపాటిస్తాను. అని దీవెనలు పొంది తిరిగి వచ్చేశాడు. స్వామి యితనికేది వుచితమో అదే ప్రసాదించారు. ఈ కలికాలంలో వచ్చిన వాన్ని వదులుకుంటారా! ఇంకా యింటింటికి వెళ్ళి మాయమాటలు చెప్పి దీక్షలివ్వజూడరూ! సత్యాత్ములేయిలా సున్నితంగా నిరాకరిస్తారు. నందిపేట రామచంద్రంకు కూడ కుమ్మరి సిద్దప్పయిలాగే నిరాకరించారు. ఈ కుక్కల గుట్ట స్వామి ఒకరోజు మాయింటికి వచ్చి యిదంతా చెప్పకొని అయ్యో! నాకు గురువు లేకపోయేనే అని బాధపడుతూ నన్ను సలహా అడిగాడు. ధర్మం సూక్ష్మమైయింది. దానిని గుర్తించిన వాడే వివేకి. అంత పట్టుదలగా వెళ్ళినావు. నీ భక్తికి మెచ్చి నీకేది వుచితమో అదే ప్రసాదించాడు. ఆయనే నీ గురువు. భావమే గొప్పది కదా! స్వామి మాటలకు విలువనిచ్చి తూచాతప్పక పాటించుటే గురుదక్షిణ ఇంతటి సద్గురుడు లభిస్తాడా? నీవెంతటి ధన్యుడవు. ఏడాది కొకసారైనా సారంగపూర్ వెళ్ళి భక్తితో నీకు తోచిన గురు దక్షిణ సమర్పించి దీవెనలు పొంది రావాలి. గొప్పమేలు జరుగుతుంది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అని ఈ దాసుడు తోచిన సలహాయిచ్చాడు. ఆయన తలూపి సమ్మతి తెలిపాడు కాని పాటించే మనిషిగా నాకనిపించలేదు.

మళ్ళీ ఏడాది గడిచాక కుక్కలగుట్టస్వామి మా యింటికి వచ్చి పన్నేండేళ్ళు గడిచిపోయాయి. పోయి దీక్ష తీసుకోనా! తీసుకుంటే నన్ను అక్కడే వుండమంటాడెమో ననేభయం అని అన్నాడు. నేను ఆయనతో " గురువాజ్ఞ పాటించడానికి ఎందుకు భయం" అని అన్నాను. అతనికి వైద్యప్రచారం చేయాలనే కోరికున్నదట అందుకే భయమని అన్నాడు. నీకు గురువే ప్రధానం కాని యివి ప్రధానంకావు" అని సత్యం చెప్పినా అతని చెవికెక్కలేదు. అందుకే నీకోరిక బలమైంది అది తీర్చుకున్నాకే గురువు గూర్చి ఆలోచించన్నాను. అతడు తెగ సంతోషపడి పోయాడు. స్థితిలో లేనివాళ్ళ స్థితి యిలాగే వుంటుంది. గురువు కావాలిగాని గురుసేవవద్దు. గురుకృపకు ఎలాపాత్రులవుతారు.

మళ్ళీ కొన్ని దినాలకు ఈ కుక్కల గుట్టస్వామి తనురాసిన "కుక్కలగుట్ట చరిత్ర" కు పీఠిక వ్రాయుమని వచ్చాడు. వ్రాసి యిచ్చాను. పుస్తకం పూర్తియైన తరువాత చూస్తే గణపతి సచ్చితానంద బెంగుళూరుగారిని తన గురువుగా పేర్కొన్నాడు. నేనతనిని మొదటి గురువు సంగతేమిటని అడిగినాను. ఇప్పుడు ఆయనకాదు గురువు ఈయననే గరువనుకుంటున్నానని అన్నాడు. నాకాశ్చర్యంవేసింది. స్థిమితం లేని వాళ్ళ పనులు యిలాగే వుంటాయి. వీళ్ళేం స్వాములో? ఆ తరువాత కొన్ని దినాలకే రాంప్రియ మహారాజ్ గారు సమాధి చెందారు.

యోగిని మాణిక్యమ్మ -యానగొంది :-

శ్రీ శబరీమాత కరుణరనామృతం గ్రంథముద్రణకై హైదరాబాదు వెళ్ళినపుడు మాణిక్యమ్మ శిష్యుడు శ్రీ శబరీమాతకు భక్తుడైన పి. పెంటయ్య హైదరాబాద్ గారిని కలుసుకున్నపుడు మానిక్యమ్మ జీవిత చరిత్ర ఇచ్చాడు. ఈ గ్రంథపారాయణంతో అమ్మను ఎప్పుడు దర్శించుకోవాలానే కుతుహలం పెరిగింది. యానగొంది ఎలావెళ్ళడమాని ఆలోచించుస్తున్న నాకు తమ్ముని నుండి అమ్మ వద్దకు వెళ్ళుదాం రామ్మని పిలుపువచ్చింది. నన్ను కష్టపెట్టకుండా భగవంతుడు నా సత్యసంకల్పాలను నెరవేరుస్తూనే వున్నాడు.

తేది. 06-01-01 రోజున తమ్మునితో కలిసి హైదరాబాద్ నుండి ప్రయాణమై తెల్లవారే సరికి యానగొంది చేరుకున్నాను. తమ్ముడు మొదటి దర్శనంలో మాంసం తిననని అమ్మకు మాటివ్వడంతో అమ్మప్రత్యేక దర్శనమిచ్చారు. కాని మాటతప్పి యిప్పుడు తింటున్నాడు. అమ్మ శిష్యుడు జ్ఞానేశ్వర్ ప్రత్యేక దర్శనమివ్వమని అమ్మనడుగగా " అతడు మాంసం తింటున్నాడా? అని అడిగింది. మిత్రుని రక్షించ తింటలేడని అమ్మతో అబద్దమాడినాడు.

అయినా అమ్మ దర్శన మివ్వక నిరాకరించింది. సత్యం అగ్నిలాంటిది. సూక్ష్మమైనది. సత్యాత్ముల ముందు మన మాయమాటలు సాగుతాయా? అందుకే యిట్టి వారికి సాధకులు ఆమడదూరంలో వుండాలని అంటారు. ఇది యీ జన్మకు వాళ్ళకర్థంకాదు.

మాణిక్యమ్మగారు దర్శనం కొరకు ఏర్పరచిన ప్రత్యేక భవనం పైకి ఎవరిసాయం లేకుండ నడిచివచ్చి దర్శనమిచ్చారు. ఏండ్లకొద్ది ఏమీ తినని వీళ్ళకు ఆ శక్తి ఎక్కడినుండి వస్తుందో? అందుకే శక్తిస్వరూపిని అని అంటారేమో? అమ్మ అనుకున్నట్లే త్రిశూల ధారియై పార్వతీదేవి రూపంలో ప్రసన్నంగా దర్శనమిచ్చారు. శేషశయన ఆసనంపై మాతాజీ కొద్దిసేపు కూర్చొని చేయ్యేత్తి అందరిని దీవించారు. పావనమూర్తిని మా కళ్ళతో పానం చేశాం. ఫోటోలు తీసుకున్నాం. అమ్మగారు శ్రీ శబరీమాత కన్న కొద్దిగా ఎత్తుండి చామనచాయ, కోలముఖంతో సన్నగా వున్నారు.

మాణిక్యమ్మ ఏబదేండ్లనుండి కనీసం నీళ్ళుకూడ త్రాగడంలేదని ప్రతీతి. మాతాజీ సమాధి మందిరాన్ని నిర్మిస్తున్నారు. మాతాజీ ఎక్కువకాలం వుండరేమేననిపిస్తుంది. మాతాజీ 'వుమిని' పరిశోధనల నిమిత్తం విదేశీయులకు అనుమతించారు. కొండపైన ఆలయాలు, విడిది భవనాలేకాక కావలసినంత ఖాళీ స్థలం కూడ వున్నది. ఆశ్రమానికి ఏబది ఎకరాల పంటభూములున్నాయి. ఉచిత అన్నదానం నిత్యం జరుగుతూనే వుంది. మాతాజీ భక్తులతో " చెలిమెలో నీళ్ళు తోడుతూవుంటె వెంటదివెంట వూరుతూవుంటాయి. పాడుకావు. అంటే యీ సంపదలన్నీ భగవంతుడే యిచ్చాడు. యదార్థంగా మనమిచ్చు కోవటంలో సంకుచితమెందుకు యీచేత్తోయిస్తూవుంటే ఆచేత్తో భగవంతుడిస్తూ పోతాడని అర్థం.

అమ్మను ప్రత్యేకంగా దర్శించి మాట్లాడాలంటే తెల్లని వస్త్రాలు ధరించాలి. మధ్యంమాంసం ముట్టుకోవద్దు. అమ్మ దర్శనంకై అమ్మ శిష్యుడు పెంటయ్య కూడ కాకతాలీయంగా వచ్చాడు. ఇతడు యిద్దరమ్మలది వేరువేరు తత్వమని శ్రీ శబరీమాతది దయాసముద్రమని కొనియాడినాడు. అంతా భగవతేచ్ఛ అని భావించే వాళ్ళకు బ్రమలు తొలుగుతాయి. మహనీయుల కృప ఒక్కదినంలో పొంద గలిగేదికాదు. ఎన్నో ఏండ్ల తరబడి సేవచేస్తూ పోతుంటే వారికృపకు పాత్రులమవుతాం. ఎవరికి సేవచేసినా అది భగవంతునికే చెందుతుంది. ఆయన మనకేది వుచితమో అదేప్రసాదిస్తారు. పొంది కృతార్థులగుదురుగాక. రెండవసారి నేను జూన్ 2008లో మాణిక్యమ్మను దర్శించుకున్నాను. అమ్మ శిష్యురాలు నిష్టాగరిష్టులైన సాదమ్మను కూడ దర్శించుకున్నాను. అమ్మ 2020లో సమాధి చెందింది.

మరణాన్ని శాసించిన మహనీయుడు

కోమన్‌పల్లి గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాదు జిల్లాలో పాట్టవర్తి గంగారాం - గంగుబాయిలకు రెండోసంతానంగా జన్మించాడు రాములు. ముంబాయిలోని వర్లీ అంతట రామాసేట్‌గా సుపరిచితుడీయన. అపరిగ్రహణాన్నే జీవితవ్రతంగా పాటించిన ధీరుడు. సత్యవంతుడు, వీరుడు. భూత భవిష్యత్తుల నెరిగిన మహానుభావుడు. దుర్వాసునిలా శుద్ధసాత్వీక అహంకారి.

మాంస భోజనప్రియుడు చైన్‌డ్రింకర్, చైన్‌స్మోకర్ రోజూ పది డబ్బాల బర్కిలి సిగరేట్లు కాల్చిత్రాగేవాడు. దినమంతా త్రాగుతూనే వుండేవాడు. ఇంటా బయటా అందరికి త్రాగుబోతుగానే తెలుసుకాని అతనిలో దాగివున్న దివ్యత్వం ఎవరికీ తెలియదు. మరణాన్ని శాసించిన చివరి గడియలోనే కొందరికి యీయనంటే ఏమిటో తెలిసి వచ్చింది. బేధంలేక సమస్థితి నున్న త్రాగేవాళ్ళందరు ఆనందం కొరకో దు:ఖం తాలలేకనో త్రాగుతారు.ఇవేమి పట్టించుకోక సదాశివునిలా గరళం త్రాగుతూనే వుండేవాడు. ఈయనను లోకం త్రాగుబోతనే అన్నది. అయినా 65 ఏండ్లు ఏ చిన్న నలత లేకుండా దృడంగా వజ్రకాయంగా జీవించి వుండటం ఆయనకే చెల్లింది.

ఎంతటి మంచివారికైనా పూర్వ సంస్కార బలంవల్ల కొన్ని అవగుణాలు వుండి వుంటాయి. మనకు అవిప్రధానంకావు. మహత్తుగలవారి మాననీయత మంచితనమే ప్రధానం. వారి దివ్యత్వం ముఖ్యం కావున చెడును వదిలి మంచినే స్వీకరించాలి. నిత్యం మత్తులో మునిగి తన కుటుంబానికి కొంత యిబ్బంది కలిగించి వుండవచ్చును. అంతేకాని యితరులకెన్నడు అతని వల్ల ఏ యిబ్బంది కలుగలేదు. సరికదా బయటివాళ్ళకితడు ప్రియుడు. అతడు ఎక్కడున్నాత్రాగేవి, తినేవి పుష్కలంగా లభిస్తాయి. అతన్ని ఆశ్రయించి శరణన్నవాళ్ళకు శక్తికిమించిన మేలు చేయచూసేవాడు.

ఈయనకు మా అక్కరాధమ్మనిచ్చి పేళ్ళిచేశారు. అప్పుడు నేను ఎనిమిదేళ్ళ బాలున్ని మా బావగారు మాయింటి కచ్చాడంటే మాకు పండగే. వేసవి సేలవుల్లో నేను బొంబాయి వెళ్ళి గడిపేవాన్ని. మా అక్క సౌమ్యురాలు దయగల్లది.బావగారు మత్తులో తిట్టినా అందులో పరమార్థం దాగివుండేది. ఎంతటి అపరిచితులైనా క్షణంలో వాళ్ళ అంతరంగాలను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పసిగట్టగల చతురుడు. సూక్ష్మ బుద్ధిగల కుశలుడు. ఈయనకు క్రోధలోభులన్నా చిరాకు. అసత్యవాదులన్నా మహాకోపం. సతంకై ప్రాణమిచ్చేవాడు. టక్కరుల ప్రాణాలు తీయవెనుకాడనివాడు. ఎంతటి వ్యతిరేఖత వున్నా క్షణంలో అన్నింటిని మరిచి ప్రేమనందించేవాడు.

మా బావగారిని నేను గొప్పవాడని అనుకున్నా , అతని విపరీత ప్రవర్తనను బట్టి అపార్థంచేసుకొని వ్యతిరేకించేవాన్ని. నేను మొండిఘటాన్ని నాకు తప్పనిపిస్తే ఎంతటివాళ్ళనైనా ఎదిరిస్తాను. అందుకే నాకు విరోధులెక్కువ. మా బావగారికి యింటాబయట అందరు భయపడేవారు. మానాన్న, నేను మాత్రమే మా బావగారిని ఎదిరించేవాళ్ళం. ఆయనంటే యిష్టతగాని, అయిష్టతగాని వుండేవికావు. అయినా అతడంటే నాకు వల్లమాలినప్రేముండేది. ఇతనిని నేనర్థం చేసుకోవటానికి నలువదేండ్లు పట్టింది.

బావగారు మా నాన్నతో కొట్లాడి మాటమాట అనుకొని కోపంతో వెళ్ళిపోయేవాడు. మేము పిలువకున్నా మళ్ళీ ఆయనే బేధంలేకుండ మా యింటికి వచ్చి మా నాన్నతో ఎప్పటిలాగ వుండేవాడు.ఇదినన్నాశ్చర్యపరిచేది. అంటే గతం మరిచి ఎప్పుడు వర్తమానంలోనే వుంటాడన్నమాట. డబ్బును నీళ్ళలా ఖర్చు చేసేవాడు. అతడు వున్ననాడైనా లేనినాడైనా ఎప్పుడు ఒకేలాగుండేవాడు. అతను డబ్బును ఆపితే లక్షాధికారి అయ్యేవాడు రేపటిగూర్చి ఆలోచించని యదార్థుడు. దు:ఖమెరుగని ఆనందమయుడు. నన్ను క్షమింతురుగాక పాగడ్తలంటే నాకు గిట్టదు. యితరుల బాధలను చూసి దు:ఖించిన దయగల్ల హృదయం ఆయనది. బాగా త్రాగి వున్నప్పుడు తత్వ్వచింతన చేసేవాడు. ఇతనిది సాక్రటీస్ తత్వం. ఎదుటి వాళ్ళనుండి నిజాన్ని బయటికి తీయ ప్రశ్నలమీద ప్రశ్నలు వేసేవాడు. ప్రశ్నలతో విసిరిపోయి తత్వం తెలియని వీళ్ళందరు త్రాగివున్న వదరుబోతుగానే భావించి తప్పుకోజూసేవారు.

ఎవరిని ఏదీ ఆశించక తీర్పుచెప్పతాడని యిరుపక్షాలవాళ్ళతనిని ఆశ్రయించేవారు. ఇరు పక్షాలను రహస్యంగా విచారించి సత్యాన్ని గ్రహించి సూక్ష్మబుద్ధితో న్యాయం చెప్పేవాడు. తీర్పుకొరకు వచ్చిన వాళ్ళు తెచ్చింది త్రాగక వాళ్ళకు పోసి తను త్రాగేవాడు.

బావగారికి తన యిల్లే స్వర్గం. ఎవరింటికి వెళ్ళకపోయేవాడు. పోయి తినకపోతే వాళ్ళకు బాధనికావచ్చు. మా యింటికి మాత్రం మహా యిష్టంతో వచ్చేవాడు. తనకు యిష్టమైనన్ని దినాలు వుండేవాడు. ఇతనికి ఎరతో గాలం వేసి చేపలు పట్టడమంటే

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మహాసరదా. కోమన్‌పల్లిలోగాని, తోల్లికొండలోగాని బొంబాయినుండి వచ్చాడంటే తప్పక చేపలు పట్టేవాడు. మాయింట్లో వాళ్ళభావం చెడితే ఏమీ తినకుండ దినమంతా త్రాగుతుండేవాడు.

మహాత్ములు పలికే పలుకులు చిత్రంగా మార్గంగా వుంటాయి. నక్కలకు ఆశ కుక్కలకు బొక్కాశ. అంతాబంగారమే ఈ మాటలనే ఎక్కువగా పలికేవాడు. అందరిని ఎన్ని అన్నా, వ్యక్తిగతంగా తిట్టినా ఎవరికెట్టి బాధ అనిపించక పోయేది. కారణం శుద్ధసాత్వీక కోపమే.

బావగారు ఆశ పరుడుకాదు. కాని మానాన్నగారిని బంగారు గడియారపు గొలుసు కావాలని ఎందుకు బాధపెట్టినట్లు? అత్తగారి సొమ్ముకొరకు ఆశపడటం తప్పకాదు కావాలని బలవంతపెట్టరాదు. ఇది ప్రారబ్దబలమే. మా నాన్న చేయించి యిచ్చిన బంగారు గొలుసును కొన్ని దినాలకే తాకట్టు పెట్టుకున్నాడు. ఎందరికో న్యాయం చేప్పే బావగారు బంధువుల విషయంలో ఎటూ చెప్పక మౌనం వహించేవాడు. ఎందుకిలాని ఆశ్చర్యం వేసేది. నా విషయంలో మాత్రం చివరి అవసానకాలంలో పట్టువదలక తీర్పును రాబట్టుకున్నాను.

ఈయన తన స్వంత డబ్బులతో నాగమందిరాన్ని తొల్లికొండ ఆశ్రమంలో నిర్మించి, వెండి నాగేంద్రం చేయించి ప్రతిష్ఠ చేయించినాడు. ఈ ఆశ్రమంలోనే దత్తాత్రేయ మందిరంకై డబ్బులు ప్రోగుచేసి కట్టించాడు. ఈ భూమి మీదికి వచ్చినందుకు తనసంపాదనలో 10% దానధర్మాలకు వుపయోగించాలని కుమారుడు సత్యనారయణకు సలహానిచ్చాడు. ఒక మరాఠ వృద్ధ దీనునికి బ్రతికి వున్నని దినాలు టీ డబల్‌రోటి యిప్పించాడు. ఒక అనాథ వృద్ధురాలుకు హోటల్‌లో నిత్యం ఆహారం యిప్పించే ఏర్పాటు చేసినాడు. తన దృష్టిలో పడిన దీనులను ఆదుకున్న సంధర్భాలు కోకొల్లలు. బాగా త్రాగి వున్నపుడు తత్వ చింతన చేస్తూ, ప్రతి మనిషిలో పరమాత్ముడు వుంటే పాపాలు ఎందుకు చేస్తున్నారు? ఇది ఎప్పుడు ప్రశ్నించే ప్రశ్న. పరమాత్ముని సిగ్గులేదా నాటకమాడుతున్నావా? చెప్ప" అని ప్రశ్నించేవాడు మళ్ళీ గంభీరంగా "నేను తిట్టగలను. మీరు నాలా తిట్టలేరు. మీకది సాధ్యంకాదు" అని అనేవాడు. లోకులివి త్రాగుబోతు వాగుడు మాటలగానే భావించేవారు.

ప్రొద్దున మాట పెగులదు. పెగ్గుపడుతూ పోతుంటే వేదాంతం వచ్చేది. అందులో ఎంతో అర్థం దాగి వుండేది. జగన్మాతను భార్యగా ఆరాధించేవాళ్ళు యీలోకంలోగాని పరలోకంలోగాని ఎవరూలేరు. ఒక్క శివునికే అదిసాధ్యమయింది. శివునంతటి ధీరుడు మా

బావగారు ఆయనతోడి సహచర్యం నా అదృష్టమే. రామకృష్ణ పరమహంస తన జీవిత చరిత్రలో జగన్మాతను తల్లిగాను, భార్యగాను ఆరాధించవచ్చని అన్నాడు. కాని తల్లిగసేవించుట ఎంతో సులభమని, భార్యగా సేవించడం బహుకష్టమని తెలియజేశాడు అతడు అందుకే ధీమాగా జగన్మాతను నేను తిట్టగలనని ఆయన అనేవాడు.

త్రాగుబోతు భర్తల బాధలు ఎలా వుంటాయే లోకానికి తెలుసు. వాళ్ళందరు స్థితిలో లేక ఆపనులు చేస్తారు. ఇక్కడ మా బావగారు స్థితి నుండి ఆమెను బాధించాడు. ఎన్నెన్ని రాత్రిలు జీవితకాలంలో నిద్రలులేక గడిపిందో లెక్కకట్టలేం. ఆమె ఎన్నడూ ఏ విషయం మాతో చెప్పకోలేదు. చిన్న తప్పకే ఓపికలేక సంసారాలు పాడుచేసుకునే లోకమిది. దెబ్బలాడుకోనడం ఒకసారి రెండు సార్లు చూస్తాం. అలా కాదేనలువదేండ్లు నిత్యం వేగడం ఏ భార్యకు సాధ్యం? అది మా అక్కకే సాధ్యమైంది. ఆమెకు భూమికున్నంత ఓపిక. ఎప్పుడు కూడా వారి మధ్యనున్న విషయాలు మాకు తెలియకుండా జాగ్రత్తపడేది. మా అక్కగారు ఎవరితోను చెప్పకునేదికాదు. ఇంతటి ఓరిమిగల తల్లిని నాజీవితంలో చూసి ఎరుగను. ఆమె వుత్తములలో వుత్తమోత్తమైనది.

ఎంతో ఓరిమి వహించిన యీ తల్లిస్థితి నుండలేకపోయింది. ఇది యీమె దురదృష్టమే. స్థితినుండి భర్తే సర్వస్వంగా భావిస్తే అనసూయ మాత అంతటి దైవ స్వరూపురాలయ్యేది. బాధలను భరించక ఆమె మనస్సులో తిట్టుకున్నది. తిరోగమనం పాలైయింది. ఎన్నడు భర్తకు ఎదురాడని యీమె భర్తే దైవంగా ఆత్మసమర్పణ తోడి ప్రేమగా స్వీకరించలేకపోయింది. ఇన్ని బాధలు భరిస్తున్న మా అక్కకు ఎందుకు వున్నస్థితి కలుగడం లేదని నేనునుకునేవాన్ని. యీమె తప్పక మనస్సులో బావగారిని తిట్టుకొని వుండాలని నాకు తోచింది. మా అక్కను బావగారి సమధి తరువాత అడిగినాను. ఆమె నిజాన్ని ఒప్పకొంటూ "నిజమే ఆయనను మనస్సులో తిట్టుకున్ననాడు మరీ ఎక్కువగా బాధించేవాడు. అతనిమీద ప్రేమ గలిగిననాడు నన్ను మరీ ప్రేమగా చూసేవాడు. మనస్సులో తిట్టుకుంటే శాపాలు కూడ పెట్టేవాడు అలాగే జరిగేవి" అని వున్నమాటే చెప్పింది.

మా బావగారు మాఅక్కను తనంతటి గొప్పస్థితికి తేవాలని చూశాడు. కాని ఆమె ఆసంకేతాలను అందుకోలేకపోయింది. అంటే మనం ఏభావంలో వుంటే అదేభావం నిలుస్తుంది. భావం చెడకుండా చూసుకోవటం సాధకులకు అతి ముఖ్యమైనది.

సత్యవంతుడు సమదృష్టి కలవాడైన బావగారికి ప్రస్తుతకాల అసత్య గురువులన్నా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సాధువేశగాల్లన్నా మంట ఇతని ముందు వీళ్ళగూర్చి ప్రస్తావించినా తిట్టేవాడు. తన తన జీవిత కాలంలో తన గురుదేవులకు తప్ప ఎవరికి వంగి నమస్కరించని యీ మహానుభావుడు శ్రీ శబరీమాతకు దాసుడై పాదభివందనం చేయుటేకాక పాదతీర్థం ప్రేమతో గ్రోలినాడు. అమ్మ కేసిట్ విన్నంతనే దివ్యోన్మత్తుడై అమ్మను దర్శించుకోని జీవితం వ్యర్థమని మిత్రులతో కలిసి అమ్మవద్దకు వెళ్ళాడు. ఎవరితోను మాట్లాడని అమ్మ యీయనను ప్రత్యేకంగా పలుకరించి పులకరింపజేసింది. అమ్మనేనే జగన్మాతనే అనుభూతిని కలిగించింది ఇద్దరి ఆత్మానాత్మ కలయికతో ఆనందం వెల్లివిరిసింది.

ఇంటికి వచ్చిన నాటినుండి అమ్మపాటలువింటూ తన్మయుడవుతున్నాడు. కొన్ని దినాలు అమ్మేలోకంగా మునిగి తేలియాడాడు. ఒకరోజు అతడు నాతో " అమ్మను నీవేమనుకుంటున్నావురా! అమ్మంటే అమ్మే జగన్మాత" అని అమ్మ దివ్యాత్వాన్ని లోకానికి చాటిన పుణ్యాత్ముడు. చూసినంతనే విన్నంతనే గుర్తించటం మాంబోట్లకు సాధ్యమా?

నిత్యం మత్తులో మునిగివుండే బావగారు హటాత్తుగా 6నెలలు త్రాగుడు మానేశాడు. నేను " యీ త్రాగుడు మానటానికి అమ్మప్రభావం ఏమైన వున్నదా" అని అడిగినాను. వారు అవును అమ్మ ప్రభావం బాగా పనిచేసింది. అందుకే యీ త్రాగుడు మానగలిగాను అని అన్నాడు. శిరిడీ వెళ్ళివచ్చిన నాటినుండి త్రాగుడు మానుకున్నాడట శిరిడీసాయిబాబ అంటే కూడ వీరికి ఎనలేని భక్తిశ్రద్ధలు.

రామాసేట్ కోమన్‌పల్లి వచ్చాడంటే త్రాగుబోతులకు పండగే పండగ. కుక్కలకు బొక్కాశ కదా! ఈ గల్లా ముసురుకునేవారు తిట్టినా పోరు. త్రాగుమని బావగారిని బలవంత పెట్టినారు. మళ్ళీ త్రాగటం మొదలిడినాడు ఒకరోజు బావగారితో " కలలో కూడ జరుగని దాన్ని నిజంచేసి చూపావు. నీ జీవితంలోనే యిది గొప్ప విజయం ఇలా ఎందుకు చేశావు? " అని బాధతో అడిగాను. ఆ అచలుడు " ఇందులో ఏమున్నది? ఇదేమంత సమస్యయా? అనుకుంటే క్షణంలో మానగలను" అని అతిసునాయసంగా అంటూ వుంటే నామతిపోయింది. అతడెంతటి గొప్పయోగియో యిప్పడర్థమయింది. నాకు పట్టరానంత ఆనందం కలిగింది. బావగారు అప్పడపుడు మీ అన్నదమ్ముల మధ్యన నేను శ్రీ కృష్ణున్ని అనేవాడు. యోగేశ్వరుడే మా బావగారని నాకు యిన్నేళ్ళకు అర్థమయింది.

ఇతడు సామాన్యుడు కాదు. ఒక్కకన్నులేకున్నా అంతర్నేత్రములు గల సూక్ష్మగ్రాహి. నిత్యం మత్తులో వున్నా తొనకని నిండుకుండ. నిండుకుండను గంగాలో ముంచినా కుండలోని "కల్లు" గంగలోకి గంగలోని నీళ్ళు కుండలోకి రానట్లుగా త్రాగివున్నా త్రాగినట్లే

నిత్య మృష్టాన్న భోజనుడు సదావుపవాసి అని దత్తున్ని అన్నట్లుగా లేదూ! యితని వ్యవహారం ఈమాటంటే మావాళ్ళు నన్ను ఎగతాలి చేశారు. దీనితో యీయన త్రాగుబోతు కాడని, నిత్యం స్థితిలో నున్న దివ్యానుభూతుడని తెలుసుకోగలిగాను. వారిపై నాకింకా దైవభావం ద్విగుణీకృతమయింది.

బావగారికి నేనంటే ఎంతో ప్రేమ నాపై అచంచలసద్భావం కూడాను. నాముందు గాని వెనకగాని ఎప్పడొకే రకంగా నన్నెంతో మెచ్చుకునేవాడు. 1992నుండి ఏకభుక్తాన్ని పాటిస్తున్నాను. నేను తిండిపోతునని వీరికి తెలుసు. నన్ను నిశితంగా పరిశీలించాడు. నా మార్పుకు ఆశ్చర్యపడినాడు. ఆనందపడ్డాడు. ఈ ఆనందాన్ని నాతో వెంటనే ప్రకటించలేదు. నా కొరకు ముంబాయి నుండి బాదాం పప్పు తెచ్చి వుంచేవాడు. నేను కోమన్‌పల్లికి వెళ్ళినపుడు నాకవి పెట్టేవాడు. నేను తినక వద్దని వారిస్తే బావగారు కోప్పడి నీకేంతెలుసు తిను. ఇవితిని తీరాలి " అని నన్ను బలవంత పెట్టేవాడు. వారి ప్రేమను కాదనలేక అతి స్వల్పంగా తినేవాన్ని ఏకభుక్తం అంటే ఓకేసారి తినాలి. మధ్య మధ్యలో ఎవరేదిచ్చిన తినకూడదు. అతని సునిషిత బుద్ధికి నేను చకితుమైనాను. ఇది చలువ చేస్తుంది. బాదాం పప్పగాని నూనెగాని యోగానికి మంచిది.

నేను దీక్ష తీసుకున్నాక మొదటిసారి తేది.29-06-98న సాయం సంధ్యవేళకు కోమన్‌పల్లికి చేరుకున్నాను. బావగారిని దర్శించుకొని పాదాభివందనం చేశాను. వారు త్రాగిలేక ప్రశాంతంగా సంతోషంగా కనిపించారు. వారు నన్ను దగ్గరకు రమ్మని నా భుజంపై చేయివేసి " ఈరోజు నాకెంతో ఆనందంగా వుంది. ఎన్నో ఏండ్లక్రితం యిలాగే ఆనందం కలిగివుండెది ఇప్పడు కూడ అలాగే వుంది. ఇలా మీరు ఎన్నోసార్లు వచ్చినారు. కాని ఈ రోజులా కాదు. నీతో పరమాత్ముడున్నాడు. ఇలా అందరిని అనను. అనలేను కూడ. అందరిని అనటానికి నాకు నోరురాదు. నాకందరూ తెలుసు ఏమేమి అంటున్నారో? ఎందుకు బాధిస్తున్నారో కూడ తెలుసు. నీవుమాత్రం ఎవరినీ ఏమీ అనవు. ఎవరి మనస్సులను నొప్పించవు. అందుకే నీలో పరమాత్ముడు వున్నాడు. " ఎన్నడు అనని బావగారు సుదీర్ఘంగా నా గూర్చి పలికాడు. అలా బావగారు అంటువుంటే ఆ మాటలకు యీ దాసుడు తగునా" అని సిగ్గేసింది. నన్ను క్షమింతురుగాక వారి మాటల్లోనే వున్నది వున్నట్లుగా యిక్కడ వ్రాస్తున్నాను. మా అమ్మకూడ రెండుసార్లు నా గూర్చి యిలాగే పలికింది.

నాకుగాని మా బావగారికిగాని పాగడ్తలంటే గిట్టవు. వారిమాటల్లో ఆనందం ఆత్మీయత తొనికిసలాడినాయి. అవి వారి హృదయం నుండి వచ్చిన అమర హక్కులు. అవి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సత్యమై నిలుస్తాయి. నాటి దత్తుడు ప్రసాదించిన వరంలా నేనుక్కిరి బిక్కిరి అయిపోయాను. లోకులు కాకులై నిందలతో పోడుస్తున్ననాకు యీ అమృత వాక్కులతో ప్రాణం లేచివచ్చినట్టైయింది. నన్నర్థం చేసుకునేవారు ఒక్కరైనా వున్నారని నామనస్సు శాంతించింది. బావగారి ముఖంలో యింతటి దివ్యానందాన్ని నేనెన్నడు చూసి ఎరుగను. బావగారు యీ ఆనందాన్ని కొనసాగిస్తూ మీరందరు కలిసిరావటం నాకెంతో సంతోషంగా వుంది. వారు కుడి చేయిపైకెత్తి దీవిస్తూ అంతా బంగారమే. అంతా బంగారమవుతుంది. అంతా మంచే జరుగుతుంది. అని దివ్యంగా దీవించాడు. ఇదంతా గురుకృపేనని మదిలో గురుదేవున్ని స్మరించాను. రాత్రి అక్కడేవుండి తెల్లవారి యింటికి తిరిగి వచ్చేశాం.

తేది. 13-07-98 నాడు మంజులమ్మకు పెద్దాఫరేషన్ బావగారు వచ్చి ఆమెతో నీకేమికాదు. నవ్వాలి నవ్వు అంతా మంచె జరుగుతుంది. అని నవ్వించాడు. ఆయన నాతో "నాకు తెలుసు ఆమె బేధం లేని మనిషి యదార్థురాలు. పరమాత్ముడు ఆమె చెంతనే వున్నాడు. ఆమె రక్తం బొట్టుతో మీ కష్టాలన్నీ తీరుతాయి. నెల ఏడు దినాలు గడిచాక మీ కష్టాలన్నీ కడతేరుతాయి. మీరనుకున్నది బంగారు అవుతుంది. ఎవరితోను యీ విషయం చెప్పకుంటే భంగమవుతుంది క్రమంగా అంతామంచే జరిగింది." అన్నాడు.

బావగారి అక్కమామను పెర్మిట్‌లో అవసానదశలో క్రిందవేసినారు. కోమన్‌పల్లిలో వీళ్ళు పండుగ చేసుకోవలసివున్నది. ఈయన పెర్మిట్‌కు పోయి మీ మామరేపు చస్తాడు. చావుకబురు మా యింటికి పంపవద్దు. వేం పండుగ చేసుకంటున్నాం. అని చెప్పిపోయినాడు. ఈయన అన్నట్లే చచ్చాడు.

మా అమ్మను క్రిందేసినారు. బావగారు త్రాగి మా వూరుకు వచ్చినాడు. వస్తూనే అమ్మను చూసి ఈమె చావదు రేపు చస్తుంది " అని ఎవ్వరుండుమన్నా వుండక కోమన్‌పల్లికి వెళ్ళిపోయినాడు. ఇప్పడో అప్పడో అన్నట్లున్న అత్తగారిని విడిచి వెళ్ళిపోతాడా"అని అందరన్నారు. కాని అతడన్నట్లు మరుసటి రోజే పోయింది. ఎంత త్రాగినా అతడు అసంగత పలుకులు పలుకలేదు. కాని త్రాగు బోతుమాటలనే అనుకున్నదీ లోకం. నాల నమ్మినవాళ్ళు ఒక్కరిద్దరే వుంటారు బావగారిని అతడు తెల్లవారి తీరిగ్గావచ్చాడు. ఈయన యింటివాళ్ళకు కూడ ఎన్నో విషయాలు చెప్పాడు కాని నమ్మలేదు నమ్మిన వారికే సామ్ముకదా!

అతడు లేమితో బ్రతికిన దినాలు స్వల్పమే. బావగారికి మాంసమంటే మహాయిష్టం. పంజాబీ హోటల్‌నుండి రోజూ ప్రత్యేకంగా తెప్పించుకొని తినేవాడు. పెరుగు, నేయ్యి, తీపి తప్ప అన్నింటిని తినేవాడు. మినప, మక్కవడాలంటే అతనికి ఎంతోప్రీతి. మంజులమ్మకు చెప్పి

చేయించుకొని మరీ యిష్టంగాతినేవాడు. ఈమే చేతివంటకాలంటే అతనికి ఎంతో యిష్టం. ఏది తిన్న ఒక ప్రత్యేకత వుండేది. పప్పచారు మీద మామిడి పండు కోసిన అప్పలు అంచుకు పెట్టుకొని తినేవాడు. చేసిన తీపితినకున్నా పండుతినేవాడు. మిత ఆహారులంటే యితనికెంతో యిష్టం రోజు రెండొందలు యీయన కొక్కరికే వుండేదిఖర్చు.

సత్యనారాయణ బిడ్డకు ఆరోగ్యం బాగలేక తేది.18-10-98న బొంబాయికి పోయాం. ఉదయం మా బావగారు ప్రశాంతవదనుడై నాతో "నేను ఎవరికి ఏ వరాలు యివ్వలేదు. నీకు ,సత్తిగాని బిడ్డకు మాత్రమే వరాలిచ్చాను. అవి నెరవేర్చుకునేది వున్నది" అని గృహస్థుయోగి పలికాడు. దేనికైనా నోచుక పుట్టాలి. మేం అదృష్టవంతులమే.

బావగారు ఒక పెగ్గువేసి గంభీరంగా అమ్మనుగూర్చి " శబరమ్మ అనసూయ మాతకన్నా గొప్పదనే నాభావం అని" దివ్యంగా పలికినాడు. కృష్ణాహరి మా ముందునుండి పోయేది చూసి వానికి ప్రమాదం జరుగుతుంది" అని అన్నాడు నేను " మీరిలా శాపాలు పెట్టవచ్చా? పెట్టవద్దు అని బావగారిని వేడుకున్నాను. వారు నన్ను ఏకదృష్టితో తీక్షణంగా చూసి ఆ మాటలు నీనోటికెలావచ్చాయి? ఎవరు చెప్పినారు? నీ నోటితో భగవంతుడే యిలా అనిపించాడు. అని మళ్ళీక్షణం మౌనం వహించినాతో" నేనేం చేయను. త్రాగి వదురుతానని అందరు అంటారు. వాన్ని (కృష్ణాహరి) నేను కాపాడుతాను. చిన్న దెబ్బమాత్రమే తగులుతుంది." అని నాకు మాటిచ్చాడు.

అమ్మ చేస్తున్న అన్నదానంకై మా తమ్ముని ప్రోత్సహించి 25000 రూ॥ యిప్పించాడు. ఆ రోజు అమ్మపాదాలు కడిగిపాదతీర్థం కూడ త్రాగినాడు. అమ్మవద్దకు త్రాగివచ్చాడు. ఆయన సిగ్గు పడుతునే వున్నాడు. అమ్మ బావగారిని " నీవి అన్నీ మంచిగనే వున్నాయి. ఈ శివపురాణంలో కటిక దుకాణం ఏమిటి? మానుకో! అని అమ్మ ప్రేమతో కోప్పడింది. బావగారు సిగ్గుతో వెళ్ళిపోయి పడుకున్నాడు. బాధపడ్డాడేమోనని అమ్మ మాట్లాడటానికి రమ్మన్నది. అతనికి త్రాగింది దిగక నేనిప్పడు రానన్నాడు.

2001లో అవసాన కాలానికి ముందు బావగారు రాంపూర్ గ్రామానికి వచ్చాడు. మంజులమ్మతో తనకిష్టమైన జొన్నరొట్టె పప్ప చేయించుకొని మా అతిథ్యం స్వీకరించాడు.

బావగారు ముంబాయికి వెళ్ళి, మళ్ళీ ఆరునెలలకే తిరిగి కోమన్‌పల్లికి వచ్చేశాడు. 2001 నవంబర్‌లో సిరిసిల్లకు వెళ్ళి తిరిగి వస్తూ వాళ్ళతో "నేనిప్పడు మృత్యుగడియలో వెళ్ళుతున్నాను. వెళ్ళితే చస్తాను. అంటూ వెళ్ళబోయనాడు. అందరు వద్దని వారించినా వినక అయిదు నిముషాలే కూర్చోనిలేచి " ఇక తప్పిపోయింది. ఏమీకాదు. అంటూ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ప్రయాణమైనాడు. భగవంతుడిలా ఆయన మృత్యువును ఆయనే శాషించాడు. ఎన్నడు తప్పని జోస్యం చివరి గడియలో తప్పింది. బావగారి ఆరోగ్యం పాడైయింది. తగ్గక పోగా 15 రోజుల్లో మరీ ముదిరింది.

కడపునొప్పిని భరించలేక ఆర్ముూర్‌కు వచ్చాడు ఎపెండిసైటిస్ పగిలిపోయింది. అంతటి భయంకర బాధను ఎలా భరించాడో డాక్టరే ఆశ్చర్యపోయాడు. కొద్ది నొప్పి అన్నాడేగాని ఎవరికి తెలియనీయలేదు. ఆపరేషన్ చేశారు కాని పెద్దప్రేవు చేడిపోయింది. 10 అంగుళాలు కత్తిరించారు. ఎనిమిది రోజులలో నయమయింది. కాని ఆరోగ్యం మళ్ళీచెడింది. మళ్ళీ అపరేషనని అన్నారు. బాగా త్రాగటం వల్ల ప్రేవు పాతబట్ట చీకు పట్టినట్లు రంద్రాలు పడ్డాయి. ప్రేవే కత్తిరించి కడుపునుండి బయటికి తీశారు. రెండు నెలలకన్న ఎక్కువ బ్రతుకడని డాక్టరు చెప్పాడు. దీనికి తోడు చక్కెర వ్యాధికూడాను.

మేం నిత్యం వస్తూ బెడ్డుమీదున్న బావగారిని పలుకరించి వస్తూనే వున్నాం. ఆదివారం రోజు బావగారికి నేను వ్రాసిన మాతాజీ గ్రంథాన్ని చూపినాను. సంతోషంతో గ్రంథాన్నిచేతుల్లోకి తీసుకొని అమ్మఫోటోను ముద్దాడినాడు. మృత్యుముఖంలో వున్న బావగారు నాతో "మీకు మూడు నెలల తరువాత అంతా బంగారమే అవుతుంది. అంతా బాగానే జరుగుతుంది " అని దివ్యంగా దీవించినాడు. నేను ఒకనాడు అమ్మ మొదటి దర్శనంలో ఏమడిగానో వాటినే ఈ మహానుబావున్ని అడిగాను. నాపై భగవంతునికి కృప వుంటుందా? నేను తరిస్తానా? అని అడిగాను. అయన స్పష్టమైన స్వరంతో "నీపై భగవంతుని కృప తప్పక వుంటుంది. నీకు అంతామేలే జరుగుతుంది." మరణ శయ్యపై నుండే అభయహస్తమిచ్చాడు. మృత్యుముఖంలో వున్నవాళ్ళు సత్యమే పలుకుతారని, వారితో భగవంతుడే పలికిస్తాడని లోకప్రతీతి అతడు యోగికూడాను.

గదిలో నేను మా పెద్దక్క అల్లుడు విష్ణు మాత్రమే వున్నాం. నన్ను పట్టి పీడిస్తున్న లోకనిందను గూర్చి జ్ఞాపకమచ్చింది. నేను బావగారితో" బావా! ఆ రోజు మీ యింట్లోనే వాళ్ళు పంచాయతి పెట్టినా మీరు వారించక చూస్తూ వుండిపోతిరి. ఇంకా వాళ్ళకు అనుకూలంగా తరచూ సాంబయ్యస్వామిని నన్ను దర్శించుకోమని ఆదేశిస్తివి. నాదేమయినా తప్పవున్నదా? వుంటే సరిదిద్దుకుంటాను చెప్పబావా! అని మృత్యుముఖంలో వున్నవాన్ని ప్రార్థించాను. దైవం కరుణించాడు అతడు మరణశయ్యపై నుండే గంభీరంగా "నీది తప్పేమి లేదు. నిన్ను అపార్థం చేసుకున్నవాళ్ళే చెడిపోతారు. చెడిపోవటానికే వాళ్ళలా అంటున్నారు. నీవు మంచిగానే వున్నావు. నీకేంకాదు" అని కృష్ణభగవానుడు అర్జునునితో పలికినటు

పలికాడు. అమ్మ కూడ యిదేమాటలను అన్నది. ఈ దాసుడు వారి మాటల్లోనే వున్నది వున్నట్లుగా చెప్పతున్నాడు. నేను అబద్ధమాడితే ఘోరనరకంలో పడిపోదునుగాన. అమ్మచెప్పినా వీరిముఖత ప్రత్యక్షంగా వినాలని ఆశపడ్డనాకోరిక తీర్చిబ్రోచాడు. నాకు పట్టరానంత ఆనందంకలిగింది. లోకం యిప్పడైనా ఏది సత్యమొ గ్రహించునుగాక. నేను ధన్యున్నయ్యాను.

అనవసర విషయాలను, అర్థంలేని విషయాలను మీదేసుకొని భయంకర పాపానికి వొడిగడుతున్నారే! అని వాళ్ళ మీద నాకెంతో జాలేసింది. నన్ను అన్నారని నాకేమాత్రం బాధలేదు. ఇప్పటికి వాళ్ళను క్షమించుమని భగవంతున్ని వేడుకుంటున్నాను. వాళ్ళకు మాత్రం ఎలాంటి పశ్చత్తాపం లేదు. వాళ్ళకు తప్పని అనిపిస్తే కదా! స్థితి తప్పిన వారికి ఎంతటి గొప్పవారు చెప్పినా చెవికెక్కదు. అమ్మకే వంకలు తీసిన ఘనులు కదా! ఈ దాసుడు వాళ్ళకోలెక్కా!

బావగారి పరిస్థితి మరీవిషమించసాగింది. పెళ్ళికొడుకు, పెళ్ళికూతుల్లను కళ్ళార చూసి ఆశీర్వదించాడు. దినాలు లెక్కబెట్టే విషమ పరిస్థితిలో కూడ మూడవసారి ఆపరేషన్ చేస్తానని సిద్ధమైన డాక్టరును చూసి మనం ఏమనుకోవాలి? శవాలను పీక్కుతినుభయంకర పిశాచ వైద్యులున్న దేశం మనది. వైద్యుల దురాఘాతాల ఘనకార్యాలు రోజుకెన్నో పత్రికల్లో వస్తూనే వున్నాయి. రానివికోకాలలు ఇవన్నింటిని ఒకచోట చేర్చితే మహాభారతంకన్న పెద్దగ్రంథమే అవుతుంది,

ఘన కీర్తిగల రామాసేట్ జలసారాయుడు. వెంట నలువదివేల రూపాయలు తెచ్చుకున్నాడు. 15 దినాల్లో 20,000రూ॥లు నీళ్ళలా ఖర్చుచేశాడు. ఆడబ్బంతా తనచుట్టూ వున్న కుక్కలకు నక్కలకే ఖర్చుచేశాడు.

బావగారికి ఒక దిక్కుముందు పొట్టపై తెరుచుకున్న పెద్దగాయం. ప్రక్కకు బయటికి తీసిన ప్రేవు ముందు మూడు పెద్దగాయాలు. వెనుకకు పరుపుపుండ్లు, పిరుదులకు పుండ్లు చేతిదండకు పెద్దగాయం యిలా వొల్లంతా గాయాలతో చూడలేకున్న బావగారిని ఎవరు చూసినా జడుస్తారు ఏడుస్తారు. అతడు ఏనాడు ఒక్కసారైనా అయ్యా! అవ్వా! అని అనలేదు. కనీసం ముఖంలోనైనా చివరి క్షణం వరకు బాధపడుతున్న చాయలైనా కనిపించలేదు. ఎప్పటిలాగ వుంటూ వచ్చినా వాళ్ళనే వోదార్చటం సామాన్యమైన విషయంకాదు. బంధువులు ఎవరు ఏడ్చినా వాళ్ళనే" నాకేమైనది నేను బాగనేవున్నాను. ఎందుకేడుస్తారు? నాకేం బాధలేదు. అని వొదార్పు మాటలను చూస్తే సోక్రటీస్‌ను మించిన జితేంద్రియుడని నాకనిపించింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

భార్య ఏడిస్తే సోక్రటీసు తన ప్రశాంతికి భగంకరమని చలించని ధీరుడు నిర్భయశూరుడు.

మనం విదేహస్థితియుని, ద్వంద్వాతస్థితియన, సమస్థితియని యిలాగ సత్‌సంగములోగ వినివుంటాం. శాస్త్రాలలో చదివివుంటాం కాని అనుభవించి వుండము. కనీసం యిలాంటి దివ్యపురుషులకు జరిగిన ఘటనలనైనా దర్శించివుండలేం. ఇలాంటి అరుదైన భాగ్యానికి నోచుకపుట్టడం మా భాగ్యమే భాగ్యం. నిర్లక్ష్యంగా చూసిన వాళ్ళందరు ధన్యులుకారు భావయుక్తులై అంతర్నేత్రంతో గాంచినవాళ్ళే ధన్యులు పుణ్యులు.

బావగారికి దండకు వున్న లోతైన గాయంలో దూదిపెట్టి గిరగిర తిప్పతూవుంటే చూసేవాళ్ళకే వొళ్లుజలదరించేది. కాని బావగారికి మాత్రం తనకు కాదన్నట్లుగా ఎప్పటిలాగ పట్టనట్లు వుండటం అది ఆయనకే చెల్లింది. భయంకర నరకయాతనలో కూడ దివ్యానందంతో చిటుకలు కొడుతూ దైవస్మరణలో లీనమైన దివ్యపురుషున్నిక కనలేం వినలేం. రెండు రోజుల్లో అతన్ని యింటికి తీసుకపోతారు. మరణం నిశ్చయమని అతనికి తెలుసు. బావగారితో నేను బావా! ఈ లోకంలో ఎవరూ ఎవరికి తెలుసు? ఇప్పడు నేనిలాగున్నాను. నేనే నీముందు పోవచ్చును. ధీరులు చావుకు వెరువరు. అన్నింటికన్నా భయంకర భయమైంది మరణమేకదా! మీరు ధీరులై సంతోషంగా వెళ్ళాలి. పోయేటపుడు వూరికి వెళ్ళుతున్నట్లు చెప్పకుంటూ వెళ్ళాలి. నిరంతరం భగవత్ ధ్యానంలో వుండాలి భయపడవద్దు. మరణానికి భయపడని వాడే భయరహితుడని అంటారు." అని నేనన్నమాటలు అతనికి తెలియక చెప్పిందికాదు. అతనికి గుర్తు చేశాను అంతే. తాతకు దిగ్గులు నేర్పడమా? యోగికి యోగ్యత గూర్చి చెప్పడమా? అతనికి నవ్వు వచ్చింది. నవ్వుతూ హీన స్వరంతో" నీవన్నది నిజమే అలాగే పోతాను" అని అంటూ తలవూపినాడు. అంతటి మహానుభావునికి చెప్పటానికి నా నోటికెలా వచ్చిందో ఆ భగవంతుడే నాతో అనిపించాడు.

నాకు తెలుసు ఆయన ధీరాధిధీర వీరాధివీరుడని. మత కలహాలలో తన గురువును రక్షించుకోను భీమండికి పోయి తన గురువుగారిని బొంబాయికి సురక్షితంగా తీసుకవచ్చిన ఘటన నాకళ్ళముందు కదలాడింది. అది అతని భక్తితోడి గురుదక్షిణ. ఆయన మౌనం విడిచి నాతో " నీవన్నట్లే భయంలేక వెళ్ళుతాను" అని అంటూ గర్వం పుట్టిపడేలా శక్తినంతా కూడ గట్టుకొని హీన స్వరంతో అన్నాడు. మళ్ళీ ఆయన " నీ యింటి పని బాగా జరుగుతుంది. మూడు నెలలకు అంతా బంగారమే" అని నాతో అన్నాడు. మృత్యుముఖంలో వుండి కూడ ఎదుటివాళ్ళ మేలును కోరటం చూస్తే ఆయన త్యాగనిరతికి ఆశ్చర్య పోవటం తప్ప మనతో ఏమవుతుంది.?

చిన్న దెబ్బకే విలవిల కొట్టుకుంటామే ఇతని ఆత్మశక్తిని నేను మాటల్లో వర్ణించలేను. భయంకర బాధలో కూడ చలించని స్థిత ప్రజ్ఞతకునా జోహార్లు. యం.జె. హాస్పిటల్ అధినేత డా॥ మధుశేఖర్ తన సీటు నుండి లేచి బయటికి వచ్చి బావగారికి నమస్కరిస్తూ "పోయివస్తావా" అని సాదరంగా సాగనంపాడు. డాక్టరుగారు మాతో " నేను యింతటి ధీరున్ని చూడలేదు. కొడుకులు తల్లిదండ్రుల్ని దైవంగా భావించి సేవచేసిన వాళ్ళలో యిది రెండో కుటుంబం. ఈకాలంలో తల్లిదండ్రులను హీనంగా చూసేవాళ్ళే ఎక్కువ" అని ఎంతో పొగిడినారు. కార్‌లో యింటికి తీసుకుపోయాం నాడీ హెచ్చింది.

బావగారు యిద్దరికి మాత్రమే తానెప్పడు పోయేది కచ్చిత సమయాన్ని చెప్పినాడు. సత్యనారాయణ భార్య అనసూయతో " ఇంకా మూడు రోజులైతే మీ కష్టాలు తీరుతాయి" అని అన్నాడు. విష్ణు యియ్యాలకాపు జిందం నారాయణ బొంబాయికి ఎప్పడస్తావని అడిగితే ఈయనతో కూడ అదేరోజు "మూడు రోజులకు వస్తా" అని బదులిచ్చాడు.

దైవ నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చలేరు. విధి ఎంత విచిత్రమైంది " ఏనాడో విధి ఎంతటివిచిత్రం అని ఒక విరహగీతం రాసి పాడుకున్నాను. ఏక్షణంలో ఎవరు ఎక్కడ వుండాలో వాళ్ళు అక్కడేవుంటారు. ఎలా జరుగాలో అలాగే జరిగి తీరుతుంది. సిద్దప్పకు బ్రహ్మంగారు, అబ్దుల్లా బాబాకు శిరిడీ సాయిబాబా చివరి గడియల్లో కడసారి చూపును ఎందుకు దూరం చేశారో? మనకు తెలియదు. ఇన్నిరోజులు నిత్యం వెళ్ళిన నేను తేది. 09-12-2001 నాడు వెళ్ళలేకపోయాను. దైవం నన్ను పోనియలేదు. బావగారు చివరి క్షణం వరకు జాగ్రత్తలో జాగ్రత్తగా వున్నారట.

బావగారు పోయే రోజు నన్ను గూర్చి " ఆ రాజారామడేడి" అని అడిగినాడట. అతను "వెళుతున్నాం. ఇక పూజ చేయు " అని యిష్టంతో పూజలు చేయించుకున్నాడు. తండ్రీకొడుకులు లిద్దరు ఒకరికొకరు మారకులు. జీవితంలో వీరి తండ్రి ఎన్నడు ప్రేమతో రారా! అని పిలువలేదు. కృష్ణాహరిని బాపు పిలుస్తున్నాడంటే వీడు " నన్ను బాపు పిలువడు ఎవరినో? " అని అంటే నిన్నే పిలుస్తున్నాడనగానే వాని ఆనందానికి అంతే లేక పోయింది. ఆ చివరి ఆత్మీయ పిలుపుకు వాడు తబ్బిబ్బైపోయాడు. పూజ హృద్యంగాను ఘనంగా చేసి తండ్రి ఆత్మకు శాంతి చేకూర్చినాడు.

బావగారికి తనమాటే కావాలనటం అందరిని అనుమానించటం జంతుజలాన్ని క్రూరంగా చంపి తినటం. యివన్నీ అవగుణాలే. పూర్వ సంస్కార బలంతో అలా ప్రవర్తించినా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అతడు వేటికి అంటుకొని వుండేవాడు కాదు. ఆక్షణంలో అలా ప్రవర్తించినా మనస్సులో వుంచుకోక వర్తమానమునందే వర్తించేవాడు. ఈ విషయం నేనెన్నోసార్లు గమనించాను.

తాబేల్లను కాల్చిచంపటం, వుడుములను కొట్టి చంపటం చేపలను భూవికి చరిచి చంపటం ప్రాణమున్న తాబేల్లను నీళ్ళలో వుడికించి చంపగా నేను చూశాను. ఇతని దిశుద్ధ సాత్వీక ఆహంకారం. ఎవరు ఎవరి చేతుల్లో చావవలసివుందో వారి చేతులో చచ్చితీరుతారు. వాటికి బద్దులం కాకుంటే చేసికూడ చేయనివారే. తామారాకు మీద నీటి బిందువులా ఉండ నేర్చుకోవాలి.

బావగారు "ఏ జన్మలో ఏం పాపం చేశానో యిప్పుడ నరకం అనుభవిస్తున్నాను" అని మరణశయ్యపై నుండి పలుకడంలో అంతా యిమిడివున్నది. అంటే యీ జన్మలో చేయలేదనే దీనర్థం. సాయి ఒక భక్తున్ని పులిని చంపుమంటె జంకుతాడు. నీవు చంపినా చంపకున్నా అది యీ క్షణంలో చస్తుంది. దానిని నేనే చంపుతాను" అని అంటాడు.

అయ్యప్ప పూజకు రెండు గంటల ముందే మనమలందరిని పిలిపించి ఒక్కొకరికి 20/- యిస్తున్నాడు. ఒకరికి పది రూ॥లు నోటు బావగారి చేతికందించారు. ఆయన యిది పది రూపాయల నోటు 20/-రూ॥ యివ్వండని అడిగి యిచ్చాడు. ఎవరో ఒకరు పదిమంది పిల్లలున్నారని అన్నారు. నేను జాగ్రత్తగా వున్నానని లోకానికి చాటుటకై బావగారు " కాదు కాదు ఆరుగురు పిల్లలేవున్నారు " అని పలికి అందరిని ఆశ్చర్యపరిచినాడు. ఇది దివ్యోన్మత్తస్థితి ఇలాంటివారు కోటికొకరే వుంటారు. భయంతో స్పృహ తప్పి అధోముఖంగా ప్రాణలొదులడమే దక్షిణాయణం. భయరహితుడై జాగ్రత్తలో జాగ్రత్తుడై ఊర్ధ్వముఖంగా ప్రాణాలు వదలడమే ఉత్తరాయణం. దీనినే అక్షరమార్గమని అంటారు. ఇంకా తెలుసుకోవాలని వుంటే శ్రీ శబరీమాత కరుణ రసామృత గ్రంథం చదవండి.

ఒక్కకుమారుడు సత్యనారాయణ తప్ప కుటుంబంలోని వారందరు స్థితిలో లేక బద్దులైనారు. సత్యనారాయణతో వీళ్ళబాపు "మీరు నాకు అయిదుగురు కొడుకులని అనుకుంటున్నారు. మీతో నాకెట్టి సంబంధంలేదు. నేను నేనే" అని ఆత్మతత్వంలో పలికిన పలుకులు కళ్ళు తెరిపించవూ? ఇతడెన్నో వజ్రాలను వదిలినాడు. స్థితిలో లేక ఎవ్వరు అందుకోలేక పోయారు. ఇలాంటి దివ్యపురుషునికి కొడుకులై పుట్టటం నోచుక పుట్టాలి. కుమారులైదుగురు సత్యవంతులు. తండ్రియే దైవమని చివరి వరకు అఖండ సేవలు చేసిన ధన్యాత్ములు. పుణ్యాత్ములు ఈ అయిదుగురిలో సత్యనారాయణ రత్నమే. పెద్దవాడు ధర్మాత్ముడైతే సత్యనారాయణ సత్యవంతుడే కృష్ణహరిది తండ్రిస్వభావం మాటకారి,

గంగారాం భూమేశ్వరులకు పెద్దలంటే ఎనలేని గౌరవ భక్తిప్రపత్తులు.

బావగారు " నేనెవరి సొమ్ము తినలేదు. ఎవరికి ఏ అన్యాయం చేయలేదు." అని అంత దృడంగా పలుక గలిగిన సాహసవంతుడు. ఎవరికే అన్యాయం చేయలేదన్నదానిలో సర్వం యిమిడి వున్నది. సత్యనారాయణ మాత్రమే తండ్రిని తండ్రిగా చూసి సేవించగలిగాడు.

సాయిబాబ భక్తునితో గడ్డివాము కాలితే నీకైమైందిరా! ఎందుకేడుస్తావు ఒక దిక్కు శరీరం కాలినా చలించవద్దు" అన్న మాటలు నాకు జ్ఞప్తికి వచ్చాయి. ఆ పరిస్థితిని యీ మహానుభావునిలో చూస్తున్నాను. వారి దివ్యత్వాన్ని నేను దర్శించాను. ఇది జన్మజన్మల పుణ్యఫలమే అక్కడున్నవాళ్ళు ఎందరో చూశారు. కాని దర్శించలేక పోయారు. దర్శనంకు మరుపు, మార్పులు వుండవు, ఇది జన్మజన్మలకు సంస్కారమవుతుంది. చూపు బాహ్యినేత్రంతో చూస్తే దర్శనం అంతర్నేత్రంతో చూసేది.

తేది. 10-12-2001 దశమి (బ) హస్తా నక్షత్రం కార్తీక మాసాన రాత్రి 12-00 గంటలు కావస్తున్నది అందరూ ఓంకారం శబ్దిస్తున్నారు. తన ప్రియాతిప్రియ మనుమడు నాగరాజు కేసి చూస్తున్నాడు. పది నిమిషాల్లో ప్రాణం పోతుందనగా యింకా స్పృహ వున్నదా లేదాని డాక్టర్ గిల్లుతున్నాడు. అతడు తైలధార తన్మయ స్థితిలో వున్నాడు. చిత్తశాంతికి భంగమేర్పడింది. బావగారు కళ్ళుతెరిచి కోపంతో డాక్టర్‌ను చేయెత్తి కొట్టబోయాడు. చివరి క్షణంలో కూడ ఆయన జాగ్రత్తలో జాగ్రత్తగా వున్నాడు. ఊరికి వెళ్ళిపోతున్నట్లు ఓంకారంలో లయమవుతూ సత్యలోకాలకు చేరుకున్నాడు. అతని ముఖంలో దివ్యతేజస్సు పెరిగిందేకాని తరుగలేదు. ఇది అక్షరమార్గ ప్రయాణమని నేను గుర్తించగలిగాను. ఇది మహామరణం మహాప్రస్థానం. కోటానుకోట్లలో ఏ ఒకరికో లభిస్తుంది. భావయుక్తులై యిట్టి చరిత్రలు చదివినా, విన్నా, చూపినా దార్శనికత్వాన్ని పొందుతారు. భావరహితులు చూసినా చూడనట్లే పాపం ఆవైద్యుడు శాపగ్రస్థుడే. దుష్ఫలితాన్నే పొందుతాడు. బావగారి దివ్యత్వానికి కూడ కొంత భంగకరమే. కోపంవల్ల తప:శక్తి కొంత తగ్గుతుంది. చివరి వరకు అతనికి ఎట్టి బాధలేదు. చూసేవాళ్ళకే బాధగా వుంది. చిన్న తమ్ముడు అల్లుండ్లు యీ బాధను చూడలేక అరగంట ముందు మత్తుమందు యిప్పించారు. మేమేమైన పాపం చేశామని నన్నడిగినారు. నేను వాళ్ళతో " వైద్యునిగాను, ఆధ్యాత్మిక అనుభవంతో చెప్పతున్నాను. మీకే పాపం కలుగదు. తీవ్రమైన బాధలో వెంటనే ఏ మందులు పనిచేయవు. జాగ్రత్తలో జాగ్రత్తగా వుండేవాళ్ళకు ఏ మత్తూ పనిచేయదు. తీవ్రబాధలున్నవాళ్ళకు మత్తుమందు పనిచేయాలంటే గంటలు తీసుకుంటుంది. మీరు మందిప్పించింది. గంటలోపేకదా! అయినా బాధ మనస్సుకు కాని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

శరీరానికి కాదు. అతని మనస్సులో బాధనేలేదు. గాయంతో అతనికి ఏ సంబంధంలేదు. ఇది వాళ్ళకర్థం కావాలంటే ఎన్నో జన్మలు ఎత్తాలి.

నలువదేండ్లనుండి చూస్తునే వున్నానీయనను. ఇతని జీవితంలో బాధంటే ఏమిటో తెలియదు? ఎండావానా చలిదేన్నీ లెక్కచేయని వజ్రకాయుడు. మాబావ పాట్టవర్తి రాముడంటేనాకు పాకాల స్వామి గుర్తుకస్తాడు. అభయారణ్యంలో వుండే యీ స్వామి " భయం అంటే ఏమిటి? అది నాకు తెలియదంటాడు. ఇతడు భయపడినట్లు నేనెన్నడు చూడనూలేదు. విననూలేదు.

పెద్దకొడుకు విష్ణు తండ్రితో గొడవపడి పనికై వెళ్ళాడు. మూడంతస్థులమీది నుండి క్రిందపడి విచిత్రంగా మధ్యన చిక్కుకొని బ్రతికిపోయాడు. మానాన్నతో నేను కూడ గొడవపడితే నాకు కూడ యిలాగే జరిగింది. ఇవి సూక్ష్మసంకేతాలు. తల్లిదండ్రులు ప్రత్యక్షసాకార దైవస్వరూపులు సుమా! దిక్కరించిన వాళ్ళకు ఫలితమిలాగే వుంటుంది. అనేకులు సంకేతాలను అందుకోలేక అదోము:ఖులవుతారు,

బావగారు తల్లిని తిడుతున్నాడు. నేను " తల్లిని తిట్టవచ్చా" అని అన్నాను. అతను శాంతించి గంభీరంగా నాదిక్కుచూస్తూ" నాకు ఎందరో తల్లులున్నారు. మీరేమో యీమెఒక్కరే తల్లి అని అంటున్నారు. ఈ లోకంలో నాకెందరో తల్లులున్నారు. అని అంటూ ప్రసన్నుడై ఏకదృష్టితో చూస్తూ వుండిపోయినాడు. అతనికి ఒక మెల్లకన్నువున్నది. ఒకే కంటితో చూస్తాడు. అతడు తీక్షణంగా చూస్తే తలను కొద్దిగావంచి ఏకదృష్టితో అదోలాచుస్తాడు. అదో మధురమైనచూపు.

బావగారు మహాయోని నుండే యీ లోకాలన్నీపుడుతున్నాయని వీక్షించేవాడు. ప్రకృతికాంతను మహాయోనిగా ఆరాదించేవాడు. దర్శించేవాడు. ఇది వేదాల్లోని దివ్యభావం. ఇంతటీ అద్భుతానుభవం చదువురాని యీయన కెక్కడినుండి వచ్చిందాని జుట్టుపీక్కునేవాన్ని. ఆయన చేతితో చూపుతూ ఈ యోనియే నాకు తల్లి అయింది.ఈ యోనియేనాకు భార్య అయింది. నా తల్లిజగన్మాతయే" అని సృష్టిరహస్యాన్ని యింతలోతుగా తనలో యిముడ్చుకొని అద్వైతస్థితిలో ప్రకటించేవాడు. ఇలాంటి దివ్యాత్ములతోడి సహచర్యంతో వారి సన్నిధిలో ఎంతోకొంత కృపకు పాత్రున్నయాను. అందుకే సాధుసభలలో కొందరు అనుభవంలేని మాటలు చెప్పతూ వుంటే నాలోనేను నవ్వుకుంటాను.

బావగారు ఏనాడు ఎట్టి తపోధ్యాన్నాదులు చేయలేదు. పూజలు పునస్కారాలు కూడ ప్రత్యేకంగా వ్యక్తిగతంగా చేసేవాడుకాదు. చేసేవాళ్ళను ప్రోత్సహించేవాడు. కాని

ఎన్నడు అడ్డుచెప్పలేదు. సత్యం, అపరిగ్రహణం, అస్తేయం, యీ మూడింటిని తూచాతప్పక జీవితాంతం పాటించాడు. యమంలో ప్రతిష్టితుడైతే చాలు తపోధ్యాన్నాదులు, యజ్ఞయాగాదిపూజలు ఏవీ చేయనవసరం లేదని నేనీ యీ మహానీయుడి నుండి సాంబయస్వామి నుండి నేర్చుకో గలిగాను. ఇదంతా శరణాగతి సద్వివేకం వల్ల నాకబ్బిందని సాధకులు గ్రహింతురు గాక. ఇదినా గొప్పతనం కాదు సుమా! సద్గురుదేవుల కృపవల్లే యీ దాసునికి యిదంతా సాధ్యమయింది.

నేను చేసిన తపోధ్యాన్నాదులన్నీ బావగారి దివ్యత్వం ముందు దిగదుడుపేనని నాకనిపించేది. ఇదంతా బావగారికి పూర్వసంస్కారం నుండే వచ్చింది. అతని మాటలు వింటూ వుంటే నాకు మతిపోయేది. నన్ను ఆలోచనలో పడవేసేది. కుమ్మరి పురుగులా లోకానికి అంటకుండ వుండమని సభలలో చెప్పటం ఎంతో సులభం. నడిచిచూపటమే కష్టం. ఎన్నోజన్మల పోరాటం చేస్తేగాని ఇది సాధ్యంకాదు. ఎన్ని లక్షలు తన చేతుల మీదుగా పోయినా వచ్చినా ఎప్పటిలాగూవున్నాడు. దివ్యాత్ములందరు మట్టిలో మానిక్యంలాగా ఎందుకుంటారో? వీళ్ళు స్థితినున్న వాళ్ళకు దగ్గరై దొరుకుతారు. స్థితిలో లేని బద్ధజీవులకు అందనంత దూరంగా వుంటారు.

ఇరువదేండ్ల క్రితం బావగారు అంబదాస్ అచలగురువు వద్ద వుపదేశం తీసుకున్నారు. అతనికి సాంబయ్య స్వామిలా గురువే సర్వస్వం. నేను మహోన్నత స్థితినున్న వాళ్ళందరితో గురువే సర్వస్వమన్న గొప్పగుణాన్ని చూశాను. బావగారు బాగా త్రాగి యింటివాళ్ళను యిబ్బంది పెడితే దగ్గర్లో వున్న గురువుకు మొరపెట్టుకునేవారు. వీళ్ళు అతిగా సృతిమించితేనే అరుదుగా పోయేవారు ఎంతత్రాగివున్నా గురువుగారి వాక్కుతో శాంతించేవాడు గురువుగారితో తత్వచింతన చేసేవాడు.

అతనికి గురువుగారు జ్ఞప్తికివస్తేచాలు వెళ్ళి తత్వచింతన చేసేవాడు. గురువుగారు ఓపికగా సమాధానములనిచ్చేవాడు. గురుదేవుడు గుర్తుకువస్తేచాలు సాంబయ్య స్వామిలా ఆనందంతో పొంగిపోయేవాడు. ఎన్నడు ఏ సాధనలు చేయని బావగారు శ్వాసగతిని ఎరిగి భూత భవిష్యత్తులను చెప్పెవాడు. ఇది పూర్వసంస్కారం నుండి వచ్చివుండాలి. చాలాసార్లు ఏమి చూడకయే చెప్పేవాడు.

బావగారికి యీ స్థితి యింకొంతముందు దినాల్లో వచ్చివుంటే లోకానికి మేలు జరిగివుండేదని తమ్ముడన్నాడు. ఇది కొనుక్కుంటే దొరికేదా? అప్పటికప్పుడు వచ్చే స్థితికాదిది. ఆయన పుట్టుకతోనే ఆ స్థితిలో వున్నాడు. నేను యీ స్థితిలో వున్నాను. చూడండని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చూపడానికి యిబిగారడి ఆటనా? మనమే గుర్తించి గుట్టు తెలుసుకోవాలి. బంధాల్లో చిక్కుకున్న బద్ధ జీవులకు యిది సాధ్యమా? సాంబయ్య స్వామిలాంటి మహనీయులెందరోవున్నారు. వాళ్ళను ఎంతమందిగుర్తించారు. ఇతని పరిస్థితి కూడ అంతే ఇది నిజభక్తులకే సాధ్యం నిజభక్తులు ఎప్పుడు గుర్తిస్తూ సేవిస్తూనే వుంటారు. " అని అన్నాను. ఎంత చెప్పినా చెవిటివాళ్ళకు చెవికెక్కదు. సరికదా యింకా" బావగారికి మొండి చెడ్డతనం కొంతవుందన్నాడు. నేను అతడు దేనికి అంటిలేడు. అతడు ఏదైనా చేసి వున్నా చేయనట్లే" అని అన్నాను. వాడు కోపంతో కసురుకొని " నీకేం తెలుసు? ఆయన చేసిన హింసలు" అని గట్టిగా అన్నాడు. నిజమే మనకేం తెలుస్తుంది? అజ్ఞానులం కదా! మంచితనం స్వీరించాలి గాని వాళ్ళ చెడ్డతనంతో మనకేం పని. వాళ్ళు తెలిసినవాళ్ళు వాళ్ళకేం సమాధానమివ్వగలను? అతనిని గూర్చి పైన యిచ్చిన విషయమంతా సత్యమైనదని మాత్రం దైవసాక్షిగా చెప్పగలను. అతడు సత్యవంతుల్ని కాపాడాడేకాని ఏ ఒక్కరిని హింసించిన దాఖలాలు లేవు. కాకపోతే దుష్టులకు యమకింకరుడే దుష్టులను అడిగించ చేసిన హింసను చూసి తమ్ముడు ఆపోహపడివుంటాడు. ఏ భావంతో వున్నవారికి ఆ భావనే కనిపిస్తుంది. వినిపిస్తుంది., మా చిన్నక్క కూడ యీయన గుణం మంచిదికాదని ఎన్నోసార్లు నాతో వాదించింది. నేను ఒప్పుకోలేదు అదేప్రజలు ధర్మరాజులకు మంచివాళ్ళుగాను, దుర్యోధనునికి చెడ్డవాళ్ళుగా కనిపించలేదూ ఇదీ అంతే.

శ్రీ ఎడపల్లి అయ్యగారు :-

ప్రస్తుత కాలంలో భూసురులంటే వినటమేకాని అంతటి నిష్ఠాగరిష్టులను చూడలేకున్నాం. నూటికి కోటికి ఒక్కరున్నా ఎక్కడో ఏములో? చుక్కల్లో చందురునిగా అతడొక్కరే దివ్యాత్ములు శ్రీ ఎడపల్లి అయ్యగారు ఆరడుగుల ఆజానుబాహువులు అరవింద దలనేత్ర ముఖవర్చస్సుతో చూపరులను అట్టే వంగి నమస్కరింపజేసే మూర్తిభవించిన సుందరసుమధుర విగ్రహమతడు.

అయ్యగారు జ్యోతిశాస్త్రంలో వుత్తర తెలంగాణలోనే దిట్ట దీనికి తోడు నిష్ఠాగరిష్టుడు కావటంవల్ల ఏది చెప్పినా సత్యమై నిలచేది. జంతు వస్తువాహన, ధనకనకాదులు ఏవిపోయినా దొరికేది దొరుకనిది ఖచ్చితంగా వున్నది వున్నట్లుగా చెప్పేవారు. ఆలూర్ పాఠశాల టి.వి. మా ప్రక్కవాళ్ళ డబ్బులు, కామినేని నాగేశ్వరరావుగారి కుమారుడు తప్పిపోయినవి నాముందు చెప్పినవి. అయ్యగారు ఎలా చెప్పితే అలాగే జరిగి దొరికినాయి.

ఇలాంటి అద్భుత ఘటనలు అయ్యగారి జీవిత కీర్తికిరీటంలో కోకొల్లలు.

అయ్యగారు మా వూరు వాడైనా ఆయనతో నేను సన్నిహితంగా వుండలేకపోయాను. వారి అవసాన చివరి దినాల్లో భగవంతుడు యీ దాసునికి తొర్లికొండ స్వామి ద్వార దివ్యమైన సదకాశాన్ని కల్పించి అయ్యగారి కృపకు పాత్రన్ని చేశాడు. నేనువుదయంవేళ పాలు, పళ్ళు, తమలపాకులు, సున్నం, కాసు, ఏలుకులు, పోకలు యివన్ని భక్తితో అయ్యగారికి సమర్పించి సాష్టాంగపడి పాదాభివందనం చేసినాను. అయ్యగారికి చెప్పలేనంత సంతోషం కలిగింది. ఆయన నాకు వైద్యం బాగా నడుస్తుందని దీవించాడు. మరోకసారి మళ్ళీ పాలు, పళ్ళు, తాంబూలం సమర్పించి దీవెనలు పొందినాను.

రెండు నెలలు గడిచాక అయ్యగారిని దర్శించుకున్నాను. నా వైద్యం ఎలానడుస్తుందని నన్నడిగి తెలుసుకున్నాడు. నేను బాగా నడువటంలేదని అన్నాను. అయ్యగారు విచారంగా "నీకు తప్పక వైద్యం నడిచి తీరాలిరా! ఎందుకిలా నడుటంలేదు" మౌనం వహించి మళ్ళీ తప్పక నడిచి తీరాలిరా?" ఆలోచిస్తూ అన్నాడు. అయ్యగారు నాకు వైద్యం బాగా నడువాలని బలంగా సంకల్పించి భగవంతునికి నివేదించి వుండాలి. అమ్మకూడ బాగా నడుస్తుందని దీవించింది. నడుస్తలేదని అంటే అమ్మకూడ యిలాగే అన్నది. మహనీయుల సత్యసంకల్పాలు వురికే పోవుకదా! నాకు వైద్యం మరుజన్మలో బాగా నడుస్తుందో ఏమో? నేను పోయివచ్చిన కొద్ది దినాలకే ఆరోగ్యం క్షిణించి విష్ణైక్యం చెందినారు.

శ్రీ మునిపల్లి అయ్యగారు :-

ఈయన ఎడపల్లి అయ్యగారి సమకాలికులు. సత్యవంతుడు నిష్ఠాగరిష్టుడు. యాగాదులల్లో పరిపూర్ణుడు. వీరి కుమారుడు శ్రీ లక్ష్మినర్సింహాచార్యులు నాకు సుపరిచితులుామిత్రులు. 1998లో వుదయం వారి దర్శనార్థం వారింటికి వెళ్ళినాను. 90 ఏళ్ళ అయ్యగారు 9-00 గంటలలోపే భోజనం చేస్తున్నారు. అందుకే పూర్వులు అంత దృడంగా వుండ గలిగారు.

అయ్యగారికి నేను సాష్టాంగ పాదాభివందనం చేశాను. అయ్యగారు సంతోషించి దీవిస్తూ " భావయుక్తులు బహు అరుదురా! 'సహదు' 'సహ' అంటే ఆరుగుణాలని 'దు' అంటే విడుచుటని అర్థం. అంతేకాని సాధువేషం వేసుకున్న వాళ్ళందరు సాధువులైపోరు. మనస్సును ఆధీనంలో వుంచుకొని యింద్రియాలను జయించిన వారే సాధువులు అతడే యోగి" అని నాకు వుచిత వాక్యులను బోధించాడు. ఇప్పటి సాధువులు యీ మాటలంటే

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఎంతమంది పారి పోతారో?

తొర్లికొండాశ్రమంలో దత్తాత్రేయ విగ్రహప్రతిష్టకు అయ్యగారే యజ్ఞం చేశారు. ఆ రోజు బ్రాహ్మణ వంటకాలని తెలియక ముట్టుకున్నాం. అయ్యగారు నిమిత్త దోషంగా ఎంచి ఆ వంటకాలను మాకే యిచ్చివేశాడు. బ్రాహ్మణ భోజనం ఎంత బాగుంటుందోనని వడ్డించుకొని తిన్నాం. అప్పుడర్థమయింది. బ్రాహ్మణత్వం ఎంత గొప్పదో, ఉప్పకారం, మసాలలు లేని శుద్ధ సాత్వీక వంటకం తినటం వల్లే సాత్వీక భోజనం సత్వలక్షణాలతో భూసురులయినారని తెలిసివచ్చింది. ఇది తెలియటానికి భగవంతుడీ ఘటనను యీ దాసునికి ప్రసాదించాడు. వాటిని మేం తినలేక పోయాం. ఏళ్ళకొద్ది అలవాటైంది. ఎలా తినగలం అయ్యగారు తాలింపులేని పచ్చి చింతపులుసుతో ఆనందంగా తిన్నారు. నేను బ్రాహ్మణులతో కలిసి పనిచేశాను. ఇప్పటి వాళ్ళు మాంసం మధ్యం తీసుకొనని వాళ్ళు లేరేమో అందుకే అన్నింటి ధరలు పెరిగి పోయినాయి.

నేను వుల్లి, ఎల్లి వుప్పకారాలను మానుకోవటంలో ఈ అయ్యగారి ప్రభావం నాపై వుంది. పన్నేండేండ్ల నుండి ఆహార విషయాల్లో యిన్ని తంటాలు పడ్డా అయ్యగారి స్థాయికి ఎదుగలేక పోయాను. బ్రాహ్మణుడై పుట్టటం సామన్యమా! ఎన్నో జన్మలు పరితపిస్తేగాని పొందలేం. సాధకులకు అతి చిన్నవిషయాలే వున్నతికి తోడ్పాటునిస్తాయి. అందుకే యీ దాసుడు ఎక్కడ సత్యసంధులున్నా రెక్కలు కట్టుకుని రత్నాలను ఏరుకునేవాడు. కరబుజ ముక్కలు తింటున్న అయ్యగారిని విడియో తీస్తుంటే అవి మాంసం ముక్కలుగా విడియోలో కనిపిస్తాయని వీడియో తీయవద్దని చిన్న పిల్లాడిలా మారాం చేశాడు. ఆ ఘటన నాస్మృతి పథంలో నిలిచిపోయింది.

తమిలావధూత :-

ఈయన తాళ్ళరాంపూర్ వీధుల్లో పిచ్చివానిలా తిరుగుతూ వుండేవాడు. ఆయన బయటకు వినిపించేలా తనలోతాను మాట్లాడుకున్నా భాషతెలియక పిచ్చివాడనే అనుకున్నారు. స్నానం చేయడు. ఏదివేస్తే అదితింటాడు. ఒక్కొక్కసారి మన్నుకూడ బుక్కుతాడని అన్నారు. ఆయనను గాంచిన మొదటిసారికే అది పిచ్చికాదని సమస్థితియని గుర్తించాను. ఇన్నేండ్లు నా ప్రక్కనే యీ అవధూత వున్నా అతనిని దర్శించాలని కాని, మాట్లాడాలని కాని నాకెన్నడు అనిపించలేదు. చూడటం వేరు దర్శించటం వేరు కదా!

సంవత్సరం గడిచినాక యిల్లు మార్చాను. బోనగిరి నర్సారెడ్డి నాతో " సాంబయ్యను పిచ్చివాడనే అనుకున్నాం. ఈ తమిలాయన కూడ అలాంటి బాపతేనేమో? అని అనుమానం వ్యక్తం చేశాడు. రెడ్డితో నేను" అది పిచ్చికాదు. అది దైవపిచ్చి ఈయన అవధూత ఇట్టి వారి చర్యలను భక్తితో నిరంతరం కనిపెట్టుక పరిశీలిస్తే మనకు కొంత బోధపడుతుంది. నీకు ఓపిక వుంటే ఆపనిచేయు " అని సలహా యిచ్చాను.

మనస్సుంటే తప్పక మార్గంముటుంది. ఒక మహిళ స్వామి మహిమొకటి యిలా చెప్పింది. ఒకరోజు వర్షం బాగా కురుస్తున్నది. ఈమె గొడుగు పట్టుకొని పనిమీద అటుదిక్కు పోతున్నది. అతడు నిలిచివున్న చెట్టు మీద ఒక చుక్కవాన కురవటం లేదు. ఆమె ఆశ్చర్యపడి పరిశీలనగా చూసింది. ఆచెట్టుపైనే వాన కురవటం లేదని రెడ్డితో అచ్చెరువందుతూ చెప్పింది. దివ్యాత్ములకు ప్రకృతికూడ భయపడి వాళ్ళకనుకూలంగా మసులుకుంటుంది. ఇలాంటివి ఎందరో మహానీయులకు జరిగాయి. ప్రాప్తమున్న పుణ్యాత్ములకే యిట్టి ఘటనలు కనిపిస్తాయి, వినిపిస్తాయి.

అవధూతను ఒకరోజు రెడ్డిగారు మా ఇంటికి తీసుకవచ్చాడు. మేం బిక్షనిచ్చాం. రెడ్డిగారు రాత్రిపూట నన్నతని వద్దకు తీసుక పోవాలని ఎంతో యత్నించాడు. ప్రారబ్దం నన్ను పోనీయలేదు. పోవాలని అనుకున్నా పోలేకపోయాను. ఏండ్లకొద్ది రాంపూర్‌లో వున్న స్వామి చివరికి ప్రక్కనున్న గుమ్మిర్యాలకు పోయి సమాధిచెందాడు. అంటే మనం ఎక్కడ పుట్టాలి. ఎక్కడ గడపాలి. ఎక్కడ గిట్టాలి. అన్ని ముందే నిర్ణయించబడి వుంటాయన్నమాట. అందుకేనేమె దునీవాల దాదా నృసింహసరస్వతి సాంబయ్యస్వామి యిలా ఎందరో ఎక్కడోపుట్టి ఎక్కడో సమాధిచెందినారు.

పల్లిగుట్ట రాములు మహారాజ్ :-

ప్రారబ్దం విచిత్రమైనది. చరిత్ర చెప్పిన సత్యమిది ఎందరో అనామకులు రాజులయ్యారు. మహారాజులయ్యారు. అట్టి వారిలో పసులను గాసి మహారాజ్ అయిన ఈ రాములే నిదర్శనం. నందిపేటకు కొద్దిదూరంలో పల్లిగుట్ట ప్రాంతంలో పశువులను కాసే రాములకు తాతరూపంలో దైవం దర్శనిమిచ్చి ఒక గుహలోకి తీసుకుపోయినాడు. ఏదో బోధచేసి నాడని లోక ప్రతీతి నాటినుండి దైవకృపతో యితరుల కష్టాలు తీరుస్తూ రాములు మహారాజ్‌గా ప్రసిద్ధిగాంచాడు.

2004 జూన్‌లో మా ఇంటికి వచ్చారు. స్వామికి పాదపూజ చేశాం. మా ఆతిథ్యం స్వీకరించి భోజనం చేశారు. స్వామియోగ తేజస్సుతో వెలిగి పోతున్న ముఖవర్చస్సు గల

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

యోగి. చూపరులు అట్టే పాదక్రాంతులవుతారు. నిగర్వి, సాత్వీకులు, సౌమ్యులు 5.4 అడుగుల ఎత్తుండి బంగారు మేని ఛాయ, తేజోమయ నయనాలు గల స్వామి తెల్లని దోవతి నిండు కమీజు, తలపై యోగశిఖ నిండు గడ్డంతో వెలిగిపోయె స్వామిని దర్శించుకొని చూసి తీరవలసిందే. నందిపేటలోని స్వామి వారి ఆశ్రమం శరవేగంతో అభివృద్ధి చెందుతూనే వున్నది.

జ్ఞానేశ్వర మహారాజ్ :-

జీవితం విచిత్రమైనది. బంధాలు, భాందవ్యాలు ఎక్కడెక్కడి నుండియో ముడిపడుతాయి. విడివడుతూవుంటాయి. పూర్వ సంస్కార బలంవల్లె యివన్నీ జరుగుతూ వుంటాయి. ఈ స్వామి బాల్కొండ నుండి 1983లో తొర్లికొండకు వచ్చారు.ఊరికి బయట ఒబ్బెర కాలనీకి దగ్గరగా రొడ్డుప్రక్కన ఎకరం భూమి కొని ఆశ్రమం ఎర్పరుచుకున్నారు. ఆశ్రమం అయ్యెంతవరకు గుద్దెటి హనుమాయి యింట్లోనే వున్నాడు. ఆశ్రమంలో రావి, మర్రి, వేప చెట్లను నాటినాడు. అవి బాగా వృద్ధిచెందినాయి. ఈయనతో నా అనుబంధం కొంతకాలం కొనసాగి విడిపోయింది. స్వామి5-4" అడుగుల ఎత్తుండి ముదురు చామనచాయలో దృడంగా వుండేవాడు. స్వామి తెల్లని లుంగిపైన వస్త్ర కప్పకొని నిండు గడ్డంతో సుచిశుభ్రంగా వుండేవాడు. ఒడ్డెకులానికి చెందిన వాడు కావటం వల్ల అందరు ఒడ్డెమహారాజ్ అనియే పిలిచేవారు.

స్వామి కాళిమడమకు పెద్దకాయకాసి వుండేది. ఆసనసిద్ధికిది నిదర్శనం. గట్టి సాధనచేసి సాధించుకున్న ఘనుడు. నేను కూడ నిత్యం యోగసాధకున్ని రోజు 2 గంటలు

స్థిరాసనంపై సాధనచేసినా నాకు కాయ కాయ లేదు. ఇతరుల మానసములనెరిగినవాడు. ఇతడు చెప్పేవి నిజమయ్యేవి. ఇతడు రాజసగురువు. సాత్వీకంలో అరుదుగా వుండేవాడు. సాత్వీకంలో వున్నపుడు యీయన పలికిన పలుకులు నిజమై నిలిచేవి. ఏతత్వంలో వున్నవాళ్ళకు ఆతత్వం గురువులే లభిస్తారు.

స్వామీజీ నిత్యం 12-00గంటల రాత్రి ధ్యాన్నాదులు చేసేవారు. మాతాజి ఒకసారి నన్ను అమ్మ రాత్రి 12-00 గంటల నుండి 3-00 వరకు రాక్షసులకు చెందిన సమయం మనం చేసినతపస్సంతా రాక్షసులకె చెందుతుంది. చేయరాదని గట్టిగా హెచ్చరించింది. నేను యీ మాట అంటే స్వామి శిష్యులు కొందరు

పరిహాసించారు. దివ్యాత్ములు సత్యమే చెప్పతారు. అందుకే యోగ్యుడైన గురుని వెతుక్కోమంటుంది. శ్రీ గురుచరిత్ర సాత్వీక గురువులు నూటికొక్కరే వుంటారు. వీళు ళ్ళవాళ్ళకునచ్చరు. వాళ్ళు వీళ్ళకు నచ్చరు.

1991లో శిరిడీసాయి సుచరిత్ర చదివిన నేను సాయి అంతటి దివ్యాత్మున్ని దర్శించుకొని ధన్యున్ని కాకపోతినే అని బాధపడుతున్న నాకు శ్రీ శబరీమాతయే నీ కోరిక తీర్చగల యోగ్యురాలని అంతటి యోగ్యులు యిపుడులేరని సామియే నాకు మార్గంచూపారు. నాస్థితిని గుర్తించి నన్ను పిససాంబయ్యవే అని తరుచు నన్ను పురికొల్పి ఆయన ప్రేమకు పాత్రున్ని చేసింది కూడ యీయనే. మా ఆర్మూర్ భీంగల్ తాలుకల్లోనే యీ మహారాజ్ తప్ప ఎవరు సాధన చేసి సాధించుకున్న వాళ్ళు లేరనియే చెప్పాలి.

అమ్మను దర్శించుకోవాలనే తాపత్రయం పెరుగగా ఒకనాటి రాత్రి 4-00 గంటలకే తొర్లికొండకు వెళ్ళి స్వామితో కలిసి తాడువాయిలో వాలినాం. అమ్మ నా మొదటి దర్శనానికే దివ్యంగా కరుణించి సాష్టాంగ పాదాభివందనంకై అవకాశం యిచ్చటేకాక పాధతీర్థం యిచ్చి నాసంశయాలన్నింటిని తీర్చిబ్రోచారు. ఈ స్వామి ద్వారనే మాచారెడ్డి స్వామి పరిచయమైనారు. మేము గంటల కొద్ది రాత్రుల్లు ముచ్చటించుకనేవాళ్ళం ఆదినాలేవేరు.

ఈ స్వామి మాటలు చిత్రంగా వుండేవి ఈయన తెల్లచెరుకులు కావాలంటే సిగరెట్లు కావాలని అర్థం. నేను మగన్ని చేసుకున్నానంటే దీక్ష తీసుకున్నానని, ఆశ్రమం చేసుకున్నానని అర్థం భక్తుల గూర్చి మేం భగవంతునికి దరఖాస్తు చేస్తాం అంటే మేము భగవంతుని సేవకులం మీ మాటలు వారికి తెలియచేయుటే మాపని అని అర్థం.

నేనేమో సాత్వీకున్ని, స్వామియేమో రాజసుడు మా యిద్దరి భావాలు కలువక బేధించుకునేవాళ్ళం. ఈ వాధబేధాలు సున్నితంగా వుండేవి. కొన్నాళ్ళకు నాకు జ్ఞానోదయమయింది. ఇది యుగధర్మమని, మనం పట్టించుకోరాదని, వాదనతో పనిలేదని తెలిసివచ్చింది. సాత్వీక కోపం దుర్వాసునిలా లోకానికి మేలుచేస్తుంది. రాజసకోపం రావణ, దుర్యోదననాదుల్లా లోకాన్నిపీడిస్తుంది.

స్వామి గురువుగారు పాముకాటుతో మరణించగా తనకళ్ళతో స్వయంగా చూశాడట అందుకే కసిపెంచుకొని కనిపించినపామునల్లా చంపేవాడు. నేనీయన ఆశ్రమంలో మౌనదీక్ష పూనినపుడు ఒక దివ్యనాగేంద్రంను చంపవద్దని వేడుకున్నా వినక చంపేశాడు. అంతే అతని కాకు చేయి పడిపోయినాయి. చర్యకు ప్రతి చర్యవుంటుంది. వీటిని సామాన్యులు గ్రహించలేరు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నేను వద్దనుకొని ఆశ్రమం పోకున్నా ఏదో ఆకర్షణ నన్ను పట్టిలాగేది. అదే పూర్వాను బంధమెమో? 1997 వరకు యీ బంధం కొనసాగి తరువాత విడిపోయింది. మేం విడిపోయినా నన్ను గూర్చివున్నమాటే చెప్పేవాడట. కృష్ణాహరితో స్వామి " మీ యింట్లో అందరికన్న మీ పెద్దమామ ఆధ్యాత్మికంలో గట్టిపిండం.అని మెచ్చుకున్నాడని నాతో అన్నాడు.

నేను సద్గురువుకై 18దినాలు శిరిడిలో దీక్షపూనినాను. స్వామియే నాగురువని నాకు స్పష్టమైన సంకేతాలు అందినాయి. స్వప్నంలో యీ స్వామి కనిపించాడు. గంగాధర్ ఆర్మూర్ మహాశయ్ యీ స్వామిపాదాలు తాకుతూ కొందరికి ఎంత చెప్పినా అర్థంకాదు. అని నాకు వినిపించేట్లు అంటున్నాడు. అంటే యీయనే నీ గురువు నీకర్థమవటంలేదాని అర్థం.

రెండవసారి మళ్ళీ స్వామి కలలో కనిపించాడు. తెల్లని మల్లెపూలలాంటి వస్త్రాలు ధరించి సుచియై నా చేతితో ఒక లడ్డును వుంచి నాకేమిస్తావని నా కళ్ళలోకి చూస్తున్నాడు. ఇంకెన్నో నిదర్శనాలు నాకు జరిగినా సందిగ్ధంలోపడి స్వామితో చెప్పకోలేదు.

మా యిద్దరి స్వభావాలు ఒకటి కాకపోవటం వల్ల స్వామిని గురువుగా స్వీకరించ మనస్సాప్పక నేను శిరిడీసాయిబాబాతో మోరపెట్టుకున్నాను. ఇన్నేళ్ళు మిమ్మే సేవించినందులకు యిదియా ఫలితమని సాయితో దెబ్బలాడినాను. నేను పడిన మానసిక సంఘర్షణ యింతా అంతకాదు. అందుకే స్వామికి ఏడాది వరకు చెప్పనేలేదు. స్వామి సంకేతమిస్తేనే దీక్ష గూర్చి చెప్పతాననుకున్నాను. ఎందరికో ఎన్నోచెప్పే స్వామి యీ విషయంలో నాకెట్టిసంకేతం యివ్వలేక పోయాడు. దీక్షనివ్వటం వేరుగా వుంటుంది. ఇలా తత్సారపు అయిష్టత మాటలే అనేవాడు. సంశయంతీర్చుకోను ఏ స్వాములవద్ద కెళ్ళినా ఎవరు దొరకక ఈయనే నా గురువని నిర్ణయానికి వచ్చాను.

నేను అమ్మతో చెప్పకుంటే ఆయనతో దీక్ష దీసుకోమని చెప్పటంతో నేను స్వామితో వున్న విషయం చెప్పేశాను. అప్పుడు కూడ పై మాటలే అన్నాడు. తమ్ముడు హనుమాయి నాకు దీక్ష నివ్వక ఎందుకాలస్యం చేస్తున్నావని ఒత్తిడి కూడా చేసారు. వీళ్ళతో కూడ అందరికిచ్చినట్లు యీయనకు కుదరదని దాటవేసినాడు.

అసలైన సద్గురుడు లభించేవరకు ఎన్ని జన్మలైనా పడిగాపులు కాస్తానని అప్పటివరకు శిరిడీసాయిబాబానే దైవగురువుగా సేవిస్తానని దృడంగా నిర్ణయించుకున్నాను. భగవంతుడే యీ ఘటన ద్వార నాకు మేలుచేశాడని సంతోషించాను. ఏడాది తిరుగకుండనే సాంబయ్య సామి ద్వార శ్రీ శబరీమాతను సద్గురుదేవులుగా ప్రసాదించి సాయిబాబా నన్ను

బ్రోచారు.

నేను సైలాని మహాదేవ్ దర్శించుకోను స్వామి అనుమతి కోరినాను. స్వామి వద్దన లేక " దూరపు కొండలు నునూపు అక్కడేమున్నది. రాళ్ళురప్పలు తప్పా" అని వురకున్నాడు. నేను స్వామిని అపార్థం చేసుకొని అంతదూరం వెళ్ళినా స్వామిలేడు సమాధిచెందినాడు. ప్రయాణం సాపిగా సాగలేదు. మహోరైనా సరిగా చూడక తిరిగి వచ్చేశాం. శిరిడీసాయి కూడ ఒక భక్తునితో" చెప్పగా వినంకుంటే చేసేది ఏమున్నది ఇక అడుగటమెందుకు" అని అంటాడు.

కారణాంతరాలవల్ల నేను స్వామిని గురువుగా స్వీకరించలేకపోయాను. నేను సాయి సంకేతాలను సరిగా గుర్తించలేకో! సాయియే మొదట యీ స్వామిని ప్రసాదించి నా మొర ఆలకించి సాత్వీక శిష్యునికి రాజస గురువులే తగడనియో తప్పించినాడు. కొన్ని దినాలకు కృష్ణాహరి బలవంతం మీద తోర్లికొండాశ్రమం పోయాను. మా అక్కవాళ్ళందరు వచ్చారు. అలిగి అశ్రమానికి రాని మగ్గిడి రమేష్‌ను మహారాజ్ కోపంతో పలికిన మాటలకు నాకు ఆశ్చర్యం వేసింది. అలిగిన బిడ్డను బుజ్జగిస్తాం కాని శపిస్తారా! పోకపోక పోయిన నాకే యీ మాటలను భగవంతుడు వినిపించాలా! వివేకంతో నీవు యీ స్వామినుండి విడిపోవడమే మంచిదైనది. లేకుంటే నీపరిస్థితి కూడ యిలాగే అయి వుండేదని కాబోలు యిలా వినిపించాడు. సద్గురుడు సాయిబాబా ఏది చేసినా మన మంచికే చేస్తాడని యీ దాసుడు చేతులెత్తిమొక్కాడు.

1996లో మా తండ్రి మరణించటం. ఏడాది తిరుగకుండ నన్ను స్వామి మౌనదీక్షకై ఊర్చోబెట్టటం, చివరి దినంలో స్వామి గొడవపడి మనస్సుపాడు చేసుకోవటం, యివన్నీ జరిగిపోయినాయి, అయినా నేను చలించలేదు. ఊళ్ళోని భక్తులందరు స్వామిదే తప్పని అనే సరికే తప్పను కప్పిపుచ్చ అబద్దమాడి నన్ననిందించాడు. నన్ను నిందించింది, ముఖ్యంకాదు. సత్యంకావాలి. లేనిదాన్ని వెతుక్కోవటం మూర్ఖతయని భావించి మనస్సు మార్చుకున్నాను. స్వామి నా మనఃపలకం నుండి తొలగిపోయినాడు. నాకు నచ్చనివి చేయడం చేతకాని వాన్ని.

తెల్లవారి మా అక్కయింటికి వచ్చి " ఆవు గడ్డివేస్తేనే పాలు యిస్తుంది. అతనికి పాలుకావాలి ఆ ఆవు ఏ బురదలో మునిగితే ఆయనకేం" అని స్వామి మనస్సులోని మాట చెప్పాడు. ఇదిఅన్నెంతో ఆలోచింపజేసింది. ఇక్కడ రెండు ప్రశ్నలు వుదయించాయి. దక్షిణ యివ్వందే దీక్ష దొరుకదని, ఎంతటి వాడైనా గురుదక్షిణ సమర్పించుకోవలసిందే యిందులో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సందేహం లేదు. రెండవది గురువు ముఖ్యంకాని గురు నడకతో నీకు పనిలేదని భావం. నేను అరతర్కధనంతో కూరకపోయాను. పాలు మలినమైవిరుగుతాయి. గురుడు శిష్యునివుద్దరించాలా! శిష్యుడేగురుని వుద్దరించవలసి ఉంటుంది. గురుచరిత్ర శ్రీ రామకృష్ణ పరమహంసలు గురువును పరిక్షీంచే స్వీకరించుమన్నారు.

గురుని ఎన్నుకున్నాక ఏమీ చేయరాదు సుమా! ఇది గురు శిష్యుల సంబంధం ఇద్దరి మధ్యనున్న అనుబంధంలో మూడోవ్యక్తి తావుండదు. ఉంటే అది ప్రేమేకాదు. బేరమవుతుంది. స్వామినాతోనే అనవచ్చుకదా? భేరమెందుకాడినట్లు?

నిర్మలాత్మున్ని, సత్యాత్మున్ని సద్గురువుగా ప్రసాదించుమని సాయి! మిమ్మువేడుకుంటున్నానే. ప్రార్థనలు, పూజలు, తప:ధ్యాన్నాదులు సద్గురునికై సప్తాహా పారాయాణాలు, ఎన్నెన్నో దీక్షలు పూనికగా పూనినాను. ఇవనీ ఏమైపోయాయి? బాబా! మీరిచ్చే ఫలితం యిదేనా? ఇవినాకు పరీక్షలా? ప్రారబ్దఫలమా? స్వామికి మాటిచ్చానే కాని నామనస్సు మనస్సులో లేదు. నాలో కోటి ప్రశ్నలుదయించాయి. సాయి నన్ను రక్షిస్తాడని నా మనస్సు చెప్పతున్నది. బాబాపైనే భారముంచాను.

నేను జింక చర్మంవాడినా, మట్టిపాత్రలో తిన్నాగాని నా ఆధ్యాత్మికొన్నతిని చూసి ఆనందించక చాటుమాటుగా ఎన్నోమాటలనేవాడు. ఈ చాటు మాటలే నాకు నచ్చకపోయేవి.

ఇతనికి నేనంటే ఏమిటో బాగా తెలుసు. 1998 వేసవిలో స్వామితో కలిసి కుంభమేల యాత్రలకై వెళ్ళినాం. రైల్లో మేమిద్దరం ఒకేచోట కూర్చొని ఎన్నోవిషయాలు మాట్లాడుకున్నాం. మా యిద్దరి వ్యవహారం బెడిసికొట్టిన తరువాత యీ యాత్ర జరిగింది. స్వామియే నాతో నీకు ఉత్తుత్త గురువు పనికిరాడు. యోగ్యతలేనివాడు దీక్షనిస్తేవాడు కాలిపోతాడు అని భయంతో కళ్ళు పెద్దవిగా చేసి రెండుసార్లు అన్నాడు. ఇవి నేను దీక్ష తీసుకోకముందు అన్నమాటలె నాకానాడు సత్యాత్మగురుడే లభిస్తాడనిపించింది. ఇందులో కల్పితంలేదు. ఆయన మాటల్లోనే ఉన్నది ఉన్నట్లుగా చెప్పినాను.

మా యిద్దరి బంధంతో నాకెంతో మేలుజరిగింది. మంచి తపోధనుడైనా ఈఫ్యాసుయలవల్లే తగ్గిపోయినాడు. తన కోపమే తనను కాల్చేస్తుందని ఎవరిదివారికి తెలుస్తుంది. మాయను దాటిరావటం మహాదుర్లభం. దీనినే ప్రారబ్దబలమంటారు. కొందరు వివేకంతో జయించవచ్చని గూడచెప్పతారు.

సత్యం చెప్పతున్నాను నేను రాగ ద్వేషాలకు పోకపోవటం వల్లనే వీరి సాంగత్యంలోనా ఆధ్యాత్మికోన్నతి కల్గింది. ఈ దాసుడు గొప్పల కొరకు చెప్పకోవటంలేదు. తావిలేని తీగలాంటి నా పరిస్థితిని చూసి తమ్ముడు చంద్రం నన్ను ఆచలగురువును ఆశ్రయించుమని సలహాయిచ్చాడు. నాకివేవి నచ్చక అమ్మ శ్రీ శబరీమాత వైపే మొగ్గుచూపినాయి. అమ్మతో స్వామివద్ద దీక్ష తీసుకుంటున్నానని చెప్పి మళ్ళీ అమ్మను దీక్షనివ్వమని అడుగలేక సాంబయ్య స్వామిని ఆశ్రయించాను. అమ్మ కరుణించింది. శిష్యునిగా స్వీకరించింది.

స్వామికున్న డబ్బు పిచ్చిని తీర్చుటకై నేను శిష్యున్నయ్యాక స్వామికి తులాభారం చేయాలని అనుకున్నాను. ఈ తులాభారాన్ని అమ్మకు ఘనంగా చేసి కొంతలో కొంతైనా గురుదేవుని ఋణం తీర్చుకున్నాను. స్వామి శిష్యులు స్వామితో నీకు జరుగాల్సిన తులాభారం అమ్మకు జరిగింది. మంచి శిష్యున్ని పోగొట్టుకున్నానని బాధతో అన్నారట.

నావాళ్ళందరు నన్ను పిసినారియని యీసడిస్తారు. భోజనాలు పెట్టినా కార్యక్రమాలు చేసినా నేనెవరికేం తక్కువ పడలేదు. అన్నీ బాగానే చేశాను. ధనసంపత్తులను గడ్డిపోచతో సమంగా చూస్తానని వీళ్ళకు తెలియదు. అవసరానికి ఎన్నడూ వెనుకాడలేదు. దుబారా అంటే నాకెంతో బాధ. నీళ్ళను కూడ నేను ఎంతో పొదుపుగా వాడుతాను. పొదుపు అనేది నాకు పుట్టుకతో వచ్చిన సుగుణమది. నేనెన్నడూ డబ్బుకోసం ప్రాకులాడలేదు. ఇదంతా భగవత్ ప్రసాదమనే భావించాను.

స్వామి 1998 జనవరి నెలలో మా యింట్లో గడిపాడు. నేను అమ్మవద్ద దీక్ష తీసుకోబోతున్నది. స్వామితో చెప్పినాను. స్వామివిచారంగా మేం ముందే నీకు చెప్పాం నీకు దీక్షనిచ్చేవాళ్ళు వేరుగా వున్నారని హీన స్వరంతో బాధపడుతూ అన్నాడు. నేను అమ్మవద్ద దీక్ష తీసుకొని తేది. 13-06-1998నాడు తొర్లికొండాశ్రమం పోయి నూతన వస్త్రాలు సమర్పించుకున్నాను. స్వామి మనస్సును శాంతింపజేయ " దీక్షప్రధానం కాదు భావమే ప్రదానం. నేను భావంలోనే వుంటాను" అని సమాధానపరుచ చూశాను. నేను భావంతో వుండజూపినా, స్వామి భావంమారింది. స్వామి అంతరంగాన్ని గమనించిన నేను క్రమంగా దూరమైనాను. ఆనాటి నుండి మా యిద్దరి సంబంధాలు సజావుగా సాగలేదు.

స్వామి తల్లి అవసానకాలంలో తొర్లికొండాశ్రమానికి వచ్చి ఇక్కడేవుంటానని బ్రతిమాలిందట. స్వామి వానప్రస్థుల ఆశ్రమంలో రక్త సంబంధికులకు తావుండదని భావించి బలవంతంగా యింటికి పంపేశారట. స్వామికి బాగా తెలిసిన శిష్యులున్నారు. ఈ లోకంలో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తల్లినిమించిన దైవంలేదనే వాస్తవ సత్యాన్ని వివరించి స్వామికి సేవచేసే భాగ్యాన్ని కలిగించవలసింది. తల్లిదండ్రుల ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకొలేనిదంటారు పెద్దలు.

శ్రీరామకృష్ణులు తల్లి అవసాన కాలంలో తానున్న దక్షిణేశ్వరానికి రప్పించుకొని ఎనలేని సేవలు చేశాడు. పరమహంస తల్లిమరణానికి చిన్నపిల్లాడిలా విలపించాడు. శ్రీ శబరీమాత తల్లి మరణాన్ని తట్టుకోలేక నిత్యం సమాధివద్దకుపోయి విలపించింది. గీత భాగవతాది గ్రంథాలెన్నో చదివిన శిష్యులు కొందరు నాతో తల్లిని ఆశ్రమంలో వుంచుకొనటానికి సాధు ధర్మాలు అడ్డొచ్చాయని అంటే నాకు ఆశ్చర్యంవేసింది.

స్వాముల జీవితచరిత్రల్లో వాళ్ళెంతటి యోగులైనా తల్లిదండ్రులకు సేవలుచేసి తరించిన వారెందరోవున్నారు. ఎన్నో గ్రంథాలు చదువవచ్చును. పాట్టకూటికై ఎన్నైనా మాట్లాడవచ్చు కాని సత్యాన్ని చూపలేరు. అందుకే వీళ్ళను శుష్కపండితులని అంటారు. కారణంవీళ్ళకు అనుభవం వుండదు. శ్రీ సుందర చైతన్యస్వామి తేది. 31-07-2004 ఈనాడు వార్తా పత్రికలో యిలా వ్రాశాడు. దైవీగుణాలు లేని తల్లితండ్రులను దైవంగా భావించలేం పూజించలేమని సెలవిచ్చాడు. ఇది అనుభవంలేని అర్థరహితవ్యాఖ్యానం. తల్లిదండ్రులే ప్రత్యక్షదైవాలని వేదాలు పురాణాది ఉపనిషత్తులు ఘోషిస్తున్నాయే. ఇది ఎవరినీకించపరుచ చెప్పటలేదు. సాధకులకు ఇది ముఖ్యమైనదని యీ దాసుడు విన్నవిస్తున్నాడు క్షమింతురు గాక.

తల్లి ఆది దేవత తండ్రి పెద్దగురడు. తల్లిదండ్రుల అనుమతితోనే గురుదేవున్ని స్వీకరించాలి. సాధువు అయినంత మాత్రాన తల్లిదండ్రులకు సేవచేయవద్దని ఎక్కడలేదు. ఒకవేల వుంటే అది ఏ మతగ్రంథామైనా సరే గంగలో విసిరేయండి. కాల్చి బూడిదచేయండి. నాటి శ్రవణ కుమారునిలా తల్లిదండ్రులను కావిడిపై మోసి మాతృపితృ ఋణం తీర్చుకునే వాళ్ళు ప్రస్తుతకాలంలో ఎవరున్నారని అనుకునే యీ కలికాలంలో, కాశీనాథ్ అనే వుత్తరదేశభక్తుడు ఆర్థిక స్థోమతలేక తల్లి కోరిక తీర్చ కావడిపై తీర్థయాత్రలు చేయిస్తున్నది, టి.వి.లో చూపారు. నేను ఆనందంతో పొంగిపోయి ఆయనకు చేతులెత్తిమ్రొక్కినాను. తల్లిదండ్రులను పురుగుల్లా చూస్తున్న యీ కలికాలంలో యిదొక తూరుపు ముక్కమాత్రమే. తల్లిదండ్రులను దైవంగా భావించి సేవచేసేవారికి దేవతలు కూడ తీర్చలేని కోరికలు కూడ తీరుతాయి. ఇలా చిత్తశుద్ధి గలవాళ్ళు కోటికొక్కరేవుంటారు. దేశాలు తిరిగి రాళ్ళురప్పలకు మ్రొక్కుతారుకాని ఇంట్లో వున్న సజీవదైవాలను లెక్కచేయరు.

ఒక్కసారి కృష్ణాహరి తొర్లికొండ ఆశ్రమం పోదామనిఅన్నాడు. మా యిద్దరి

సంబంధాలు విడివడుతున్న సమయమది. నేను అల్లునితో నేను వస్తే స్వామివుండడు. నేను రాకుంటే స్వామివుంటాడు." నీకేది యిష్టమో తేల్చుకోమన్నాను. వానికి నామాట మీదనమ్మకంలేక అట్లెందుకే మామా! ఇద్దరం కలిసేపోదాంపద అని అన్నాడు. పయనైమానాం. నేను వానితో అది అంతే నీకర్థంకాదులే అని అన్నాను. స్వామి ఇశ్రమంలోలేడు అప్పడర్థమయింది వానికి.

ఇంకొకసారి కృష్ణారితో స్వామి వస్తానన్నాడు. వీనికి పనివుండి స్వామిని వద్దన్నాడు. బయటకు వచ్చి సైకిల్‌మోటార్ స్టాట్ చేస్తే ఎంతకూకాలేదు. వాళ్ళు వేసారిన తరువాత స్వామి వచ్చి యిప్పడు చాల్ చేయండి అని అన్నాడు. అంతే ఒకేసారికి స్టాట్ అయింది. ఇది స్వామి పనేనని స్వామిని కూడ తీసుకపోయినాడు.

స్వామి పక్షవాతంతో నాలుగేళ్ళు బాధపడినాడు. కృష్ణాహరి నాతో మామా! స్వామికి ఆరోగ్యం బాగవుతుందని మీరంటే తెచ్చిసేవ చేస్తాను" అని అన్నాడు. నేను బాగకాదు. నీవు చేసే సేవచేయఅని సలహాయిచ్చాను. వాడు అలాగే చేశాడు. 2002లో దత్తపున్నమికి పదిరోజుల ముందు నుండి ఆహారం పూర్తిగా మానుకొని నిరాహారియైనాడు. దత్తపున్నమినాటికి నాడి పూర్తిగా మందగించింది.

హనుమాయి పాలు త్రాగుమని బలవంతపెడితే చెంపమీద చెల్లున బలంగా చరిచాడట. ఆమె స్పృహతప్పి పడిపోయింది. స్వామి నిరాహారిగా వుండి ప్రాణలు వదులాలని ఎంతబలంగా సంకల్పించాడో తెలుస్తూనే ఉన్నది.అయినంత మాత్రాన అన్నం పెట్టి ఆదరించిన అమ్మను కొట్టాలా? ఏళ్ళకొద్ది చేసుకున్న తపస్సు క్షణంలో కోపం నాశనం చేస్తుంది. రెట్టేసిన పిట్టను కాల్చి బూడిత చేసిన ముని కళ్ళు తెరిపించిన సాధ్వీమణి మనకు తెలుసు. చివరి గడియలో స్వామి మనస్సు పాడు చేసుకోకుంటే ఎంతో మేలు జరిగివుండేది. పుట్టుకతో వచ్చిన గుణాలు అప్పటికప్పుడు పుడకలతో పోతాయా?ఇవే యింకొక జన్మకు సంచితమై వెంబడించవూ!

ఏది ఏమైనా స్వామి సాధకుడు అవడం వల్లే అలా వున్నత స్థితిలో ప్రాణాలు వదులగలిగాడు మంచి వున్నత జన్మే లభిస్తుంది. నిరాహారణం పాపహరణమే స్వామికి సాధులాంచనాతో సమాధినేర్పరచి అంత్యక్రియలు జరిపించారు. స్వామి సచ్చిదానందకు వుత్తరాధికారం స్వామి బ్రతికున్నపుడే యిచ్చారు. అతడు కృష్ణారిని ఉత్తరాధికారిని చేశాడు. ఆశ్రమం బాగోగులు చూసుకుంటున్నారు. శబరీమాత కరుణ రసామృత గ్రంధంలో ఎవరి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పేరు పెట్టక విమర్శించినందుకు మహరాజ్ శిష్యులు కొందరు మా గురువు గూర్చే విమర్శించారని భాధపడ్డారు. కొన్ని పరూష పదాలు వాడివుండవలసింది కాదు. నన్ను క్షమించుదురుగాక.

పుట్టపర్తి సత్యసాయియే - శిరడీ నిత్యసాయి



నకిలీ స్వాములతో నలిగి పోతున్న భక్త జనాలకు బాధ గురువులే తప్పభోధ గురువులు లభించటం దుర్లభమనేది జగమెరిగిన సత్యం. నేను శ్రీ సత్య సాయిని గూర్చి పత్రికలను చదువటం వల్లను,పలువురు బాబాను స్మగ్లరనో,మోసకాడనో, అసత్య బాబాయనో పలు నిందలను వేయటం జూచి నకిలీ బాబాయనే అనుకున్నాను. శిరడీ సాయిబాబా కూడాను అప్రస్తుత లీలాలను వేశ్యపనులని అంటాడు. విన్న వన్నీ నిజంకాదనేది సత్యం. మన కళ్ళతో చూడనిదే ఒకరిపై అభిప్రాయాన్ని ఏర్పరచుకోవటం తప్పుఅని యీ స్వామితోడి అనుభవమే ఋజువుచేసింది. వివేకం నశించినపుడు మనకళ్ళు మనల్నే మోసం చేస్తాయి కూడ.

అసత్య వాదులకు నేను దూరంగా వుంటాను. వారితో సహాచర్యమంటే నాకు యిష్టముండదు. తప్పుకో జూస్తాను. సద్భక్తులతో సాంగత్యం చేసే వివేకం భగవంతుడు యీ దాసునికి కలుగజేశాడు. పైకారణాల వల్ల నేనెన్నడూ బాబాను దర్శించుకోవాలని తలంచలేదు.

ఏండ్లు గడిచిపోతునే వున్నాయి. శిరడీ సాయిబాబా భక్తుడైన కామినేని నాగేశ్వరరావు నాకు ఒక నాడు తారాసపడినాడు. ఇతని కుమారుడు నా శిష్యుడు నేనతన్ని "కుటుంబమంతా కులాసేనా" అని అడిగాను. ఆయన విచారంగా "ఎక్కడి కులాసా? అబ్బాయి ఇంజనీయర్ చదువుతూ యాత్రలకై వెళ్ళి యాత్ర పూర్తి చేసుకొని అందరు తిరిగివచ్చినా మా వాడు తిరిగిరాలేదు". లాభంలేక పోయింది అని బాధపడ్డాడు.

నేను "ఎడపల్లి అయ్యగారిని కలుసుకొని అడుగరాదూ! తప్పక ఫలితముంటుంది. అని సలహా యిచ్చాను. ఆ సత్య గరిష్ట జ్యోతిష్యరత్నం "పిల్లవాడు చావలేదు. తప్పక లభిస్తాడు. కాని ఆలస్యంగా దొరుకుతాడు" అని సంతోష వార్తను వినిపించాడు.కన్నవారి ఆశలను చిగురింపజేశాడు.

ఆశ ఆశగానే మిగిలిపోయింది. నెలలు గడిచిపోయాయి. కామినేని దంపతులు వారి ఆరాధ్య దైవమైన శ్రీ శిరిడీ సాయిబాబా దర్శనంకై వెళ్ళినారు. సాయి దర్శనంకై వెళ్ళి 'క్యూ'లో నిలిచి వున్నారు. వీరి వెనుకాలే శ్రీ సత్యసాయి భక్తులున్నారు. వీళ్ళు మీదేవూరన్నారు. వాళ్ళు మాది హైదరాబాదు అన్నారు. మాదీ హైదరాబాదే మీది ఏ వీధిని అన్నారు. అరే మీరున్నది మేమున్నది ఒకే వీధి " అని ఒకరికొకరు పరిచయమైనారు. ప్రతి గురువారం సత్యసాయి భజనలలో పాల్గోంటూ సాన్నిధ్యం పెరిగింది. వాళ్ళ ఆవిడ పుట్టపర్తివెళ్ళి సత్యసాయి బాబాను దర్శించుకొంటే మేలు జరుగుతుందని ఒత్తిడి చేయసాగింది.

కామినేని దంపతులకు సత్య సాయి మీద నమ్మకం లేదు ఇంతగా బ్రతిమాలుతుంది ఒకసారిపోయి వద్దామని భర్తను ఒప్పించి పుట్టపర్తికి చేరుకున్నారు. ప్రశాంతి నిలయంలో మొదటి రెండు వరుసలలో వున్నవారికే దగ్గరుండి చూడటం గాని , కోరుకున్నది. చీటిలో వ్రాసి తీర్చుకోవటం కాని జరుగుతుంది. చీటిని బాబా తీసుకుంటే వారి కోరిక తప్పక తీరుతాయని ప్రతీతి.

దంపతులిద్దరికి మూడు రోజుల వరకుముందు వరుస రానేలేదు. "సెలవులు అయిపోయాయి" ఇక యింటికి వెళ్ళుదామన్నాడు. కాని ఆమె పట్టుబట్టి యింకొక రోజు వుండి పోదామని ఒప్పించింది. "శిరిడీసాయి దయ ఏమైనా కానీయండి" అని తలంచి 'క్యూ'లో వున్నారు. ఇద్దరు చీటిలో "బాబా! మా కుమారుడెక్కడ? లభిస్తాడా? అని వ్రాసి వుంచుకున్నారు.దైవం పరీక్షిస్తాడు ఇద్దరికి మొదటి వరుసలోనే చోటు లభించింది. బాబా మగవాళ్ళ వరుసనుండి నడుస్తూ భర్తనుండి చీటి తీసుకొని ముందుకు సాగినాడు. ఆ దివ్య వర్చస్సుకు భర్తకు నోరు పెగల్లేదు ఏమీ అడుగలేదు.

బాబా మహిళ భక్తుల వరుసలగుండా నెమ్మదిగా కదిలి భార్య చేతికున్న చీటి తీసుకున్నాడు.ఆమె ఆధ్యాత్మికంలో పండిన గట్టి పిండం. ఆమె సాయితో "బాబా! బాబా! మా బాబు అని వేడుకునేలోపే బాబా చేయెత్తి నీ బాబు క్షేమమని దీవించి ముందుకు సాగిపోయారు. దర్శనం ముగిసింది. ఆమె మనస్సు మనస్సులో లేదు. పగలు గడిచి పోతూనే ఉంది చెట్టంతటి కొడుకు ఏమయ్యాడోనని ఏ తల్లికి వుండదు? అది కడుపుకోత కళ్ళతో హృదయంతో చెప్పే భాషేకాని కవులకు గాని, రచయితలకు గాని, యింకెవరికి చెప్పశక్యంకానిది. తల్లి ప్రేమను మించింది. యీలోకంలో యింకేదైనా వున్నదా? కుమారుని జాడను గూర్చి ఆతల్లి మనస్సు తల్లడిల్లిపోతున్నది. గుండెతరుక్కుపోతున్నది. ఎన్నెన్ని రాత్రుల్లు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నిద్రహారములు లేక కుమారుని కొరకు కళ్ళు కాయలు కాసేలా నిరీక్షించారో.

వేదనభరిత రోదనలో నుండి వేయి ధారలై పారుతున్నాయి. బాబాను దరిజేరి బాబానోట బాబు క్షేమ వార్త వినాలని ఆమె పడుతున్న ఆరాటం యింత అంతాకాదు. బాబా విశ్రాంతి మందిరం చుట్టూ పచార్లు కొడుతున్నది. అవకాశం కొరకై అన్నిదారులను వెతుకుతునే వున్నది. మనస్సున్న వాళ్ళకు మార్గాన్ని భగవంతుడే చూపుతాడంటారు. అంతటి పటిష్టమైన భద్రతతో కూడిన కట్టుదిట్టాలను ఆమె ఎలా చేదించ గలిగిందో? ఆశ్చర్యకరం లోనికి వెళ్ళగలిగింది. ఎలా కాపలాదారుల కన్నుకప్పిందో తెలియదు. దీనినే వైష్ణవ మాయ యని అంటారు.

బాబా ఉదయం దర్శన మిచ్చాక పైనున్న విశ్రాంతి మందిరంలో విశ్రాంతి తీసుకుంటారు. మళ్ళీ సాయంత్రం దర్శనం వరకు క్రిందికి రారు. ఈ మధ్యకాలంలో బాబావద్దకు వెళ్ళటానికి సాహసించరు. ఎవ్వరినీ అనుమతించరు కూడ. క్రింద ఎవరూ లేరు. అంతా నిశ్శబ్దం నిర్మానుశ్యం అక్కడ ఎవరోఒక యువకుడు గుడ్డతో అద్దంలాంటి నేలను తుడుస్తున్నాడు. ఆ అమ్మ ఆవేదన బాబాహృదయాన్ని ఎంతగా కదిలించిందో! ఆర్తజన రక్షకుడు వుండబట్టలేక పై నుండి మెట్లు దిగుతూ రాసాగినాడు. పైనుండి బాబా మెట్లు దిగి రావటం అమ్మలోనికి రావటం రెండూ ఒకటైనాయి. ఆమె " "బాబా!బాబా! నా తనయుడు" అని అన్నంతలోపే బాబా ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ రెండు చూపుడు వ్రేళ్ళతో నేలను తుడుస్తున్న బాబుకేసి చూపిస్తూ మెట్లెక్కుతూ పైకి వెళ్ళిపోయినాడు.

ఆమె బాబుకేసి చూస్తూ వుండిపోయింది. ఆ బాబుకు తల వెంట్రుకలు, గడ్డం పెరిగి గుర్తించలేక వున్నాడు. చుట్టు దేనిని గమనించక తనపని తాను చేస్తూ వున్నాడు. తన తనయుని లాగే అనిపిస్తున్నది. ఆమె కళ్ళు పెద్దవిగా జేసి గుచ్చి గుచ్చి చూసింది. ఏ తల్లి తన కొడుకును గుర్తించలేదు? తన కొడుకే. ఆ తల్లి ఎదలో వేయి వసంతాలు ఒక్కసారి వెళ్ళివిరిశాయి. సంభ్రామాశ్చర్యాలతో తబ్బిబ్బైంది. "బాబూ"! అనిపేరు పెట్టి పిలిచింది. నేనురా మీ తల్లిని అని దగ్గరకు తీసుకోబోయింది. దివ్యోన్మత స్థితిలో మునిగి వున్నాడు, ఆబాబు, " అమ్మా! మీరెవరు?మీరెవరో నాకు తెలియదు? అని పట్టనట్లు దూరంగా తొలిగి పోయినాడు. ఆతల్లి ఏడుస్తూ "నేనురా"! నీతల్లినని అనేలోపే సేవకులందరు గుమిగూడి ఆమెను బయటకు తీసుకవచ్చారు.

ఆ తల్లి జరిగినదంతా పూస గ్రుచ్చినట్లుగా వాళ్ళతో చెప్పకున్నది. అక్కడి సేవకులు యామెను ఆ బాబు తల్లియేనని గుర్తించగలిగారు. బాబే గుర్తించలేనంత వైరాగ్యస్థితిలో

వున్నాడు. నెలల కొద్ది మానసిక క్షోభకు గురియైన తల్లిదండ్రులకు కొడుకు, లభించాడంటే ఏక కాలంలో ఆనందం దుఃఖం రెండూ ఒకేసారి ముంచుకొచ్చాయి.

బాబా సేవకులు బాబు తల్లిదండ్రులతో " చూడమ్మా? మేం బయట భక్తులు వుమ్మేసినది కూడ ఎత్తి ప్రభుసేవచేస్తున్నాం. మీ పుత్రరత్నానికి సాక్షాత్తు బాబాకే సేవ చేసే భాగ్యం లభించింది. ఎన్ని జన్మలెత్తితే యీ సేవ దొరుకాలి"?అని తల్లిదండ్రులను వోదార్చారు. మాయ ఎంత చిత్రమైనది. అంతటి భక్తురాలైనా. కొడుకనే మాయలో పడి స్థితిని కోల్పోజేసింది. తోటి యువ సేవకులు చేసిన బోధతో తనను తాను తెలుసుకొని యథాస్థితికి వచ్చింది. బాబా బెంగుళూరు వెళ్ళిపోవటంతో బాబాను కలుసుకునే వీలుకాలేదు. కనీసం కుమారుని పోటోనైనా తీసుకుందామంటే,తనయుడు ససేమిరా ఒప్పుకోక పోయేసరికే ఏదో విధంగానచ్చజెప్పి పోటో తీసుకున్నారు. కొడుకు దొరికాడన్న సంతోషాన్ని వాళ్ళు పత్రికలకు ప్రకటనలు యిచ్చి ప్రకటించుకున్నారు. కొడుకు యీ సంసారకూపంలోకి రావటానికి యిష్టపడలేదు. వాళ్ళే పుటపర్తి వెళ్ళి బాబును చూసుకొని వస్తూనే వున్నారు.

బాబు గానుగాపూర్‌లో తప్పిపోయాడు కాలినడకన పుట్టపర్తికి వెళ్ళుతున్న భక్త బృందం వెంటరమ్మంటే వచ్చాడు. ఇక్కడేవుండిపోయాడు. అనతి కాలంలోనే బాబాకు ఆంతరంగిక భక్తుడైనాడు. సాయిబాబాకు యీ దంపతుల కుమారుడేనని ఎలా తెలుసు? ఆ తల్లి ఆవేదనను గుర్తెరిగి వేలకానివేళ తల్లి వచ్చిన సమయానికే పైనుండి క్రిందికి దిగిరావటమేమిటి? ఇవన్నీ బాబా దివ్యత్వానికి నిదర్శనాలు. బాబా సర్వజ్ఞులని నాకు తెలియజేయటానికే ఇది వినిపించారేమోననిపించింది. శిరిడీ సాయి యీ సాయి ఒక్కరేనా? నాలో ఎన్నో ప్రశ్నలుదయించాయి అయినా పూర్తిగా విశ్వసించలేకపోయాను. సత్పురుషులున్నారని తెలిస్తేచాలు పక్షిలా ఎగిరివాలెనేను ఇంతజరిగినా బాబా దర్శనంకై వెంపర్లాడలేదు. ఇది కలికాలం. దేవుడే దిగివచ్చి ప్రత్యక్షమైనా నమ్మని కాలమిది. ఈ సందిగ్ధం తొలిగిపోను నేను అమ్మను ఆశ్రయించి "అమ్మా! వీరు మీ అంతటి దివ్యాత్ములైతేనే వారి దర్శన భాగ్యాన్ని యీ దాసునికి కలుగజేయండి " అని ప్రార్థించి మరిచిపోయాను.

భగవంతుడు దయా సముద్రుడు. మేం తాల్లరాంపూర్‌లో కాపురముంటున్నాం. పుట్టపర్తికి వెళ్ళవలసిన యాత్రా బస్సులో వస్తానన్న యిద్దరు దంపతులు రాలేదు. ఎలా? గంగాధరం టీచర్‌కు మేం జిప్తికి వచ్చాం. ఆయన మాతో "బాబా దర్శనంకై పుట్టపర్తికి వెళుళ్తున్నాం. రేపే ప్రయాణం వస్తారా"? అని అడిగాడు. నేను ఆయనతో "దైవంకరుణిస్తే తప్పక

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వస్తాను". అని మాటిచ్చాను. నాకెట్టి అశుభ శకునాలు కలుగలేదు. అన్నీ అనుకూలించాయి. తేది:-21-8-99 రాత్రికల్ల పుట్టపర్తికి చేరుకున్నాం.

నిజామాబాదు సత్యసాయి ట్రస్టు సౌజన్యంతో వేయిమంది భక్తులు పుట్టపర్తికి వచ్చారు. అందుకే మాకేయిబ్బందులు లేకుండా వసతులు ఏర్పరిచారు. రెండవ రోజునేను రెండోవరుసలో కూర్చోగలిగాను మాదిక్కు బాబా మంద గమనుడై వస్తున్నారు. మా దిక్కున్న వందల భక్తుల్లో కేవలం మా ముగ్గురి చీటీలు మాత్రమే బాబా తీసుకున్నారు.

బాబా ముఖ వర్చస్సు దివ్య తేజస్సుతో వెలిగిపోతునేవున్నది. శ్రీ శబరీ మాతాజీ కన్న కొద్దిగా ఎత్తుండి బాబాగారి ముఖం అచ్చం అమ్మ ముఖంలాగే వుంది. బాబా నా చీటీని అందుకుంటూ నా కళ్ళలోకి సూటిగా చూశారు. ఆ చూపు నీ సంశయం తీరుగాకా అన్నట్లు వున్నది. నేను నా చీటీలో దేవా! మీరు ఈ శిరిడీ సాయియే అయితే మా మధ్య భేదం లేదనే నిదర్శనం కలిగించు. నా గుహ్యచాపాల్యాన్ని తొలిగించు "అని అందులో వ్రాసి వుంచాను. ప్రతి చిన్న అవకాశాన్ని నేను ఆదికామ అంతం కొరకే వినయోగించుకున్నాను. మా యింటి అబ్బాయి నర్సారెడ్డి చీటికూడ బాబా తీసుకున్నాడు. అతను రాసినట్లుగా ఇంటర్‌లో పాసైనాడు. మా ట్రస్టు పెద్దలు ప్రత్యేక పాద దర్శనంకై బాబాను ప్రార్థించారు. బాబా సరేనన్నారు. మేము క్రమ శిక్షణగాలేక వచ్చిన సదవకాశాన్ని వినియోగించుకోలేక పోయాం.

మేం తిరుగు ప్రయాణమయ్యేరోజు పగటికి కేరళ దేశం నుండి 70 బస్సులలో వేలాది భక్తులు తరలివచ్చారు. ఎక్కడెక్కడి నుండో టూరిస్టులు వస్తూనే వున్నాయి. ఈ రోజు సోనం కేరళ వాసులకు పండగదినం థియోటర్ భవనంలో బాబా కొద్దిసేపు ప్రవచనమిచ్చారు.

తిరుగు ప్రయానంకై సమానులన్నింటిని సర్దుకుని సిద్ధంగా వున్నాం. నిర్వాహకులు బాబా ప్రత్యేక దర్శన భాగ్యంకై నిరంతరం ప్రయత్నిస్తూనేవున్నారు. వారి ప్రయత్నం ఫలించింది. భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోవటం వల్ల కార్డువున్న నిజామాబాద్ భక్తులను మాత్రమే లోనికి వదులుతున్నారు. పోతామనుకుని కొందరు భక్తులు కార్డులు పారేసుకున్నారు. ఇంకొందరివి గదిలో వున్నాయి, తెచ్చుకుందామంటే మేమున్న గది యిక్కడికి దూరం. కార్డువున్న వాళ్లనే లోనికి పంపుతున్నారు. కార్డులేక లోనికిపోలేక ఎందరో ఆడ మగనక రోధిస్తున్నారు.

మంజులమ్మ కార్డు లేదని బెంగతో నావద్దకచ్చింది. నా వద్దనున్న కార్డును ఆమెకిచ్చాను. నీకెలా అన్నది ఆమె.కార్డులేని వాళ్ళను కచ్చితంగా తిరస్కరిస్తున్నారు. నేను కార్డు రూంలో వుందన్నాను. చిత్రంగా నన్ను ఏమనక మొదటి గేటు వద్ద లోనికి పంపించారు.

ఇలా రెండు మూడు నాల్గు గేట్ల వద్ద ఇదేమాట చెప్పినాను. అంతే సద్గురుడు కరుణించాడు. లోనికి పంపించాడు.

గురుడెంతటి దయామయుడు? ఈ దాసునికి అడుగడుగున శిరిడీసాయి సత్యసాయి వేరుకాదన్న అద్వైతానుభూతిని కలిగిస్తూనే వున్నాడు. మమ్మందరిని ఆడ,మగ వేరు వరుసల్లో కూర్చోబెట్టారు. వేలాది భక్తులు కూర్చోగల విశాలమైనది ప్రశాంతి నిలయం. బాబా ప్రసన్నులై వరుసల మధ్య నుండి వస్తున్నారు. మెడ నుండి పాదాల వరకు భుజాల నుండి చేతివ్రేళ్ళ వరకు ధరించిన కుర్త శర్టు కాశాయం రంగులో వున్నది. పాటోలో వున్నట్లుగా తలకు గుబురు వెంట్రుకలు గడ్డం మీసాలు లేక ఆడవారి ముఖంలాగే వున్నది. అరవింద దశనేత్ర తేజోమయ సుందరాకారం చూడ వేయి కన్నులు చాలవు. 75 ఏళ్ళపైబడి బాబా వెంట్రుకలు ఒక్కటైనా తెల్ల బడక నల్లని తుమ్మెదల్లా వున్నాయి. ఏబదేళ్ళ వయస్సున్నట్లుగా బాబా అగుపడ్డారు.యోగుల మన: శరీరాలు ప్రకృతికి అతీతం.

బాబా మా ముందు వరుసలో మందగమనుడై వస్తున్నారు. చేయి విరిగిన ఒక భక్తునికై బాబా చేయి త్రిప్పి తెల్లని విభూతిని అతని చేతిలో ధారగా పోశాడు. అదే వరుసలో ఇంకొక భక్తునికి వాడు కోరుకున్న బంగారు వుంగరాన్ని ప్రసాదించాడు. మేమంతా చూస్తు వుండగా గాలిలో చేయి వూపి ఆ వుంగరాన్ని సృష్టించాడు. ఇవన్నీ భక్తుల భక్తిని దృడపరుచయిచ్చాడని ఎందుకు అనుకోకూడదు.

బాబా నేనున్న వరుసల మధ్య నుండి నెమ్మదిగా మాదిక్కుగా వస్తున్నారు. నా వద్దకు రాగానే నా కళ్ళలోకి సూటిగా చూస్తూ క్షణ కాలం ఆగినారు. వెంటనే నేను బాబా రెండు పాదాలను పట్టి నన్ను కరుణించుమని ప్రార్థించాను. ఎందరో భక్తుల్ను ఎంత తాపత్రయ పడినా యిట్టి భాగ్యంకై నోచుకోలేక పాయారు. నేనెవరి పాదాలను తాకాను దివ్యాత్ములకే యీ దాసుని చేతులు అప్రయత్నంగా నమస్కరించి స్పర్శించాయి.

"శిరిడీ సాయిబాబా సమకాలికున్నికాకపోతినే" అని నేను ఎంతో దు:ఖించాను. అట్టి కోరికను తీర్చి సద్గురుడు యీ దాసున్ని బ్రోచాడు. బాబా అపారకృపకు నన్ను పాత్రున్ని చేశాడు. మా దర్శనాలయ్యాక బాబా స్త్రీలున్న వరుసల మధ్యనుండి వస్తూ దర్శనమిస్తున్నారు. నేను మంజులమ్మతో గురుదేవునికి, తల్లిదండ్రులకు తప్ప ఎవరికి తలవంచి పాదాలు తాకరాదని ఎప్పుడో చెప్పింది, జ్ఞాపకం వచ్చి, బాబా అట్టి సదవకాశాన్ని యిచ్చినా ఆమె వినియోగించుకోలేదు.భూమిపైనే చేతులతో తాకిమ్రొక్కింది. అయినా బాబా యీమెను కరుణించి సద్గురుడు నేను వేరుకాదు, ఇద్దరం ఒక్కటేనని తన పాదాలను ఆమెకు తాకిస్తూ

ముందుకు సాగిపోయినాడు.

మేం బస్సెక్కి తిరుగు ప్రయాణమైనాం. బాబా తన పాదం తాకిస్తూ పోయాడని జరిగిందంతా చెప్పింది. బాబా నీ మానసాన్ని ఎరిగే నేను మీ సద్గురుడు వేరుకాదనే అనుభూతిని నీకు కలిగించాడు. నీవు అదృష్టవంతురాలవు శ్రీరామ చంద్రుని పాద ధూలి సోకితేనే రాయి శ్యామగా మారిందే. బాబా నిన్ను కరుణించి తన పాదాన్నే నీకు తాకి నిన్ను పునీతున్ని చేశాడు.

మనం అవివేకంతో ఏమీ ఆలోచించకుండ యితరులు చెప్పేది నమ్ముతాం. అనుభవంలోకి రాకుండగానే ఎదుటివారిపై అపోహలు పెంచుకొని దృక్పథాన్ని ఏర్పరుచుకుంటాం. ఎదుటి వారిపై నిందలు మోపి పాపాన్ని మూట గట్టుకుంటారు. 1990 వరకు నా పరిస్థితి కూడా యిలాగే వుండేది. మహనీయుల దర్శన భాగ్యంతో నాలో కాలీన్యం తగ్గి క్రమంగా వివేకం పెరిగింది.

ఎంతటి గొప్పవాళ్ళనైనా చిన్నచూపుతో యీసడించటం వారి ప్రతిభను సమాధి చేయటం అనాదినుండి మనకు దాపురించిన దౌర్భాగ్యం. నిర్వీర్యులమయ్యాం. మన చరిత్రంతా యిదేకాక ఏమున్నది ఘనకీర్తి?. క్రీస్తుగాని, శిరడీ సాయిబాబాగాని, శ్రీరామకృష్ణులుగాని యిలా ప్రపంచంలోని ఏ మహనీయులైనా సమాధి చెందిన ఎన్నో ఏళ్ళకుగాని దైవంగా వెలిగిపోలేదు. శ్రీ సత్యసాయి మహావైభవం కైలాసవైకుంఠాది వైభవాలు సాటి రావేమో? ఆ వైభవాన్ని గాంచ వేయి కళ్ళుచాలవు. సేవలందుకుంటున్నది వీరు ఒక్కరే నేమో! 150 దేశాల నుండి వేలాది భక్తజనంతరలి వస్తూనే వున్నారు. ఎందరో దేశవిదేశాల అధినేతలు వంగి పాదాలకు ప్రణమిల్లుతారు. కోటాను కోట్లు గురుదక్షిణగా సమర్పించి గురుభక్తిని చాటుకుంటున్నారు. విదేశీయులు బాబాను! ఇంతటి దైవంగా కొలిస్తే, చిల్లిగవ్వైనా విడవని మన దేశీయులు సత్యన్ని మన్నించక స్మగ్లరనో గారడి వేషగాడనో నిందలువేసి పతనమవుతున్నారు.

పోగడ్తలంటే నాకు గిడ్డవు. నాకనుభావంలోనికి వచ్చాకే మంచినైన, చెడునైన, నిర్భయంగా కుండ బ్రద్దలకొట్టినట్టుగా లోకానికి ప్రకటిస్తాను నేను వేలాది ఆశ్రమాలు, గుళ్ళు ,గోపురాలను తిరిగి దర్శించాను. ఎక్కడైన నా ధనంమూలం మిధం జగత్తు. డబ్బు కొంతవరకే అవసరం విజ్ఞులు ఆయచిత్తంగ లభించినదానితో తృప్తి పడుతారు. ఇది కాలికాలం కీర్తి కండూతి ఎక్కువ, దురాశ పరులు మరీ ఎక్కువ. సద్వినియోగం కన్నా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

దుర్వినియోగమే ఎక్కువ. ఎక్కడైన హుండీలు ఏర్పరిచి దక్షణంత దోచుకుంటారు. దానం చేసుకోమని నానాతంటాలు పడుతుంటారు. బాబ అతిపిన్న వయస్సు నుండి సమాధి చెందిన వరకు ఎవరినీ ఏదీ అశించలేదని తెలిసి నేను ఆశ్చర్యాపోయాను.

నిత్యం వస్తున్న వేలాది భక్తులకు సౌకర్యాలు, వందలాది సేవక బృందాలకు కావాలసిన అన్న పానాది సకల అవసరాల నిమిత్తం పుట్టపర్తి సత్యసాయి సంస్థ నడుపుటకొరకు నిత్యం వేలాది రూపాయాల ఖర్చు ఉంటుంది. కనీస అవసరాలు తిర్చుటకై డబ్బు అడుగుటలో తప్పు లేదు. కాని అక్కడ ఎక్కడ హుండి డబ్బాలు ఉండవు. దానం చేసుకోండి పుణ్యముంటుందని చెప్పేవారు వుండదు. రాతలుగాని ఉండావు. సాయి దేవదేవుడు కదా! అందుకే తనకు తనే స్వాయం సంవృద్ధితో నడుస్తున్నదేమో? అక్కడున్న ఒక భక్తున్ని అడిగితే "ఇంతటి వైభవం, విదేశీయలు ఇచ్చే కోట్లాది ధనం తోనే నడుస్తున్నది. ఇదంత బాబా దయే" అన్నాడు. శిరీడి సాయి అడిగి డబ్బులు తిసుకుంటే పుట్టపర్తిసాయి అడగకనే తన ఆత్మశక్తితో సద్భక్తులనే కాక సంపన్నులను కూడ ఆకర్శిస్తున్నారు. ప్రపంచంలో అడగకుండ నడుస్తున్న దివ్య విశ్వాశ్రమం ఇది ఒక్కటేనేమో?.

బాబా ఐశ్వర్యం అంతులేనిది. తరుగని గని యేమో. ఒక దిక్కువైద్యశాలలు, ఇంకొక దిక్కు విశ్వవిద్యాలయాలు,మరో దిక్కు ప్రజోపయోగ పనులు, అన్నదానాలు, అన్నింటికి మించిన అధ్యాత్మిక చింతన భజన సంకీర్తనాలు ఎటుచూసిన మహోత్సవమే. స్వర్గమేలా ఉంటుందో తెలియదు కాని స్వర్గన్ని తలపిస్తుంది. అంత బాబా దయ.

బాబా ఎంత కరుణమయుడు. ప్రేమకు ఇవ్వడమే తెలుసు. తీసుకోవడం ఎరుగదు. మానుండి బాబా ఏ రూపంలో ఏది ఆశించలేదు. మ అందరికి బాబా గందవిభూతి పోట్లాలను పంచి పెట్టించాడు. ఈ ప్రసాద పోట్లలకు ఒక్కొక్కరికి 50/-రూపాయాలు మించి అవుతుందేమో వేయి మందికి ఎన్ని వేలా రూపాయలు అవుతుంది?

ఒక విదేశీ భక్తుడు 200 కోట్లు బాబాకు గురుదక్షిణగా సమర్పించుకున్నాడు. బాబా ఆ డబ్బుతో రాయలసీమలో త్రాగు నీటికై ఖర్చు చేయించాడు. ప్రభుత్వం అయిదేండ్లకైనా చేయలేని పనిని బాబా సౌజన్యంతో రెండేళ్ళలోపే పూర్తి చేయబడింది. ఈ వైకుంఠ దామ వైభవాన్ని పొగడ వేయి నాల్కలు చాలవు.

ఒక బొంబాయి భక్తునికి కాళిఎముక చిట్లి ఎన్ని చికిత్సలు చేసినా భాధపడుతున్నాడు. పెద్దపెద్ద డాక్టర్లకు లోపం దొరకలేకపోతున్నది. బాబా ఆ భక్తునితో ఎక్సిరే

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వెనుక భాగం నుండి తీయించుకోమన్నాడు. బాధిత భక్తుడు ఇంటికి వచ్చి వెనుక భాగం నుండి ఎక్సిరే తీయుమని బాబా అన్నాడని డాక్టర్‌తో చెప్పినాడు. ఆ డాక్టరు వెటకారంగా నవ్వి "డాక్టర్ని నేనా! బాబాయా! అలా తీయటం శుద్ధ దండగ అనవసర ఖర్చు అవసరం లేదన్నాడు. ఆ భక్తుడు వైద్యునితో "బాబా చెప్పినట్లే ఎక్సిరే తీయించండి" అని తీయించాడు. ఆ ఎక్సిరే డాక్టర్‌ను చకితున్ని చేసింది. సన్నని వెంట్రుకవాసినంత ఎముక చిట్లింది. అది ముందు నుండి ఎక్సిరే తీయనంత అతిసన్ననిది. వైద్యుడు నిశ్చేష్టుడయ్యాడు. బాబాకు చేతులెత్తి మ్రొక్కి చికిత్స చేశాడు నయమైనది. ఇలాంటి ఘటనలెన్నో ఎన్నెన్నో? నేను సత్యసాయి భక్తున్ని కాను. తరచూ బాబా దర్శనంకై వెళ్ళను. ఇంతటి దివ్యత్వం లేకుంటే లక్షలాది భక్తులు తరలి వస్తారా? కోటాను కోట్ల డబ్బు కుమ్మరిస్తారా?

శిష్యులు యితర స్వాముల వద్దకు వెళ్ళినట్లు గురువులకు తెలిస్తే అనుమానిస్తారు. అపార్థంచేసుకొని మనస్సును పాడు చేసుకుంటారు. ఇది అజ్ఞానులపని అసలు వాళ్ళు గురువులేకారు.నేను మా సద్గురు మాతతో బాబా దర్శనంకై వెళ్ళి వచ్చానని సంతోషంతో చెప్పుకున్నాను. అమ్మ సంతోషించి " మంచిదే బిడ్డా! బాబా శివ సంభూతుడు, నేను పార్వతి అంశ" అని గంభీర ముఖార విరందంతో ఆనందం తాండవిస్తూ వుండగా సాయి దివ్యత్వాన్ని లోకానికి తెలియజేశారు అమ్మ. బాబ అనువాదకుడు శ్రీ అనిలు కుమారు దివ్య ప్రసంగాల ద్వారా బాబ మహిమలు పరమాత్మ తత్వాము నాకు అద్భుతంగా బోధపడింది.

సత్యసాయి 92 యేళ్ళు సజీవ సాకారదైవంగా భక్తుల కోర్కికెలను తీర్చి కన్నడ దేశంలో గ్రామంలో ప్రేమ్‌సాయిగా అవతరిస్తారని భక్తులలో చెప్పారని అంటున్నారు. బాబా సశరీరంతో వుండగానే అవతారమెత్తుతారో సమాధి చెందిన తరువాత అవతరిస్తారా తెలియదు. కాని బాబా మధ్యలోనే దేహంచాలించరు. ఇది విష ప్రయోగం వల్ల జరిగిందనే నేను భావిస్తుంనను. శక్త్యావేశంగావించి అలాచేసే అవకాశం వున్నది. మాతాజీ మహారాష్ట్రంలోను బాబా కన్నడ దేశంలోను మళ్ళీ భావితరాలు పూజించుకునే భాగ్యాన్ని లోకానికి ప్రసాదిస్తారేమో? కాలమే నిరణయించాలి. నా మొదటి దర్శనంలోనే మాతాజీ ప్రసాదించి బ్రోచినట్లుగా సాయినన్ను కరుణించారు. ఈ దాసునికి ఇంకొకసారి బాబా దర్శన భాగ్యాన్ని ప్రసాదించాలని సద్గురుదేవులను ప్రార్థిస్తున్నాను.

నేను బాబా దర్శనంకై వెళ్ళిన శుభదినం శనివారం దశమి జేష్ఠ కన్య తేది:-2-8-99 తెల్లవారి ఏకాదశి మూల సింహభుక్తి అన్న ప్రాశానదినం. మరునాడు ద్వాశి

విష్ణు పవిత్రారోహణ దినం. ఇవన్నీ శుభదినాల్లోనే మేమెళ్ళింది. ఈమాసంలో యోగుల పాదదర్శనంతో కోటి యజ్ఞాల ఫలాన్ని పొందుతారు. ఇదంతా స్థితిలో వున్న పరమ భక్తాగ్రేసరులకే కల్గుతుంది.

పోలయ్య స్వామి :-

విజయవాడకు 8కి.మీ దూరంలో వెంటక పాలెం గ్రామంలో కదలాడే సజీవ దైవమే సద్గురు శ్రీదిగంబర పోలయ్య స్వామి. సాయి మందిరంలో సాయితో పాటు అవధూత శ్రీ పోలయ్య స్వామినిత్య పూజలందుకుంటున్నారు.

నా మొదటి దర్శనంలోనే స్వామి పాదస్పర్శతో పాటు అఖండాశిస్సులు లభించాయి. ఆ రోజే ఏండ్ల కొలది కాని పని (గురుచరిత్ర గేయ కధాగానం) స్వామి దయవల్లే పూర్తియైనది. స్వామి చావునచాయలో 5.1 అడుగు ఎత్తుంటారు.

స్వామి ప్రియ శిష్యుడు శ్రీ ప్రభాకర్ గారు తన మానసముల మరచి స్వామి సేవకు అంకిత మవుతున్న ధన్యజీవి. సిద్ధప్పలా గురుదేవునికి సర్వస్వమర్పించిన ముముక్షువు నా మాతాజీ సచరిత్ర చదివిన వీరు స్వామి చరిత్రను కూడ గ్రంధస్త చేయమని ఈ దాసున్ని కరుణించిరి. మహాత్ముల చరిత్రను అందరు రాయలేరు. ఇది తప్ప మహారాజ్ విషయంలో కూడ ఇలాగే జరిగింది. నేనెంత ప్రయత్నించిన సఫలంకాలేకపోయాను. సాయి, వీరు వేరు కాదు. అవధూతల దర్శనభాగ్యంతో మనలోని కాటిన్యం తొలుగుతుంది. దర్శించుకొని పావనులుకాండి.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కనిపించకయే వినిపించిన దివ్యాత్ములు

తడ్‌పాకల నారాయణ స్వామి :-

నేను తడ్‌పాకల గోదావరి రేవుతీరాన తేది:-28-5-98 నుండి కొన్ని దినాలుండి ఏకాంతంగా తపోధ్యానాదులు చేసుకున్నప్పుడు రాత్రి యీ స్వామి సమాధి ముందు నిద్రపోయేవాన్ని. ఈ స్వామి జీవ సమాధి చెందినారని, మహామహిమాన్వితుడనగా విన్నాను. అందుకే నాకు స్వామి యెడల భక్తిభావం ఏర్పడింది. దివ్యాత్ములకు భక్తితో స్మరిస్తే వారు మనకు కనిపించకున్నా మన యోగక్షేమాలు చూస్తారని, మనకు కావలిసినవి యితరులతో చేయిస్తారని ప్రతీతి. ఇది నిజమేనా అని నాకనిపించేది. యోగుల అద్భుత ఘటనలను చూడాలని, వినాలని నాకు చిన్ననాటి నుండి వున్న తీరని కోరిక ఈ స్వామి నాకు కనిపించకున్నా వినిపించి నాకోరికను తీర్చిబ్రోచాడు.

నేను ఈ స్వామి మహిమలను ముగ్గురి ద్వార విన్నాను. స్వామి శిష్యుడి మనుమడు పోచమ్మల రాజేశ్వర్ యిలా చెప్పాడు. మా తాత స్వామీజీ యోగక్షేమాలను దగ్గరుండి చూసుకునేవాడు. ఇతని సేవకు మెచ్చి యిక్కడే వుండిపోయాడు. భక్తులకు భగవంతుడు ఆదీనుడుకదా! బయజామి ప్రేమకు బాబా కట్టుబడి పోలేదూ! మీ ప్రేమకు కట్టుబడిపోయానని సాంబయ్యస్వామి మాతో అనలేదూ! స్వామీజీ నదితీరాన స్థిరమై తడ్‌పాకల రేవుకు వన్నెతెచ్చారు. ఈ స్వామి వాళ్ళ తాతను " మీ యిష్టమున్నంత ధనం కోరుకోరా! అని అడిగేవాడట. ఎన్నిసార్లు అడిగినా యీ పరమ భక్తుడు " స్వామి! మీదయ వుంటే చాలు ఇంకొకడికి చేయి చాపకుంటేచాలు" అని మాత్రమే అనేవాడట. నిజమైన భక్తులు వేటికి లొంగరు. మాతాజీ కూడ నాకిలాంటి పరీక్షలు ఎన్నింటినో పెట్టింది.

స్వయంగా తాననుభవించిన దివ్యఘటననొకదానిని వృద్ధుడిలా చెప్పాడు. జడల పోషన్న,జిట్టకుర్రన్న యిద్దరు మిత్రులు. జిట్ట కుర్రన్నకిపుడు 80 ఏండ్లు , ఇద్దరు కలిసి రాత్రి నదిలో చేపలు పట్టుకోనుపోయారు. ఎడ్ల రేపున ఒక వలవిసిరారు. అది నడిరేయి వల తీయురా! అని మాటలు వినిపిస్తున్నాయి. ఇద్దరు చుట్టూకలియజూశారు. ఎవరూ లేరు మళ్ళీ "వలను తీయురా" అని మాటలు వినిపించాయి.

ఇద్దరూ మొండి ఘటాలు అయినా, నిచ్చేష్టులై ఒడ్డు మీదికి వచ్చి కూర్చున్నారు. చుట్ట కాలుస్తూ ఆలోచనల్లోపడ్డారు. నీళ్ళలో దీపాలు వెలుగుతున్నాయి. ఇదేమిటని లేచి చుట్టూ

చూశారు. కరంటు దీపాల వెలుగు కాదు. ఇది నీళ్ళలో వెలుగుతున్న దీపాలేనని నిర్ధారించుకున్నారు. ఈ దీపాలు అరగంట వరకు వెలిగి ఆరిపోయినాయి. వాళ్ళు మళ్ళీ వలను పట్టిలాగజూసినారు. వల బరువుగా వుంది. ఇది పెద్ద చేపేమోనని అనుకునంతలోపే స్వామి నీళ్ళలోపల నుండి మళ్ళీ "నేను మనిషినేరా వలతీయు" అన్నమాటలు వినిపించాయి. ఇప్పుడు యిద్దరు జడిసినారు. నోటమాట రావటం లేదు. దయ్యాల లాగ రాత్రుల్లు తిరిగే వీళ్ళకు యిది దయ్యమా? భూతమా? అన్న భయంకర పరిస్థితి. స్వామియే పైకి లేచి వీళ్ళ వద్దకు వచ్చేసరికే ప్రాణాలు లేచివచ్చాయి.

ఇద్దరు స్వామి పాదాలపైబడి మ్రొక్కుకున్నారు. స్వామీజీ వాళ్ళతో " ఇక్కడ మేం చేపలకు అన్నం తినిపిస్తాం. మీరు ఎక్కడైనా చేపలను పట్టుకోండి యీ రేవులో మాత్రం పట్టుకోవద్దు" అని హెచ్చరించాడు. వాళ్ళు తప్పైందని తలూపుతూ సరేనన్నారు. సాయిబాబా నీటితో దీపాలు వెలిగించగా చూశాం. మనం ఎన్నో విధాల లీలలను విన్నాం, కన్నాం,కాని నీటిలోపల దీపాలను వెలిగించగా వినలేదు.కనలేదు. దివ్యాత్మ స్వరూపులకు సాధ్యాసాధ్యములుండవుకదా!ఇలాంటి అద్భుత లీలలను చూసిన వాళ్ళు ధన్యులు. భక్తితో విన్నవాళ్ళూ ధన్యులే. నిత్యం సేవ చేస్తున్న తాత రాజేశ్వరునికి దక్కనిది వీళ్ళిద్దరికి దక్కింది. వీళ్ళ తాత మనుమనితో స్వామి నిత్యం రాత్రి ఒక్కడే నదిలోకి వెళ్ళిచాలా సేపయ్యాక వచ్చేవాడని , అక్కడ స్వామి ఏంచేసేవాడో తెలియదని అన్నాడట, చేపలకు అన్నం తినిపించటమే నిత్యకార్యమైవుండాలని యీ మాట నేనిప్పుడే వింటున్నానని మనుమడు రాజేశ్వర్ అన్నాడు.

"యజ్ఞాలంటే స్వామికి చాలాయిష్టం. యజ్ఞం కొరకు ఎప్పుడు పది పన్నేండు డబ్బాల ఆవునేయి ఓ మూలన సిద్ధంగా వుండేది. నిత్యం స్వామి సన్నిధి నంటిపెట్టుక వుండే నాకు ఆ నేయి డబ్బాలు ఎక్కడి నుండి వచ్చాయో?ఎవరు పంపించారో? నాకెన్నడు అంతు పట్టలేదు. ఎవరూ పంపిన జాడలు కూడ వుండేవికావు" అని మనువనితో తాత రాజేశ్వర్ చెప్పేవాడట.

ఒక్కసారి గంగాతీరంలో యజ్ఞం జరుగుతుండగా యజ్ఞానికి నేయి తక్కువపడింది. స్వామి భక్తులను పిలిచి" గంగమ్మ వద్ద మూడు బకేట్ల నేయి అప్పుగా తీసుకోండి" అని పంపాడు. భక్తులు వెళ్ళి బకెట్లు గంగాలో ముంచి పైకి లేపారు. ఆనందం, అద్భుతం ఆశ్చర్యకరంగా నీళ్ళు నేయిగా మారిపోయినాయి. నేయి తెచ్చి యజ్ఞం నిర్విగ్నంగా నడుపుతున్నారు. కార్యక్రమం జరుగుతుండగానే నేయి డబ్బాలు వచ్చాయి. స్వామి మూడు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

డబ్బాల నేయిని గంగలో పోయించాడు. ప్రత్యక్షంగా తన కళ్ళతో చూసిన కె.చిన్నబీమయ్య ఆర్మూర్‌గారు యీ నదీతీరంలో నాతో చెప్పాడు. మంథని లింబాగౌడ్ తండ్రి స్వయంగా యీ యాగానికి కూర్చోని పూజలు చేశాడు. నేయి అయిపోయిందని భక్తులనగానే మనం తక్కువ పడ్డామా పోయి గంగమ్మతల్లిని అప్పు అడుగండి యిస్తుందని అన్నాడని యీయన చెప్పాడు.

స్వామి ఎవరికిచ్చినా యిచ్చినప్రతిసారి వంద రూపాయల నోటే యిచ్చేవాడట. స్వామీజీని దూన్‌గాం కోమట్లు నమ్ముకొని సేవచేశారు. వారు కోరతున్నట్లుగా సిరిసంపదలనిచ్చి బ్రోచాడు. ప్రతి సంవత్సరం యీకోమట్లు స్వామి సమాధికి ఘనంగా పూజలు అన్నదానాలు చేసి తమ భక్తిని చాటుకుంటున్నారు.

స్వామి సేవలకై ఒక తెనుగు యువతి ఊళ్ళోనుండి వచ్చి పోయేది. భర్తలేని ఆమెకు గర్భంవచ్చింది. నాటి కట్టుబాట్ల తీవ్ర బాధలనుండి ఆమెను రక్షింప స్వామి ఆపాపాన్ని తనపై వేసుకున్నాడు. ఎవడు తప్పు చేశాడో వాని కళ్ళుపోయాయి.వాడు తన తప్పు తెలుసుకొని స్వామి పాదాలపైపడి వేడుకునగానే కరుణించి వానికి మళ్ళీ చూపు ప్రసాదించాడు. పుట్టిన ఆమె యిప్పటికి తడపాకలో వున్నది. రోజూ గుడికివచ్చి పూజలు చేస్తూనేవున్నది.

తాత రాజేశ్వర్ చంద్రభాగస్వామికి కూడ సేవచేశాడు. ఒక స్వామికి దేహమంతా కోగులు పారేవట అతనికి ఏమీ కాకపోయేదట. సర్వాత్మ భావంలో వున్నవారికి ఏమీకాదు. నేను రెండు చేతులలో మట్టి తీస్తూవుంటే చేతినిండా తేల్లురాలేదూ! అవి నన్నేమనలేదు.

శ్రీనారాయణ స్వామి 1953లో నేను పుట్టగానే ఈయన సమాధి చెందినాడు. భగవంతుడు వారిని చూసే భాగ్యం లేకుండజేసినా, యీ దాసునికి వారి దివ్యత్వాన్ని వినే భాగ్యాన్ని కలిగించాడు. నేను భావయుక్తుణ్ణై నా అంతర్నేత్రంతో వారిని దర్శించగలిగాను స్వామిజీ ఆశిస్సులను సదా యీ దాసునిపై కురిపించుగాక.

బంబం స్వామి - కిసాన్ నగర్ :-

మేము సాంబయ్య స్వామి దర్శనార్థం ముందుగా వచ్చి రాత్రి అయ్యేవరకు కిసాన్ నగర్ శ్రీరాముని మందిరంలో గడిపేవాళ్ళం. మందిర పూజారి మురళీ దంపతులు కొందరి స్వాముల గూర్చి ఆసక్తికర విషయాలను మాకు తెలియజేశారు. ఈ గుడిలోనే బంబం స్వామికి ఒక గదిని యిచ్చారట. ఈ స్వామిని ఎవరు పేరడిగినా "అన్నీ నా పేర్లే" అని సర్వాత్మతత్వాన్ని ప్రకటించేవారు. ఈయన తరచూ 'బంబం' అని వుచ్చరించటం వల్ల అందరు యీ స్వామిని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బంబం స్వామిగా పిలువసాగినారు. పంతులు మాకు స్వామి పోటో తెచ్చిచూపాడు. ఆజాను బాహువులు గల తేజోమయ ముఖవర్చస్సు గలవాడు. తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు తీయించుకొని నిత్యం నున్నగా సుకుమారంగా వుంటాడు. ఇతనిని చూడగానే యోగియేనని అనిపించింది. ఇతనికి మోకాళ్ళ వరకు తప్ప ఏవస్త్రం దేహంపై లేదు.

ఈ స్వామి గదిలో ఒంటరిగా వున్నప్పుడు నాట్యంలో లీనమై లయబద్ధంగా అడుగులు వేస్తూ అద్భుతంగా నాట్యం చేసేవాడట. పూజారి పడమటి దిక్కున్న కిటికీ సందుల నుండి మెల్లగా తిలకించేవారట. స్వామి నిత్యం భగవత్ చింతనలో మునిగి వుండేవాడట. స్వామికి ఎవరైనా బిక్షనిస్తామని అంటే నాకు భోజనం పెడుతారా! మంచిదని దొరకకుండా ఎటెటో తిరిగేవాడట. భక్తిశ్రద్ధలు గల వారు స్వామిని వెతికి వెతికి దొరకబుచ్చుకొని యింటికి తీసుక వెళ్ళుతేనే ఆతిథ్యం సీకరించేవాడు. నిజ భక్తులకు యిలాంటి పరీక్షలే వుంటాయి. నెగ్గిన వాళ్ళకే కృప లభిస్తుంది.

ఈ స్వామికి డంబాచారమంటే గిట్టదు. సత్యసాయి చూపే సిద్ధులను గూర్చి వీటితో ఏంలాభం? అనవసర ప్రయాస " అని నిరసించేవాడు. స్వామి దేహాన్ని వంచుతే ఎముకలన్నీ పలపలమని విరుగుతున్న శబ్దం వచ్చేదట. తిండిమీద స్వామికి ధ్యాసేవుండేది కాదట. ఎన్నో దినాల కొకసారి తినేవాడు.

వినోభావె భూదాన ఆధ్యుడు రేపు సమాధి చెందుతాడనగ ఒకదినం ముందే యీ స్వామి భక్తులకు తెలియజేశాడు.ఈ స్వామి వద్దకు ఎందరో వుపదేశాలు యివ్వమని వచ్చారు. స్వామి దీక్షలివ్వక "ధీక్షలిచ్చి మిమ్మల్ని బాధ పెట్టేకన్నా యివ్వకుండా వుండటమే మంచిది. శిష్యుడెవడు? గురువెవడు? అంతా ఒక్కటేకదా"! అని రమణ మహర్షిలా అద్వైతస్థితిలో పలికేవారు. ఎవరైనా దీక్ష కొరకు పట్టుబడితే మంచిమనస్సుతో భగవంతున్ని స్మరించండి. "మంచి పనులనే చేయండి అదే దిక్ష" అని అనేవారు. స్వామి తరచూ భక్తులతో "చెవిలో మంత్రమూదినంత మాత్రానా సరిపోదు. శ్రమిస్తేనే ఫలితం, శ్రమించండి." అని భోధించేవారు ఈ స్వామి సాయిబాబాలా ఎవరికీ దీక్షలనివ్వలేదు.

సత్యవంతుల మీద నిందలేస్తే వూరికే పోదు తప్పక అనుభవించితీరుతారు. మాయకులకు ఎంతటివారైనా చెడుగానే కనిపిస్తారు. ఒక పద్మశాలి ధూర్తుడు స్వామిని 'ఇతనికేం తెలుస్తుంది. యితని వెంట పడుతారేం. తిండి దండగ" అని నిందించిన తెల్లవారికే అతని స్లాప్ యిల్లు ఎందుకు పనికిరాకుండా కుప్పకూలింది. మూడు ఫీట్లు దూరంలోనే చుట్టూ యిండ్లున్నాయి. కాని ఎవరిండ్లకు ఎట్టి హానికలుగలేదు.

కూలిన ఇంటి ప్రక్కనే బంబంస్వామి మహాభక్తురాలు వున్నది. ఆమె చాలా నాళ్ళ క్రితం స్వామిని "లంకంత కాలినా సీతాదేవికి ఎందుకు ఏమీకాలేదు?" అని అడిగింది. స్వామి వెంటనే జవాబు చెప్పక "అమ్మా!నీకు తగిన సమయంలో అనుభవ పూర్వకంగా తగిన జవాబే యిస్తాను. అంతవరకు వేచివుండు" అని అన్నాడు.

స్వామి అన్న మాటలను ఆమె ఏనాడో మరిచింది. "స్వామి సమాధానమివ్వక పోయేనే "అని నిరుత్సాహపడింది కూడ. ప్రక్కవాని యిల్లుకూలి తన యింటికి గాని తనకు గాని ఏమీ కాకపోయేసరికి ఆశ్చర్యమేకాక నాటి ప్రశ్న గుర్తుకువచ్చింది. వెంటనే ఆమె స్వామివద్దకు వెళ్ళి పాదాభివందనం చేసి "స్వామీ!మీదయ అపారం ఆనాటి ప్రశ్నకు నాకు యీ రూపంలో జవాబిచ్చావా" అని పదేపదే చేతులెత్తిమొక్కుతూ "అయ్యో!వానియిల్లు కూలెనే" అని బాధపడింది.

పై ఘటన మనకేం తెలియజేస్తుంది. సాధకుడు జాగ్రత్తగా చకోరపక్షిలా వేచి వుండాలని అర్థం. ఆమెకు జవాబు లభించటానికి పదేళ్ళుపట్టింది. ఆమె జాగ్రత్తలో వుండబట్టే అందుకోగలిగింది. ఆ మార్గం బహు దుర్లభమైనది. సూక్ష్మం పొందాలంటే స్థితినుండాలి.

ఈ స్వామిని దర్శించిన గంగోత్రి మహారాజ్ స్వామిని గూర్చి" ఇతడు సాక్షాత్తు పరమహంసయే " అని లోకానికి తెలియజేశాడు.

నేను 1975 నుండి 1983వరకు నిత్యం కిసాన్ నగరం మీదుగా ముపుకాల గ్రామంలో పనిచేసి తిరిగి యింటికి వచ్చేవాన్ని. గుడి ప్రక్కనే మా బావగారి యిల్లు ఎన్నోసార్లు ఈ స్థలమంతా తిరిగిన అయినా ఈ స్వామిని గూర్చి ఒక్కసారైనా వినలేదు, చూడనులేదు. దేనికైనా నోచుక పుట్టాలి అని అంటే కొందరు వొప్పుకోరు.

ఇట్టి దివ్యాత్మున్ని దర్శించుకొనే భాగ్యం నాకు కలుగకున్నా, వారి మహత్తును గూర్చి వినుటేకాక, యుక్త స్వప్నంలో స్వామి సశరీరంతో దర్శనమిచ్చుటేకాక, నీభారాన్ని నేనువహిస్తానన్నట్లుగా నా బ్యాగును కలలో తానే మోసి క్రిందికి దించాడు. నాకెంతో మేలు జరిగింది.

ఈ స్వామి ఎవరో ఎక్కడినుండి వచ్చారో ఎవరికి తెలియదు. స్వామి శివైక్యం చెందేముందు భక్తులతో నేను ముస్లీంను కాను, హిందువునే నన్ను దహనం చేస్తే సరిపోతుంది. నేను సామాన్యున్ని మాత్రమే అని శివనేశ్వర్ మహారాజులాగా నిగర్వంగా పలికినాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గంగోత్రి మహారాజ్ :-

ఈ స్వామి నిర్గుణ తత్త్వయోగి ఎవరిని ఏదీ ఆశించకపోయేవారు. తడ్‌పాకల, చాకిర్యాల మున్నగు గోదావరి నదీ తీరాల్లో అమనస్కస్థితిలో సంచరించేవారు. వద్దన్నా, ఎవరైన ప్రేమతో ఏదిచ్చినా వెంటనే అందరికి పంచిపెట్టేవారు. ఈ మహారాజ్ ద్వంద్వాతీతుడు. తిన్నా తినకున్నా ఏలోటులేక నిత్యసంతుష్టులై వెలుగొందేవారు. బంబం స్వామి సమాధి చెందిన రోజు యీ మహారాజ్ చందాలు చేసి అన్నదానం చేయకండి మీకు తోచినదానితో తోచినట్లుగా చేయండని భక్తులకు సలహాయిచ్చారు.

స్వామి బాల్‌కొండలోని మారుతీ పంతులుగారి యింట్లో కొన్ని దినాలు గడిపినాడు. స్వామికి ఎవ్వరేదిచ్చినా చిన్నపిల్లలకు పంచిసంతోషించేవారు. ఒక అమాయక అనాధ స్వామి కృపకై కాచుక్కూర్చునేవాడు. స్వామికేది భక్తులు సమర్పించుకొన్నా అతనికి అంతాతీసి యిచ్చేసేవాడు. భక్తుడు నర్సయ్య బాదతో " స్వామీ! మీకేదియిచ్చినా అంతా వానికే యిచ్చేస్తున్నారు. మీకొరకని ప్రేమతో తెచ్చాం" అని విచారంగా అంటుంటే స్వామి యీ భక్తునితో పాపం వానికెవరు పెడుతారు. వాడు తింటే నేను తిన్నట్లే" అని ప్రేమతో అనేవారు. స్వామిది దయగల్ల హృదయం పిల్లలంటే సాంబయ్యలా, మాతాజీలా మరీ మక్కువ ఎక్కువ, మూడు సార్లు శివున్ని దర్శించుకున్న ధన్యుడు.

నాకు తెలిసిన శ్రీ రాజేంధర్ పి.జి.హెచ్.ఎం. పెర్మిట్‌గారు స్వామికి శిష్యుడై త్రాగుడు పూర్తిగా మానుకొని సద్గురు కృపకు పాత్రుడైనాడు. తేది:-12-12-1983లో ప్రజలు వర్షాలు లేక బాధపడుతుంటే గుత్ప గ్రామంలో వేయి కుండలతో రుద్రాభిషేకం చేయుచుండ. 500 కుండలు పూర్తికాగానే కుండపోత వర్షం కురిసిందని ప్రత్యక్షంగా చూసిన మురళిపంతులు నాతో చెప్పి సంతోషాన్ని పంచుకున్నారు.

స్వామిని గూర్చి తెలుసుకొని, నేను కళ్ళు తెరిచేలోగ వారు సమాధి చెందారు. వారిని దర్శించాలని ఆశపడినా దైవం యీ దాసునికి అవకాశాన్నివ్వలేదు. అంతలోపే మంచిప్పలో సమాధిచెందారు.

ఇంతటి మాన్యున్ని నేను పోగొట్టుకుంటినే అని ఎంతో బాధపడ్డాను. సద్గురుడు కరుణించి ఒక స్వామిని మా యింటికే పంపి వారి చరిత్రగ్రంథాన్ని పారాయణం చేయుమని నాకిచ్చి ధన్యున్ని చేశాడు. నాకెలాంటి కష్టం కలుగకుండ సద్గురుడు నా యుక్త సంకల్పాలను తీర్చి బ్రోస్తూనేవున్నాడు

నేను దర్శించుకోలేని మహాత్ములు

ఎవరు ఎప్పుడు ఎక్కడ ఎవరితో కలుసుకోవలసి వుండునో అప్పుడు అక్కడ వారు కలుసు కానియే తీరుతారు. " లోకంలో ఎందరో వున్నారే వాళ్ళందరు నావద్దకు రావటం లేదు. నన్ను దర్శించవలసిన వాళ్ళనే నా ఆత్మబలం పట్టిలాగి యిక్కడికి తెస్తుంది" అని శ్రీ శబరీమాత తరచూ అంటూ వుండేవారు. నేను కొందరి స్వాములను దర్శించుకోవాలని ఆశపడిపోయినా ప్రారబ్ద బలంవల్ల వాళ్ళను చేరలేక పోయాను.

ఎక్కడో సభలలోనో దారివెంట పోయేటప్పుడో తారసపడి చూసినంత మాత్రాన దానిని దర్శనమని అనరు. ఒకరినొకరి హృదయాలతో ఏర్పడిన ఆత్మానాత్మ కలయికలతో ప్రేమ బంధం ఏర్పడుతుంది. దానినే దర్శనమని అంటారు. మాతాజీ వద్ద నిత్యం వేలాది భక్తులు వచ్చి పోయేవారు. రోజూ ఒకరిద్దరి సద్భక్తులకే అట్టి సందర్శనం దొరికేది.

నేను ఏ స్వామినైన దర్శించాలని అనుకున్న వెంటనే అనుకూల పరిస్థితులు గాని ప్రతికూల పరిస్థితులు గాని ఏర్పడుతాయి. అట్టి సూక్ష్మసంకేతాలను తెలసుకొని నేను వెళ్ళటమో, మానటమో చేసేవాన్ని. గుర్తించగల సూక్ష్మబుద్ధి యీ దాసునికి సద్గురుడు ప్రసాదించి బ్రోచాడు. గుర్తించక చింతించిన సంధర్భాలు బహుస్వల్పం.

నాకెట్టి సంకేతాలు అందనపుడు నేను అమ్మతో మనస్సులో " అమ్మా! వారి దర్శన భాగ్యంకై వెళ్ళుతున్నాను. మీ యంతటి సత్యాత్ములైతేనే వారి దర్శన భాగ్యాన్నిప్రసాదించండి." అని ప్రార్థించి బయలు దేరేవాన్ని ఎన్నింటినో తప్పించింది. కొందరి మహానీయుల కరుణకు పాత్రున్ని జేసింది. దీక్షకు పూర్వం ఎందరి వద్దకో వెళ్ళేవాన్ని చాలామంది నాకు దొరుకక నిరాశ చెందాను. సద్గురుడు లభించాక మనస్సుశాంతించింది. తిరుగడమే మానుకున్నాను.

దర్శించగోరిన స్వాములు కొందరు యిప్పటికే సజీవంగానే వున్నారు. వారిని దర్శించటం మనేది పెద్ద కష్టమేమికాదని కొందరి పెద్దల అభిప్రాయం శిరిడీ సాయిబాబ కాలంలోను బాబాను దర్శించుకోవాలని శిరిడీ వచ్చి కూడ బాబాను దర్శించుకోక వెనుదిరిగిన సంధర్భాలు వున్నాయి. ఇప్పుడు కూడ సాయి అనుమతి లేకుండా శిరిడీ చేరుకోలేరని ఒక పరమ భక్తుడు అతని అనుభవాన్ని వివరించాడు. ఎందరో జీవిత చరిత్రల్ని సూక్ష్మంగా పరిశీలిస్తే పారబ్దం ఎంత బలమైనదో మనకు తెలుస్తుంది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఆర్మూర్ పట్టణానికి 20 కిమి. దూరంలో ధర్మోరా గ్రామంలో మాతాజీ వున్నారు. ఆమె తత్వజ్ఞానియని ప్రతీతి. ఈ మాతవద్దకు మూడుసార్లు వెళ్ళినా ఆశ్రమంలో అమ్మగారు లేరు. విఠల్‌గౌడు మహారాజ్, సుందరచైతన్యస్వామి వీరిద్దరి వద్దకు రెండుసార్లు వెళ్ళాలనుకొని ఇంట్లోంచి వెళ్ళటానికి సిద్ధంకాగానే విచిత్రంగా వున్నట్టుండి ప్రశాంత వాతావరణం ఒక్కసారి వేడెక్కి రౌద్రరూపం దాల్చింది. ఇంకొకసారి బలవంతంగా వెళ్ళజూసినా తీవ్ర వ్యతిరేఖత ఏర్పడింది. నేను పరిస్థితిని అర్థం చేసుకొని ఆతలంపే మానుకున్నాను. ఇది మరిచిపోయి చాలా ఏండ్లకు అంక్సాపూర్ ఆశ్రమానికి వెళ్ళినాను. విఠల్‌గౌడు మహారాజ్ ఆశ్రమంలో లేడు. అప్పుడు గాని నాకు తెలియలేదు. బోదానందస్వామి వద్దకు పోయినా స్వామిని కలుసుకోనివ్వ లేదు దైవం.

మహారాష్ట్ర అనసూయమాత ఏడాది కొకసారి నిర్మల్ దగ్గర కల్లూర్ సాయిబాబా మందిరానికి వస్తారు. ఈ దిగంబర మాతను నేను దిగంబరంగా దర్శించుకోవాలని అనుకున్నాను. కాని అడ్డంకు లేర్పడి దర్శించుకోలేకపోయాను. వంతులో లేనిది బంతిలో కూర్చున్నా దక్కదని వూరికే అన్నారా!

సైలాని మహాదేవ్ :-

ఉత్తర దక్షిణాయనాల గూర్చి గీతలో వివరించిన దానికై విరుద్ధంగా ఎందరో మహానుభావులు దక్షిణాయనంలోనే సమాధి చెందటం నన్నెంతో తికమక పరచింది. స్థూల బాహ్యార్థాలు వేరువేరా? ఈ ప్రశ్నలకు ఎక్కడా సరియైన సమాధానం లభించలేదు. నేను చదువని గ్రంథాలుగాని, దర్శించని స్వాములుగాని లేరేమో?

మహారాష్ట్రలో పూసద్ జిల్లా కల్లూర్ గ్రామంలో సైలానీ మహాదేవ్ అనే దివ్యాత్ముడున్నాడని వీరు నీ సంశయనివృత్తి చేస్తాడేమో నని చెప్పగావిని, ఆశతో, అతని దర్శనంకై బయలుదేరినాను. సాయంత్రానికి మేం "మాహోర్" చేరుకున్నాం. మాహోర్ కొండలపై రాత్రి వుండడానికి సరియైన వసతులు లేవని చెప్పటంవల్ల అక్కడి వరకు వెళ్ళికూడ దత్తాత్రేయున్ని దర్శించుకోవలేపోయాం.

మేం పగటికి పూసద్ మీదుగా కల్లూర్ చేరుకున్నాం. సువిశాల స్థలంలో మహాదేవుని ఆశ్రమం వున్నది. మహాదేవున్ని మాత్రం చూసేభాగ్యం కలుగలేదు. మేము వెళ్ళేసరికే అలంకరణలన్నింటిని తొలగించి ముల్లేమూట సర్దుకుంటున్నారు. నిన్నటికి మహాదేవుడు సమాధి చెంది సరిగ్గా ఏడాది గడిచింది. శివైక్యదినోత్సవానికి వేలాది భక్తులు

తరలివచ్చారు. ఒకే ఒక బైంసాభక్తుడు అన్నదానాది ఖర్చులన్నింటికి 50,000/ ఖర్చుచేశాడని ఆశ్రమవాసులు తెలియజేశారు.

మాకు కొద్దిదూరంలో వున్న కొండను చూపుతూ యీ కొండపైనే మహాదేవుడు నివాసముండేవాడని చెప్పారు. చాలాకాలం స్వామిని గుర్తించలేక పిచ్చివాడనే అనుకున్నామన్నారు. ఆయన మహత్తు ఒక్కొకరికి అనుభవంలోకి వచ్చే కొద్ది క్రమంగా భక్తుల సంఖ్య పెరుగుతూ పోయిందన్నారు. భక్తులందరు కలిసి స్వామికి ఆశ్రమాన్ని ఏర్పాటుచేశారు. భక్తుల కష్టాలు తీరుతూ పోవటంతో సుదూరప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా రాసాగినారు.

స్వాములకు స్వాములకు వ్యవహార శైలిలో తేడాలుంటాయి. సాయిబాబ విభూతి నిచ్చి కష్టాలు తీర్చేవారు. శ్రీ శబరీమాత మాటిస్తే చాలు కష్టాలు మటుమాయమైపోయేవి. చిప్ప మహారాజ్ మౌనంగా తలూపితే చాలు కోరిన కొర్కెలు తీరేవి. ఈ మహాదేవుడు తూగుటాయోలలో పవళించి వూగుతూ ఆ దైవం చూపిన వారికే బొట్టు పెట్టేవాడు. వాళ్ళే వుద్ధరించబడేవారు. ఈ బొట్టుకై దినాలకొద్ది పడిగాపులు కాసేవారు.

మేం కొండెక్కి స్వామి తిరిగి పునీతం చేసిన స్థలాలన్నింటిని దర్శించుకున్నాం. కొండపై నున్న మహాదేవుని సుందర విగ్రహాన్ని దర్శించి మ్రొక్కుకున్నాం. భోజనాలు చేసి తిరుగు ప్రయాణంలో ఆ గ్రామ బస్సుస్టేషన్‌కు చేరుకున్నాం.

స్వామిని గూర్చిన వివరాలను తెలుసుకోవాలనే కుతుహలంతో మా ప్రక్కనే వున్న ఒక భక్తున్ని తన అనుభవాన్ని చెప్పమన్నాను. అతడు నాసిక్ నివాసి. ఆయననాతో " పన్నేండేళ్ళ నా కుమారునికి మూత్రపిండాలు చెడిపోయినాయి. ముంబాయిలోని పెద్ద వైద్యులు ఆపరేషన్ అవసరమని, చేసిన బ్రతుకుతాడనే గ్యారంటీ యివ్వలేమన్నారు. రక్తం తక్కువ వున్నందున ఆపరేషన్ ఆలస్యమైంది. దిక్కుతోచని స్థితిలో ఒక పుణ్యాత్ముడు సైలాని మహాదేవుని గూర్చి తెలుపుతూ " ఆస్వామి సాక్షాత్తు కలియుగ దైవమై పోయిరండి. మీ కష్టాలు తీరుతాయి" అని అడ్రసిచ్చాడు.

భగవంతునిపై భారముంచి కుమారునితో కల్లూరు చేరుకున్నాడు. నాసిక్ 500కిమి. దూరం వుంటుంది. మహాదేవుడు యితని కుమారున్ని కరుణించాడు. విభూతి నొసటన పెట్టి బయటికి తీసుకపోయాడు. ఒక మూలికనుచూపి సైగలతో వాడే విధము తెల్పినాడు. ఆయన ఇంటికి వెళ్ళి అట్లే వాడినాడు. సర్వాత్ములకు సాధ్యాసాధ్యాలుంటాయా.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

క్రమంగా ఆరోగ్యం మెరుగైయింది. పూర్తిగా నయమయ్యాకే పెండ్లి చేశాడు. సుఖంగా కాపురముంటున్నాడని యీ స్వామియే మా యిలవేలుపని, ప్రతి సంవత్సరం వచ్చి భక్తిశ్రద్ధలతో మ్రొక్కిమ్రొక్కులు తీర్చుకుంటామని వివరంగా తెలిపాడు.

ఈ ఘటన విన్నాక అయ్యో! ఇంతటి దివ్యాత్మున్ని ఈ దాసుడు దర్శించుకోలేక పోయేడే అని ఎంతో మధనపడ్డాడు. వంతులోలేనిది ఎంత వెతికినా దొరకదు కదా! కనీసం బంబంస్వామిలా స్వప్నంలోనైనా దర్శనమిస్తారని ఆశపడ్డాను. అదికూడ నెరవేరలేదు.

దృడ సంకల్పాలను భగవంతుడు తప్పక తీరుస్తాడు. సంశయ నివృత్తికై సుదూర తీరాలు తిరిగి వేసారిన నాకు వెతుకబోయే తీగకాలికి తగిలినట్లు మా ఊరు వృద్ధ మిత్రులు శ్రీ భీమయ్యసార్‌ను ప్రసాదించి సంశయనివృత్తి చేయించాడు. అటు తరువాత సద్గురు శ్రీ శబరీమాత లభించాక పూర్తి సంశయనివృత్తి చేశారు.

మౌనముని - జుమ్మికుంట :-

ఈ స్వామి యిరువదేండ్ల నుండి మౌనంలో వుంటున్నాడని ఆర్మూర్ వాసి ద్వారా తెలుసుకొని ఆకర్షితుడనైనాను. ఎప్పుడు దర్శించడమా అని ఎదురు చూస్తున్ననాకు అల్లుడు గంగారాం పెళ్ళికని ఎలిగడ ఖానాపూర్‌పోయి, అటునుండి జుమ్మికుంటకు బయలు దేరినాను. అష్టకష్టాలు పడి వీరి ఆశ్రమం చేరుకున్నాం. మాకు నిరాశమిగిలింది. స్వామి ఆశ్రమములో లేడు.

అన్నింటిని వదలి వనాల్లోకి వచ్చిన వీళ్ళు హాయిగా భగవత్ స్మరణచేస్తూ కాలం గడుపక ఎందుకో? సంసారంతో విసిగి ప్రశాంతి కొరకు గంపేడాశతో స్వాములవద్దకు భక్తులు వస్తుంటారు. వీళ్ళను నిరుత్సాహపరుస్తూ స్వాములేమో దినాలకొద్ది ఆశ్రమంలో వుండక వూళ్ళమీదపడి తిరుగుతారు. ఇదేమంటే ఆశ్రమం ఎలా గడువాలని అంటారు. వీళ్ళకన్నీ సౌఖ్యాలు కావాలి కీర్తిప్రతిష్టలకండూతి, ఎన్నెనో ఆశలు మన గృహస్థుల సంసారులకన్నా ఈ స్వాముల సంసారమే పెద్దదై కూర్చుంటుంది. వీళ్ళతో విసిగి స్వాములకన్నా సంసారులేనయం అన్న సామెత లోకవాడుకలోకి వచ్చింది. ఆయచితంగ లభించిందేదో మితంగా తిని రామకృష్ణా! అని భగవత్ ధ్యాన్నంలో గడుపక ఆశ్రమ ధర్మాలను వదిలి భ్రష్టులవుతున్నారు. ఇది భగవంతుని మీద నమ్మకం లేని అసమర్ధులపని. లోక కళ్యాణం కొరకు ధ్యాన్నం చేస్తున్న స్వామికి భగవంతుడు పిడికెడు మెతుకులు పెట్టలేడా?

శూన్య ధ్యాన్నావస్థ స్థితిని మౌనమంటారు. అంటే శారీరక, మానసిక నిశ్చేష్టస్థితిని మౌనమంటారు. ఇది సామాన్యమా? అసనాన్నే జయించ గంటల తరబడి సాధన చేయాలి. ప్రపంచంలో వున్న కష్టపు పన్నులన్నింటిని ఒక్కటిగా చేసినా, ఈ మౌన సాధన కష్టానికి సాటిరావు సుమా!

మౌనంలో వున్నామంటారు. దేశమంతా తిరుగుతారు. సైగలు చేసి కావలసిన వన్నీ చేయించుకొని తింటారు. వ్రాసి యిచ్చి ఒకరి భావాలు ఒకరు తెలుసుకుంటారు. ఒక మాట మాత్రమే మాట్లాడరు. ఇదేం మౌనమో? యిది కలికాలపు కామ్యమౌనమని మనమే సరిపెట్టుకోవాలి. ఈ మౌనంతో సేవకులకు కష్టాలు హెచ్చుతాయి. కాని తగ్గవు. ఈ మౌనమును ఎలాంటి వాడో నేను చూడలేదు. ఇక్కడ లోకం తీరు మాత్రమే చెప్పతున్నాను.

పూలాజీ బాబా :-

టి. వేణుగోపాలస్వామి ఎస్.ఏ. గారి ద్వార పూలాజీ బాబా గూర్చి తెలుసుకున్నాను. ఈ బాబా పాట్నాపూర్ గ్రామం ఉట్నూర్, మం. ఆదిలాబాద్. జి. వుంటారు. 80 దేళ్ళ వృద్ధుడు నలువదేండ్ల వయస్సులో కాలుతున్న పాదల మంటల మధ్యనుండి ఒక అభయహస్తం కనిపించిందట. నాటి నుండి ఆయనలో మార్పు వచ్చింది. చదువురాని యీయన వేదాంత దోరనిలో మాట్లాడటం మొదలడినారు. ఈ మార్పుకు అందరూ ఆశ్చర్యపోయినారు. బాబా చెప్పేవి నిజమవుతాయంటారు.

ఈ బాబాకు వింతగా చలికాలంలో వేడిగా వుంటుంది. ఎండాకాలం చలిగా వుంటుందట. ఒక్కొకసారి వింతగా తీవ్ర ఎండలో చలిని తట్టుకోను చుట్టూ అగ్నికుంపటి పెట్టుకుంటాడట. ఒకసారి నలుదిక్కుల అగ్నులుపైన సూర్యాగ్ని పంచాగ్నులలో ప్రవేశిస్తానని పూనుకొనగా భక్తులందరు వద్దని ప్రాదేయపడి విరమింపజేశారట.

బాబాకు నిప్పలపై కూర్చున్నా ఏమీకాదట. టి.యు.స్వామి మేము బాబా దర్శనంపై ఆదిలాబాద్ వెళ్ళాలని అనుకున్నాం. అంతలోనే బాబాయే నిజామాబాద్‌కు వచ్చారు. సుకృతంలో లేనివి సున్నితంగా ప్రక్కకు తొలిగిపోతాయి. కొందరు దీన్ని ఒప్పుకోరు. మేం నిజామాబాద్‌కు కూడ పోయిబాబా దర్శించుకోలేకపోయాం. మనకెన్నో కోరికలుంటాయి. దైవం అనుగ్రహించాలి కదా! అదే ప్రారబ్దం ఋషి ప్రశాభాకర్ జీ ని కూడ సిద్ధిపేటకు పోయి కూడ కలుసుకొని చూడలేకసోయాను. కాని 2010లో ఇతని దర్శించుకునే భాగ్యం లభించింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఋషీ ప్రభాకర్‌జీ :-

ఈ ఋషిని గూర్చి గొప్పగా విని వున్నాను. 2003 నవంబర్‌లో సిద్ధిపేటలో ని వెంకటాపురం వస్తున్నారని తెలిసి బయలుదేరాను. నాటి ఋషులు ఎలా వుండేవారో మనకు తెలియదు. నేటి నవీన ఋషిని దర్శించబోతున్నాననే ఆనందం యింతా అంతకాదు. నేను పగటికి ఆ గ్రామం చేరుకున్నాను. నాల్గు కీ.మి. దూరాన వున్న స్థలానికి నేను కష్టనష్టాలకు ఓర్చి కాలినడకన అక్కడికి చేరుకున్నాను. కార్యక్రమాన్ని మార్చారట ఋషీజి సిద్ధిపేటలోనే వున్నారు. అది ఎండాకాలం రోడ్లు లేవు కాళ్ళకు చెప్పులులేవు. నాకష్టాలు వర్ణనాతీతం కూలీలు నాకు సహకరించారు.

అమ్మా?యోగ్యులైతేనే వారి దర్శన భాగ్యాన్ని నాకు కలిగించు" అని అమ్మను మనస్సులో వేడుకున్నాను. అష్టకష్టాలు పడి నేను అక్కడికి వెళ్ళినా ప్రభాకర్‌జీని దర్శించుకోకయే రాత్రి 9-00 గంటలకు ఆర్మూర్ చేరుకున్నాను. నేనెక్కడా సుదూర తీరాన వున్న ఆ కుగ్రామమెక్కడా? విధి ఎంత విచిత్రమైనది సిద్ధుని అపదేశంగా ప్రవరుడు హిమాలయాల్లో చిక్కుకున్నట్లుగా లేదూ యీనా పరిస్థితి. ఈ ప్రారబ్ద కర్మల క్రీడలకు నాకు నవ్వచ్చింది. అడవంతా 10 కిమి. కలయ తిరిగినా, నాకెట్టి అలసట కలుగలేదు. నాకేమీ అనిపించక పోవటం నాకాశ్చర్యం కలిగించింది,

ప్రభాకర్‌జీ ఎల్లప్పుడు బ్రహ్మస్థితిలో వుంటారని అనగావిన్నాను. ఆస్థితిలో వున్నవారు కార్యక్రమాలను చేయలేరు. పిల్లలను కనలేరు. ఒక్కఒరలో రెండు కత్తులు యిముడవు. ఇదినా అనుభవ సత్యం. అతనికి భార్యవుంది రెండేళ్ళ పిల్లవాడు వున్నాడు.

ఋషీజీ ఎటువంటి సంతానమనుకుంటే అటువంటి సంతానాన్ని అభిమాన్యునిలా కనవచ్చు అని సూత్రీకరిస్తున్నారు. సృష్టి నియమాన్ని సామాన్యుడు మార్చగలడా? ఇతని కుమారుడు ఎటువంటి వాడవుతాడో కాలమే నిర్ణయిస్తుంది. కోరుకున్న సంతానాన్నిదైవజ్ఞులే ప్రసాదించ యోగ్యులు. ఇది సాధ్యంకాదెమో? జన్యుపరంగా శాస్త్రవేత్తలు సాధించినా అది యుగాంత వైపరిత్యవింతల క్రిందికేవస్తుంది. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా ఏ కృత్తిమ చర్యలు నిలువవు. ఇది చరిత్ర చెప్పిన సత్యం. అవన్నీ విశ్వామిత్రా సృష్టి క్రిందికే వస్తాయి. అటు తరువాత ఋషీజీ పాల్వంచ(ఎపి) వచ్చినా నేను వెళ్ళలేకపోయాను. మావాళ్ళందరువెళ్ళారు.

మాతాజీ సద్గురు సాన్నిధ్యం

తొలి పరిచయం :-

1989 జనవరి 5వ తేదిన నా 'ఆక్రందన' కవితా సంపుట ఆవిష్కరణకై శ్రీమతి కామినేని కృష్ణకుమారి అక్కగారు ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీ శిరిడీ సాయిస చరిత్ర సద్గంధాన్ని నాకు బహుకరించారు. గ్రంధ పారాయణంతో భావయుక్తున్నై బాబాను దర్శించాను. నేను సాయిబాబా సమకాలికున్ని కాకపోతినే అని పరితంపించాను.

1890 నుండి 1950 వరకు అడుగడుగున దివ్యావతార సత్పురుషులు అవతరించి పుణ్యభూమిని పునీతం చేసి సమాధి చెందినారు. అట్టి మహానీయులు యిప్పుడేరి? ఉన్నా యీ కలికాల వైవరిత్య పరిస్థితులలో కనిపిస్తారా? మా ప్రాంతంలో గంగోత్రి మహారాజ్, చిప్పమహారాజ్, బంబంస్వామి లాంటి దివ్యపురుషులు వున్నా నేను కళ్ళు తెరిచేలోపేవాళ్ళందరు సమాధి చెందినారు. ఇక నాకు దిక్కెవరని? సవాలక్షప్రశ్నలతో నేను సతమమైనాను.

శిరిడీసాయి బాబే నా సర్వస్వమైనారు. బాబతో తదాత్మ్యం చెంది అశ్రునయన పూరితున్నై పోయేవాన్ని, సశరీర సాధు పుంగవు నొక్కరినైనా దర్శించుకోలేక పోతినే అని ఎంతగానో అవేదన చెందినాను. 1992 వరకు యీ అసంతృప్తి తీవ్రతరమై అలాగే వుండిపోయింది. చుట్టుప్రక్కల ఏ సాధువులను కలుసుకున్నా నా మనస్సు శాంతించలేదు. నాకనుకున్నది లభించలేదు.

దివ్యాత్మ స్వరూపుల దర్శన భాగ్యంకై చకోరపక్షిలా పడిగాపులు కాస్తున్న నాకు " నీ మనస్సును శాంతింపజేసే తపోసంపన్నురాలు తాడువాయిలో శ్రీ శబరీమాత రూపంలో అవతరించి భక్తులను తరింపజేస్తున్నారని తొల్లికొండ మహారాజ్ నాకు తెలియజేసి పుణ్యం కట్టుకున్నారు. అమ్మను ఎప్పుడు దర్శించుకోవటమా!అనే కాంక్ష దినదినాభివృద్ధి చెందసాగింది. తట్టుకోలేక ఒకనాటిరాత్రి ఆర్మూర్ నుండి 4-00 గంటలకు తొల్లికొండ ఆశ్రమం చేరుకూన్నాం. స్వామి సమ్మతించి మాతో తాడువాయికి వచ్చారు. పగలు ఒంటిగంటకు తాడువాయికి చేరుకున్నాం.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మాతాజీని దర్శించుకోవటం నాకిదే మొదటిసారి. మాతాజీ పూర్వమున్న చిన్న ధ్యాన్న మందిరంలో దర్భారుపై ఆశీనులైవున్నారు. అమ్మనెవరో వైశ్యభక్తులు లౌకిక కోరికలను కోరుతూ విసిగిస్తున్నారు. మేం లోనికి వెళ్ళి అమ్మకు నమస్కరించి ఓమూలన కూర్చునాం.

మాతాజీ వాళ్ళతో ''సమయం మించిపోయింది. ఇక చాలు మీ కాళ్ళు మొక్కుతాను". అని అన్నా వాళ్ళు వినక ఏవేనో అడుగుతూ బాధిస్తున్నారు. మాతాజీ మా దిక్కు చూసి నన్ను "ఎంతో దూరం నుండి యింతటి ఎండలో వచ్చాడు. మీకేం కావాలి నాయనా"! అని అమృత వాక్కులను వినిపించింది. తేజోమయ మాత దర్శన భాగానికే మనస్సు శాంతించింది. అమ్మ అమృత వాక్కులకు పేదకు పెన్నిధి దొరికినట్లు మేను పులకించింది.

నేను గద్గద స్వరంతో " అమ్మా! నేను ధన దాన్య భోగసంపత్తులను మిమ్మల్ని కోరరాలేదు. మీ దర్శన భాగ్యానికై వచ్చాను అంతేచాలు. నా సంశయాలు మీరు తప్ప యింకెవరు తీర్చలేరని గంపెడాశతో యిటకు వచ్చాను. నన్నుకరుణించమ్మా!" అని వేడుకున్నాను. అమ్మ దివ్యంగా కరుణించి "మీరు మూడు గంటలవరకు నాకై వేచివుంటే తప్పక నీ సంశయాలను తీరుస్తాను వుంటారా"? అని మాటిచ్చింది. మేం సరేనని సెలవు తీసుకొని మంటపంలో విశ్రమించాం.

దైవానుగ్రహానికి పరీక్షలుంటాయి స్వామి మాతో "మహాత్ములకు మరుపు ఎక్కువ మనల్ని అమ్మ పిలువక పోవచ్చు మాచారెడ్డికి వెళ్ళిపోదాం"అని అన్నాడు. అమ్మ నన్ను సూదంటు రాయిలా ఆకర్శించింది. నాఎద ఏదో తెలియని ఆనందంతో నిండిపోయింది. వెతుకబోయే బంగారాన్ని వదులుకునే వెర్రినా నేను? నేను స్వామితో "ఉంటామని మనం మాటిచ్చాం. తప్పుట మాన్యతకాదుకదా! ఉండితీరటం మనధర్మం. మాతాజీ పిలువనీ పిలువకపోని రానీ రాకపోని అది మనకు సంబంధం లేదు. మాటకు కట్టుబడుటయే మనధర్మం."అని స్వామికి విన్నవించాను. అమ్మ ఎందుకు పిలువదు తప్పక పిలిచి తీరుతుందనే నా మనస్సు చెప్పుతున్నది. తీవ్ర జిజ్ఞాసువునై రెక్కలు కట్టుకొని అమ్మవద్ద వాలిన నాస్థితి అమ్మ హృదయాన్ని ఎంతగా కుదిపేసిందో? అందుకే కాబోలు ఇచ్చిన సమయం కన్న అరగంట ముందే అమ్మ దర్బారుకు రమ్మని మాకు చంద్రక్కతో కబురంపింది. అమ్మ , మేము మాత్రమే వున్నాం. అమ్మ ప్రసన్నులై నన్ను చూస్తూ " బిడ్డా! ఏమిటో చెప్పు?" అని ఆప్యాయంగా అడిగింది. నేను అమ్మతో "అమ్మా! నన్ను భగవంతుడు కరుణిస్తాడా! యీ జన్మలోనే తరిస్తానా"? అని రెండు చేతులు జోడించి వినయంగా ప్రార్థించాను. మాతాజీ ప్రసన్నంగా

నా కళ్ళలోకి సూటిగా చూసి " ఈ జన్మలోనే తరిస్తావు నీకు జయమగుగాక " అని అమ్మనన్ను దివ్యంగా దీవించి బ్రోచారు. మళ్ళీ మాతాజీ నాతో" బిడ్డా !నా వద్దకు వచ్చేవాళ్ళందరూ లౌకిక కోరికలనే కోరుకుంటారు. వాటి కొరకే వస్తారు కాని నాకొరకు కాదు. నీలాగా భక్తిజ్ఞాన వైరాగ్యలను కోరుకునేవారు కోటి కొక్కరే వుంటారు. నీవు సత్యవంతుడవు నీకు తప్పక మేలు జరుగుతుంది" అని అమ్మమళ్ళీ తన కరకమలంతో నా తలపై సృజిస్తూ దీవించింది.

మాతాజీ ఎవరినీ పాదాలు తాకనివ్వరు భావయుక్తులైన కొందరి నిజ భక్తులకే అవకాశమిస్తారు. మాతాజీకి సాష్టాంగపడి పాదదర్శనం చేసుకొనే సదవకాశాన్ని యీ దాసునికి కలుగజేసింది. మాతాజీ పాద తీర్థాన్ని కూడ మాకిచ్చి బ్రోచారు.అమ్మ ప్రత్యేక దర్శనమిచ్చి యింతటి ప్రేమను కురిపిస్తారని నేను వూహించలేదు. ఈ భాగ్యానికి నేను ఆనందంతో పరవసించి తబ్బిబైపోయాను. ఇది కలయా? వైష్ణవ మాయయా? నన్ననేను నమ్మలేకపోయాను. మాతాజీ సాక్షాత్తు కలియుగ దైవమేనని నాకు నిశ్చయమైంది. మాతాజీ దివ్యత్వం చూసి తీరవలిసిందేకాని వర్ణించనలవి కానిది. అమ్మ దివ్య దర్శనంతో నాలో ఏళ్ళకొద్ది నిద్రానమైవున్న ఆధ్యాత్మిక శక్తులు మేల్కొన్నాయి. ఇలాంటి దివ్యదర్శనాలు నిత్యం జరుగవు. పరమ భక్తాగ్రేసరులు అమ్మ అనుగ్రహంకై వచ్చినపుడే ఎన్నో నెలలకొకసారి మాత్రమే జరుగుతుంది. అట్టి వారి కొరకే అమ్మ కళ్ళు వెంపర్లాడుతాయి. వారినే ఆకర్శిస్తాయి వారిపైనే అవ్యాజ్య ప్రేమను కుమ్మరిస్తారు.

గురువులు ఎందరైనా లభిస్తారు గురువులకు గురువైన ఒక్క సద్గురుదేవుడు లభించటం దుర్లభం. భక్తిశ్రద్ధలు గలవాళ్ళకు సద్గురువులు ఎందరైన లభించవచ్చును కాని, సద్గురువులకు సద్గురుదేవులైన ఒక్క జగద్గురుమూర్తిని పొందటం మహాదుర్లభం. సర్వ జగత్తులను శాసించే రాజాధిరాజ యోగిరాజ దివ్యవతార మహాపురుషులనే జగద్గురువులని అంటారు.వీరు సర్వలోకాలను ఒక్కటిగా గాంచి రక్షించగల స్వర్వ సమర్థులు సత్యాత్ములు, నిత్యాత్ములు,నిర్మలాత్ములు, అమలాత్ములు చిదాత్ములు. ఎప్పుడు ఎవరిని రక్షించాలో శిక్షించాలో క్షణంలో తీర్చగలయోగ్యులు. అట్టి అవతార పురుషులే శ్రీరామ కృష్ణులు, శ్రీ శంకరాచార్యులు, శిరిడీసాయిబాబా, శ్రీ శబరీమాతమున్నగు వారెందరో! వారందరికి యీ దాసుని వందనాలు.

జగద్గురువులైన జగన్మాతయే పాదతీర్థమిచ్చి నన్ను పావనం చేసి బ్రోచినా, యిదే వుపదేశమని తెలియక యీ దాసుడు సద్గురు దేవునికై వెతికి వెతికి వేసారి ఎన్ని బాధలు పడ్డానో మీకు ముందే తెలిపివున్నాడు. అమ్మ నా బాధలు చూడలేక నాకు దారిచూపి తన

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

దరికి చేర్చుకున్నది. ఆది నుండి బాబానే సర్వస్వంగా భావించుకున్న యీ దాసున్ని కరుణించి సాకార సద్గురు దేవుడు కావాలనే తీవ్ర సంకల్పాన్ని బాబామన్నించి తనంతటి జగద్గురుదేవున్నే ప్రసాదించి బ్రోచాడు. నేను ధన్యజీవిని, పుణ్యజీవిని ఇంతటి అమరత్వాన్ని అందించిన సద్గురుమూర్తి ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోగలనా?

అమ్మ దర్శనమయ్యాక అమ్మేలోకంగా ఆలోచింపసాగినాను. అమ్మను దర్శించుకున్న కొన్ని దినాలకే మళ్ళీ నేను తాడువాయికి అమ్మ దర్శనంకై వెళ్ళాను. అమ్మనన్ను మరారభక్తుడనుకొని హింది భాషలో కూర్చోమన్నది. నేను తెలుగులో అమ్మను కరుణించుమని వేడుకున్నాను. మాతాజీని నేనేమి అడుగకుండగనే " దీక్ష కావాలా? వస్తూపోతూవుండు" అని ఆదేశించింది. ఇలా రెండు సార్లు అమ్మనాకు సదవకాశాన్ని కలిగించినా, తొల్లికొండ స్వామి వద్దే దీక్ష తీసుకుంటానన్న ధ్యాసలో అమ్మమాటలను నేను పట్టించుకోనేలేదు. నేనడుగకుండ అమ్మే దీక్ష నిస్తానంటుందే యింతకన్న భాగ్యం యింకేంకావాలని గమనించలేకపోయాను.

మాతాజీ సాయిబాబాలా యీరోజు నన్నుప్రత్యేకంగా "ఏబది రూపాయలు దక్షిణ యిచ్చుకో నీకు మేలు జరుగుతుంది" అని అడిగి దక్షిణ మరీ తీసుకున్నరు.నాకెంతో సంతోషమైనది. మహాత్ములు అడిగి తీసుకున్నదానికి ఎంతో మహత్తు వుంటుంది. వెంటనే నేను 50/-రూపాయాలు దక్షిణ అమ్మకు సమర్పించుకున్నాను. బాబా దక్షిణ అడిగి తీసుకోవటంలో ఎంతో అర్థం పరమార్థం దాగి వుండేది. వాళ్ళు పొందవలిసిన వారి నుండే పొందుతారు.

పెద్దకూతురు సునితకు 1992 ఫిబ్రవరిలో పెళ్ళయ్యాక కాపురానికై హైదరాబాదు పంపుతూ మార్గ మధ్యలోవున్న తాడువాయికి వెళ్ళి మాతాజీని డాబాపై దర్శించుకున్నాం. అమ్మ వదూవరులను దివ్యంగా దీవించింది. ఆరోజు శనివారం భజన కార్యక్రమాలు వుండటంవల్ల భక్తులు ఎక్కువ సంఖ్యలోనే వచ్చారు. మాతాజీ చిన్న ధ్యాన్న మందిరం వెనుకభాగం నుండి బయటకు వస్తున్నారు. నేను దూరంనుండే క్రింద సాష్టాంగపడి భక్తితో అమ్మకు ప్రణమిల్లినాను. ఆ మసక చీకటిలో అమ్మ " అయ్యో బిడ్డా!" అని వడివడిగా అడుగులేస్తూవచ్చి లేవుబిడ్డా! అని అంటు అమ్మ నా వద్దకు వచ్చింది. నేను మాతాజీ పాదాలను, సున్నితంగా స్పృజిస్తూ మ్రొక్కుకున్నాను. అమ్మనన్ను లేవదీసింది.

దూరం నుండి నన్ను గమనించిన ఒకరిద్దరు భక్తులు వచ్చిభూమిపై సాష్టాంగ పడి అమ్మకు మ్రొక్కజూశారు. వాళ్ళను అమ్మ "ఇటు ఎందుకొచ్చారు రావద్దు" అని కోపపడింది.

వారికి అవకాశాన్ని యివ్వలేదు. మీ పాద దాసున్ని అన్యదా భావించకండి. మాతాజీ నిజభక్తులను గుర్తించి దయావర్షం కురిపించేది. అన్యులను దగ్గరికి రానివ్వకుండ దూరంలో వుంచేది. సాధక భక్తులకిది వుపయోగకరంగా వుంటుందని మాత్రమే తెలియజేస్తున్నాను. అమ్మ ప్రేమామృతం వర్ణించ నలవికాకున్నది. ఈ స్మృతి నా హృదయంలో స్థిరంగా నిలిచిపోయింది. మంచియైనా, చెడుయైనా హృదయంలో స్థిరమైనవే మరుజన్మకు సంస్కారాలవుతాయి. ఇవే సంచితాలవుతాయి.మాతాజీ దీవెనలు అందుకొని ఆ రాత్రియే హైదరాబాదుకి ప్రయాణమైనాం.

1993 నుండి 1996 వరకు అమ్మను దర్శించుకున్న అనుభూతులన్నింటిని శ్రీ శబరీమాత కరుణ రసామృతం గ్రంథంలో వివరించటం వల్ల ఇక్కడ మళ్ళీ వాటినే చెప్పదలచుకోలేదు.

తేది:-11-8-96లో నేను, తమ్ముడు, తొల్లికొండ మహారాజ్‌తో కలిసి శ్రీ శబరీమాత ఆశ్రమానికి వచ్చాం. తమ్మునికిది మొదటి దర్శనం. ఈ రోజుకూడ మాతాజీ కరుణించి పాదతీర్థం యిచ్చింది. మాతాజీ మాతో "మీది విషయ సంసారం, మాది విశ్వశ్రేయో సంసారాం" అని దివ్యవాక్యులను బోధించింది. నిజమేకదా మనం స్వార్థంతో తనది తానే చూసుకుంటాం. సాధువులు లోకశ్రేయస్సును కోరి సమధర్మాన్ని అనుసరిస్తారు. వారిది స్వార్థ దృష్టి అయితే వీరిది సమదృష్టి.

ఈ రోజు మేమంతా అమ్మకు సమర్పించిన 600/-రూపాయాలన్నింటిని తొల్లికొండ స్వామికే యిచ్చేసింది స్వామి తీసుకోను సంశయిస్తే మాతాజీ " తీసుకో మాకు వస్తూనే వుంటాయి కదా! అని అంటూ డబ్బులిచ్చింది.ఈ స్వామి మాతో ఎన్నిసార్లు అమ్మ దర్శనంకై వచ్చినా అన్ని సార్లు అందరిచ్చిన డబ్బులన్నింటిని వూడ్చి యీ స్వామికే యిచ్చింది. అమ్మ నాముందు మీనభట్ అనే హైదరాబాద్ భక్తురాలికి వచ్చిన బడ్జులు వచ్చినట్లు యిచ్చేసింది. "ఉండగ అమ్మ యిస్తలేదని వాళ్ళనుకున్నారో ఏమో అమ్మ నాతో మెత్త దిండ్లను లేపించి వుండి లేవనుకుంటారు". అని మరీ చూయించింది.

మాతాజీ వచ్చిన డబ్బులను వచ్చినట్లు వెంటనే పంచేవారు. శిరిడీ సాయిబాబాకు వచ్చిన డబ్బ లన్నింటిని రాత్రి పంచేవారు. సాయిబాబ అడిగితీసుకుంటే సత్యసాయి ఎవరిని అడుగరుకాని అవే నడుచుకుంటూ వస్తాయి. శ్రీ శబరీమాతజీకి శ్రీరామ కృష్ణనిలా దక్షిణ తీసుకోవటం మొదట్లో ఇష్టముండేది కాదు. భక్తుల బలవంతంమీద వాళ్ళ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మనస్సునొప్పించలేక దక్షిణలు తీసుకోవటం మొదలెట్టింది. అమ్మకు ఎందరో ఎన్నో విధాల నిందలను మోపినారు. ఆశ్రమంలో అన్నదానం నిర్విఘ్నంగా ఎలా కొనసాగుతుందంటే దత్తపున్నమి, గురుపున్నములకు శిష్యులు భక్తులు యిచ్చే దక్షిణలతోనే కాని నిత్యదక్షిణలతో కానేకాదు. భక్తులు మ్రొక్కుకొని మరిచిన మ్రొక్కులను గుర్తుచేసి అడిగి దక్షిణ రూపంలో శద్ధురువులు తీసుకుంటారని తెలియక నిందలువేసి పాపంమూట గట్టుకున్నారు.

అమ్మతో ఉపదేశం :-

1996 దసరా సెలవుల్లో అమ్మదర్శనంకై వెళ్ళాను. దర్శన మందిర నిర్మాణం జరుగుతుండటం వల్ల అమ్మ మేడపైన దర్శనమిచ్చారు. ఈసారి తొర్తికొండ స్వామిని ఎందుకు గురువుగా స్వీకరించాలని అనుకుంటున్నానో మాతాజీకీ సవివరణంగా చెప్పుకున్నాను. జరుగబోయేది తెలిసివుండి కూడా మాతాజీ నా విన్నపాన్ని శ్రద్ధగా విని " తొర్లికొండ స్వామి వద్దే వుపదేశం తీసుకో ఆయనే నీ గురువు అతన్ని నమ్ముకుంటే నీకు మేలు జరుగుతుంది" అని నా భావాన్ని బలపరిచింది. మాతాజీ మనం ఏ భావంలో వుంటే ఆ భావాన్ని బలపరుస్తూ తథాస్తూ అని అంటూ వుంటారు.

సద్గురుడే లభించాలని భగీరతయత్నం చేసినవాన్ని, గురువు నెన్నుకోవటంలో తికమక పడి అష్టకష్టాలకు గురియైనాను. సాయి దయ వల్ల మొదలనుకున్న గురుడు తొలిగిపోయి మాతాజీ నా సద్గురు దేవులైనారు. గురువుని చేసుకోవాలన్నా, సాధువులతో సాంగత్యం చేయాలన్నా, అనేక రాత్రుల్లు, పగల్లు వారిని నిశితంగా పరిశీలించి సద్నడక గల సత్యవంతులైతేనే వారితో సాంగత్యం చేయుమన్నారు. శ్రీరామకృష్ణ పరమహంసః శ్రీగురు చరిత్రకూడ గురుని పరీక్షించుకొని తగినవాడైతేనే గురువుగా స్వీకరించుమన్నది. నాకెందరో జీవిత చిరిత్రల పారాయణం తోడ్పడింది.

అమ్మే తొర్లికొండ స్వామి వద్ద దీక్ష తీసుకోమన్నది కదా! అమ్మనెలా అడగటమని భయపడ్డాను. అందుకే సాంబయ్య స్వామిని ఆశ్రయించి సఫలీకృతున్నయ్యాను. సత్యసంకల్పం బలమైనపుడు ఆత్మబలం ద్విగుణీకృతమై దైవం కరుణించి సాక్షాత్కారింపజేస్తుంది. ఇలా నాకెన్నోసార్లు జరిగినాయి.

తేది:-11-01-98 మహా శివరాత్రి రోజున తాడువాయికి వెళ్ళి మాతాజీని దర్శించుకున్నాం. అమ్మ ఆరోగ్యం బాగలేదు. మాతాజీ నన్ను శివరాత్రి తరువాత వచ్చి కలుసుకోమన్నది. తప్పక దీక్షనిస్తానని మాటిచ్చింది, మాతాజీ ఆరోగ్యంకుదుట పడాలని నేను బాబాను ప్రార్థించాను.

తేది:-15-01-98నా పుట్టినరోజు ఈ రోజు గురువారం. నేను పుట్టింది కూడ గురువారమే కావటం మరో విశేషం. ఈ రోజు నాకు ధ్యానం బాగా కుదిరింది.తేది:-20-1-98 నాడు మంజులమ్మ ఒక యుక్తస్వప్నంను కన్నది. నేను మాతాజీ ఆశ్రమం పెద్దగేటు వద్ద వున్నాను. మాతాజీ మమ్మల్ని దీక్షకై రమ్మంటున్నది. మంజులమ్మ మాతాజీలో " అమ్మా! మా అక్కకు పనికిరాదు. దీక్షతీసుకొనటం ఎలా"? అని అడిగింది. అమ్మ ఆమెతో అలాగైతే నాల్గురోజులు ఆగి తీసుకోండన్నది. మాతాజీ కాళ్ళు పాయ్యిలో వున్నాయి. మంటలు ప్రజ్వరిల్లుతున్నాయి. కాని అమ్మ కాలి వ్రేళ్ళనుండి పాగ వస్తున్నది. అమ్మ మాతో "ఇది పరీక్షబిడ్డా? ఎలా జరగాలో అలాగే జరుగుతుంది" అని అంటున్నది. నేను తెల్లని మల్లెపూలలాంటి దుస్తులు ధరించివున్నాను. ఈ కల ఉదయం వేళ వచ్చింది. నా బ్రహ్మచర్య దీక్షలో కొన్ని సమస్యలున్నాయని కావచ్చు దీనర్థం.

తేది:-15-3-98 నాడు మాతాజీ దర్శనం చేసుకొని , దీక్షదినం ఎప్పుడో చేప్పమని అడిగాను. పూజారి మాఘమాసం మంచిరోజులు లేవన్నాడు. దినదినం అమ్మ ఆరోగ్యం అంతంత మాత్రమవుతుండటంతో దీక్ష ఆలస్యమైతే ఎలాగోనని నేనెంతో వ్యాకులత చెందినాను. ఎలాగైనా దిక్షనివ్వమని వేడుకున్నాను. అమ్మ ఆలస్యమెందుకు చేశావురా! అని ప్రేమతో అడిగింది. నేను లేదమ్మా మీరన్న సమయానికే వచ్చాను. అని అమ్మను మళ్ళీ ప్రార్థించాను. మాతాజీని ఉగాది తరువాత మంచిదిన మున్నదెమో చూడమన్నది. పంతులు గారు తేది:-4-06-98 గురువారం శుభముహుర్తాన్ని తీసి యిచ్చాడు.

సాక్షాత్తు బ్రహ్మవేత్తయే సద్గురువవుతున్నారని నా హృదయం బ్రహ్మానందంతో నిండిపోయింది. మందిర నిర్మాణ పనుల కారణంగా మాతాజీ పని వాళ్ళు అల్లరి మూలంగా పగలైనా విశ్రమిద్దామంటే వీలుపడటం లేదని అనగానే వెంటనే సుధాయ రెడ్డి అమ్మతో "అమ్మా! వాళ్ళను కోపగించిరానా"? అని అనగానే వారిస్తూ అమ్మ "వద్దు వద్దు..... మనం కోపగిస్తే వాళ్ళకు కూడ కోపం వస్తుంది. మనం ప్రేమతో చెప్పితే వాళ్ళకు కూడ ప్రేమ పుడుతుంది" అని పలికిన అమృత వాక్తులకు నేను భావయుక్తున్నైపోయాను. మనం ఏ భావంతో వుంటామో అదేభావం నిలుస్తుందని అమ్మ అనుభవ పూర్వకంగా బోధించింది. నేను తెల్లవారి ఆర్మూర్‌కు వచ్చేశాను.

నేను సాయంత్రానికి తాడువాయికి చేరుకున్నాను. మాతాజీ రాత్రి 7-00 గంటలకు దక్షిణద్వారానికెదురునా ఒక్కరే ప్రసన్నంగా కూర్చొనివున్నారు. నేను అమ్మకు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పాదాభివందనం చేసి కూర్చున్నాను. మాతాజీ నాతో దీక్ష రోజున నాకొరకు వస్త్రాలు తేవద్దు. ఈ ఆశ్రమం మీది దీన్ని మీరే చూసుకోవాలి. మీరు ముగ్గురన్నదమ్ములు కదా! నీకు యిద్దరు భార్యలు కదా! అని పలుకుతుంటే అమ్మకన్నీ తెలుసునని మాటల్లో ప్రతి ధ్వనిస్తున్నది.అమ్మ ప్రేమతో చాలాసేపు నాతో ముచ్చటించింది. వస్త్రాలకు బదులుగా నీకు తొచినంత దక్షిణ సమర్పించుకోమన్నది.డబ్బు రూపంలో యిస్తే ఆశ్రమ అవసరాలకు వుపయోగపడుతాయని అమ్మవుద్దేశం.

మాటల సందర్భంలో అమ్మ శ్రీశైలంను గూర్చి " వాళ్ళు చంచల స్వభావులు వాళ్ళకు నీవు దూరంగావుండు" అని జరగబోయే విపత్తును గూర్చి నన్ను హెచ్చరించింది. నేను అమ్మతో లేదమ్మా! నేను ఎవరితోనైనా ముక్తసరిగానే వుంటాను. అని అన్నాను. నేను మాతాజీ దీవెనలను పొంది 'యం.ఎ' పరీక్షలకై హైదరాబాదు ప్రయణమైనాను. ఎన్నడు ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణున్ని కాని నేను అమ్మ దీవెనలతో 'ఎం.ఎ 'లో ప్రథమశ్రేణిలో పాసైనాను.

నేను ఉపదేశానికి ముందు 22-5-98 నుండి పదకొండు దినాలు తడ్‌పాకల,గోదావరి నదీతీరాన తపోధ్యాన్నాదులు చేశాను.శ్రీగురు చరిత్ర సప్తాహ పారాయణం కూడ భక్తిశ్రద్ధలతో చేశాను. అపక్వాహారం తింటూ గడిపాను. దీక్ష దివ్యంగా పూర్తిచేశాను.

జన్మజన్మల పరమార్థ కైవల్యాన్నిచ్చి బ్రోచే వుపదేశ శుభదినం కైనేనెన్నడూ తొందరపడలేదు. మా తమ్ములు నాకన్న ఎంతోముందుగ దీక్షలు తీసుకున్నారు. నా దీక్షను గూర్చి ఎందరెందరో ఎన్నో అన్నారు. నేను పట్టించుకోలేదు. నాకు తెలుసు జీవితం చివరి గడియలోనైనా నిజమైన సద్గురు దేవుడు లభిస్తేచాలు కృతార్థుల మవుతామని తెలుసు. పాపాలు గల పనికిరాని గురువును ఆశ్రయించి బంధాల్లో చిక్కుకొని భ్రష్టుడవటం కంటే ఎవరికెట్టి హానితలపెట్టక సత్యంగా బ్రతుకుటే మేలు, అందుకే సద్గురుడు లభించేవరకు ఎన్ని జన్మలైనా ఎత్తుతానని దృడంగా నిశ్చయించుకున్నాను. ఎందరోజీవిత చరిత్రలు ఋజువు చేశాయి కూడాను.

ఏండ్ల కొలది పడిగాపులు కాసి ఎదిరిచూసిన శుభ కల్యాణ గడియలు రానేవచ్చాయి. ఆ దివ్య మధురానుభూతులు వర్ణించనలవి కానివి. తేది:4-6-98 గురువారం జేష్ఠమాసం దశపాపహరణ శుద్ధ హస్త నక్షత్ర సహితం వుదయం 5- 40 నిముషములకు దీక్షా విధమును మాతాజీ ప్రారంభించారు. మాతాజీ దర్బారు ముందున్న అర్ధ చంద్రాకార తొలి మెట్టుపై కూర్చొని వుండగా మేము ఆరుగురము జంటలుగా క్రింద చాపపై కూర్చున్నాం.

మాతాజీ స్త్రీలందరికి ఒడిలో బియ్యం పోసి అమ్మే శాస్త్రయుక్తంగా మంత్రాలు చదువుతూ, మూడు గంటల పాటు సోడసోపూజలను నిర్వహించారు. అందరి చేతుల్లోకి అక్షితలను యిచ్చి పల్లెంలో నీటితో జార విడిపించి ఆత్మసమర్పణ గావించారు.

తరువాత ఒక్కొక్కరిపై వస్త్రమును కప్పి కుడి చెవిలో మంత్ర దీక్షను ప్రసాదించారు. మా దంపతుల వంతు రాగానే మేం బ్రహ్మచర్యం గూర్చి అడిగినాం. చిన్నామె వయస్సు చిన్నదని అమ్మ వద్దన్నది. ఆమెకూడ సమ్మతి తెలుపటంతొ అమ్మ సంతోషించి " ఇంతకన్న నాకు యింకేం కావాలి? మూడు నాలుగేళ్ళ తరువాత నేను లేకున్నా పీఠంపై పసుపు వస్త్రాలను వుంచి వానప్రస్థం స్వీకరించి, అటుతరువాత శివానంద గారి వద్ద సన్యాసం స్వీకరించండి" అని ఆదేశించింది. నేను అమ్మతో వినయంగా "ఎందుకమ్మా యివన్నీ నీ శిష్యునిగా వుంటేచాలు అదే నాకెంతో ఆనందమమ్మా! అంత బరువు మోయగలనా"? అని చేతులెత్తి వినమ్రంగా వెడుకున్నాను. కాని మాతాజీ "లేదురా!బిడ్డా! అలాజరుగాల్సింది వుంది". అని యిచ్చిన దియ్యోపదేశానికి నేనేమనలేకపోయాను. అవునన్నట్లుగా తలూపినాను. కొద్దిసేపు మౌనం వహించిన అమ్మ మళ్ళీ "తెల్ల బట్టలు కూడ సామాన్యమైనవి కావురా"! అని నా మనో గ్రంథులను గ్రహించి అన్నది. దీక్షనిచ్చే వాళ్ళు తప్ప ఎవరినీ అనుమతించని మాతాజీ మా చిన్నక్కను, తమ్ముడు చంద్రంకు ఆ సదవకాశాన్ని కలుగజేసింది. వాళ్ళు మాకు దూరంలో కూర్చొని దీక్షా విధమును తిలకించారు.

కొన్ని దినాలు గడిచాక అమ్మ నాకు సన్యాసదీక్షను ఒసగే యోగ్యులు లేరని తలచిందేమో! లేక నామనో గ్రంధులను గ్రహించిందేమో నాతో మాతాజీ సన్యసదీక్షకై నీవెక్కడికి వెళ్ళనవసరం లేదు. నన్ను నమ్ముకొని సాదు వస్త్రములను నా పీఠంపై ఉంచి భక్తితో ప్రణ మిళ్ళి తీసుకొంటే అంతశుభమే జరుగుతుంది. అని జరగబోయే సత్యాన్ని పలికింది. ఉట్టిట్టి గురువు పనికిరాడు, ఇవ్వజూపిన వాడు కాలిపోతాడు అని తొల్లికొండ స్వామి పలికిన మాటలు నాకు గుర్తుకచ్చాయి. అమ్మ అలా ఆజ్ఞాపించటం నాకెంతో ఆనందం కలిగించింది.

మాతాజీకి అందరు గురు దక్షిణలు సమర్పించుకొన్న తరువాత అందరిని వుద్దేశించి " ఎందరికో దక్షిణలు తీసుకొనకయే దీక్షలను యిచ్చాను. ఈ భవంతి కట్టినన్ను బంధించారు. ఇప్పుడు తీసుకుంటున్నాను." అని అన్నారే కాని ఎంతిచ్చినా మాతాజీ తీసుకున్నారు.

మాతాజీ అదేరోజు సాయంత్రం దీక్ష మంత్రాన్ని మళ్ళీ అందరికీ చెప్పి, నాతో చీటిమీద రాయించి అందరికి యిచ్చింది. మంత్రం యితరులు వినకూడదు, అందుకే మెల్లగా చెప్పింది. ఆరోజు అక్కడే నిద్రించి తెల్లవారి అమ్మ ఆశిస్సులుగైకొని ఆర్మూర్‌కు వచ్చేశాం.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తేది:-14-6-98 నాడు అన్నశివానందు శ్రీశబరీమాత ఆశ్రమం మనోహరాబాద్ గారి వద్ద తమ్ముడు చంద్రం యజ్ఞం చేశాడు. నేను కూడ వెళ్ళినాను. స్వామిజీ నాతో " మంచి పనిచేశావు అమ్మను నమ్ముకున్న వాళ్ళు ఎవరూ దరిద్రులు కాలేదు. నాకు తెలిసినంత వరకు అమ్మ పుత్రులందరు దివ్యంగానే బ్రతుకుతున్నారు. ధ్యానం బాగా చేసుకో" అని సలహా యిచ్చారు.

పన్నెండేళ్ళయజ్ఞం :-

అన్న శివానంద తన ఆశ్రయంలో పన్నెండేళ్ళ నిత్యయజ్ఞోత్సవ అగ్ని హొత్రున్ని ప్రారంభోత్సవానికి శ్రీశబరీమాతను ఆహ్వానించారు. మాతాజీ దర్శనంకై వేలాది భక్తులు తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులను అదుపుచేయలేక త్రోసేస్తూవుంటే అమ్మ ఎంతో బాధపడి భక్తులను ఏమనవద్దని హెచ్చరించింది.

అమ్మ భవిష్యత్తును గుర్తించి శిష్యున్ని పన్నెండేళ్ళకు బదులుగా 12 నెలలు యజ్ఞం చేస్తే సరిపోతుందని ఆజ్ఞాపించినా వినక పన్నెండేళ్ళు కొనసాగించి తీరాలనే పట్టుదలతో చేస్తూనే వున్నాడు. ఎంతో తెలిసిన అన్నగారు గురువాజ్ఞ ధిక్కరించానని గుర్తించేక పోయారు. ప్రపంచంలో దేనినైనా మీరవచ్చును కాని తల్లిదండ్రుల, గురువుదేవుల ఆనతి మీరరాదుసుమా! గురుమూర్తిని విశ్వసించిన వాడు త్రిమూర్తులనైనా జయించగలడు. ఇది ఆత్మ సమర్పితులకే సాధ్యం.చిన్నవాడైన యీ దాసుడిలా అంటున్నందుకు క్షమింతురుగాకా! ఎవరైనా పాగడ్తలకు వుబ్బిపోతారు. ఉన్నంత మాటంటే తగ్గిపోయి తోక త్రొక్కిన పాములాగ అయిపోతారు.

అన్నగారు గురువాజ్ఞను మీరడం యిది రెండోసారి. అన్నగారు సన్యాసదీక్షకై తొందర పడుతుంటే మాతాజీ యింకొన్ని రొజులు ఆగి తీసుకోమని ఆదేశించారు. అమ్మ మాట కాదని కాశీకి వెళ్ళి దీక్ష తీసుకున్నాడు. ఇంతగా నేను ఎందుకు చెబుతున్నానంటే ఒక్కసారి మాతాజీ యీ స్వామిని గూర్చి నాతో "నేనేంచేయను అందరూ నావాళ్ళే కొందరు మాట తప్పి కష్టాలు కొని తెచ్చుకుంటారు." అని శిష్యుని బాధ చూడలేక విచారంగా అన్నది. సభలలో ఎంతైనా మాట్లాడవచ్చును. ఎదుటి వారికి ఎన్నైనా నీతులను బోధించగా వచ్చును. నిజ జీవితంలో నడుచుకోవటమే బహు దుర్లభం. స్థితి నుండని వాడు ఎందుకూ కొరగాడు అమ్మమాట అన్నగారు వినివుంటే ఎంత బాగుండేది?

పన్నెండెళ్ళ యజ్ఞం అంటే తూతూ మంత్రాలు వల్లించి అప్పటికప్పుడు అగ్నిని

రగిలించి తంతు జరిపించడమని అనుకుంటే అది పొరపాటే అవుతుంది. అగ్ని నిండుకోకుండా నిరంతరం పన్నెండేళ్ళు ప్రజ్వరిల్లుతునే వుండాలి. అదే ముఖ్యం అగ్గిని ప్రాణ ప్రదంగా కాపాడుతూ రావాలి. అగ్ని చల్లారితే దీక్ష ముగిసినట్లే. అందుకే పగలు పన్నెండింటికి సంచి పిడుకలు పదిహేను కిలోల మధ్యస్త కర్రమొద్దులు వేయాలి. మళ్ళీ రాత్రి పదింటికి యిలాగే వేయాలి. పగలు సాయం కాలాలు వండిన నైవేద్యాన్ని అగ్ని దేవునికి సమర్పించాలి. భావయుక్తంగా నిత్యం హొమమద్రవ్యాలు సమర్పిస్తూవుంటే మంత్రాలు చదివినా చదువకపోయినా అది పవిత్ర యజ్ఞమే అవుతుంది. అక్కడొక స్వామి అడిగితే యీ విధమంతా చెప్పినాను. "ఆయన ఇక్కడ అలా జరుగడటం లేదే" అని వాపోయాడు. నేను ఆ స్వామితో చేసేదేదో భక్తిప్రపత్తులతో చేస్తే పుణ్యం పురుషార్థం దక్కుతాయని అన్నాను.యాగదీక్షకు కావలిసింది మంత్రయాజ్ఞికుడుకాదు, దీనికి కావలిసింది కర్ర సేకరణయే అతి ముఖ్యమైనది. అదే అక్కడకొరవడింది.

గురుపున్నమి :-

తేది:-9-7-98 గురువారం గురుపున్నమి రావటం గురు బిడ్డలకు ఎంతో ఆనందకరం. మేం వుదయానికే అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాం.లోకం తలక్రిందులైనా గురు దత్తపున్నములకు గురుబిడ్డలంతా గురుదేవున్ని చేరుకుని ఆశిస్సులను పొంది తిరాలని మాతాజీ నన్ను ఆదేశించింది. ఇది నాకేకాదు అందరి శిష్యులకు వర్తిస్తుంది. మాతాజీ దర్శనంకై తండోప తండాలుగా తరలివచ్చారు.భక్తులు మండపంలో మాతాజీ దర్బారును అందంగా అలంకరించి తీర్చి దిద్దినారు. మాతాజీకి పూలబాటను ఏర్పరచి అమ్మ పీఠాన్ని పూలతో ముంచెత్తారు.

మాతాజీ అన్ని వేల మంది భక్తులను స్వయంగా తన స్వహస్తాలలో స్పర్శిస్తూ దీవిస్తూవుంటే నాకెంతో బాధకలిగింది. ఏమీ తినని అమ్మకు ఆశక్తి ఎక్కడినుండి వస్తుందో? అమ్మ శక్తి స్వరూపిని కదా! జగన్మాతే నాకు జగద్గురువైనారని నేను తన్మయున్నైనాను, తరించిపోయాను.

నవరాత్రుల పర్వదినంలో మాత దర్శనం :-

తేది:-21-9-98 నుండి తేది:-31-9-98 వరకు గల దసరా సెలవుల్లో మాతాజీని సేవించుకోవాలని తాడువాయికి తమ్ముని సలహాతో వచ్చాను. అది సాయం సంధ్యవేళ మాతాజీ మందిర ద్వారం ముందు కూర్చొని అరమోడ్పు కళ్ళతో బతుకమ్మను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

చూస్తూ పాటలను వింటున్నది. నేను వెళ్ళి అమ్మ చెంతన కూర్చున్నాను. నీ భార్యలు ఏమైనా అనుకున్నారా?" అనినన్నడిగింది.నేను అమ్మతో వాళ్ళుఏమనుకోలేదని అన్నానేకాని నిజంగా వాళ్ళు చిన్నగొడవ పడ్డారు. సర్వాత్మ స్వరూపులైన అమ్మకు తెలియంది ఏమి వుంటుంది?

రెండోదినం వుదయం సంధ్యవేళ ధ్యాన్నాదులు ముగించుకొని మాతాజీ దర్శనంకై మందిరంలో ప్రవేశించాను. ఈ దినం నాకు సుదినం. నేను మాతాజీకి అతి సమీపంలో కూర్చున్నాను. మాతాజీ నా దిక్కు చూస్తూ "ఎందుకు చిక్కిపోయావురా?" అని నన్ననది. అమ్మప్రక్కన వున్న భక్తునికి నన్ను చూపుతూ " ఉత్తముడు వేలాది శిష్యులు వుండి ఎందుకు? ఇలాంటి వుత్తముడైన శిష్యుడొకడుంటేచాలు. ఇద్దరు భార్యలు వున్నా అస్కలితబ్రహ్మచారి. శ్రీగురు చరిత్రవ్రాశాడు.చాలా బాగున్నది" అని అతనితో నన్ను గూర్చి చెప్పుతూ నావంక మళ్ళీ చూస్తూ నాతో "చిక్కిపోయావెందుకురా? బిడ్డా!"అని అన్నది. సత్యం చెప్పుతున్నాను, ఈ దాసున్ని అలా పొగడుతూ వుంటే తగుదునాని నాకెంతో సిగ్గేసింది. ఇంకానేను బ్రహ్మచర్యంలో స్థిరంకాలేదని అనుకుంటున్నాను. నా సంశయాన్ని తొలగించుటకా! అమ్మ యిలా అన్నది. నెల కొకసారి భార్యభర్తలు కలుసుకోవటం గృహస్తు బ్రహ్మచర్యమంటారని అమ్మ చెప్పింది. మాతాజీ ముఖస్తుతి చేయరు కదా! ఇంతకు ముందు అమ్మను ఎన్నోసార్లు దర్శించుకున్నాను. కాని ఈ రోజు అమ్మ దివ్యంగా కరుణించి కృపామృతాన్ని కుమ్మరించింది.

ఈ రోజు వుదయం 9-00 నుండి 12-00 గంటల వరకు భక్తులు వస్తూనే వున్నారు. ఈ పండుగ దినాలలో వేలాది మరాఠ భక్తులు అమ్మ దర్శనంకై వస్తూవుంటారు. భక్తుల రద్దీ ఎక్కువగావున్న దృష్యా నేను బయటకు వెళ్ళబోయాను. అమ్మ నన్ను వుండమన్నది. అమ్మతో నేను "మీకు అలసటగా వున్నది పోనీలే అమ్మ సాయంత్రం పాడుతాను" అని అన్నా వినక అమ్మ యిప్పుడే పాడమని పట్టుబట్టింది. నేను శ్రీగురు చరిత్ర గానం చేస్తూ వుండగ పాటను ఆపి మళ్ళీ " బిడ్డా! ఎందుకు చిక్కిపోయినావురా! ఏమైనా అనుకున్నారా! వాళ్ళు కొట్లాడుకుంటారా?" అని నన్ను బుజ్జగిస్తూ అన్నది. నేను అమ్మతో వాళ్ళు బాగానే వుంటారు. ఈ శ్రీగురుచరిత్ర గ్రంథాన్ని మీకే అంకితమిస్తాను. ఇదే నాగురుదక్షిణ"అని అమ్మను వేడుకున్నాను. అమ్మ స్వీకరిస్తా పాటపాడు " అని అన్నది.

నేను పాడుతునే వున్నాను.మధ్యమధ్యన మాతాజీ ఎవరితోనైన మాట్లాడవలసివస్తే నన్ను ఆపి " నేను మాట్లాడిన తరువాత పాడుదువు గాని" అని మాట్లాడిన తరువాత పాడించింది. మాతాజీ చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరిని గౌరవిస్తారని,ముఖస్తుతి చేయరని నాకు అనుభవంలోకి వచ్చింది. మాతాజీ ప్రతి చర్యలో దివ్యత్వంతోడి సౌజన్యం

తొనికిసలాడుతుండేది. చిన్నచిన్న విష విషయాలే వ్యక్తుల గుణగణాలను నిర్ణయిస్తాయని స్వామి వివేకానంద అంటారు. ఈ పూట మాతాజీతో మూడు గంటల వరకు గడిపే భాగ్యం నాకు కలిగింది."చిక్కిపోయావేమిరా?" అని ఆప్యాయంగా అనేకసార్లు మా అమ్మ బాధను వ్యక్తం చేసింది. ఆ మధుర క్షణాలు వర్ణించనలవికావు.

అందరు వెళ్ళిపోయినారు చంద్రక్క "అమ్మా! సమయం మించి పోయింది యికచాలు " అని అమ్మతో విన్నవించినా అమ్మ నాతో గడిపింది. చంద్రక్క వెళ్ళిపోయింది. మందిరంలో మేమిద్దరమే మిగిలినాం. మాతాజీ మళ్ళీ "నేను నీ తల్లినే కదా! ఎందుకిలా అయిపోయావు. అశాంతితో వింటే బాగుండదు. రాత్రి పాడుదువు వింటాను" అని అనగానే నేను అమ్మతో "సమయం మించిపోయింది మీరు విశ్రాంతి తీసుకొండి " అని బయటకు వచ్చేశాను. నేను చిక్కిపోయానో ఏమో నాకు తెలియదుకాని నాకెట్టి నీరసంలేదు అమ్మ ఎందుకిలా అన్నదో నాకు అర్థం కాలేదు. తండ్రి ప్రేమకంటే తల్లిప్రేమ అనిర్వచనమైనది. ఏ తల్లికైన కడగొట్టు బిడ్డడు అంటే అధికమైన ప్రేమ వుంటుంది. అందుకే కాబోలు నాపై యింతటి ప్రేమ అమ్మ శిష్యులు నాకన్న వయస్సులో ఎంతో చిన్నావాళ్ళుఅయినా, నన్ను వాళ్ళకు తమ్ముడనే పరిచయం చేసేది.

నేను సాయంత్రం అమ్మవద్దకు వెళ్ళి కూర్చున్నాను అమ్మ సేవికను పిలిచి "తమ్మునికి చాయి టిఫిన్ అన్నింటిని సమకూరుస్తున్నారా?" అని అడిగి తెలుసుకున్నది."లేదమ్మా!వాళ్ళు బాగానే చూసుకుంటున్నారు." అని అన్నాను అమ్మనన్ను చూస్తూ "ఈ ఆశ్రమంలో నిన్ను ఎవ్వరేమన్నానేను అమ్మ బిడ్డనని గర్వంగా చెప్పుకో " అని అన్నప్రేమ వాక్కులకు నా హృదయం పొంగిపోయింది.

మాతాజీ ప్రవచనమిస్తున్నారు.సేవికలు మధ్యమధ్యలో అమ్మను పిలిస్తూ యిబ్బంది పెడుతున్నారు. ఒక నూతన వధూవరుల జంట వచ్చింది. ఆయన అమ్మతో " అమ్మా! నాకు బలవంతంగా పెళ్ళిచేసి నాకామెను అంటగట్టినారు. నాకు మీ పాదాలు తప్ప యింకేవి కనిపించవు. నన్ను కాపాడు అమ్మా!" అని మొరపెట్టుకున్నాడు. అమ్మ హృదయం ద్రవించి " బిడ్డా!నీ ప్రారబ్ధం యిలాగే వుందిరా! నిన్ను నమ్ముకున్న నీ భార్యకు న్యాయం చేయవలసిన ధర్మం నీపై వున్నది. నీవు పిల్లలను కన్నా నిన్ను అస్కలిత బ్రహ్మచారియనే అంటారు. నన్ను నమ్ముతావా? తప్పక నీకు మేలే జరుగుతుంది." అని పెళ్ళికొడుకును ఓదార్చి దీవించింది.

అమ్మ పగలు "అస్కలితుడవురా!" అని నన్నంటే అమ్మయిట్లెందుకు అంటుంది నాకు పిల్లలున్నారుకదా! అని సిగ్గుకూడ కలిగింది. నా సంశయాన్ని తీర్చుటకై అనుభవపూర్వకంగా

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

పై ఘటనను నాకు ప్రసాదించి బ్రోచింది. అమ్మ భారతక్కతో "ఉదయం చాయి టిఫిండ్లు యిచ్చారా? అని అడిగింది ఇచ్చామన్నది అక్క. అమ్మ అవ్యాజ్యప్రేమను చూస్తూవుంటే నాకు శ్రీరామకృష్ణులు జ్ఞప్తికి వచ్చారు. అక్కడ శ్రీరామకృష్ణులు బిడ్డడైతే జగన్మాత తల్లి ఎంతగనో ఏడిస్తేకాని తల్లికనిపించేదికాదు. ఇక్కడ నాకు సాక్షాత్తు సాకార సగుణ బ్రహ్మంబైన శ్రీ శబరీమాతే జగన్మాత నాతల్లి. నేను చూడాలని అనుకున్నా. అమ్మనోట అమృత వాక్కులు వినాలని అనుకున్నా నాకు క్షణంపట్టదు. నాకు ఏడ్వవలిసిన పనిలేదు. శ్రమించ వలసిన పని అంతకన్నాలేదు. నేనెంతటి భాగ్యవంతున్ని ఎన్ని జన్మల పుణ్యఫలమో! నేను ధన్యున్నైనాను.

మీకీ మాటలు అతిశయోక్తిగా తోచవచ్చును. ఈ దాసుడు గొప్పల కొరకు చెప్పుకుంటున్న మాటలు కావివి. శ్రీరామ కృష్ణ లెక్కడా? నేనెక్కడా? వారు మహొన్నతులు. నేను మీ అందరి దాసాన దాసున్ని, అమ్మ నన్ను "నీవు ఆంతరంగిక శిష్యుడవురా" అని అమ్మ శయనించే లోపల గదిని చూపుతూ అన్నది. నేను అమ్మముఖత పలికిన పలుకులను వున్నవి వున్నట్లుగా మీకందిస్తున్నాను. ఈ గ్రంథాన్ని ఆసాంతం చదివితే నన్ను తప్పక విశ్వసిస్తారని ఆశిస్తున్నాను. మాతాజీని గూర్చి చెప్పటానికి, రాయటానికి నాకు శక్తి చాలకున్నది. మాతాజీ సాక్షాత్తు దివినుండి భూమికి దిగివచ్చిన బాసర సరస్వతి దేవియే . గంగా ప్రవాహంలా సాగే అమ్మప్రవచనాన్ని నా శక్తినంత కూడ గట్టుకున్నా,నాలుగోవంతైనా అందుకోలేకపోయాను. అమ్మప్రవచనంలో శ్లోకాలు, పద్యాలు, ఇంగ్లీషు పదాలు, అపరిచిత వేదవాక్కులు గలగల ప్రవాహంలా సాగిపోయేవి.

అది చలికాలం. రాత్రి ఒక భక్తునికి కప్పుకోను ఏదిలేక వనుకుతూ పడుకున్నాడు. నాకు జాలి గలిగి అతనిపై దుప్పటిని కప్పినాను. అంతమాత్రానికే అతనికి నాపై ఎంతో ప్రేమ జనించింది. ఉదయం అతడు కృతజ్ఞతతో నాకు నమస్కరించి వెళ్ళిపోయాడు. నిత్యం అమ్మ మనందరిపై అపారమైన దివ్యప్రేమను కురిపిస్తున్నారే. మనం ఎంతటి కృతజ్ఞులమైనా అమ్మఋణం తీర్చుకోగలమా?

త్యాగం నుండే ప్రేమ జనిస్తుంది. త్యాగంలో ఆనందం యిమిడి వుంటుంది. ఎందుకో ఎదుటివాళ్ళ దీన స్థితికి నా హృదయం ద్రవిస్తుంది.నేను అప్రయత్నంగా వాళ్ళకష్టాలను దూరం చేయుమని యీ దాసుడు భగవంతున్ని ప్రార్థిస్తూ వుంటాడు. నన్నుచూస్తే అపరిచితులు కూడ బాబాయనో,స్వామియనో, మహారాజనో, సంబోధిస్తూవుంటారు. కాని నేను ధరించిన దుస్తులు గృహస్తు వస్త్రాలే. నేను గృహసస్థున్నే.

ఈ దాసుని చూస్తే వారికి ఏమని పిస్తుందో, ఇదంతా, అమ్మ దయయే కాని యీ దాసుని గొప్పతనం మాత్రం కానేకాదు.

నేను ఆశ్రమ ప్రాంగణంలో ఈ గేయాలను రాస్తున్నప్పుడు నన్నొకసారి భక్తులకు చూపుతూ అమ్మ " పరమ భక్తుడు గ్రంధంలో లీనమై రాస్తాడు. ఏడ్చుకుంటూ రాస్తాడు. "అని ప్రశంసిస్తూ పలికింది. అమ్మ నోటినుండి వెలువడిన ప్రతి అమర వాక్కును నేను అపురూపంగా బద్రపరుచుకున్నాను.

దీక్షకు పూర్వం వీనుల ధైన్య స్థితిని చూసినంతనే భగవన్ నామము విన్నను,కన్నను,స్మరించినను భావయుక్తున్నెపోయేవాన్ని ఆర్తి జలం గాని, హర్షజలంగాని బయట పడక కళ్ళవరకు వచ్చి ఆగిపోయేవి. ఇంకా పరిపక్వత లేకే యిలా జరుగుతున్నదని నాకు తెలుసు.గురు కృప లేనిదే ప్రేమ జనించదని కూడ తెలుసు. దీక్ష తీసుకున్నాక ఆమాత్రం భాగ్యానికి కూడ నోచు కోక పోయాను. నేనెంతోబాధపడ్డాను అమ్మతో చెప్పుకోకున్నా, నిత్యం ధ్యానంలో అమ్మను వేడుకునేవాన్ని. అట్టి దివ్యస్థితి ఎప్పుడు కల్గుతుందని ఎదురు చూస్తున్న నాకు తేది:-23-9-98 నాడు అమ్మ చెంతన మూడవ రోజున అట్టి భాగ్యాన్ని అమ్మప్రసాధించింది.

రోమాంచితం, పులకాంకితం, ఆనంద బాష్ప పారవశ్యం యివన్ని ఆధ్యాత్మిక ప్రాథమిక అనుభూతులు. మాతాజీ దర్శనంతోను, అమర వాక్కులతోను భావయుక్తున్నైన నాకు అప్రయత్నంగా నయనానందకర ఆనంద బాష్పాలు రాసాగాయి. గురుకృపతో అడ్డుతెరలు తొలుగ గానే ముందు దేహం రోమాంచితమై, ఆనందబాష్పాలు రాలుతాయి. గురు కృపకు మించింది. యీలోకంలో ఏదీలేదుసుమా! ఇట్టి మహత్తు గూర్చి లోకవాసన గల శుష్కపండితులకు అర్థంకాదు. చెవికి ఎక్కదు కూడాను.

గురుని నమ్ముకున్నవారు గురుత్వం పొందుతారు. నరుని నమ్ముకున్నవారు నట్టేట మునిగి నరకమనుభవిస్తారు. వెయ్యేండ్లు తపస్సు చేసినా పొందలేనిది గురుకృపతో క్షణంలో పొందగలడు. అందుకే గురు నెన్నుకోవడంలో తొందరపడరాదు. సాధకులకిది ముఖ్యమైనది, అసత్యవాదులకు దూరంగా ఉండడమె మంచిది.

అమ్మ చెంతను గడుపుతున్న యీ మూడవదినం అనంతకోటి శుభ ఫలాన్ని యిచ్చింది. దినదినం అమ్మ ప్రేమామృతం పెరుగుతున్నదే కాని తరుగటం లేదు. నేనిక్కడికి వచ్చే ముందు అమ్మ అనంత కోటి పరమ భక్తులలో నేనొక బొడకోతినని తలపోశాను. అమ్మ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అమృత ప్రేమకు పాత్రులవటం ఎంతటి భాగ్యవంతులకో!నాకట్టి భాగ్యం లభించునా? యని సంశయిస్తూ యిక్కడికి వచ్చాను. కోటిశ్వరులు కోట్లధనం కుమ్మరించినా పొందలేనిది అనుభవ పూర్వకంగా అనుభంచాను. అమ్మ ఆధరణ అనన్య సామాన్యం, అద్భుతం. ఈ దివ్యానందాన్ని మాటలలో వర్ణించలేను. నాకు ఆనందబాష్పాలు అనేక దినాలుగా కొనసాగి ఆగిపోయాయి.

నేను అమ్మ దర్శనంకై వచ్చేముందు మేమిద్దరం శ్రీసాంబయ్య స్వామిని దర్శించుకొని ప్రార్థించాం. వారి కృపవల్లే యిటునాకు అటు తమ్మునికి ఏకకాలంలో దివ్యఘటనలు సంభవించాయి. మొదటి రెండు రోజులలో మహిళ భజన మండల్లేవచ్చి పాటలు పాడాయి.ఈరోజు మహారాష్ట్ర మరాఠ భక్త భజన మండల్లు వచ్చి భజన చేశాయి. వాళ్ళు పాడుతూ వుండగ అమ్మ ఆలాకించింది.

ఒక రోజు వుంటుంది వుండదు. సేవకులు సేవ చేసిచేసి అలసి పోయియుంటారు. వాళ్ళను బాధ పెట్టడం దేనికనినేను నిన్నటి రాత్రిఅల్పాహారం తినకయే పడుకున్నాను.నేను ఏకభుక్తున్ని, తినక ఉండడాన్ని మాతాజీ ఎలా గ్రహించిందో ఏమో తెల్లవారి నన్ను చూస్తూనే "నిన్న నీవు టిఫిన్ ఎందుకు చేయలేదు.నాకు రాత్రి నిద్రపట్టలేదు. అలా చేయకు" అని పాడుతున్న పాటను ఆపి నన్నన్నది. నానోట మాట రాలేదు. నేను తింటానమ్మా! అని పాడటం మళ్ళీ మొదలుపెట్టాను. ధ్యానానికి ఆటంకమని నేను చాలా నాళ్ళనుండి కొద్దిగే తింటున్నాను మళ్ళీ నా పాటను ఆపి నీవు కడుపునిండా తినటంలేదు. నిజం చెప్పు తింటానని ప్రమాణం చేయు "అని నాతో అమ్మ ప్రమాణం చేయించింది. అమ్మ ఆదేశానుసారం యిప్పుడు రాత్రి టిఫిన్ కొద్దిగ ఎక్కువే తింటున్నాను.

నేను అమ్మతో "అమ్మా! నేనిక్కడికి రాకపూర్వం నుండే సాంబయ్య స్వామి దర్శనంకై తరచూ వెళ్ళి వచ్చేవాన్ని, అమ్మే నీకు సద్గురువవుతుందని దీవించటం వల్లే మీరు కరుణించి సద్గురువయ్యారు. " అని విన్నవించాను. మాతాజీ శ్రద్ధగావిని మౌనం వహించారు. నేను అమ్మ అన్యధా భావించారేమోనని అనుకొని అమ్మతో " అమ్మా! నేనేమైనా తప్పుచేశానా? వద్దంటే పోవటం మానుకుంటాను" అని చేతులుజోడించి వేడుకున్నాను. అమ్మ చేయిని నోటి వద్దకు తెచ్చి "తప్పుతప్పు! ఆయన ఏమన్నాడని స్వామివద్దకు నీవు నిరాటంకంగా పోయిరావచ్చును. ఆయనకు నా నమస్కారములని చెప్పు" అని అమ్మ ప్రేమతో అనుమతిచ్చింది. నాకు చెప్పలేనంత ఆనందం కలిగింది.

నేను అమ్మతో స్వామిని గూర్చి " ఆయనకు పండావానా ఏవీ తెలియదమ్మా! స్నానాదులు చేయరు. ఆయన నన్ను "నీవెంతో అదృష్టవంతుడవు. నన్ను లక్షలలో ఏ ఒకరో గుర్తిస్తారు" అని స్వామి అన్నాడని అమ్మతో అనగానే ఎందరినైనా గురువులుగా స్వీకరించవచ్చును. నీవు ఎదేచ్ఛగా వారి వద్దకు వెళ్ళవచ్చును. తప్పులేదు. అని అమ్మనాతో అన్నది.అమ్మా! మీరే నా సద్గురు దేవులు సాధు దర్శనం పాప విమోచనమనియే స్వామిని తరచూ దర్శించుకొంటున్నానే కాని అన్యత్వ భావం లేదు. మీరు సద్గురు దేవులయితే వారేమో నా ఆత్మ బంధువు " అని విన్నవించుకున్నాను. నా భావానికి అమ్మ ఎంతో సంతసించింది.

అమ్మ నన్ను ఎన్నిరోజులుంటావని అడిగింది. తేది:-29-9-98 వరకు వుంటానని అన్నాను. అమ్మనాతో " నేను దసరా రోజు మధ్యాహ్న వేళ దీక్షకై లోనికి వెళ్ళుతాను " అని చెప్పింది. ఈ రోజు నా తెల్లని వస్త్రం పోయింది. నేను రోజు పడుకునే చోటునుండి పడక బట్టలు తీసేశారు. ఎందుకో యిలా అశుభం జరిగింది. రాత్రి అలా అశుభం జరిగినందుకు చింతించిన నాకు నాల్గవ రోజు తేది:-24-9-98 వుదయం 5-00 గంటలకు లేచి స్నానాదులు ముగించుకొని ధ్యానం చేసుకున్నాను. నేను " అమ్మా! నీ పాద సేవ తప్ప అన్యం నేనెప్పుడు కోరలేదు. నా తప్పులను క్షమించమ్మా! అని వేడుకున్నాను.

'టీ' త్రాగి శ్రీగురు చరిత్ర వ్రాసుకుంటూ మంటపంలో వున్నాను. 'నిర్మల్' నుండి మహిళా భక్త భజన మండలి వచ్చింది దర్శనం ముగియటంతో ద్వారాలను మూసివుంచారు. అమ్మ సంగీత సామ్రాట్టని తెలిసి వాళ్ళు భజన సంకీర్తణలు పాడ సాగినారు. వ్రాయటమాపి వాళ్ళతో కలిసిపోయాను. 'ఎవ్వరేమన్నాను శబరమ్మ! మీరే మనరేమమ్మ! శబరమ్మా'! ఈ మధురమైన భావయుక్త గానం నన్ను కదిలించింది. నేను "అమ్మా! అందరి కడుపులను నింపి శాంతినిచ్చే మీరు మాత్రం ఎన్నాళ్ళని ఖాళి కడుపుతో పస్తులుంటారు? అని మనస్సులో అనుకుంటూ చిన్నపిల్లాడిలా వెక్కివెక్కి ఏడ్చాను. ఆ పాట పాడిన అమ్మకు నేనో పదిరూపాయలను యిద్దామని చూశాను. భక్తుల రద్దీతో సాధ్యంకాలేదు. మళ్ళీ ఆమె కనిపించలేదు.

అమ్మ సేవిక వచ్చి నాతో "నిన్న రాత్రి నీవేమి తినలేదని అమ్మ ఎంతో బాధపడింది. నీవలా చేయకు"అని అన్నారు. ఉదయం నేనెవరో తెలియకున్నా ఒక వైశ్యభక్తుడు వచ్చి నేనువద్దన్నా వినక బలవంతంగా డబల్ రోటి యిచ్చి తిన్నదాక వూరుకోలేదు. అమ్మే అతనిలో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఆవేశించి అతనితో చేయించిందని నాకనిపించింది. ప్రేమకున్న శక్తి దేనికిలేదు. ప్రేమముందు అన్నీ ఓడిపోతాయి. శిరిడీసాయి బాబా భక్తుడు యిలాగే పాద్దెక్కేవరకు తినక పల్లకీ నలంకరిస్తూవుంటే "వాన్ని తినుమను"అని సేవకులను పురమాయిస్తాడు. అక్కడ సాయీ భక్తునికి యిక్కడి యీ పాదదాసునికి ఒకే లాగు జరుగలేదూ! స్థితినున్న వారి యోగక్షేమాలను ఆ భగవంతుడే చూసుకుంటాడు.

ఈ రోజు ఉదయం అమ్మ ఆత్మజ్ఞుడు నర్సిములన్న అమ్మ చెప్పిందని నన్ను వంటగదిలోకి తీసుకపోయి అల్పాహారం తినబెట్టించాడు. ఇది ప్రత్యేక పరిస్థితి అమ్మప్రేమను కాదనలేక తినక తప్పింది కాదు. ఈ రోజు భక్తులు తండోపతండాలుగా వచ్చారు.

భింగల్ ప్రాంతం నుండి ముగ్గురు స్వాములు అమ్మ వద్దకు వచ్చారు. అమ్మ నన్ను దర్భారుకు దగ్గల్లోనే కూర్చోమన్నది. అమ్మ కొందరికి నన్ను చూపుతూ నాగూర్చి ఏదో చెప్పింది. మాతాజీ నా పాటను రాత్రి వింటానన్నది , వచ్చినవారిలో నాకు తెలిసిన బాబాపూర్ నకాశి నర్సయ్య కూడ వున్నాడు. ఇతడు నాతో కొద్దిసేపు ముచ్చటిస్తూ " నందిపేట, తొర్లికొండ స్వాములను గూర్చి డాంభీకులని,గొప్పలు చెప్పుకుంటారని నిందలు మోపాడు. నేను అతనితో ఇతరులను గూర్చి మనకెందుకులే అన్నాను. అప్పటికి నందిపేట స్వామి నాకు పరిచయమేలేడు.

ఈ ముగ్గురు అమ్మ దర్భారులోకి వచ్చారు. నేను వారిప్రక్కనే కూర్చున్నాను. వాళ్ళ వుబలాటం కొద్ది వారికి అమ్మప్రత్యేకంగా వుచితాసనులను జేసి వారిచే వుపన్యసింప జేశారు. అనుభవ రహితులు చెప్పే మాటలను వుపన్యాసమంటారు. అనుభవంతో చేప్పే అమర వాక్కులను ప్రవచనం అని అంటారు. వాళ్ళ వ్యవహారం చూస్తేనాకు గర్వాంధులని అనిపించింది.

అమ్మ నకాషి స్వామిని "నీవు నా దగ్గరవుంటే నిన్ను చక్కగా చేసేదాన్ని" అని గట్టిగా మందలించింది. ఆయన నన్ను మంటపంలో దొరుకబుచ్చుకొని " అమ్మ నన్నిలా ఎందుకు అన్నదో? నాది ఏదైనా తప్పు వున్నదేమో ? సరిదిద్దుకోవాలి" అని అన్నాడు. నేనతనితో "అవును నిజమే మహనీయులు వూరికే అనరుకదా! నిన్ను నీవు సరిదిద్దుకో" అని సలహాయిచ్చాను. అమ్మ యితనిని హెచ్చరించిన కొన్ని నెలలకే యితనిని గొడ్డలితో ధారుణంగా నరికివేశారు. ఎవరిని నిందించిన అవి అమ్మకే చెందుతాయని యీ మూడులకు తెలియదు. ఇది చాలా సూక్ష్మమైనది. ఇది వివేకవంతులే తెలుసుకోగల యోగ్యులు. మనుషుల మానసాలు ఎంత నీచంగా వుంటాయో సామాన్యులమైన మనం తెలుసుకోలేం. అమ్మ

గుర్తెరగి వారిని హెచ్చరించింది. ఆ ముగ్గురు స్వాములను అమ్మ చారువాకులని అన్నది.

అమ్మను యిబ్బంది పెట్టలేక నేను నిత్యపారాయణం వద్దన్నాను. అమ్మ వినక రోజునాతో పాడిస్తూనే వున్నది. నేను మళ్ళీ వద్దనగానే మాతాజీ " నాకు శ్రీపాదవల్లభుడన్నా, శ్రీనృసింహా సరస్వతియన్నా చాలా యిష్టంరా! వినిపించు బిడ్డా! "అని నాతో మరీ పాడించారు. అమ్మ వినటం ఏమవసరమున్నది? ఇది మనలాంటి సాధకులు విధిగా నిత్య పారాయణం చేయుమని చెప్పటమని అర్థం. అందుకే సాయిబాబా కుశాబావు అంతటి బ్రాహ్మణ శిష్యున్ని శ్రీగురు చరిత్ర సద్గ్రంథాన్ని 108 సార్లు పారాయణం చేయించారు. అమ్మకు గురు శిష్యులనే బేధమే వుండేదికాదు. అమ్మ అద్వైతస్థితి అద్వితీయమైనది.

మాతాజీ దత్తపున్నమి రోజున (1994)తన ప్రియ శిష్యున్ని తన ప్రక్కనే సింహాసనం వేయించి తనతో సమంగా పూజలు చేయించింది. సద్గురు మాత ఎంతదయాసముద్రులు. గురుడెంతటి వుదార స్వభావులైనా గురుదేవలతో సమంగా శిష్యులు పూజలందు కొనుటయా? శ్రీ నరసింహస్వామి సున్నితంగా వద్దని వారించ వలసింది. అప్పుడే అతని పని అయిపోయింది. అతడు అమ్మ చేస్తున్న అన్నదాన నిరతిని వద్దని అడ్డుకో జూశాడట. అమ్మ అతనితో "నేను పోయాక నీ యిష్టం వచ్చినట్లు చేసుకోరా! నేను వున్నంత కాలం యిలాగే కొనసాగనీయు " అని కాబోయే వుత్తరాధికారిని ఎన్నోవిధాలుగా సముదాయించింది. వ్యర్థుడు గురువాక్కును దిక్కరించి పొలుకబోసుకొని వెళ్ళిపోయాడు. అమ్మ శిష్యున్ని వెళ్ళవద్దని ఎంతగా బ్రతిమాలిందటే ఎంతటి కసాయి రాతి గుండెయైనా కరుగవలిసిందే. కాని ఆమూడుని మనస్సుకరుగలేదు. ఇదంతా అమ్మ కేసిట్‌లో విని నేను నిశ్చేస్తూన్నయ్యాను.

మాతాజీ నిత్యం సమస్థితిలో వుండేవారు. ఇది పరమ భక్తులకే తెలుసు. మాతాజీ సూక్ష్మ సంకేతాలు అందించి వారి భక్తిని దృఢ పరిచేవారు. అమ్మ భావరహితులను కనీసం పలుకరించే వారు కూడ కాదు. తన వాళ్ళను ఎవరేమన్నా వూరుకోం. తల్లిదండ్రులను అంటే అసలే వూరుకోం. ఇది గ్రహించిన అమ్మనాతో "బిడ్డా! నన్ను త్రొక్కేవాళ్ళుంటారు త్రొక్కేవాళ్ళ వుంటారు. మీరు పట్టించుకోవద్దు" అని హెచ్చరించింది. అంటే మనం కూడ అమ్మలా ద్రష్టయై సమదృష్టితో చూడలన్నమాట. నేను అమ్మతో " అమా! మీ పాదసేవ తప్ప యింకేదీ నేను పట్టించుకోను. నేనేది కోరను. మీదయ వుంటే చాలు" అని సవినయంగా వేడుకున్నాను. అమ్మ నా మాటలకు ఎంతో సంతసించి" నాకు తెలుసురాబిడ్డా! నా బిడ్డలందరు వుత్తములే ఉత్తములైన వారే నాకు బిడ్డలైనారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

5వ రోజు తేది:-25-9-98 శుక్రవారం వుదయమే మండపంలో కూర్చున్నాను. ధ్యాన్నం, దర్శన మందిర పరిక్రమణం, ఆశ్రమ శివదత్త వేంకటేశ్వరుల దర్వనం, పెద్దన్నయ్య కృష్ణయ్యకు పాదాభివందనం యివన్నీ నిత్య ఉషోదయ దినచర్యలునావి.

దర్శన మందిర ద్వారాలు తెరుచుకోగానే నేను వెళ్ళి మాతాజీ దర్భారు సమీపంలో కూర్చున్నాను. నిత్యం అందరి దర్శనాలు పూర్తియైనంత వరకు అక్కడే అమ్మ చెంతే వుండి సేవించుకునేవాన్ని, పగలు భోజనం ముగించుకొని కొంతసేపు విశ్రమించేవాన్ని, సాయంత్రం దర్శనంకై వేచివుండేవాన్ని. తీరిక సమయం చూసుకొని అమ్మవిశేషాలను డైరీలో వ్రాసుకునేవాన్ని. శ్రీగురు చరిత్రగేయాలు కూడ వ్రాసుకునేవాన్ని ఇవన్నీ నిత్య దిన చర్యలు.

సాధకులకు అడుగడుగున పరీక్షలుంటాయి. అతి జాగ్రత్తగా వుండి సూక్ష్మ సంకేతాలను అందుకోవాలి. అమ్మనన్ను శిష్యునిగా కాక కొడుకులా చూసుకున్నది. నాకు చిల్లర డబ్బులకని అమ్మ ఎన్నోసార్లు డబ్బులిచ్చింది. ఎంత బ్రతిమాలినా నేను తీసుకోలేదు. నాకు తెలుసు మనకు కావలిసింది అమ్మ దయామృతం కాని ధనంకాదు. గురుదేవునికి యివ్వటమే కాని తీసుకోతగదుసుమా! అమ్మ యిచ్చే డబ్బులకు కొందరు బాహాటంగా ఆశపడి అడిగేవారు. కొందరు గొప్పంగా అడిగితే యింకొందరు మనస్సులో అమ్మ యిస్తేబాగుండని ఆశపడేవారు. కోరి కొంచమై పోతామని చాలా మందికి తెలియదు.

అమ్మను ఏదీకోరక దృఢంగా వుండేవాన్ని. ఒకసారి మాత్రం నేను 50/-రూ దక్షిణ యివ్వగానే అందులో యింకో అయిదు రూపాయలను కలిపియిచ్చింది. నేను వద్దని వారిస్తే అమ్మనాతో " తీసుకోకుంటే నేను చచ్చినట్లే " అని అంత పెద్దమాట అన్నది. అమ్మను నేను బాధపెట్టలేక తప్పని సరిపరిస్థితులలో తీసుకున్నాను. అమ్మ యిచ్చిన అయిదు రూపాయల నోటుతో పాటు నేను ఒక అయిదు రూపాయల నోటును కలిపి మా కుమార రత్నానికి బహుకరించాను. వాటిని పూజలోవుంచి నిత్యం పూజించుకుంటున్నాం లక్ష్మీబాయిషిండేకు సాయిబాబా యిచ్చినట్లుగా లేదూ యీ ఘటన.

ఈ రోజు నేను అమ్మ దర్శనమందిరానకి పరిక్రమించటం మరచిపోయాను. అమ్మ నన్నాశ్చర్యపరుస్తూ నా కర్తవ్యాన్ని గుర్తుచేసి అయిదుసార్లు ప్రదక్షిణ చేసి రమ్మన్నది. నేను చెంపలేసుకొని ప్రదక్షిణ చేసివచ్చాను. అమ్మ యీ రోజు పాదతీర్థ ప్రసాదాలు యిచ్చిబ్రోచినారు. నేను తదేకంగా అమ్మ దివ్య సుందర రూపాన్ని నా నయనాలతో పానం చేసి నింపుకున్నాను.

మాతాజీ ఈ రోజు నన్ను ప్రత్యేకంగా దగ్గరకు పిలిచి శ్లోకాలు చదువుతూ అష్టైశ్వర్యాలు కలుగుగాకయని తలపై చేయివుంచి చాలాసార్లు స్పర్శిస్తూ దివ్యంగా

దీవించింది. తరువాత అమ్మనన్ను " బిడ్డా! నీవు వెళ్ళేముందు నన్ను కలుసుకోకుండ పోవద్దు నీతో ఒక విషయాన్ని చెప్పాల్సి ఉన్నది" అని అంటూ మళ్ళీ దీవించింది.

భక్తుల రద్దీమూలంగా యీరోజు పగలు అమ్మ ప్రవచనం యివ్వక దర్శనం మాత్రమే యిచ్చారు. మాతాజీ మొదట " సర్వ దేవతాయనమ: అని అందరితో కొన్నిసార్లు అనిపించి దర్శనమివ్వటం మొదలెట్టారు 'క్యూ'లో భక్తులను వదులుతున్నారు. అమ్మనన్ను ఒక్కడిని మాత్రమే లోపల అమ్మకు కొద్దిదూరంలో కూర్చోమన్నరు. అమ్మ భక్తుల కుతుహలాన్ని కాదనలేక భగవంతుడు దయాలువని నాల్గుమాటాలు హిందిలో మాట్లాడింది.

శారీరకంగా అమ్మ అశక్తులు అయినా ప్రియభక్తులు వచ్చారంటే మాతాజీ ఎక్కడలేని బలాన్ని వుత్సాహాన్ని ప్రదర్శించేవారు.నిరాహారులైన మాతాజీ ఒక్కొక్కసారి మహాశక్తి స్వరూపినిలా ప్రవర్తించారుకూడను,అమ్మ భూగర్భంలో మూడు నెలలు తపస్సుచేసుకొని బయటకు వచ్చేటప్పుడు ఎవరి సహాయం లేకుండాకనే ఒక్కరే మెట్లు ఎక్కుతూ నడిచివచ్చేవారని సేవిక చంద్రక్క ఆశ్చర్యంతో చెప్పింది. దీక్ష సమయంలో మాతాజీ ఎవ్వరిని లోనికి అనుమతించేది కాదని అమ్మ చేసుకునే తపోధ్యాన్నాదులను చూసిన వారెవరూ లేరని కూడ చెప్పింది. పురుషభక్తుల దర్శనమయ్యాక మహిళా భక్తులను దర్శనంకై 'క్యూ'లో వదిలినారు. దర్శనాలు పూర్తియయ్యాక నేను బయటకు వెళ్ళబోతే అమ్మనన్ను " ఓ అన్నా! నీవుండు " అని నన్నాపి అందరిని బయటకు పంపి తలుపులు మూయించింది.

మాతాజీ దివ్య దర్శనం :-

సాయంత్రం అమ్మ దర్శనాలివ్వటం పూర్తాయ్యాక అందరు వెళ్ళిపోయారు. అమ్మ దర్భారు దిగి క్రింద కూర్చున్నది. నేను అమ్మ యిద్దరమే వున్నాం. అమ్మనాతో "ఆచారువాకులను నమ్మకు. అన్నం! బాగా తినాలి టిఫిన్ చేశావా? నాకు రాత్రి నిద్రపట్టలేదు. నీ భార్య పిల్లలను బాగా చూసుకో. వాళ్ళను విడిచిపెట్టి వెళ్ళితివా! నీకు, నాకు మనిద్దరికి నిందలు వస్తాయి " అని భవిష్యత్తును ఎరింగియే యిలా హెచ్చరించింది. అప్పుడప్పుడు ఇలా హెచ్చరిస్తూనేవున్నది.

నా చిన్ననాడు నన్నుగన్న తల్లి నేనెక్కడ సన్యాసినైపోతానోనని దిగులు పడిపోయేది. నాటి స్మృతులు నాకళ్ళలో తిరిగినాయి. ఇంకా కర్మలున్నాయికదా! నేను అమ్మతో " అమ్మా! ఎన్నిజన్మలెత్తినా మీ ఋణం తీర్చుకోగలనా? మా అమ్మపోయాక మీనుండే స్వచ్ఛమైన ప్రేమను పొందుతున్నాను. ఎప్పుడూ మీ పాదాల చెంతనే వుంటాను. నన్ను కరుణించమ్మా!

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

" అని గద్గద స్వరంతో కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా అమ్మ పాదాలను పట్టి వేడుకున్నాను. అమ్మనన్ను బుజ్జగిస్తూ ప్రేమతో "నేను నీ తల్లినేరా! నీవు నాలాగ అవుతావురా! నా కళ్ళలోకి సూటిగా చూడు ఏమీలేదు. నేను గుణరహితను నేను ఆడనుకాను, మగనుకాను . నాకు తెలుసు నీవు వుత్తముడవు నీకు నాగుణాలే వచ్చాయిరా! అంటూ అమ్మ తన రెండు పాదాలను ముందుకు సాచింది. నేను అమ్మ పాద పద్మాలపై మ్రొక్కుతువుంటే నన్ను పైకి లేవదీసింది.

అమ్మ నాతో "నీ భార్యలకు తెలియదు.వాళ్ళను బాగా చూసుకోండి. ఇల్లు వదలిపోవద్దు నాకు నిందలు తేవద్దు" అని మళ్ళీ హెచ్చరించింది. నేను మీ అందరి పాద దాసున్ని అమ్మ ముఖత వెలువడిన వాక్య రత్నాలనే వున్నది వున్నట్లుగా వెంటది వెంట నాడైరిలో వ్రాసుకునేవాన్ని వాటినే మీకందిస్తున్నాను. అన్యదా భావించకండి ఐదు రోజుల నుండి పాదతీర్థం యివ్వక నాతో మాట తీసుకన్నాకే పాదతీర్థాన్ని యిచ్చి బ్రోచింది.

ఈ దివ్య సుందర జగన్మాత సచరిత్ర బహు విచిత్రమైనది. లోకానికి నమ్మలేని నిజాలుగా తోస్తాయి. ఎందరికో ఎన్నెన్నో దివ్యాను భూతులను యిచ్చి బ్రోచింది అమ్మ. అవన్నీ సేకరిస్తే ముందుతరాలకు ఎంతో బాగుండేది. ఎవరికీ ధ్యాసలేదు. వున్నవాళ్ళను నీరు గార్చి బాధిస్తున్నారు. అపారమైన శ్రీరామ కృష్ణుల సాహిత్యం భక్తులకృషిఫలమే కదా!

ఒకసారి అమ్మనాతో " బిడ్డా! నీవునాకు అప్పుడప్పుడు జ్ఞప్తికి వస్తూవుంటావురా! నీగూర్చి ఆలోచిస్తాను. నేను ఎవరిమీద దృష్టి నిలుపుతానో వాళ్ళు తప్పక నాలాగ అవుతారు. నా గుణాలలో కొన్నైన వాళ్ళకు తప్పక వస్తాయి" అని ఏకాంతలో అదోలా చూస్తూ పలకింది.

సాయంత్రం అమ్మ నీరసంగా కనిపించారు. నన్ను అమ్మ ప్రవచనాన్ని హిందిలోకి అనువాదం చేసి చెప్పమన్నది. ముందే నాకు హింది సరిగ్గారాదు. అమ్మ అనర్గళ ప్రవాహధాటికి తట్టుకోగలమా? అందుకే నేను జంకి కాదన్నాను. ఇట్టి భాగ్యం చదువురాని జిందం నారాయణ ఆర్మూర్ గారికి లభించింది.

నందిపేట రామచంద్రగారు యిరోజు నాకు పరిచయమై, నాగేయ కథానువాదానికి చందోమీమాంస వ్యక్తంచేసి వెళ్ళిపోయారు. చందస్సు నా కంతగా తెలియదు. ఎన్ని తప్పులో? ఎన్ని ఒప్పులో?యని సంశీయిస్తున్న నాకు రెండు దినాలకే జియ్యారయ్యను పంపితీర్చింది. ఈయన సాహిత్య సంగీతాలలో విద్వాంసుడు. 200కి.మీ దూరం నుండి వచ్చాడు. సాయి దసగణు భక్తునితో హారతిగేయాలను గురుదక్షణగా రాయించుకున్నారు. అమ్మకూడ గురుదక్షణగ విద్వంసుడైన జియ్యరయ్యాతో రెండు గేయాలు రాయించుకున్నది. ఆయన నేనెన్నో గేయాలు వ్రాశాను. కాని అమ్మ రాయించుకున్న

గేయాలకు అవి శాటిరావు అని అంటాడు.

బాపుగారు నాగురు చరిత్రగేయాలు విన ఆనందించి " ఎదో ఆశమాషిగ రాసిన గేయాలు కావివి . ఈ పంక్తులన్ని ప్రేమ హృదయం నుండి వెలువడినవి.హృదయాన్ని కదిలించే శక్తి వాటికున్నాది" అని మెచ్చుకుంటు ఉంటే నా ప్రక్కనున్న విరల్ కామారెడ్డిగారు "అవును హృదయంతో రాసినవి నిలుస్తాయని అంటారు. గేయాలు బాగున్నాయని అందరు అంటున్నారు. నేనూ చదవాలి" అని బాపుగారి మా మాటలను బలపరుస్తూ ప్రశంసించారు.

ఈ రోజు నిన్నటికన్న భక్త జనాలు ఎక్కువే వచ్చారు. మాతాజీ ప్రసంగించే వీలులేక దర్శనమే ఇచ్చారు. భక్తుల రద్ది తగ్గగా బాపుతో కలిసి దర్శనంకై వెళ్ళాను. అమ్మ బాపుకు పాదతీర్థం ఇస్తువుంటే నేను చేయి క్రిందుంచి పాదతీర్థం తీసుకొని సేవిచేస్తున్నాను. అమ్మ నాతో "నాయన! నీకు కూడ పాదతీర్థం యిస్తాను. టీ త్రాగినావా? "అనీ రెండుసార్లు అడిగింది. తాగినానని అంటేనే వురుకున్నది. నా మనస్సులో తలిచినంతనే అమ్మా యిచ్చిబ్రోచ్చింది. బాపుగారి సహచర్య భాగ్యన్ని ప్రసాదించి యీ దాసునాన్ని ధన్యున్ని చేసింది.

ఆ కర్మయోగి నవీపేట కుర్రోనికి మనస్సులో నమస్కరించి అతనితో " మీరు చేసిచేసి అలసిపోయివుంటారు. పడుకో విశ్రాంతి తీసుకో "అని అన్నాను. ఆ వినయశీలి "మీరుచేసే తాపోద్యాన్యాదుల ముందు మేం చేసేసేవ ఏమంత కష్టమైంది. మీరు చేసే దానిలో మాకష్టం ఏపాటిది?" అని అనుభవ వ్యాఖ్యాలు పలుకుతుంటే నాకాశ్చర్యం వేసింది. ఒక భక్తునితో సాయి "దున్నపోతు నెక్కివస్తే వోళ్ళంత హునహునమైంది.! అంతకన్న యీ మార్గం కఠినమైంది" అన్న మాటలు నాకు గుర్తుకచ్చినాయి.అమ్మే ఈ కుర్రోనిలో ఆవేశించి పలికిస్తున్నదని నేను భావ యుక్తున్నయ్యాను.

అమ్మ సాయంత్రం బయట బల్కనిలో కూర్చున్నది. అరమోడ్పుకళ్ళతో బతుకమ్మ గానాన్ని అమ్మ తిలకించింది. దూరాన ఉన్న నన్ను రమ్మని అమ్మ చేయితో సంజ్ఞ చేసింది. నేను వెళ్ళి అమ్మవద్ద కూర్చున్నాను. నేను తింటున్ననమ్మ అని అడగ గానే ఎప్పుడు వెళ్తున్నవని అడిగింది. ఇక్కడి వసతులు ఎలాగా ఉన్నయో సర్దుకుపోమ్మన్నది. ఇక్కడ నాకు ఏ లోటు లేదన్నాను. సాధకులకు ఓరిమియే భూషనమని అమ్మ సూచించిందన్నమాట.

ధర్శన మందిరంలో భక్తుల క్యూ మాత్రమే కొనసాగుతుంది. సందర్శకులకు ఎందుకు ఇబ్బంది కలిగించటమని నేను బయటకు వెళ్ళుతుంటే అమ్మ వద్దని వారించింది. అక్కడే కూర్చోమన్నది. అమ్మ అప్యాయంగ దగ్గరకు పిలిచి "బిడ్డా! నీకు సబ్బులకు ఇతర ఖర్చులకు డబ్బులున్నయోలేవో యీ రూపాయాలు ఉంచుకో" అని చేతికందినన్ని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

రూపాయాలు ఇవ్వబోయింది. నేను వద్దని వారిస్తు " అమ్మ !నాకు ఏకొదువలేదు ఇంటినుండి సరిపడ డబ్బులు తెచ్చుకున్నాను." అని అంటున్నా వినక అమ్మ మళ్ళీ "నీజంగానే ఉన్నాయో? ఏమో? అని మళ్ళీ డబ్బులు ఇవ్వబోయింది. నేను మళ్ళీ వారిస్తు "వద్దమ్మ! వద్దు నేను వెళ్ళేటప్పుడు నీకు దక్షిణ కూడ సమర్పించుకుంటాను.అని నేననగానే "వద్దులే దక్షిణ అవసరం లేదు". అని అన్నది. అమ్మ అందరికి అమ్మకదా! అమ్మ చెంత ఒకదినం ఉంటేచాలు, జన్మజన్మలకు మరచిపోలేరు.

ఈరోజు ధ్యాన్నం ఎందుకు కుదరలేదు. అమ్మను అడిగినాను. అమ్మ నా భృకుటి స్థానంలో తన బోటన వ్రేళుతో చాలాసేపు సున్నితంగా స్పర్శించారు.ఆ స్పర్శ ఆదోల ఉ ంది. నాకు జగన్మాత కలలో కనిపించి నా భాధ్యతలన్ని తానే వహిస్తుంది. నన్ను త్రివేణి సంగమం చేరుస్తానంది. నన్నుద్ధరిస్తానని పలికిన పలుకులకు యిది ఫలితమేనని అనిపించింది.

తేది:-27-9-98 ఏడవరోజు ధ్యాన్నంకై ఎవరులేని ఏకాంతంగా మేడపైనున్న వరండలో కూర్చున్నాను.అక్కడికి ఒక సేవిక నీళ్లకై మోటరు మీటనోక్కడానికై వచ్చింది. "అయ్యో! ఇక్కడికి కూడ జనాలు వస్తున్నారే అని మదిలో అనుకున్నాను. నీళ్ళ మోటర్ స్టాట్ కాలేదు. గదులన్నింటిలో కరేంట్ ఉన్నదే. ఎందుకీలా " అని విసుక్కుంటు వెళ్ళిపోయింది. నా ధ్యాన్నం అయిపోయినాకే వచ్చింది. మీటర్ నోక్కితే స్టార్టు అయింది. ఇదేమో విచిత్రంగా ఉందే అని అనుకుంటు వెళ్ళిపోయింది. అమ్మ మహిమకు నేను లోలోన నవ్వుకున్నాను.

దినదినం భక్తులు అంతకంతకు పేరుగుతునే వున్నారు. ఈరోజు అమ్మ నాకు జహీరబాద్ మల్లప్పను పరిచయం చేసింది. ఆయన మన్మరాళ్ళు కోరినవన్ని ఇచ్చే శబరమ్మ ! అనే పాటను మధురంగా పాడినారు. అమ్మ వాళ్ళను ముద్దుపెట్టుకొని "మీరు కోరినవన్ని ఇస్తాను"అని నవ్వుతూ పలికింది.

భక్తులు ఎక్కువగ ఉండటంతో సంపత్ నన్ను బయటకు పోమన్నడు.అతనిని వారించి నన్నక్కడే అమ్మకు దగ్గర్లో కూర్చోమన్నది. అమ్మను తదేకంగా చూస్తు ఉ ండిపోయాను. నేనున్న ఈ పదిదినాలు పొద్దుటి నుండి రాత్రి వరకు యీ దాసునికి అమ్మ చెంతనే ఉండే సదవకాశాన్ని కలుగజేసింది. ఇదే గురుకృప.

ఈ సుదినాన నేనొక్క అద్భుత ఘటనను చూశాను. ఒక్కనడి వయస్సు గల మరాఠీ భక్తురాలు సాష్టాంగపడి మొక్కుకుంటున్నది. అమ్మ దర్శన మివ్వటం ఆపి ఆమెను దివ్యంగా

దీవించింది. మాతాజీ కొద్దిగ ముందుకు సాగి తన కుడిచేయిని పైకెత్తి "అమ్మ ! నీవు మహాభక్తురాలవు. సత్యవంతురాలవు. నీకు నాయంతటి కొడుకు పుడుతాడు. "అనీ దివ్యవరాన్నిప్రసాదించింది. ఆసాధ్విమనికి ఈ విషయం తేలియనే తెలియదు. అమ్మ జగన్మాత ఎవరికేది ఇవ్వాలో అది అడుగకాయే అందిస్తారు. ఆ తల్లిని దర్శించుకొని జన్మధన్యత చేసుకోవాలని శతద ప్రయత్నించాను. భక్తుల రద్ది నుండి ఆమెను చేరుకొలేక గుర్తించలేకపోయడీ దాసుడు.

కొన్ని దినాలు గడిచాక వీలు చూసుకొని అమ్మతో ఆ మరాఠీ భక్తురాలు గూర్చి అడిగినాను. అమ్మనన్ను ఏమర పరుచ ఆశ్చర్యపడి ఇది కలయా !నిజమా! అని ప్రశ్నించింది." ఇది కళ కదమ్మా! నీజమేనమ్మ! "అని అన్నాను. అమ్మ నా వంక దివ్యంగ చూస్తు గంభీరంగ " నీజమేబిడ్డా! నీ విశ్వసము నిజమగుగాక" అని నావిశ్వశాన్ని బలపరిచింది. నేను అమ్మతో " అమ్మ ! మీ అంతటి వాళ్ళు ఈ జగత్తులో లేరు కదమ్మా! మీరే ఆ తల్లికి పుడుతారేమో"అని అడిగినాను. అమ్మ దివ్యంగ నవ్వి " అవును మళ్ళీపుడుతాను" అని భవిష్యవాని వినిపించింది. అత్యధికంగా భక్తులున్న మరాఠీ దేశంలో మాతాజీ మళ్ళీ అవతారం ఎత్తుతారని తెలుపబడింది.

ఇద్దరు బోత్ దంపతులు ఆశ్రమంలో జరుగుతున్న అన్నదాన నిరతిని గూర్చి నన్ను అడిగి తెసుకున్నారు. వాళ్ళు నాతో "మీరు బ్రహ్మణులా" అని అన్నారు. నేను కాదనగానే వాళు ళ "మీరు అచ్చంగా బాపనోళ్ళ లాగే వున్నారు అని అన్నారు.

అమ్మ శిష్యురాలు లింగమ్మా నాతో కలిసి ఆర్మూర్‌కు వస్తాన్నన్నది.బస్సు కిరాయిలు దక్కించుకోను ఆమేనాతో వస్తున్నటున్నదేమోనని మనస్సులో అనుకున్నాను. వెంటనే ఆమె నా చంపమిద కొట్టినట్లుగ " లోబత్వం పనికిరాదు. అన్నింటికన్న యీ లోబత్వమే చెడ్డది. ఈ లోబత్వమే మాయ. ఈ లోబత్వమే బ్రమయని నాకనిపిస్తున్నది. " అని ఆమె నాకు బుద్ధిచెప్పింది.

నా జీవితం చాలా విచిత్రమైనది. నేను ఏ చిన్న తప్పు చెసిన నాకు చివాట్లు చిదరింపులు తప్పవు. అందుకే నేను ఎంతో జగ్రత్త పడుతుంటాను. అయిన ప్రారబ్ధం బలియమైనది కదా! పోరపాట్లు జరుగుతునే వుంటాయి. కాని వెంటనే నేను గుర్తెరగి తప్పులను క్షమించమని వేడుకుంటాను. సాధకులకు పొరపాట్లు నిలిచిపోగానే స్థీరత్వం సిద్ధిస్తుంది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

8వ రోజు నేను నర్సన్నతో రేపు పోతున్నానని , అమ్మ సన్నిధిలోనే దినమంత గడుపుతానని చెప్పాను. 'క్యూ'ను అదుపులోనే ఉంచే సంపత్ సుధాములకు చెబితే నన్నేమనరని విన్నవించుకున్నాను. అయినా వాళ్లు అన్నంత పనిచేశారు. అమ్మ వాళ్ళను వారించి నన్ను పిలిచి దర్భరుకు దగ్గర్లో కూర్చొబెట్టించింది. అమ్మ నా కుశలమడుగుతూ, "వాళ్ళకు నేను ఏడ్చుకుంటు చెప్పాను. మంచిగా చూసుకుంటున్నారా? చూస్తారు బిడ్డా! వాళ్ళు మంచివాళ్ళే, కాళ్ళకు విశ్రాంతి లేదు పని చేస్తునే వుంటారు.అమ్మ వారి బాధను తన బాధగా వివరించింది.

భక్తుల రద్ది మూలంగా మళ్ళీ నిర్వహకులు నన్ను లేపి బయటకి పంపజూపినారు. అమ్మవాళ్ళను కోప్పడ్డది. భక్తులు తండోపతండాలుగా వచ్చి దర్శణం చేసుకుంటునేవున్నారు. అమ్మ అతికొద్ది మంది భక్తులనే ప్రత్యేకంగా పలుకరించి దీవించింది. అమ్మ బావయుక్తలనే చేరదీస్తుంది. అమ్మ ఈరోజు చాలా అలసిపోయి ఉన్నారు. అమ్మను ఇబ్బంది పెట్టలేక నేను బయటికి వెళ్ళిపోజూశాను. అమ్మ ! నేను రేపు ఇంటికి వెళ్ళుతున్నాను."అని అన్నాను. రాత్రి వచ్చి నన్ను కలుసుకో మాట్లాడుతానన్నది.అమ్మ దీవించగానే నేను బయటకు వచ్చాను.

ఈరోజు బతుకమ్మ స్త్రీల పండగ అందరిని తృప్తిపరిచ కొద్దిసేపు స్త్రీలందరితో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాట పాడింది.అమ్మ వేటిని నిరసించలేదు. ఎవరిని నిరుత్సహ పరచలేదు.

అమ్మ సంపతన్నతో "సంపతన్న ! మానిక్య ప్రభువు చెప్పినట్లు మనలను నిందించేవాళ్ళుకూడ ఉండాలి. లేకుంటే మన తప్పులు మనకు ఎలా తెలుస్తాయి. వాళ్ళను మనం సుద్ది చేసే వాళ్ళుగా భావించి గౌరవించాలి ." అని సాధకుడు సంస్కరించుకునే విధానం చెప్పింది. మనలను విమర్శించే వాళ్ళ మీద యీర్ష్యా సుయాలను పెంచుకుంటాము. సంస్కరించుకోక కుక్కతోక వంకరలాగే ప్రవర్తిస్తాం. ప్రారబ్దం బలమైన, పరిస్థితుల బలమైన, సాధకుడు గురుదేవునిపై భారంనుంచి చిత్తశుద్ధితో విశ్వశిస్తే గురుదేవుడు తప్పక కరుణించి కడతేరుస్తాడు.

నేను రాత్రి అమ్మ వద్దకు వెళ్ళి రేపు ఇంటికి వెళ్తానని చెప్పాను. అమ్మ నాతో అశ్చర్యకరంగా 9వ రోజు దొంగోడు కూడ తన ఇంట్లోకి దూరడు. వద్దు రేపు పోదుపుగాని అని నా ప్రయానాన్ని ఒకరోజు పొడిగించింది. అమ్మ సూక్ష్మ పరిశీలనకు నేను ఆశ్చర్యపోయాను.

మంటపంలో మహారాష్ట్ర భక్తుడు నన్నే అమ్మవద్దకు తీసుకెళ్ళి దర్శనభాగ్యన్ని కలుగజేయుమని పట్టుబట్టినాడు. అతడు అన్నదానం చేస్తానని అమ్మకు విన్నవించుకున్నాడు. అమ్మ వాళ్ళను నాకు చూపుతూ అమ్మ అన్నదానం కొరకు బాధ పడుతున్నదని నీవు పడుతున్న బాధను చూసి ఆ భగవంతుడు వాళ్ళ మనస్సులో సొచ్చి నీవద్దకు పంపినాడు" అని అమ్మ మర్మగర్భితంగా పలికింది.

ఇంకొక భక్తురాలు అమ్మ వద్ద దీక్షకై నన్ను సలహా అడిగింది. నేను ఆమేతో "ముందు నీవు మధు మాంసాలను మానుకొని నిన్ననీవు సంస్కరించుకున్నాక అమ్మేనిన్ను పిలిచి దీక్షనిస్తుంది". అని సలహాయిచ్చాను. ఆమె సంతోషించి "అమ్మ నిన్ను నాకొరకే యిక్కడ వుంచి యింతటి మంచిమాటలను చెప్పించింది. మీరు చెప్పినట్టే నడుచుకుంటాను" అని అన్నది.

ఎంతో సన్నిహితంగా అమ్మతో వుండె నేను అమ్మ వద్దకు వెళ్ళటానికి యింకొకరి సహాయాన్ని కోరినాను. ఆంతే నేను యిబ్బందితో పడిపోయినాను. నేను నా తప్పులను తెలుసుకొని అమ్మను ప్రార్థించి ఒంటరిగా భయంలేక వెళ్ళినాను. నన్నెవరు అడ్డగించక సాదరంగా అమ్మవద్దకు నన్ను పంపించారు. భగవంతునికి భక్తునికి మధ్యన మూడో వ్యక్తికి తావుండదు.

ఈరోజు నేను అమ్మతో "అమ్మా! నేను తులాభారం చేస్తానమ్మా! అని వేడుకున్నాను. అమ్మ వద్దన్నారు. నేను మళ్ళీ అమ్మా! నేను యింతవరకు నాకొరకై చిల్లి గవ్వైనా ఖర్చు చేసుకోలేదు. నా కల్యాణం కొరకు యీ తులాభారాన్ని చేస్తానమ్మా!కాదనకని అమ్మను మళ్ళీ వేడుకున్నాను. అమ్మ నామనో గ్రంధులను గ్రహించి " కోరికలను మనస్సులోకి రానీవ్వకూడదు. వస్తే మాత్రం తీర్చుకోవాల్సిందే. నీ భార్యలతో విచారించి చేసుకో " అని సలహా ఇచ్చింది. నా భార్యలు నా మాటలకు అడ్డు చెప్పరని అమ్మతో చెప్పాను. అమ్మ పాదతీర్థం యివ్వమ్మా! అని అడిగిన తడవే అమ్మ తన రెండు పాదాలను దగ్గరుంచి చెంబుతో పాదాలపై తీర్థం పోసింది. నేను ఆ దివ్యామృత పాదతీర్థాన్ని బాటల్‌లో బద్రపరుచుకొని యింటికి తెచ్చుకున్నాను. మేం నిత్యం పూజానంతరం అమ్మ పాదతీర్థం సేవిస్తాం. అయిపోగానే మళ్ళీ అమ్మవద్దకు వెళ్ళి పాదతీర్థం తెచ్చుకునేవాళ్ళం. ఇప్పుడు ఆశ్రమ బావిలోని తీర్థాన్ని అమ్మ సమాధిపై వుంచి తెచ్చుకుంటున్నాం.

ఈ రోజు రెండు గ్రామాల నుండి వచ్చిన భజన మండల్లు రాత్రంత భజన కీర్తనలు చేసినాయి. మాతాజీ గద్దీపై కూర్చొని రాత్రి నడిజాముదాటినా శ్రద్ధగా విన్నారు. కొన్ని పాటలు

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కూడ పాడినారు.అమ్మ మధ్య మధ్యన పాటలు ఆపి ఆర్థాన్ని విడమరచి చెప్పారు. భక్తుల బలవంతం మీద మాతాజీ వెళ్ళలేక వెళ్ళలేక శయన మందిరానికి వెళ్ళింది.

ఈ విధంగా తేది:-21-9-98 నుండి 30-9-98 వరకు 10 దినాలు మాతాజీ సాన్నిధ్య సాయుజ్యాలను పొందే భాగ్యానికి యీ దాసుడు పాత్రుడైనాడు. తల్లి వెంటే బిడ్డాలా నేను అమ్మను అంటిపెట్టుక గడిపాను. నేను అమ్మవద్ద ఏకాంతంలో ఎన్నో సంశయాలను తీర్చుకున్నాను. గంటల తరబడి అమ్మ చెంత గడిపిన ఆ మధురు స్మృతులు అపురూపమైనవి. ఇలా సాంబయ్య స్వామి దీవెనలతో ఇటు నేను అటు తమ్ముడు ఎల్.ఎన్ చిలివేరి యిద్దరం అద్భుత దివ్యానుభూతులకు పాత్రులమైనాం.

మాతాజీ దివ్యవరాలను ప్రసాధించుట :-

నేల రోజులు గడిచినాక తేది:-21-11-98 రాత్రికి అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాను మాతాజీ నుండి పిలుపు రాగానే లోనికి వెళ్ళినాను. అమ్మ నన్నుకుశల మడిగింది. అమ్మను దర్శనం చేసుకొని కొందరు వెళ్ళిపోయారు. అమ్మ మళ్ళీ ఆ గాంధారి మాతతో "నిరంతరం భగవంతున్ని స్మరిస్తాడు. అతనికి ఏపట్టింపులు వుండవు. నిరధ్యాసులు సంసారంలో వుండీ కూడ అంటక వుంటాడు. భార్యలు ఏమనుకున్న ఏమి అనడట, నీముందు అంటే గర్వం వస్తుందని అనటంలేదు. అనకూడదు కాని అంటున్నాను. సత్యంబిడ్డా! చాలా ఉత్తముడు నా శిష్యుల్లో చాలా ఉత్తముడు వినయ-శీలుడు " అని మాతాజీ నన్ను గూర్చి సుదీర్ఘంగ పొగుడుతూ ఉంటే యీ దాసునికి సిగ్గేసి ఈ పొగడ్తలకు యీ దాసుడు తగునా !యని అనిపించింది. భయం కూడ వేసింది. అమ్మా ముందు మౌనంగ ఉండిపోయాను.

ఈదినం నాకు సుదినం. నేను అమ్మతో గ్రంథానువాదం పూర్తయినది. గ్రంధ ముద్రణకై నీదయ ఉంటే చాలు. నన్ను కరుణించమ్మా !" అని వేడుకుంటూ పాదలపై వ్రాలినాను. అమ్మ నాతో" ఈ గ్రంధాన్ని నాకు అంకితమిచ్చావు. దీనికై నేను ఏమివ్వాలి బిడ్డా! "అని అడిగింది. అమ్మకు రెండు చేతులెత్తి సమస్కరించాను." అమ్మా మీరు మా సద్గురు దేవుళ్ళు మిమ్ములన డిగె ధర్యం మాకున్నదా! వద్దమ్మా! వద్దు! మీ కృప అదే నాకు పదివేలు మీ దయ ఉంటే వేలకు వేలు చందాలు వస్తాయి" అని వేడుకున్నాను. అమ్మ మహానంద భరితయై "బిడ్డా! నీకు పుత్తమ జన్మ లభిస్తుంది. నీవు చేస్తున్న యీ భగవత్ సేవకు ఈ గ్రంధం రాసినందుకు నీకు నీ వంశానికి పుణ్యం లభిస్తుంది. నీవు వున్నత వంశంలో జన్మిస్తావు. చక్రవర్తివవుతావు" అనీ మాతాజీ దివ్యవరాలను ఇస్తూ దీవించింది.

సత్యం చెబుతున్నాను. అమ్మ ప్రసాదించిన ఈ వరాలకు నేను పొంది పోలేదు. సరికాదా! చక్రవర్తివవుతావని అనగానే నాకు భయం వేసింది. బోగ భాగ్యలతోనే పతనమయ్యేదని నా మదిలో మెదిలింది. భయంలో నేను "అమ్మ! ఈ చక్రవర్తి ఇవన్నీ ఎందుకమ్మా"!అని వేడుకున్నాను. అమ్మ నన్ను బుజ్జగిస్తు లేదురా! బిడ్డా! అలా పొందవలసి ఉంటుంది." అమ్మ తనలో తాను చూసుకుంటూ "నీకు యీ జన్మలోనే ముక్తిలభించవలసి వున్నది." మళ్ళీ తనలో తాను చూసుకుంటు బయటకు వినిపించేటట్లు లభిస్తుంది? అని పలుకుతూ నన్ను దివ్యంగా దీవించింది. అమ్మ ఈరోజు దైవంతో మట్లాడింది. ఇలా చాలాఅరుదుగ పలుకుతారు. చాల ఏళ్ళక్రితం నా మొదటి దర్శణం రోజునకూడ నా గూర్చి యిలాగే దైవంతో మాట్లాడింది. నా మనస్సెంతో శాంతించింది. చక్రవర్తి కన్నా నన్ను కడతేరు తావన్న మాటలే నాకు వేయి ఏనుగల బలాన్ని ఇచ్చాయి.

ఇంతటి దృఢంగ ఉండి దేనిని లెక్కచేయని నేను ఒక్కొక్కసారి చిన్న విషయాలకు లోబత్వమైపోతాను. ఎందుకో మరి ? మహానీయుల చెంతన ఉన్నప్పుడు మాత్రం నేను జాగ్రత్తతో ఉంటాను.వారి స్వాదినున్ని కావాటం చేతనే కావచ్చు నేను ఏ లో భవత్వనికి లోను కాలేదు.

దర్శనం కొరకు వచ్చిన భక్తులు వెళ్ళాక తత్సారం చేస్తువుంటే అమ్మ విసుగ్గా పామన్నది. దివ్య భావంలో ఉన్నప్పుడు అసంఘత వ్యక్తులు వచ్చి అసంఘత మాటలు మాట్లాడినా మహాత్ములు తట్టుకోలేక ఇలాగే కసురుకుంటారు. తంత్రులు తేగకుండ నీజ భక్తులు వారిని అనుసరిస్తారు. వారిని శాంతింపచేయుటకు పరమ సాత్వీక భక్తులకే సాధ్యం. మహానీయులు తిట్టినా, కొట్టినా లోకానికి మేలే జరుగుతుంది. ఇలాంటివే బాబా మొదలగు ఎందరో జీవిత చరిత్రల్లో కోకొలలు. మాతాజీ వద్ద నేను కొద్దిసేపు గడిపి బయటకు వచ్చేశాను.

తెల్లవారి దర్శనమైయ్యాక అమ్మ వెనక గదిలో దక్షిణం దిక్కు కూర్చున్నారు. నేను " అమ్మ! అంకితం పాడన? మొదటి అధ్యయం పాడనా?" అన్నాను. మొదటి అధ్యయాన్నే పాడమంది పాడుతున్నాను. నా పాటను ఆపి రాయనర్సయ్యను గజేంద్ర మొక్షం చదువుమన్నది. అమ్మ నాతో "నాకు భక్తి గ్రంధాలు అంటే చాలా ఇష్టం ఎందుకో గజేంద్రమోక్షమంటే మరి ఇష్టం" అని పాడించుకుంటున్నారు. అందులోని పద్యలకు హృద్యంగా అర్థవివరణ యిచ్చింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అమ్మ నన్ను దగ్గరికి పిలుచుకొని " నీవు రాసింది గురుగీతా. గురుచత్రయా? అని అడిగింది. నేను రాసింది దత్తవతారాలను గూర్చిన శ్రీగురు చరిత్రయే" అని అన్నాడు. అమ్మ లేచి శయన మందిరంలోకి వెళ్ళే ముందు నన్నుగూర్చి తోటి భక్తులతో సచ్చిలుడు. పిల్లలకు చెప్పే ఉపాధ్యాయుడు" అని చెబుతుంటే నేను అమ్మ నాకు వంగి నమస్కరిస్తుంటే నాకేంతో బాధేసి" అమ్మ ! అలా మ్రొక్కవచ్చా? మేం పిన్నలంకదా! మేం మీ శిష్యులమే కదా!బిడ్డలకు తల్లి మ్రొక్కరాదు కదా! అని అమ్మతో సవినంగా వేడుకున్నాను. అమ్మ పూర్ణ అద్వైత స్థితితో" బిడ్డాల్లారా! మీరంతా నాకు సమానులే. మాకు ఒకరు ఎక్కువ ఇంకోకరు తక్కువ యని ఉండదు. మీరంతా నాకొక్కటే" ఆత్మ తత్వదివ్య భావంతో గంభీరంగా బోధిస్తువుంటే నాకు శ్రీ రమణ మహార్షి గుర్తుకొచ్చాడు.

నేను తులాభారం వుత్సవ తేదినీ నిర్ణయించుకొని ఇంటికి తిరిగి వచ్చేశాను. తులాభార పండగతోపాటు గ్రంథం కూడ అమ్మకు అంకిత మివ్వాలని గ్రంథరచన పూర్తిచేయ రాత్రనక,పగలనక మూడు నెలలు కష్టించి 8000ల పాదాలు గల శ్రీగురు చరిత్ర గేయాలను పూర్తిచేశాను. నేను సహజ పండిత కవిని కాకున్న అమ్మ దయతో పూర్తిచేయగలిగాను.

మాతాజీకి తులాభారం :-

తేది:-29-11-98 తులభార వుత్సవ సమయం రానే వచ్చింది. శ్రీ లింబగౌడ్ గారి సహాకారంతో రెండు సంచుల బంతి పూలను సేకరించాను. ఈరోజు మాతాజీ పుట్టిన రోజు గీత జయంతి కూడ ఈరోజే. కొందరు ముందే సాయంత్రానికి తాడువాయి ఆశ్రమానికి చేరుకున్నారు. అమ్మ దర్శన మందిర ద్వారం ముందు బయటే కూర్చోని వున్నారు. మేమంతా అక్కడే అమ్మ దర్శనం చేసుకున్నాం. అమ్మ ఈరోజే తులభారం చెద్దామా?అన్నది. నేను ఇంకా భక్తులు వచ్చేవాళ్ళు ఉన్నారని అనగానే నీ మనస్సుకు ఎప్పుడనిపిస్తే అప్పుడు చేసుకో ఎంత రాత్రిఅయిన పరవలేదు అని అన్నది.

అమ్మ మహిళ భక్తుల కోరికలు మన్నించి ఈరోజు లేత గోధుమ రంగు చీరను ధరించారు. అది నీలంచు కలది. మా అమ్మ ఇలా అరుదుగా కనిపిస్తారు.అందుకే ఆ దివ్య మంగళకర రూపాన్ని నా వీడియోలో భద్రపరుచుకోను వీడియో తీయించుకున్నారు. కాని సంపత్ తియోద్దని కోపడ్డా తీశాను నేను.

ఈ కార్యక్రమానికి సాంబయ్య స్వామి అమ్మ ఆశ్రమానికి వస్తానని మాటిచ్చాడు. స్వామిని తెచ్చే బాధ్యత తమ్ముడు ఎల్.ఎన్.చిలివేరికి అప్పగించాను. స్వామిని తీసుకవచ్చేసరికి

రాత్రి ఒంటిగంట దాటింది.

రాత్రి 7-00 గంటల నుండి 9-00 గంటల వరకు మాతాజీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకను కూడ నేను వీడియో తీయించాను.అమ్మను ఊయలలో ఆసీనులజేసి జోలపాటలు పాడినారు.ఎక్కడో దూరాన ఉన్న నన్ను అమ్మ పిలిపించుకొని అమ్మ ప్రక్కన నిలబడుమన్నది. నా ప్రక్కన రామనర్సయ్య ఆశ్రమ అధ్యక్షులు, రాధాకిషన్ మున్నగు వారు నిలబడివున్నారు.అమ్మ ప్రత్యక్షంగా వీడియో గ్రాఫర్‌ని పిలిపించి వీడియో తీయుమన్నారు. మార్కండేయ అన్న భార్య ఎందుకో నాకు వంగీ నమస్కరించబోయింది. నేను వద్దని వారిస్తూ " అలా చేయావచ్చునా" అని నేను వంగీ ప్రతినమస్కరం చేశాను.

సాంబయ్య స్వామి రాకకై ఎదిరిచూసి ఎదిరిచూసి అందరం నిద్రలోకి జారుకున్నారు. అమ్మ మాత్రం మేలుకొనియే వున్నారు. స్వామి రాత్రి ఒంటి గంట తర్వాత వచ్చారు. మాతాజీ స్వామిని చూస్తునే" రామ బంటు ఆంజనేయుడు" అని అంటూ వంగీ నమస్కరించిది. స్వామి కూడ అమ్మకు వంగి నమస్కరించారు.స్వామి కొద్దిగ కళ్ళు చిటపట కొట్టుకొని బయటకు వెళ్ళిపోయాడు.

స్వామి బయటకు వెళ్ళిపోయినందుకు మాతాజీ బాధపడింది. అమ్మ "అయ్యో! నావద్దకు వచ్చే అవదూతలందరు సంతోషంతో మాట్లాడుతారే. ఈ స్వామి ఇలా ఎందుకు మాట్లాడక పోయినట్లు"? అని విచారంగా అన్నది. స్వామి ఇక్కడికి వచ్చేముందు "స్వామి ఈ వైభవాలను భవంతులను చూసి ఏమనుకుంటారో" అని సంశయించింది. అమ్మ అన్నట్లే జరిగింది.

మాతాజీ మాతో " అవదూతలకు కళ్ళు కదలక నిలిచి వుండాలి, అలా కొట్టుకోరాదు" అని అమ్మ తనలో తాను చూసుకుంటు విచారించి అవదూతలలో కూడ రకాలు పద్ధతులు అంటూ ఉంటాయి. మళ్ళీ తనతో తాను విచారించి "నిశ్చయంగా అతడు అవదూతయే" అని లోకానికి ప్రకటించారు. అమ్మ" మాతో స్వామి మాట్లాడకున్న నా ఆత్మబలంతో వారితో అంతర్ముఖంగా మాట్లాడుతాను" అని చాల సార్లు అవదూతాయనమ: అని అమ్మ జపించింది. స్వామి నాముందు నిలిచి దర్శనమిచ్చాడని అమ్మ అన్నది. రాత్రి చాలా సేపు మేం అమ్మతో ముచ్చటించ్చాం.

స్వామి గేటు బయటకు వెళ్ళి తలవంచి కూర్చున్నాడు. ఆయన స్మరణలో ఉన్నట్లు నాకనిపించింది. అమ్మ అన్నట్లుగా స్వామి తమ్మునితో ఏమిటి ఆడంబరాలు అవి నాకు నచ్చవు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

"అని అన్నాడటా? ఈ విషయం విన్ననేను కలత చెందాను. ఇద్దరు యోగుల కలయికతో ఆనందం వెల్లివిరియాలని ఆశపడిన నాకు నిరాశే మిగిలింది. నేనిలా జరిగినందుకు తప్పు చేశానేమో అన్న సంశయాన్ని అమ్మకు విన్నవించాను. అమ్మ నాతో ఇందులో బాధపడవలసిన పనిలేదని స్వామిజీ ఇప్పటికైన వస్తే మాట్లాడుతనన్నది.

స్వామిని అమ్మ వద్దకు రమ్మని అడిగాను. కాని స్వామి లోనికి రావటం ఇష్టంలేక ఇక్కడికే వస్తే మాట్లాడుతనన్నాడు. అమ్మను బయటకు రమ్మనలేం.స్వామిని లోనికి తీసుకపోలేను. ఇద్దరు మహాత్ముల మధ్యన నేను ఇరుక్కుపోయాను.ఆ పనికి పూనుకోక పోవటమే మంచిదని మానుకున్నాను " స్వామి రాకున్న ముందు నాకు జ్వరం వుండేది" స్వామి వచ్చాడంటే నా జ్వరం పారి పోయింది. అమ్మ మాతో అంటు నవ్వింది.

రేపు మాతాజీ తులాభారపర్వం చేసుకుందామని అనగానే మేమంతా సరేఅని బయటకు వచ్చేశాం. తేది:-30-11-98 తెల్లవారి అమ్మ దర్శన మందిరంలోకి రాకపూర్వమే అమ్మకై పూలబాటను ఏర్పాటుచేసినాం. తులాభారం త్రాసును కూడ పూలతో అలంకరించాం. మాతాజీ పూల బాటను చూసి ఇదంతా ఎందుకన్నది. పూల బాటపై నడవటానికి అమ్మ ఇబ్బంది పడ్డది. ఆసనంపై ఉన్న పూలను కూడ తొలగించి కూర్చున్నది. పూలను తెంపితే కూడ హింస జరుగుతుందని అమ్మ తన ప్రవచనంలో అంటు ఉండేవారు.

అందరు ఆతురతగా ఎదురుచూస్తున్నారు.తులాభార కార్యక్రమపూజ ప్రారంభమైనది. మాతాజీ మా దంపతులను పాదాల చెంత కూర్చోమన్నది. తమల పాకులు, పోకలు మున్నగు పూజ సామాగ్రీ తెప్పించింది. ఆశ్రమ పూజారితో పూజలు చేయించారు. అమ్మ పాదాలను పాలతో మొదట అభిషేకించి తరువాత శుద్ధోదకంతో కడిగి గుడ్డతో సున్నితంగా తుడ్చినాం. అమ్మ దయాలువు మా ఇద్దరి పిల్లలతో కూడ పాదసేవ చేయించుకున్నారు.

పాదపూజ పూర్తికాగానే మేం తెచ్చిన కొత్తవెండి పాదాలను ధరించి మాతాజీ రెండడుగులు నడిచి మాకు ఇచ్చింది. మాతాజీ మధ్యమధ్యన ఎన్నో వెదవాక్కులను పలికింది. వాటిలో నేను ఒక మాటనైన గుర్తించుకోలేకపోయాను.

నా స్వఅస్తాలతో రచించిన శ్రీగురు గేయ కథానువాద గ్రంధాన్ని మాతాజీకి అంకితనిచ్చి అంకితగేయాన్ని ఆలాపించాను. వస్తుంఉన్న గ్రంధం విప్పి అమ్మ అందరికి పైకెత్తి చూపించింది. నేను అమ్మతో " అమ్మా! మీ సమగ్రచరిత్రను రాసే భాగ్యాన్ని యి దాసునికి

కలిగించమ్మాని! వేడుకున్నాను. అమ్మ సంతోషించి నాతో " రాసుకుంటావా బిడ్డా! నా చరిత్రను వ్రాసుకో అని అనుమతించారు. నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

అవతార పురుషుల దివ్య చరిత్రలు లోకానికి ప్రకటించే భాగ్యం అందరికి లభించదు. వ్రాయాలని పూనుకున్నా వ్రాయలేరు. చిప్ప మహారాజ్, పోలయ్య స్వామి సచరిత్రను వ్రాయాలని నేనెంతో తపించి ఆపనికి పూనుకుంటే ఒక్క అడుగైనా ముందుకు వేయలేకపోయాను. ఆ ప్రయత్నాన్ని మానుకున్నాను. వారి కరుణ కటాక్షం లేనిదే ఎవ్వరు వ్రాయలేరు. ఈ భాగ్యం నాకు లభించటం నా పూర్వపుణ్య ఫలమే. ఈ ఆనందం తులాభారం చేసిన ఆనందం కన్న ఎన్నో రేట్లు అధికమైనది.

అంకిత కార్యక్రం పూర్తి కాగానే మాతాజీ తులాభారత్రాసు వద్దకు వచ్చారు. ఈ సంబరాన్ని తిలచించ దర్శనమందిరమంతా కిక్కిరిసి భక్తులతో నిండిపోయింది. మాతాజీ త్రాసుకు ఒక దిక్కు ఆసీనులను జేసి ప్రత్యేకంగా తెప్పించిన క్రొత్త రెండు రూపాయల నానేలను రెండో పల్లెంలో సంచిని పైకి లేపి నెమ్మదిగా పోశాను. ఒక చారెడు నాణేలు తక్కువ పడినాయి. కొందరు చిల్లర డబ్బులు వేశారు. తక్కువ పడిన వాటికి ఎత్తుగట్టి మళ్ళీయిద్దామనుకున్నాం. కాని అమ్మవద్దని తన చేయితో ఒత్తి సమంచేసింది. ఈ నయనానందకర వేడుకను కిటికీలోంచి కూడ భక్తులు ఎగబడి చూసినారు. మంటపంలో యీ వేడుకను జరిపివుంటే అందరు చూసే భాగ్యం కలిగేదని అన్నారు.

సాంబయ్య స్వామి వుదయం లేచిన మొదలు బయట పదోపని చేస్తూనే వున్నాడు. మాతాజీ తన ప్రియ శిష్యులను పిలిచి అవధూత దర్శనం చేసుకోమని పురమాయించింది. బన్సిలాల్ కాక, రాధ కిషన్ అన్నగారు మార్కండేయ అన్నగారు మున్నగు ముఖ్యులందరు వెళ్ళి స్వామిని దర్శించుకోసాగినారు.

వచ్చిన మా బంధువుల్లో కొందరు వంటకాలు బాగాలేవని వంకలు తీశారు. వాళ్ళిక్కడికి తిండికొరకే వచ్చారు. కాని దర్శనం కొరకు కాదుకదా ! సాధు భోజనాలు యింకెలా వుంటాయి ? ప్రస్తుత కాల ఆశ్రమాలలో రుచులను కోరి కమ్మగా వండుక తినటం పరిపాటి అయిపోయింది. ఇలాంటివి వీళ్ళకు నచ్చుతాయా ? అయినా వంటకాలు బాగానే వున్నాయి.

దంపతులమే వెన్న తీసుకొని దర్శనాలయి పోయాక అమ్మ వద్దకు వెళ్ళినాం. వెన్నను అమ్మకు అందించగానే సంతోషించి "వెన్నను నా కోరకు తెచ్చారా" అని వెన్నను తీసి నా భార్యలిద్దరికి పెట్టి అమ్మ స్వహస్తాలతో వెన్నను నాకు తినిపించపోయింది. నేను

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సంశయిస్తూ వద్దన్నాను. అమ్మ "తప్పులేదు తిను" అంటు అమ్మతన చేయితో తినిపించింది నేను కూడ అమ్మకు నా చేతితో వెన్నను తినిపించాను. అమ్మ ఆనందంతో తింటూ " యిక నాకేమైనాకాని తింటాను" అని అంటూ తిన్నది. మాతాజీ మా ప్రక్కన్న రాధాకిషన్ అన్నగారికి కూడ వెన్నపెట్టింది. మేము పెద్దగిన్నెడు వెన్నను అమ్మకివ్వగానే "రేపు నేను తినేటప్పుడు సారన్నకు పెట్టే తింటాను" అని అన్నది అమ్మ నన్ను గూర్చి వాళ్లతో "ఎంత సచ్చీలుడు" అని అంటూ భార్యలిద్దరికి బుద్దులు చెప్పింది. చంద్రక్క మాతో "యిలా ఎందరో భక్తులు వచ్చి అమ్మకు వెన్నను సమర్పించుకుంటారు. ఆ వెన్నను అమ్మతినదు దానిని దీపాలకు వాడుతుంటాం. ఈ రోజు మీరు తెచ్చిన వెన్నను అమ్మ ఎంతో యిష్టంగా తిన్నారు." అని చెప్పింది. ఇంకోసారి కూడా అమ్మకు వెన్నను సమర్పించుకున్నాం. ఆ రోజు కూడా ప్రేమతో తిన్నది.

మేం అమ్మ ఆశీస్సులను తీసుకొని మందిరం నుండి బయటకు వెళ్ళబోతుంటే వయస్సులో పెద్దవాళ్ళైన నల్గురు సాధ్వీమణులు నేను వద్దన్నా వినక నాకు పాధాభివందనం చేశారు. నేను వాళ్లతో " మీరు పెద్దవాళ్ళు అలా మ్రొక్కవచ్చునా ! నేను మీ అందరి పాద దాసున్ని మ్రొక్కించుకోవాలని నాకెప్పుడు వుండదు." అంటూ వాళ్ళకు ప్రతినమస్కారం చేశాను. మనుషులకేకాదు నేను ప్రతిజీవికి నా మనసులో ఆత్మనమస్కారం చేస్తూవుంటాను.

అమ్మ ఆత్మభక్తునితో పరిచయం :-

మేము ఇంటికి వచ్చి మూడు దినాలైన కాలేదు. దత్తపున్నమి పండగ రానేవచ్చింది. ఉదయాదన్నే శిరిడీ సాయి విభూతి నాదేహమంతా పూసుకొని మాయింట్లో యజ్ఞం చేశాను. పిమ్మట ప్రయాణమై అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాను.

'క్యూ'లో నిలిచి అమ్మను దర్శించుకోవాలనుకున్న నాకు ఎందుకో మళ్ళీ దర్శించుకుందాములే అనిపించి 'క్యూ'నుండి బయటకు వచ్చి గేటు వద్ద నిలబడ్డాను. పైన మేడమీదున్న బన్సిలాల్ భయ్యనన్ను పైకి రమ్మన్నాడు. నేను పైకి వెళ్ళగానే నాకతను అపరిచత భక్తున్ని నన్నతనికి చూపుతూ "శ్రీగురు చరిత్ర రాశాడు. అమ్మ మాతాజీ మహిమలు అపారం వర్ణించ ఎవరితరం ?" అని చెప్పి వెళ్ళి పోయినాడు.

ఆ పరిచిత పరమ భక్తాగ్రేసరుడు నన్ను ఏమి రాశావన్నాడు. నేను వచ్చిరాని హిందీ భాషలో అతనితో మాట్లాడటం చూసి ఆయన "పరువాలేదు తెలుగులోనే మాట్లాడండి నాకు తెలుగు వచ్చులే" అన్నాడు. ఆయన ' అవధూత' అంటే ఎవరని అడిగినాడు. నేనిచ్చిన జవాబులతో ఆయన తృప్తి పడక ఖచ్చితమైన నిర్వచనం కావాలని అన్నాడు. నేను ఆలోచిస్తూ ఉంటే ఆయన " పోనిలే నీవు రాసిన ఒక పాటైన పాడు" అని అడిగాడు నేను ప్రతిపాదములో

పదహారు మాత్రలు పదహారు చరణాలకు ఒక పల్లవి నేర్పరచి వ్రాశానన్నాను. అయితే పాడుమన్నాడు.

పాట పాడాలని ఎంత ప్రయత్నించిన పాడలేకపోయాను. ఏదో ఓ అజ్ఞాత శక్తి నన్ను వెనక్కి లాగినట్లు అనిపించింది. గ్రంథ పూర్వపరాలను అతనికి వివరించాను. చివరికి శక్తినంత కూడగట్టుకొని గేయమకుటమైన 'త్రిమూర్తి రూపాత్రిగుణాతీతా' పాటను పాడాను. వారు నా పాట విని "గేయం బాగుందని అయితే ఏ పాదం చూసిన 16 మాత్రలే వుండి తీరాలి. అలా వ్రాసింది గొప్ప గ్రంధమే అగుతుంది" అని ఎన్నో చక్కని సూచనలు ఇచ్చారు. నేను అలాగే వ్రాశానని అన్నాను.

ఆ మహానుభావుడు అవధూత అంటే ఏమిటో ఒక శ్లోకం చదివి చక్కని ఆర్ధవివరణ యిచ్చారు. మీరు రచయిత ఎవరైన సభలకు ఆహ్వానించవచ్చును. లేదా ఎవరైన అడుగవచ్చును. నిర్భయంగా మీరు అర్థవివరణ ఇవ్వగలగాలి. అందుకే నీకీ సూచనల నిచ్చానేకాని యీష్యతో కాదు సుమా..! అని ప్రేమతో సలహానిచ్చారు. ప్రేమతో చెప్పేది ఏదైన అమృతంలాగుంటుంది.

ఆ పరమ సాత్వీక భక్తాగ్రేసరుని ప్రసన్న వదనం గాని, అమృత వాక్కులను గాని ఎంత విన్న తనివి తీరడం లేదు. నేను కుతూహలం కొద్ది "మీ వివరాలేమిటో చెప్పనే లేదు" అని వారిని అడిగాను. వారు నాతో "బీదర్‌లో ఉన్నప్పుడు అమ్మ వద్దకు వస్తు ఉండే వాన్ని. నేను తెలుగువాన్నే. నేనిప్పుడు చిక్‌మగళూర్ పట్టణంలో వుంటున్నాను. ఇక్కడికి వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. నేనిక్కడికి వస్తానని అనుకోలేదు. డబ్బులు ఉన్న లేకున్నా నేనిక్కడికి వచ్చానంటే మాతాజీయే కారణం. అమ్మే రప్పించుకున్నారు" అని తన గూర్చి వివరించాడు.

వారిని "మీరు అమ్మ శిష్యులా" అని అడిగాను. వారు దివ్యంగా స్పందించి "ఇది ఆత్మానుబంధం కొందరికి దీక్షతో సంబంధం ఉండదు. దీక్షకు దీనికి సంబంధం ఏమిటి ? అమ్మంటే ఏమనుకుంటున్నావ్ ? ఇప్పుడా అవధూత లక్షణాలన్నింటిని చెప్పుకున్నామే ఆ లక్షణాలన్ని అమ్మలో ఉన్నాయి. మాతాజీ జగన్మాతయే. దత్తునికి అమ్మకు తేడాలేదు" అని నా మనస్సు మరింత దృడపరుచ పలికినాడు. మా బావగారు కూడ ఈ మాటలే పలికినాడు.

నా మదిలో ఒక సంశయం వచ్చిన తడవే ఆయన వెంటనే "నీ కేదైన సంశయముంటే చెప్పు సంశయాత్మ వినశ్యతి కదా ! నిర్భయంగా అడుగు " అని నామనస్సులోని మాట చెప్పాడు. ఆ పుణ్య పురుషుడు నాతో " అమ్మ నీకొరకే నన్నికడికి పంపించింది. నేను నిన్ను కలుసుకోవటం ఏమిటి ? దైవ ఘటనలు విచిత్రంగా ఉంటాయి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కదూ! '' అని మర్మగర్భితంగా పలుకుతూవుంటే 'క్యూ' ను విడిచి ఎందుకచ్చానో నాకర్థమయింది. ఇదంతా అమ్మ దయవల్లే జరిగిందని ఆనందించాను.

అమ్మే సాక్షాత్తు సాకారదైవంగా గాంచి అనుభవంతో లోకానికి ప్రకటించిన వాడిలో యీపుణ్య పురుషుడు నాలుగోవాడు. అందరు అమ్మను దైవంగానే చూశామంటారు కాని ఆ దైవ భావంలో స్థిరమైన వాళ్ళు లేరు. దైవశక్తిని చూసే సత్తాగాని, భాగ్యంకాని అందరికి కలుగదు కూడాను. దైవశక్తి సామాన్యమైనదా! అర్జునుడంతటివాడు భరించలేకపోయాడు.

చివరిగా ఆ సాధుశీలుడు "అందరూ అవధూతలమంటారు. కొందరికి మరుపు వుంటుంది. కొందరికి వుండదు. స్థితిని మరిచినవాడు బద్ధజీవుడు సదా స్థితినున్నవాడు బుద్ధ జీవుడు. వీరే పూజింపబడుతారు. వీళ్ళు చెప్పుకోరు. మనమే గుర్తించి వారి సాన్నిధ్యాన్ని పొందాలి. నీవిలా కావాలని అనుకుంటున్నావుకదూ!" అని నా మనస్సులోని భావాలను వ్యక్త పరుస్తూవుంటే నేను నిశ్చేష్టున్నయ్యాను. మళ్లీ ఆయనే "అలా కవాలనుకుంటే నీవు సదా స్థితిలో ప్రతిష్టితుడవు కావాలిసి వుంటుంది. నీవు అలాగే అవుతావు ఇది నిజం" అని అమ్మ యింతకు పూర్వం నన్ను గూర్చి అన్నమాటలనే బలపరుస్తూ పలికాడు, నా సంశయాలు తీర్చటానికే యీ బుధ పండితున్ని అమ్మ పంపిందని నాకనిపించింది.

మధ్యందిన వేళ శ్రీ వేంకటేశ కల్యాణ మహోత్సవ క్రతువు జరుగుతున్నది. నేను కొంతదూరం నుండి శ్రద్ధగా వింటున్నాను. నమకం చమకానికి అద్భుత అర్థ వివరణతో చక్కని వాఖ్యానం జరుగుతున్నది. ఆ వ్యాఖ్యానం అత్యంత మనోహరంగాను, వినసొంపుగాను వుంది. ఎంత బాగా వివరిస్తున్నాడు. ఎవరా మహానుభావుడని పోయి చూశాను. ఇంకెవరు? నాతో యింతసేపు ముచ్చటించారే ఆ మహానుభావుడే. పురుషసూక్తం పఠించే విధము విషయ విశ్లేషణ హృద్యంగా వున్నది. అతడు నాకు మళ్ళీ కనిపించలేదు. ఆయన పేరేమిటో కూడ నేనతనిని అడుగలేదు. మళ్ళీ కలుస్తాడో తెలియదు. ఆయనతో గడిపిన క్షణాలు ఎంతో మధురమైనవి. మళ్ళీ ఒకసారి కలిస్తే ఎంత బావున్నూ.....

ఆశ్రమా సేవిక నాకొకామెను చూపుతూ "ఈమె నీకు తెలుసా" అని అన్నది. నేను తెలియదన్నాను. ఈమె చర్మ వ్యాధితో బాధపడుతూ అమ్మవద్దకు వచ్చింది. అమ్మ వ్యాధి బాగు చేయించుకోను ఆమెకు 300/- రూపాయలు ఇచ్చింది. కాని మళ్ళీ తెల్లవారి డబ్బాశకు వచ్చిందని అందరు కోపడినారని నాతో చెప్పింది. ఈ దర్శనమందిరాన్ని కట్టకన్న పూర్వం అమ్మ ఎవరికంటే వారికి చేతికందినన్ని రూపాయలు యిచ్చేవారని కూడ చెప్పింది. ఆర్తితో

అమ్మను వేడుకుంటే రోగం ఎందుకు నయం చేయదు? ఆమెకాస్థితి లేదు.

ఈ దినం నాకిద్దరు మహానుభావులతో ప్రేమను పంచుకునే భాగ్యాన్ని అమ్మ కలుగజేసింది. ఒకరేమో యీ దాసుని సాధన పరిపక్వతకు చక్కని సూచన లిచ్చారు. ఇంకొకరేమో యీ దాసుని కన్న పరమ భక్తుడైకూడా యీదాసుని నుండి సూచనలను పొందినాడు.

ఇది మన ఆశ్రమం కదా ! ముందు అథితుల వసతులన్నీ తీర్చి సంతోష పెట్టడం మన కర్తవ్యం. భోజనాలయ్యాక అమ్మను దర్శించుకున్నాను. అమ్మ అక్షింతలు యిచ్చి "యిప్పుడే అయితే పసుపును యిప్పుడే కలుపుకో, చాలా రోజులకు పెళ్ళి వుంటే అప్పుడే కలుపుకో" అని చెప్పింది. అమ్మకు విషయం చెప్పగానే అయితే అక్షింతలు పూల్‌పాన్‌కే వాడుకోమన్నది.

మాతాజీ సాంబయ్య స్వామిని గూర్చి కుశల మడిగింది. స్వామి యింకోసారి యిక్కడికి వస్తే బాగుండేదని అన్నది. నేను అమ్మతో " అమ్మ! మీరు సంకల్పిస్తే స్వామి రాకుండా వుంటాడా ! వస్తారమ్మా తప్పకవస్తారు" అని విన్నవించాను. మాతాజీ దర్శనమయ్యాక నేను మేడపైకి వెళ్ళిపోయాను.

రాత్రి రెండు గంటల సమయం దాటిన అమ్మ భజన చేస్తూనే ఉన్నది. ఒక్కరోజు నిద్రలేకుంటే మనం మనషులం కాక నిర్వీర్యులమైపోతామే ! అన్నేసి గంటల తరబడి ఒకే రీతిగా కదలక మొదలకు స్థిరంగా కూర్చోని వుండటం అమ్మకే చెల్లింది.

చాలారోజుల వరకు నేను అమ్మను దర్శించుకోలేకపోయాను. తేది.31-01-1999 నాడు అమ్మ ఆశీస్సులకై అల్లుడు పి.భూమేశ్వర్‌ను తీసుకొని తాడువాయికి పోయాను. భక్తులందరికి దర్శనాలు అయిపోయాక నేను భూమేశ్వర్‌ను అమ్మకు పరిచయం చేసి ప్రత్యేకంగా దీవెనలు ఇప్పించాను.

నేను అమ్మతో "అమ్మా! నేను గంగానది తీరానికి దగ్గర్లో వున్న గ్రామానికి బదిలీయేనాను. నేను గంగానది తీరంలో వుండనా! అని వినమ్రంగా అడిగినాను. అమ్మ నా కోరికపై నీళ్ళు చల్లుతు "నీకు ఏకాంతం పలికిరాదు. ఏకాంతంలో వద్దు ఊళ్లోనే వుండాలి" అని అమ్మ హెచ్చరించింది. నేను అమ్మతో సరేనమ్మా! నేను మీరన్నట్లుగా ఊళ్లోనేఉంటానని మాటిచ్చాను. అలాగే రాంపూర్ గ్రామంలో వుండిపోయాను. ఇలా మొదటి నుండి అమ్మమాట జవదాటక మసులుకుంటునే వున్నాను.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గంగానది తీరాన గల నా ఆత్మబంధువు సాంబయ్య స్వామి ఆశ్రమంలోనే గడపాలని నేనెంతో ఆశపడ్డాను. సంసారంలో వున్నంతకాలం నాకు ఏకాంతం తగదని, వుంటే జరుగబోయే కర్మలకు ఆటంకమని అమ్మ గ్రహించే నన్నిలా ప్రతిసారి హెచ్చరిస్తూనే వచ్చింది. నా మదిలోని శుభ సంశయాలన్నింటిని తీర్చిబ్రోచింది. అక్షర మార్గంలో ప్రాణాలను వదిలేవిధం, మరాఠ భక్తురాలికి కొడుకుగా పుడుతానని దీవించడం యివన్నీ యిరోజే అడిగి తెలుసుకున్నాను.

సేవకుడు సంపత్‌కు నన్ను చూపుతూ " ఈ శిష్యుడు బహువుత్తముడు, అమాయకుడు. నా దిక్కు చూస్తూ" అమ్మ "నాయనా ! నీవు నాకు అప్పుడప్పుడు జ్ఞప్తికి వస్తూవుంటావురా ! నా వద్ద దీక్ష తీసుకున్న శిష్యులందరికి నా గుణాలలో ఏదో ఒక గుణమైన వచ్చి తీరుతుంది." అని చెమ్మగిల్లిన కళ్ళతో పలికింది. క్షణం మౌనం వహించి మళ్లీ అమ్మ "ఎవరిపై నా మనస్సును నిలుపుతానో వారు నా లాగా అవుతారు " అని మర్మగర్భింతంగా పలికింది. అట్టి సద్గురు కృపకు పాత్రులైన పరమ భక్తాగ్రేసరులందరికి యీ దాసానదాసుని శతకోటి సాష్టాంగ వందనాలు.

అనేక కారణాంతరాల వల్ల నేను అయిదు నెలల వరకు అమ్మను దర్శించుకోలేకపోయాను. తేది. 04-05-1999 సాయంత్రానికి నేను అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాను. అమ్మనాతో " నీ పెద్ద భార్యకు చెప్పివచ్చావా ? అని కుశలమడిగింది. నేను అవునన్నానే కాని నిజంగా చెప్పిరాలేదు. ఆమెకు చెప్పినా బాధే, చెప్పకున్నా బాధే యదార్ధరాలు కాదు. అందుకే మౌనంగా వుంటాను. కాని సాధకుడు వుండవలసింది అలా కాదని, ప్రారబ్ధకర్మలను ఓరిమితో ఆనందంగా అనుభవిస్తూ ఎప్పటి లాగా నడుచుకోవాలని నాకు కనువిప్పు కలిగించింది.

అమ్మనాతో "దీక్ష తీసుకున్న నాటి నుండి భాగాఅనిపిస్తున్నదా? అని అడిగింది. నేను అవునని అనగానే మళ్ళీ "శ్రీశైలం కలిశాడా? వాళ్ళు లౌకికులు వాళ్ళమనస్సులు ఒక్కలా వుండవు. ధ్యాన్నం బాగా చేసుకో ఎంత ఎక్కువ చేసుకంటె అంతమంచిది. సాంబయ్య స్వామి వద్దకు పోయి వచ్చావా? బాగున్నాడా? " అని అడిగింది. నేను స్వామి బాగున్నాడని అప్పుడప్పుడు పోయి వస్తూనే వున్నానన్నాను.అప్పుడమ్మ "ప్రేమవుంటే ఎంతదూరమైన,ఢిల్లీ నుండియైనా వస్తారు. ప్రేమలేనివాళ్ళు దగ్గరున్నారారు". అని పలికింది. ఇంతలో నర్సన్న రాగానే నన్నతనికి పరిచయం చేస్తూ ఇతడే తులాభారం చేశాడు. అని చెప్పింది. అన్నగారు

తలూపాడు.

మేము ఒకే మామిడి పండును అమ్మకు సమర్పించాం అమ్మమాతో "పండు ఒకటే తెచ్చారు. మీరు వుంచుకోండి. నా కెవరైనా యిస్తారు. యీ పండును మీరిద్దరు తినండి లేదా ఎవరికైనా యివ్వండి" అని అమ్మ అంటూవుంటే మా మనస్సులు చివుక్కుమన్నాయి. మహాత్ముల వద్దకు వెళ్ళితే వుట్టి చేతులతోపోరాదు.ఒక్కపండును సమర్పించరాదు. మాతాజీ ఎవ్వరేమిచ్చినా తీసుకోదు. తినదు మనకు బుద్ధిరావాలనే అలా అన్నారు.

రాత్రి మేము మంటపంలో విశ్రాంతి తీసుకుంటున్నాం. మాతాజీ సేవికతో మమ్ము రమ్మని కబురంపింది. మనకు మరుపు ఎక్కువ అమ్మ పిలుపుకై మనమే పడిగాపులుకాయాలి గాని అమ్మే గుర్తుంచుకొని పిలువటం ఆశ్చర్యకరం, ఆనందకరమున్ను వేలాది భక్తుల విన్నపాలను వినే మాతాజీ ఏచిన్న విషయాన్ని మరిచిపోరు. ఇది ఎందరికో అనుభమైన సత్యం. అమ్మ సర్వజ్ఞులు కదా! మాతాజీ వద్దకు వచ్చే వేలాది భక్త కోటిలో ఏ ఒక్కరు అసంతృపితో తిరిగిపోరు. మనం దేవతలకు కష్టకాలంలో మ్రొక్కుకొని మరిచిపోయిన మ్రొక్కులను అడిగితీసుకునేవారు. నేనెందరినో చూశాను. సాయిబాబాకుడ యిలాగే తీసుకునేవారు.

రాత్రికి ఆంధ్ర దంపతులు వచ్చి అబ్బాయికి చదువులో ఆటంకాలేర్పడుతున్నాయని యిక్కడే అమ్మ వద్దవుంచుతామని అన్నారు. అమ్మ వారితో "వీడు యిక్కడ వుండలేడు. తల్లీతోనే వుండాలి. తప్పక పాసవుతాడు". అని దీవించగానే వాళ్ళు సంతోషించి వెళ్ళిపోయారు.

సుషుమ్ననాడి మెల్కోనుటా :-

ఈరోజు అమ్మతో నా శ్వాస గతిలోని మార్పును గూర్చి అడిగే అవకాశం కలిగింది. నేను అమ్మతో "అమ్మా! యీ శ్వాసానుభూతి యిలా వుంటుందని చెప్పలేకపోతున్నాను. ఇది ఎక్కువ కాలం నిలువటం లేదమ్మా!" అని చెప్పుకున్నాను. అమ్మనాతో "ఇది సుషుమ్నమే నీకు సుషుమ్ననాడి మేల్కొంటున్నది. ఇది బలపడాలంటే రోజూ మూడు గంటలు నిశ్చేష్ట స్థితిలో ధ్యాన్నంచేస్తూవుండాలి. సాధకునికి 25 ఏళ్ళు పట్టవచ్చును. పూర్వ సంస్కారం వున్నవాళ్ళకు వెంటనే నిలుస్తుంది". నీవు యీ మార్గంలోనే నడుస్తున్నావు. నీవు సాత్వీకుడవు నీకు తప్పక నిలుస్తుంది. అని అమ్మ నా శ్వాస గతిని గూర్చి వివరించుటయే కాక, నాకబయహస్తమిస్తూ దీవించింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అమ్మ దీవెనలు నాకు వేయి ఏనుగుల బలాన్నిచ్చాయి. నేను సాధకున్నే అయినా సద్గురు కృపతో తప్పక తరిస్తాను. మాతాజీ యిలా ఎన్నోసార్లు మాటిచ్చింది. నేను కృపాసిద్ధున్ని అవుతానేమో, గురుకృప సామాన్యమైనదా! కృపా సిద్ధులు ఎట్టి తపోధ్యాన్నాదులు చేయనవసరయుండదు.

తేది:-7-5-99 రోజున అమ్మ దర్శన మందిరంలో భూతదయను గూర్చి ప్రవచిస్తూ "మాలో భూతదయ సంపూర్ణంగా వుంటుంది. నేను పదిహే నేళ్ళ క్రితమే జీవ సమాధి కావాలని అనుకున్నాను. వీళ్ళంతా నన్ను సాగనివ్వలేదు. చేప గ్రుడ్లు పెట్టి వాటిపై దృష్టి నిలిపినంతనే అవి చేప పిల్లలు అవుతాయి. భగవంతుడు ఎవరికి ఏది వుచితమో అది యిస్తూనే వుంటాడు. అది మన కర్మాను సారమే నడుస్తుంది. అందుకే నిరంతరం సత్కర్మలు చేస్తూ వుండాలి"అని పలికింది.

మాతాజీ నన్ను ప్రత్యేకంగా దగ్గరకు పిలిచి "నాయనా! నన్నేనమ్ముకో నేను పోయాక నీవు ఎవరివద్దకు పోవలసిన అవసరం లేదు. ఎవరి వద్ద దీక్ష తీసుకోవద్దు" అని నాసన్యాస దీక్షను గూర్చి హితవు పలికింది.

తేది:- 8-5-99 శనివారం నాకు జ్వరం వచ్చితగ్గింది. శిష్యులపై మాతాజీకి గల ప్రేమను పరిశీలిస్తే శ్రీరామ కృష్ణ పరమహంస గుర్తుకస్తాడు. నిన్న నా జ్వరం గూర్చి అమ్మఎంతో ఆందోలన చెందింది. అమ్మ శిష్యులను గూర్చి చెందే వ్యాకులతయింతా అంతాకాదు. నేను యింజక్షన్ తీసుకునేదాక అమ్మ వూరుకోలేదు. నేను దర్శన మందిరంలోకి వెళ్ళిన తడవే అమ్మ నా ఆరోగ్యం గూర్చి వాకబుచేసింది. నేను తగ్గిందని అన్నావినక అమ్మ సేవికలతో " జ్వరం తగ్గిందా? నిజమేనా? అని అడిగింది. సేవికలు కూడ తగ్గిందన్నా అమ్మ వినక నన్ను ఒట్టుపెట్టుకోమని అనగానే నాకు నవ్వువచ్చింది. నేను అమ్మతో " తగ్గిందమ్మా! అని అన్నాను.

మాతాజీ యిరోజు దాన ధర్మాలను గూర్చి ప్రవచించారు. అమ్మ ఆశీర్వాదం తీసుకొని నేను యిటునుండి యిటే శిరిడీకి పోవాలని అనుకున్న ప్రతిసారి మాకు ఏదో అపశకునం కాసాగింది. ఇది గమనించిన అమ్మమాతో "శకునం బాగాలేదు మీరు యింటికి వెళ్ళిన తరువాతే శిరిడీకి వెళ్ళండి మేలు జరుగుతుంది. అని ఆదేశించింది. మేం అమ్మమాట శిరసావయించి అలాగే యింటికి వెళ్ళినాకే శిరిడి పోయాం. ఒకసాయిభక్తుడు సాయి మాటను విశ్వసించక కష్టాలు కొని తెచ్చుకున్నాడు.

మాతాజీ ప్రేమతో పాదాలంతట తడిసేలా నిదానంగా శుద్ధోదకంతో కడిగించుకొని మాకు పాదతీర్థాన్ని యిచ్చింది. అమ్మనాతో " జ్వరం తగ్గగానే వుత్తరం రాయూ" అని అన్నది నేను తప్పక రాస్తానన్నాను.

ఈరోజు సాయంత్రం అమ్మ దర్శనంకై ఆంధ్రగీతా ప్రచారకురాలు వచ్చింది. ఆమె అమ్మతో " నేను 'గీత'ను పుల్లగా త్రాగాను. నాకు తెలియనిదంటూ ఏదీలేదు. అని కోతలుకోస్తూ దర్భారులో గీతను చెప్పే అవకాశాన్ని యివ్వమన్నది. అంతా తెలిసినాక చెప్పేది యింకేముంటుంది? అందుకే అమ్మ శ్రద్ధగా వింటూ మౌనం వహించింది.

దీనులై దీవెనల కొరకు వచ్చేవాళ్ళు అమ్మకు శరణాగతులై వేడుకోవాలికాని, అత్యధికులు స్థితిని మరిచి గర్వపడుతారు. ఇట్టి వారికి గురుకృప ఎలా లభిస్తుంది? ఆ గీతా ప్రచారకురాలికి ఎట్టి అవకాశాన్ని యివ్వలేదు. కాని దర్శనాలు అయిపోయాక ఆమెను ప్రత్యేకంగా పిలిపించుకొని "చెల్లెలా! నీకు నాకన్న ఎక్కువే తెలుస్తుంది". అని ఆమె స్థితిని తెలియజేసింది. ప్రక్కనున్ననాతో ఆమె "చూశావా! నాకు బాగా తెలుస్తుందట" అని నన్ను చూస్తూ అన్నది.

ఇప్పుడు గీతా ప్రచారకురాలు కొంత తగ్గి మీ దీవెనులకై వచ్చాను కరుణించమ్మా! అని ఆర్తితో వేడుకున్నది. మాతాజీ ఆమెను కరుణించి " నీ గురుదేవున్ని నమ్ముకో నీకు తప్పక మేలు జరుగుతుంది. " అని సలహాయిచ్చింది. ఆమె యింకేదైనా చెప్పమని మళ్ళీ వేడుకోగానే అమ్మ కాదనలేక ఆమెకు 11,21,30,44,54,90 యిలా కొన్ని సంఖ్యలను చెప్పింది. కాని నేను అన్నింటిని పట్టుకోలేకపోయాను. వీటినుండి ఎదోఒక సంఖ్యను తీసుకొని నిత్యం ధ్యాన్నాదులు చేసుకుంటే నీ జన్మ ధన్యమవుతుందని ఆమెకు బోధ చేసింది. ఆశిస్సులనుగైకొని ఆమె వెళ్ళిపోయింది. అమ్మకృపకై పడిగాపులు కాయాలి కాని, ఎదురు చెప్పరాదుసుమా!

ఎన్ని శాస్త్రాలు చదివినా స్థితినుండటం సామాన్యమా! అందుకే శాస్త్రవాసన బహు చెడ్డదని మాతాజీ అప్పుడప్పుడు అంటూ వుండేవారు. నీతులు వల్లించటం,ధర్మంగా వుంటున్నామని ఎదుటి వాళ్ళను నమ్మించటం డాంబీకుల పని. ఎంతటి వారికైనా యీ అహమే దెబ్బతీస్తుంది. అందుకే సాధకుడు కడు జాగ్రత్త వహించి శరణాగతుడు కావాలి.

ఇది కలికాలం కదా! సత్యం బంగారమయితే, అసత్యం మెరుగు బంగారం. పైపైనున్న మెరుగునే యిష్టపడి మోసపోతుంటారు. పాట్టకూటి కొరకు, కీర్తిప్రతిష్టల కొరకో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

నాల్గు మాటలు నేర్చుకొని వల్లెవేసినంత మాత్రాన పండితుడైపోడు, జ్ఞానం బయట దొరికేదా? వివేకానుభంనుండి లోపలే సుజ్ఞానం వుత్పత్తి అవుతుంది.

మనం బద్ధజీవులం. లోకంలో అత్యధికులు కర్మబద్ధులే. మన కొరకే కృష్ణ భగవానుడు అభ్యాసయోగాన్ని ప్రసాదించాడు. సిద్ధులై అవతరించేది నూటికి కోటికి ఒక్కరేకదా! మనం సాధన చేయనిదే సాధ్యులం కాలేం. సాధకులు సద్గురు దేవులకు ఆత్మసమర్పణ చేసుకొని శ్రద్ధ మనన ధ్యాసలతో సాధన చేయటమే ముఖ్య కర్తవ్యం. గురుడు ఎప్పుడు వుద్ధరించాలో అప్పుడు వుద్ధరించియే తీరుతాడు. నిరాశపడరాదు. కాని అత్యధికులు తొందరపడి పోగొట్టుకుంటారు. 'అనేక జన్మసంసిద్ధా' అని వూరికే అనలేదు. ఈ దాసుడు కూడ మీలో ఒక సాధకుడు మాత్రమే క్షమింతురుగాక.

నేను బొంబాయినుండి వచ్చిన నాటినుండి మాతాజీ నా హృదయంలో ప్రసన్నంగా స్థిరమై నిలిచినట్లుగా అనుభూతి కలుగుతున్నది. ఇది ఆంజనేయుని ఎదలో రామ చంద్రుడు నిలిచినట్లుగా వుంది. ఈ మంగళకర రూపం చెదిరిపోకుండా యింకా దృఢం చేయుమని అమ్మను నిత్యం ప్రార్థిస్తూనే వున్నాను.

మట్టిలోని మణిక్యాలైన అవధూతలను గుర్తించి వారి కృపను పొందటం యీ దాసునికి భగవంతుడు ప్రసాదించిన వరమే. యోగ్యులైన మహాను బావుల నుండి తగిన సమాధానం కొరకై తగిన సమయంకై చకోర పక్షిలా నిరీక్షించేవాన్ని. ఎంతటి భక్తుల రద్దీ వున్నా మాతాజీ నాకై ఎంతో సమయం వెచ్చించి ఓరిమితో నా సంశయాలను తీర్చేవారు. కొన్ని సంశయాలకైతే అమ్మే నా మనోగ్రంధులను గ్రహించి నేను అడుగకున్నా ఘటనల ద్వారో, యుక్త స్వప్నముల ద్వారో, నేను నమ్మలేని విధంగా తీర్చిబ్రోచింది. అవి మధురమైన మరుపురాని అపురూప దివ్య ఘటనలు.

మాతాజీ సమగ్రసచరిత్ర రాయటం పూర్తియైంది. నేను రాసుకున్న డైరీలు, భక్తుల అనుభవాలు, అమ్మప్రవచనాలు, నాతో అమ్మ ముచ్చటించిన విషయాలు, మాతాజీ మాటల, పాటల కేసిట్లు యింకెన్నో విషయాలు గ్రంధరచనకు ప్రోత్సాహాన్ని, సహకారాన్ని అందించాయి. సమకాలికులకు చిన్నచూపు ఎక్కువ ఇపుడీ గ్రంధాన్ని చిన్న చూపు చూసి నాకు కష్టనష్టాలు కలిగించినా, భావితరాలకిది భవ్యమైన కరదీపికయే అయితీరుతుంది. ఇది అమ్మ చెప్పిరాయించుకున్న సచరిత్ర. ఈ గ్రంధ రచన స్ఫూర్తియే నేను నా ఆత్మకథను రాసుకోవటానికి కారణమయింది.

ఎన్నో దినాలు గడిచాక తేది:-12-10-99 రోజున అమ్మ దర్శనంకై ఆశ్రమం చేరుకున్నాను. కృష్ణయ్య అన్నగారికి పాదాభివందనం చేశాను. అన్నగారు ప్రేమతో " భగవంతుడు మీకు మేలు చేయుగాక " అని నిండు మనస్సుతో దీవించాడు. ఈయన అమ్మకు మొదటి శిష్యుడు అందుకే అందరికి అగ్రజుడవుతాడు. నేనిక్కడికి వచ్చిన ప్రతిసారి తప్పక పాదాభివందనం చేసి దీవెనలు పొందుతుంటాను.

ఈరోజు మాతాజీ తపస్సుగూర్చి ప్రసంగిస్తూ " నేను తపస్సులో వున్నప్పుడు ఎవరినీ లోనికి రానీయను. ఆడవాళ్ళను కూడ లోనికి రానీయను అది ప్రాణ వాయువును పూరించి చేసేది ఎవరూ చూడతగింది కాదు" అని నామనస్సునున్న సంశయాన్ని తొలిగించింది. ప్రవచనమైపోయాక అమ్మతో "అమ్మా! మీ సన్నిధిలో ఆకాలి దప్పులను మరిచి తపస్సు చేసుకోవాలని వున్నది. అట్టి సదవకాశాన్ని కలుగజేయమ్మా"! అని వేడుకున్నాను. అమ్మ సమ్మతించక "వద్దు బిడ్డా! వద్దు నాకే ఎంతో కష్టమైనది, ఈ సాధన చాలా దుస్తరమైనది" అని వద్దన్నది. ఇంతకు పూర్వం మాతాజీ యిది సమయం కాదన్నది. పక్వానికి రానిది పండుకాదుకదా!

'క్యూ'లో వున్న భక్తులకు అమ్మ దర్శనమిస్తూ "పాపాలను ఎందుకు మూట కట్టుకుంటారే తోచినంత యిచ్చుకొని పుణ్యంపొందండి" అని దానం చేసుకోమని ప్రోత్సహించింది. ప్రస్తుత కలికాలంలో పాపాలను అడిగి తీసుకొని పుణ్యాన్ని ప్రసాదించే పుణ్యపురుషులు వున్నారా ? పాట్టకూటికై వేశాలు వేసుకునే వాళ్ళకిది సాధ్యమగునా? జగద్గురువులైన సద్గురు శ్రీ శబరీమాతకే సాధ్యమిది.

శిష్యుని భారం మోయగలవాడే సద్గురుడు. అట్టివారే శిష్యులను వుద్ధరించలయోగ్యులు. తప: చర్యలతో కూడబెట్టుకున్న పుణ్యాన్ని, శిష్యులకై ధారవోసే బ్రహ్మజ్ఞులే సద్గురువులు ప్రస్తుత కాలంలో అసలైన సిసలైన సద్గురున్ని వెతుక్కోవటం మాటలుకాదు. సాధకులు శ్రీగురుచరిత్ర తప్పక పారాయణం చేసి తీరాలి. సద్గురునికై తపించండి జన్మజన్మల పడిగాపులు కాయండి తొందర మాత్రం పడకండి. దృఢ సంకల్పాలకు సద్గురుడే తన చెంతకు నడిచివస్తాడు. ఇది చరిత్ర చెప్పిన సత్యం.

నేను అమ్మకు ఆత్మ సమర్పణ చేసుకొని అమ్మే సర్వస్వంగా భావించాను. ఆ భావంలో ప్రతిష్టితున్ని కావటం వల్లె అమ్మ కృపకు పాత్రునినయ్యాను. అమ్మ దివ్యత్వాన్ని గాంచగలిగాను. వినగలిగాను. ఈ దాసుడు గొప్పల కొరకు చెప్పుకోవడం లేదు. అమ్మ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బ్రహ్మంకు చాటులేదు బిడ్డా! సత్యాన్ని నిర్భయంగా చాటుమని అనటంవల్లే నేను సాధకులకు ఉపయోగార్ధంగా ఉంటుందని యీ సాహసం చేశాను.

మాతాజీని నేనెన్నడు మానవ మాత్రగా చూడలేదు. అమ్మతో గడిపిన సుదీర్ఘసాన్నిధ్యంలో నేను రెండుసార్లు మాతాజీని మానవ మాత్రగా భావించాను నా భావం ఎలా ఎలా మారుతూపోయిందో మాతాజీ భావంకుడు క్షణం లోపలే అలా అలా మారుతుపోయింది. మాతాజీ నేనెవరో ? మీరెవరో ? అని రెండు సార్లు అన్నది. నా పట్ల అమ్మ అలా అనగానే నేను భయంతో వణికి పోయాను. నేను స్థితిలోకి వచ్చి చెంపలెసుకున్నాను. తప్పులను క్షమించమని మనస్సులో అమ్మను వేడుకున్నాను. నన్ను నేను తిట్టుకున్నాను. అమ్మ వెంటనే ప్రసన్నులై దీవించారు. అమ్మ సర్వ వ్యాపకులనే అనుభూతి కలిగింది నాకు.

ఒకసారి అమ్మ అందరికి ఐదేసిసార్లు బొట్టు పెడుతున్నది. ఇదంతా చూస్తున్న మంజులమ్మ చేతగాదు. "వయస్సులో వున్నదానిలా ఎందుకు యిన్నిసార్లు పెట్టడం" అని అమ్మను గూర్చి మనస్సులో అనుకుంటున్నది. అంతే క్షణంలో మంజులమ్మ చెంపమీద చరిచినట్లు మీ అమ్మలాగే అనుకోవాలి బిడ్డా! ఆమెకు బుద్ధి వచ్చేలాగా రెండుసార్లు పలికింది. అమ్మ ఆత్మతత్వం గాలి విద్యుత్తులకన్న సర్వవ్యాపకమైనదని మనందరికి ఎన్నోసార్లు అనుభూతమైనదే. ఇది కలికాలం దేవుడు ప్రత్యక్షమైనా నమ్మలేరు. స్థితిలో లేని మూడులు స్పర్శమాత్రంగా నైనా గుర్తించలేరు.

నన్ను సారన్న, బ్రహ్మన్న, నర్సన్న, మార్కండేయ అన్న ఆశ్రమ వాసులందరు ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారు. మార్కండేయ అన్నగారు నాతో "నిన్ను మాతాజీ ఎంతో మెచ్చుకున్నారు" అని అన్నారు. అన్నేకాక ఆశ్రమవాసులందరు అమ్మ నన్ను మెచ్చుకున్నదని ఆయసందర్భాలలో నాతో అన్నారు. అమ్మతో దీవెనలు పొంది నేను ఇంటికి తిరిగివచ్చేశాను.

మా ఇంట్లో కిరాయికి ఉన్న రాంసింగ్ యోహాత్మాల్‌గారి కోరిక మీద మళ్ళీ ఐదు రోజులకే తేది:-19-10-99 రోజున అమ్మ దర్శణంకై వచ్చాం. మేం అమ్మ దర్బారుకు ఎడమ దిక్కుగా కూర్చున్నాం. మాతాజీ ఒక వృద్ధునికి డబ్బులిచ్చి ఒక పాటపాడు మన్నది. నేను సమయం చూసి ఈ హింది భక్తులని అమ్మకు పరిచయం చేశాను. అమ్మ అతనిని పాడుమన్నది. పండితుడు యుక్తిపరుడైన రాంసింగ్ భక్తశబరి నవవిధ భక్తుల గూర్చి చక్కని పాట పాడినాడు. అమ్మ సంగీత సామ్రాటు కదా! అతనికి చేతికొచ్చినన్ని డబ్బులు తీసి ఇచ్చింది. వద్దని తీసుకోలేదు. ఆ పరమ భక్తుడుఅమ్మ తీసుకోమని బలవంతం పేడితేనే తీసుకున్నాడు.

నేను అమ్మతో "అమ్మా! అతనికి కావలసింది డబ్బు కాదటా జ్ఞానమట!" అని అనగానే అమ్మ "మనం అతనికి ఇచ్చిన డబ్బులు లక్షలా , కోట్లా ? అన్ని కలిపిచూస్తే వంద రూపాయాలు కూడ ఉండవు". అని అన్నది. దైవజ్ఞుల వద్దకు వెళ్ళినప్పుడు ఫలమో పత్రమో తీసుకెళ్ళాలి. అతడు ఇచ్చిన రెండు ఫలాలను అమ్మ ఒక ఫలం తీసుకున్నది. అమ్మ తెచ్చినవి స్పర్శించి వారికే ఇచ్చేస్తు ఉండేది. ఇలా పరమ భక్తుల నుండే ప్రత్యేకంగా అరుదుగా తిసుకుంటారు. మాతాజీ దర్శనభాగ్యానికి ఆనందంతో పొంగిపోయాడు సింగ్ గారు. ఆ వుబలాటం చూసి నేనతనితో " అటు సాంబయ స్వామితోను, ఇటు శ్రీ శబరీమాతజీ తోను నీకిద్దరి మహాత్ముల దర్శన భాగ్యం అభించింది. ఇది నీకు సంతోషమేనా? అని అన్నాను. ఈ చతురుడు " కాదుకాదు మేం ముగ్గురి మహానుబావులను దర్శించుకున్నాం. ఇప్పుడొక సంతు మా వెంటే వున్నాడు." అని చమత్కరించాడు. ఆమూడవ వ్యక్తి ఎవరబ్బా? నాకు తెలియని వారెవరున్నారు. " అని అంటూ అతని కళ్ళలోకి సూటిగా చూశాను. అతడు నన్నాశ్చర్య పరుస్తూ " ఆ మూడవ వ్యక్తి యింకెవరు మీరే "అని అంటూ ఉంటే నిశ్చేష్టున్నైపోయాను.

నేను రాంసింగ్‌తో "మీరల అనకండి వారి ముందు మనం ఎంతటి వాళ్ళం. ఈ దాసుడు సాధకుడే కాని సాధ్యుడు కాదు కదా! ముఖస్తుతి పతనానికి దారి తీస్తుంది". అని అతనిని వారించబోయాను. కాని ఆ రామభక్తుడు "లేదులేదు నిశ్చయంగా మిరు సంతుయే, మీరు గృహస్తు సంతు" అని తన వాదనను బలపరుస్తూ పలికినాడు. నేను నిశ్చేష్టుడైనాను. మౌనంగా ఉండిపోయాను.

కొద్దిక్షణలు మా యిద్దరి మధ్య మౌనం ఆవరించింది. మళ్ళీ ఆయనే సంభషణ కొనసాగిస్తూ "మీ విచారం చాలా బాగున్నాది. మీరు తప్పక మహా పురుషులే" అని కచ్చితంగా చెప్పగానే నానోట మాటలు రాలేదు. నేను సత్యం చేబుతున్నాను. ఇలా ఎందరో నా ముందు వెనక నాకు ఆశీస్సులు అందిస్తూ పలుకుతారు. దాసుడు వారి మాటల్లోనే ఉన్నది. ఉన్నట్లుగ మీకందిస్తున్నాడు. ఈ దాసుడు మీ పోగడ్తలకు తగునా? సాధన యోగ్యత ఉందో లేదోనని అనుకున్న, నాకు ఈవేమిటి? అని బయపడ్డనే కాని పొంగిపోలేదు.

నేను సింగుగారితో " మీ పాద దాసున్ని, మీ అందరి పాదదూళిని. అంతటి గొప్పతనాన్ని నాకు ఆపాదించకండి " అని చేతులుత్తి జోడించి ప్రార్థించాను. సింగుగారు " నేను ఉన్నమాటే అన్నాను. మీ అన్నదమ్ములో మీరు గొప్ప స్వాభావులు. మీ పెద్దభార్యాకన్న మీ చిన్న భార్య బుద్ధిశాలి. ఈ విషయం మీ బంధులందరికి తెలుసు నిజమేనా?" అని ఆ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మహానుబావుడు చెబుతుంటే నాకు ఆశ్చర్యమేసింది. పండిత్‌జీ వచ్చి నాల్గు రోజులైన కాలేదు మొదటి చూపుతోనే మనుషుల అంతరంగాలు ఎంతో లోతుగా చదువట మనేది సామాన్యులకు సాధ్యమా ఇది? వీరు నిష్టాగరిష్టులేకదు పరమ సాత్వికులున్ను. 'తులసీ రామయణం' కంఠస్థంగల ఏక సంధ్రాగ్రహి. నేను సాధన చేసేది ఎంత? కొంతేకదా! ఇంక నాకు తృప్తిలేదు. మరి ఎందుకీ మాననీయుల మాటలు. అమ్మే వారితో పలికించింది. పాంగుకుంగులకు లోను కారాదు. ఏ జాతిపక్షి ఆ జాతి పక్షులనే ఆకర్షిస్తుంది. మొదటి చూపులతోనే మేమిద్దరం ఒకరినొకరం ఆకర్శితులమై మిత్రులమైనాం. ఏకాంతంలో మేమిద్దరం ప్రేమను పంచుకునేవాళ్ళం .

తరువాత కొద్దిరొజులకే అల్లుడు పాట్టవర్తి గంగాధర్‌ను అమ్మ ఆశీర్వాదంకై తాడువాయికి తీసుకుపోయాను. దర్శన మందిర ద్వారాలు మూసివున్నాయి. లోపల అమ్మ కేవరో పాదపూజ చేస్తున్నారు. అమ్మనుండి పిలుపు రాగానే మేం లోనికి వెళ్ళాం. అమ్మ మా వంక చూసి కుశల మడిగింది. నేను అమ్మకు అల్లున్ని పరిచయం చేస్తూ "అమ్మా! ఈయన పెద్ద కష్టాల్లో ఉన్నాడు. మీరే కాపాడాలమ్మా!" అని ఆర్తితో వేడుకున్నాను. అమ్మ అల్లున్ని దీవిస్తు "అంతా మంచే జరుగుతుంది. ఏమికాదు" అని అమ్మా అభయమిచ్చినా, నా మనస్సు కుదుట పడక మళ్ళీ అమ్మతో "అమ్మా ! ఇతనికి పెద్ద భీమారు ఉన్నాది. టీ.బి. తో బాధపడుతున్నాడు. ఈ రోగాన్ని నాకిచ్చి బిడ్డ సౌభాగ్యాన్ని కాపాడమ్మా !" అని దీనంగా వేడుకున్నాను.

అమ్మ "మీ బిడ్డ భర్తేనా ?" అని అడిగింది. ఆవునన్నాను. అమ్మ కరుణా సముద్రులు ఈ రోగం నీకు వద్దు. ఈ రోగాన్ని నేనే తీసుకుంటాను. నీవు నా శిష్యుడవు. నీన్ను నీ కుటుంబాన్ని కాపాడే బాధ్యత నాపై ఉంది. ఈ రోగం నాకేరాని నాకేరాని ఇక తగ్గిపోతుంది. మంచిగైపోతాడు" అని అంటు దివ్యంగా దీవించి. నేను మాతాజీ పాదాలు కూడిచేతితో స్పృజించి మ్రొక్కుకున్నాను. అల్లుడు కూడ అమ్మకు పాదాభివందనం చేశాడు. పగలు అమ్మ ప్రసాదం తిని ఆర్మూర్‌కి చేరుకున్నాం.

తేది:-10-11-99 ఉదయం 9 గంటలకే తాడువాయికి చేరుకున్నాం. ఎందరున్నా మాతాజీకి మేం కనిపించామంటే చాలు అవన్ని పక్కకు పెట్టి ప్రేమతో మా కుశలమడిగి పలకరిస్తుంది. అమ్మకు దగ్గర్లో నన్ను కూర్చోమంటారు.

దర్శనాలు అయిపోయాక మేం తెచ్చుకున్న వెన్నను అమ్మకు సమర్పించుకొన్నాం. అమ్మ ఒక చెంచా తిన్నది. అందరికి పంచిపెట్టింది. నాకు గోకులం లోని గోపాలునిలా అమ్మ గోచరించి, కొద్దిసేపు బాలకృష్ణుడేనా మదిలో మేదిలాడు.

ఈ రోజు అమ్మతో వింధ్య పర్వత సానువుల్లో నాకు కలిగిన దివ్యానుభూతిని గూర్చి చెప్పుకునే భాగ్యం కలిగింది. మాతాజీ శ్రద్ధగా విని "ఆ ప్రాంతంలో ఏ మహానుభావుడో తపస్సుచేసి తరించి ఉండాలి. ఆయన ఆత్మబలమే నీన్నిలా ప్రాభవితం చేసింది. అమ్మ దివ్య దృష్టితో అదోల చూస్తు పలికింది. నేను అమ్మతో " ఆవునమ్మా ! నిజమే ఇలా ఎందుకు జరిగిందని తపన పడుతున్న నాకు ఆ ప్రాంతం దివ్య పురుషులు శ్రీ దునీవాల దాదాగారి పుస్తకం ఒకటి నాచేతికందింది. వారు మహాయోగులని "వివరించాను.

నేను అమ్మతో మళ్ళీ " అమ్మా! ఆస్థితి అనీర్వచనీయమైనది" అది అద్వితీయ శుద్ధ సాత్విక స్థితి. మాటల్లో వర్ణించనలవి కానిది. అట్టి సదవకాశం మళ్ళీ నాకు కలుగలేదేమోనని భయమేస్తుందమ్మా! అక్కడికి వెళ్ళి నేను తపస్సు చేసుకోనా !" అని అమ్మను వేడుకున్నాను. అమ్మ సమ్మతించక "ఇంకా పిల్లలు పెళ్ళిళ్ళకు ఉన్నారు. అప్పటి వరకు నువ్వు ఆగవలసిందే. మాట వినక నన్ను బదునాం చేయవద్దు. నాకు మాటతేవద్దు " అని తీవ్రంగా హెచ్చరించింది. అమ్మమాటకు నేను కట్టుబడిపోయను. తాత్కలికంగా ఆ పనిని విరమించుకున్నాను.

ఇది పూర్వజన్మ బంధం. ఇది జన్మజన్మలకు అనుబందాలై వెంటపడుతాయి నెనేక్కడ? ఆ ప్రాంతం ఎక్కడ ? ఏదో తెలియని ఆకర్షణ. అంతా చూసినట్లు అనుభూతి. దాదాగారితో నాకు గల పూర్వనుబంధాన్ని గూర్చి అమ్మతో అడుగలేకపోయాను. అడిగితే బాగుండేదేమో? దేనికైన నోచుక పుట్టాలి.

నాకు ధ్యాన్నంలో మనస్సు నిలవటం లేదని అమ్మతో మొరపెట్టుకున్నాను. అమ్మ నాతో " ఏమో! మనస్సు నిలవటం లేదు. నీకు అందరికన్నా ఎక్కువ నిలుస్తుందిరా! నీవు నా అంతరంగ శిష్యుడవురా బిడ్డా! తలాపుకే చెరువుని పెట్టుకొనీ నీళ్ళకై దేశమంత తిరుగుతావేమిరా!" అని నా మనస్సు మరి దృడత్వపరుస్తూ దగ్గరికి రమ్మన్నది. అమ్మ మంత్రం చదువుతు బోటన వ్రేలితో నా బృకుటి స్థానంలో సున్నితంగా స్పర్శించింది. ఇలా స్పర్శించటం నాకిది రెండోసారి. కర్మలు నేరవేరే దాక అమ్మ నాకు తాళం వేసి ఉంచారేమో? ఎంత చూసిన కుదర వలసినంత కుదుర లేకున్నది నాకు.

అమ్మకు రాత్రి నిద్రలేదు. అందుకే తేది:-11-11-99 ఉదయం అమ్మ అలసిపోయినట్లు కనిపించారు. కొద్దిగా త్రిప్పినట్లైనదేమో దిండుపై కొద్దిసేపు విశ్రామించారు. మాతాజీ లేచి "నేను మీకు ఋణపడి ఉన్నాను. మాటపోతే మళ్ళీరాదు. నేను దేన్ని లెక్కచేయలేను" అని ప్రవచించారు. మెదక్ జిల్లా నుండి వచ్చిన వారితో అమ్మ భజన చేయించింది. అందులో ఒక భక్తునితో అమ్మ అప్యాయంగా మాట్లాడింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మాతాజీ శ్రమను తగ్గించాలని నిర్వహకులు ఎన్ని ఏర్పాట్లు చేసిన అమ్మ వాటికి పట్టించుకోలేదు. భక్తుల తృప్తికై కొబ్బరి కాయలకు ఇష్ట ఫల సిద్ధిరస్తు అని మంత్రించి చేయిని వాళ్ళ తలపై ఉంచి మరీ దీవించి ఇస్తుంది. మాతాజీ భక్తులను ఉద్దేశించి "మిమ్ములను కొప్పడతానే కాని వెనకాల నేనెంత బాధపడుతానో" అని విచారంగా అన్నది. మరాఠ దేశం నుండి వచ్చిన భక్తులందర్ని భోజనాలుచేయందే పోరాదని హిందిలో దీవిస్తూ చెప్పింది. ఒక మరాఠా భక్తున్ని " నీవు చిన్ననాటినుండి వస్తునే వున్నావు." అని ప్రేమతో పలకరించింది. అమ్మ నన్ను దగ్గరకు పిలిచి " నీ భార్యలుపరి " ? అని అడిగింది వాళ్ళు రాలేదని బంధువులతో కలిసి వేములవాడకు పోయారని అమ్మతో అన్నాను. అమ్మ నన్ను సింహసనానికి పక్కనేకూర్చోమన్నారు. నోరు చూపుతు " పాక్కులు వచ్చినాయి" మాట్లడలేకపోతున్నాను. అని హినస్వరంతో పలికింది.

ఒక నిజామాబాదు వృద్ధ శిష్యురాలిని నాకు చూపుతూ "వెంట్రుకలు, మాంసం పూడి వచ్చేదాక తపస్సు చేసింది " అని చెప్పింది. మనకు ఆమె సామాన్యంగానే కనిపిస్తుంది. ఏవరితో ఏమంటుందో మనకు తెలియదు? ఎవరిని చిన్నచూపు చూడరాదు. మనకు తెలిసి రావాలనే అమ్మయిలా అన్నారు.

సందర్శకుల సంఖ్య మరి పెరిగింది. భక్తులను అదుపుచేయడం సంపత్‌కు కష్టమై వాళ్ళను కలీనంగా ఆదుపుచేశాడు. దీవెనలు పొంది వెళ్ళివస్తామని అనగానే అమ్మ " క్షేమంగా పోయి లాభంగా రండి అని దివించి పంపించింది.మాతాజీ ప్రతిమాట అమృతమయంగా ఉంటుంది. ఒక తొగిటే గ్రామస్తుడు అమ్మను ఎన్నో అడుగాలని వచ్చాడు. వాడు మాతో అమ్మను ఒకటి కూడ అడగకపోతినే అని వాపోయాడు. ఈయన అమ్మ దర్శనం కన్నముందే నాతో తొగిటే ఆశ్రమ వాసుల మిద ఎన్నో చాడిలు చెప్పినాడు, అందుకే అమ్మ వానికి నోటిమాట రాకుండా చేసింది.

సమయం మించిపోతున్నది. భక్తుల నందరిని వెళ్ళిపామ్మని చెప్పినా, ఎవరు బయటకి పోవటంలేదు. అమ్మకు ఎందుకు ఇబ్బంది కలిగించటమనుకొని వెళ్ళిపోయాను. వెంటనే సారన్న నన్ను " నిన్ను కాదు అమ్మ వెళ్ళమన్నది వాళ్ళను, నీవుఉండు" అని నన్ను ఉండమన్నారు. నాతోపాటు ఉపదేశమైన శిష్యులు కూడ ఉన్నారు.

మాతాజీ మమ్మల్ని పక్కగదిలోకి రమ్మన్నది. మాతాజీ మాతో "బిజాక్షరాలు బహుగోప్యమైనవి. ఇప్పుడు అందరు హనుమాన్ పూజను ఎక్కడపడితే అక్కడ వాడుతున్నారు.

నాకెంతో బాధగా ఉంది. ఎడమకు శక్తి, కంఠంలో సరస్వతి, కూడికి ఈశ్వరుడు ఉన్నారు". అని అమ్మ బొధ చేసింది.

ఒక యువ సన్యాసినికి అమ్మ "నీవు ధైర్యంగా ఉండాలి. రాత్రి మూడు గంటలకు లేచి తపోధ్యానాదులు బాగ చూసుకోవాలి. ఎవ్వరిని నమ్మరాదు. తండ్రిని, అన్నదమ్ములను అందరిని నీ అన్నాయనే పిలువాలి. అలా పిలుస్తేనే చల్లబడుతారు. చాల జాగ్రత్తగా మసులుకోవాలి. బ్రహ్మచర్యం చాలా కష్టమైనది. ఎవరన్నా అలా చూస్తే, నేను వంద పద్యలను దంచిపడేసేదాన్ని. కొడుకును మసులకుండా చూసేదాన్ని. సుదీర్ఘంగా హితో పదేశం చేసేదాన్ని. స్త్రీలను చూస్తే 'బ్రహ్మకైన పుట్టు రిమ్మతిక్క'అనే సూక్తి నాకు జ్ఞప్తికి వచ్చింది. అందుకే అమ్మ అలా చెప్పింది.

ఆ యువసన్యాసిని అమ్మతో "అమ్మా ! నన్ను చేతబడ్డక పోతిరి. వద్దన్న వాళ్ళను దగ్గరకు తీసుకుంటిరి. కావాల్సివచ్చిన వాళ్ళనేమో దూరం కొడితిరి" అని అమ్మమిద ఫిర్యాదు చేసింది. అమ్మ బాధతో " ఇలా నా మనస్సును గాయ పరుస్తున్నారు. నేనెవరిని చేరదీయను. దూరం కొట్టను. ఎవరు నా దగ్గరున్నా వాళ్లే సాధించుకోవాలి" అని ఆయువ సన్యాసినికి నడువందే గమ్యం చేరుకోరని బోధ చేసింది. దీనితో మాతాజీ ప్రేమామృతం సూర్య తేజస్సు , గాలి లా అంతటా సమంగ ప్రసరిస్తూ ఉన్నాయని తేట తేల్లమైంది. అట్టి సుక్షాన్ని వివేకవంతులైన విజ్ఞులు, బుధ పండితులే గ్రహించగల యోగ్యులు. సాయంకాలం జహీరాబాద్ నుండి భజన బృందం ఒకటి వచ్చింది. మంటపంలో అమ్మ గద్దీపై కూర్చోని వాళ్ళుఆలాపించిన చిన్న పాటలను శ్రద్ధగా విన్నారు. వాళ్ళను మెచ్చుకుంటూ "భజనంటే సామాన్యమా!" సంగీతంతో నాకు క్షణంలో బ్రహ్మస్థితి కలుగుతుంది. నా నిద్ర , రోగం అన్నీ పారిపోతాయి." అని భజన గొప్పతనం గురించి మధ్య మధ్యన భజన పాటను ఆపుతూ ఎన్నో విషయాలను బోధించింది.

దర్శన మందిరంలో అమ్మ దక్షిణ తీసుకుంటూ భక్తులను ఉద్దేశించి "నేను మిమ్ములందరిని తల్లీకన్న మిన్నగ చూసుకుంటున్నాను. ఖర్చులేమో తలకుమించిన భారమతున్నాయి. నేను ఎక్కడి నుండి తేవాలి? "అని అమ్మ కోప్పడింది. అప్పుడే అమ్మను నేను పాదతీర్థం ఇవ్వమన్నాను. అమ్మ వెంటనే శాంతించి ఆనందంతో పాదతీర్థం ఇస్తూ పాదాలు పూర్తిగా తడవలేదని అమ్మ అంతట తీర్థం పోయించుకుంది.

మాతాజీ శ్రీ గురు చరిత్ర పాడు అన్నది. నేను మార్కేండేయ అన్నగారు తీసుకపోయారని చెప్పగానే అమ్మ "వాడు నా ప్రేమ భక్తుడు ఇంటినిండ నా ప్రవచన క్యసెట్లే.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మంచి పండితుడు, మంచి ప్రావీన్యం కలవాడు. తప్పులున్నా దిద్దుతాడు" అని అన్న మంచితానాన్నిగూర్చి నాకు విన్నవించింది.

మార్కేండేయ అన్నకు మాటిచ్చిన విధంగా నేను తేది:-21-11-99 కార్తిక పౌర్ణమి రోజున కరీంనగర్‌కు పోయి కలుసుకున్నాను. మేమిద్దరం రాత్రి రెండు గంటల వరకు గ్రంధ సమీక్ష చేశాం. ముద్రణలో ఉపయోగపడే కొన్ని ఫోటోలు అమ్మవి నాకిచ్చినాడు.

2000 జనవరి 1వ తేదిన మేం గంగస్నానం చేసి బోనగిరి దేవన్న ఇంటివాళ్ళతో కలిసి తాడువాయికి పోయాం. పగటి దర్శనం ముగియటంతో మేం దర్శన ద్వారంగుండా అమ్మ దర్శంకై లోనికి వెళ్ళినాం. మాతాజీ పాదాదర్శనంతో పాటు, తీర్థంకూడ మా అందరికి ఇచ్చి బ్రోచింది. దేవన్నను మాతాజీ ''మళ్ళీ పుడుతావా? ఎందుకు ఆరోగ్యం పాడుచేసుకుంటావ్. త్రాగుడు మానుతానని మాటివ్వు'' అని అమ్మ చేతిలో చేయి వేయించి మాట తీసుకున్నది. మళ్ళీ అమ్మ తనతో" మనం పులులమా ! అవి పచ్చిమాంసం తిని అరిగించుకుంటాయి. చూడూ! మనిషిగా లోకానికి వచ్చాక ఎవరికి బాధ కలిగించవద్దు. ఈ త్రాగుడు మానుకో '' అని అమ్మ, భార్య, పిల్లలకు కలుగుతున్న బాధను దృష్టిలో ఉంచుకొని హితవు చెప్పింది.

ఒకసారి తమ్ముడు మా ముందు అమ్మ గూర్చి " ఆశలేనిది ఎవరికి అంతటి అమ్మకే స్వార్థమున్నది. అమ్మ భక్తులను అడిగి డబ్బులు తీసుకోవటం లేదూ"! అని నిందలు వేస్తుంటే నేను అమ్మ అంతటి వారిని అంటున్నాడు. ఈ మూడునితో నేను వద్దంటే వింటడా? వారించ లేక మౌనంగ ఉండిపోయాను. అయ్యే ! అమ్మను అని పాపం మూటకట్టుకున్నాడేనని నేను బాధపడ్డాను. కొన్ని దినాలు గడిచాక తమ్ముడు తొల్లికొండ స్వామితో కలిసి అమ్మను దర్శించుకున్నాడు. తమ్ముని చూడగానే అమ్మ " మేం ఆశపరులాం కాదు మేం ఆశలో పడితే మమ్ముల్ని కోటి పాములు కరువనిగాకా! సత్యవంతుల మీద నిందలు వేస్తే కష్టల్లో చిక్కుకుంటారు". అని అమ్మ అన్నదని ఎంతో బాధతో చెప్పినాడు. దక్షిణగ వచ్చిన డబ్బులన్నింటిని తొల్లికొండ స్వామికి ఇచ్చేసింది.

తమ్ముడు ఎల్.ఎన్ చివరికి తను అన్నమాటలు గుర్తుకచ్చి అనాటి మాటలకు వెంటనే అమ్మ నన్నిలా అంటుందని గ్రహించాడు. తప్పుల క్షమించమని అమ్మ పాదాలపైబడి వేడుకున్నాడు. అమ్మ తమ్మునితో "ముందే జాగ్రత్త పడవలసింది. మహాత్ములను అన్నశాపం ప్రళయకాలం వరకు పోదు"అని అమ్మ అన్నదని బాధపడ్డాడు. నేను తమ్మునితో "అంతా

అయిపోయాక వేడుకుంటే ఏం లాభం? మహాత్ముల సన్నిధిలో జాగ్రత్తగ మసులుకోవాలి" అని హితవు చెప్పాను.

LN చిలివేరి Rs. 25,000/- దక్షణ సమర్పణ :-

మా బావ రాములుగారి ప్రోత్సాహంతో తమ్ముడు ఎల్.ఎన్ ఇరవై అయిదు వేల రూపాయాలు దక్షిణగ సమర్పించడం, అమ్మవద్ద దీక్ష తీసుకొంటానని తమ్ముడు అడగటం నాకెట్టి సంభందం లేదు. అనుకోకుండ ఇవన్ని జరిగిపోయాయి. కాని మాయకులు ఈ సత్యాన్ని నమ్మక నేనే ఇవన్నింటికి కారణమని నానరసబ చేశారు. నేనెమి పట్టించుకో లేదు. చేతి కందేడు బంగారు పిట్ట చేజారిపాతుందేమోనని నన్ను అనుమానించి కాల్చుక తిన్నారు. నన్ను ఎన్నివిధాల సాధించారో, రాస్తే పెద్ద గ్రంధమే అవుతుంది.

తమ్ముడు జనవరి 2000 సంవత్సరంలో దక్షణ సమర్పణకై ముందు నన్ను తాడువాయికి పంపించాడు. మాతాజీ దక్షిణ ద్వారం గుండా దర్శనం ఇచ్చినారు. ఈ రాత్రియే పాదపూజ చేసుకొమన్నది. కాని బావగారు సకాలంలో రాలేదు. అమ్మ ఇచ్చిన ఉదయ సమయానికి కూడ బావగారు రానందున అమ్మ పగలు పన్నెండింటికి పాదపూజ మొదలిడింది. అమ్మే స్వయంగా సోడసి పూజను మంత్ర సహితంగా చదువుతు తానే పూజలను అందుకున్నది.

తమ్ముడు అమ్మకు సాంబయ్య స్వామి సమాధి చెందిన విధానన్ని వివరించాడు. తమ్ముడు అన్నకు చంద్రంను చూపుతూ అన్నను ఉత్తరాధికారిని చేశాం అని చేప్పాడు. అమ్మ నా దిక్కు చూసి తమ్ముని ఉత్తరాధికారిని చేసింది, నివేనా అని రెండు సార్లు అడిగింది. నేనెమి చెప్పగలను మౌనం వహించాను. అర్థం చేసుకొని పెద్దలు నిర్ణయించరా అని అడిగింది. నేనేమి అనలేక తలూపినాను. అమ్మను సావేల ఆశ్రమానికి రప్పించాలని, నన్ను అమ్మ నడుగుమని బలవంత పెట్టినారు. అది నావల్ల కాని పని అని అనేసరి మనమడుగుతే అమ్మేందుకు రాదని వాళ్ళే అడిగినారు. అమ్మ వాళ్ళతో "అమ్మో! నేనక్కడికి వస్తే చస్తాను. నేను బయటికి వెళ్ళడం లేదు. బిడ్డా నా ఆరోగ్యం బాగాలేదు. నేను రాలేను" అని సున్నితంగా తిరస్కరించింది. ఇది మాతాజీకి అశక్తా! అయిష్టతయా! ప్రేమాస్పందుల కొరకు మాతాజీ ఏమైన చేసిన సందర్భలు ఎన్నో ఉన్నాయి. మాతాజీ మాతో "నేను రాకున్న ఆశ్రమం బాగా నడుస్తుంది". అని ఆశీస్సులను అందించారు. నేనమ్మతో "అంతే చాలమ్మా! మీ దీవెనలు ఉంటే చాలమ్మా!" అని ప్రార్థించాను తప్పక ఉంటాయని అమ్మ దీవించింది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అమ్మ పూజాక్రమం తప్పిందని అల కాదన్నట్లు తమ్ముడు చెప్పబోయాడు. అమ్మ ఏంది బిడ్డ అని అన్నదే కాని అటు దిక్కైనా చూడక తన దోరనిలో తాను శ్లోకాలను చదువుతూ వెళ్ళిపోయింది. పెద్దలు ఏది చెప్పితే ఆదే చేయలి. ఎలా చెస్తే అలగే చూడాలి. కాని ఎదురు చెప్పరాదు సుమా! చెప్పితే వినరు తనకు తాను తెలుసుకోరు.

మాతాజీ ప్రవచనమిస్తూ "బిడ్డల్లారా! సాధువులను ఏమనవద్దు. అంటే మీకు మంచిది కాదు. నాకు అన్ని తెలిసివస్తాయి. యోగ దృష్టిలో మేం అన్నింటిని వింటాం, కంటాం" అని బాధతో పలికింది. మాతాజీ ఇలా స్వర్వాత్మ స్వరూపినిగా అరుదుగా ప్రకటించుకున్నారు. మహాత్ముల మాటలుగాని , చేతులుగాని పరిస్థితులకు అనుగునంగ వెంటది వెంట మారుతుంటాయి. ఉన్నట్లుండి ఏడ్వటం,తిట్టడం, నవ్వడం ప్రసన్నులై మాట్లాడటం యిలా ఎన్నో విధాలుగా ఉంటాయి.

వీరు సర్వలోకాలలను గాంచుతారు. ఎక్కడో జరగిన సంఘటనలకు ఇక్కడ మనముందు స్పందిస్తారు. శరణాగత పరమ భక్తులే ఇట్టి సంకేతాలను అందుకుంటారు. అమ్మ ముందు కూర్చోని ఉన్న భక్త జనాల్లో ఎవడో దురాత్ముడు తప్పక ఉండి ఉండాలి. అమ్మను గూర్చి నల్గురు నాల్గు రకాలుగ అనుకొనట, నిజ భక్తుల చేవిలో పడితే బాధపడుతుండటం పరిపాటే. అందుకే మాతాజీ నాతో ఎన్నోసార్లు "నన్ను త్రొక్కేవాళ్ళు ఉంటారు. మోక్కేవాళ్ళు ఉంటారు". ఇవేవి నీవు పట్టించుకోవద్దు అని హితవు పలికేది.

మాతాజీ మా బావగారిని ప్రత్యేకంగా పిలిపించి పలుకరించింది. అతడు అమ్మ రెండు చేతులు పట్టుకొని మొక్కినాడు. అమ్మ అతనిని అన్ని మంచిగ ఉన్నాయి. ఈ కలిక దుకాణం ఏమిటి అని చురకగా అంటించింది. బావగారు అమ్మ మాటలకు తప్పు చేసిన వానిలా సిగ్గుతో తల వంచినాడు. మాతాజీ మళ్ళీ అతనితో "అమ్మను తాకినావు తప్పక మారాలి" అని అతనితో మాట తీసుకున్నది. ఎవరికి తల వంచని ఈ ధీరుడు అమ్మ దివ్యత్వం ముందు మోకరిళ్ళి మారుతానని తలూపినాడు. బావగారు అమ్మకు పాదసేవచేసి పాదతీర్థం సేవించి మీద చల్లుకున్నాడు. బావగారు అమ్మవద్దకు త్రాగేవచ్చాడు. వాసన వస్తున్నది. అమ్మ యిబ్బంది పడింది. ఆయన సత్యాత్ముడవటం వల్ల అమ్మగాని, యింకెవరుగాని ఏమీ అనలేకపోయారు. అదే దురాత్ములైతే త్రాగి ఆశ్రమజాడలకు కూడా అడుగుపెట్టలేరు. బావగారు త్రాగి ఉండటం తప్పని ఎంచి సిగ్గుతో పైకి వెళ్ళి పడుకున్నడు.

అమ్మ మా బావగారితో మాట్లాడుతానని, పిలుచుకురమ్మని అమ్మ తమ్మునితో "మీ బావను తీసుకరా"! అని అంటు అమ్మ నాలుక కరుచుకొని "మేం బావ అని అనరాదు" అని

నగుమొముతో ఆదోరకంగా మధురంగ పలికింది. కాని బావగారు త్రాగింది దిగినాకే వస్తానన్నాడు. అతను వచ్చే సరికే అమ్మ విశ్రాంతి మందిరంలోని వెళ్ళిపోయింది. అమ్మ ఇబ్బందిపెట్ట ఇష్టంలేక బావగారు వారం రోజుల తరువాత వచ్చి అమ్మతో మాట్లాడుతానని అన్నాడు. అందరితో కలిసి అతడు ఆర్మూర్‌కి వెళ్ళిపోయాడు.

సాయంత్రం అమ్మతో కలిసి మాట్లాడిన తరువాతే యింటికి వెళ్ళుదామని తమ్ముని దంపతులు అన్నారు. నేను,తమ్ముడు మాత్రమే వున్నాం. ఉన్నట్లుండి తమ్మునికి అమ్మవద్ద దీక్ష తీసుకోవాలనే కోరిక వుదయించింది. అమ్మసమ్మతించింది. ఇవన్నీ విదీకృత నిర్ణయాలే. ఇందులో నాప్రమేయం లేకున్నా, లోకం నన్ను నిందిస్తారని భావించి భావిని గూర్చి తమ్మునికి హెచ్చరించాను కూడ. ఇలా జరిగిందంత మాతాజీ గ్రంధంలో వివరించాను.

తమ్మునికి ఉపదేశ శుభదినం మార్చి 9, గురువారం 2000లకు నిర్ణయమైనది. దీక్షకు ముందు చిన్న తమ్ముడు నాతో " రెండోగురుని చేసుకోవటం తప్పని లోకం నన్ను నిందిస్తున్నదని మోరపెట్టుకున్నారు. నేను వానితో"అంతదృడత్వం లేని వానివి ఈ పనికి ఎందుకు పూనుకున్నావ్" అని మందలించాను.

నేను వానితో "నిందలు వస్తాయని నాకు ముందే తెలుసు" అని చెప్పినాను. మేము దేనిని లెక్కచేయం. దేనితో తగుల్కొని వుండం. జరిగే వన్నీ మన మంచికేనని తలుస్తాం. మాటప్తె దృఢంగా వుండాలి"అని హితవు పలికినాను.

ఇంత జరిగాక నేను మాయమాటలు చెప్పి దీక్షయిప్పించానని ఈదీక్ష వల్ల లక్షల నష్టంవాటిల్లినదని 2004లో చిన్నవాడు నడిపి తమ్మునితో చెప్పకున్నాడట,ఇదేకాక యింకెన్నో నిందలు మోపాడు. "నేనేమనగలను.పైన భగవంతుడు వున్నాడుకదా!"ఏది సత్యమోఅదియే నిలుచుగాక"!

ఈదాసునికి ఎన్నోవ్రతాలు,దీక్షలు, తపోధ్యాన్నాదులు పూనికగా చేసే సదవకాశాన్ని సదుర్గుడు ప్రసాదించాడు. చాంద్రయాన వ్రతం నా ప్రారబ్దంలో లేదేమో?'ఎన్నిసారు చేయాలని పూనుకున్నా చేయలేకసోయాను.మాతాజీని ఎన్నిసార్లు చేస్తానని అడిగినా అనుమతించలేదు. ఇంకెన్నడు ఆ పనికి పూనుకోలేదు. మన ప్రారబ్దంలో వుంటే వాటికవే నడిచివస్తాయి, అన్ని అనుకూలిస్తాయి.

తేది. 15-02-2000రోజున అమ్మ దర్శనంకై ఆశ్రమం చేరుకున్నాం. అమ్మ శయన మందిరంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంజులమ్మను లోనికి రమ్మన్నది. లోనికి ఎవరినీ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అనుమతించరు. అమ్మ నీలమణులు గల బంగారు కడియం ధరించివున్నదట. అమ్మ ధరించింది యిష్టంతో కాదు. ఏ భక్తుని కోరిక తీర్చటానికో !

అమ్మతో మంజులమ్మ వైద్యంకై వచ్చిన డబ్బులు గ్రంధముద్రణకై వుంచుతున్నామని చెప్పగానే అమ్మ "శహభాష్" అని మెచ్చుకున్నదని అన్నది. అమ్మ వచ్చి బయట కూర్చున్నది. నేను వైద్యం బాగా నడుస్తలేదని చెప్పుకున్నాను. మాతాజీ మాతో "ఇప్పుడు బాగా నడుస్తది" అని దీవించింది. ఇందరు మహాత్ములు దీవించిన నాకు వైద్యం సరిగా నడువలేదంటే నా ప్రారబ్దంలో లేదో, నేనేమైన తప్పు చేశానో, వీరందరు యిచ్చిన యీ వరాలు వచ్చే జన్మకనియేనని గోచరిస్తున్నది. దీవ్యాత్ముల మాటలు వట్టి పోవుకదా !

అమ్మ నన్ను ప్రత్యేకంగా దగ్గరకు పిలుచుకొని "నీకు పడిరాని వాళ్ళు ఎవరైన వున్నారా బిడ్డా !" అని అడిగింది. నేను "లేదమ్మా !" నాకెవరు వుంటారు ? నాకు పడిరాని వాళ్ళు ఎవరూ లేరు" అని అమ్మతో విన్నవించుకున్నాను. ఇలా నేను అన్నా వినక అమ్మమళ్లీ అయితే వాళ్ళతో మంచిగ మసలుకో" అని హెచ్చరించింది. నేను యిది కావాలి అది కావాలని ఆశించుట లేదు. నన్ను అన్నా పోనిలే అని పూరకుంటున్నానే కాని వాదులాడటం లేదు. నాకు శత్రువు లెవరో అర్థం కాలేదు. మనం పూరకున్నా ఎదుటి వాళ్ళు పూరకుంటారా ! అదే ప్రారబ్ద బలం. నన్ను సాధించుకతింటూ ఎన్నెన్ని కుట్రలు పన్నినారో ? నా మీద పడ్డాకగాని నాకు తెలిసి రాలేదు. బయటి వాళ్ళకు నీతో పనేం. మన చుట్టూ వున్న బంధువులే మనల్ని భాధిస్తారు, సాధిస్తారు. సుఖాలైన, దుఖాలైనా వాళ్ళ వల్లే కలుగుతాయి.

మాతాజీ మంజులమ్మను గూర్చి "నీవు యధార్దురాలవే నీది పెద్ద చేయి. పెద్ద మనస్సు గల దానివి అందరికీ అన్నిచ్చేశావు. వారికి కూడ (కొడుకుకు) అన్ని సమకూర్చాలి. తగినంత డబ్బు మూడు నాల్గు లక్షలు వానికై వుంచాలి" అని కుమారుని బాగుకోరి చెప్పింది. అమ్మ మాటలకు వివేకియైన చిన్నామే "అమ్మా ! చేయవలసింది వున్నది చేస్తున్న" అని అనగానే అమ్మ అందుకొని "అలా అనకు అందరికి చేశావు వాన్ని కూడ చూసుకోవలసివుంటుంది. లేకుంటే ఎలా? అక్క పిల్లలని అనుకోకు కొడుకు భవిష్యత్తును కూడ తీర్చిదిద్దాలి" అని అమ్మ సుదీర్ఘంగా సూచించింది.

మాతాజీ జరుగబోయే చిన్నమ్మాయి పెళ్ళి గూర్చి ఇద్దరు సవతులతో "కూతురుకు మీరిద్దరు అక్కా చెల్లెల్లు కాళ్ళు కడిగి కన్యాదానం చేయాలి" అని యిద్దరిని ఆదేశించింది. అమ్మ మన మధ్యన గడిపిన ప్రతిక్షణం అపురూపమైనది. మధురమైనది. అది అందుకొని

ఆనందించిన వారికే దాని మహత్తు మాధుర్యాలు తెలుస్తాయి.

మేం దర్శనం కై దక్షిణ ద్వారం గుండా లోనికి వెళ్ళినాం. మాతో పాటు హైదరాబాదు నుండి వచ్చిన కమీషనర్ గారు కూడ వున్నాడు. అమ్మమాకు పూర్వ విషయాలను చెప్పుతూ అర్థమయిందా ? అని అడిగింది. అర్థమయిందన్నాం.

మా కుమారునితో అమ్మ "వీళ్ళకు నీవు ఒక్కగానొక్క కుమారుడవు. బాగా చదువుకోవాలి. ఒక్కొక్క దాన్ని వేయిసార్లు చదువాలి. తల్లిదండ్రులకు ఎదురు చెప్పరాదు. విద్యావినయమే భూషణం. తల్లిదండ్రులకు మంచి సేవ చేయాలి" అని రవికిరణ్‌కు బుద్ధులు చెప్పింది. వాడు అంగీకారంగా తలుపినాడు. నేను అమ్మకు దక్షిన యివ్వబోతే వద్దంటూ "మీరు మొన్ననే కదా ! 25000/- రూపాయల దక్షిణ యిచ్చుకున్నారు " అని వారించింది.

మాతాజీ మళ్ళీ మాతో "ఈ రోజు ఏడెనిమిది వేల భక్తులు వచ్చారు. నేను అలసిపోయాను. తలుపులు తీయకండి" అని సేవకులను ఆదేశించింది. మేము అమ్మతో దీవెనలు పొందినాము. వెళ్ళేముందు బయట పెద్దన్నయ్య కృష్ణయ్యకు, సాధునారాయణ గారికి,సారన్నకు, పాదాభివందనం చేశాం. అమ్మ యిచ్చిన పెరుగన్నం తిన్నాం. మా ప్రక్కనున్న గోవింద్‌పేట ఆమె మాతో" మందులలో నయంకాని చర్మవ్యాధి మాతాజీదయవల్ల నయమైందని చెప్పింది.

శివరాత్రి పర్వదినాన పూర్ణోపవాసంచేసి రాజరాజేసున్ని దర్శించుకున్నాం. ఉదయాన్నే ప్రయాణమై ఎనిమిదింటికే అమ్మ ఆశ్రమంలో వాలినాం. అమ్మ దర్బారుకు కుడి దిక్కుగా కూర్చున్నాం. అమ్మ కొందరి భక్తులతో ఎందుకు మరుస్తారురా! గురు దర్బారును మరువరాదు. మోహన్ రెడ్డిని అమ్మరమ్మన్నదని చెప్పండి " అని శిష్యులకు ప్రేమతో హితువు పలికింది. ఒక చోట గురుడు శిష్యుడు రాకుంటే నాముందే కర్కషంగా " వాడు రాడా? ఎట్లారాడో నేనూ చూస్తాను. వానికి గోస గోస చేసి కష్టాలు తెప్పిస్తాను, అప్పుడువస్తాడు " అని భయంకర క్రోధాన్ని వెళ్ళగక్కుతుంటే నేను నిశ్చేష్టున్నైపోయాను. కౄర జంతువులు, రాక్షసాదములు కూడ తమ బిడ్డలను ప్రేమతో అపురూపంగా సాకుకుంటారే. ఈ కలికాల పిశాచ గురువులను ఏమందుము? సమాజపు రోగం బాగా ముదిరిపోయింది. దేవదేవుడు పుట్టి తీరాల్సిందే. మాకు లోకాలను శాసించే జగద్గురుడు లభించటం మా జన్మజన్మల పుణ్యఫలమే.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సాధకులు కడు జాగరుకులైవుండాలి. మాయకులతో కలిసి వుంటే సహవాస దోషం, నిమిత్తదోషాలు పట్టిపీడిస్తాయి. వీళ్ళంటే యీ దాసునికి ఎంతో భయం. అందుకే వీళ్ళకు అందనంతదూరంలోవుండజూస్తాను.లోకంయిది అర్థం చేసుకోదుకదా! అపార్థంచేసుకోవటం సహజమేకదా!

దైవంనానోట ఎందుకనిపించిందో :-

నేను పాదతీర్థాన్ని యివ్వమని అమ్మనడుగుతూ " అమ్మా! నేను యింకెన్నడస్తానో? పాదతీర్థం యివ్వమ్మా! " అని అడిగినాను. అమ్మ విచారంగా అలా ఎందుకంటున్నావు బిడ్డా! శ్రీఘ్రంగా వస్తానని అను అని పదేపదే అంటూ, విచారంలో మునిగిపోయింది. నాకు పాదతీర్థం యివ్వగానే మరోక భక్తుడు పాదతీర్థమివ్వమన్నాడు. అమ్మ వాళ్ళతో " నాకు యివ్వాలని లేదు " అని యివ్వలేదు.

అమ్మ విచార వదనంను చూసి నేనెంతో కలత చెందినాను. "అయ్యో" ఈ మాటలను నేనెందుకు అంటినో ''కదా'' అని నేను చాలా బాధపడ్డాను. అమ్మ దర్శనమయ్యేవరకు తినకూడదనుకున్నానాకు అమ్మకు నివేదించిన ప్రసాదమే లభించింది. ప్రసాదం లభించిన సంతోషంకన్న అమ్మకు కలిగిన విచారమే నన్ను బాధించింది.

తమ్ముని ఉపదేశం యింకా నాల్గుదినాలు వున్నది "అమ్మా! వీడు వస్తానని రాలేదు. అని అన్నాను. అమ్మనాతో "వాళ్ళకు తెలియదు. మీరుకూడ దీక్షరోజున రండి " అని చెప్పింది. నేను మంచిదమ్మా! వస్తాను " అని అన్నాను. అమ్మ మళ్ళీ విచారంగా " నేను ఎక్కువరోజులు వుండను బిడ్డా! నా వశమవుత లేదు. చూస్తున్నావుగా వీళ్ళంతా నన్ను బాధిస్తున్నారు. " అని బాధతో చెప్పింది.

నిజమైన భక్తులు మాతాజీకి ఏ యిబ్బందులను కలిగించరు. చిక్కంతా మాయకులతోనే, వీళ్ళు తగని కోరికలు కోరి అమ్మను లోకాన్ని బాధిస్తారు, దత్తాత్రేయునికైనా, సాయిబాబకైనా యిటువంటి యిబ్బందులు తప్పలేదు.

భక్తులు మూడు రకాలుగా వుంటారు. పరమ భక్తులు వీళ్ళుఏదీ కోరుకోరు. భక్తులు పారబ్ద కర్మల వల్ల అదికావాలి ఇదికావాలని కోరుతారు. మాతాజీ తీర్చగలిగే కోరికలనే తీర్చుతారు. వీరివల్లకూడ అమ్మకు ఇబ్బంది కలుగదు. భక్తుల రూపంలో మాయకులు వచ్చి తగని కోరికలు అమ్మను కొరి బాధిస్తారు. నిందలు వెసేది కూడ వీళ్ళే వీళ్ళే ప్రమాదకారులు.

మేం ఇంటికి వెళ్ళబోయే ముందు తమ్ముడు ఎల్.ఎన్ చిలివేరి వచ్చాడు. అమ్మ అనుమతితో

దీక్షకు కావలసినవి పంతులు వద్ద రాయించుకున్నాం. అమ్మ దర్శనమయ్యాక బయటికి వచ్చేశాం.

తమ్ముడు నాతో వెంకట రెడ్డిని గూర్చి " నీవు చందాలగూర్చి బోంబాయికి రమ్మన్నావటకదా! ఇక్కడి మా పనులు ఏమైపోవాలి? అన్నం తెచ్చుకొని మనకు వ్యతిరేకియైన భారతీ స్వామి వద్ద తింటున్నావట కదా!" అని నన్ను యింటర్వు చేశాడు. రెడ్డిగారు అన్నడోలేదొ కాని వీడైతే తనమనస్సులో వున్నదంతా కక్కేసినాడు.

శివరాత్రి పర్వదినాన నేను పూర్ణోపవాసం చేస్తాను. అమ్మ యీ రోజు ఫలాలను తినుమన్నది. అమ్మ మాట కాదనలేక తిన్నాను. ఈరోజు అజపాజప గాయత్రి బాగా నడిపించాను. ఇలా తైలధార స్మరణలో మునిగివున్న దినాలతో లోపలి సహజ అంతర్‌క్రియలు తటస్తమై మూత్రాది విసర్జకాలు తగ్గుతాయి. గుండె చాల నెమ్మదిస్తుంది. అమ్మ మంజులను " నీవు బహు చక్కనిదానివే భర్తను తల్లిలా చూసుకుంటావు" అని సద్గుణాలను మెచ్చుకున్నది.

మాతాజీ చివరి దీక్షలు :-

మాతాజీ సమాధికి ముందు తేది:-9-3-2000 రోజున రామేశ్వరం దంపతులు, చిలివేరి లక్ష్మీనారాయణ ఆర్మూర్ దంపతులు మరియు నేను అయిదుగురం మాత్రమే ఉపదేశాలు తీసుకున్నాం. అటు తరువాత అమ్మ యింకెవరికీ దీక్షలివ్వలేదు.

దీక్షకై తేది:-8-3-2000 ఒకదినం ముందే రాత్రికి తాడువాయికి చేరుకున్నాం. నేను అమ్మతో " అమ్మా! నేను తినే తిండిని కూడ వర్ణిస్తున్నారు. నావల్ల వారి విలువపోతుందట " అని మొరపెట్టుకున్నాను. అమ్మ " ఎవరన్నారు వాళ్ళను నావద్దకు తీసుకరా నేను చెప్పుతాను " అని నాతో అన్నది. నేను అమ్మతో యిదోక్కటే కాదమ్మా! మీరు అన్నట్లుగానే లెక్కలేనన్ని నిందలు మొపుతున్నారు. అని నా బాధంతా చెప్పుకున్నాను. అమ్మ మళ్ళీ " నిన్ను అన్నవాళ్ళు పురుగుల పడిపోతారు. నీవు సాధువువు "మనం నిందలను లెక్కచేయరాదు". అని నన్ను వోదార్చి వాళ్ళను శపించింది. నేను మౌనంగా వుండిపోయాను. మళ్ళీ అమ్మనాతో " మా అమ్మది నాది ఒకే సంప్రదాయం మేం ఎప్పుడు వుదాసీనంగానే వుంటాం. అని వాళ్ళతో చెప్పు " అని గంభీరంగా పలికింది. మూడులు ఎవరు చెప్పినా మారరుకదా! అంతే జరిగింది.

అమ్మనాకు బండరామన్నపల్లి నర్సన్నను చూపుతూ " ఇరువది అయిదేండ్లనుండి మనకితడు శిష్యుడు ఉత్తముడు, మనలాగే వీళ్ళుకూడ ముగ్గురన్నదమ్ములు " అని చెప్పి

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వాళ్ళతో పరిచయం చేసింది. నర్సన్న నాతో అమ్మ మా యింటికి మూడుసార్లు వచ్చింది. అర్సపల్లిలోనే అమ్మతలపై పాము పడగవిప్పింది. మేము కూడ చూశామన్నారు.

తెల్లవారి 4-00 గంటలకు దీక్షకై కూర్చున్నాం. అమ్మే సోడశీ పూజ చేస్తూ మంత్రాలు చదివింది. మధ్య మధ్యన అమ్మనాతో " అన్నీ మంచిగ చదివానా బిడ్డా! మరిచిపోయానేమో?" అని అడిగింది. నేను అమ్మతో లేదమ్మా! అన్నీ బాగానే చదివారు. మీరు చదివిన దానికి ఎదురుంటుందా" అని అమ్మతో నవ్వుతూ అన్నాను.

దంపతులిద్దరికి దీక్షలివ్వటం పూర్తియైనది. నేను సదవకాశం చిక్కింది కదా! ని అమ్మతో " అమ్మా! నాకు స్పర్శ దీక్షనిచ్చి బ్రోవమ్మా! అని వేడుకున్నాను. అమ్మ కరుణించింది. అమ్మ తన రెండు పాదాలను నా శిరస్సుపై వుంచి కొద్దిసేపు స్పర్శించింది. ఆ అమృత స్పర్శతో నేను పులకాంకితుడనై పునీతున్ని అయినాను. ఈ విధంగా పాల్గున మాసం, రేవతీ నక్షత్రం, శుద్ధతదియ తిథ కుంభలగ్నాన మాతాజీ నాకు **'శాంబవీ దీక్ష'** నిచ్చి బ్రోచారు. ఇదినాకు రెండవ దీక్షనే కాక అమ్మ చివరి దీక్షకూడాను. మాతాజీ వేలాది బిడ్డలలో నేను కడగొట్టువాన్ని, ఏ తల్లికైనా అందరికన్న చిన్నవాని మీదే ప్రేమ వుంటుంది. కదా! అందుకే నేనంటే అమ్మకంత ప్రేమ. చిన్నపెద్ద అందరికి నన్ను తమ్ముడనే పరిచయం చేసేది.

దీక్షలిచ్చాక మాతాజీ ప్రవచనమిచ్చారు. అమ్మ బ్రహ్మవిద్యగూర్చి చెప్పుతూ " బ్రహ్మ విద్యను గురువులందరు గోప్యంగా వుంచుతారు. నేనలాకాదు. బహిరంగంగానే నా ప్రవచనంలోనే అందరికి చెప్పేస్తుంటాను. నా వద్ద గోపనీయం లేదు. బ్రహ్మ విద్యను దాచే అధికారం మనకు ఎవరిచ్చారు. భగవంతుడు మనకు అందరికి చెప్పుమనే యిచ్చాడు " అని సుబోధకంగా బోధించారు.

అమ్మయిచ్చిన ప్రవచనంకన్న ముందు కోరుట్ల జగదీశ్వరానంద స్వామి మాతో "అమ్మకు భక్తులు ఎక్కువ" అన్నీ చెప్పటం వీలుకాదు. అమ్మ వద్ద దీక్షతీసుకున్నా మళ్ళీ మీరు మావద్దకు రావలసి వుంటుంది. అని అన్నాడు. మాతాజీ సర్వాత్మ స్వరూపులని, నమ్ముకున్న వాళ్ళకు సామ్మై ఏదికావాలో అది తీర్చి బ్రోస్తారని, యింకెవరి వద్దకు పోనవసరం లేదని పాపం యీ స్వామికేం తెలుసు? ఇతడు మాతో అన్న మాటలకే అమ్మ తన ప్రవచనంలో జవాబుచెప్పింది. అయినా యీయన యిది గ్రహించలేక పోయాడు. స్థితిలో లేని వాళ్ళు గ్రహించటం బహుదుర్లభం. ఈ స్వామి అమ్మ యిచ్చే దీక్షావిధాన్ని చూసి తరించాలని ఎంతో ఆరాటపడినాడు. శాస్త్ర వాసనతో గర్వపడ్డ యీయనకు అమ్మ అవకాశాన్ని కలుగనీయలేదు. అది శరణాగతులకే సాధ్యం.

మాతాజీ జగద్గురువులు, అమ్మకు శిష్యులు అయినా, కాకున్నా నిజభక్తులను వుద్ధరించియే తీరుతారు. ఎందరినో వుద్ధరించారు. ఉద్ధరిస్తూనే వున్నారు. జ్ఞానికి వేశభాషలతో పనివుండదు. యమం నందు ప్రతిష్టితులైన వివేక శీలురు ఏ ఆశ్రమంలోవున్నా యోగియే అనబడుతాడు. 'లాహిరీ ' గృహస్థు మహాశయునికి అంతటి శివసంభుత త్రిలింగస్వామి సాధుపుంగవుడు పాదాభివందనం చేయలేదూ! ఈ కోరుట్ల స్వామి అమ్మముందు ఉపన్యాసము యివ్వాలని వువ్విలూరినాడు. అమ్మ అనుమతించలేదు. ఎందరికో అవకాశమిచ్చిన అమ్మ యితనికే ఎందుకివ్వలేదు. ఎన్ని చదివినా, ఎన్నివిన్నా, ఎన్ని సద్ఘటనలను చూసినా, మూడులు స్థితిన వుండలేక గాంచలేరు.

మాతాజీ తన ప్రవచనంలో "సృష్టియందున్న సమస్త జీవులను సమ బుద్ధితో చూడాలి. వేటిని చిన్నచూపు చూడవద్దు తిట్టవద్దు, కొట్టవద్దు, జంతువులకు కూడ గొప్పతెలివితేటలు వుంటాయి. మనం వాటిని ప్రేమిస్తే అవిమనల్ని ప్రేమిస్తాయి. మనకన్నా ఎక్కువే ప్రేమిస్తాయి." అని బోధించింది.

తమ్మునికి రెండవ గురువును గూర్చిన చర్చలో నేను " దత్తునికి 24 గురు గురువులుకదా!" అని సమర్థించాను. కోరుట్ల స్వామి నా మాటను ఖండిస్తూ "అవి మనుషు కావు. వాటిపైగల చులకన భావంతో అలా అన్నాడు. సన్యసించి ఏండ్లు గడుస్తున్నాయి. ఎన్నో శాస్త్రాలు చదివాడు. ఈయన తెలుసుకున్న ఆత్మతత్వం యిదేనా? ఇతని మాటలకు నవ్వచ్చింది. నాకు భగవంతుడు మత్స్యాది కూర్మావతారాలు ఎందుకెత్తినట్లు? ఈయన మాతో అన్నప్రతి మాటకు అమ్మ తన ప్రవచనంలో సూటిగా జవాబిచ్చింది. కాని అతడు ఒక్కటికూడ అందుకోలేక పోయాడు.

ఈ కొరుట్ల స్వామి కర్థమయే విధంగా మాతాజీ " నేను అడవిలో వున్నప్పుడు క్రూరజంతువులు సహితం నా వద్దకు వచ్చినా భజన కీర్తణలు వింటూ స్పందించాయి. నిజం బిడ్డా! అవి మనలను ఏమనవు. ఎంతటి క్రూరజంతువులైనా, నీవు ప్రేమమూర్తివైతే అవిన్నేమనక గాఢంగా ప్రేమిస్తాయి. భూత దయ అన్నిటికన్న గొప్పది. దానిని పెంచుకోండి " అని చెప్పుతూపోతుంటే నాకు రాజస్థాని ప్రజల భూతదయ నా కళ్ళలో మెదిలింది.

మాతాజీ తన ప్రవచనాన్ని కొనసాగిస్తూ " ఎంతటివారికై నా ఎన్నో పరీక్షలు వుంటాయి. వాటిని సహించి తట్టుకున్న వారే నిలుస్తారు. ఒకసారి మోతె గ్రామస్తులు పదునెనిమిది దినాలు నాకేమి యివ్వక ఉపవాసం వుంచారు. నేనేమి దిగులు చెందక వాయుభక్షణ చేసియే వున్నాను. ఒక వృద్ధ భక్తుడు వచ్చి మహాత్ములను ఉపవాసం వుంచుతార్రా!

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఎంత అపచారం " అని వాళ్ళను కోపగించి నాకు ఆవుపాలను యిచ్చి ప్రేమతో చూశాడు. అని అమ్మతనకు జరిగిన విషయాన్ని వివరించింది.

ఒకసారి బ్రహ్మాయ్య ఆశ్రమ శిష్యున్ని అమ్మ ప్రత్యేకంగా ప్రేమతో తినుమని పంపించింది. ఈయనకు ముగ్గురు తిన్నంత తిన్నగాని, యింకా ఆకలిగానే వుందట. ఇది అమ్మ మహిమేనని నాతో చెప్పారు.

తేది:-20-3-2000 తమ్ముడు రాంపూర్ వచ్చి అమ్మకు ఆరోగ్యం బాగలేదని, దర్శనం కూడ యివ్వటం లేదని చెప్పినాడు. మా యింటిల్లిపాదికి ఎంతో బాధకలిగింది. అమ్మను చల్లగా వుంచమనీ ఆ భగవంతునికి ప్రార్థన సహిత పూజలు చేశాం. నేను పోతే లోకానికి ఏ నష్టం లేదు. అమ్మపై ఆధారపడిన వాళ్ళు లక్షల్లో వున్నారు. అమ్మ లేని లోటు ఎవరు తీర్చగలరు? నా ఆయువును అమ్మకు దారవోసి క్షేమంగా వుంచమని మా యింటి యిలవేలుపు వేములవాడ రాజ రాజేశున్ని వేడుకున్నాను.

వెంటనే వుటాఫుటి ప్రయణమై అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాం. అమ్మ ఆరోగ్యం కొంతవరకు మెరుగైంది. ఇప్పుడు దర్శనం కూడ యిస్తున్నారు. మేము కుశలమడిగినాం. అమ్మతో " అమ్మా! మీ ఆరోగ్యం బాగైతే రాజరాజేశునికి అన్నపూజ చేయిస్తామని మ్రొక్కుకున్నాం." అని చెప్పగానే అమ్మ " నా గూర్చి మ్రొక్కుకున్నారా బిడ్డా! అని నవ్వి సంతోషించింది. నవ్వదా! దేవతలకు దేవలైన అమ్మకే అందరు మ్రొక్కుకుంటారు. రవి పరీక్షలు బాగా రాయాలని పెన్నును మంత్రించి ఇచ్చింది.

ఈ రోజు కూడ అమ్మ నాగూర్చి " బిడ్డా! నీవు నాకు అప్పుడప్పుడు జ్ఞప్తికి వస్తావురా!నేను ఎవరిమీద మనస్సు నిలిపితే వాళ్ళు నాలాగ అవుతారు. నా గుణాలు వాళ్ళకు తప్పక వస్తాయి " అని మాతాజీ రెండోసారి యివేమాటలను అన్నది. వేలాది శిష్యకోటిలో యీ దాసాన దాసునికి అమ్మ అంతరంగంలో స్థానమున్నందుకు మహానంద భరితుడైనాడు. ఇదే నాకు అమ్మ సశరీరంతో యిచ్చిన చివరిదర్శనం.

కాలాతీత దివ్యాత్ములకు కాలం తన స్వాధీనంలో వున్నా మాతాజీకి యిక ఎంత మాత్రం సాకార సజీవ ధైవంగా వుండాలని అనిపించలేదు. మాతాజీ తాను పరమెళ్ళిపోతున్నది. నాకేకాదు ఎందరికో ముందుగానే చెప్పినారు.

1998లోనే నా దీక్ష దినాన మాతాజీనాతో " నేను లేకున్నా మూడేళ్ళకు పీఠం మీద పసుపు వస్త్రాలను వుంచి ధరించుకో అని సూచించింది. మొన్నటి చివరి దర్శనం రోజున కూడ నేనిక ఎక్కువ రోజులు వుండను బిడ్డా! అని కూడ చెప్పింది.

మాతాజీ అన్నట్లుగానే తేది:-13-04-2000 మాతాజీ సమాధి చెందినారని తమ్ముడు రాత్రి ఫోన్ చేసి తెలియజేశాడు. దేవుడు నిర్ధయుడు కాలం చిత్రమైనది. పిడుగుపాటు దుర్వార్త నా చెవిన వేశాడు. మాతాజీ శ్రీరామ నవమి గురువారం శుద్ధదశమి చైత్రమాసం విక్రమనామ సంవత్సరంలో కుడి శ్వాసద్వార ప్రాణములను,(వాయువు) అక్షర మార్గంలో సహస్రానికి ఎక్కించి, ఉన్మనీ స్థితిలో నిర్వికల్ప సమాధినొందినారు. మాతాజీ సమాధి చెందిన వార్త విన్ననాకు అమ్మ సాకార రూపంలో మన మధ్య లేకున్నా ఎక్కడికి వెళ్ళలేదని , అమ్మ మాతాజీ మా చెంతనే వున్నదన్నది మా దృఢ విశ్వాసం. అందుకే నాకు బాధనిపించలేదు. మాతాజీ ప్రాకృత ప్రాపంచిక బాధలనుండి విముక్తి పొందింది. సాంబయ్యస్వామి సమాధి చెందిన రోజున నేను చిన్న పిల్లాడిలా కంటతడిపెట్టినాను. శిరిడీ వెళ్ళి తిరిగి రాలేక ఏడ్వకుండ నేనన్నడు తిరిగిరా లేదు. అమ్మ సమాధి రోజున ఎందుకిలా జరిగినట్లు? మాతాజీ ఎవరినీ ఏడ్వ వద్దన్నారుకదా! అందుకే కాబోలు యిలా జరిగివుంటుంది.

ఏ చిన్న విషయానికైనా అమ్మతో చెప్పకొని బరువుదించుకునే వాళ్ళం. ఇప్పుడు మే మెవరితో చేప్పకోవాలి? తీర్చేదెవరు? ఓదార్చేదెవరు? అమ్మ మా చెంతే వెన్నంటి వుండి మాకేలోటు కలుగనీయకున్నా, సశరీర సాకార రూపంలో లేని అమ్మలోటును ఎవరు తీర్చగలరు? గత స్మృతులు నా కళ్ళలో సుడులు సుడుటుగా తిరిగి లోపలే ఆగిపోయాయి.

ఎటుచూసినా భరించలేని లోటు అమ్మ కూర్చున్న సింహసనం మూగవోయి, చిన్నవోయింది. అంతా వెలితియే, అజ్ఞానాందకారంలో ఎందరో అమ్మను బాధించారు. చెప్పితే నిజభక్తులు తట్టుకోక అడ్డుకుంటారని మాతాజీ పోయేరోజు ఎవరికి చెప్పకయే సమాధి చెందినారు. మాతాజీ కొన్ని సూచనలను అందించినా ఆశ్రమవాసు లెవరూ ఆసంకేతాలను అందుకోలేదు. అమ్మకు అనారోగ్యం ముంచుకొస్తున్నదనే అందరనుకున్నారు. మాతాజీ నిర్వికల్ప సమాధి చెందిన విధమును గూర్చి మాతాజీ కరుణ రసామృత గంధంలో సవిస్తారంగా వివరించాను.

మాతాజీ సమాధి చెందిన తరువాత తేది:27-04-2000 నాడు మొదటి సారి అమ్మ సమాధిని దర్శించుకున్నాం. అమ్మలేని లోటుతో గుండె బరువెక్కింది. ఆశ్రమ బావిలోని తీర్థం సమాధి పై వుంచి ఇంటికి తెచ్చుకున్నాం.

అమ్మ పరమెళ్ళిపోయేది నిజామాబాద్ వృద్ధబ్రాహ్మణునికి ముందే దృగ్గోచరమైనది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

ఈయన తన చుట్టు ప్రక్కల వున్న అమ్మ భక్తులను పిలిచి "యీ రోజు అమ్మ పరమెళ్లి పోతున్నారు. మీరిక్క డ వున్నారేం వెళ్ళండి" అని ఆ పరమ భక్తుడు భక్తులందరిని తాడు వాయికి పామ్మని పురమాయించాడు.

శ్రీరామ నవమి రోజు మాతాజీ వుదయమే సామానులన్నింటిని సర్దించింది. ఊరికి వెళ్ళుతున్నట్లు అమ్మ సేవికలతో "నేను వెళ్ళుతున్నాను. ఎవరూ విలపించరాదు. నాకు మందులు యిప్పించరాదు. స్త్రీలే నాకు క్రియలన్నీ చేయాలి. కన్యతో నాకు కాళ్ళు కడిగించాలి" అని చేయవలిసిన పనులన్నింటిని పురమాయించింది. మాతాజీ ఆదేశాను సారమే చేశారు.

మాతాజీ జన్మత సిద్ధయోగులైనా సాధకుల కొరకు నియమనిష్టలన్నింటిని తూచా తప్పక పాటించారు. పెద్దలెలా నడిస్తే చిన్నలు అలాగే నడుస్తారని మాతాజీ మార్గదర్శకులై నడిపి చూపినారు. మహాత్ము లందరు యిలాగే నడిచి చూపినారు.

తేది:04-06-2000 రోజు మా దీక్షా కళ్యాణ శుభదినం. ఉదయనికే ఆశ్రమం చేరుకున్నాం. ఈ శుభదినంకు కలిసి వచ్చేలాగు సప్తాహా శ్రీగురుచరిత్ర పారాయణం చేశాను. ఈ రోజు శాశ్వత అన్నదానం కొరకై చందా నిచ్చాను. మాతాజీ హుండీ నుండీ 15000/- రూపాయలు వచ్చినాయి.

అమ్మ వెండి చెంబులో అవుపాలు అతి స్వీల్పంగా త్రాగేదని, అమ్మ పాలకన్న నీళ్ళే ఎక్కువగా త్రాగేదని సేవిక చంద్రక్క మాతో చెప్పింది. మేం పెద్దన్నయ్య కృష్ణయ్య వద్దకు వెళ్ళి పాదంభివందనం చేశాం. అన్నయ్య నన్ను "నీవు వంగి నమసస్కరించకే, మీరేమో మహా పండితులు. నాకేమో చదువురాదు" అని గౌరవ భావంతో అన్నాడు. నేను వారితో " మీరు పెద్దలు అమ్మకు ప్రియమైన ఆదిభక్తులున్ను, భక్తిజ్ఞానాలకు చదువుతో పనిలేదు. "అని సవినయంగా పలుకుతూ వారి ఆశిస్సులను గైకొన్నాను. అన్నయ్య నన్ను ప్రక్కనున్న వారికి చూపుతూ "ఉత్తముడు అమ్మ చరిత్ర రాశాడు" అని చెప్పతున్నాడు. నేను తిరిగి ఆర్మూర్ వచ్చేశాను.

తేది:16-02-2000 గురుపున్నమి పర్యదినాన మేం అమ్మ ఆశ్రమానికి చేరుకున్నాం. సమాధి మందిరంలో అమ్మ శిష్యుడు మల్లప్ప కనిపించాడు. ఆయన అమ్మను గూర్చి "నేను మీ యింటికి వచ్చాను. మీ యింట అఖండ దీపాన్ని వెలిగించుకోండి" అని అమ్మ చెప్పిననాటి నుండి అలాగే వెలిగించు కుంటున్నామన్నాడు. మేం 1992 నుండే

అఖండ దీపాన్ని వెలిగిస్తున్నాం. దీపం ఏ ఒక్కరోజు కూడ ఆరిపోకుండా వెలుగుతునే వుండాలి.

నేను అమ్మ సమాధి ముందు "అమ్మా! ఈ కలికాల కుశ్చిత సమాజంలో యిముడ లేక పోతున్నాను నన్నుత్వరగా విముక్తున్ని చేయమ్మా!" అని ప్రార్థించాను అమ్మకు మాటిచ్చి కట్టుబడి పోయాను అమ్మ ఆజ్ఞకొరకు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నాను.

గ్రంథముద్రణ :-

మాతాజీ గ్రంధముద్రణ కై డబ్బులిస్తానని అన్నా సద్గురుని వద్ద తీసుకోతగదని నేనే వద్దన్నాను. మాతాజీ సంతోషించి గ్రంథముద్రణకు కావలసిన డబ్బు అదే పోగవుతుందని దీవెనలుయిచ్చింది. అమ్మ సమాధీ చెందిన తరువాత అమ్మ సమాధీ పైన గ్రంథమును వుంచి దీవెనలు పోంది, చందాల కై మొదట హైదరాబాదుకు బయలుదేరినాను. అక్కడ మొదట మా మేనమామ కొడుకు మామిడాల గణేశ్ 3500/- రూపాయలు చంద యిచ్చాడు. తమ్ముడు లక్ష్మనారాయణ 15000/- రూ॥ అల్లుండు పాటవర్తి గంగాధర్, వై.రాజు చాట్ల శ్రీశైలం మున్నగు వారెందరో చందాలు యిచ్చిగ్రంథముద్రణ కై సహకరించారు.

చందాలకొరకు ఒక వైశ్య భక్తుడునాతో "నా పేరు అమ్మగ్రంథంలో వేస్తే గ్రంథం అచ్చు అయిన తరువాత నా పేరు గ్రంథంలో రాసి వుంటే 500 రూపాయల చందా యిస్తానన్నాడు. ఇతడు మంచి భక్తుడే అమ్మకొరకు వేలరూపాయలు ఖర్చు పెట్టి ఎంతో సేవచేశాడు. నేను అనే అహం వల్ల అమ్మగ్రంథంలో అతడు చోటు కోల్పోయినాడు. ఎందరి ఘటనలను రాశాను. వాళ్ళిస్తారనే ఆశతోనే రాశానా? అమ్మ వద్ద శుద్ధ సాత్వీకులకే స్థానముంటుంది. నా మనస్సు ఒప్పకోలేదు. వ్రాసిన తరువాత తొలిగించాను.

గ్రంధం పూర్తియైన తరువాత యీ వైశ్య భక్తుడు తన పేరున్నదేమోనని చూసుకున్నాడు. లేక పోయేసరికే అతడెంతో నిరాశ పడ్డాడు. అతన్ని తప్పపట్టడం దేనికి? మాతాజీ నన్ను పరీక్షించుటకై అతని నోటితో అలా అనిపించిదేమొ? సత్యానికి పరీక్షలుంటయి. నేను నెగ్గినాను.

మాతాజీని ఎన్నడు దర్శించనివారు, అమ్మకు శిష్యులుగాని, భక్తులుగాని కాని వారైనా, అమ్మను గూర్చి విన్నంతనే ఆనందంతో పొంగి పోయారు. అమ్మను చూసే భాగ్యానికి నోచుకొలేపోయాం. ఈరూపంలోనైనా అమ్మ ఆశిస్సులను పొందుతాం. అని నేను ఆశించిన దాని కన్న ఎక్కువే 500రూ॥1000రూయిలా తోచినంత యిచ్చుకున్నారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వీళ్ళంతా పుణ్యాత్ములు ధన్యాత్ములు. వీళ్ళకి యీదాసుడు సదా ఋణపడి వుంటాడు. చిత్తశుద్ధికలిగి చేసినా పుణ్యంబని వూరికి అన్నారా!

వ్యాసాశ్రమ వుత్తరాధికారి పరిపుర్ణానందగిరి స్వాములు గ్రంథానికి చక్కని పీఠిక వ్రాసి ఇచ్చారు. రాజమండ్రిలో ముద్రణ పని చూసుకుంటున్న నాకు పీఠాపురం, అంతర్వేది మున్నగు తీర్థక్షేత్రాలను దర్శించుకోవాలనే కోరిక వుదయించింది.పనిలేని దినాలలో ఒక్కొక్కటి దర్శిస్తూపోయాను. ఏండ్ల కొద్ది రాజమండ్రికి పోతూ వస్తున్నాను. కాని ఏనాడు యిట్టి కోరిక కలుగలేదు.

శ్రీపాద వల్లభుని జన్మస్థానమైన పీఠాపురం చేరుకున్నాను. ఆలయంలోకి అడుగిడగానే ఒక దత్త భక్తుడు యింటికి బయలుదేర ముల్లే మూటను సద్దుకుంటున్నాడు. ఇతడు రామూర్తి రిటైర్డు హెచ్.ఎం పాలకొల్లు. సౌమ్యుడు నిష్టాగరిష్టుడు, ఇతడు నాకు యిక్కడి విశేషాలన్నింటిని చూపుతూ వివరించాడు.

ఆశ్చర్యకర విషయమేమిటంటే, ఈయన నన్ను చూస్తూనే " నేను వుదయమే యిక్కడి నుండి వెళ్ళవలసి వున్నది. యింటినుండి రమ్మని కబురందుకున్నాను, ఎందుకో నా అంతరాత్మ వెళ్ళనివ్వక ఆపిందినన్ను. సాయంత్రం వరకు నేనిక్కడే వున్నానంటే ఆ దత్తుడే నన్ను నీకొరకు ఆపివుంచాడు" అని చెప్పుతూ పోయాడు.

నేనతనికి క్రొత్త, ఏదోతెలియని ఆత్మీయత అతన్ని బలంగా ఆకర్శించింది. నన్ను చూస్తునే నీవు సౌమ్యుడవు, సత్యవంతుడవు. నిన్ను చూస్తునే తెలుస్తుంది. అని అతడు పలికిన పలుకులకు నాకు మతిపోయింది. సంబ్రమాశ్చర్యాలకు లోనైనాను. ఈ దాసుడు యీ పాగడ్తలకు తగునాయని అనుకుంటూ వుంటాడు. ఎందుకంటే నన్ను నా బంధు మిత్రులే కాదు. నా కుటుంబం కూడ విశ్వసించక నిందిస్తూనే వున్నారు. ఈ దాసుడు గొప్పలకొరకు చెప్పుకోవటం లేదు. అలా చెప్పుకుంటే నేను నరకంలో పడిపోదును గాక అతడు నేనుడుగకుండనే అడ్రసిచ్చి రమ్మన్నాడు. దారిన పోయే దానయ్యను కలుసుకోవటం సాధ్యమా అని పెదవి విరిచాను.

విచిత్ర పరిస్థితుల్లో కాకతాలియంగా నాల్గురొజులకే పాలకొల్లుకు వెళ్ళవలసి వచ్చింది. పాలకొల్లులోని సాయిబాబా మందిరంలో శ్రీరాంమూర్తి గారిని యింకొందరు సాయి భక్తులను నేను కలుసుకోవడం జరిగింది. వాళ్ళు శిరిడీ సాయిబాబాను గూర్చి నాల్గు మాటలను మాట్లాడ మన్నారు. నేను బాబా దివ్యాత్మలలో ఎలావజ్రంవంటి వారో సోదాహరణంగా వివరించాను. సభ ముగిసినాక ఆ రాత్రి రామూర్తిగారి ఆతీథ్యం

స్వీకరించాను.

భారతీయుల ఆతిథ్యంను గూర్చి గ్రంథాల్లో విన్నదే కాని ప్రస్తుత కాలంలో అనుభవించి ఎరుగం. వీరి యింట నాకు ప్రత్యక్షంగా అనుభవించే భాగ్యం కలిగింది. రామకృష్ణ మరం వాళ్ళది సంస్థాపరమైన ఆతిథ్యమైతే,వీరిది వ్యక్తిగతమైన ఆతిథ్యం. వీరునన్నుదైవంగా భావించి అపురూపంగా చూసుకుని సేవలు చేశారు.

తెల్లవారి నేను అంతర్వేది నదీసాగర సంఘమానికి వెళ్ళసిద్ధమైనాను. నేను వద్దన్నా మూర్తిగారు రెండు మంచి మామిడి పళ్ళిచ్చి నన్ను సాగనంపాడు. ఎంతో దూరం ప్రయానించి అక్కడికి చేరుకున్నాను. నాకు సాగర సంఘమ తీరమెక్కడో తెలియక తిరిగి తిరిగి వేసారిపోయాను.

నేను మొండి ఘటాన్ని నా పట్టుదలను చూసిన సద్గురుడు ముచ్చట పడ్డాడేమొ! నా బాధను చూడలేక గురుడు ఒక ముదుసలి తాత రూపంలో వచ్చి " నీకు నదీ సంఘమం కావాలా? కొత్తవాడివిరా!నేను తీసుకెళ్ళి చూపుతాను " అని నన్ను వెంటతీసుకెళ్ళి అక్కడికి చేర్చినాడు. అది నిర్మాణుశ్య బయలు ప్రదేశం.

ఆ తాతకు మొకాల్ల వరకు చిన్నపంచే మాత్రమే వుండి సాంబయ్య స్వామిలాగున్నాడు. అతనిది ముదురు చామన చాయ దేహం. తాత ముఖంలోను. మాటల్లోను ప్రేమనురాగాలు వుట్టిపడుతున్నవ్. నేను స్నానం చేసేవరకు అక్కడే వున్నాడు.

నేనతనికి ఒక మామిడి పండునిచ్చాను. తాత నన్ను " నీకు ఆకలిగా వుంది. ముందు నీవు తిను" అని అన్నాడు నేను తాతతో " తాత! మీరు నాకు అతిథులుకదా! ముందు మీరు తినాలి" అని అనగానే పండు తిన్నాడు. నేను కూడ తిన్నాను

నేను బ్యాగు సర్దుకుంటున్నాను. తాతపోయివస్తానని బయలు దేరినాడు. సముద్ర తీరంలో అంతా బయలే, కనుచూపు మెరలో ఎట్టిచాటులేదు. ఇటుచూసి అటు చూసినంతలోపే తాత కనిపించకుండ మాయమైపోయాడు. ఇది మీకు కట్టుకథలా కనిపిస్తున్నది. కదూ! కాని యిది సత్యమైనది, సత్యవంతుల సత్య సంకల్పాలను భగవంతుడు తీర్చిబ్రోస్తాడు. ఆ తాతే రాకుంటే నేను యిన్నివ్యయ ప్రయాసల కోర్చి చేసిన శ్రమంతా వృథా ప్రయాసే అయ్యేది. ఆ మరునాడు నేను తిరిగి ఇంటికి వచ్చేశాను.

మాతాజీ గ్రంథంలో చిప్పమహారాజ్ ఫోటో వేయటానికై నారాయణపేట వెళ్లి కుంట గంగారాంను కలిశాను. అతడు ఫోటో యిచ్చి "నీవు చేస్తున్న పని చాలా మంచిది" అని మెచ్చుకున్నాడు. దానగుణం అందరికి వుండదు. బీదలకే పెద్దమనస్సు వుంటుంది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వాళ్ళు శక్తికిమించిన దానం చేస్తారు. సునాయంగా 50,000 రూపాయాలు పోగైనాయి.

ప్రతి ఏకాదశి రోజున పూర్ణోపవాసం చేస్తున్నాను. ఏమి తీసుకోక నాల్గు గ్లాసుల నీళ్ళమీదే వుంటున్నాను. 12-8-2001 నాటికి 41 దినాలు దీక్షవ్రతాన్ని కొనసాగిస్తున్నాను. పొద్దంతా ఏదీతీసుకొనుట లేదు. దీక్ష నిష్ఠగా కొనసాగుతున్నది. దీక్షలు, వ్రతాలు వూరికే వచ్చిరావు. దీనికి ఆత్మబలం సరిపోదు గురుకృప కావాలి అమ్మ దయవల్లే నేను యీ చాతుర్మాస దీక్షలో అద్భుతంగా విజయం సాధించాను.

దీక్ష ఫలవంతమైంది తేది:-29-11-2001 నాటికి ముద్రణ పూర్తియై గ్రంధాలు మా యింటికి చేరుకున్నాయి. నేను కన్న నా అపురూప అక్షరబిడ్డ క్షేమంగ మాయిల్లు చేరుకున్నది. ఇంటిల్లిపాది ఆనంద సాగరంలో మునిగి తేలినాం. నా దీక్ష తేది:30-11-01 నాటికి ముగిసింది. అమ్మ ఆశ్రమం చేరుకొని దీక్ష విరమణ చేశాం. అమ్మ కార్తీక మాసంలోనే దీక్ష విరమణ చేసేది. ఈ శుభ దినాన అమ్మ ఆత్మ భక్తుడు శ్రీ హనుమంత రెడ్డిగారు పరిచయమైనాడు. అక్షర బిడ్డను కనే ప్రసవ వేదన యింతా అంతకాదు. ఇది అందరి కవి రచయితలకు అనుభవమే.

మాతాజీ గ్రంథావిష్కరణ :-

మాతాజీ గ్రంథావిష్కరణ తేది:-29-12-2001 దత్తజయంతి రోజున ఆశ్రమ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఆవిష్కరణవుత్సవానికి శ్రీ డా॥ నటేశ్వర శర్మగారు, డా॥ ఆశోక గణపతి శర్మగారు. నా బాల్య మిత్రుడు శ్రీ నర్సింహమూర్తిగారలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆశ్రమ కార్యదర్శి శ్రీ మార్కేండేయ అన్నగారి అధ్యక్షతన గౌరవ అధ్యక్షులు ముత్యపు ఆంజనేయుల సమక్షంలో శివానంద, విరజానంద, మోక్షానంద,మహేశానంద మున్నగు ఉద్ధండ యతీంద్రులు సభాసీనులు కాగ సభ ఘనంగా సాగింది.

మాయకులు యథార్థాన్ని వక్రంగా చిత్రించి లేని గొప్పను ఆపాదించుక చూస్తారు. చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. సత్యాన్ని కాదన్న వాళ్ళు దర్యోధనాదుల్లా మూర్ఖులవుతారు. కాలి కూలుతారు. ఈ దాసుడు చెప్పే మాటలను విశ్వసింతురుగాక, అమ్మ దుష్టులను శిక్షించి భక్తులను రక్షించుగాక. నర్సన్నను గూర్చి వ్రాయవద్దని ముందే కొందరు సూచించాడు. అమ్మ చెప్పి రాయించింది. తొలగించటం సాధ్యం కాదన్నాను.

నర్సన్న అమ్మ ఆత్మతనుజుడు :-

పుంజాల పెంటయ్యహైదరాబాదు గారు ముప్పదేండ్లనుండి అమ్మదర్శనంకై వస్తున్న

నిజభక్తుడు.అతడు నాతో "నర్సన్న అమ్మకు పరమ భక్తుడు అమ్మకు అపారమైన సేవ చేశాడు. అమ్మ స్నానానికి నీళ్ళు , ఆవుపాలు, అన్నీతానే స్వయంగా తెచ్చేవాడు. అమ్మయితన్ని నా కొడుకని చెప్పుకున్నది. అతనిపై వేసిన నిందలు నిజంకావు. అతన్ని లోకం తిన్నడని అంటున్నది. అతడు తిన్నడో, తినలేదో? నాకు తెలియదు. కొడుకుకు తినే అధికారం వుంటుంది. ఈ ఆశ్రమంలో తినని వాళ్ళు ఎవరున్నారు? నా కంతా తెలుసు" అని సత్యం చెప్పకొచ్చాడు. ఇతడు తటస్తుడు, పరమ భక్తుడున్నూ.

అమ్మే స్వయంగా తన కొడుకని చెప్పుకున్న ప్రియ శిష్యుడని, అమ్మకు అపారమైన సేవలు చేశాడనే గౌరవమే కాని అతనిపై నాకు అభిమానం కాని దురభిమానం కాని లేవు. పాపం అన్న గారిని ఆశ్రమం నుండి వెళ్ళగొట్టినారు. దీని పరిష్కారానికై నేను ఎందరెందరి భక్తులనుండి అన్నను గూర్చిన విషయాల్ని సేకరించాను.

నా బాధను గమనించిన శ్రీ హనుమంత రెడ్డిగారు నా వద్దకు వచ్చి " నీదేం తప్పులేదు సత్యమే రాశావు. చూశావా? సత్యవంతులకు ఎన్ని కష్టాలొస్తాయో?" అని ఆయన అంటున్నకొద్ది నాకు చచ్చినంత దు:ఖం ముంచుకొచ్చి పొంగిపోరలింది. అతడు యింత మాత్రానికే నీవు ఎంతో బాధ పదుతున్నావే. ఈ మూర్కులతో అమ్మ నలువదేండ్లనుండి ఎలా వేగింది? అందుకే అమ్మ పోతానని నాతో చెప్పినా యింకా కొన్నేండ్లు వుండమ్మా! అని అడగటానికి నాకు నోరురాలేదు". అని రెడ్డిగారు బాధతో అమ్మను బాధించిన విధానాన్ని చెప్పుకపోయారు.

రెడ్డిగారు వీళ్ళను గూర్చి చెప్పుతూ "వీళ్ళంతా అమ్మ చెప్పినట్లే చేస్తున్నామని అంటారు. వాళ్ళ అవసరాలకొద్దే అమ్మను వాడుకుంటారు. దిక్కరిస్తారు. వీళ్ళు చేసేదంత అమ్మమీది ప్రేమతో కాదు. వీళ్ళకు డబ్బు మీద, అధికారం మీద ప్రేమతో వీళ్ళంతా దురాక్రమణ చేసి అమ్మ నియమించిన రామనర్సయ్య గారిని బలవంతంగా అధ్యక్ష పదవికి సంతకం చేయించి లాక్కున్నారు. 1998లో ఈ కమీటిని అమ్మే నియమించింది. నేను వద్దన్నా నన్ను ఉపాధ్యక్ష పదవినిచ్చింది. "అని రెడ్డి గారు చెప్పుకొచ్చారు.

ఆవిష్కరణోత్సవానికి ఎట్టి ఆటంకాలు ఏర్పడకున్నా అయ్యో! అమ్మ స్థానంలో అమ్మ గ్రంథానికే యీదుస్థితి పట్టిందేనని నాకు బాధమాత్రం మిగిలి పోయింది.

సిద్ధిపేట బాల్‌రెడ్డి ఆవిష్కరణ తరువాత యీ వివాదం విని బాధపడి వాళ్ళకు కాలం ఎప్పుడు మూడుతుందో? మూడుతుంది అప్పటి వరకు యిలాగే జరుగుతుంది. ఇంత మంది

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వుసురు వూరికే పోతుందా? తప్పక తగులుతుంది" అని బాధతో అన్నాడు.

రెడ్డిగారితో నేను " అమ్మ నర్సన్నను కొడుకని అన్నదికదా! తింటే తప్పేమిటి? అతనికి అధికారం లేదా? "అని అన్నాను. రెడ్డిగారు నా మాటను ఖండిస్తూ తింటేకదా సమస్య నర్సన్న తిననేలేదు. తిన్నడంటే అమ్మ మాటను దిక్కరించిన వాళ్ళమవుతాం. అమ్మే తినలేదని అన్నాక, మనం ఆమాటే ఎత్తుకోవద్దు అని అంత దృఢంగా పలికినాడు.

రెడ్డిగారు అన్నను గూర్చి "అమ్మకు లెక్కలేనంత సేవ చేశాడు. ఎంత దూరమైనా లెక్కచేయక అమ్మకు పట్టినన్ని నీళ్ళుమోసినాడు. వీళ్ళంతా ఎన్నెన్ని బాధలు పడ్డారు. ఇప్పుడు వచ్చి యిసిరిన పిండిమీద గీతలు గీస్తున్నారు. కారాలు మిరియాలు నూరుతున్నారు.అప్పుడు వీళ్ళంతా ఎటుపోయినారు?"అని జరిగింది చెప్పకపోయాడు.

రెడ్డిగారు అన్నను గూర్చి "అమ్మ నర్సన్న బాధకే కాదనలేక ఆ అరకప్పు పాలను త్రాగింది. లేకుంటే అవికూడ తాగకపోయేది" అని అన్నమీద ఎంతటి ప్రేమ కలదో నాకు తెలియజేశాడు.

న్యావనంది సాయన్నతో అమ్మ నర్సన్నను గూర్చి " ఊరివాళ్ళతో ఎందుకురా నీకు గొడవ. వాళ్ళతో మంచిగా వుండు సఖ్యతగా మసులుకో అని అమ్మ హెచ్చరించిందన్నాడు. ఇతనికి అహం ఎక్కువ వూరివాళ్ళు వచ్చి తనను బ్రతిమాలాలని అతనికి వుండేదని కూడ అన్నాడు.

సాయన్న నాతో "నేను చెప్పినట్లు మసుకో లేకుంటే తాలాలు అమ్ముకోవలసి వస్తుంది. అని కూడ అమ్మ హెచ్చరించిందన్నాడు. అమ్మ మాటలను పెడచెవిన పెట్టేవాడు. ఇతనికి సాత్వీకం కన్న రాజసం ఎక్కువని కూడ అన్నాడు. అమ్మమాటలు వినని వాళ్ళు ఎందరో చేజేతుల కష్టాలు కొనితెచ్చుకున్నారు. నర్సన్నకు కూడ అంతే జరిగిందని అన్నాడు.

తూప్రాన్ రామాగౌడ్ నర్సన్నను గూర్చి అమ్మయిలా అన్నదని అన్నాడు "వీడు నేను చెప్పినా వింటలేడు. నేను పోయాక వీన్ని ఆశ్రమంలోకి రానీయరు"!అని అమ్మ చెప్పిందన్నాడు. రాజా గౌడుగారు మాతో నర్సన్న అమ్మడబ్బులు తిన్నాడని అందరంటున్నారు. ఆయన ఒక్కడే తిన్నాడా? అందరు అమ్మను అడిగిన వాళ్ళే! అందరూ తిన్నవాళ్ళే! అమ్మ అందరికి ఇచ్చింది. ఒక కరీంనగర్ భక్తునికి కూడ యింటి నిర్మాణ కొరకు అమ్మ డబ్బులు యిచ్చింది. నాకన్నీ తెలుసునని సవివరంగా తెలిపాడు.

భారతక్క సాత్వీక సత్యవంతురాలు అమ్మకు ఏండ్లకొద్ది సేవ చేసింది. మాతో ఆమె

నర్సన్న, అమ్మయిద్దరు చిన్నపిల్లల్లాగా దెబ్బలాడుకునేవారు. అమ్మ పాలుత్రాగకుంటే నర్సన్న కూడ తినక పస్తులుండేవాడు. ఒక రోజు దినమంతా వుపవాసం వున్నాడు. అమ్మ తినుమని కోప పడింది. మూడు రోజులు మాట్లాడుకోలేదు. నాకెంతో బాధేసి ఏడ్చినాను. అప్పుడు అమ్మ మా బాధను చూడలేక నర్సన్నతో మాట్లాడి,పాలు త్రాగింది. అమ్మకు పూర్ణోపవాసం వుండటమే యిష్టముండేది. నర్సన్న ప్రేమను కాదనలేక త్రాగింది. అవికూడ అరకప్పు పాలు మాత్రమే. యిలా అక్కగారు నాటి స్మృతులను తలచుకుంటూ యిప్పుడిలా అమ్మకు దూరం చేశారు. వాళ్ళకు మంచిది కాదని శాపనార్థాలు పెట్టింది.

దత్తపున్నమి రోజున రెడ్డిగారు నన్ను రామలింగం డాక్టర్ గారికి చూపుతూ " వీళ్ళూ యితనికి లెక్కలేనన్ని కష్టాలపాలుజేశారు. పాపం ఏడ్చినాడు, నేను ఓదార్చి శాంత పరిచాను". అని చెప్పగానే లింగంగారు "105 డీగ్రీల జ్వరంతో కూడ 3-00 గంటల రాత్రి లేచి అమ్మకు సేవచేసేవాడు. ఇలా ఎవరు చేయగలరు. అప్పుడు వీళ్ళంతా ఎక్కడున్నారు"? అని నర్సన్నకు జరిగిన అన్యాయాన్ని తలుచుకుంటూ బాధపడ్డాడు.

ధర్మక్క నర్సన్నను గూర్చి " నీవు మంచిగ బ్రతుకుతున్నావని ఊరివాళ్ళకు మంటగా వుందిరా! నేనున్నంత మట్టుకే నీవిక్కడే వుంటావు". అని అమ్మ చెప్పేదని అన్నది. అక్కగారు యింకా అమ్మదేశ్‌ముఖుల వద్ద వున్నప్పుడు వాళ్ళు అమ్మను బాగా చూసుకోవాలని నర్సన్న వాళ్ళకు రాత్రనక నీళ్ళు మోసేవాడు. ఏదంటే అది తీసుకపోయి యిచ్చేవాడు. అప్పుడు వీళ్ళంతా ఎక్కడున్నారు? ఇప్పుడు ఈగల్లా ముసురుకుంటున్నారు. లేని పోని నిందలు వేస్తున్నారు. వాళ్ళకు మంచిదికాదు" అని శాపనార్థాలు పెట్టింది. ఇందరి వుసురు వాళ్ళకు ఎప్పుడు తగులుతుందో?

మొదట్లో రామన్న పేట వకీల్ రాజాగౌడ్ నర్సన్నకు ఆశ్రమానికి ఊళ్ళోకి తిరగటం కష్టమవుతున్నదని బాధపడి ఒకపాత సైకిల్ బాగుచేయించి యిచ్చాడట, అన్న ఎంతకూ తీసుకోకుంటే అమ్మ "తోడ బుట్టిన వానిలా యింతగా బ్రతిమాలితే ఎందుకు వద్దంటావురా! ప్రేమతో ఇస్తున్నాడు తీసుకో" అని చెప్పి యిప్పించిందని గౌడుగారు చెప్పినాడు. అమ్మ ఒక సందర్భంలో నర్సన్నకు వీడు చదువురాని మూర్ఖుడు, వాడు చదువు వచ్చిన మూర్ఖుడు (అమ్మ ఉత్తరాధికారం ఇచ్చిన నర్సింహానంద) అని అన్నదని సారన్న అన్నాడు.

ముదక్‌పల్లి అనంతానంద స్వామి సాధు లక్షణాలుగల ఉత్తమ సాధువు స్వామి అమ్మ దర్శనంకై వెళ్ళి మంటపంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. కమ్మరి నర్సన్న వచ్చి యిక్కడ పడుకోరాదన్నాడు. లేచిపోమ్మని బలవంత పెట్ట సాగినాడు స్వామి నర్సన్నతో "మేం

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సాధువులం ఎక్కడ పడుకోవాలో మాకు బాగాతేలుసు మాకు అడ్డు తగుల తగదు "అని హితవు చెప్పాడు. అహం దెబ్బతిన్న నర్సన్న పూజారి 'లక్ష్మిని' పురమాయించి నన్ను వెళ్ళిపోమ్మని చెప్పించాడు. నేను ఆమెతో నీపని నీవు చూసుకో సాధువులను అంటే మంచిది కాదు అని మందలించాను వాళ్ళువూరుకున్నారని నాతో చెప్పినాడు.

స్వామి సాయంత్రం అమ్మ దర్శనానికై వెళ్ళినాడు అమ్మ నర్సన్నను ప్రత్యేకంగా పిలిపించి స్వామిని చూపుతూ, "ఈ స్వామిని ఎందుకు వెళ్ళగొట్టినావు? వెళ్ళగొట్టే అధికారం నీకెవరిచ్చారు. ఇంకోకసారి అలా చేయకు" అని మందలించిందని నాతో చెప్పుతూ అమ్మ మాకు వినిపించని, కనిపించనంత దూరంలో వున్నారు. అమ్మ సర్వజ్ఞులనేది నాకు అనుభవ పూర్వకంగా బోధపడింది. అని ఆనందంతో వివరించాడు. నా భక్తిని దృఢపరుచటానికే నాకీఘటనను ప్రాసాదించిందని కూడ చెప్పారు.

ఇలాంటి ఘటనలతో నర్సన్న ద్వార బాధపడి మనస్తాపం చెందిన వాళ్ళు చెప్పకోగా విన్నాను. మాతాజీ సాన్నిధ్యంలో ఏండ్లకొలది గడిపి అమ్మ కృపకు పాత్రుడైన అన్నగారు ఎందుకిలా చేసేవారో? స్వల్పంగ కొన్ని జారిగినా, అవి అంత తీవ్రమైనవికావు. ఎంతటి వారికైనా పూర్వసంస్కార బలంతో కొన్ని అవగుణాలు వుంటాయి. మనకని ప్రధానం కాదు. ఎదుటి వారిలో మంచి వారు మంచిని, చెడువారు చేడునే గ్రహిస్తారు. వీళ్ళు రెండో కోవకు చెందుతారు.

నర్సన్న అమ్మ మానస పుత్రుడే సుమా! అమ్మ అయిదు గురు శిష్యుల్లో అన్నగారు అమ్మకు ఆధ్యాత్మక తనూజుడు. అన్న గారికి అపచారం చేస్తే అమ్మకు అపచారం చేసినట్లే. తల్లిదండ్రి, గురుదేవుల స్వభావంతో సంభందం మనకుండదు. తండ్రిని తండిగా, తల్లిని తల్లిగా, గురువును గురువుగా ఎంచి సేవించటం మనధర్మం, అన్న గారిని అన్నగారిగానే మనం ప్రేమతో గౌరవించితీరాలి. ఈ ఐదు గురు మనకు పెద్దన్నయ్యలు సుమా! జగన్మాత శ్రీరామకృష్ణులతో " నీకొక బిడ్డను ప్రసాదిస్తానని రాఖాల్‌ను ఒడిలో పెట్టినపుడు వ్యకులత చెంది. నాకెందుకమ్మా!" అని అంటాడు. అపుడు మాత ఆశిషువు ఆద్యాత్మిక శిషువని అంటుంది. అమ్మే వ్యకులత లేక తానే స్వయంగా నర్సన్నను కొడుకని ప్రకటించింది ఎంతటి దన్యుడు!.

రెడ్డిగారు ఒకసారి మాతాజీతో "అమ్మా! మీకు పార్వతి సేవలు చేసిందని అంటారు నిజమేనా "అని అడిగినాడు. రెడి గారిని అమ్మ తేరిపారి చూసి నీకెవరు చెప్పారు." నా

చరిత్ర అందరి చరిత్ర లాంటిది కాదు రాచిడ్డా! నా చరిత్ర వేరుగా వున్నది" అనిఅన్నది. అమ్మ గంభీరంగా "నిజమే శంకరుడు పార్వతి వీరిద్దరు బాల రూపంలో వచ్చి నాకు సేవలు చేశారు" అని చెప్పకుంటూ అమ్మ మేడి చెట్టు క్రిందికి నడుచుకుంటూ వచ్చింది.

మాతాజీ రెడ్డిగారికి శ్రీవేంకటేశ్వరుని విగ్రహాన్నిచూపుతూ "అదిగో దేవుడక్కడున్నాడు." అని పలికింది. అతను "అమ్మా! దేవుడక్కడ వున్నాడా? (అమ్మను చూపుతూ) యిక్కడ వున్నాడా?" అని చమత్కరిస్తూ ,మళ్ళీ అమ్మా! సద్గురు సాకార దేవులైన మీరు నాముందు నిలిచి వుండగా అక్కడ ఏమున్నదమ్మా! శిలతప్ప" అని అమ్మే తన సర్వస్వమని ప్రకటించాడు.

అమ్మరెడ్డిగారితో "మాపూర్వీకులు యిలాగే చూపిదాటి పోయారు. మనం కూడ యిలాగే చూపి దాటి పోవాలి. నేనేగనుక దేవున్నని చాటుకుంటే నావెంట్రుకలను కూడ దక్కనీయక తునాతునకులు చేసి పీక్కుతినరు. "అని మాయకులతో కలిగే యిక్కట్లు గూర్చి చెప్పింది.

ఈ లోకం స్వార్థపరులది. అందినంత అందిపుచ్చుకోను ఎగబడుతారు. అందుకే మాయకుల ముందు మహనీయులు పిచ్చివాళ్ళుగాను, విచిత్రంగాను ప్రవర్తిస్తారు. అనేకులు అవధూతలై పూదండలో దారంలా దాగి వుండటానికే యిష్టపడుతారు. వీరినిజస్థితి పరమ భక్తులకు తప్ప ఎవరికి అర్థం కాదు.

మాతాజీ తాను సమాధి చెందిన తరువాత ఆశ్రమాభివృద్ధి జరిగే విధాన్ని గూర్చిన భవిష్యవాణిని రెడ్డిగారికి వినే భాగ్యాన్ని కలుగ జేసింది. "బిడ్డా! నేను సమాధి చెందినాక యీ ఆశ్రమం దుష్టుల దురాక్రమణలో చిక్కుబడి పోతుంది. నా దర్శనంకై వచ్చే నిజభక్తులకు తిండిదొరుకక యీ బావిలోని నీళ్ళుత్రాగిపో వలసి వస్తుంది. ఇలా కొంతకాలం జరిగినాక తరువాత తరువాత నెమ్మదిగా వీళ్ళందరు పారిపోతారు. అటు తరువాత సద్భక్తు లదే. ఇదే విషయం అమృతాపురం బాలన్నతో కూడ చెప్పింది.

మాతాజీ యింకా రెడ్డిగారితో "తిరుపతి కన్న పదిరేట్లు భక్తజనం నా సమధిని దర్శించుకుంటారు. తిరుపతి హుండీలో పడుతున్న దక్షిణ కన్న పదకొండు రేట్ల అధిక ఆదాయం సమ కూరుతుంది. నేను కల్పవృక్షాన్ని భక్తులు కోరిన కోరికలన్నింటిని తీర్చి బ్రోస్తాను" అని అమ్మ జరుగబోయే ఆశ్రమ పురోభివృద్ధిని గూర్చి వివరించింది. శిరిడీ సాయిబాబకూడ భక్తులతో జరుగబోయే వృద్ధిని గూర్చి చెప్పకున్నారు. అలా జరుగుతునే వున్నది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

రాజకీయ నాయకులిచ్చే డబ్బులుగాని, అధికారిక సహకారాన్ని గాని అమ్మ ఏనాడు స్వీకరించలేదని రెడ్డిగారేకాక ఎందరో నాకు చెప్పారు. ఎన్నికలలో ఓడిపోయిన తరువాత ఇందిరాగాంధి అమ్మ దర్శనంకై వచ్చింది. అమ్మే గేటు బయటికి వచ్చి "ప్రధానమంత్రివి అవుతావు" అని దీవించారు. అలాగే ప్రధానమంత్రి అయిన తరువాత "మీకు ఎట్టి సహాయం కావాలి" అని ఇందిరమ్మ ఒక లేఖను పంపించింది. మాతాజీ సేవకులతో " మనకే సహాయం అవసరంలేదు." ముందు ఆ లేఖను బయట పాడేయండి. రాజకీయ నాయకులు స్వార్థపరులు. వారి సహాయం స్వీకంచ తగదు." అని సాధక భక్తులను హెచ్చరించిందట. బాబా కూడ దుష్టుల నుండి డబ్బులను స్వీకరిచని సందర్భాలు అనేకం.

ఒకరోజు రెడ్డిగారు, నర్సన్న, యింకొక భక్తుడు అమ్మతో కలిసి భజనకై ఊరెళ్ళుతున్నాడు. వీళ్ళు ఆ వూరికి సమీపించగానే కోటగోడకూలింది. ఒక పెద్ద బండరాయి దొర్లుకుంటూ పిల్లవాడు ఆడుకుంటున్న దిక్కువస్తున్నది. అది గమనించిన మాతాజీ వేగంగా అక్కడికి చేరుకొని ఆ బండరాయిని గడ్డి పోచలా ఒక చేయితో ప్రక్కకు త్రోసేసింది. ఆ రాయి పది మంది బలాద్యులు లేపినా లేవనంత బరువైంది. ఈ ఘటనను చూసిన యింకొక భక్తుడు కళ్ళు తిరిగి స్పృహతప్పి అక్కడే పడిపోయాడు. అమ్మ అతన్ని స్పృహ నుండి లేపినా, వీళ్ళ వెంటరాలేక భయంతో వెనుదిరిగి పోయాడని రెడ్డిగారు చెప్పారు.

దివ్య ఘటనలను చూస్తే సామాన్యులు భరించలేరు. అట్టి శక్తి సద్భక్తులకే భగవంతుడు ప్రసాదిస్తాడు. అర్జునునినంతటి వానికే విశ్వరూపాన్ని చూడశక్యం కాలేదు. అదిసామాన్యమైనదా! రెడ్డిగారు, నర్సన్నలే కృతార్థులైనారు.

"అమ్మ నడుస్తూవుంటే మేం పరుగెత్తవలసి వచ్చేది. అమ్మ పాటపాడినా, చప్పట్లు కొట్టినా ఎంతో దూరాన వున్నవాళ్ళకు వినిపించేది. ఏమీ తినని అమ్మకు యీ శక్తి ఎక్కడి నుండి వస్తుందని అందరం ఆశ్చర్య పడేవాళ్ళం. అందరు యిలా అనుకుంటూవుంటే, నేను మాత్రం అమ్మ ఆదిశక్తి జగన్మాతేని లోలోన నవ్వుకునేవాన్ని" అని రెడ్డి గారు నాతో చెప్పుతూ పోయాడు.

రెడ్డిగారు అమ్మను తిరుపతి దర్శనం గూర్చి వేడుకోగానే తిరుపతి రహస్యాన్ని యిలా చెప్పిందట " లోకులందరు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరుని శివావిగ్రహాన్ని చూసి అతని మహత్తేనని భ్రమపడుతున్నారు. కాని అదికాదు ఆ విగ్రహం క్రింద ఒక తప:శాలియైన శిల్పి సమాధి వున్నది. అతని ఆత్మబలంతోనే జగమంతటి నుండి భక్తజనాలు తండోపతండాలుగా

తరలి వస్తున్నారు. కానుకలను కుమ్మరిస్తారు. అని అసలు రహస్యాన్ని లోకానికి తెలియజేసింది.

రెడ్డిగారు మాటల సందర్భంలో " మార్కండేయ అన్నగారు, వీరి కోడలు విజయక్క,బీదర్ కాశీనాథ్, మరాఠా రేణుకామాయి వీళ్ళంతా ఆధ్యాత్మికంగా మహోన్నతులని చెప్పిందన్నాడు.

రెడ్డిగారు తేది:-8-12-2003 దత్తపున్నమి రోజున సభలో ప్రసంగిస్తూ "మాతాజీ తాను యింతవరకు ఎవరి ముఖాలను చూసి ఎరుగనని మీరంతా నాకు తెల్లని మబ్బుల్లా ఆత్మస్వరూపంలోనే గోచరిస్తారని అన్నదని చెప్పాడు. రెడ్డి గారికి పూర్వజన్మ, యిప్పటిజన్మ, వచ్చే జన్మలగూర్చి కూడ అమ్మ చెప్పిందన్నాడు. ఈ ఆశ్రమం ఎవరో ఒకరిచ్చే డబ్బులతో నడువటంలేదు, అలా అనుకుంటే పారపాటే అవుతుంది. ఇది సద్భక్తులతోనే నడుస్తుంది. అమ్మతో ఇంతసాన్నిధ్యంగా ఉండే కొందరు డబ్బాశాకు తప్పలు చేస్తూ వుంటాడు. ఇంతచేసి ఏం లాభం ఇది ఆరోహణ కాదు నా అనుభవం.

చద్రం తమ్ముడు ఒకసారి నాతో "అమ్మ లీలలను చూపుతే బాగా ప్రశస్యం అయ్యేది" అని అన్నాడు. నేను అతనితో చూపటానికి యిది గారడి తమాషా అనుకుంటున్నావా? ఎందుకు చూపదు? చూపుతుంది కాని అది సద్భక్తులకే సొంతం. నీలాంటి నాలాంటి వాళ్ళకు చూపేవి కావు" అని హితవుపలికాను,అమ్మకే యీ పరిస్థితి వుంటే నాలాంటి సామాన్యుని పరిస్థితి యింకెలా గుండాలి, మాయకులు ఎలాగు నమ్మలేరు.

అమ్మ శిష్యురాలు ధర్మక్క :-

అమ్మ ప్రియ సేవిక ధర్మక్క వద్దకు తేది:-12-8-01 రోజున వెళ్ళినాను అక్కయ్య అమ్మ అనుభూతులను చెప్పుతూ " అమ్మ తల్లి మరణించిన తరువాత రోజూ సమాధి వద్దకు వెళ్ళివిలపించేదట. ఒక రోజు మాతాజీకి వాళ్ళ అమ్మకలలో కనిపించి సమాధిపైనున్న మట్టిని నీళ్ళలో కలుపుకొని త్రాగితే మంచిదన్నదట. అమ్మ అలాగే త్రాగిన నాటి నుండి అక్కడికి వెళ్ళటమే మరిచిందని అమ్మ చెప్పిందని నాతో చెప్పింది.

ఒకసారి తాడువాయికి ధర్మక్క అమ్మదర్శనంకై వెళ్ళింది. బస్సులు లేని రోజులవి. అక్కగారు లోలోన " ఎట్లాపోతామో ఏమో? అని మధన పడసాగింది. అక్కగారి అంతరంగాన్ని అమ్మగ్రహించి ఎందుకు బయపడుతవే నీకేంబయం లేదు. నా నామజపం జపిస్తు వెళ్ళు అని మూడక్షరాలనుచెప్పి పంపింది. అందరు క్షేమంగా కొండూరుకు చేరుకున్నారు. విచిత్రమేమిటంటే అందరూ ఆ మూడక్షరాలు మరిచిపోయినారు. అంటే ఆ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మంత్రం వాళ్ళు యింటికి చేరేవరకన్నమాట. దైవ కృత్యాలు విచిత్రంగా వుంటాయి.

అక్కగారు నిజామాబాద్ మాతాజీ ఆలయానికి వచ్చింది. అక్కడ భారతక్క , యింకొందరి భక్తులతో ప్రేమను పంచుకున్నాం. ధర్మక్కమాతో నేను తిరుపతికి పోయినాను లక్ష్మీ విగ్రహాన్ని కొనాలని ఓ షాపుముందు నిలబడ్డాను. ఆ షాపు యాజమాని నన్ను "నీవు శబరమ్మ శిష్యురాలివి కదా"! అని అన్నాడు. అతడు తమిల దేశస్తుడు. నా కసలే పరిచయం లేని వ్యక్తి. నేను మాతాజీ శిష్యురాలినని యితనికెలా తెలుసు? అని ఆలోచనలో పడిపోయి అమ్మనీకెలా తెలుసు? అని అడిగినాను. ఆయన ఆశ్చర్యకరంగా అమ్మనాకు తెలియదు. కాని నిన్ను చూస్తే నా కలా అనిపించింది. అని ఆయన వచ్చిరాని మాటలలో పలికినాడు. ఇది యింకా ఆశ్చర్యకరం.

అతడు తెలుగు యాసలో అమ్మను ఎంతగానో కొనియాడినాడు. నేనతనికి డబ్బులిచ్చినా తీసుకోలేదు. నేను చకితన్నైనాను. ఆ ఘటన నా మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. నేను యాత్రల నుండి తిరిగి వచ్చాక అమ్మతో జరిగిందంతా చెప్పుకున్నాను అమ్మనాతో మానవుల్లో కూడ దివ్యాత్ములు వుంటారు. ఆయన అంతర్ముఖంగా నిన్నెరిగి నీకామాటలు వినిపించాడు. అని అన్నదని ధర్మక్కమాతో చెప్పింది.

ఆ లక్ష్మీ విగ్రహాన్ని హారతి పల్లెంను, పంచపాలను యీ మూడింటిని అమ్మ సమాధి ప్రక్కనే లోపల వుంచారని ధర్మక్క చెప్పింది. అమ్మే సంకల్పించి ధర్మక్క ద్వార ఆ విగ్రహాన్ని తెప్పించుకున్నారేమో? ఎక్కడో వున్న తమిల భక్తుడేమిటి? అమ్మ అతనికి తెలియకున్న అమ్మను గూర్చి చెప్పటమేమిటి? ఇదంతా ధర్మక్క భక్తిని దృఢపరచటానికే. ఎప్పుడు ఎక్కడ ఎవరిని ఉద్ధరించాలో అప్పుడు అక్కడ జగద్గురువులు వుద్ధరించియే తీరుతారు.

ధర్మక్కతో పాటు బోరిగాం రామన్న కూడ మాతో ఆనందాన్ని పంచుకున్నాడు. రామన్న అమ్మ అనుభూతులను తలుచుకుంటూ నేను డిల్లీకి వెళ్ళినాను.

ఆ సాధువు నన్ను చూడగానే " ఓ శబరీ మాతాకా బేటా శబరీమాత చాలా మంచిది చాలా గొప్పది కూడాను. "అని మాతాజీని పొగడ సాగినాడు. నా కాశ్చర్యం వేసింది. ఆ స్వామి నాకు తీయని సిరాలాంటిది చేతిలోపెట్టినాడు. నా అల్లుడు బయట గేటువద్దే వున్నాడు. నేను తినక దాచబోయాను, కాని స్వామి అది యిక్కడే తిని పొమ్మని ఆదేశించాడు. నేను తినక తప్పింది కాదు. " అని చెప్పతూపోయాడు రామన్న.

నేను సామికి క్రొత్త. నేను అమ్మ శిష్యున్నే అని ఎలా చెప్పగాలిగాడు. యిదంతా నన్ను సంబ్రమాశ్చర్యాలకు గురిచేసిందని రామన్న చెప్పి ఆనందాన్ని మాకు కూడ పంచాడు.

సద్భక్తులకు జరిగే దైవలీలలు విచిత్రంగాను, లోకాతీతంగాను వుంటాయి. దాసగణు సుదూర ప్రాంతాలలో వున్న ఒక సాధువును కలుసుకోగానే "ఓ సాయిబాబా కాబేటా" అని అనలేదూ! ఇట్టి భాగ్యానికి నోచుకున్న రామన్న పుణ్యజీవి ధన్యజీవి.

మేం అయిదు వత్తుల హారతి సెమ్మెను తులభార కార్యక్రమానికి తీసుకపోయాం. ముద్దుగా వున్న ఆహరతి సెమ్మెను అమ్మ చూసి యిష్టపడి "దీనిని యిక్కబే వుండనీయండి" అని అన్నది. మేం "సరేనమ్మ" అని సేవికకు యిచ్చాం. అమ్మ సమాధికి పూజలు చేసి నిత్య ఆ పంచదీపారతితోనే హారతి యిస్తున్నారు. హారతి నిచూసిన ప్రతిసారి అమ్మజ్ఞాపకానికి వస్తుంది. అమ్మ నన్నాదేశించిన విధంగా దత్తపున్నమికి, గురుపున్నమికి, శ్రీరామ నవమికి నేను అమ్మ ఆశ్రమ, ఉత్సవంలో పాల్గొని అమ్మ సమాధిని దర్శించుకుంటూనే వున్నాను.

సాయంత్రం సభలో స్వాములు ప్రవచనాలు యిస్తున్నారు. సారన్న వచ్చి నాతో "వాళ్ళ మాటల్లో జీవముండదు. వాళ్ళమాటలు సొంత డబ్బా కొట్టుకున్నట్లుగా వుంటాయి. అమ్మను గూర్చి నీవు నాల్గు మాటలు మాట్లాడు" అని నన్ను సభావేదిక పైకి తీసుకెళ్ళి కూర్చోబెట్టినాడు.

నేను సభలకి సత్కారాలకి దూరంగా వుంటాను. అది నా నియమమం కూడాను. అమ్మే అన్నగారితో ఆజ్ఞాపించిందని శిరసావహించి వేదిక పై కూర్చున్నారు. అంతటి యతీంద్రుల మధ్యన కూర్చుండడానికి నేను యిబ్బంది పడ్డాను. వారి ముందు మాట్లాడటానికి భయపడ్డాను. సిగ్గుపడ్డాను కూడాను. నేను అమ్మను ప్రార్థించి అమ్మ శిష్యులకు ఉపదేశాలు ఎలా యిచ్చారో సోదాహరణంగా వివరించాను. నా ప్రవచనానికి భక్తులు బాగా స్పందించారు. శ్రీరెడ్డిగారి ప్రవచనం నాకన్న యింకాబాగున్నది. అటు తరువాత మూడు రోజులకే తొర్లికొండ ఆశ్రమములో సాధకుడు-సాధన విధాలు అనే అంశం పై ప్రవచించాను.చాలా బాగుందన్నారు.

మా ఇంటి పెరటిలో బొప్పాయి చెట్టు ఒక్కటి ఉందేది. దాని పండ్లన్ని పుచ్చుపట్టి తినటానికి వీలుకాకుండెది. పూజలందుకుంటూన్నారని మాకు విశ్వాసంకలుగుతుంది. ఆ చెట్టుకు మేలు చేకూర్చమ్మా!" అని దీనంగా వేడుకున్నాను.

మూడు రోజులు మాతాజీ పంచామృతం చెట్టుకు పోశాం. సర్వజ్ఞు లైస సద్గురు మాతకు అసాధ్యముంటుందా! ఇది మా భక్తికి పరీక్ష. నాలుగో రోజు పండును తెంపి కోసినాం. ఆనందం, ఆశ్చర్యకరం సద్గుడుడు కరుణించాడు. పండు ఏమాత్రం పాడుకాక బాగున్నది. అతి మధురంగా వున్నంది. చెట్టు రోగ బాధలు మటుమాయమైనాయి. ఈ ఘటన అనంతుని వద్ద కెకుతున్న బ్రాహ్మణుడు-మామిడి చెట్టు కథలా లేదూ!

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

బోత్ పంతులు :-

తేది:-18-8-04 మాతాజీ ప్రియ శిష్యుడు శ్రీ గంగాధర రావు బోత్ పంతులు భూసురుడే మా యింటికి నడిచి వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించి, దర్శన భాగ్యాన్ని కలుగజేశాడు. రావుగారు శిష్యకోటిలో ప్రముఖుడు. మేం భక్తి శ్రద్ధలతో పాదాభివందనం చేసి దక్షిణ తాంబూలం సమర్పించుకున్నాం. ఇంటి నిర్మాణం,మా యింటి వాతావారణం అన్నీప్రశస్తంగా వున్నాయని అన్నాడు. రావుగారికి ముఖ్యంగా యింటి శుభ్రత, ఇంటి అమరిక,

పూజామందిరంలో పూల అలంకారణ మందిర ప్రశాంతత ఎంతో నచ్చింది. అతనికెంతో ఆనందాన్ని కలిగించింది. మంజులమ్మ వోర్పుకు దైవ భక్తికి ముచ్చటపడి ఎంతో మెచ్చుకున్నాడు. ఏళ్ళ తరబడి ఆమె చేస్తున్న సేవకు ఫలితమిది. ఆమె భక్తితో కూడిన నిష్టాగరిష్టతకు పరమభక్తాగ్రేస భూసురుడే వచ్చి సర్టిఫికెట్ యిచ్చిపోయినాడు.

రావుగారు బయలుదేరుతూ మాట సందర్భంలో తానెలా అమ్మకు శిష్యుడయినాడో చెప్పుతూ శంకరా చార్యులు స్వయంగా మా యింటికే వచ్చి దీక్ష నిస్తానని అడిగినాడు. నేను అమ్మవద్ద దీక్ష తీసుకోకున్నా ధైర్యంగా ఆమహాశయునితో శ్రీ శబరీమాత వద్దే దీక్ష తీసుకున్నానని అమ్మను స్మరించి ప్రశ్నలన్నింటికి జవాబిచ్చాను. వారెంతో సంతోషించి నీవంటి శిష్యుడు లభించటం నీ గురుదేవుని భాగ్యమే భాగ్యంరా! అని ప్రేమతో ఆలింగనం చేసుకొని నన్నుదీవించాడు "అని నాతో చెప్పాడు.

ద్విజులకు శూద్రుల వద్ద దీక్ష తీసుకున తగదనే దురభిప్రాయమున్నది.స్త్రీలు దీక్షనిచ్చే యోగ్యులు కారనియు భూసురులు స్త్రీలవద్ద దీక్ష తీసుకోరాదని నిషేదమున్ను, ఈ కారణాల వల్ల కావచ్చును స్వామి అలా ప్రశ్నించి వుంటాడు.

రావుగారికి ముందు అమ్మభక్తురాలు నడుకుడ గంగక్క సాత్వీక సాధు బ్రహ్మచారిణి మా యింటికి వచ్చి మా ఆతిధ్యం స్వీకరించింది. చూట్టూ చెట్లు చేమలు మధ్య మనోహరమైన మా యిల్లును చూసి అక్కగారు ముగ్దులైనారు. ఆమే ముచ్చట పడి "ఇంత చక్కని ప్రశంత నిలయ ముండగా మీరు యింకే ఆశ్రమం పోనవసరంలేదు ఇది గృహస్థాశ్రమం., ఇంకేంకావాలి మీకు " అని మెచ్చుకున్నది. ఒకప్పుడు ఆశ్రమం కావాలని ఆరాటం వుండేదినాకు. అమ్మ నాకీ రూపంలో తీర్చిందన్నమాట.

తేది:26-12-2004 దత్త పున్నమి రోజున ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీరావుగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ రెండు దివ్యఘటనలను వినిపించాడు. నన్ను కూడ ప్రసంగించుమని వేదికపైకి ఆహ్వానించారు.

రావుగారు ప్రసంగిస్తూ నర్సింగరెడ్డి హెచ్.ఎం బోత్ గారు హేతువాది నాస్థికుడు మాతాజీ దర్శనభాగ్యంలో కొంత కాలీన్యం తగ్గి మెత్తబడిపోయాడు.

ఇతని కూతురుకు యిద్దరు సంతనం. తగనివ్యాధితో భాదపడుతున్నది. నీమ్స్ హైదరాబాదులోని వైద్యశాలలో రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసినా రోగం తగ్గకపోగా ముదిరింది. డాక్టర్లుల చేతులెత్తేశారు.

హైదరాబాదు నుండి కార్‌లో వస్తూ మార్గ మధ్యలో కూతురు కోరిక మేర అమ్మ ఆశ్రమం చేరుకున్నారు. రెడ్డగారు మాతాజీ పాదాలపై బడి కూతురు పసుపు కుంకుమలను రక్షించునుని ఆర్తితో వేడుకున్నాడు. కూతురును చేతుల మీద తెచ్చి అమ్మ ముందు పడుకోబెట్టినారు.

అమ్మ బాధతో " రామా! నీకు పిల్లలు గల యీతల్లే దొరికిందా? అంతాగా కావాలనుకుంటే నన్నే తీసుకపోరాదూ! ఆ పిల్లను రక్షించు అని అమ్మ ఆర్తితో వేడుకున్నది. అమ్మ మళ్లే " నీ కూతురు బ్రతికి తీరుతుంది. నీ బిడ్డ ప్రాణానికి నా ప్రాణంను ఫణంగా పెట్టినాను. యిక నీ బిడ్డకేం కాదు పోయిరండి" అని దీవించి అభయమిచ్చింది. అంతే అమ్మాయి క్రమంగా ఏమందులు లేకే కోలుకున్నది. ఇప్పటికి బ్రతికి సుఖంగా కాపురమున్నది" అని రావుగారు చెప్పారు.

1990 కామారెడ్డి పట్టణంలో అకిలాంధ్ర సాధుపరిషత్తు సభకు సాధు సంతులు తరలి వచ్చారు. పదుగురు ఘనాపాటి వేదపండితులు. అమ్మదర్శనంకై వచ్చారు. ఉద్దండబుధ పండితులను ఘనంగా సన్మానించింది. దక్షిణ తాంబులములనిచ్చి అమ్మ పాదాభివందనం చేసింది. అమ్మగారు వారికి మ్రొక్కుతూవుంటే రావుగారి మనస్సు చివుక్కుమన్నది. అమ్మంటే ఏమిటో వాళ్ళకు తెలిసిరావాలని రావుగారు వేదం నుండి ఏదైన ఒక విషయాన్ని రావుగారు చెప్పమన్నాడు. వాళ్ళు చక్కని ధారతో శ్లోకాలు పారాయణం చేసి వినిపించారు. రావుగారు దాని అర్థంకూడ చెప్పి పుణ్యం కట్టుకొమన్నాడు. వాళ్ళు అక్షర అక్షరానికి పద పదానికి చక్కని అర్థవివరణ యిచ్చారు.

రావుగారు ఆ వివరణతో తృప్తి పడక " అమ్మా! వాళ్ళు చెప్పింది మీకర్థమై వుంటుంది. కాని సామాన్యులమైన మాకు అర్థం కాకున్నది. దయతో వివరించమ్మా! అని వేడుకున్నాడు.

రావుగారితో అమ్మా! " వాళ్ళేమో బ్రహ్మవేత్తలు వాళ్ళముందునేనేం చెప్పగలను?" అని అన్నా వినక రావుగారు చెప్పమని పట్టుబట్టాడు.

వేదంలోని శ్లోకాల మూలాన్నేగాక పుట్టుపూర్వోత్తరాలను ఋషులు ఏవుద్ధేశంతో ఆ పదాన్ని వాడివున్నారో అమ్మ అద్భుతంగా వివరిస్తూవుంటే ఆ ఘన పండితుల హృదయాలు కరిగి కన్నీళ్ళుధారలై పారినాయట. అమ్మ శ్లోకాల అర్థవివరణ పూర్తియైనాక ఒక 80దేళ్ళ వృద్ధ బ్రాహ్మణుడు అమ్మ యిచ్చిన దక్షిణను తీసుకోక అమ్మ పాదాల చెంత వుంచి మ్రొక్కుతూ " అమ్మా! మేం అర్థవివరణ మాత్రమే చేయ గలిగాం కాని, లోపలి అంతరార్థన్ని చెప్పలేకపోయం. మీరిచ్చిన దక్షిణలకు మేం ఎంతమాత్రం మోగ్యులం కాదు". అని అమ్మ దివ్యత్వాన్ని వేనోళ్ళ ప్రశసించాడని రావుగారు చెప్పి ముగించాడు.

మాతాజీ వేదాల్లోని అర్థాన్ని సుభోధకంగా బోధించటం యిది రెండోసారి. సాయిబాబా యంతటి జగద్గురువులు ప్రస్తుత కాలంలో ఎవరు లభిస్తారని మధన పడుతున్న నాకు సాక్షాతు జగన్మాతనే లభింపజేశాడు సాయి.

మార్కండేయ, సారన్నగార్లు నా ప్రవచనం బాగున్నదని ప్రశంసించారు. రాత్రి కూడ సభలో ప్రసంగించమన్నారు. కాని నేను వీలుపడక తిరిగి ఆర్మూర్‌కు వచ్చేశాను. అందరికి తృప్తి కలిగినా, యిరోజు కూడ నాకు తృప్తి కలుగలేదు. ప్రవచనం గంగా ప్రవాహంలా సాగి భక్తులను దివ్యోన్మత్తులను చేసిననాడే నాకు తృప్తి. అట్టి భాగ్యాన్ని మాతాజీ ఎప్పుడు కలుగజేస్తుందో?

రావుగారు నాతో " కన్నడ కాశీనాధ్ అమ్మ ప్రియశిష్యుడు భక్తులతో కలిసి ప్రతి రెండవ శనివారం అమ్మ ఆశ్రమానికి వచ్చి భజన చేస్తారు. వచ్చిన ప్రతిసారి పదివేల రూపాయలు అమ్మకు దక్షిణ సమర్పణ చేస్తారు" అని చెప్పినాడు. శ్రీచరణ్‌దాస్ రెడ్డిగారి భార్య నదిలో కొట్టుకుపోతుంటే అమ్మే తెప్పలాగ వచ్చి ఒడ్డుకు చేర్చిందని రావుగారు చెప్పారు. రావుగారు మా యింటి ప్రశాంత వాతావరణానికి ముగ్దుడై ముచ్చట పడి గేటు దాటుతూ " ప్రశాంత నారాయణాశ్రమం నుండి నరడవిలోకి వచ్చి పడినట్లువున్నది". అని వాక్కానిస్తుపోయాడు. రణగొన ధ్వనుల సాంసారికుల మధ్యన గడుపటాన్ని మాతాజీ నరుల అడవిగా పిలిచేదని అన్నాడు.

పోతూపోతూ రావుగారు " భారత దేశంలో హైందవ సంస్కృతి రక్షింప బడుతున్నదని అంటే సాత్విక సద్గుణసంపన్నులైన మార్కండేయ వంశీయులైన పద్మశాలీలవల్లే. ఇతరులు చేస్తలేరని కాదు నావద్దేశ్యం మీ వాళ్ళలో నిస్వార్థంగా సేవ చేసేవారి సంఖ్య అధికం" అని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మా వంశాన్ని ప్రశంసించకుండ వుండలేక పోయినాడు.

శ్రీ సుబ్రమణ్య శర్మగారు :-

సద్బ్రాహ్మణులు. వీరు నా ఆత్మకథ ఆసాంతం చదివి ఎంతో సంతోషించారు. వారు నాతో "శూద్రుడని, బ్రహ్మణుడని ప్రధానం కాదు. సౌశీల్యంతోడి నడవడికే ప్రధానం" అని అన్నారు. నా ఆత్మకథ చదివాక వారికీ అభిప్రాయం ఏర్పడినట్లు నాకు తోచింది. నేను వారితో " భాగవతంలోని సప్తమ స్కందంలో వర్ణాశ్రమ ధర్మాలు మీరన్నమాటలే బలపరుస్తున్నాయి. అని అన్నాను. అయిదేళ్ళు కలిసి పని చేశామే కాని నేను నిన్ను గుర్తించనేలేదని అన్నాడు. ఇంత ఆత్మీయతతో మేమెన్నడు మాట్లాడుకోలేదు.

శ్రీ శర్మగారు మాతాజీని గూర్చి "నేను మాతాజీని గూర్చి విన్నదేకాని, ఇంతటి ప్రాభవమైన అద్భుత చరిత్ర అమ్మదని మీరు రచించిన మాతాజీ కరుణరసామృత గ్రంధం చదివిన తరువాత ఎన్నోనూతన విషయాలు నాకు తెలిసివచ్చాయి. నీ మూలంగా నాకెంతో మేలు జరిగింది". అని ప్రశంసించారు.

పుట్టుకతో వర్ణ మేర్పడదు . ఇది అంతరంగ సంస్కారం. బాహ్య వేషదారనతో సంభంధం ఉండదు. పూర్వ సంస్కార బలం వల్ల వారివారి గుణ స్వభావా లేర్పడుతాయి. వాటిని బట్టే నడుచు కుంటారు. నడవడికను బట్టే వర్ణమేర్పడుతుంది. నడవడి అంటే కుల మతాలకు కట్టుబడిన చాందస ఆచా రాలు కావు. ఇవి యమ నియమాలకు చెందిన విశ్వజనీయాలు. దీనిని సహజ నడవడిక అంటారు. వీటికి మార్పులుండవు. వీరు మతాలను గౌరవించినా కట్టుబడి వుండజాలరు. మనుషులను కోసి చక్రములను ఎలా చూడలేమో! అలాగే వర్ణములు కూడాను. వాల్మీకి వ్యాసాది ఋషి పుంగవు లందరు ఏ కులానికి చెందిన వారు? ఎవడు శూద్రుడు?

మన మేర్పరుచుకున్న యీ కుల జిడ్డే నీచమైంది. రాజులకు అత్యున్నత ధనవంతులకు కులాలేలేవు. చరిత్రను తిరగేసి చూడండి. ఉన్నదల్లా క్రింది వర్గాలకే, మాయకులు వీటిని పెంచి పోషించారు. మనజాతి యీ కుల జాడ్యం వల్లే నాశనమైపోయింది. మనిషిని మనిషిగా చూడని యీ కులమాతాలు మనకు వద్దు.

శ్రీకాశీనాద్ కన్నడకాక :-

2005 దత్తపున్నమి రోజున సభలో ప్రసంగిస్తూ మీరునాకు పూర్వజన్మలో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

తల్లిదండ్రులని అమ్మ అన్నది. నన్ను కాకా అని పిలిచింది. నాటినుండి నన్ను కాకా అనియే పిలువసాగింది. మళ్ళీ ఒకసారి అమ్మ వద్దకు వచ్చి అమ్మతో " అమ్మా! మేం కాళికామాత దర్శనార్థ కలకత్తాకు పోతున్నాం రైలు టికెట్టు కూడ తీసుకున్నాం. వెళ్ళేముందు మీ ఆశీస్సులకై మీ దర్శనార్థం వచ్చామని అమ్మతో చెపుకున్నాం. అమ్మ"అలాగా " అని మాయిద్దరిని ముందటి చిన్న ధ్యాన మందిరంలోకి పిలిచింది. ఆ చీకటి గదిలో అమ్మ మాతో నాలో కాళిదేవిని చూడలేక పోతున్నారామీరు. నన్ను సూటిగా చూడండి అని అమ్మ అన్నంతనే అమ్మ కాళికాదేవియై వెలుగొంద సాగింది. ఆ భయంకర రూపాన్ని చూడలేక భయంతో స్పృహ తప్పి క్రిందపడిపోయినాం. ఆమే స్పృహకు తెచ్చిపైకి లేపింది. ఆ దివ్య సుందర రూపం యిప్పటికీ కళ్ళలో కదలాడుతుందని యిక మేం కలకత్తాకు వెళ్ళలేదని చెప్పుకొచ్చాడు.

కాక ప్రసంగిస్తూ లాతుర్‌లోని నాగనాథం డాక్టర్‌గారు భార్యతో సఖ్యత లేక జీవితమే భారమై విసిగిపోయాడు. నా సలహా పై అతడు భార్య సమేతంగా అమ్మను దర్శించుకున్నాడు. అమ్మ అతని భార్యతో ప్రారబ్ధకర్మల వల్ల మీరిద్దరు భార్య భర్తలయ్యారు. ఇద్దరు ఓరిమితో ఒకరినొకరు ప్రేమతో సహచర్యచేయాలి. ఆమెతో మంచిగా వుంటామని చేతిలో చేయివేయించింది. వాళ్ళు అమ్మ దీవనలు పొందిన నాటినుండి దంపతులిరువురు ప్రేమతో అన్యోన్య జీవనం చేస్తున్నారు. వాళ్ళు గొడవేపడలేదు.

నెలరోజులు గడిచినాక డాక్టరుగారు అమ్మవద్దకు వచ్చి 71000 వేలరూపాయలు దక్షిణ సమర్పించుకున్నాడు. మాతాజీ "ఇవెందుకు నాకు మీరు ప్రేమగా వుంటేచాలు వద్దు"అని వారించింది. డాక్టర్‌గారు " అమ్మా! యివినా పదిరోజుల సంపాదనకాదు ఈ డబ్బులను మీరు అన్న దానంకై వినియోగిస్తున్నారు కదా! తీసుకోఅమ్మా! అని వేడుకొనియిచ్చాడని కాక చెప్పకచ్చాడు.

పుత్రుని కొరకు లక్షల రూపాయల ఖర్చుచేసినా కలుగని బీదర్ పద్మనాభంకు అమ్మ దీవెనలు పొందగానే అమ్మ ఫలాన్నిస్తూ నీకు కొడుకు పుడుతాడు. అరవింద్ అనే పేరు పెట్టుకోండి అని దీవించింది. అలాగే కొడుకు పుట్టినాడు. ఆ కుమారునికి అరంవిందన్ అని పేరు పెట్టినారని కాక చెప్పినాడు. చివరగా అమ్మచే చూపబడిన యింకెన్నో అద్భుత ఘటనలున్నాయి. "అమెరికాలోను, లండన్‌లోను, ఢిల్లిలోను యిలా ప్రపంచమంతటను లెక్కకుమించిన అద్భుతఘటనలెన్నో జరుగుతునేవున్నాయి. వీటిని చెప్పుతూ పోతుంటే ఎన్ని దినాలైనా తరుగవు" అని ముగించాడుకాక.

తేది:07-06-2006 అమృత పురంలో మాతాజీ షష్టిపూర్తి శత సహస్రగాయత్రీ, షష్టాత్మక హోమ గుండ ముల మహాయజ్ఞ పుత్సవానికి మేం పోయాం. ఇక్కడ శ్రీ నర్సింహారెడ్డి ఆదిలాబాద్ గారిని కలుసుకున్నాను. నేనిచ్చిన అమ్మసచరిత్రను ఆసాంతం చదివానని నీరచన చాలా బాగుందని రెడ్డిగారు ప్రశంసించారు. వీరు ఆధ్యాత్మికంగాను, సాహిత్యపరంగాను నిశిత పరిశీలకులు. పనే దైవంగా భావించే నిగర్వి. వీరు నాకున్న సాహిత్యపరంగా కొన్ని లోపలను గుర్తుచేసి సవరించుకోమన్నాడు. నేను వీరితో నిజమే నేను సామాన్య కుటుంబం నుండి వచ్చినవాన్ని ఎదో స్వయం కృషితో వ్రాసిందేకాని సహజత్వం లేనివాన్ని . లోపాలువుంటే వుడవచ్చును. తన వీపుతనకు కనిపించదుకదా! సరిదిద్దుకుంటాను మీలాంటి పెద్దల సలహాలు అమూల్యమైనవి" అని వాస్తంఒప్పుకున్నాను. వారు సంతోషించి. "తప్పనుతప్పని ఒప్పుకొనేవారు చాలా అరుదు. ఇది చాలా గొప్పగుణం. మిమ్మల్ని చూస్తేనే తెలుస్తున్నది" అని అన్నారు. రెడ్డిగారిని భక్త సమేతంగా ఒకసారి మా యింటికి వచ్చి మమ్ము ఆనందింప జేయుమని ప్రార్థించాను. వస్తానని మాటచ్చి వచ్చాడు.

తేది:27-03-2007 శ్రీరామ నవమి సందర్భంలో ఆదిలాబాద్ భక్తులు మా యింటికి వచ్చారు. నేను సమాధిమందిరంలో ఎక్కువ సేపుగడిపాను.

జూన్ 2007 లో మాతాజీ భక్తుడు, ఉత్తను బ్రాహ్మనోత్తముడు భీంరావుగారు నిష్టాగరిష్టుడు మా యింటికి వచ్చి మిత్రులైనారు. వారి నుండి నేనెన్నో విషయాలు తెలుసుకున్నాను. వీరిని అమ్మమా యింటికి పంపినారు. వీరు మా గృహాన్ని రెండవ తాడుయిగా నొనియాడాడు. వీరు అమ్మ భక్తుడు గన్నారం శ్రీనివాస్ రెడ్డి జి॥ నిజామాబాద్ గారి గూర్చియిలా చెప్పారు. రెడ్డి గారికి తగని వ్యాధితో బాధపడుతూ నీమ్స్ హాస్పిటాల్‌లో చేరినాడు. వాళ్ళు చేయవలసింది చేసి ఇతను (5) ఐదేళ్ళకన్న ఎక్కువ దినాలు బ్రతుకడని పంపించి వేశారు. రెడ్డిగారు మాతాజీ వద్ద మొర చెప్పకోగా" నీకెవరు చెప్పారు. ఐదు ప్రక్కకు ఒక సున్నాపెట్టుకో నీవింకా ఏబదేళ్ళు బ్రతకాల్సి ఉన్నదని దీవించిదట.ఇప్పుడు ఆయనకు చెప్పి 30 దేళ్ళు అయినాయి. ఇంకో ఇరుదేళ్ళు నిక్షేపంగ ఉంటానంటాడట. అతని భార్యకు తలలో శబ్దాలు వినపడ వని దీవించిందట. నాటినుండి అవి వినపడక హాయిగా ఉందట. ఏళ్ళకొద్ది మాతాజీ సేవజేసిన బ్రహ్మన్న దత్తపున్నమి రోజున (2007) బ్రహ్మైక్యం చెందారు.

ఆధ్యాత్మిక విజాన యాత్రాలు

శిరిడీ మొదటి దర్శనం :-

1989 లో శిరిడీ సాయిబాబ సచరిత్ర పారాయణంతో నాదిశ తిరిగి దశ మారింది. నా భావ దారిద్ర్యం పారిపోయింది. బాబా నా హృదయంలో నిలిచిపోయాడు. సాయియే నాకు సర్వస్వమయినాడు. వేసవి సెలవుల్లో బాబాదర్శనంకై వెళ్ళి అక్కడే 18 రోజులు గడిపివచ్చాను. అక్కడే జానకీరాం కరీంనగర్ గారు పరిచయమైనాడు. సంస్థాన్ పూజారి ముకుంద్ కాప్రేనాకు సన్నిహిత మిత్రుడైనాడు. వీరిద్దరి పరిచయం నాకెంతో మేలు జరిగింది.

సద్గురున్ని ఎంచుకోలేక సాయిబాబ ప్రసాధించిన వారినే సద్గురునిగా స్వీకరిస్తానని గంపెడాశతో యిక్కడికి వచ్చాను. సాయి స్మరణలో లీనమై వున్ననాకు నా ఆధ్యాత్మిక నావకు చుక్కాని అయింది. నాకు గురువంటే ఎవరో తెలిపి సద్గురుని సన్నిధికి చేర్చింది.

అన్నమెలా గుంటే మనస్సులా గుంటుందని వూరికే అనలేదు. పూర్ణ సాత్వీకం నన్నావరించింది. నేను యింటికి వచ్చాకే దీని మహత్తు అర్ధమయింది. కాప్రేగారి చర్మవ్యాధి నయంకావాలని, ఆయన రోగాన్ని నాకి వ్వుమని సాయిబాబాను వేడుకున్నాను. నాదిజాలి గుండె. ఎక్కడ దీనులు కనిపించినా నా హృదయం ద్రవించి అప్రయత్నంగా వారికి మంచి జరుపుమని భగవంతున్ని వేడుకుంటాను.

1992 నుండి ఈ మట్టి పాత్రలో తినటం చూసి నారక్త సంభందీకులే నున్ను చాటు మాటుగా ఎన్నో విధాలుగా విమర్శించినారు. ఒక స్వామినాతో "మట్టిపాత్రలో గృహస్థులు తినగూడదు. ఇది సాధువులకే తగుతుంది. కోరి కష్టాలు కొని తెచ్చుకోకు" అని ఈర్యతో హెచ్చరించాడు. నేనేదో నేరంచేసిన వానిగా ఎందరో నన్ను నిందించారు.

1992లో పాదరక్షలను ఈ శిరిడీ యాత్ర నుండే విసర్జించాను. పాదరక్షలను వదలి యాత్రలు చేయాలనే పెద్దల మాట మీద అట్లే విడిచి వెళ్ళినాను. వచ్చిన తరువాత బ్రహ్మచర్య దీక్షలో పాదరక్షలను విసర్జించాలని తెలుసుకొని అలాగే కొనసాగించాను. ఎండాకాలం చెప్పలు లేకుండా నడవటం కష్టమే కాని నాకది అలవాటైపోయింది. వర్షాకాలం వానలు అతిగా కురుస్తె కాళ్ళు చెడుతాయి. అయినా అంత యిబ్బందేమి కాదు. చలికాలం బాగా సొఖ్యం. దీనికి కూడ లోకం విమర్శించింది. లోకంతీరే అంత కదా! దీనిని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

గూర్చి పట్టించుకోలేదు. కాని చిన్నామె మంజులమ్మకు తలపై తీవ్ర గాయమైన నాటినుండి యిప్పడు 2006 జూన్ నెలనుండి చెప్పలు తొడిగి నడుస్తున్నాను.

రాజస్థానియాత్ర :-

పాండురంగ శాస్త్రి స్వాధ్యాయ వారి సౌజన్యంతో తేది:4-4-1989 సాయంకాలం నిజామాబాద్ నుండి ప్రత్యేక బోగిలోమా రైలు ప్రయాణం సాగింది. మేమంతా తెల్లవారే సరికే 'అకోలా' చేరుకున్నాం. రైలు మధప్రదేశ్ దిక్కుగా దూసుకపోతున్నది. ఎటు చూసినా కొండలు లేని సమతల మైదానాలు. చెట్లు చేమలతో ఆ ప్రదేశమంతా రమనీయంగా వున్నది. ఇలా రెండు గంటలు ప్రయ్యణించిన రైలు దట్టమైన అభయారణ్యములున్న వింధ్యాపర్వత సానువుల గుండ పరుగిడుతునే వున్నది.

ప్రజలు మైకా అబ్రక ఖనిజాన్ని పోగుచేసుక బ్రతుకుతారు. స్లాపులకు పైకప్పగా నాపరాళ్ళను పరుస్తారు. ఆ రోజు 'బాద్' లో గడిపి తెల్లవారి బస్సులో 60కిలో మీటర్లు ప్రయాణించి 'బద్దు' గ్రామం చేరుకున్నాం. మాకు యూ.పి.యస్. పాఠశాలలో వసతి కల్పించారు. ఈ పాఠశాలకు చక్కని గదులు ఉండి సువిశాల స్థలం ఉన్నది. విద్యార్థుల సంఖ్య తక్కువ క్రమ శిక్షణ బాగున్నది. 8 తరగతులు 5గురు ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రజలకు కులాల పట్టింపులు అధికం. మేం ఏర్పాటు చేసిన భక్త సభలకు భక్తులు కులాల వారిగా విడిపోయి కూర్చున్నారు. కుమ్మరి కులాన్ని కూడ అంటరాని వాళ్ళుగా చూస్తారు.

మేం ఒక కుమ్మరి ప్రభుత్వ ఉద్యోగిని త్రాగటానికి నీళ్ళివ్వమన్నాం. అతడు నీళ్ళివ్వలేక జంకినాడు. నేనతనితో " ప్రభుత్వ ఉద్యోగివి నీ పరిస్థితి ఇలాగుంటే సామాన్యుల సంగతి ఇంకేలా ఉండాలి?" అని ప్రశ్నించాను. అతడు భయపడుతు నాతో ఇక్కడి పరిస్థితులు మీకు తెలియదు. మీరు పోయాక మమ్మల్ని సాధించుక తింటారు. అందుకే మీకు నీళ్ళివ్వ లేక పోయానని అటూ ఇటూ చూశాడు.

ఇక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలించిన నేను పాఠశాలలో ఉన్న ఉ పాధ్యాయులతో "సమాజంలో ఇంత ఘోరమైన పరిస్థితులువున్నా , మీ గ్రామాలన్నీ ఎంతో ప్రశాంతంగా వున్నాయి. వాళ్ళను యింతగా పీడిస్తే మీతో విసిగిపోయి స్వేచ్ఛనిచ్చే యితర మతాల్లోకి తరలి పోరా! పీడించిన యీ మత దురహంకారులే యింత మంది తురకలయ్యారు. అంతమంది క్రిష్టియనులయ్యారు" అని గగ్గోలు చేస్తారు. రక్తపాతం

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సృష్టిస్తారు . మా దక్షిణాదిలో యిలాగే జరిగింది. ఇప్పుడు పట్టింపులు కొంతవరకు తగ్గినాయి.బడుగులు తెగించి పోరాడి సాధించుకున్నదేకాని ప్రేమతో యిచ్చింది కాదు. ఇలాగే కొనసాగితే యిక్కడ కూడ పోరాటం వచ్చి తీరుతుంది. అని అక్కడి వున్నతవర్గ ఉపాధ్యాయులతో వున్నమాటే చెప్పాను. వాళ్ళు నిజాన్ని ఒప్పుకుంటూ "ఇక్కడి వ్యవస్థ అంతా యిలాగే వున్నది. ఒకరిద్దరు చేసేది కాదుకదా! అని అశక్తతను వ్యక్తం చేశారు.

రాజస్థాని ప్రజలు శాంతి కాముకులు. స్త్రీల వేషధారణ 'లంబాడ' స్త్రీలాగుంటుంది. గిరిజన లంబడాలు రాజస్థానం నుండి వలస వచ్చిన వారేనట. పర పురుషులను చూడరు. కొంగుముసుగేస్తారు. ఎవరినైన చూడాలని అనుకుంటే కొంగును బొటన వ్రేలు చూపుడు వ్రేళ్ళను చిత్రంగా చుట్టి ఒక్కకంటితో చూస్తారు.

సరియైన రోడ్లులేవు. ప్రాజెక్టులు లేవు. మెట్ట పంటలు అవికూడ సరిగా పండవు. త్రాగునీటికై ఎంతో ప్రయాస పడుతారు. బావుల క్రిందే మొక్కజొన్న, జొన్న పంటలను పండిస్తారు. ఊరికొక టి.వి. వుండటమేంతో గొప్ప. రేడియోలే వాళ్ళ వినోదవస్తువు. ఆర్థిక లేమి గల వాళ్ళేకాని అల్పగుణం గలవాళ్ళుకారు. దొంగతనాలు లేవు. మేమున్న వారం రోజుల్లో యీర్ష్యాసుయలతో కొట్టుక చావడాలు, తిట్టుకోవడాలు ఎక్కడా కనిపించలేదు. ప్రజలు సత్యవంతులు, సాధుశీలురు. ప్రేమ మూర్తులనే ఒక ఘటనను చెప్పతాను.

భూతదయ :-

భూత దయను గూర్చి గ్రంధాల్లో చదువటం, సభల్లో వినటమేకాని ఎవరూ అనుభవ పూర్వకంగా మనం చూసిన వాళ్ళం వుండం. జ్ఞానంవిజ్ఞానాలకు భూమి ఆకాశానికి ఉన్నంత తేడా వుంటుంది. నేను ఎన్నో రాష్ట్రాలను తిరిగి చూసినాను. జీవకారుణ్యాన్ని యింతటి అనుభవపూర్వకంగా చూసి ఎరుగను. వీరి ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే అయినా జీవుల యెడల వారికున్న కారుణ్యం అమోఘం, అద్భుతం. వారి చుట్టూవున్న జీవులను కన్నబిడ్డల్లా చూసుకుంటారు. కంటికి రెప్పలా కాపాడుతారు.

అది ఎండాకాలం. మేమంతా 'బద్దు'లో ఒకరింటికి పోయాం. ఓస్త్రీమూర్తి గేదెకు ఉడక బెట్టిన పత్తిగింజలను అన్నం పట్టినట్లుగా దగ్గరుండి మరీ వడ్డిస్తున్నది. ఆగేదెకు ఎముకలు కనిపించక చూడ ముచ్చటగా వుంది. దానికి స్నానం చేయిస్తున్నది. నేను ముచ్చట పడి ఆమెతో "ఇది పాలిస్తుందా?" అని అడిగాను ఆమె లేదన్నది. నేను "ఈపత్తి గింజలను ఎక్కడి నుండి తెస్తారు." అని అడిగాను. ఆమె "గ్రామానికి ముప్పది కీ.మీ. దురానవున్న జిల్లా కేంద్రంనుండి

తెచ్చాము" అని అన్నది. నాకాశ్చర్యం వేసింది.

మన దక్షిణాదిలో గేదెపాలిస్తేనే తవుడో యింకేదోపోస్తాం అప్రేమ గేదెమీద కాదు. అదిచ్చే పాలమీద. పాలివ్వటం మానిన ఆ క్షణం నుండే అన్నింటిని మానివేసి నిర్లక్ష్యంగా ఓమూలన త్రోసేస్తాం. ఇక్కడి మూగ జీవాలు ఎంతటి పాపం చేసుక పుట్టినాయో! వీటి జీవితాలు నరకప్రాయంకాదా ! వీటిని తలుచుకొంటేనే నాకు బాధేసింది. ఎదుటి వారి ఆకలి తీర్చలన్నా, అవసరాలు తీర్చి దు:ఖం దూరం చేయాలన్నా 'మని' (డబ్బు) ప్రధానం కాదు, మంచి మనస్సు కావాలి. మన మంతా మనిషిని మనిషిగా చూడలేని మాయకులం. ఇక జంతు జాలాన్నిఏంచూస్తాం?

రాజస్థాని మూగ జీవాలన్నీ ఎంతటి పుణ్యం చేసుకపుట్టినాయో! నెమల్ల సమూహాలు, పావురాల గుంపులు వారిండ్ల వాకిల్లలోను, లోగిల్లలోను స్వేచ్ఛగా తిరుగాడుతాయి. పశుపక్ష్యాదులన్నీ వాళ్ళ చుట్టూ అదరక బెదరకు ఆడుకుంటూ ఆహారం ఏరుక తింటాయి. ఎవరేమనరని ఆమూగ జీవాలకు అంతగా విశ్వాసం. మనమో! లోపల బయట రాక్షస ప్రవృత్తితో కుతకుత కాలిపోతాం అవి మన క్రూర అంతరాంగాన్ని అంతర్ముఖంగా ఎరింగి బెదిరి దూరంగా పారిపోతాయి. ఇక్కడి ప్రేమ మూర్తులు పస్తులున్నా వీటికై దాన్యాన్ని దాచి నిత్య నైవేద్యంగా పెడుతారు. దీన్ని అంటారు అతిథిభోజనమని, ఇది అనంత కోటి ఫలాన్నిస్తుంది.

రాజస్థాని కొన్నిప్రాంతంలలో పాలను అమ్ముకోవటమంటే తల్లిని అమ్ముకున్నంతగా బాధ పడుతారని చెప్పారు. బబాన గ్రామంలో ఒక పుణ్యాత్ముడు కుక్కల కొరకు యింటింటికి తిరిగి రొట్టెలడిగి పదిపన్నెండు కుక్కలకు తినిపిస్తున్నాడు. ఆయనకు ఎంతటి సహనం , ఎంతటి సౌజన్యం మనమైతే కుక్కలెక్కువైతే మందోమాకో పెట్టి చంపుతాం. ఇది చూసి నేను చలించిపోయాను. వారి ప్రేమను ఏమని వర్ణించను. మన వాళ్ళైతే మూగ జీవులకు దక్కనీయకుండ బిచ్చగాల్లే తన్నుక పోతారు. మేం బబాన, బద్దు, బాద్,సునేద గ్రామాల్లో వారం రోజులు ప్రేమ మూర్తుల మధ్య గడిపి,చూడదగిన ప్రదేశాలు చూచుటకై బయలు దేరినాం, చిత్తోడ్‌గడ్ నుండి యాత్ర మొదలిడినాం. రాజులున్నట్లు తలపించే ఆకోట చాల అందమైనది.

ఉదయ్‌పూర్‌లో దాదాగారు " నేనంటే ఎవరు? బుద్ధి అంటే ఏమిటి వీటిపై గొప్ప ప్రవచనమిచ్చాడు. నేను చేపట్టిన 7 దినాల నిరాహార మౌన దీక్షలను దాదాగారి దర్శనం అయ్యాక విరమణ చేశాను. తేది:- 15-4-89న మేం ఏకలింగ దేవలయాన్ని

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

దర్శించుకున్నాం.

ఏకలింగుడని అంటారు. శివునికి నాల్గు ముఖాలు వున్నాయి. మందిరం చుట్టూర కామ శిల్పాలు వున్నాయి. ఇక్కడ గుజరాతి స్త్రీ, యాత్రీకులు భక్తి పారవశ్యమున నృత్యం చేస్తూ పాటపాడినారు. కృష్ణ మందిరంలో వెండి, బంగారం యిసుర్రాయిలు వున్నాయి.

యాత్రలు చేస్తూ చివరకు మేం జైపూర్ చేరుకున్నాం. దేవాలయాలన్నీ పాలరాతివే. శిల్పాలు అద్భుతంగా వున్నాయి కాని కళలేదు. ఇక్కడి నుండే పాలరాతి విగ్రహాలు దేశమంతటికి సరఫరా అవుతాయి. ఇక్కడి నీళ్ళు ఆదోరకంగా వుంటాయి. అందుకే వాళ్ళు 15 రోజుల కొకసారి స్నానం చేస్తారు. మేం 'థార్' ఎడారిలోని కొన్నిప్రాంతాలను చూశాం. ఈయాత్ర నా జీవన దృక్పథాన్నే మార్చివేసింది. నాటి నుండి మాయింట నిత్యం అతిథికి బయట అన్నమిడిన తరువాతే తింటున్నాం. ఈ విధంగా 15 దినాలుగా రాజస్థానిలో యాత్రలు చేసి 20-4-89న అర్గుల గ్రామానికి వంగ నారాయణ, భూమయ్య నేను చేరుకున్నాం.

ఉత్తరదేశ యాత్రలు :-

సుదీర్ఘకాలం తరువాత శ్రీ వెంకట రెడ్డి గారి ప్రోద్బలంతో తేది:-11-7-1996 నుండి తేది:- 28-7-1996 వరకు ఉత్తర దేశ యాత్రలకూ బయలు దేరినాం.

తల్లిదండ్రు లుండగా పిండప్రధానం చేయరావని కొందరు తల్లిగాని తండ్రిగాని చనిపోయినవారు ఒకరికి చేయవచ్చని యింకొందరు అన్నారు. పూజరి మాత్రం చేయవచ్చని మాతో చేయించాడు. ఇది మోసమో, సత్యమో మాయిద్దరికి తెలియదు కాని, యింటికి వచ్చినాక నెల తిరుగకయే యిటు మాతండ్రి అటు రెడ్డిగారి తల్లి మరణించారు.

గయా నుండి బుద్ధగయాకు చేరుకున్నాం. ఇక్కడే గౌతమ బుద్ధుడు పన్నెండేళ్ళు తపస్సు చేశాడు. అదే స్థలంలో యిప్పటికి రావి చెట్టువున్నది. చెట్టుకు ప్రక్కనే బుద్ధుని మందిరం వున్నది. ఈ చెట్టుకింద నేను కొద్దిసేపు ధ్యానం చేసుకున్నాను.

'గయా' ప్రాంతమంతా అచ్చం మా తెలంగాణమును పోలివున్నది. తాటి,యీత చెట్లకు కల్లుగీయటం, గొబ్బల్లో కల్లు అమ్మటం ఒక్కటేమిటి వాళ్ళ అలవాట్లుగాని,మనుషులు గాని అచ్చంగా మాలాగే వున్నారు.బీహారులోను, బెంగాల్‌లోను భాషతో కొద్దిగా ఇబ్బంది పడినాం.

కాశీలో 1966లో మనవాళ్ళే నిర్మించిన ఆంధ్రాశ్రమంలో గదిని అద్దెకు తీసుకున్నాం. దినంకు 12 రూ॥లు సుమారుగా 200ల గదులున్నాయి, రాత్రి కాశీ

విశ్వేశ్వరున్ని తలుచుకుంటూ నిద్రపోయాను. ఆదికామ అంతానికి సంభందించిన ఒక కలవచ్చింది.

తేది:-20-7-96 రోజున ప్రయణమై సాయంత్రానికి ఆయోధ్యకు చేరుకున్నాం. కూల్చిన బాబ్రిమసీదు స్థలంలో రాముని శిలా విగ్రహాన్ని వుంచి పూజలు చేస్తున్నారు. ఆ డేరాను వందలాది పోలీసులు కాపలా కాస్తున్నారు.

అయోధ్య అంతా పెద్దపెద్ద గుళ్ళుగోపురాలమయం. అంత అందమైన చక్కని గుళ్లలో దేవత విగ్రహాలు లేక నిరాధరణకు గురియై కుక్కలు,పందులు, నివాసముంటున్నాయి. లెక్కకు మించిన యిన్ని అందమైన గుళ్ళను వదలి మరొక రాజకీయ రామ మందిరాన్ని నిర్మిస్తారట. వాళ్ళకు ప్రేమ రాముని మీదకాదు. రాజ్యాధికారం మీద. మతం పేర ఎందరిని బలిగొనలేదూ! ఎన్నెన్ని ఆగడాలు చేయలేదూ! మతం సంకుచితమైనది.యిరుకైనది. ఆధ్యాత్మిక భావజాలం విశ్వజనీనమైనది.హద్దులు లేనిది అనంతమైనది. వందేళ్ళ పాటు మతాలన్నింటిని నిషేదిస్తే యీ దేశం బాగుపడదూ!

ఆ బ్రాహ్మణుడు మమ్మల్ని మోసగించాడని తెలిసింది. బీహారులోను, ఉత్తర ప్రదేశ్‌లోను వున్నత వర్గాలవారి దోపిడి అత్యధికం. విప్రుల దోపిడి మరీ అధికం. దేవస్థానాల్లోని ఆదాయాన్నంతా వాళ్ళే కొల్లగొడుతారు. అందుకే దేవస్థాల్లో వసతులుండవు, ఇక్కడి ప్రభుత్వాలు విప్ర మత సమాజాల చెప్పుచేతల్లో వుంటాయి.

బీదలు నిజాయితీరులు. ఎన్నో ఘటనలను చూసి పరిశీలించి నిర్ధారించుకున్నాను. ఇక్కడి జనాలకు మనస్సులేని, మాటలు రాని రాతి బొమ్మలు కావాలి. వీళ్ళకు మతం మత్తుమందును ఎక్కించి అవసరమైనపుడు రెచ్చగొట్టి పబ్బంగడుపుకుంటున్నారు.

రెడ్డిగారికి బీదలంటే చులకన. పాపం ఆంధ్రా నుండి ఒక బీద కూలిచేసుక బ్రతికే మహిళ వచ్చింది. రెడ్డిగారు " ఇది టికెట్టులేక రైల్లో పారివచ్చిన దొంగ" అని నానా మాటలన్నాడు. ఆమె ఆమాయకురాలని ఆ ముఖమే చెప్పుతున్నది. ఆమె ఎలా వచ్చిందో మనకు తెలియదు. అడుగను లేదు కదా! దైవం మీది ప్రేమకొద్ది ఎదోరకంగా బాధపడి, బీదతనం లెక్కచేయక వచ్చివుండవచ్చు మనమని పాపం కట్టుకోవటం దేనికని నేనన్నాను.

నేను రెడ్డిగారితో " సాధువేశాలు వేసుకొని ఎందరు దొంగలు రైల్లలో ప్రయాణించటం లేదూ. అమాయకులు మోసం చేయరు, బీదతనం చాలా చెడ్డది. ఆయనకు చెవికెక్కలేదు సరికదా! చిర్రెత్తి " యికచాల్లే " కోపంతో అని వూరుకున్నాడు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

కాశీ మున్నగు ప్రాంత ప్రజలు గంగానదిని నిర్లక్ష్యంతో అపవిత్రంగా చూస్తే, హరిద్వార, ఋషీకేశ్ ప్రజలు గంగమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా చూస్తారు. ఇక్కడ నదిలో సబ్బుతో స్నానం చేసినా, బట్టలుతికినా తిడుతారు. కొడుతారు.

మనస్సును రంజింపజేసే సుందర దృశ్యాలతో పాటు సంగీత శబ్ద తరంగాలు నన్నింకా పరవశింపజేశాయి. 'మనుచరిత్ర'లోని పెద్దన పద్యం 'అటచనికాంచె భూమిసురడంబర' మదిలో మెదిలింది. హరిద్వారం వరకు వాతవరణ పరిస్థితులు మనలాగే వున్నాయి.

రెడ్డిగారికి జ్వరం తగ్గనందున మేం గంగోత్రి,వుత్తర కాశీలను చూడలేకపోయాం. మనదిక్కు చలికాలంలో ఎంత చలివుంటుందో ఎండాకాలం అక్కడ అంతచలి వున్నది. నాకు ఏది కప్పుకోను లేకున్నానేను ఋషికేశ్‌లో ఎలా వుండగలిగానో నాకాశ్చర్యం వేసింది. ఇది గురుకృపే, మేం తిరిగి హరిద్వార్ నుండి తేది:-25-6-1996 రోజున రాత్రి ఢిల్లీకి ప్రయాణమైనాం.

ఎంతో దూరమున్నా, రిక్షావాడు తాజ్ మహల్‌కు యిద్దరికి పది రూపాయలే తీసుకున్నాడు కనీసం 25/-రూ॥లన్నా తీసుకోవాల్సింది. చెమటల్నిక్రక్కుతున్న వాని శ్రమను చూస్తే నాకెంతో భాదేసింది. అతడు బాధపడలేదు. గొడవ చేయలేదు. అతని కష్టాన్ని చూడలేక జాలితో నేనే యింకో అయిదు రూ॥లు అదనంగా యిద్దామని చిల్లర కొరకు తిరిగాను. దొరకలేదు. అయ్యో! వచ్చే అయిదు రూపాయాలు రావటం లేదేనని అతని ముఖంలో బాధకాని ఆదుర్ధకాని కనిపించలేదు. నాకాశ్చర్యం వేసింది. ఇది మంచి స్థితియే.

యూపి బీద ప్రజల పరిస్థితి హృదయ విదాయకరంగా వున్నది. అయినా సహనంతో సహజీవనం చేస్తూనే వున్నారు. వీళ్ళకు మండే కడుపులు ముఖ్యంకాదు. మతం ముఖ్యం మందిరాల కొరకు మసీదుల కొరకు కొట్టుక చస్తున్నారు. సామాజిక న్యాయంకై పోరాటం చేయటం లేదుకాని కనిపించని దేవుళ్ళ కొరకు పాడుచుకచస్తున్నారు.

మేం ఆగ్రా నుండి త్రివేంద్రం సూపర్ యీస్టుకోస్టు రైల్లో బయలు దేరి తేది:-28-7-96 నాటికి వరంగల్ చేరుకున్నాం. ఇక్కడ నేనొక షర్టు కొనుక్కొని యింటికి బయలు దేరనాను.

ఈ యాత్రలో దివ్యాత్మ అవధూతలెవరైనా తారాస పడుతారేయోనని ఆశపడ్డాను. నా ఆశ నిరాశే అయింది. అమ్మలాంటి దివ్యాత్ములు నాకెవరూ కనిపించనూ లేదు, వినిపించనూలేదు, కాని సనాతన పుణ్యక్షేత్రాలలోను, గంగమ్మ ఒడిలోని స్నానాల వల్లను

దివ్యానుభూతులను పొందగలిగాను. మా అమ్మ నాతో ఒకసారి " తలాపుకు తాగునీటి చెరువుంచుకొని, దేశమంతా ఎందుకు తిరుగుతావురా! " అని అన్న మాటలు నాకు జ్ఞప్తికి వచ్చాయి.

కుంభమేల ఉత్తరదేశ యాత్రలు :-

మేమంతా అతిగా అలసిపోయి వున్నాం. ఇంతదూరం గంగా స్నానం కొరకే వచ్చాం. చేయకుంటే ఎలా అని గంగలో మునగ బోయాం. మంచు నీళ్ళలో మునగటానికి మనస్సాప్పక భయపడ్డాం.కాని తప్పింది కాదు కదా! ఏదో విధంగా ఒక్కమునుగు మునిగినాం. అద్భుతం ఆశ్చర్యకరం క్షణంలో అంతటి అలసట మాయమైంది.

గంగమ్మను గూర్చి గ్రంథాల్లో పతితపావనియని,కూలంకషయని, యింకెన్నెన్నో విధాలుగా వర్ణించారు. ఆశక్తి ఏపాటిదో ఆ దివ్యానుభూతి ఎట్టిదో నాకు ప్రత్యక్షానుభూతి కలిగింది. నా ఒక్కరికే యీ అనుభూతియా! అని ప్రక్కవాళ్ళను అడిగిచూశాను నదిలో మునిగిన ప్రతివారికి యీ దివ్యానుభూతి కలిగిందని అందరు వింతగా చెప్పుకున్నారు. నేను సరస్వతి మాత శక్తిని కూడ చూశాను. విన్నాను...

మరునాడు సాధువులందరు గంగా స్నానాలు చేసి కుంభమేల దీక్ష విరమణ చేస్తారు. సాధువుతోడి స్నానాలకై సామాన్యులకు అవకాశం యివ్వలేదు. మా 15 మందిలో కేవలం నాకు, రెడ్డిగారికి తమ్ముని భార్య లలితకు మాత్రమే అట్టిభాగ్యం కలిగింది.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నుండి వేలాది భక్తులను కాదని మాముగ్గురిని మాత్రమే సాధువులతో పంపటం ఆశ్చర్యకర విషయమే. ఇది అనుకోకుండకలిగిన అదృష్టం సాధువులు రథాలమీద నెమ్మదిగా వెళ్ళుతూ వుంటే వారి వెనకాల మేమంతా మూడు నాల్గు కిలో మీటర్లు నడిచి గంగానదికి చేరుకున్నాం.

సుమారు 50,000 సాధువులను జట్లు జట్లుగా వదిలినారు. నగ్న దిగంబర సాధువులు స్నానాలు ముగించుకొని మా ప్రక్క నుండే పోయారు.

కాని అమ్మంతటి దివ్యాత్ములను గాంచలేకపోయాను. వారిని చూడగలిగానే కాని దర్శించుకోలేక పోయాను. సాధువులతోడి గంగా స్నాన ఫలం కొంతలో కొంత పూరటనిచ్చాయి. భగవత్ కృపలేనిదే దివ్యాత్ములసాన్నిధ్యం అసాధ్యం.

తేది:-15-4-98న ఢిల్లీ అంతట త్రిప్పి చూపినారు. మధుర, గోకుల్ బృందావనం, పాగల్ బాబా మందిరం, హరేరామ హరేకృష్ణ మందిరం, బలరామకృష్ణ

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

మందిరాలు వీటన్నింటిని చూశాం.పాగల్ బాబ మందిరం అద్భుతంగా వున్నది. నాకు పిససాంబయ్య గుర్తుకచ్చినాడు. ఇక్కడ అన్నప్రసాదం,చల్ల వుచితంగా యిచ్చినారు. ప్రేమతో పెట్టింది. అమృతంగా వున్నది. కృష్ణ జన్మస్థానం దర్శించుకొని ఢీల్లికి చేరుకున్నాం.

ఆధ్యాత్మిక దివ్యానుభూతులు

సాధకుడు ఉన్నత స్థితిని పొందేవరకు యమనియమాలను పాటిస్తూ శారీరకంగాను, మానసికంగాను ప్రతిరోజూ కొన్ని సాధనలు విధిగా చేయాలి హితమిత ఆహారం కూడ తీసుకోవాలి. శ్రద్ధగా విని అభ్యాసం చేయకుంటే ఒక్క అడుగైనా ముందుకు వేయలేం. మనం స్వయంగా చూడని విషయాల గూర్చి ఎప్పటికి సందేహాలుగానే ఉంటాయి.

సాధన బలపడుతున్న కొద్దీ శారీరక, మానసిక మార్పులు కల్గుతాయి. కుండలినీ జాగృతమై సుషుమ్నంలో ప్రవేశించేటప్పుడు కొన్ని అనుభూతులు కల్గుతాయి. ఆధ్యాత్మిక అనుభవాలనే అనుభూతులంటారు.కుండలీని జాగృత్తం సద్గురు కృపతోను,ఈశ్వర ప్రేమతోను, సిద్ధపురుషుల అనుగ్రహంతోను ఇంకా అనేక కారణాలతో అనేకానేక మార్గాల్లోను జాగృత్తం అవుతూ వుంటుంది. గొప్పఐశ్వర్యం,పరను దారిద్ర్యం యీ రెండూ ఉన్నవారికి ముక్తి లేదంటారు. మధ్యతరగతి నుండే మహాత్ములు వస్తుంటారు.

ఎంద రెందరి దివ్యాత్ముల సచరిత్రల్లో వారివారికి జరిగిన దివ్యాను భూతులను చదివినపుడు గాని, విన్నప్పుడు గాని అట్టి భాగ్యానికి నోచుకోకపోతినే అని బాధపడేవాన్ని, చూసే భాగ్యాన్నైనా భగవంతుడు కలిగించక పోవునా అని అనుకునేవాన్ని అమ్మ ఒకసారి పూర్వ సంస్కార బలం వల్ల కూడ దివ్యాను భూతులు కలుగుతాయి రాబిడ్డా! అని అన్నది.

సాధన పరిపక్వత వల్లనో,సద్గురు కృపవల్లనో,పూర్వ సంస్కార బలంవల్లనో నాకు ఎన్నో అనుభూతులు కలిగాయి.ఎందరెందరికో జరిగిన దివ్యాను భూతులను నాతో చెప్పుకున్నారు. వాటితో తదాత్మ్యం చెంది వాటిని నేను దర్శించాను కూడ. స్వామి వివేకనంద కూడ తన అనుభూతులను లోకానికి చెప్పుకున్నారు.

సాయి ప్రసాద మహిమ :-

నేను 18 దినాలు శిరిడీలో గడిపినాను నిత్యం ద్వారకామాయిలో 12-00 గంటల హారతి తరువాత అందరికి పంచి పెట్టే ప్రసాదం మాత్రమే తిని గడి పేవాన్ని. ఒకరోజు

ఎక్కువ యింకొక రోజు తక్కువ ప్రసాదం లభించినా ఒకేలా గుండేవాన్ని. గురు ప్రసాదమహిమ అది తిన్నవాళ్ళకే తెలుస్తుంది. అదికూడ భావయుక్తులైన వారికే తెలుస్తుంది. చెడ్డవాళ్ళు పెట్టిన భోజనంతింటే అజీర్తితో కూడిన అనారోగ్యమే కాక పాపం కూడ సంక్రమిస్తుంది. అందుకే సాధకులకు అపరిగ్రహణం తప్పనిసరి.

నేను యింటికి వచ్చిన తరువాతే ప్రసాద మహిమ, స్థల మహత్తులు తెలిసివచ్చాయి. నన్ను చూసిన వాళ్ళందరు దేహం యోగకళతో గులాబి వన్నెలో వెలిగిపోతున్నదని అన్నారు. శరీరం యోగుల దేహంలా మెత్తని దూదిపింజలా సున్నిమైపోయింది. యోగులతోడి సాన్నిధ్యం, వారితోడి స్పర్శానుభూతి మాకు తెలుసు.

మంజులమ్మ నాతో " నీ దేహం అమ్మ దేహంలా దూదిపింజలాగ అయింది".అని అన్నది. అంతటి రోహిణి ఎండల్లోకూడ నా చెమటలు కంపు వాసనలేక స్వచ్ఛమైన నీళ్ళలాగున్నాయి. నా శరీరము చెమటతో తడిసి ముద్దైన ప్రతి సారి నన్ను నేను చూసుకోవటమే కాక యితరులను అడిగాను. వాళ్ళు మాకే వాసన రావటం లేదన్నారు. నా తనుమాన సాలు పూర్ణప్రశాంత స్థితికి వచ్చేశాయి. కొన్ని దినాలు,యిలాగే కొనసాగి క్రమంగా లౌకిక స్థితికి వచ్చేశాయి.

నాటి నుండి సాయియేనా సర్వస్వం అయినారు.ఒకదశలో సాయినే దైవ గురువుగా ఎంచుకున్నాను. సాయియే నన్ను కరుణించి నిజగురు శ్రీ శబరీ మాతను ప్రసాధించాడు. సాయిబాబా - సద్గురు మాతాజీ యిద్దరు నాకు రెండు కళ్ళు, అందుకే నిత్యపూజలో యిద్దరి వెండి విగ్రహాలను వుంచి ఘనంగా సోడస పూజలను చేస్తూనే ఉన్నాను.

వింధ్యాపర్వత సానువుల్లో దివ్యానుభూతి :-

ఎండకాలంలో రైలు వింధ్యాపర్వత సానువుల్లోకి దూసుకెళ్ళుతున్నది. వేడిగా వున్న వాతావరణం క్షణంలో చల్లని సుమనోహర శీతలంగా మారిపోయింది. తెలియని ఆనందకర దివ్యానుభూతి నన్ను ఆవరించింది. తీవ్ర ఎండ వేడిమిలో నుండి 'ఏ.సీ' గదిల్లోకి వెళ్ళినట్లు నాకనిపించింది.

అప్పటికప్పుడు మేఘాలు క్రమ్ముకునలేదు.వర్షం పడుటలేదు,ఎండ తన ప్రతాపాన్ని ఎప్పటిలాగా చూపిస్తూనే వుంది. మరి యీ అనుకోని మార్పు ఏమిటి? రైలు పర్వత అభయారణ్యం గుండ పరుగిడుతునే వున్నది. ఈ అనుభూతి నాకేనా?మరి అందరికా? అన్న

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

అనుమానంతో ప్రక్కవాళ్ళను అడిగి చూసినాను. వాళ్ళందరు మాకు ఏమీ అనిపించుట లేదని , ఎప్పటిలాగా వేడిగానే వున్నదని అన్నారు. వాళ్ళమాటలు నన్నింకా ఆశ్చర్యపరిచింది. నా మనస్సును ప్రశాంతతలో కూడిన ఆనందంనన్నావరించింది. నాకు భూమికున్నంత వోపిక వచ్చింది. అది శుద్ధ సాత్వీక సుగుణం.ఎవరేమన్నా ఆనందంగా సహించే వున్నత స్థితి అది.

ఈ యాత్రలో నేను సప్తాహా పూర్ణోపవాస మౌనదీక్షను పూనినాను. రోజు కప్పు సగం పాలు మాత్రమే త్రాగివుండగలిగాను. ఆకలి దప్పులు నన్నేమాత్రం బాధించలేదు, సరికదా మరీ శక్తివంతున్ని కావటం నన్నెంతో చకితున్ని చేసింది.

మేం జైపూర్ నుండి తిరుగు ప్రయాణమైనాం. రైలు మిట్టమధ్యాహ్నవేళకు వింధ్యా పర్వత సానువుల్లోకి చేరుకున్నది. సరిగ్గా అదే స్థలం వద్ద మళ్ళీనాకు 'ఎసి' గది నుండి బయటి వేడి వాతావరణంలోకి త్రోసేసినట్లు అయింది. నేను ఆ వేడి గాలులకు తట్టుకోలేక వుక్కిరిబిక్కిరై పోయాను.మొదటి సారికన్నా రెండోసారి నేనింకా సంబ్రమాశ్చర్యాలకు గురియైనాను.

నేను తిరుగి యింటికి వచ్చిన తరువాత అవే ఆలోచనలల్లో మునిగి పోయాను. నేను శిరిడీలో 'శ్రీగురు చరిత్ర' గ్రంథంతో పాటు చిన్నపుస్తక మొకటి కొన్నాను. నేను యింటికి వచ్చాక తీరికగా ఆ పుస్తకం తీసి చదివినాను. వెతుక బోయెటి తీగ కాలికి తగిలినంత మహానందం కలిగింది. నేను ఏ దివ్యానుభూతిని పొందినానో ఈ స్థలమే దునీవాల దాదా సమాధి చెందిన పుణ్య స్థలం. దాదా గారు అయిదుగురు దత్తావతారుల్లో ఒకరు. ఇది కాండ్వాప్రదేశం.

యీ విషయాన్ని ఒక సారి వీలు చూసుకొని అమ్మతో చెప్పుకున్నాను. అమ్మనాతో " అక్కడొక దివ్యాత్మ మహాపురుషుడు వుండి వుండాలి. అతని ఆత్మయే నిన్నిలా ప్రభావితాన్ని చేసింది. అని నా సంశయాన్ని తీర్చింది. కుమారుని పెళ్ళి తరువాత పోయివచ్చను. కాని నే అనుకునట్లు ఎట్టి అనుభూతి కలుగలేదు. చంద్రబిదు మహారాజ్ సమాధి (2012), ఉజ్జయిని మహాంకాళి మున్నగు వాటిని దర్శించుకొన్నాను. మాతాజీ నీవు తప్పక కడ తేరుతావురా! అన్న దివ్యాశిస్సులే నాకు ఊరటనిస్తున్నాయి.

తైలధారస్మరణానుభూతి :-

'యజ్ఞానాం జపయజ్ఞోస్మి'యని గీత ఉవాచ శ్వాసద్వార నాభినుండి చేసే తైలధార స్మరణను అజపగాయత్రియని అంటారని,మాతాజీ చెప్పింది. పదునెనిమిది గంటలు

తైలధారగా నామస్మరణ నడుపగలుగుతే మిగతా 6 గంటలు నిద్రలో కూడ దానికదే నడుస్తుందని పెద్దలు అనుభవంతో చెప్పారు. దీనికి మితాహారం, ఏకాంత నిస్సంగత్వం అత్యవసరం లేకుంటే తంత్రులు తెగి విక్షేపం కలుగుతుంది. సాధకులు ఎంతపట్టుదలతో కొనసాగించినా, యిట్టి స్థితి గురు కృపగల శరనాగతులకే సాధ్యం.

1994లో రెడ్డిగారి ప్రోత్సహంతో ఉమ్మెడకు చేరుకున్నాం. తల్లి దండ్రులే ప్రత్యక్ష దైవాలు, కనిపించని, వినిపించని శిలజడ విగ్రహాలలో ఏమీ ఉందదు. తల్లి దండ్రులంటే చాలా మందికి చిన్నచూపు. దైవం తీర్చలేనిది దయగల్ల తల్లిదండ్రు తీర్చగలరు. ఇది సూక్ష్మ సంకేతం.

నాకు ఆ శివాలయంలో ఏమనిపించలేదు. ఇంటికి వచ్చాకే దీని మహత్తు అనుభవంలోకి వచ్చింది. నిరంతర సాయిస్మరణ కొనసాగుతునే వుంది. నేను అంతర్ముఖంలోకి వెళ్ళిపోయాను. బాహ్యస్పర్శ శబ్దాలు నాకు తెలియని స్థితి ఏర్పడబోయింది. నిద్రలో కూడ స్మరణ జరుగుతున్నదనే దివ్యానుభవం నాకు కలిగింది. ఇది సహజ స్మరణ స్థితి. సహజ స్థితినే రాజయోగమని అంటారు. దీనిని మాటల్లో వర్ణించలేను. ఇలాగే యింకా కొన్నిరొజు కొనసాగివుంటే ఏడవమెట్టక్కి అమనుస్కస్థితి పొందగలిగేవాన్ని కాని కొనసాగించ లేక పోయాను.

సాయం సంధ్యవిద్యుత్కాంతులు :-

1997 అది సాయం సంధ్య సమయం నేను తొర్లికొండ ఆశ్రమ భవనం డాబాపైన వున్నాను. చుట్టూర ఆకాశంకేసి చూస్తున్నాను. వున్నట్లుండి నింగినేల కాలిసేచోటు ఆకాశంలో విద్యుత్కాంతులు వెదజల్లుతున్నాయి. అవి చిమ్మ చీకట్లలో దూరాన ఉన్న నగర కాంతుల్లాగున్నాయి. ఆ కాంతులు హెచ్చుతూ తగ్గుతూ వున్నాయి. కాని అది చీకటి రాత్రి కాదు. చుట్టూర ఎక్కడా నగరాలు లేవు. ఆ జగజ్జేయమాన కాంతులను వీక్షించటం ఒక దివ్యానుభూతి. అలా కొన్ని నిముషాలపాటు కనిపించి మాయమైనాయి.

ఈ కాంతులను దర్శించిన తరువాతే నా ధ్యాన్న స్థితిలో మార్పులు వచ్చాయి. ధ్యాన్నంలో బయటి శబ్దాలు నిలిచిపోయేవి. శూన్య స్థితి ఏర్పడేది. కాని యిది స్థిరంగా వుండక వస్తూపోతూ వుండేది. ఈ స్థితి యిలాగే కొనసాగి వుంటే ఎంత బావున్నూ అని అనిపించేది.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

సుషుమ్మనాడి మేల్కొనటం :-

ఇది శ్వాస గతికి సంబంధించిన మార్పు 1998లో నా శ్వాసగతిలో విచిత్రమైన మార్పు వచ్చింది. ఇది యిలాగుంటుందని చెప్పవీలుకానిది. ఆ అనుభవం మధురమైనది. శ్వాస నడిచినట్లుకాదు. ఆగినట్లుకాదు. ముక్కురంద్రాల నుండి ఓప్రత్యేక తరహాలో వస్తూపోతూ వుండి దాగుడూమూతలాడేది. నిముషం రెండు నిముషాలు నిలిచి వుండేది.

ఈ శ్వాసగతిని గూర్చి అమ్మను అడుగ గలిగాను. అమ్మనాతో " నీకు సుషుమ్నం మేల్కొంటున్నదిరా! అది సుషుమ్నమే " అని చెప్పుతూ యిది స్థిరమవాలంటే పెక్కేండ్లు ధ్యానం చేయాలన్నది. ఇది కూడ కొన్ని దినాలు కొనసాగి పూర్తిగా ఆగిపోయింది. శ్వాసగతి సుషుమ్నంలో 15 నుండి 30 నిముషాలు వుండగలిగితే సమాధి స్థితిని పొందగలుగుతాం. అదిసామాన్యమా!మళ్ళీ 1999లో నింగి నేల కలిసే చోట తేజోమయ విద్యుత్కాంతులు సాయం సంధ్యవేల దర్శనమిచ్చాయి.

చీకటిలో వెలుతురుకాంతి :-

విద్యుత్కాంతులు సాయం సంధ్య వేళలో కనిపిస్తే ఈ కాంతి చిమ్మచీకటిలో కనిపించింది. ఇది కూడ 1997లోనే కనిపించింది. మా యింటి కిటికీకి ఆవల రోడ్డుగాని యింకెవ్వరు అక్కడ నిలబడి టార్చితో లైటు కొట్టటం లేదు. నేను కిటికి లోపలి నుండి బయటికి పరిశీలనగా చూశాను. ఇది బయలు నుండి వచ్చిపడ్డి వెలుతురు. నేను కాంతికి అడ్డంగా నిలిచిచూశాను. నా నీడ స్పష్టంగా గోడమీద పడ్డది, నాకిదేమిటి అర్థంకాలేదు.

ఓజస్సు కాంతి వలయం :-

తేది:-30-10-97 దీపావళి రోజున దివ్యమైన ఓజస్సు కాంతి వలయం ఎండలోనా నీడచుట్టూరా గీతలాగ తలతల మేరుస్తూ పసుపు నీలం ఆకుపచ్చలతో ఒకదాని ప్రక్కన ఒకటి మందమైన గీతలాగ ఏర్పడింది. మహానీయుల శిరస్సుచుట్టూరా ఓజస్సు ఏర్పడినట్లుగా ఫోటోలు వేయటం చూశాను. కాని ఇది నా నీడ చుట్టూరా వుండటం నన్నాశ్చర్యపరిచింది.నేను కళ్ళు మూసినా కళ్ళుతెరిచినా యీ వలయం నాకు గోచరించింది.

పసుపువన్నెకాంతి :-

తేది:-11-5-98 రాత్రి ధ్యానంలో పసుపు వన్నెకాంతి జ్యోతి అంతర్నేత్రంలో త్రికుట స్థానంలో కనిపించసాగింది. ధ్యానమయి పోయినాక కూడ కళ్ళు తెరిచిన తరువాత

రూపాయి బిల్లంత వెలుతురు కొంతసేపు కనిపించింది. ఇది చాలసార్లు పదేపదే కనిపించింది.

కంటిలో వలయాలు :-

తేది:-27-5-2000 నాకు నా కంటి చూపులో ఎండ మావుల్లా అలలు కదిలినట్లుగా కదుల సాగినాయి. యివి వలయాలు వలయాలుగా కల్లముందు తిరుగుతూ వుంటే వస్తువులు పూర్తిగా కనిపించక కొంత కనిపించి కొంత కనిపించక పోసాగినాయి. ఈ అనుభూతిని వివరించలేక పోతున్నాను.

తేది:-21-6-2000 మళ్ళీ కనిపించింది.ఇలా వెంటది వెంట చాలాసార్లు కనిపించింది. ఆగిపోయి చాలాదినాలకు 2002 ఆగస్టు నెలలో ఓ అరగంటపాటు కనిపించి మామమైనది 2004లో సూచాయగా కనిపించి మాయమైంది.ఇది యోగ లక్షణమా? రోగలక్షణమా? నాకు అంతుపట్టలేదు. ఇలా వచ్చినపుడు డాక్టర్‌కు చూపుదామని ఎంత ప్రయత్నించినా సాధ్యంకాలేదు.

బాహ్యశబ్దాలు నిలిచిపోవుట :-

తేది:-15-5-98 రాత్రి 7-00 గంటలకు నేను ధ్యాన్నంలో హటాత్తుగా బయటి శబ్దాలు నిలిచి పోయినాయి. నడిరేయి వేళ నిశ్శబ్దం ప్రశాంతతలాగ అనిపించింది. బయటి ప్రపంచంతో సంభంధాలు తెగిపోయి నేను నేనుగా వున్నాను. ఆస్థితి కొంతసేపు నన్నా రించింది. అంతర్నేత్రంతో ద్రుష్టమై చూసే ఆనందం వర్ణనాతీతం. ఈ రోజు దినమంతా చురుకుగా వున్నాను. జాగ్రత్తా వస్థ అంటే యిలాగే వుంటుందేమో? తేది:-1-2-99 సాయం సంధ్య ధ్యాన్నంలో చెవులకు శ్వాసకు అనుసంధానమైంది. బయటి శబ్దాలు నిలిచిపోయినాయి. పూర్వంలాగే సుషుమ్నం మళ్ళీ మేల్కొన్నది. ఇలా కొన్ని రోజులుగా వస్తూపోతూ వున్నదే కాని నిలువటం లేదు.

ఏకదృష్టి :-

తొర్లికొండ ఆశ్రమంలో మౌనం విడిచిన రోజున స్వామిని " మనస్సు " నెందుకు పాడు చేసుకుంటావ్" అని మహారాజ్‌తో వాదనచేస్తూ అతని కళ్ళల్లోకి సూటిగా చూశాను. నాకు చుట్టు ప్రక్కల ఏమీ కనిపించక అతని కన్ను ఒక్కటే కనిపించింది. అలా ఒక నిముషం పాటు కనిపించి మళ్ళీ ఎప్పటిలాగ ప్రపంచమంతా కనిపించింది. ఏక దృష్టి అంటే యిలాగుంటుందన్న అనుభవం నాకు కలిగింది. యోగులు ఎంతసేపు యీ స్థితిలో వుంటారో

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

దీనిని బట్టియే వారివారి దివ్యత్వ మహత్తు ఆధారపడి వుంటుంది.

శబ్దాలు నిలిచిపోయి చెవిలో ఓంకారనాదం :-

ఒక పుణ్య పురుషుని వల్ల నా చిర కాలవాంచ శంఖువూదటం నేర్చుకున్నాను. ఒక రోజు శంఖువును పూర్ణంగా పూరించాను. బయటి శబ్దాలు నిలిచిపోయి ఓంకార శబ్దమే చెవుల్లో మ్రోగింది. ఇలా నేను నిత్య పూజలో శంఖంను పూరిస్తాను. కాని కేవలం రెండు మూడు సార్లే యీ శబ్దం వినే భాగ్యం యీ దాసునికి కలిగింది.

ఒకసారి ఓంకార శబ్దం చాలాసేపు వినిపించింది. ఈ శబ్దంలోనే నేను లయమైనాను. ఒక రెంజర్ల భక్తునికి జీవితాతం వినిపిస్తూనే వుంటుందట. అతడిది తట్టుకోలేక దీనినుండి బయట పడ ఎన్నో ప్రయత్నాలు చేశాడు. ఇది భరించలేని బాధని నాతో చెప్పుకున్నాడు. జీవితాంతం అంటే కష్టమైన పనే అయినా నా జీవితం ఉంటే ఎంతా ఊడితే ఎంతా యిట్టి భాగ్యానికి మనం నోచుక పుడుతామా! ఆ ఓంకార శబ్దంలోనే లయమవుతూ మా బావలా చిటుకలు కొడుతూ ఆనందంగా పారవశ్యుడయితే జన్మ ధన్యమయ్యేదికదా! అంతటి భాగ్యం నుండి తప్పుకో జూశాడు. వ్యర్థుడు కాదా! స్థితిలో లేకపోవటమంటే యిదియే.

భగవత్ శక్తిని భరించటం ఎవరితరం కాదు. ఇట్టి శక్తికావాలని ఒక భక్తుడు వెంటబడితే సాయిబాబా ప్రసాదించాడు. కాని ఆయన దాన్ని భరించలేక తొలగించుమని మొరపెట్టుకుంటాడు. సాయి ఆ శక్తిని లాగేసుకుంటాడు. శ్రమించకుండా శరణాగతులు కాకుండ పొందింది ఏదీ నిలువదు. సాధకులు యిది గమనించతగ్గ విషయం.

నిద్ర నిజస్థితి :-

మా యింట్లో నేను నిద్రలోకి జారుకోబోతున్నాను. నాలోని అన్ని వ్యవస్థలు ఒక్కటొకటిగా ఉపసంహరిస్తున్నట్లుగా (మూత పడుతున్నట్లు) అనుభూతి కలిగింది. నాకు పగటి పూట తలుపులన్ని వేసుకొని మనంలోపల వున్నట్లు కళ్ళుతెరిచి చూస్తే అలా గనిపించింది. బయటి శబ్దాలు పూర్తిగా నిలిచి పోయినాయి. అది సాయం సధ్యవేళలాగున్నది. ఇలా జాగ్రత్తావస్థలో గాంచుతున్న నిముషంలోపే మెలుకువ వచ్చింది.

అమ్మను నేను నిద్రను జయించే శక్తిని ప్రసాదించమని వేడుకున్నానొకప్పుడు. వెంటనే అమ్మనాతో "అమ్మో! నిద్రను జయించటం సామాన్యమా! అది ఎవరి తరం? వద్దుబిడ్డా! అని వద్దన్నది , లేదమ్మా నాకు మూడు నాల్గు గంటలకు లేవటం వీలు పడటంలేదు. అని అనగానే చూశావా ప్రాత: కాలమే సరిగాలేవలేని వాడవు నిద్రను జయించటమా? అని అన్నది. నిద్రను జయించిన వారు జీవితాంతం నిద్రపోకుండా మేల్కొని వుండాలి. ఇంతవరకు

చరిత్రలో అలాంటి వారిని మనం చూసి ఎరుగం. పూర్ణయోగులైన వారికి అది సాధ్యమయింది.

నా బి.పి. (రక్తపోటు) :-

నా బి.పి 120/80 మామూలుగానే వున్నది. నాడీ మాత్రం 60 మాత్రమే కొట్టుకుంటున్నది. ఇది చూసి "యంఎస్ " వైద్యునిపుణుడు ఈసిజి రిపోర్టు తీయుమన్నాడు. డాక్టర్‌తో నేనుయోగా చేశాను. పల్సురేట్ యిలాగే వుంటుంది ఏమీకాదు. ఆపరేషన్ చేయండి". అని అన్నాను.'ఈసిజి' తీయించలేదు.

నాకు ఆపరేషన్ జరుగుతున్నది. మత్తు వైద్యుడు (ఆనెస్తేసియ డాక్టర్) నా బి.పి.ని నాడీని మాటిమాటికి పరీక్షిస్తున్నాడు. అతనికి అంతుపతట్టక డాక్టార్‌ను అడిగినాడు."ఈయన యోగా చేశాడట" అని అనగానే అతడు. నాతో "పల్సు యిలాగున్నది. ఏంటి"? అని అన్నాడు. నేనతనితో "ఒకప్పుడు నా 'పల్సు'55 నుండి 60 లోపే "వుండేది". ఏమీకాదు" అని అన్నాను. ఇప్పుడు కూడ 60లోపే ఉన్నదని డాక్టరన్నాడు.

"ఇది యోగులకే సాధ్యం. నేను భీమయ్య సార్ (యోగ)కు కూడ ఆపరేషన్ చేశాను. అతనికి కూడ నీలాగే బిపి పల్సులున్నాయి" అని డాక్టరు అన్నాడు. 70 పల్సుకొట్టుకుంటేనే ఆరోగ్యవంతులని యీ నవీన వైద్యనిపునులు అంటారు. బిపి పల్సురేటు తక్కువ వున్నా యోగులు ఆనారోగ్యులా..... వీళ్ళకేం తెలుస్తుంది. మీరు మంథని సత్యనారాయణ పకృతి వైద్య నిపునుని గ్రంథాలు చదువండి. నిజమైన విషయాలు ఎన్నో తెలిసి వస్తాయి.

నలువది రోజులు ఉపవాస ధర్మాన్ని పాటించినప్పుడు నా బిపి 110/70 నుండి 100/70గా ఉండేది. ఇప్పుడు ఎప్పటిలా 120/80 ఉన్నది. ఉప్పులేని తిండి సాధ్యంకాకున్నది. కాని పులుకలు,పండ్లు ఎక్కువే తింటున్నాను. జంతువుల్లా సహజ ఆహారం తింటేనే పూర్ణారోగ్యులుగా ఉంటారు.

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping

వందన సమర్పణ :-

ఈ దివ్య సుందర భవర్లోకానుభూతి భాగ్యాన్ని ప్రసాదించిన తల్లి దండ్రులకు, నిజతత్వాన్ని తెలిపి, అద్వైత పరబ్రహ్మ స్థితినొసగిన సద్గురుమూర్తికి ,నా జీవన స్మృతి పథంలో తారసపడిన గురుజన బంధుమిత్రులకు,ఆత్మబంధు సాంబయ్య స్వామి మరియు నేను సందర్శించిన ఎందరో మహానుభావులకు అందరికీ ఈ దాసాన దాసుని శతకోటి సాష్టాంగ కృతజ్ఞతాభివందనాలు.

ఈ 'నా జీవన స్మృతులు' అనే ఆత్మకథకు అడిగిన తడవే కాదనక అమూల్య అభిప్రాయాములను అందించిన గౌరవనీయులైన పెద్దలు శ్రీ సముద్రాల లక్ష్మణయ్య తిరుపతి గారు, శ్రీబి. సుబ్రమణ్యశర్మ ముపుకాల గారు , మిత్రుడు, గ్రామస్తుడు శ్రీ యస్.రాజగంగయ్య గారు, బాల శ్రీనివాస మూర్తి ప్రోపేసరుగారు వీరందరికి ధన్యవాదములు.

నాకు తోడునీడగా నన్ననుసరించి ఎనలేని సేవలు చేసిన నా సహచరిణిలు శ్రీమతి రాధా మంజులమ్మ గార్లు, నా బోధనల వల్లగాని నానడవడికలోని వ్యక్తిత్వం వల్లగాని నన్ను చిన్ననాటి నుండి అభిమానిస్తున్న చిన్నారులు, శిష్యబృందం, కుమార్తెలు, కుమారుడు రవి కిరణ్, చక్కని డి.టి.పి పనిచేసి ఇచ్చిన శ్రీమతి రజనీ సాగర్ మెట్టుపల్లి, కన్నయ్యగారి వెంకటేశ్ హైదరాబాదు గార్లకు నా హృదయపూర్వక శుభాశిస్సులు.

దినకరుడు పశ్చిమాద్రికి ఒరిగిపోతున్నాడని, ఉదయాన్నే అరుణారుణ కాంతులతో నింగి నేల అంచుల్లోంచి పై పైకి ఎగ బ్రాకుతాడని అందరు భ్రాంతి నొందుతారు. అంతర్నేత్రంతో ఆత్మతేజాన్ని గాంచ గలిగే దివ్యాత్మ కాలాతీతులకు దిశ నిశల్ ఎక్కడివి? అంతా బయలేకదా! అదే బట్టబయలు. ఇది ఆరిపోని అఖండ దివ్యాత్మ జ్యోతి. ఈ కాంతి భ్రాంతిని తొలిగిస్తూ ఆత్మీయతను పంచే మీ ఆత్మీయ తేజస్సును నేను. విశ్వప్రేమ అనంతమైనది ,అఖండమైనది. తారతమ్యం లేనిది. నాకన్నను అథములు గాని, ఉన్నతులుగాని ఎవరూ లేరు. సర్వ జీవాత్మలందరు నాతో సమానులే. అందరూ వందనీయులే! నేనూ వందనీయున్నే ! ఇక సేలవు.

మీ ఆత్మీయుడు.

నాగూర్చి

పేరు : చిలువేరి రాజారాం

పుట్టింది : 15 (గురువారం) జనవరి, 1953

తల్లిదండ్రులు : చిలివేరి నారాయణ, గంగాంబ

తోబుట్టువులు : అక్కలు : రాధ, సుశీల, తమ్ములు : రాంచెందర్, లక్ష్మీనారాయణ

పెరిగింది : తొర్లికొండ గ్రామం, జక్రాన్ పల్లి మండలం, నిజమాబాద్ జిల్లా

విద్య : ఎమ్.ఏ (తెలుగు), డి.హెచ్.ఎమ్.ఎస్(హోమియో పట్టా)

వృత్తి : గెజిటెడ్ ప్రధాన ఉపధ్యాయులు(పదవి విరమణ)

ప్రకృత్తి : దైవచింతన, రచనావ్యాసంగం, క్రీడలందాశక్తి

కుటుంబం : ఇద్దరు భార్యలు (రాధ, మంజుల)
కుమార్తెలు (సునీత, సౌజన్య, గంగా,రాధిక)
కుమారుడు (రవికిరణ్)

వెలుగు చూసిన గ్రంథాలు : 1. ఆక్రందన గీతాలు (గేయ, ఖండకావ్యం)
2. శ్రీ గురు చరిత్ర (గేయకథానువాదము)
3. శ్రీ శబరిమాతకరుణరసామృతం (వచనకావ్యం)
4. నా జీవన స్మృతులు (ఆత్మకథ)

అచ్చుకు సిద్ధమైనవి : 1. అబల గీతాలు (గేయ ఖండ కావ్యం)
2. వ్యాస రత్నావళి (రేడియోప్రసంగవ్యాసాలు)
3. దర్పణం (రేడియో వచనకావ్యం ఖండికలు)
4. సమగ్ర నాటు వైద్య దర్పణి (వైద్య గ్రంథము)

Edited with the trial version of
Foxit Advanced PDF Editor
To remove this notice, visit:
www.foxitsoftware.com/shopping